# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-06-2024 సంపుటి -2 బక్రీదు (జూన్ ) సంచిక-4 రూ.25/-





ఎడిటర్
**శ్రీమతి ఎ. శ్రీవిద్య**






అసోసియేట్ ఎడిటర్
**శ్రీమతి కె. వీణ**

# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో
## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు
## ధన్యవాదాలు తెలుపుతూ

సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

- ఎడిటోరియల్ బోర్డ్

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.

ఇప్పుడు సుమతి పత్రికను ఆన్లైన్లో కూడా చదవ వచ్చు




https://sumathimasapathrika.com



## సుమతి పరివారం


**సుమతి**

మాసపత్రిక

సంపుటి :2 సంచిక:4

జూన్ 2024

**సంపాదకురాలు**
అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు
కె .వీణ

ముఖచిత్రం

గ్రాఫిక్స్
జ్ఞానిక

**చందా వివరాలు**

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ
సుమతి పబ్లికేషన్స్
(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు

ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

దేశంలో వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ – యూజీ పరీక్ష – 2024 లో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో కేంద్ర విద్యాశాఖ చర్యలు చేపట్టింది. నీట్ – యూజీ పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయని.. దేశంలోని ప్రతిపక్ష పార్టీలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్న వేళ కేంద్రం.. కీలక నిర్ణయం తీసుకుంది. యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ నేతృత్వంలో నలుగురు సభ్యులతో కమిటీ వేయాలని కేంద్ర విద్యా శాఖ శనివారం నిర్ణయం తీసుకుంది. ఆ కమిటీ విచారణ జరిపి.. వారం రోజుల్లో సిఫార్సులతో నివేదిక ఇస్తుందని.. నీట్ –యూజీ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ –ఎన్‌టీఏ డీజీ సుబోధ్ కుమార్ సింగ్ తాజాగా మీడియాకు వెల్లడించారు.అయితే ఇటీవల ఫలితాలు వెల్లడైన నీట్ – యూజీ పరీక్ష 2024 లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావడంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరీక్ష నిర్వహణలో లోపాలు ఉన్నాయనే విమర్శలు కోకొల్లలుగా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలోని నలుగురు సభ్యుల కమిటీ.. దీనిపై సమగ్ర విచారణ జరిపి.. వారం రోజుల్లో రిపోర్ట్ ఇవ్వనుందని అధికారులు పేర్కొన్నారు. 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కుల్ని ఆ కమిటీ సమీక్షిస్తుందని చెప్పారు. ఆ తర్వాత వారి రిజల్ట్‌ను సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు.నీట్ ఒక్కటే కాదు ప్రతి సారి పోటి పరీక్షల్లో అవినీతి జరుగుతూనే ఉంది .దానికి ఉదాహరణ తెలంగాణలో జరిగిన గ్రూప్ 1 పరీక్షల స్కాం . అసలు తప్పులు లేకుండా పరీక్షలు నిర్వహించాలేమా ?విద్యార్థుల జీవితాలతో ఎన్నాళ్లని చెలగాటం ఆడతాము .ఇటువంటి అవినీతి స్కాం లు దేశానికే సిగ్గుచేటు . మన యువతకు మనం ఏమి సందేశం ఇస్తున్నాం .

## సుమతి – సుభాషితాలు

మనసు నిశ్చలంగా ఉంటే, మేధస్సు మానవ పరిమితులకు అతీతంగా వికసించగలదు.

## లోపలి పేజీలలో....

# ఈ నెల సాహితి సుమాలు...

### 35 ఫీచర్స్ అందరి కోసం


| | |
|---|---|
| 5 | ముఖచిత్ర కథ |
| 7 | ఈ నెల కవిత |
| 8 | నడుస్తున్న చరిత్ర |
| 13 | అంతర్నేత్రం |
| 19 | వైరల్ |
| 71 | జీవన చిత్రాలు |
| 76 | వైరాల్ |
| 77 | నాలుగో కోతి |
| 81 | సెటైర్ |
| 84 | కార్టూన్స్ పేజి |
| 85 | యాత్ర |
| 88 | చూడాల్సిన ప్రదేశం |
| 91 | అంపశయ్య |
| 114 | నమ్మకాలూ –నిజాలు |
| 117 | కరెంట్ అఫైర్స్ |
| 120 | వైరల్ |
| 121 | ఫోటోగ్రఫి పాఠాలు |
| 125 | యువతా తెలుసుకో |
| 128 | భేతాళ భారతం |
| 131 | మన కథానాయకులు |
| 134 | టెక్నాలజీ |
| 135 | కార్టూన్స్ పేజి |
| 136 | వార్తల్లో వ్యక్తి |
| 148 | చదవాల్సిన పుస్తకం |
| 151 | చూడాల్సిన సినిమా |
| 154 | క్రాస్ రోడ్స్ కబుర్లు |
| 176 | కార్టూన్స్ పేజి |
| 181 | సాహితీ సుమాలు |
| 183 | మన పురాణాలు |
| 187 | సప్తపది |
| 200 | స్ఫూర్తి ప్రదాతలు |
| 203 | ధర్మసందేహాలు |
| 204 | సృజన |
| 205 | పిల్లలు పిడుగులు |
| 206 | రాశి ఫలాలు |


### 9 సీరియల్స్


| | |
|---|---|
| 16 | పంచవటి( కామెడి సీరియల్ ) |
| 36 | మమతల తరంగాలు (ఫ్యామిలీ సీరియల్ ) |
| 46 | నా మొగుడు నాకే సొంతం |
| 55 | రెప్ప చాటు స్వప్నం (ఫ్యామిలీ సీరియల్ ) |
| 64 | రాణ ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్ ) |
| 73 | గర్భ శ్లోకం (క్రైం సీరియల్) |
| 141 | డెత్ మెసేజ్ (క్రైం సీరియల్ ) |
| 158 | పరుగులు తీసే నీ వయసునకు (సీరియల్) |
| 189 | విధి విన్యాసం ( సీరియల్ ) |


### 11 కథలు


| | |
|---|---|
| 21 | తుది గెలుపు |
| 27 | మనమెవరమని |
| 32 | స్వప్న సుందరి |
| 93 | అదృష్టవంతులు |
| 99 | జంటగా నాతి చరామి |
| 107 | తానొకటి తలిస్తే |
| 137 | భీమకలాపం భామ విలాపం |
| 165 | అత్తగారు దిగివస్తే |
| 172 | తీరం చెప్పిన నిజం |
| 177 | ఉచిత బస్సు |
| 195 | లంచం చేసిన లాభం |


### 6 కవితలు


| | |
|---|---|
| 20 | మురికి మనిషి |
| 70 | అవిశ్రాంత స్వప్నం |
| 80 | ప్రజాస్వామ్య బావుటా |
| 90 | అమ్మకు అమ్మనై |
| 171 | సోపతి |
| 186 | ఒట్టు తల్లి |

## ముఖచిత్ర కథ



# బక్రీద్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఈద్-ఉల్-అధా పండుగను జరుపుకుంటున్నారు, దీనిని బక్రీద్, ఈద్-అల్-అధా లేదా అరబిక్‌లో ఈద్ ఉల్ జుహా అని కూడా పిలుస్తారు, ఇది ముస్లింలలో ప్రముఖంగా జరుపుకునే “త్యాగాల పండుగ”. ఈ ఏడాది జూన్ నెలాఖరున బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారు. ఇస్లాం మతాన్ని విశ్వసించే ప్రజల పండుగలలో బక్రీద్ ముఖ్యమైనది. త్యాగానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు. ఈద్ ఉల్ అధా (ఈద్ అల్-అధా లేదా బక్రీద్) అనేది ప్రవక్త ఇబ్రహీం అల్లాపై తనకున్న బలమైన విశ్వాసంతో చేసిన త్యాగానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే పండుగ. ఇస్లాం యొక్క నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం మొహమ్మద్ తనను తాను దేవుని ఆరాధనకు అంకితం చేసుకున్నాడు. అతని ఆరాధన పట్ల అల్లా ఎంతగానో సంతోషించాడు,

# ముఖచిత్ర కథ

ఒకరోజు అల్లా ప్రవక్త హజ్రత్ ఇబ్రహీంను పరీక్షించాలని నిర్ణయించుకున్నాడు. అల్లా ఇబ్రహీం వద్దకు వచ్చి, మీకు అత్యంత ప్రియమైన లేదా అత్యంత విలువైన వస్తువును త్యాగం చేయమని అడిగాడు, అప్పుడు ఇబ్రహీం తన సొంత కుమారుడిని బలి ఇచ్చాడు. అప్పుడు అల్లా ఇతడు నీ కుమారుడా అని అడిగాడు. అప్పుడు ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం మొహమ్మద్ తన కుమారుని కంటే తనకు ప్రియమైన, విలువైనది ఏదీ లేదని చెప్పాడు. త్యాగం చేయడానికి ముందుకొచ్చాడు. అతను తన కొడుకును బలి ఇవ్వాలనుకున్న వెంటనే, అల్లా ఇబ్రహీం కొడుకు స్థానంలో ఒక గొర్రెను ఉంచాడు. కొడుకును మళ్లీ అతనికి అప్పగించాడు. బలి ఇచ్చే స్థలంలో ఒక గొర్రెను చూసి ఆశ్చర్యపోయిన ఇబ్రహీం తన కొడుకు గురించి అల్లాను ఆరా తీస్తాడు. అప్పుడు, అల్లాపై నీ కళంకమైన భక్తిని చూసి, నేను ఓడిపోయాను. నీ భక్తికి నేను సంతోషిస్తున్నాను అని తన కుమారుడిని అతనికి తిరిగి ఇస్తాడు. అప్పటి నుండి బక్రీద్ పండుగను జరుపుకునే సంప్రదాయం, బక్రీద్ పండుగలో గొర్రెలను బలి ఇచ్చే సంప్రదాయం పుట్టింది.

ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం, జిల్హిజ్ నెలను సంవత్సరంలో చివరి నెలగా పిలుస్తారు. దాని మొదటి తేదీ చాలా ముఖ్యమైనది. ఈ రోజున, చంద్రుని దర్శనంతో, బక్రీద్ లేదా ఈద్ ఉల్-అధా తేదీని ప్రకటిస్తారు. చంద్రుడు దర్శనమిచ్చిన పదవ రోజున బక్రీద్ పండుగ జరుపుకుంటారు. ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం, ఈద్-ఉల్-అధా ఇస్లామిక్ క్యాలెండర్ చివరి నెలలో




జరుపుకుంటారు. ఈద్ తర్వాత రెండు నెలల తర్వాత బక్రీద్ జరుపుకుంటారు. బక్రీద్ ఇస్లాంలో త్యాగానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. బక్రీద్ నాడు, ఈద్-ఉల్-ఫితర్ నాడు అంటే, ఈద్ పండుగ రోజున గొర్రెలను బలి ఇస్తే, షావికి ఖీర్ తయారు చేసి, పొరుగువారికి, కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తారు.

ఈ రోజున, ఈద్గాలు మరియు మసీదులలో ప్రార్థనలు చేస్తారు. బక్రీద్ రోజున, ఉదయం నమాజ్ చేయడంతో ఆచారం ప్రారంభమవుతుంది. ఈ సంతోషకరమైన సందర్భాలలో పేదలకు సహాయం చేయాలని ఇస్లాంలో చెప్పబడింది. బక్రీద్ రోజున ఏ జంతువును బలి ఇచ్చినా దాని మాంసాన్ని మూడు భాగాలుగా కట్ చేయాలి. ఈ 3 భాగాలలో కొంత భాగాన్ని పేదలకు పంచాలి. రెండవ భాగాన్ని బంధువులకు పంచి, మూడవ భాగాన్ని ఇంటివారు ఉపయోగించాలనే సంప్రదాయం ఉంది. బక్రీద్ ముస్లిం సమాజం యొక్క పవిత్ర పండుగ, ఇబ్రహీం త్యాగం మరియు అల్లాకు విశ్వాసుల భక్తిని గుర్తుచేసే రోజు.

★★★

# బహుమతి

శింగిరాజు శ్రీనివాసరావు

సూర్యుని కాంతి విశాలంగా పరుచుకోవడం లేదు
నేటి మనిషి మనసులా సంకుచితమయింది
ఎవరికి వారే యమునాతీరేలా నడుస్తున్నది సమాజం
అడుగు దూరంలో ఉన్నా, ఆమడ దూరంలో ఉన్న
చందాన

అన్నం పెట్టే వేళ, అమ్మ చందమామను చూపడం
లేదు
'ఐపాడు' లో చుక్కల లోకాన్ని చూపించి ముద్దలు
పెడుతున్నది
ముద్దుమాటల బిడ్డకు, బాలల కథలు చెప్పడం లేదు
చెవులు బద్దలయ్యే డ్రమ్ బీటులతో ఉత్సాహ
పరుస్తున్నది

పరిగెత్తడాలు, మట్టిలో ఆడుకోవడాలు, మచ్చుకైనా
లేవు
అరచేతి మాయపేటికలో వికృత వీడియో క్రీడలు తప్ప
నాలుగు సంవత్సరాలు దాటకముందే నాలుగు కళ్ళు
తిష్టవేసిన చోటునుంచి కదలక పెరిగిపోతున్న
ఊబకాయం

ర్యాంకుల కోసం పసితనాన్ని ఇరుకుగదులలో
బంధిస్తున్నారు
ఆత్మీయతలను, స్నేహాలను దూరం చేసి ఏకాకిని
చేస్తున్నారు
పసివయసులో పదిమంది మధ్య తిరిగి ప్రేమను
పంచలేనివాడు
పెరిగిన తరువాత మాత్రం పెద్దలకు ప్రేమను ఎలా
పంచగలడు?

పళ్ళెం పట్టుకుని బిచ్చగాడికి మల్లె హాస్టలులో
పెరిగినవాడు
మీ కంచాలలో అంత బువ్వను ఎలా పెట్టగలడు?
కన్నబిడ్డను బొడ్డు ఊడకముందే ఒడికి దూరం
చేసుకుంటే
ఆ పసి హృదయానికి అమ్మ ప్రేమ మాధుర్యం ఎలా
తెలుస్తుంది?

స్వర్ణదశ వంటి బాల్యాన్ని బిడ్డలకు ఎండమావిని
చేయకండి
వికసించే విరుల మీద విషపు చరవాణి కిరణాల
పడనీయకండి
పసిప్రాయాన్ని శీతలీకరణ గదులలో బంధించి
హింసించకండి
నింగిలోని పతంగంలా స్వేచ్ఛగా తిరగనివ్వండి

అమ్మభాషలో ఆనందంగా సప్తస్వరాలను
ఆలపించనివ్వండి
అందమైన బాల్యాన్ని కన్నబిడ్డకు బహుమతిగా
అందించండి

★★★★★

## నడుస్తున్న చరిత్ర

# టీ కప్పులో పరుగుల తుఫాన్



గత రెండు నెలలుగా యువతను ఉర్రుతలూగించిన 20/20 క్రికెట్ ఐ .పి .ఎల్ క్రికెట్ టోర్నీ ముగిసిందో లేదో ఇప్పుడు 20/20 పోట్టి క్రికెట్ ప్రపంచ కప్పు మొదలవ్వ బోతోంది . మరో నెల పాటు ఇటు క్రికెట్ అభిమానులకు , అటు బెట్టింగ్ రాయుళ్ళకు పండగే పండగ క్రికెట్ రూపు రేఖలను మార్చేసిన టీ20 ఫార్మాట్ గత కొద్దికాలంగా క్రికెటేతర దేశాలకు వేగంగా వ్యాపించింది. ఇందులో భాగంగా ఈసారి ఏకంగా ఇరవై దేశాలు టీ20 విశ్వకప్ పాల్గొంటున్నాయి. 2007 నుంచి ఇప్పటివరకు ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక దేశాలు పాల్గొంటును అతి పెద్ద టోర్నీ ఇదే.

ఎప్పుడో 16వ శతాబ్దం చివర్లో ఇంగ్లండ్ లో పుట్టిన క్రికెట్ 18వ శతాబ్దంలో ఆ దేశంలో ప్రముఖ క్రీడగా వేళ్లూనుకుంది. ఆపై 19, 20వ శతాబ్దాలలో విశ్వవ్యాప్తమైంది. 1877లో టెస్ట్ క్రికెట్ అధికారికంగా ప్రారంభంకాగా..ఆ మ్యాచ్లు వీక్షించడం ఓ అద్భుత అనుభూతి. ఇక 1971లో వన్డే మ్యాచ్ల ఆవిర్భావం క్రికెట్లో ఓ సంచలనం. అప్పటిదాకా 3ఐదు రోజుల మ్యాచ్లు తిలకించిన క్రికెట్ ఫ్యాన్స్కు ఒక రోజులో మ్యాచ్పూ 3ర్తయి విజేత కూడా నిర్ణయం కావడం వింత అనుభూతి ఇచ్చింది.

ఇలా ఐదు దశాబ్దాలకు పైగా టెస్ట్ల తోపాటు వన్డేలను ఎంజాయ్ చేసిన అభిమానుల ఎదుటకు టీ20ల రూపంలో మరో నయా క్రికెట్అం దుబాటులోకి వచ్చింది. ఇంగ్లండ్లో 1972లో మొదలైన ప్రతిష్ఠాత్మక బెన్సన్ అండ్ హెడ్జెస్ కప్ వన్డే టోర్నమెంట్ 2002లో రద్దయింది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) మరో వన్డే టోర్నీ ఆలోచన చేసింది. మరీముఖ్యంగా యువ ఫ్యాన్స్ను – ఆకర్షించడం ఎలా అనే విషయమై మేధోమథనం చేపట్టింది. 'వన్డే' అంతా స్టేడియంలో కూర్చోవడం బోర్గా ఫీలయ్యే కొత్తతరం అభిమానులకు నచ్చే ఫార్మాట్కోసం చర్చలు జరిపింది.

ఈక్రమంలో ఒక్కో ఇన్నింగ్స్ 20 ఓవర్ల చొప్పున ఆడే ఆట తెరపైకొచ్చింది. అలా ఈ పొట్టి క్రికెట్కు అడుగులు పడ్డాయి. మొట్టమొదటి అధికారిక టీ20లు 2003, జూన్13న ట్వంటీ20 కప్ పేరిట ఇంగ్లండ్ కౌంటీల్లో

# నడుస్తున్న చరిత్ర




మొదలయ్యాయి. క్రికెట్లో ఈ కొత్త తరహా ఆటకు ఫ్యాన్స్ పోటెత్తసాగారు. 2004. జూలై 15న ప్రఖ్యాత లార్డ్స్ స్టేడియంలో తొలి టీ20 మ్యాచ్ మిడిలెసెక్స్–సర్రే జట్ల మధ్య జరిగింది. ఆ మ్యాచ్కు రికార్డు స్థాయిలో 27,509 మంది అభిమానులు హాజరయ్యారు. ఇక అప్పటినుంచి ప్రపంచ క్రికెట్లో టీ20ల ప్రాభవం మొదలైంది. పొటీ క్రికెట్కు అనూహ్యంగా పెరుగుతున్న ఆదరణను గమనించిన ంతర్జాతీయ క్రికెట్మండలి (ఐసీసీ) ఈ ఫార్మాట్లో వరల్డ్కప్లకు శ్రీకారం చుట్టింది. అలా 2007లో తొలి టీ20 ప్రపంచ కప్ మొదలైంది. ఈ వరల్డ్ కప్ తర్వాత 2 భారత్లో ప్రారంభమైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) పొట్టి క్రికెట్లో మెగా హిట్. ఐపీఎల్ ఆదిగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో టీ20 లీగ్ల ప్రారంభమయ్యాయి. ఇక..ఇప్పటికి ఎనిమిదిసార్లు టీ20 వరల్డ్ కప్ జిగింది. రెండేళ్లకోసారి నిర్వహించే 12 ప్రపంచ కప్ ఎప్పటికప్పుడు క్రికెట్ ఫ్యాన్స్ను ఊర్రూతలూగిస్తోంది. ఎనిమిదిసార్లు వరల్డ్ కప్ జరగ్గా..వెస్టిండీస్ (2012, 2016), ఇంగ్లండ్ (2010, 2022) జట్లు రెండేసి సార్లు టైటిల్నెగ్గాయి. భారత్ (2007), పాకిస్థాన్ (200 శ్రీలంక (2014), ఆస్ట్రేలియా (2021)ఒక్కోసారి విజేతలుగా నిలిచాయి.తొమ్మిదోసారి జరిగే ఈ మెగా టోర్నీకి అమెరికా, వెస్టిండీస్ ఆతిథ్యమిస్తున్నాయి.

చారిత్రక ఆధారాలనుబట్టి 1709లోనే అమెరికాలో క్రికెట్ ఆడినట్టు తెలుస్తోంది. 1739లో ఓ వార్తపత్రికలో క్రికెటర్ల కోసం ఓ ప్రకటనను కూడా ముద్రించారట. 1833లో ఏర్పాటు చేసిన హార్వర్డ్ కాలేజ్ క్లబ్బు యూఎస్ తొలి క్లబ్ భావిస్తున్నారు. కాగా, 1895 జూలైలో కెనడా, అమెరికా మధ్య తొలి అంతర్జాతీయ మ్యాచ్ జరిగింది. కానీ, 19వ శతాబ్దానికి కొచ్చేసరికి బేస్బాల్వైపు ఎక్కువ ఆకరణ పెరిగింది. దీంతోపాటు ఐసీసీ కూడా కామన్వెల్త్ దేశాలపైనే ఎక్కువగా దృష్టి సారించడంతో.. యూఎస్లో క్రికెట్ వెనుకబడింది. అయితే, ఐసీసీ 1965 లో సహసభ్య దేశం హోదా ఇవ్వడంతో... 20వ శతాబ్దం నుంచి పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. వరల్డ్కప్ లాంటి ఈవెంట్ల ప్రత్యక్ష ప్రసారం కూడా ఊపందుకొంది.

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 2024లో జరిగే టి20 ప్రపంచకప్ నిర్వహణ హక్కుల ప్రకటన వెలువరించింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా క్రికెట్ బోర్డు, వెస్టిండీస్ క్రికెట్ బోర్డు కలసి సంయుక్తంగా ఈ అవకాశం కోసం బిడ్ వేశాయి. అమెరికాలో కొత్తగా క్రికెట్ను అభివృద్ధి చేసేందుకు వచ్చిన అవకాశం... కరీబియన్ దీవుల్లో కొత్త తరంలో క్రికెట్పై తగ్గిపోతున్న ఆసక్తిని పెంచేందుకు ఈ రెండు దేశాల బోర్డులు కలసి ముందుకు వెళ్లాలని 2019లోనే నిర్ణయం తీసుకున్న తర్వాత సంయుక్త బిడ్డు సిద్ధమయ్యాయి. అమెరికాలాంటి అగ్రరాజ్యంలో క్రికెట్కు ఇప్పటి వరకు ఉన్న ఆదరణ అంతంత

మాత్రమే. దేశంలోని వివిధ జట్లలో కూడా దక్షిణాసియా దేశాల నుంచి వచ్చినవారే సభ్యులుగా ఉంటున్నారు. అయితే వాణిజ్యపరంగా ఆ దేశంలో




మంచి అవకాశాలు ఉండటం కూడా అమెరికాను ఐసీసీ ప్రోత్సహించేందుకు మరో కారణం. పైగా 2028లో లాస్ ఏంజెలిస్లో జరిగే ఒలింపిక్స్ క్రీడల్లో కూడా టి20 క్రికెట్ను చేర్చడంతో దానికి ఒక ట్రయిలర్గా ఈ వరల్డ్కప్ ఉండనుంది. మరోవైపు విండీస్ గడ్డపై క్రికెట్కు క్రేజ్ తగ్గుతుండటంతో స్టేడియాల నిర్వహణ సరిగా లేక ఆ జట్టు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో వరల్డ్ కప్ తో కాస్త కళ పెంచే అవకాశం ఉండటంతో విండీస్ ముందుకు వచ్చింది. ఏర్పాట్ల కోసం కనీసం రెండేళ్ల సమయం తీసుకునేలా ఐసీసీ ఈ రెండు బోర్డులకు అవకాశం కల్పిస్తూ హక్కులను కేటాయించింది. క్రికెట్ విస్తరణలో భాగంగా.. టీ20 వరల్డ్ కప్ కోసం అమెరికాను ఐసీసీ ప్రత్యేకంగా ఎంపిక చేసుకొంది. ఈ కోణంలోనే లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్లో కూడా క్రికెట్ను చేర్చేందుకు కృషి చేసి సఫలమైంది. మరోవైపు ఐపీఎల్ తరహా మేజర్ క్రికెట్ లీగ్ తో దేశవాళీ క్రికెట్ యువతరాన్ని ఆకర్షిస్తోంది. 2006లో యూఎస్లో క్రికెట్ ఆడే లేదా వీక్షించే వారి సంఖ్య సుమారు 30 వేలుగా అంచనా వేస్తే.. 2017కు అది 2 లక్షలకు చేరుకొంది. ప్రస్తుతం క్రికెట్ మూలాలున్న దేశాల నుంచి వలస వచ్చిన వారు ఎక్కువగా ఈ ఆట ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో యూఎస్లో క్రికెట్ క్రమంగా వేళ్లూనుకొంటోంది.

మొత్తం 20 జట్లను నాలుగు గ్రూప్లుగా విభజించారు. ఒక్కో గ్రూప్లో ఐదు జట్లు ఉన్నాయి. ప్రతిజట్టూ తమ గ్రూప్లో ఉన్న మిగతా నాలుగు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. పాయింట్లపరంగా ప్రతిగ్రూప్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు (మొత్తం 8) తర్వాత దశ సూపర్ ఎయిట్కు అర్హత సాధిస్తాయి. ఇక్కడ టీమ్లను రెండు గ్రూప్ లుగా విభజిస్తారు. ప్రతిటీమ్ తన గ్రూప్లో ఉన్న మిగతా 3 జట్లతో తలపడుతుంది. టాప్–2 టీమ్స్ సెమీఫైనల్కు చేరతాయి. సెమీఫైనల్లో గెలిచిన రెండు జట్లు టైటిల్ కోసం ఫైనల్లో తలపడతాయి. అగ్రరాజ్యం అమెరికాలో

## ప్రపంచ కప్పు విశేషాలు కొన్ని

1. టి20 ప్రపంచకప్ చరిత్రలో భారత్ మొత్తం 44 మ్యాచ్లు ఆడింది. ఇందులో 27 విజయాలు, 15 పరాజయాలు ఉన్నాయి. ఒక మ్యాచ్ 'టై' గా ముగియగా మరో మ్యాచ్ రద్దయింది.

2. టోర్నీలో అత్యధిక స్కోరు 260–శ్రీలంక; కెన్యాపై 2007లో టోర్నీలో అత్యల్ప స్కోరు39 –నేదర్లండ్స్; శ్రీలంకపై 2014లో

3. 172పరుగులపరంగా అతి పెద్ద విజయం –శ్రీలంక: కెన్యాపై 2007లో

4. అత్యధిక పరుగులు 1142సాధించిన బ్యాటర్ విరాట్ కోహ్లి (భారత్ : 25 ఇన్నింగ్స్ లలో)

5.వరల్డ్ కప్లో మొత్తం సెంచరీల సంఖ్య 11

6. అత్యధిక వ్యక్తిగత స్కోరు 123– బ్రెండన్ మెకల్లమ్, న్యూజీలండ్: బంగ్లాదేశ్పై 2012లో

7. అత్యధిక స్ట్రయిక్ రేటు 144–జోస్ బట్లర్; ఇంగ్లండ్

8. అత్యధిక సార్లు 50 పైచిలుకు స్కోర్లు 14–విరాట్ కోహ్లి

9. అత్యధిక సిక్సర్లు 63–క్రిస్ గేల్ వెస్టిండీస్)

10. ఒక టోర్నీలో సాధించిన అత్యధిక పరుగులు 319–విరాట్ కోహ్లి – 2014లో

11. టోర్నీలో అత్యధిక వికెట్లు 47–షకీబ్ అల్ హసన్: బంగ్లాదేశ్

12. ఒక మ్యాచ్ లో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 6 / 8 –అజంతా మెండిస్, శ్రీలంక: జింబాబ్వేపై 2012లో

13.ఒక మ్యాచ్ లో ఇచ్చిన అత్యధిక పరుగులు 64–జయసూర్య, శ్రీలంక : పాకిస్తాన్ పై 2007లో

14. ఒక టోర్నీలో పడగొట్టిన అత్యధిక వికెట్లు 16–హసరంగ, శ్రీలంక: 2021లో

15. అత్యధిక మ్యాచ్లు ఆడిన ప్లేయర్ భారత్: రోహిత్ శర్మ

ఈసారి పొట్టి ప్రపంచ కప్ జరగనుండడంతో ఐసీసీ ఆ దేశానికి తగ్గట్టుగా ఘనమైన ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో విఖ్యాత ఆటగాళ్లను మెగా టోర్నీకి బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేసింది. అన్నింటికంటే ముఖ్యంగా పరుగుల చిరుత, ప్రపంచ రికార్డుల వీరుడు ఉస్సేన్ బోల్ట్ ప్రధాన ఆకర్షణ. టీమిండియా మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్, యూనివర్స్ బాస్ క్రిస్ గేల్, పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీదిని బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించింది. టీ20లలో ఫటాఫట్ బ్యాటింగ్ ఎలాంటిదో ట్రాక్పై జమైకా వీరుడు ఉసేన్ బోల్ట్ మెరుపు పరుగు అలాంటిదే. కళ్లు తెరిచే లోపు బంతి సిక్సర్గా వెళ్లడం.. క్షణాల్లో బోల్ట్ 100 మీ.రేస్ ను పూర్తి చేయడం ఎంత ఉద్వేగభరితం. అందుకే ఈసారి పొట్టి ప్రపంచ కప్పుకు బోల్ట్ను బ్రాండ్ అంబాసిడర్గా ఐసీసీ నియమించడం. కరీబియన్ దీవుల బాలలకు క్రికెట్పట్ల సహజంగా ఉండే ఆసక్తే చిన్నతనంలో బోల్టు ఆ ఆటవైపు అడుగులు వేయించింది. కానీ తర్వాత అథ్లెటిక్స్పై అతడు దృష్టి సారించాడు. ఏకంగా ఎనిమిది ఒలింపిక్స్ స్వర్ణాలతో ట్రాక్, ఫీల్డ్లో తన పేరిట ఓ అధ్యాయాన్నే లిఖించుకున్నాడు. అలాంటి బోల్ట్ ప్రచారకర్తగా టీ20 వరల్డ్ కప్ నకు మరింత వన్నె తెస్తాడని ఐసీసీ భావిస్తోంది.

టీ20లలో యువరాజ్ బ్యాటింగ్ విన్యాసాల గురించి ఏమని

వర్ణించగలం. 2007లో సౌతాఫ్రికా ఆతిథ్యమిచ్చిన మొట్టమొదటి టీ20 వరల్డ్ కప్లో ఇంగ్లండ్తో మ్యాచ్లో యువరాజ్ సిక్సర్ల మోత, సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై మెరుపు ఇన్నింగ్స్ పొట్టి క్రికెట్లో అరుదైన ఘట్టాలుగా నిలుస్తాయి. తొలి టీ20 ప్రపంచ కప్లో ధోనీ కెప్టెన్సీలో భారత జట్టు విజేతగా నిలవడంలో యువీది విలువైన పాత్ర. డర్బన్లో జరిగిన పోరులో ఇంగ్లండ్ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ ఆరు బంతుల్ని ఆరు సిక్సర్లుగా మలుస్తూ యువరాజ్ చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు.

పొట్టి క్రికెట్కు తన బ్యాటింగ్తో కొత్త సొబగులు అద్దిన ఆటగాడు క్రిస్ గేల్. టీ20లలో ఒకటి రెండు సెంచరీలు కొట్టడానికే ఆటగాళ్లు ఆపసోపాలు పడిపోతే.. కనీవినీ ఎరుగని రీతిలో 22 శతకాలు సాధించడం గేల్ సత్తాకు నిదర్శనం. అంతేకాదు ఈ ఫార్మాట్లో వ్యక్తిగత అత్యధిక స్కోరు (175 నాటౌట్)
రికార్డు కూడా ఈ జమైకా వీరుడి సొంతం. 2012, 2016లో టీ20 ప్రపంచ కప్ నెగ్గిన వెస్టిండీస్ జట్టులో గేల్ సభ్యుడు. .

పాకిస్తాన్కు చెందిన లెజెండరీ ఆల్ రౌండర్ షాహిద్ అఫ్రీది ఆరు టీ20 వరల్డ్కప్లో ఆడాడు. 2009 వరల్డ్కప్లో తమ దేశానికి ట్రోఫీని అందించడంలో కీలక భూమిక
పోషించాడు. సెమీస్, ఫైనల్ రెండు మ్యాచ్ల్లోనూ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కూడా అఫ్రీదీనే. అంతకుముందు 2007 టోర్నీలోనూ పాక్ జట్టును ఫైనలు చేర్చాడు. అంతేకాదు ప్లేయర్ ఆఫ్ టోర్నీగానూ నిలిచాడు. అతని కెరీర్ లోని కొన్ని అత్యుత్తమ క్షణాలు ఈ టీ20 వరల్డ్కప్ విజయాలతో ముడిపడివున్నాయనడంలో సందేహం లేదు

ఇప్పటి వరకు విజేతలు:

20 07–భరత్
భారత్ (20 ఓవర్లలో 157/5)
రన్నరప్: పాకిస్తాన్ (19.4 ఓవర్లలో 152 ఆలౌట్)
ఫైనల్లో భారత్ 5 పరుగుల తేడాతో గెలిచింది.

2009 –పాకిస్తాన్
పాకిస్తాన్ (18.4 ఓవర్లలో 139/2)
రన్నరప్: శ్రీలంక (20 ఓవర్లలో 138/6)
ఫైనల్లో పాకిస్తాన్ 8 వికెట్ల తేడాతో గెలిచింది.

20 10–ఇంగ్లాండ్ ఇంగ్లండ్ (17 ఓవర్లలో 148/3)
రన్నరప్: ఆస్ట్రేలియా (20ఓవర్లు 147/6)
ఫైనల్లో ఇంగ్లండ్ 7 వికెట్ల తేడాతో గెలిచింది.

20 12–వెస్టిండీస్
వెస్టిండీస్ (20 ఓవర్లలో 137/6)
రన్నరప్: శ్రీలంక (18.4 ఓవర్లలో 101 ఆలౌట్)
ఫైనల్లో వెస్టిండీస్ 36 పరుగుల తేడాతో గెలిచింది.

20 14 –శ్రీలంక
శ్రీలంక (17.5 ఓవర్లు 134/4)
రన్నరప్: భారత్ (20 ఓవర్లలో 130/4)
ఫైనల్లో శ్రీలంక 6 వికెట్ల తేడాతో గెలిచింది.

20 16 –వెస్టిండీస్
వెస్టిండీస్ (19.4 ఓవర్లలో 161/4)
రన్నరప్: ఇంగ్లండ్ (20 ఓవర్లలో 155/9)
ఫైనల్లో వెస్టిండీస్ 6 వికెట్ల తేడాతో గెలిచింది.

20 21 –ఆస్ట్రేలియా
ఆస్ట్రేలియా (18.5 ఓవర్లలో 173/2)
రన్నరప్: న్యూజీలాండ్ (20 ఓవర్లలో 172/4)
ఫైనల్లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో గెలిచింది.

20 22–ఇంగ్లాండ్
ఇంగ్లండ్ (19 ఓవర్లలో 138/5)
రన్నరప్: పాకిస్తాన్ (20 ఓవర్లలో 137/8)
ఫైనల్లో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో గెలిచింది

***2024 -విజేత ?***



# అంతర్నేత్రం



## నిజంలో బ్రతకండి

సాధారణంగా మన చుట్టూ జరిగే సంఘటనలే మనలోని ఆనంద నైరాశ్యాలకు కారణాలవుతాయి. తనలో ఉన్న ఆనందాన్ని గుర్తించలేక, మనవికాని విషయాలపై దృష్టి కేంద్రీకరించి ఆనందానుభవాల్ని కోల్పోతున్నాం. నిజమైన ఆనందాన్ని తెలుసుకోలేక అజ్ఞానంతో నిర్వేదంలో మునిగిపోతున్నాం. మనకేం కావాలో, మన మనసుకు ప్రశాంతత కలిగించే వాటిని తెలుసుకోగలిగితే బాహ్యాంతరాల్లో అంతటా ఆనందం కనబడుతుంది.

అర్థంలేని ఆలోచనల వెంట పరుగుతీస్తూ మనిషి అధోలోకాలకు చేరుకుంటున్నాడు. ఏది నిజమైన మార్గమో తెలుసుకోగలిగితే చికాకులు వాటంతటవే తొలగిపోతాయి.

# పరిణితి

కాబట్టి మనం కూడా మనచుట్టూ జరిగే మనకవసరంలేని వాటిమీద దృష్టి పెడితే మనలోని ఇంధనం కరిగిపోయి నిర్వీర్యమయిపోతాం. మనకేది కావాలో మనం తెలుసుకుని నిజంలో బ్రతికిన రోజు మనం జీవించడం ప్రారంభిస్తాం.

ఒక రాజుగారు తన భార్యకు మచ్చటపడి రత్నాల హారాన్ని బహుకరించాడు. కాని ఒకరోజు ఆ హారం కనిపించకుండా పోయింది. ఎక్కడ వెదికినా ఫలితం లేకుండా పోయింది. చివరకు రాజుగారు హారం వెతికి తెచ్చిచ్చిన వారికి గొప్ప బహుమానం ఇవ్వబడుతుందని చాటింపేయించాడు. ఒకరోజు ఒక యువకుడు మురుగు కాలువ ప్రక్కగా నడిచి వెళ్తుంటే, ఒకచోట ఏదో తళుక్కున మెరిసినట్టయింది. మరుగు కాలువలో రత్నాలహారం కనిపించింది. రాజుగారి బహుమానానికి ఆశపడి, దుర్గంధభూయిష్టమైన మురికి కాలువలో దిగి హారం కోసం వెతకసాగాడు. కాని హారం కనపడలేదు. మరింత లోతుగా వళ్ళంతా మురికితో కంపు కొడుతున్నా లెక్కచేయక వెతకసాగాడు. అయినా ఫలితం కనిపించలా. తను ఉన్న స్థితిచూసి తన్నుతానే అసహ్యించుకున్నాడు. దుర్వాసనకి, దుర్గంధానికి, తనకంటుకున్న మురికిని చూసి ఏడ్వసాగాడు.

అటుగా వెళ్తున్న ఒక సన్యాసి "ఎందుకేడుస్తున్నావని" అడిగాడు. చెబితే అతనెక్కడ హారాన్ని దొరకబుచ్చుకుంటాడోనని భయపడి మౌనం దాల్చాడు. సన్యాసి పదే పదే అడగడంతో, ఇక తప్పదనుకుని "హారం గురించి" చెప్పాడు. దానికి సన్యాసి "ఓసారి తలెత్తి చూడు అన్నాడు".

తలపైకెత్తగానే, చెట్టు కొమ్మన హారం వేలాడుతోంది. ఇంతసేపు హారం ప్రతిబింబాన్ని మురికి కాలవలో చూసి అదే నిజమని భ్రమపడి ఒళ్ళంత మురికి చేసుకున్నాడు. మనం కూడా ఆ యువకుడిలా నిజమైన దెక్కడుందో తెలుసుకోలేక భ్రమల మధ్య బతికేస్తూ అదే నిజమైన బతుకను కుంటున్నాము. నిజంగా మనకేం కావాలో తెలుసుకోగలిగితే భ్రమలన్నీ అవే తొలగిపోతాయి. మన జీవితంలో ఎప్పుడూ ఆనంద క్షణాలు తారసిల్లుతూనే ఉంటాయి. కాని అలౌకిక వ్యవహారాల్లో మునిగి, వాటిని గుర్తించలేక, అనుభవించలేక పోతున్నాం.

ఒక ఆనందాన్వేషి ఆనందం ఎక్కడ లభిస్తుందో తెలుసుకోవాలని వెతుకుతూ, ఓ సన్యాసిని అర్థించాడు. దానికి ఒక సన్యాసి అతన్ని ఒక పెద్ద భవనం దగ్గరికి తీసుకెళ్ళి, చేతిలో ఓ చిన్ని నూనె పాత్రనుంచి, ఒక్క చుక్క నూనె ఒలికి పోకుండా, భవనం మొత్తం తిరిగి రమ్మన్నాడు. పాత్రపైనే దృష్టి నిలిపి, ఒక్క చుక్క కూడా కింద పడకుండా ప్రయాసతో భవన సందర్శన ముగించాడు. భవనంలోని అందమయిన శిల్పాలు, వర్ణ చిత్రాలు చూశావా? అని సన్యాసి ప్రశ్నిస్తే లేదు అని సమాధానమిచ్చాడు. అయితే మరోసారి నూనె పాత్రతో వెళ్ళి ఆ అందాలను చూసి రమ్మన్నాడు. ఈసారి భవనం అందాలను చూసే క్రమంలో నూనె చుక్కలు ఒలికిపోవడం గమనించలేదు. సన్యాసి చెప్పినప్పుడే తన తప్పు గ్రహించగలిగాడు.

కాబట్టి మనం కూడా మనచుట్టూ జరిగే మనకవసరంలేని వాటిమీద దృష్టి పెడితే మనలోని ఇంధనం కరిగిపోయి నిర్వీర్యమయిపోతాం. మనకేది కావాలో మనం తెలుసుకుని నిజంలో బ్రతికిన రోజు మనం జీవించడం ప్రారంభిస్తాం.

## ఈ శీర్షిక మీదే

# కొంటె ప్రశ్న –చిలిపి జవాబు

కిందటి నెల ప్రశ్న
ఆరోగ్యమే మహాభాగ్యం ...మరి ఐశ్వర్యమే ..
..?అంతు తెలియని రోగం
116/–రూ.బహుమతి పొందిన జవాబు:
ఈ .అలేఖ్య

ఈ నెల ప్రశ్న
కుక్క కాటుకి చెప్పు దెబ్బ ..మరి వెన్ను పోటుకి..?
జవాబులు జూన్ 25 లోపు పంపండి
sumathi.potilu@gmail.com

### సాధారణ ప్రచురణకు ఎన్నికైన జవాబులు

ఆరోగ్యమే మహాభాగ్యం ...మరి
ఐశ్వర్యమే?
..ఐదవ తనం
శింగిరాజు శ్రీనివాసరావు

ఆరోగ్యమే మహాభాగ్యం ...మరి
ఐశ్వర్యమే .. ..?
త్రిశంకు స్వర్గం
J.విజయ కుమార్

ఆరోగ్యమే మహాభాగ్యం ...మరి
ఐశ్వర్యమే .. ..?
రాజ భోగం
పొరుపల్లి అజయ్ కుమార్

ఆరోగ్యమే మహాభాగ్యం ...మరి
ఐశ్వర్యమే .. ..?
మహా భోగం
M.బాల సుబ్రహ్మణ్యం /.కె .అమృత

ఆరోగ్యమే మహాభాగ్యం ...మరి
ఐశ్వర్యమే .. ..?
నిరంతర రోగం
అవధానుల విజయలక్ష్మి

ఆరోగ్యమే మహాభాగ్యం ...మరి
ఐశ్వర్యమే?
ఈశ్వరానుగ్రహం
కె.గాయత్రి దేవి

ఆరోగ్యమే మహాభాగ్యం ...మరి
ఐశ్వర్యమే .. ..?
మాహాబలం
M.కృష్ణ కుమారి

కామెడి సీరియల్

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

"ఏరా మీ వాడు కాలనీలో  చాలామందినే  పిలిచినట్టు వున్నాడు. "
అక్కడికి  వచ్చిన వాళ్ళను చూస్తూ  అన్నారు వర్లు గారు తాతారావు తో

"అవునురా  నాకూ తెలియదు ఇంత మందిని పిలిచాడ ని,
వీళ్ళందరినీ చూస్తూవుంటే నాకూ ఆదే అనిపిస్తోంది
"పిలవటం కూడా ఒకందుకు  మంచిదే లేరా, మనం అనుకున్న
పని కూడా కాస్త తెలికాగా  అయిపోతుంది..
"అవునవును  మనమే వీళ్ళందరితో ఒక మీటింగ్ పెట్టాలి అనుకున్నాము

**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉంది ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టర్ని కలవల్నుకుంటారు వర్లు గారు . మునిసిపల్ కమిషనర్ ణి కలిసిన ఫలితం ఉండదు .హెడ్ కానిస్టేబులు రంగనాథం శంకరం దగ్గరకు చిన్న చిన్న కేసులు తీసుకువస్తుంటాడు .తాతారావు కొడుకు పద్మనాభం అందరిని పార్టీకి పిలుస్తాడు.
**ఇక చదవండి**

కదా ?"

"ఎస్ .."అంటూ అక్కడికి వచ్చిన వారందరిని తెరిపారా చూడటం మొదలు పెట్టాడు వర్లు గారు..
"ఏమిట్రా అంతలా చూస్తున్నావు ! అనుమానంగా అడిగాడు తాతారావు
'ఏమిలేదురా, ఇక్కడ కొచ్చిన వాళ్ళలో చాల మంది మన కాలనికాదేమో అనిపిస్తోంది "

"దాందేముంది వాడి స్నేహితులు కూడా వుండి వుం వచ్చు వాడి ఆఫీస్ లో కొలీగ్స్ కుడా.."అంటూ ఎదో చెప్పబోయాడు తాతారావు

"ఇంతకీ మీవాడెక్క పని చేస్తున్నాడు "
"నీకు తెలియనట్టు అడుగు తావేరా రిజిస్ట్రార్ ఆఫీస్ లో క్లర్క్
" అవును కదా? మర్చిపోయాను. అయితే బాగానే సంపాదిస్తున్నాడన్న మాట, ఈ పార్టి చూస్తుంటే నే తెలుస్తోంది."
"ఏమోరా నేను అంతగా పట్టించుకొను "
"నువ్వు ఎప్పుడు ఏమి పట్టించుకున్నావు కాబట్టి ఇది పట్టించుకోటానికి "వర్లు గారుం వెక్కిరింతగా అన్నారు
" కొన్ని పట్టించుకోకుంటేనే మంచిదిరా మనస్పాంతి ఉంటుంది "
" అదీ నిజమేరా "
"ఏమిటి మామయ్య స్నేహితులిద్దరు తీవ్రంగా చర్చించుకుంటున్నారు "అటుగా వచ్చిన పద్మనాభం భార్య హరిణి అడిగింది
'ఏం లేదమ్మా పిచ్చా పాటి ఏదో ఒకటి ఉబుసుకు పోక "వర్లు గారి సమాధానం



"అవునమ్మాయి చాలా మందిని పిలిచినట్టు వున్నారు " తాతారావు నసిగాడు..
"అవును మామయ్య కాలనీలో వాళ్ళు ఆయన స్నేహితులు., ఆఫీసులో వాళ్ళు "బదులిచ్చింది హరిణి

స్నేహితులు కాస్త ఎక్కువే మనోడికి " వర్లు గారు

అంటే వాళ్ళలో చాలా మంది బిల్డర్లె మామయ్య ఆయన రిజిస్ట్రేషన్ఆఫీసులో పని చేస్తున్నారు కదా! అంటూ ఎవరో పిలిచినట్టు గా అటు వెళ్ళింది

" అయితే మీ వాడి సంపాదన

# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి
# కడుపుబ్బా నవ్వించే
# కామెడి సీరియల్

బాగానే వుండి వుండాలి”

వర్లు ఆరి ప్రశ్నకు తాతారావుకి ఏమి సమాధానం చెప్పాలో అర్థఒ కాక.”“అలాంటి వాడు కాదేమో ?”

“చూద్దాం ..”

★★★

“కంగ్రాట్స్ ..మొత్తానికి ఓ ఇంటి వాడవయ్య వు” అక్కడి వచ్చిన ఓ బిల్డర్

“ఈ ఇల్లు సొంతది కాదండీ.. “పద్మ నాభం జవాబు

“సొంత ఇల్లు మాత్రం ఎంత సేపులో కొంటావు –మాతో సహకరిస్తే రేపే ఓ ఇల్లు నిదవుతుంది “ఓవంకర నవ్వు నవ్వుతూ అన్నాడు బిల్డర్
“చూద్దాం లెండి..” సున్నితంగా తిరస్కరించాడు.

“ఏమిటూ ) వాడేదో! నీకు అలహా ఇస్తున్నాడు. దగ్గర కొచ్చి చిన్నగా చెవిలో అన్నాడు శంకరు.
“ నాకు ఇలాంటి వాళ్ళు రోజుకి ఇద్దరు, ముగ్గురు తగులుతారు, నవ్వుతూ వెళ్ళి పోవటమే”

“లేక పోతే ...”

“ లేకపోతే ఏమిట్రా ...వీళ్ళది ఓ పెద్ద మాఫియా. ప్రభుత్వాలనే మార్చగల శక్తి వీళ్ళది “

“అవునా...”

“అవునా అంటావు ఏమిట్రా ,ఆపార్టీ ఈ పార్టీ అని లేదు , అన్ని రాజకీయ పార్టీలు నిధుల కోసం వీళ్ళ మీద ఆధార పడవలసిందే.అందుకే ఎవరు అధికారంలో ఉన్నా విల్లజోలికి మాత్రం రారు . ఎందుకు గొడవలని మధ్యే మార్గంలో పోతుంటా "
“మరి అలాంటప్పుడు వీళ్ళతో చేయి కలిపితే డబ్బుకి డబ్బు ,పరపతికి పరపతి..”

“చెయ్యి కలిపితే, అడ్డమైన వెధవ పనులు చెయ్యమని వెంట పడతారు . ముఖ్యంగా దొంగ రిజిస్ట్రేషన్లు చెయ్యాలి .ఎవరివో స్థలాలకి దొంగ కాగితాలు పుట్టించి వాటిని రిజిస్ట్రషన్ చెయ్యమంటారు , అవి బయట పడితే పోయేది నా ఉద్యోగం”
“ అంత దాకా రానిస్తానా, నేనులేనా”” అంటు నవ్వాడు శంకరం. శంకరంతో శృతి కలిపాడు పద్మనాభం

ఇంతలో ఇంటి ముందు ఓ బిఎమ్ డబ్ల్యు కారు వచ్చి ఆగాటం. చూశారు మిత్రు లిద్దరూ.

ఎవరై వుంటారు అణి కారు వంక కన్నార్పకుండా కుండా చూస్తున్న వాళ్లకు

కారులో నుంచి ఓ 30–35. మధ్య వయస్సు వున్న వ్యక్తి కారు దిగటం, దిగటందిగటం నేరుగా నడుచుకుంటూ, అతను వాళ్ళ దగ్గరకు రావటం క్షణాల్లో జరిగిపోయాయి

“హాయ్, ఐ యామ్ హరేష్ ఎమ్డి కల్పతరు ఇన్ఫ్రా “ అంటూ తనని తాను పరిచేయం చేసుకున్నాడు

చెయ్యి ముందుకు సాచాడు షేక్ హ్యాండ్ ఇస్తున్నట్టు

ఇంతలో అతన్ని చూడగానే అక్కడ ఉన్న వాళ్ళలో సగం మంది అతని చుట్టా చేరారు...అతని చెయ్యి అందుకోతానికి

కల్పతరు ఇన్ఫర పేరు దేశంలోనే ఎవ్వరు వినని వాళ్ళు ఉండరు . దేశం లోని ప్రతి మెట్రో నగరం లో వాళ్ళు కట్టిన అపర్ట్మెంటు కనీసం పదాన్న ఉండాల్సిందే .

ఇప్పు ఇక్కడ సిటీ లో కుడా ఇప్పటికే ఓ పది ప్రాజక్టు లు పూర్తి చేసి ఉంటారు .

(ఇంకా ఉంది )

## కిరాణా షాప్‌కు వెళ్లి..

# కోటీశ్వరుడైన డ్రైవర్



అదృష్టం ఎప్పుడు ఎవరికి ఏ రూపంలో వస్తుందో అస్సలు ఊహించలేం. అప్పటివరకు కటిక పేదరికంలో బతికిన వారు.. రాత్రికి రాత్రే కోటీశ్వరులు అయిన వారు చాలా మంది ఉన్నారు. కష్టపడకుండా కేవలం అదృష్టంతో ధనవంతులు కావాలని కోరుకునేవారు చాలా మంది లాటరీ టికెట్లు కొంటూ ఉంటారు. అయితే ఇలా లాటరీ టికెట్లు కొనుగోలు చేసి.. లక్కీ డ్రాలో విజేతగా నిలిచి కోట్లు కొల్లగొట్టిన వారు చాలా మంది ఉంటారు. ఇక లాటరీ టికెట్లు కొనేందుకు సర్వం అమ్మేసి డబ్బులు పెట్టి.. అప్పులు చేసి దివాళా తీసిన వారు కూడా చాలా మందే ఉంటారు. అయితే కొందరికి మాత్రమే అదృష్టం వరిస్తే.. చాలా మంది మాత్రం వారు ఖర్చు పెట్టిన టికెట్ డబ్బులు కూడా వెనక్కి రావు. అయినప్పటికీ లాటరీ టికెట్లు కొనడం మాత్రం వారు ఆపకుండా కొనసాగిస్తూనే ఉంటారు. అయితే ఈ లాటరీ టికెటే ఓ ట్రక్కు డ్రైవర్.. తలరాతను మార్చేసింది. ఏకంగా రూ.4 కోట్ల లాటరీ తగిలింది.

అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలో ఈ సంఘటన జరిగింది. సౌత్ బోస్టన్ వర్జీనియాకు చెందిన రస్సేల్ అనే ట్రక్కు డ్రైవర్.. కిరాణా సామాన్ల కోసం ఓ దుకాణానికి వెళ్లాడు. సామాన్లు అన్నీ తీసుకున్న తర్వాత అక్కడ స్క్రాచ్ ఆఫ్ లాటరీ టికెట్‌ను రస్సేల్ కొనుగోలు చేశాడు. షాపింగ్ అంతా పూర్తి చేసుకున్న తర్వాత ఆ లాటరీ టికెట్‌ను స్క్రాచ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. షాపింగ్ అయిపోయిన తర్వాత పార్కింగ్‌లోకి వెళ్లిన రస్సేల్.. ఆ లాటరీ టికెట్‌ను స్క్రాచ్ చేసి చూడగా.. ఒక్కసారిగా నోరెళ్లబెట్టాడు. ఏకంగా ఆ లాటరీలో 5 లక్షల డాలర్లు అంటే మన భారత కరెన్సీలో ఏకంగా రూ.4 కోట్లు గెలుచుకున్నాడు.

అయితే తనకు అంత మొత్తంలో లాటరీ రావడం పట్ల రస్సేల్ ఆనందంలో మునిగిపోయాడు. తాను ఎన్నడూ ఇంత భారీ మొత్తంలో గెలుచుకోలేదని తెలిపాడు. ఇది తనకు గొప్ప అనుభూతి అని చెప్పాడు. అంతేకాకుండా లాటరీలో వచ్చిన డబ్బుతో.. తనకు ఎప్పటి నుంచో ఉన్న హాలిడే ట్రిప్‌కు వెళ్లాలనే కోరికను తీర్చుకోనున్నట్లు పేర్కొన్నాడు. ఆ తర్వాత మిగిలిన డబ్బులను ఏం చేయాలో ప్లాన్ చేస్తానని తెలిపాడు.

# మురికి మనిషి

ఈదర శ్రీనివాస రెడ్డి

కొంతమంది జీవితాలు తెల్లకగితాల్లా ఏ మరకలు
మచ్చలు అంటకుండా మంచి గంధం వాసనలు
మల్లెపూల సువాసనలు పరిమళి స్తుంటాయి

అందుకే మనిషి గురించి రాసిన ప్రతిసారి
మట్టి పరిమళాలో శ్రమ పూల సౌరభాలో
మానవత్వపు సువాసనలో గుబాళించేవి

కొత్త వాసనలు వెదజల్లాల్సిన కాగితాలన్నీ
ఇప్పుడెందుకో కమురు కంపు కొడుతున్నాయి
నెత్తుటి మరకలు అంటాయో నాటు సార ఒలికిందో మరి

కొన్ని కాగితాలు ఒగరు వాసనల మధ్య ఉక్కిరిబిక్కిరి
అవుతున్నాయి కులం కంపుతోనో మతం మురికితోనో
డబ్బు మదం తోనో ఉప్పురికి పోయాయి మరి



మురుగు కాలవలో ముంచబడ్డ పుస్తకం లా
కంపు కొడుతున్న మనిషి మస్తకం
ఎన్ని అత్తర్లు అద్దినా అదే కుళ్ళు వాసన

కొన్నిసార్లు రాస్తుంటే కాగితం కన్నీరు పెడుతోంది
మనిషి కంటిన మలినాలన్ని మామీద రుద్ది
మమ్మల్ని చెత్త బుట్టలో పారేస్తారు ఎందుకని

ఈ నెల కథ

మొదటి బహుమతి పొందిన కథ

## .. తుది గెలుపు

.

**వాడపల్లి పూర్ణ కామేశ్వరి**

"అన్నయ్యా, నాకు ఈ విషయం తెలియవలసిన అవసరం లేదనుకున్నావా?" బాధగా అడిగాడు సాకేత్.

"అది కాదు తమ్ముడూ, యాత్రకు వెళ్ళిన నాన్నగారు పఠాన్కోట్ లో కన్నుమూసారు. అదే రోజు నీ పరీక్ష. నాన్నగారిని ఎవ్వరమూ చూసే అవకాశములేదు. పెద్దన్నయ్య ఒక్కడే వెళ్ళి అక్కడే అన్నీ ముగించి వచ్చాడు. అమ్మను కూడా తీసుకువెళ్ళలేని పరిస్థితి. నీ పరీక్షకు ఆటంకం రాకూడదని ఎవ్వరినీ చెప్పద్దని అమ్మే శాసించింది. అదే సరి అని నేనూ అనుకున్నాను. అందుకనీ..." సంజాయిషీగా చెప్పాడు చిన్నన్నయ్య.

'తన ఉన్నతి కోసమే కుటుంబమంతా తాపత్రయపడ్డారు!!' ఒక్కో రోజు ఒక్కో యుగంగా గడచిన ఆ నెల్లాళ్ళనే తలచుకుంటున్నాడు సాకేత్.

రెండు సార్లు ఓటమిని చవిచూసిన సాకేత్ కు ఇదే చివరి అవకాశము. విజయమో వీర స్వర్గమో ఇదే నిర్ణయిస్తుంది. దేన్నైతే తన జీవితలక్ష్యంగా భావించి, చేతికందిన ప్రతీ అవకాశాన్నీ వదులుకున్నాడో, అదే అందనినాడు జీవితమే శూన్యమై పోతుంది.

ముగిసిపోతుంది. 'అమ్మకు చేసిన ప్రమాణాలు నిలపెట్టకోలేని నాడు!?' ఆ ఊహనే భరించలేడు.

అంతలో పోస్ట్ వచ్చింది.

ఆపాదమస్తకమూ వణికిపోతూ 'ఆన్ ఇండియా గవర్నమెంట్ సర్వీస్' అని ముద్రించి వున్న బ్రౌను కవరును చింపుతున్నాడు సాకేత్. తన జీవితాన్ని నిర్ణయించే వార్త కోసం రెండింతలై కళ్ళు వెతుకుతున్నాయి.

ప్రభుత్వం నియామకాలకు ఉపయోగించే ఆ కవరుని చూడడమే ఒక రకమైన అనుభూతి. కవరుని చింపి లేఖలోని మొదటి వాక్యాన్ని చదడం ప్రారంభించి, క్షణం పాటు కళ్ళుమూసుకుని "భగవంతుడా! నాయందుండి నన్ను గట్టెక్కించు స్వామీ" అని వేడ్కొని కళ్ళను ఒకే చోట తదేకంగా నిలిపాడు.

'ఆన్ క్లియరింగ్ ది వైవా అండ్ ర్యాంకిగ్ 102 ఇన ది లిస్ట, యూ ఆర్ హీయర్-బై డైరెక్టెడ్ ఫర్ మసూరీ ట్రైనింగ్'

ఆ వాక్యంపై తదేకంగా నిలిచిన ఆ కళ్ళు కాంతులు చిమ్మాయి. ఆ కాంతులనూ కప్పేస్తున్నాయి అశ్రుధారలు. వణుకుతున్న తన శరీరాన్ని గిల్లి చూసాడు. కల కాదు వాస్తవమే!! ఆగిపోయిన ఉచ్ఛ్వాశనిశ్వాసాల్లోంచి మరల అప్పుడే తేరుకున్నట్టు ఒక పెద్ద శ్వాస తీసుకున్నాడు. 'అమ్మ ఆశీర్వాదము, దైవ అనుగ్రహము - జీవితం సార్థకమైంది' అనుకున్నాడు.

'ఒక తపస్సుగా తలచి చదివినా మొదటి సారి వ్రాత పరీక్ష కూడా పాస్ అవ్వక ఓడిపొగా, రెండవ సారి, వ్రాత పరీక్షలో పాసయ్యి ఇంటర్వ్యూలో నెగ్గకు రాలేక పోయాను. చెల్లెలికీ, రెండో అన్నయ్యకూ పెళ్లిళ్ళు అయ్యాక కుటుంబంలో వచ్చిన మార్పుల కారణంగా ఆస్తులు పంచుకోవలసి వచ్చింది. నాకు చదువు వుంది కనుక పెద్దన్నయ్యకే నా వాటా ఇచ్చెయ్యమని ఆస్తిని వద్దనుకున్నాను. అదే భావ్యమనిపించింది. రేపటి రోజు గడుపుకునేందుకు చేతిలో చిల్లిగవ్వ లేదు. నాదీ అని చెప్పుకునేందుకు అంగుళం స్థలమో, సెంటు పొలమో లేదు. స్వయంకృషితో నిలబడడం తప్ప వేరే గత్యంతరం లేదు. ఎంత కష్టపడినా, రెండు సార్లూ ఎదురీదలేక పోయానే?" మనసులోతుల్లోని ఆలోచనల అలజడితో గతాన్నీ, వాస్తవాన్నీ స్పృశించుకుంటున్నాడు సాకేత్.

★★★★★

ఢిల్లీ నుంచి మసూరీకి వెళుతున్న ప్రయాణం అది. కిటికీలోంచి తనపై పడుతున్న తూరుపు సూర్యకిరణాల తాకిడికి కళ్ళు నలుపుకుంటూ నిదుర లేచాడు. ప్రకృతి అందాలను కళ్ళల్లోనూ మనసులోనూ నింపుకున్నాడు. మంచు దుప్పటి కప్పుకున్న కొండల వంపుసొంపులు, జలపాతాల ఝురుల సరిగమలు, చినుకు తడికి పులకిస్తున్న పచ్చదనాల తోరణాలు, పక్షుల గానాలకు పూబాలల నాట్యాలు, చల్లటి చిరుగాలులు వీటన్నిటినీ అధిగమిస్తూ తనను తన గమ్యానికి తీసుకెళుతున్న రైలు కూత. ఆ అందమైన ప్రపంచంలోకి రా రమ్మని ప్రకృతి అందాలు పలుకుతున్నాయి. అదే సమయంలో రైలు కుదుపుకి కదులుతున్నట్టుగా మనసు లోతుల్లోని గాయాలు రేగి గుచ్చుకుంటూనే వున్నాయి.

సరిగ్గా రెండేళ్ళ క్రితం ఇదే సమయం. రెండవ సారి ఓటమి మనిషిని నిలువెల్లా కుంగదీసేసింది. విరామం తీసుకుని ఇల్లుచేరాడు. ఢిల్లీ నుంచి మకాం మళ్ళీ కత్తిపూడికి మార్చిననాడు, ఆప్యాయంగా అమ్మ అక్కున చేర్చుకుందే కానీ వదినలు గేళి చేసారు. ఆత్మగౌరవం విడువలేక, మాటలు పడలేక కుమిలి పోయాడు.

గోరుచుట్టు మీద రోకలి పోటన్నట్టు, "ఆస్తి లేదు, గర్వంగా చెప్పుకున్న ఐఏఎస్ పట్టా లేదు, ఉద్యోగంలేదు, వీడికి పిల్లనివ్వడమేమిటమ్మా" అని రెండో వదిన పుట్టింటివాళ్లతో మాట్లాడడం చెవులారా విని బాధపడ్డాడు. అమ్మతో పోలంపనులకెళుతూ అలా ఇంట్లో కాలక్షేపం చేసుకుంటూ, ఆరు నెలల విరామం తరువాత, ఈ మాటు 'దు ఆర్ డై ' తప్ప వేరే మార్గమేలేదంటున్న తన అంతర్గత స్వరం పలుకగా మళ్ళీ దృఢ సంకల్పం చేశాడు. ముందడుగు

వేసిన కాలుని వెనక్కి తీయలేక, తడబడుతున్న అడుగులను తొణకనీయక, అహర్నిశలూ కష్ట పడడ్డాడు. భగవంతుడు కరుణించి కటాక్షించి వ్రాతపరీక్షలో ఉత్తీర్ణుడైన పిమ్మట, ఇంక తిరుగులేదన్న ధైర్యం మనసులో ఏర్పడింది. పానెల్ సభ్యులే అవాక్కయ్యేయాల ఇంటర్వ్యూని ఎదుర్కొన్నాడు. పడ్డవాడెప్పుడూ చెడ్డవాడు కాదన్నట్టు, చివరి ఛాన్సులో ఐఏఎస్ దక్కిచుకుని, దాన్ని చేజిక్కించుకునేందుకు అందుకోబోయే ట్రైనింగుకై చేస్తున్న యీ ప్రయాణం సాకేత్ జీవితంలోనే అపురూపమైన ప్రయాణం. జీవితంలో ఎక్కుతున్న ఈ మెట్లు తను అమ్మతో చిన్నతనంలో ఎక్కిన గుడిమెట్లను గుర్తు చేసాయి.

★★★★★★★

"ఇంకా ఎన్ని మెట్లు ఎక్కాలమ్మ??" పరుగున మెట్లెక్కుతూ అన్నాడు ఎనిమిదేళ్ల సాకేత్.

"నీకే తెలుసు కదరా? ప్రతీ నెలా మెట్లెక్కుతూ లెక్కపెడతావుగా!" ఆయాసపడుతూ అంది తల్లి అనంతలక్ష్మి.

"ఆ సత్యనారాయస్వామిని తొందరగానే దర్శనమిచ్చాడు" గుడిమెట్లమీద కూర్చుంటూ అంది.

"ఈ రోజు ప్రసాదం పొట్లాలు నేనెళ్ళి తెస్తానమ్మా! నువ్విక్కడే కూర్చో" ఉత్సాహంగా అన్నాడు సాకేత్.

"చప్పున రావాలి. మధ్యాన్నంలోపు ఇంటికి చేరుకుంటే, కొంచం అలసట తీర్చుకుని, పొలాని కెళ్లి కుప్పల పనులు చూడాలి" గుడి మెట్ల మీద కూర్చుని కొబ్బరిచెక్కని కొడుతూ అంటున్న అమ్మతో "అలాగే వెళదాంలేమ్మా, నేను పనులన్నీ ఇట్టే చేసేస్తానుగా" పిట్టకొంచం కూత ఘనం అన్నట్టుగా అన్నాడు చిన్నారి సాకేత్.

కొండ దిగి మధ్యాన్నం లోపు ఆఖరి బస్సు పట్టుకోవాలని అనుకుంటూ గబగబా మెట్లు దిగుతున్నారు సాకేత్, అనంతలక్ష్మి. అమ్మానాన్నలతో కలిసి సిరి ఎదురుగా వచ్చింది. పట్టు పరికిణీ, బుట్టల జాకెట్టుతో బుట్టబొమ్మలా ముద్దుగా ఉంది. అమ్మకు వేలివిడిచిన బాబయ్య కొడుకే సూరిమావయ్య. సూరిమావయ్య కూతురు సిరి. పౌర్ణమని వాళ్ళూ దర్శనానికి వచ్చినట్టున్నారు. ప్రతీ పౌర్ణమికీ అమ్మతోకూడా అన్నవరం వస్తున్న సాకేత్ కి సిరిని చూసి చాలా ఆనందం కలిగిగింది.

ఇన్నేళ్ళకు ఇప్పుడెందుకో సిరి జ్ఞాపకం వచ్చింది. ఆ సత్యన్నారాయణస్వామి దయ వల్లనేనేమో నేడు యీ స్థానాన్ని సంపాదించుకోగలిగాను, నల్లటి మబ్బుల్లోంచి మెరిసిపోతున్న చుక్కల్ని చూస్తూ అనుకున్నాడు. ఈ మెరుపు నాటి సిరి కళ్ళలోని మెరుపులా అనిపించింది.

★★★★★★★

"అత్తెసరు మార్కులతో కాకినాడ పి.ఆర్.కాలేజీలో సీటు సంపాదించడమంటే మాటలా? అలా సంపాదించినా, ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు ఎలా చదువగలవు? మన ఊళ్ళో కాలేజీలో సీట్ దొరుకుతుంది కనుక ఇక్కడే చదువుకో. రోజూ అంత దూరం వెళ్లిరావడమూ హాస్టల్లో ఉండడమూ తప్పుతుంది" అన్నాడు రెండో అన్నయ్య.

"చదవడమంటూ ఉంటే అదే కాలేజీలో చదవాలనుకున్నాను. ఏదిఏమైనా అక్కడే చదువుతాను" ఖరాఖండీగా అంటున్న సాకేతుని కోపంగా చూసిన రెండో అన్నయతో "పోనీలేరా వాడికి నచ్చిన చోటే చదువుకోనిద్దాం. మనందరిలోనూ చిన్నవాడు. నువ్వు ఉద్యోగంలో వున్నావు, నేను పొలం చూసుకుంటున్నాను. ఇప్పుడు వాడిక్కడే ఊళ్ళోనే ఉండి చదువుకోవలసిన అవసరమేముందీ? మహా ఐతే హాస్టలు ఖర్చు అంతేగా! హాస్టల్లో ఉండి చదువుతాడులే" అన్నాడు పెద్దన్నయ్య.

ఆంగ్లంలో అప్లికేషను ఫారం భర్తీ చేయడమే కష్టమైనా పట్టువదలని విక్రమార్కుడిలా, అక్కడే చదవాలని పట్టుబట్టి కూర్చున్నాడు. రెండో లిస్ట్ కూడా వేసేసారు. తన పేరు రాలేదు. నిరాశపడ్డాడు. అయినా ఆశ మాత్రం విడువలేదు. పట్టుదల ఉంటే ఆ పరమాత్ముడు సాయం దొరుకుతుందన్నట్టు, ఎట్టకేలకు మూడో లిస్టులో భర్తీ చేసుకోవడానికి పిలిచారు కాలేజీ యాజమాన్యం.

అవకాశం వచ్చినదే తడువు, చదువుకున్న రెండో అన్నయ్యను వెంటపెట్టుకుని, కాలేజీకి వెళ్లి భర్తీ అయ్యి ఫీజు కట్టేసి హాస్టల్ లో రూమ్ కూడా తీసేసుకున్నాడు.

"చూడు సాకేత్, తక్కువ మార్కులు వచ్చినా నిన్ను తీసుకుంటున్నాము! మా, కాదు కాదు మన కాలేజీ గౌరవం నిలబెట్టాలి" అని ప్రోత్సహిస్తూ అంటున్న వైస్ ప్రిన్సిపాల్ గారి మాటలకు కృతజ్ఞతలు తెలుపుకున్నాడు సాకేత్.

ఈ పౌర్ణమి నుంచి నాతో గుడికి ఒట్టు" మొట్ట మొదటి రోజు క్లాస్ లోంచి బయటకి నడుస్తూ రాజాతో అన్నాడు సాకేత్. "ఇంగ్లీష్ మీడియం వద్దురా!" అని మా అన్నయ్య అంటూనే వున్నాడు. 'నేనే పెద్ద గొప్పగా చేరాను. ఇప్పుడు ఇంట్లో పరువు దక్కించుకోవాలంటే రేయింబవళ్లు కష్ట పడాలి' అనుకున్నాడు.

"సాకేత్ అని పేరు పెట్టుకుంటే సరిపోదు, కార్యసాధనతో సార్థక నామధేయుడవ్వాలంటే, కష్టపడి

ఆశ్చర్యంగా చూస్తూ, "నగరాల్లో అమ్మాయిలూ–అబ్బాయిలూ ఇంత సన్నిహితంగా ఉంటారా?" అనుకుని ఆ స్నేహాన్ని ఆనందంగా అందుకున్నాడు.

అమ్మాయిల వెంట పడుతూ బస్సుల్లోంచి ఇంటివరకూ వారు కోరని ఎస్కార్ట్ ఇస్తున్న అబ్బాయిలతో చేరి, ఆటలాడినా అల్లరి చేసినా అంతకంటే పట్టుదలతో చదువు కూడా సాగిపోతోంది. మొదటి టెస్టులోనే క్లాసులో రెండో ర్యాంకు సంపాదించినా సాకేతును అందరు అభినందించారు.




ఎవరొస్తారో, అంత ఆనందములోనూ కొద్దిగా విచారపడింది అనంతలక్ష్మి. ఎప్పుడూ అమ్మ చుట్టూ తిరుగుతూ గారాల కొడుకుగా పెరిగినా, ఎంతో చేదోడువాదోడుగా ఉండేవాడు. ఇప్పుడు, నాకు చేయి విరిగినట్టే అనుకుంది.

★★★★★★★

"ఒక్క ముక్క అర్థమైతే చదవాలి. మనమందరమూ కలిసి పట్టుదలతో ఈ మొదటి సంవత్సరంలో ఆటంకాలను ఎదుర్కొంటే ఆ తరువాత మార్గము సులభమే" అంటూ తన తొలి పరిచయాన్ని స్నేహంతో కలగలిపి చేసుకుంది బాల.

ఇంత వరకు తెలుగు మీడియం చదివి, ఒక్కసారిగా ఇంతగా సాధించిన సాకేతును సీటు ఇచ్చిన వైస్ ప్రిన్సిపాల్ గారు కూడా అభినందించకుండా ఉండ లేక పోయారు.

రెండు వారాలకొకసారి ఇంటికి శని–ఆదివారాల్లో వెళ్లి అమ్మతో

గడపడమొక కొత్త అనుభూతైతే ఇష్టమైనవన్నీ వండి పెడుతూ తింటున్న కొడుకుని చూసి సంబరపడిపోతున్నఅమ్మని చూడడం మరో అనుభూతి. అమ్మ నోట్లో ముద్దలు పెట్టగా తింటున్న సాకేత్ తో, “నాతో కలెక్టర్ ఆఫీసు వరకూ వస్తావా? పొలం విషయంలో దరఖాస్తు ఇచ్చిరావాలి!” అని అడిగిన పెద్దన్నయ్యతో “ఇదిగో అన్నయ్యా, బండి తీస్తున్నాను” అంటూ సిద్ధమైయ్యాడు సాకేత్.

మొట్టమొదటి సారి కలెక్టర్ ఆఫీసులో అడుగుపెడుతున్న సాకేత్ మనసులో ఎన్నెన్నో ఆలోచనలు! అంతకు మించిన ఉత్సుకత! గోడపై గాంధీగారి పటం, దానికి కిందనున్న ఒక పెద్ద కుర్చీలో కూర్చున్న కలెక్టరుగారు! బల్లమీద బంగారపు అక్షరాలతో కనిపిస్తున్న వారిపేరు. మరో పక్క రెండు త్రివర్ణ పాతాకాలు. గది వెలుపల బిళ్ళ బంట్రోతు. ఈ హంగులన్నీని చూసి, ఉద్యోగమంటూ చేస్తే ఈ కుర్చీలో కూర్చునే చేయాలి అనిపించింది. అతి సామాన్యమైన కుటుంబంలో పొలం పనులుచూసుకునే పెద్దన్నయ్యకి అది అత్యాశగానే అనిపించి, “అవన్నీ మనబోటోళ్ళకెలా వస్తయిరా” అని తీసిపారేసాడు.

ఐతే సాకేత్ మనసులో ఆ పదవిని చేపట్టాలన్న కోరిక దృఢంగా పాతుకు పోయింది. ఆ మేరకు కృషీ చేస్తున్నాననే అనుకున్నాడు.

“నా ఊహకందని ఫలితాలను చూపావు. మన కాలేజీ లో మొదటి స్థానమేకాక యూనివర్సిటీ లోనే మూడవ ర్యాంకు సంపాందించావు. నీ శక్తిసామర్ధ్యాలను నమ్ముతూ, నీకు మన కాలేజీ లోనే ఎం.ఫిల్ కు స్కాలర్-షిప్ ఇస్తూ, లెక్చరరుగా ఉద్యోగం ఇవ్వడానికి యాజమాన్యం నిశ్చయించింది” ప్రియమైన విద్యార్ధిని అభినందిస్తూ అన్నారు వైస్ ప్రిన్సిపాల్ గారు.

“క్షమించండి సర్. నాకు కలెక్టర్ అవ్వాలని వుంది. నేను ఢిల్లీ వెళ్ళి సివిల్స్ కు తయారీ ప్రారంభిస్తాను. మీ ఆశీర్వాదం కావలి” సవినయంగా అన్నాడు. కొద్దిగా ఆశ్చర్యం కలిగినా, ప్రియమైన శిష్యుడు పురోగతిని కోరుకుంటూ మనస్పూర్తిగా అభినందించి ఆశీర్వదించారు వైస్ ప్రిన్సిపాల్ గారు.

★★★★★★★

మసూరి ట్రైనింగు ముగిసి, పోస్టింగ్ వచ్చింది. సంకల్ప బలముకు భగవత్కృప తోడై లక్ష్యాన్ని సాధిచి కలెక్టరు కుర్చీని చేపట్టాడు సాకేత్.

జిల్లా కార్యాలయంలో కరతాళ ధ్వనులతో స్వాగతం పలికి, పూమాలలతో సత్కరించిన ఉద్యోగులకు, స్థానిక రాజకీయ నాయకులకు హృదయపూర్వక అభివాదములు తెలుపుకుంటూ కుర్చీని అధిరోహించాడు సాకేత్.

విధి నిర్వహణ, తన జిల్లా ప్రజలకు సేవలందించడం పదవిచేపట్టిన తనకు సులువనుకున్న సాకేత్ కు జీవితం మరిన్ని కఠినమైన సవాళ్లు విసురుతుందని అప్పటికి తెలియదు.

పెట్టెమంచం మీద వాలి నల్లని ఆకాశంలో మిణుకుమిణుకుమని మెరుస్తున్న చుక్కల్ని చూస్తూ, ‘ఎక్కడో మొదలైన పయనం ఎక్కడకు చేరిందో?’ అనుకుంటూ ఆలోచనల్లో విహరించాడు. ఒక్కో మెట్టూ ఎక్కుతూ, తడబడుతూ, మరో లక్ష్యం, దాన్ని చేరాలనే పయనం. అవరోధాలు లేనిదే జీవిత పయనానికి అర్ధముండదు, పరమార్ధమూ కలుగదు. అదే జీవితం. మనసు ఆలోచనల వెంబడి పయనించిది.

★★★★★★★

పెద్ద కంపెనీ అనుమతి కాంట్రాక్టుకు సంతకాలు చేసి గ్రామవాసులకు అన్యాయం జరిగేలా తప్పుడు పనులకు మద్దతునివ్వమనడంతో, ఆ పనికి మనసంగీకరించక, ఎదిరించాలని చూసిన పిమ్మట అది చాలా పెద్ద స్థాయిలో జరుగుతున్న కుతంత్రమని తెలుసుకున్నాను. రాజకీయంగా, ఆర్ధికంగా వాళ్ళని ఎదుర్కొనే బలం సాకేత్ లేకపోయింది. దాంతో పదవి బలాన్ని చేతపట్టి దానికి న్యాయం చేయలేకపోయాడు. పైగా, తన కనీస ధర్మానికీ, కర్తవ్య నిర్వహణకూ కూడా ఆ పదవే అవరోధమైయ్యింది. పరిస్థితితో రాజీపడలేక మనస్సాక్షిని మభ్య పెట్టలేక సతమతమై, ఒక నిర్ణయం తీసుకున్నాడు సాకేత్. అవరోధాలను నిలిపే

## సాహితి సామ్రాట్ కథలు

పదవిని విడిచి, మనిషిగా తనకు చేతనైన కృషితో సమాజానికి ఏదో చెయ్యాలనుకున్నాడు.

★★★★★

'బెస్ట్ ఎంట్రప్రెన్యూర్ అఫ్ ది ఇయర్'' అవార్డును చేజిక్కించుకుని నిరాడంబరంబముగా నమ్రతతో, సభ అభినందనలను అందుకుంటూ వర్షంగా కురిపిస్తున్న పత్రికా–విలేఖరుల ప్రశ్నలకు సవినయముగా సమాధానాలు చెపుతున్న సాకేత్ ను చూసి సార్థక నామధేయుడవయ్యావని మనసులోనే అభినందించింది ప్రేక్షకులలో కూర్చున్న చిరకాల స్నేహితురాలు బాల. అన్నిటికీ ఎంతో ఓర్పుగా క్లుప్తంగా బదులిస్తున్న సాకేత్, ఆ కీలక ప్రశ్నకు మాత్రం సుదీర్ఘ సమాధానమే ఇచ్చాడు.

"చిన్ననాటి కల, జీవిత లక్ష్యమైన ఐఏఎస్ ను సాధించడం జీవితములో అత్యుత్తమ సాధన అని మీరు భావిస్తారా? లేక ఈనాటి ఈ అవార్డా?''

"ఆ రెండూ కాదు. నా జీవితంలో నేను ఏంతో అమితంగా ఆశించి సాధించిన ఐఏఎస్ ను వదులుకో గలగడమే నేను సాధించిన గెలుపు. ఎదురీత. ఎందుకంటే అది నా సాహసోపేతమైన నిర్ణయానికి నిదర్శనం. ఐఏఎస్ సాధించడం అంటే నా తపఃఫలము సాధించడమే. అటువంటిది, దాన్ని వదులుకోవడమంటే నా శరీరంలోని భాగాన్ని కోల్పోవడమే. ఐతే, ఏ పదవితో నా ప్రజలకు ఉపయోగపడాలనుకున్నానో ఆ లక్ష్యానికే చుక్కెదురైనప్పుడు ఆ పదవిని పొదవి పట్టుకోవడం అర్థవిహీనం. నాకెంతో విలువైనదానినీ, మనసుకు పదిలమైనదానినీ సిద్ధాంతాలకోసం, సమాజ శ్రేయస్సు కోసం వదులు కోవడమే, నా ఉద్దేశ్యంలో జీవితంలో నేను సాధించిన పెద్ద గెలుపు. ఈనాడు నేను ఒక ఆంటర్ప్రనువర్ గా ప్రజలకు ఎన్నో సేవలందించ గలుగుతున్నాను. విలువైన పదవి నా విలువలను వదలి రాజీ పడమన్నప్పుడు రాజీనామా చేయగలగడమే నా గెలుపు దిశగా నేను ఎక్కిన మొదటి మెట్టు. ఆ నిర్ణయం మళ్ళీ నన్ను రహదారికి తీసుకొస్తుందని తెలిసినా, ఒత్తిడులకు లోనైపోకుండా, కృంగిపోకుండా నిలబడ్డాను. ఆ నిర్ణయంతో నాలుగు సంవత్సరాల కఠోర తప–ఫలంగా సాధించిన పదవిని త్యజించి, నమ్మిన బాటన నడిచాను. నా మనసు చెప్పిన మాట వినగల మనోధైర్యమే నేను సాధించిన గెలుపు. అదే నన్నీనాడు మీరు ఇంటర్వ్యూ చేసే స్థితిలో నిలబెట్టింది. ఎందరికో జీవనోపాధి కల్పించే స్థాయికి నన్ను తీసుకొచ్చింది. నలుగురికీ మంచి చేయడానికి సంకల్పించిన వారికి ఎన్నట్టికీ గెలుపు వీడదని నా జీవితం ఋజువు చేస్తుంది.

నేనెప్పుడూ అందని వాటికే నిచ్చెనలేసి వాటిని నా స్వయం కృషితో చేపట్టాను. కానీ, దానితో నాకు అహం తలకెక్కలేదు కనుకనే, అంత తేలిగ్గా వదులుకో గలిగాను కూడా. ఆశించిన దాన్ని కృషితో గెలవడం నా మొదటి గెలుపైతే, వాటిని వదులుకోగల స్వభావాన్ని పొందడం నా తుది గెలుపు'' అంటున్న సాకేత్ మాటలకు చమర్చిన కళ్ళతో చూస్తోంది అనంతలక్ష్మి. కరతాళ ధ్వనులతో తన ఆనందాన్ని చాటింది సాకేత్ భార్య సిరి.

★★★★★★★

ఈ నెల కథ

# మనమెవరమని ? .

మొదటి బహుమతి పొందిన కథ

రాయప్రోలు సుజాతాప్రసాద్.

రాత్రి పదిన్నర దాటాక కళావతమ్మగారు గేట్ కితాళం వేయబోతుండగా పండుబాబు ఇటుక వేన్ తీసుకుని వచ్చాడు. ఆవిడ విజయనగరంలో స్వంత ఇంట్లో ఉంటారు. ఆ ఏరియాలో మొదటగా కట్టిన ఇల్లు కావడం, అందరితో ప్రేమగా, స్నేహంగా ఉండడంతో తరువాత వచ్చి న ఇళ్ళవాళ్ళందరూ బాగా తెలుసు ఆవిడకి. చుట్టుపక్కల అందరికీపెద్ద దిక్కు గా మంచి సలహాలను ఇచ్చేవారు. భర్తపోయేసరికికొడుకు మూర్తివిదేశాలలో ఉన్నా, ఒక్కరిగానేఆ ఇంట్లో ఉండగలగడానికిఆవిడ నోటి మంచితనమే ప్రధాన కారణం. ఇటీవలే మూర్తిహైదరాబాద్ కి వచ్చేసాడు. స్వంత ఇంటిపక్క జాగా అతనెప్పుడోకొన్నాడు. ఉన్న ఇంటిని కలుపుతూ అక్కడోరెండు పోర్షన్స్ వేసిఅద్దెకివ్వాలని అతని సంకల్పం. ఆ తరువాత తల్లిని తన దగ్గరకు తీసికెళ్ళాలని అతని దృఢనిర్ణయం. కళావతమ్మగారు మూర్తికోరికను తీర్చడానికిఉత్సాహ పడ్డారు. మూర్తితన స్నేహితుని ద్వారా మేస్త్రీరంగయ్యని మాట్లాడాడు.

అతనేఇటుక, ఇసుక వేయడానికిపండుబాబుని అప్పచెప్పా డు. అందరిసహకారంతో పని బాగా జరుగుతోంది.

పండుబాబు చూడగానే విలాసంగా అన్నీ తేలికగా తీసుకునేవాడిలాగ దొరబాబు లాగ కనిపిస్తాడు. తెల్లటిమనిషి, దానిమీద ఎప్పు డూ వైట్ & వైట్ ఇస్త్రీబట్టలలోనేఉంటాడు. నోట్లో పాన్ ఉంటుంది. అతని సర్కిల్ వేరు. ఒరిజనల్ భాష వేరు. కానీ ఎవరిదగ్గర ఎలా ఉండాలో, ఎలా మాట్లాడాలో తెలిసిన వాడు. కళావతమ్మగారిలాంటివాళ్ళ దగ్గర వినయంగా మంచిగా మాట్లాడతాడు. ఆవిడతో గౌరవంగా ఉండిఆవిడ అభిమానం పొందాడు. పనివాళ్ళు ఇబ్బందిపడకుండా, పని ఆగకుండా ముందేసామాను రెడీగా పెట్టడం ఆవిడకిఅలవాటు.

ఆసారిరెండు రోజులముందు చెప్పినా పండుబాబు ఇటుక తేవక పోవడం ఆవిడకిచాలా చికాకు కలిగించింది. . ఇక మర్నా డు పని ఆగిపోతుందనుకుంటూ ఉండగా పండుబాబు వచ్చా డు. వస్తూ నే"మరేటీఅనుకోకండమ్మా ! ఒక్క డ్రైవైర్ కూడా అందుబాటులో లేడు. అందుకేఇక లాభం లేదని నేనేలోడ్ వేసుకుని ఒక కూలోడిని బండిలో తీసుకుని వచ్చేసాను." అన్నా డు.

" పోనీలే మంచిపని చేసావు. లేకపోతేరేపు పని ఆగిపోయేపరిస్థితి అనుకో! ." రిలీఫ్ గా ఫీలయ్యా రావిడ.

అంత రాత్రపుడు వచ్చి నా, లోడ్ దింపేలోగా, అతను వద్దంటున్నా వేడి, వేడిగా ఇద్దరికీ టీపెట్టిఇచ్చా రావిడ.

"పిల్లలు మీ ఆవిడా క్షేమమేనా?" పరిచయమైన పతీరవారికుటుంబ విషయాలు తెలుసుకుని ఆత్మీ యంగా ఉండడం ఆవిడ ప్రత్యేకత.

"అంతా బావున్నా రమ్మా మీ దయ వలన." అన్నా డు పండుబాబు.

"నాదేముందిలే? భగవంతుడిదయ! మీ అబ్బా యి చదువు పూర్తిచేసుకుని వచ్చేస్తాడన్నా వు. వచ్చేసాడా?" అడిగారావిడ.

"అబ్బా యి ఈ రోజేవస్తున్నా డమ్మా ! లేట్ గా బయిలు దేరాడు. నేనెళ్ళే సరికి ఇంటికాడకివచ్చేసిఉంటాడమ్మా !" అన్నా డు పండుబాబు. ఇంకా ఆవిడేదోఅడిగేలోపలే పండుబాబు ఫోన్ మోగింది.

ఫోన్ లో ఏం విన్నా డోఏమో అతని ముఖ కవళికలు మారిపోయాయి.

"ఏటంటున్నా వురా? తాగుబోతెదవా? సెత్తనాకొడకా! ఒళ్ళు దగ్గరెట్టుకుని బండితోలడం తెలీదా లంజకొడకా? పీక మీద కాలేసితొక్కేనంటేనా..." వేసుకున్న మర్యా ద ముసుగు జారిపోయి అతని ఒరిజనల్ భాషలో తిట్లదండకం రావడం ఆరంభమయింది. తాగుతున్న టీగ్లాసు పెట్టేసి గేట్ దగ్గరకివెళ్ళి పోయాడు.

గేట్ దగ్గరకివెళ్ళినా టెన్షన్ కొద్దీకాస్త గట్టిగానేమాట్లాడుతుండడంతో ఆమాటలు సన్నగా ఆవిడ చెవిన పడుతూనేఉన్నా యి. "కొంప ముంచేసావురా! నమ్మి పనిలో ఎట్టుకున్నందుకు మొదటిరోజే పంగనామం ఎట్టేసినావు. ఇంకేటిఆలోసించేది! పని సగంలో కాకుండా పూర్తిసేసేయరా దొంగ గాడిద కొడకా! నేకపోతేఆ పార్టీసుట్టూ టేసన్ సుట్టూ తిరిగేసరికినా పేనాలు పోతాయి. పని పూర్తిసేసిబండక్కడేఒగ్గేసిపారి పోయి రా! నాకు ఫోన్ సెయ్యి . పోలీసులతో మాట్లాడాక అప్పు డు సూద్దాం!" మాటలు పూర్తిచేసి ఫోన్ జేబులో పెట్టుకుని ఇంట్లోకివచ్చా డు.

"ఏమయిందిపండుబాబూ? అంత టెన్షన్ గా ఉన్నా వు.? ఆదుర్దాగా అడిగారు కళావతమ్మగారు. "ఏటీనేదమ్మా ! నేనెళ్తా." కుర్చీలో బేగ్ తీసుకుని ఆందోళనగా వెళ్ళబోయాడు.

"సరేఏం చెప్పొద్దులే కానీ ఇంత ఆదుర్దాగా వెళ్ళద్దు. కాస్తస్థిమిత పడివెళ్ళు డ్రైవింగ్ కూడా చెయ్యా లి కదా! నా మాట

కొట్టేయకు." అన్నా రావిడ.

ఆవిడ ఆప్యాతకి"ఏముందమ్మా ? సుక్కేసుకోకుండా ఏ ఎదవా బండి ఎక్కడు. అందులో కొత్తోడు. నాతవలస జంక్షన్ కాడ ఎవరినో గుద్దించేసాడట." అన్నాడు.
"అయ్యో ! అవతల మనిషికేం కాలేదుకదా! " ఆందోళనగా అడిగారావిడ.

"ఏమయిందోతెలియదు. ఏ కాలో సెయ్యో ఇరిగితేఆళ్ళ ఎనక, టేసన్ ఎనక సంవత్సరాల తరబడి తిప్పుతారు. కేసెప్పటికీతేలదు. అందుకేమరోసారిగుద్దేసిపని పూర్తిసేసేస్తే, ఏకంగా ఒకేసారిసెటిల్మెంట్ అవుతాది. అదేసెప్పాను" అన్నాడు.

"అంటే...అంటే...
ఏం చేయమన్నావు పండుబాబూ? "దిగ్భ్రాంతితో అడిగారావిడ. పండుబాబు కిఒక్కసారితెలివి వచ్చింది. ఆవిడ దగ్గర అనకూడని మాట అన్నానని తెలిసింది.

"ఏటీలేదమ్మా ! మాకు పెద్దబళ్ళతోనూ, ఆ డ్రైవర్లతోనూ, పోలీసులతోనూ ఎప్పుడూ ఏదో గొడవలే! టెన్సన్ లే! ఇయ్యన్నీ మాకు మామూలే. ఇప్పుడు అవతల పార్టీకి, పోలీసులకీ మేపడానికి ఎన్ని లక్షలకిబొక్కో ! " విసుగ్గా అంటూ వెళ్ళి పోయాడు. పండు బాబు మాటలకి ఒళ్ళు మనసూ రెండూ వణుకుతుంటే నిలబడలేక ఉయ్యాలలో కూలబడి"శ్రీరామ శ్రీరామ"అంటూ కాసేపు నామం చేసుకున్నా రావిడ.

★★

"నాతవలస జంక్షన్ లో జరిగిన ఘోర ప్రమాదం! యాక్సిడెంట్లో యువకుని దుర్మరణం. పరారైన లారీడ్రైవర్" ఉదయాన్నే "ఈనాడు" జిల్లా ఎడిషన్లోమెయిన్

హెడ్డింగ్ చదివే సరికి కళావతమ్మగారిమనసు వికలమై పోయింది.

ఆసంఘటనకు తనేసాక్షి అయినట్లు, తనకళ్ళె దురుగా ఆప్రమాదం జరిగినట్లు ఉంది.. రాత్రి కంటిమీద కునుకేలేదు. అంత సులభంగా పండుబాబు ఒక నిర్దోషిప్రాణాన్ని , ఆకుటుంబం ఉసురుని తీసేయడం ఆవిడకికొరుకున బడలేదు. ఇదిజంతు ధర్మం కూడా కాదు. మనిషిలోని రాక్షసత్వాన్ని తొలిసారిచూసిన చేదు అనుభవం.

ఈ లోగా గేటు తీసుకుని పనివాడు నరసయ్య వచ్చాడు. "అమ్మా ! పండు బాబు గురించి ఏదోపేపర్లోరాసారంట. సూడండి" అన్నాడు.

పండుబాబు గురించా? అతని వల్లే అని తెలిసిపోయిందా" అని ఉలిక్కపడుతూ వార్తపూర్తిగా చదివారు. "మరణించిన యువకుడు రెల్లివలస కిచెందిన ఇటుకల వ్యాపారిపండుబాబు కుమారుడు. వైజాగ్ నుంచి ఇంటికెళ్తుండగా జంక్షన్ లో నిలబడిఉన్న యువకుని లారీ గుద్దేయడంతో యాక్సిడెంటు అయింది. విచారించాల్సిన విషయం ఏంటంటే ఆ లారీ ఓనర్ పండుబాబే! కొడుకు మృతదేహాన్ని చూసిన క్షణమేస్పృహ తప్పిన అతనిని హాస్పిటల్ లో చేర్చారు. అతనికిఇంకా తెలివిరాలేదు" ఆవిడ చేతిలోనుండిపేపరు జారిపోయింది. ఇంక చదవడానికేముంది? తనకి తెలియకుండానే కూచున్న కొమ్మ నరుక్కోవడం, తనవేలితో తనకన్ను పొడుచుకోవడం అంటే ఇదేఅనిపించింది.

పైవాడిసంకల్పం మన చేతలకు తోడైతేమనదేఘనతనుకుంటాం. కానీ జీవన మరణ శాసనాలు రాసేందుకు మనమేపాటివారమని? మనమెవరమని? ఆదైవం దెబ్బ ఉరుము లేని పిడుగు పండుబాబూ! నిలువునా కాల్చి బుగ్గిచేసేస్తుంది. కళ్ళంట అశ్రువులు ధారగా సవరిస్తుండగా తనలో తనేగొణుక్కున్నా రావిడ.

★★★

# మనం నిజమైన భారతీయులమేనా ?

1) మాతృదేవోభవ , పితృదేవోభవ అని చెప్పిన దేశం మన భారత దేశం. కానీ ఆచరణలో మాత్రం వెనుకబడే ఉన్నాము . దానిని తుచ తప్పకుండ ఆచరించేది ఆస్ట్రేలియా పౌరులు . పిల్లలు తల్లిదండ్రులను గౌరవించడంలో మొదటి స్థానం అస్ట్రేలియాది

2) గురుదేవోభవ అని చెప్పిన దేశం భారతదేశం.కానీ దానిని ఆచరించేది చైనా. గురువులను గౌరవించడంలో చైనా మొదటి స్థానంలో ఉంది.

3) యత్ర నార్యంతు పూజ్యతే .... అని చెప్పిన దేశం భారతదేశం. కానీ ఆచరించేది నార్వే. మహిళలకు భద్రత మరియు గౌరవం ఇవ్వడంలో నార్వేది మొదటిస్థానం

4) పెద్దలను , వృద్ధులను గౌరవించమని చెప్పిన దేశం భారత దేశం. కానీ ఆచరించేది ఐస్ ల్యాండ్. పెద్దలను గౌరవించటం లో మొదటి స్థానం ఐస్ ల్యాండ్ దే.

5) సత్యమేవజయతే అని చెప్పిన దేశం భారత్ దేశం. కానీ దానిని ఆచరిస్తున్నది యూకే. నిజాయితీ లో మొదటి స్థానం యునైటెడ్ కింగ్డం దే

6) కష్టేఫలి , కృషితో నాస్తి దుర్భిక్షం.. అని చెప్పిన దేశం భారత దేశం. కానీ ఆచరిస్తున్నది దక్షిణ కొరియా. హార్డ్ వర్క్ లో మొదటి స్థానం సౌత్ కొరియా దే.

7) ప్రపంచానికి శాంతి సందేశం అందించిన దేశం భారతదేశం. కానీ ఆచరిస్తున్నది నార్వే. ప్రశాంతత లో మొదటి స్థానం నార్వే దే.

8) భగవద్గీత బోధించిన దేశం భారత దేశం. కానీ ఆచరిస్తున్నది జపాన్ . కర్తవ్య నిర్వహణలో అంకితభావంలో మొదటి స్థానం జపాన్ దే

9) ఎన్నో నీతి నియమాలను నిర్దేశించిన దేశం భారత దేశం. కానీ ఆచరిస్తున్నది సింగపూర్. క్రమ శిక్షణ లో మొదటి స్థానం సింగపూర్ దే

10) విద్య ను, జ్ఞానాన్ని ప్రవచించిన దేశం భారత దేశం. కానీ నిలబెట్టుకున్నది ఫిన్లాండ్. విద్య , విలువలు లో మొదటి స్థానం ఫిన్ ల్యాండ్ దే

పై విషయాలలో స్వల్ప తేడాలతో టాప్ ట్వంటీ లో ఉన్న దేశాలు ఇవి.. నార్వే, ఐస్ ల్యాండ్, డెన్మార్క్, స్వీడన్, ఫిన్ ల్యాండ్, జపాన్, యూకే, చైనా, స్విట్జర్లాండ్, న్యూజిలాండ్, సింగపూర్ , దక్షిణ కొరియా, నెదర్లాండ్స్, యూఏఈ, ఆస్ట్రేలియా . చెప్పడం కాదు. చేసి చూపిస్తేనే విలువుంటుంది. లేకపోతే చెప్పేవి శ్రీరంగనీతులు అవుతాయి. పై విషయాలన్నింటిలో భారతదేశం యొక్క స్థానం అట్టడుగున ఉంది.
చెప్పేటందుకే నీతులు ఉన్నాయ్ అనే విధానం లో భారతదేశం మొదటి స్థానం లో ఉంది..



మామిడి పండు మాయా సారం
ఎండా కాలం వచ్చిందంటే మామిడి పళ్ళు నోరురిస్తూ బజారులో కనపడుతుంటాయి . కానీ కొందామని దగ్గర కెళితే ధరలు ఆకశంలో ఉంటాయి .ఏది ఏమైనా ఒకటొ రెండో స్తోమతను బట్టి ప్రతి ఒక్కరు కొని రుచి చూడందే ఉండరు .మామిడి పళ్ళు తినే పద్దతి మనలోని అరిషడ్వర్గాలను తెలియచేస్తుంది అని వెనకటికి ఒకాయన సెలవిచ్చాడు .రెండు చేతులలో మామిడి పండును తేరి పారా చూస్తూ పట్టుకుంటామే ,దీనినే "వ్యామోహం" అని అంటారు.

మగ్గిన పండును చూసి పరవశించి , పండంతా గుడ్లప్పగించి తడిమి చూచుకుంటామే, దీనినే "వాత్సల్యం" అని విశదీకరించారు. చేతికందిన పండును చూచి భుజాలు గజాలు అవ్వగా , చొక్కాతో అపురూపంగా పండుని సుతారంగా నిమురుతుంటామో, దీనినే "ఆప్యాయత" అని చాటి చెప్పారు.

పండంతా ఆబగా తినిన తరువాయి కూడా , టెంకను చీకుతూ మైమరుస్తుంటామే అదిగో దానినే "లోభం" అని అన్నారు.

మన పండంతా తిని ఆస్వాదించాక, టెంక విసిరేసి , చేతులు నాక్కుంటూ, పక్క వాడు తింటున్న మామిడిపండు ఇంకా అవ్వటం లేదేమిటి అని ఆలోచిస్తుంటామే దానినే "అసూయ" అని వివరించారు మామిడిపండు చేతికి చిక్కాక , ఆబగా చివర్లలో కొరికి రసాద్వాసన చేసే ప్రయత్నంలో , గుజ్జు టెంకతో సహా ఆ కొరుకుడు ప్రాంతం నుంచీ జారి పడిపోయి నప్పుడు , మనం వేసే చిందులతో కూడిన తాండవమునే, "క్రోధం" అని వివరంగా తెలిపారు.

మామిడి పండు తిని తొక్కను ఆవులకు, మేకలకు విసిరి, పండంతా పెట్టినట్టు దీర్ఘ శ్వాస వదలి బిగుసుకు పోతామే, ఇదిగో దీనినే "అహంకారం" అని చాటారు.

మామిడి పండు అంతా తిని పెదవులు మరియు మూతి నాలికతో అందుకుంటూ, టెంకను మురిపెంగా చూచుకుని , దానిని శుభ్రంగా కడిగి, మొక్కవుతుందని నేలలో పాతి పెడతామే, దానినే "మమకారం" అని తెలిపారు. అతిగా మామిడి పళ్ళు తిని , జడివానలా వచ్చే వమనములుకై చెరువు గట్టుకు పరిగెడుతుంటామే, ఇదిగో దీనినే ముఖ్యంగా "ఆత్రం" అని విశదీకరించారు.

ఒక పండు ఆరగింపు ముద్దు,
రెండు కద్దు
మూడు అసలే వద్దు,
ఉండాలి దేనికయినా సరిహద్దు.
దీనినే స్వీయ నియంత్రణ అని విపులీకరించారు మన పెద్దలు.

ఇదీ మామిడిపండు రసలీలాసారం

★★★

ఈ నెల కథ

## స్వప్న సుందరి

రెండవ బహుమతి పొందిన కథ

మళ్ళ .కారుణ్య కుమార్

యక్షులు ,కిన్నెర కింపురుషులే ఈ గ్రహాంతర వాసులురా.''అని మా బామ్మ చెపుతూ ఉండేది అని ప్రద్యుమ్న చెప్పడంతో..
"సిల్లీ ---వాళ్ళను.. వీళ్ళను కలిపేసారా మీ బామ్మగారు?..''అని నవ్వుతూ అన్నాడు రామచంద్ర---

"ఏమో ప్రొఫెసర్ ఆమె చెప్తుంటే అవునా అనిపించేది!---కొన్ని సార్లు మన పురాణాలలో కూడా అంతు చిక్కని సైన్స్ వుంది అనిపిస్తుంది''అని ఆశ్చర్యం తో అన్నాడు.
"వాట్ ప్రద్యుమ్న---

నువ్వు కూడా ఒక సైంటిస్ట్ వి అయివుండి ఈ విధంగా మాట్లాడుతున్నావా?..పురాణాలు అన్నీ బేస్ లేనివి కనుకే వాటిని మిథ్..మైథాలజీ అన్నారు కదా..''అని వాదిస్తూ అన్నాడు ప్రొఫెసర్ నకుల..

"లేదు ప్రొఫెసర్ మీ మాటలకు నేను ఒప్పుకొని. పురాణాలు మిథ్ కాదు.. వాటిని సరిగ్గా డీకోడ్ చేయలేక.. వేదాల్లో వున్న సారాన్ని మనం తెలుసుకోకపోయాము.."అని ప్రద్యుమ్న అన్నాడు...

"ప్రద్యుమ్న ఇంతకీ మీ తాతగారు ఆరోగ్యం ఎలా వుంది?. అతని నుండి నువ్వు ఏదో సమాచారం తెలుసుకోవాలి అనుకున్నావు కదా!.

నీ ప్రయోగం ఎంత వరకు వచ్చింది.."అని అడిగాడు ప్రొఫెసర్ రామచంద్ర..వీళ్ళ ఇద్దరి వాదన పక్క త్రోవ పట్టిస్తూ.. తనకు తెలుసు వీళ్ళ వాదన హద్దు మీరుతుంది అని..అందుకే ఈ విధంగా అడిగాడు.

"లేదు ప్రొఫెసర్.. కొత్తగా ఒక పరికరం కనిపెట్టాను. దాని సహాయం తో ఈసారి తాతగారు ఏమి చెప్పాలి అనుకున్నారో తెలుసుకో వచ్చు.."

"గుడ్...టూల్ వర్కింగ్ సిస్టమ్ ఏమిటి?.."

"నేను ప్రశ్న అడిగినప్పుడు అతను చెప్పడానికి ప్రయత్నం చేస్తాడు.. సరిగ్గా అదే సమయానికి ఈ టూల్ లో వున్న ట్రాన్స్మిటర్ అతని ఆలోచనలు గ్రహిస్తాయి.అప్పుడు ఏ ఐ స్పీకర్ అతను చెప్పినది చెప్పినట్టు వినిపిస్తుంది.కొంచం అటు ఇటుగా అయినా మనం సమాచారం గమనించ వచ్చు...
అయితే అతను కొన్ని సార్లు ఒక మాట అంటుంటారు. ఆ మాట స్పష్టంగా వినిపించదు కానీ..నేను బాగా విని దాన్ని డీకోడ్ చేయగా.. 'స్వప్న సుందరి' అన్న మాట అని గ్రహించాను .."

"వాట్...స్వప్న సుందరి?.. అతని నోటి వెంట ఈ మాట?.. నేను నమ్మలేక పోతున్నాను!.. నువ్వు ఏమైనా ఆ మాట డీకోడ్ చేయడంలో విఫలం చెందలేదు కదా?.."

"నో...నో...సర్.. సరిగ్గానే చేశాను..."

"గుడ్..నీ ప్రయత్నం ఈ సారి ఫలించాలి అని కోరుకుంటున్నాను. ఎందుకంటే నేను కొత్తగా ఈ ఫీల్డ్ కి వచ్చిన సమయంలో మీ తాతగారు నన్ను ఎంతో ప్రోత్సహించారు...అతని పరిశోధనలు ఎంతగానో ఉపయోగ పడ్డాయి.బహుశా ఏదో చెప్పాలని అతని చివరి కోరిక అతన్ని ఇంకా బ్రతికించింది వుంది.."అని చెప్పాడు రామచంద్ర..

"అవును సార్ నాకు కూడా అలానే అనిపిస్తుంది. అతను ఏదో చెప్పాలని ప్రయత్నం చేస్తూ వుంటారు.

ఒకే సర్..నేను వెళ్తాను ."అని అక్కడ నుండి బయలుదేరాడు... ప్రద్యుమ్న..

★★★★★★★

తాతయ్య మీరు నాతో ఏదో చెప్పాలి అనుకుంటున్నారు కదా...
మీరు చెప్పాల్సిన విషయం ఏమిటి అన్నది నేను ఈరోజు ఈ టూల్ ద్వారా తెలుసుకోబోతున్నాను.అని దానికి సంబంధించిన సెన్సార్ లను తాత తల చుట్టూ పెట్టాడు..తన సిస్టమ్ ఆన్ చేసాడు.ప్రోగ్రాం ఏసెస్ చేసి చూసాడు...

"తాత మీరు చాలా రోజులు నుండి నాతో ఏదో చెప్పాలి అనుకుంటున్నారు. ఇంతకీ ఏమిటి అది?.."

మానిటర్ లో కదలికలు ప్రారంభం అయ్యాయి!.. ఏ ఐ స్పీకర్ వాయిస్ ఇస్తుంది.

స్వప్న సుందరి అని వినిపించడం తో ఆశ్చర్యపోయాడు ప్రద్యుమ్న!..

"తాత..నేను ఎప్పుడో గమనించాను!..ఇంతకీ ఈ స్వప్న సుందరి ఎవరు?..

మీ ప్రేయసి నా?..ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకో లేకపోయాను అని బాధతో ఈ విధంగా ఉలుకు పలుకు లేకుండా అయిపోయారా?.."అని అడిగాడు.

"నో..నో...నాకు ఎటువంటి ప్రేయసి లేదు..నేను ఈ విధంగా అవ్వడానికి కారణం స్వప్న సుందరి."

"తాత..ఎంతకీ ఎవరు ఈ స్వప్న సుందరి..?"

# సాహితి సామ్రాట్ కథలు

"ఒకరోజు ఏలియన్స్ గురించి రీసెర్చ్ చేస్తున్న సమయంలో..నా దగ్గర వున్న సిస్టంలో ఒక మెసేజ్ వచ్చింది.కానీ అది ఏమిటో సరిగ్గా తెలియదు...

నేను మళ్ళీ సిస్టమ్ ని రిఫ్రెష్ చేసి చూసాను.ఏదో తెలియని ఎనర్జీ వుందని సిస్టమ్ కి కనెక్ట్ చేసిన మెషీన్స్ వార్నింగ్ ఇస్తున్నాయి.
మానవ ఇతర పరికరాలు కానీ,వేరే ఎనర్జీ కానీ వాటి పరిధిలోకి వస్తే అవి అలెర్ట్ అయ్యి వార్నింగ్ ఇస్తూ ఉంటాయి. అలాగే ఆరోజు కూడా చాలా సమయం అవి అలెర్ట్ ఇస్తూనే వున్నాయి. నేను ఎంత ప్రయత్నించినా అది ఏమిటి అన్నది కొనుక్కో లేకపోయాను.

అక్కడికి కొన్ని గంటలు తర్వత ఒక స్త్రీ నా ముందు ఉంది. సాధారణంగా మానవ స్త్రీ లా వున్న ఆవిడ సౌందర్యం మాత్రం చెప్పనలవి కానిది..కొంత సమయం తర్వాత ఆమె నాతో మాట్లాడటం మొదలుపెట్టింది...

"ఎవరు నువ్వు.."అని నేను అడిగాను..

"నా కోసం ఎప్పటి నుండో వెతుకుతున్నావు.నన్ను గుర్తు పట్టలేదా?.."అని ఆమె అంది.

"నేనా నిన్ను వెతకడమా ..లేదు.."అని అనడం తో...

"మానవ ....నీ పరికరాలు నా రాకను తెలియజేశాయి..కానీ నువ్వు గుర్తించలేదు...నువ్వు వెతుకుతున్న గ్రహాంతర వాసిని నేనే...!"

"ఆశ్చర్యం..నువ్వు మా భాష మాట్లాడడమా?..పైగా గ్రహాంతర వాసులు రూపు రేఖలు ఈ విధంగా ఉండవు కదా?.."అని నేను ఆశ్చర్యంతో అడిగాను ..

ఒక్కసారిగా నవ్వింది..
"ఏంటి గ్రహాంతర వాసులు అలానే వుండాలని రూల్ లేదు కదా...మీ భాష నేను ఎలా మాట్లాడుతున్నాను అన్నదే కదా నీ ప్రశ్న...ఒక్క నీ భాషే కాదు ఈ భూమిపై అన్ని భాషలు మాట్లాడగలను. అలాగే మీ టెక్నాలజీ గురించి మాకు పూర్తిగా తెలుసు. మీ టెక్నాలజీ కన్నా మా టెక్నాలజీ వెయ్యి రెట్లు అడ్వాన్స్డ్ గా వుంది.. మిమ్మల్ని అందరినీ నాశనం చేసి ఈ భూమిని ఆక్రమించాలి అనుకున్నాము. కానీ మాకు ఎందుకు శ్రమ..మరి కొన్ని ఏళ్ళలో మీకు మీరే నశిస్తారు కదా..."అని ఆమె అంది.

"మేము నశించడమా!..అది సాధ్యం కాదు కదా?.."అని అడిగాను. కానీ ఆమె సమాధానం చెప్పలేదు..ఆమె అక్కడ నుండి ఒక్కసారిగా మాయం అయిపోంది..
ఆమె ఎటు నుండి వచ్చిందో తెలియదు..ఆమె ఎటువంటి వెహికల్ వాడలేదు..కానీ ఆమె ఒక సూట్ ధరించడం చూశాను.బహుశా దాని సహాయంతోనే ఆమె ప్రయాణం కొనసాగించి వుండవచ్చు.

అప్పటి ఆ క్షణం ఒక కలలా వుంది. అందుకే ఆమెకు స్వప్నసుందరి అని పేరు పెట్టాను.

నేను ఆమె కోసం వెతికాను కానీ ఆమె కనిపించలేదు...కొంత సమయం తర్వాత నా మానిటర్ మీద ఒక సంఖ్య కనిపించింది...

"సంఖ్య ఏమిటా సంఖ్య?.."

"12356"

"ఈ నెంబరా!..
తాతయ్య మీరు చెప్తున్నది!!ఈ నెంబరా?..మొన్న నాకు కూడా ఈ నెంబర్ కనిపించింది..నేను దాన్ని జాగ్రత్తగా నోట్ చేసుకున్నాను..కానీ ఈ నెంబర్ కి నాకు దొరికిన నెంబర్ కి రెండు అంకెలు తేడా!..ఇంతకీ ఈ నెంబర్ అర్థం ఏమిటి?.."

"ఆమె చెప్పిన దానికి అర్థం ఆ నెంబర్ డీకోడ్ చేసిన తర్వాత నాకు తెలిసింది..కానీ ఆ విషయం తెలిసిన క్షణం నాకు పక్షవాతం వచ్చి ఈ విధంగా అయిపోయాను."

"ఏమిటి తాతయ్య మీరు అంటున్నది?..ఇంతకీ అందులో వున్న సమాచారం ఏమిటి?.."

"న్యూక్లియర్ వార్...మత కలహాలు..సరిహద్దు ఘర్షణలు...!"

"ఏమిటి తాతయ్య మీరు అంటున్నది?.."

"అవును ప్రద్యుమ్న ఆమె చెప్పిన

## సాహితి సామ్రాట్ కథలు

దాంట్లో అర్ధం ఆ నెంబర్ లో
అర్ధం ఒకటే...న్యూక్లియర్ వార్స్
కారణంగా,సరిహద్దుల ఘర్షణ
కారణంగా, మత కలహాలు
కారణం గా ఒకరిని ఒకరు నాశనం
చేసుకుంటారు..ఆ విధంగా చివరికి
భూమి మీద మనిషి మనుగడ కష్టం
అవుతుంది."

"అయితే తాతయ్య నాకు దొరికిన
సంఖ్య 12378..నీకు అప్పుడు
దొరికిన నెంబర్ కి ఇప్పుడు నాకు
దొరికిన నెంబర్ కి కేవలం రెండు
అంకెలు మాత్రమే
వేరుగా వున్నాయి..
మీరు ఇందులో వున్న
సమాచారం ఏమిటో
చెప్పగలరా?.."

"ప్రద్యుమ్న నీకు వచ్చిన
నెంబర్ లో వున్న
సంచారం...ఒకటి
డిఫారెస్టేషన్.."

"అంటే???."

"అవును చెట్లను,నరికి
అడవులను
నాశనం చేసి తనకి తనే కొరివి
పెట్టుకుంటున్నాడు మానవుడు..
డిఫారెస్టేషన్ కారణంగా ప్రాణ
వాయువు లభించదు..వర్షాలు
సరిగ్గా పడవు..వాయు కాలుష్యం
పెరిగి తెలియని అనారోగ్యం తో
మరణిస్తారు.."

"తాతయ్య...మరి ఆ రెండో అంకె
కు అర్ధం ఏమిటి?.."

"బయో..."అని వినపడి

ఆగిపోయింది..

కంగారుగా చూసాడు...మానిటర్
లో స్పందనలు లేవు...అలాగే ఏ
ఐ స్పీకర్ కూడా ఆగిపోయింది...
ప్రద్యుమ్నలో బాధ కలిగింది...

అంతవరకూ తన ప్రశ్నలకి
సమాధానం ఇచ్చిన తాతయ్య
శాశ్వతంగా మూగబోయాడు
అని తెలిసి..ఈ విషయం చెప్పడం
కోసమే తాను బ్రతికి వున్నాడా అని
అనుకున్నాడు..



తన బాధని దిగమింగుకుని ..
తాతయ్య చెప్పిన చివరి మాట
బయో..అంటే ఏమిటి అని
ఆలోచనలో పడ్డాడు.
బయో!..

బయో!...అంటే బయో వార్!..
క్రిమి ని ఆయుధంగా చేసుకొని
మళ్ళీ ప్రళయం సృష్టించాలి అని
చూస్తున్నారా?..

అంటే మళ్ళీ ఏదో విపత్తు ఈ
భూమి మీద జరగబోతుంది అని
ఆ గ్రహాంతర వాసి సందేశం
ఇచ్చిందా?...అని తాత చెప్పిన సగం
వర్డ్ ని పూర్తిగా అర్ధం చేసుకున్నాడు.

మళ్ళీ బయో వార్ జరగబోతుంది..
ముందుగానే చర్యలు తీసుకోవాలి
అని తగిన విభాగాలకు హెచ్చరికలు
జారీ చేసాడు..

"తాతయ్య మీ సహాయంతో ఒక
విపత్తు గురించి తెలుసుకున్నాను.
దాని కట్టడి చేసే
బాధ్యత నాది..."అని
అనుకుంటూ తాత
అంత్య క్రియలకు సిద్ధం
అయ్యాడు.

★★★

సీరియల్






పాండ్రంకిసుబ్రమణి

రోజులు వారాలుగా-- వారాలు నెలలుగా మారి యేళ్ళుగా ఒదిగిపోతున్నాయి.కాలానుక్రమంగా వసంత వనాలు వెన్నెల కాంతులతో వెల్లివిరుస్తున్నాయి.వేసవి దినాలు యెడారి గాల్పుల్ని తలపింపచేస్తున్నాయి.ఇంటాబైటా మంటల్ని రేపుతున్నా యి. వర్షాలు ఉన్నపాటున ఉన్నట్లుండి వరదలుగా విజృంభించి సహజ మానవ జీవన సరళిని అతలా కుతలం చేస్తున్నాయి. ప్రకృతి మాత్రం వాటికన్నీ అతీతంగా ఉండిపోతూ తనకందులో యెటువంటి పాత్రా లేనట్టు నిర్లిప్తత నిరాసక్త చూపులతో పరీక్షిస్తూ ధ్యానాత్మక దృష్టితో తీరప్రాంతాల తావున మిగిలిపోతూంది. ఆకాశపుటంచుల్ని తాకుతూ అంటీ అంటనట్లు దవ్వున నిలిచిపోతూంది.సూర్యవివేక్ కూడా ఒక విధంగా ప్రకృతి ప్రతిరూపంలా అంతకంతకూ పైబడుతూన్న వయసుకు ప్రభావితుడవుతూ ఇంటి వ్యవహారాలకు దూరంగా జరుగుతున్నాడు.

**జరిగిన కథ**
శారద ,పూర్ణ చందర్ దంపతులు. శారదకు నాలుగు కాన్పుల్లో కుడా ఆడపిల్లలే పుట్టటం తో అత్త బ్రద్రమ్మ సూటిపోటి మాటలతో ఇబ్బంది పెడుతూ ఉంటుంది . శారద తల్లి చంద్రావతి మనుమరాళ్ళను చూడటానికి వస్తే ఆమెను కూడా నానా రకాల మాటలతో ఇబ్బంది పెడుతుంది . శారద సహనం కలది కాబట్టి ఏ గొడవలు లేకుండా కాపురం నెట్టుకొస్తోంది .చాల రోజుల తరువాత శారద అన్నయ్య ఫోన్ చెయ్యటం తో శారద ఆనందానికి అవధులేకుండా పోతాయి .పూర్ణ చందర్ ఫాక్టరీలో స్ట్రైక్ చేయించాడని ఉద్యోగంలో నుండి తీసివేస్తారు .శారద అన్న వివేక్ ,శారద ఇద్దరు కూతుళ్ళను తన దగ్గర చదివించటానికి తీసుకువేళతాడు .వివేక్ స్నేహితుడు గణేష్ అతని భార్య చనిపోవటం తో అతని కూతురు ప్రశాంతిని ఇంటికి తీసుకువస్తాడు
**ఇక చదవండి**

చాలా వరకు కుటుంబ వ్యవహారాలను భార్యకు అప్పగిస్తున్నాడు. యదేచ్ఛగా నిర్ణయాలు తీసుకునేందుకు జంకుతున్నాడు. అది ఒక విధంగా సహజ వికసన పరిణామమే కదా!

ఒక రోజు అతడు తన స్టడీ రూమునుండి బైటకు వస్తున్నప్పుడు హాలులోని దృశ్యం చూసి దాదాపు హతాశుడై చూస్తూ నిల్చుండిపోయాడు. పావని, అందరూ హాలు మధ్య నిల్చుని చూస్తూండగానే ప్రశాంతిని దేనికో మెచ్చుకుంటూ కౌగలించు కుంటూంది. ప్రక్కన ప్రీతి,మాన్విత నిశ్శబ్దంగా చూస్తూ నిల్చున్నారు. అప్పుడు వాళ్ళ దగ్గరకు వస్తూ వివేక్ చిరాకుగా అన్నాడు–"నువ్వు ప్రశాంతి గ్రేడేషన్ చూసి మెచ్చుకోవడంలో గాని కౌగలించుకోవడంలో గాని నాకే మాత్రమూ ఆక్షేపణ లేదు. ఐతే–ఇక్కడ నాదొక చిన్నక్వరీ.నాకు తెలిసినంతలో వాళ్ళు కూడా మంచి గ్రేడేషన్ తోనే ఫ్లయింగ్ కలర్సుతోనే వస్తున్నారు. తిన్నగా వచ్చి నీకు రిపోర్ట్ చేస్తున్నారు కూడాను–– వాళ్ళనెప్పుడూ నువ్వు కౌగలించుకున్నట్టు నాకు గుర్తులేదు.వాళ్ళందరికీ నువ్వు అత్తయ్య స్థానంలో కాదు,గురుస్థానంలో ఉన్నావు. అప్పటి పంతులు గారి కూతురువి.సైకలాజికల్లీ ఆడపిల్లల మనసు గురించి నాకంటే నీకు బాగా తెలుసుండాలి.చూడు వాళ్ళిద్దరూ యెలా బిత్తరపోయి నిల్చున్నారో!"

"అయ్యోరామ!విషయం అది కాదండీ!ముగ్గురూ మంచి గ్రేడేషన్ తోనే మీరన్నట్టు ఫ్లయింగ్ కలర్సుతో నెగ్గుకొస్తున్నారు. కాదనను. కానీ ప్రశాంతి సాధించిన స్కోరింగ్ రేంజిలోని విషయం వేరండీ!"సూర్యవివేక్ అర్థం కానట్టు కనుబొమలేగరేసి చూసాడు."ప్రశాంతి తెలుగులో భారీగా స్కోర్ చేసిందండి. తెలుగులో అంత యెక్కువగా గ్రేడేషన్ సాధించడమంటే మాటలు కాదండీ!" అతడు ఆలోచనలను కుదుట పర్చుకుంటూ నిదానంగా అడిగాడు–

"అలాగా!ఎంత వరకు చేసింది?అరవై శాతం స్కోర్ చేసుంటుందా!"

"కాదండి.యెనభై శాతం స్కోర్ చేసిందండి.మా నాన్నగారు తెలుగులో యిలా గ్రేడేషన్ సాంధించే వారంటే తెగ ముచ్చట పడి పోయేవారండీ!అది గుర్తుకు వచ్చి––" అతడు ఆశ్చర్యంగా చూస్తూ పావని చేతినుండి గ్రేడేషన్ పత్రం అందుకుని చూసాడు. చూసి,వావ్–అంటూ ప్రశాంతిని దగ్గరకు తీసుకున్నాడు."నీకేదైనా యివ్వాలంటే చేతిలో యేమీ లేదమ్మా!సరే——నీకేమి కావాలో అడుగు,నేనిస్తాను" ప్రశాంతి నవ్వింది–"నాకేమీ వద్దు మామయ్యా!" అంటూ

# ఫ్యామిలీ సీరియల్

సూర్యవివేక్ పావనిల కాళ్ళకు వంగి నమస్కరించి, ఆ తరవాత చంద్రవతమ్మ దగ్గరకు వచ్చి నమస్కరించింది.అప్పుడు రాఘవేంద్రరావు సాయి కృష్ణ ఇద్దరూ లేచి వచ్చి ప్రశాంతికి కంగ్రాట్స్ చెప్పారు. ప్రశాంతి అందరికీ ధన్యవాదాలు తెలిపి "నాతెలుగు స్కోరింగ్ చూసి ఇంతగా మెచ్చుకున్న మీకందరికీ నేను అత్తయ్య నుండి నేర్చుకున్న కొబ్బరి పాయసం చేసి ఇస్తాను. సరేనా!"అందరూ ముక్తకంఠంతో సరేనని వంతపాడారు. ఇంట్లో నలువైపులా వెల్లివిరుస్తూన్న కళా కాంతుల్ని చూసి సూర్యవివేక్ విస్మయాత్మక నేత్రాలతో చూసాడు. ఇంతటి జీవకళ తనింట్లో యెంత కాల ముంటుంది? ఎంత కాలమని ఈ ముగ్గురు ఆడ మణిరత్నాలు తమతో ఇక్కడ ఉంటారు? ఉద్వేగం ముప్పిరిగొని అతడి గుండెలో తడి చోటు చేసుకుంది.ఏపుగా ఉసిరి మొక్కల్లా పెరిగారు ముగ్గురూ-- మరి కొద్దిరోజుల్లో యెవరికి వారే యమునా తీరే కదూ! మొదట గృహిణులవుతారు.ఆ తరవాత తల్లులవుతారు.ఆ తరవాత చెంగున దోపుకున్న తాళపు గుత్తులతో కోడళ్ళపై ఆధిపత్యం చెలాయించే అత్తయ్యలవుతారు.ఆ తరవాత యెలాతయారవుతారో!అసలు అత్తయ్యా మామలంటూ వెన్నంటి వచ్చే తమను రేపు గుర్తుంచుకుంటారో లేదో—— తను అంతగా వ్యాకులతకు లోనుకావడానికి అసలు కారణం;తమింట్లో ఆడపిల్లల అలికిడి లేకపోవడమే కదా!అందుకేగా అంటారు ఆడపిల్ల పాదాల చప్పుడు లేని యింట్లోకి దేవతా స్త్రీలు తొంగి చూడరని! పైకి చూస్తే ఇది మామూలు జీవన స్పందనే కావచ్చు-కాని,యెంతటి మృదు మధుర మనోభావము!

----

అది స్ప్రింగ్ సీజన్ హోటెల్ కమ్ రేస్టారెంటు.విమానాశ్రయానికి వెళ్ళే మెయన్ రోడ్డులో ఉంది. అది న్యూజెర్సీలోని హిల్టన్ ఎంబాసీ సూట్సుకి విస్తరణ భాగం. భాగ్యనగరానికి కార్యకారణాలతో విచ్చేసినప్పుడల్లా విదేశీ దౌత్య సిబ్బంది భార్యామణులతో ఇక్కడకి విచ్చేసి చర్చలు జరుపుతారు. అలసట తోచినప్పుడల్లా విసుగ్గా ఉన్నప్పుడల్లా స్ప్రింగ్ రెస్టారెంటుకి అటాచ్ చేయబడ్డ స్విమ్మింగ్ పూల్ కి భార్యలతో జతకట్టి వెళ్ళి ఈతకొట్టి జలకాలాటలాడి రెస్టారెంటులో భోజనాలు చేసి,హై-ర్యాంకింగ్ అధికారులతో మంతనాలు జరిపి పనిలో పనిగా షాపింగ్ కూడా అయిందనిపించి వాళ్ళ వాళ్ళ ప్రాంతాలకు సాగిపో తుంటారు.వాళ్ల మంతనాలు యెక్కువగా పెట్టు బడుల గురించి వ్యాపార ఒప్పందాల గురించి జరుగుతుంటాయి. వాళ్ళే కాక, నగర ప్రముఖ వ్యాపార సంస్థలు కూడా షేర్ హోల్డర్సుల సర్వ సభ్య సమావేశాలు జరుపుకుంటాయి,అంగరంగ వైభవంగా--

ఆ రోజు చల్లని సాయంత్రాన అక్కడ నగర అసోషియేషన్ ఆఫ్ బిజినెస్ పెట్టుబడుదారుల ప్రత్యేక సమావేశం జరుగు తూంది.దానికి సౌజన్య బ్యాంకు ఎమ్డీ మేడమ్ పార్వతి ప్రత్యేక ఆహ్వానితురాలిగా విచ్చేస్తుంది.వ్యాపార రంగంలో సాఫల్యత సాధించిన యంగ్ బిజినెస్ మెన్ కి బిజినెస్ వుమెన్ కి మెమంటోలు ప్రశంసా పత్రాలు అందివ్వబోతూంది.ఆమెకు సహకారం అందించేందుకు కొడుకు కామేశ్ అందుబాటులో ఉన్నాడు.మరి కాసేపటికి హంగు ఆర్భాటాలతో బిజినెస్ అసోషియేషన్ ప్రత్యేక సమావేశం ముగిసింది. అందరూ డైనింగ్ హాలులోకి ప్రవేశించి హుషారుగా కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు ముగించి అసోషి యేషన్ అందించిన గిఫ్ట్ ప్యాకెట్లు తీసుకుని బైటకు వచ్చారు. అప్పుడు పార్వతికి కాస్తంత అలసటగా తోచి లాంజ్ వేపు నడి చింది విశ్రాంతి తీసుకోవడానికి. కామేశ్ తెలిసిన తోటి యంగ్ బిజినెస్ ప్రముఖులతో మాటలు కలపడానకి వెళ్ళినట్టున్నాడు. పార్వతి పర్సనల్ పి ఏ కూడా యెడంగా నిల్చుని రిలేక్సుగా చల్లని పానీయం తాగుతూంది. అలా చుట్టుప్రక్కల అలవోకగా చూపులు సారిస్తూ కూర్చోబోతూన్న పార్వతి మేడమ్ కి యెదురు వచ్చి హోటెల్ స్టాఫ్ ఒకతను-"ఎక్స్క్యూజ్ మీ మేడమ్! వారెవరో మిమ్మల్ని పిలుస్తున్నారు" " వారెవరో అంటే,ఎవరు వారు?"అని విసుగ్గా ముఖంపెట్టి నిల్చున్న ఫలంగా తిరిగి చూసింది."ఎవరో--వారెవరో కాదులే. మీవారే-" అంటూ ఫుల్ సూటులో ఉన్న ఒకతను యెదుట వచ్చి నిల్చున్నాడు.ఆమె కోపమూ విసుగూ కలబోసిన చూపుతో కళ్ళు



పెద్దవి చేసుకుని  చూసింది,రెండు కళ్ళనుండీ నిప్పు కణికలు రాలుస్తూ– – "నేనేమీ మీ బ్యాంకు ఉద్యోగస్థుణ్ణి కాను మేడమ్ జీ, తమ కోపపు దృష్టికి కాలి మసయిపోవడానికి. చాలా రోజుల  యెడబాటు తరవాత చూస్తున్నావు కాబట్టి ఒకసారి మైండ్ రిఫ్రెష్ చేసుకోవడానికి చెప్తున్నాను.నా పేరు మిస్టర్ భరద్వాజ్.ఊరి మైనింగ్ మ్యాగ్నట్ ని.నీ మొదటి భర్తను" ఆమాటతో ఆమె రెచ్చిపోయింది– "షటప్ అండ్ గెట్ లాస్ట్!తెలుగు పదం చూసి ఉపయోగించు.నాకు రెండవ భర్తంటూ యెవడూ లేడు. ఎదుటి వారిని కించపర్చాలన్న దుష్ట స్వభావంతో అందమైన పదాలను వక్రీకరించకు.ఇప్పుడు చెప్పు నీకేమి కావాలి?ఎందుకు నన్ను వెంబడివస్తున్నావు!"

"హల్లో హల్లో!ఆవేశం తగ్గించు. బహువచనం  ప్రయోగించు. సునామీలా కట్టలు తెంచుకుని వచ్చే నీ ఆవేశం గురించి కథలు కథలుగా చెప్పవచ్చు.నేనేమీ నిన్ను వెంబడించడం లేదు.నువ్వింకా అప్పటి సుందరాంగివి కాదు. యథేచ్ఛగా నిన్ను అసోసి యేషన్ సమావేశ మందిరంలో చూసాను. నీకొక విషయం చెప్పడానికి వచ్చాను. నిజానికి చాలా రోజులుగా ఇది చెప్పడానికి నీ కోసం వెతుకుతున్నాను. ఎనీ హౌ–సారీ——నన్ను నేను మొదటి భర్తగా పిలుచుకున్నందుకు——" "నాకు మీ హాఫ్ హార్టెడ్ సారీలతో పని లేదు గాని,ఇంతకీ మేటర్ యేమిటి?మిమ్మల్ని చూస్తుంటే నాకు బి పీ పెరిగేటట్లుంది" "ఔను.నిజమే!రాతి బండ వంటి మనస్కులకు సారీలతో ఫీలింగులతో పనేముంటుంది?అందరూ చూస్తున్నారు.మనం దెబ్బలాటకు దిగే సమయం కాదు.ముఖ్యంగా మన వయసుకీ స్థాయికీ అది తగదు కూడాను.. మా అమ్మ–అంటే ఒకనాటి మీ అత్తయ్యగారు నీకు ఒక వస్తువు యివ్వమని యిచ్చారు.అదిచ్చి పోవడానికే నిన్నుచాలారోజులుగా వెతుకుతున్నాను.ట్రై టు అండర్ స్టాండ్ దిస్" అలాగే—— యివ్వమని విసురుగా రుచాచిందామె."అదేంవిటి–– ఇదేమీ అగ్గిపెట్టెలా జేబులో పెట్టుకుని తిరగడానికి చిన్నపాటి డబ్బాకాదు.అది నగిషీ చెక్కిన బాక్సు.కొరియర్ ద్వారా పంపించమని అడక్కు.అది గాని నీకు అందివ్వకపోతే అమ్మ ఆత్మకు శాంతి లభించదు. అందుకో నా విజిటింగ్ కార్డు——"ఆ మాట విన్నంతనే పార్వతి ముఖం కళా విహీనంగా మారింది.కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తూ అతడికి సమీపించి అడిగింది––"అత్తయ్య చనిపోయారా!" అప్పుడతను రెండడుగులు వెనక్కి వేసి అన్నాడు–"మీ అత్తగారు యెప్పుడో చనిపోయారు. చనిపోతూ ఆ నగిషీ చెక్కిన పెట్టెను నీకివ్వమని నాకిచ్చారు. ఇంకేమైనా అడగాలా?" ఆమె మరింకేమీ చెప్పకుండా హ్యాండ్ బ్యాగునుండి తన విజిటింగ్ కార్డు తీసి యిచ్చింది,భరద్వాజ్ కార్డుని అందుకున్నాడు––. కార్డుని అందుకుంటూనే ఆమె ముఖంలోకి తేరి చూసాడు. కళ్ళు యెర్రబడి చెమ్మగిలి ఉన్నాయి.అదేమీ గమనించనట్టు మామూలుగా అన్నాడు భరద్వాజ్–"అబ్బాయి నా కోసం వెతుకుతున్నాడట. సూర్యవివేక్ చెప్పాడు.నేను  మూడురోజుల తరవాత మీ యింటకి వస్తున్నానని చెప్పు.కడుపుతో ఉన్నప్పుడు ఇల్లు విడిచి ఫ్రాంక్ ఫర్ట్ లో ఉన్న మీ అన్నయ్య వద్దకు పరుగు పరుగున వెళ్ళిపోయావు.పుట్టిన బిడ్డ ఆడా లేక మగా అని కూడా తెలియదు. వాడి ముఖం కూడా యెరగను. సూర్య వివేక్ చెప్తేనే తెలిసింది నాకు కొడుకున్నాడని–– ఇక వెళ్ళొస్తాను"అని వెనక్కి తిరిగాడు భరద్వాజ్."ఒక్కనిమిషం!"అతడి ముంధుకు వచ్చి నిల్చుందామె. అడగవలసిందేదో అడగమన్నట్టు– ఊ–అన్నాడత ను,"కొత్త పెళ్ళాంతో జీవితం సుఖంగానే ఉంది కదూ!గతాన్ని కాలపు గుడ్స్ బండిలోకి యెక్కించి పంపించేసావు కదూ!"

"కొత్త పెళ్ళామా!నువ్వు కూడా తెలుగు పదాన్ని చూసి ఉపయోగించాలి.నేనెప్పుడో రెండవ మనువాడాను.ఐనా అది నీకు అప్ర స్తుతం——" అంటూ అతను అక్కణ్ణించి చకచకా నడచి వెళ్ళి పోయాడు.అతడలా వెళ్ళిపోయాడో లేదో అక్కడకు కామేశ్ వచ్చి ఆశ్చర్యంగా చూస్తూ తల్లి ని అడిగాడు–"ఎవరమ్మా ఆయన? "నాకు తెలియకుండా చెప్పకుండా చాలా రోజులుగా వెతుకుతున్నావటగా!ఇతనే అతను{" కామేశ్ మ్రాన్పడి నిల్చున్నాడు.తన జన్మకు

# ఫ్యామిలీ సీరియల్

కారకుడైన తండ్రి పట్ల తల్లి యెంత ఉదాసీనంగా స్పందిస్తుంది!వాళ్ళ మధ్య పలుకారణాల వల్ల అర్థానికందని యెన్నో కక్షలు యెన్నో కార్పణ్యాలు ఉండవచ్చు. కాని,జీవితంలో ఒక్కసారి కూడా చూడని కన్న తండ్రిని తనకు చూడనివ్వకుండానే పంపించి వేయడం యేం న్యాయం?ఎన్ని రోజులు యెన్ని సంవత్సరాలు తను తన తండ్రి కోసం వెతికాడు!కాని యిప్పుడు యేమైంది?చూసినట్టే చూసి వచ్చినట్టేవచ్చి తప్పిపోయాడు. మళ్ళీ యెక్కడ కనిపిస్తాడో!ఎప్పుడు కనిపిస్తాడో!అసలు కనిపిస్తాడో కనిపించడో! అతడలా వ్యాకులత చెందుతున్నప్పుడు మనసు మూలన ఒక ఆలోచన తళుక్కున మెరిసింది.తన తండ్రి రాక అంకుల్ గారికి తప్పకుండా తెలుసుంటుందిగా!అలా తలచుకుంటూ ఇల్లు చేరుకున్న వెంటనే మేడ మెట్లెక్కి తన గది చేరుకున్నాడు కామేశ్.సూర్యవివేక్ యిచ్చిన విజిటింగ్ కార్డు తీసుకుని ఫోను చేసాడు.చేసిన వెంటనే వివేక్ స్పందించాడు–"మీనాన్నగారు మీ మమ్మీని స్ప్రింగ్ హోటెల్ లో కలుసుకున్నడటగా!అప్పుడు నువ్వు మీ నాన్నను చూడలేదా!" దానికి యేం చెప్పాలో తెలియక సతమతమయ్యాడు కామేశ్. అప్పుడు కామేశ్ సహాయానికి వివేక్ వచ్చాడు–"హాఁ!అర్థమైంది. హోరైన, ముమ్మరమైన హైక్లాస్ బిజినెస్ మీట్ కదూ-- ఆ జనసందడిలో మిస్సయి ఉంటావు. నథింగ్ టు వర్రీ——భరద్వాజ్ మరొక మూడు రోజుల తరవాత యేదో పనిపైన మీ యింటికి వస్తాడట.మీ నాన్న కూడా నిన్ను చూడాలని తహెతహలాడుతు న్నాడు.ఐతే ఒకటి——వాళ్ళు అలా ఒకరినుండి ఒకరు దూరమవడానికి పెక్కు కారణాలు ఉండవచ్చు. ఇప్పటికిప్పుడు ఆ విషయాలలోకి వెళ్లడానికి పూనుకోకు.ఎందుకంటే– నువ్వప్పుడు పుట్టనేలే దటగా– అంటే,పార్వతిగారి కడుపున క్షేమంగా ఉన్నావన్నమాట. అవన్నీఅప్పుడెప్పుడో జరిగిన సంఘటలన్నమాట.వాటిని కెలకటానికి ప్రయత్నించావంటే సంక్షోభిత పరిస్థితే యెదురవుతుంది. ఆగి నిల్చుని నిదానంగా సాగాలి-- అర్థమైంది కదూ!"

"అర్థమైంది. థేంక్స్ అంకుల్!" అంటూ ఫోను పెట్టేసాడు కామేశ్.అతడి మనసిప్పుడు ఆత్మీయానురాగాలతో తొణికిసలాడింది. కలశంలోని పాలపొంగులా నిండిపోయింది.

★★★

అన్నమాట ప్రకారం మూడు రోజుల తరవాత భరద్వాజ్ సౌజన్య బ్యాంకు యెమ్డీ యింటి ముందు కారులో దిగాడు.అత డితో బాటు కూతురు అనురాధ కూడా దిగింది.వాళ్ళ రాక గురించిన కబురు అందుకున్న పార్వతి మేడపైనుండి హాలువేపు చూపు సారించింది.అందమైన కూతుర్ని తనకు చూపించడానికి చేలెంజింగ్ టోన్ తో వచ్చాడన్న మాట భరద్వాజ్.అదంతా తన గది కిటికీ నుండి చూస్తూన్న కామేశ్ వెంటనే దిగిరాలేదు.తల్లి మూడ్స్ గురించి అతడికి తెలుసు. అంచేత,తండ్రిని చూడాలన్న ఆతృతను కనబర్చకుండా ఆమె మెట్లు దిగిన తరవాతనే అతడు నిదానంగా అక్కడకి చేరాడు.కళ్ళను చక్రాళ్ళా తిప్పుతూ అడిగింది– "ఫుల్ ఫోర్స్ లో వచ్చారన్నమాట కూతురుతో సహా——" అతడప్పుడు యెటువంటి ముఖ భావమూ చూపించకుండా కదలి వెళ్ళి సోఫాలో కాలుపైన కాలువేసుకుని చేతిలోని సంచీని ప్రక్కనుంచుకుని సూటిగా చూసాడు.వాళ్లిద్దరి వాలకం చూసి అదోలా ఫీలవుతూ అనురాధ అడిగింది–"ఎవరీమె నాన్నా! నాకు పరిచయం చేయరా?" అతడు పార్వతి నుండి చూపు మరల్చ కుండానే కూతురికి బదులిచ్చాడు– "ఎందుకు చేయనూ?మనకు తోచినా తోచకపోయినా కావలసిన వారిని పరిచయం చేసే తీరాలిగా!నీకు పెద్దమ్మ అవుతుంది, కేవలం వరసకి కాదు–నిజంగా నీకు పెద్దమ్మే!"తండ్రినోట ఆ మాట విన్నంతనే ఆమె యెదురు వెళ్ళి పార్వతి కాళ్ళకు నమస్క రించింది.అనురాధను లేవనెత్తుతూ ముఖంలోకి తేరి చూసింది.

మిలమిలా మెరుస్తూన్న అందమైన కళ్ళు.సంపెంగలా తీర్చి దిద్దినట్టున్న కను ముక్కుతీరు — చిత్రకారుడు గీత గీచి చెక్కినట్లున్న కుదురైన పెదవులు. కన్నతల్లి సొగసుని ప్రతిబింబించేలా నిల్చుంది అనురాధ. అంతవరకూ యెడంగా చూస్తూ నిల్చున్న కామేశ్ వేగంగా వెళ్ళి భరద్వాజ్ కాళ్ళకు నమస్కరించాడు. అప్పుడతను కొడుకు భుజంపైన చేయి వేసి ప్రక్కన



కూర్చుండ బెట్టుకుని అనురాధను దగ్గరకు రమ్మనమని పిలిచాడు. పిలుస్తూ పరిచయం చేసాడు–"వీడు మీ అన్నయ్య.ఇకపైన మనింటికి తరచూ వస్తుంటాడు.మరింతవరకూ యెందుకు రాలేదని అడక్కు.అది తరవాతి విషయం." దానికి అనురాధ స్పందించింది."మరైతే నేను ఇక్కడకు తరచూ రావచ్చు కదా నాన్నా!" దానికతడు బదులివ్వకుండానే పార్వతి వేపు చూసి పిలిచాడు–"రావోయ్!వచ్చి కూర్చో—" ఆమె వెంటనే వచ్చి కూర్చోలేదు.వేడి కళ్ళతో ఫ్లాష్ లైట్లను జొప్పిస్తూ అంది–"ఏరి కోరి మొత్తానికి సౌందర్యవతినే మనువాడారన్నమాట!" దానికతడు విశాలంగా నవ్వటానికి ప్రయత్నిస్తూ బదులిచ్చాడు–"ప్రియురాళ్ళను జవరాళ్ళను యెంచుకునేటప్పుడే ఆడదాని అందాల సొబగుల గురించి మగాడు ఆలోచిస్తాడు.భార్య కోసం వెతికేటప్పుడు విజ్ఞత గల యే మగాడూ ఒంపు సొంపుల గురించి మరీ దీర్ఘంగా ఆలోచించడోయ్!పిల్లల ముందు అదంతా ఇప్పుడెందుకు గాని,ఇదిగో తీసుకో!"అంటూ పెట్టె అందివ్వబోయాడు.కాని ఆమె ఆ పెట్టెను అందుకోలేదు."మగాడినన్న అహంకార పూరిత ధోరణితో నీకదంతా యెందుకో అని పించవచ్చు.ఏమీ కాక పోవచ్చు.కాని ఆడదాని జీవితం గతంతో యెప్పుడూ ముడిపడి ఉంటుందన్నది మరచిపోకు. అర్థం చేసుకోలేని ముఖ భావాన్ని చూపిస్తూ బాకుతో పొడవకు." అప్పుడు భరద్వాజ్ ఆమెను ఆపాడు–"ఒక్క నిమిషం ఆగు"అంటూ పనిగత్తె ప్లేటులో అందించిన కాఫీ కప్పుని అందుకుని మరొకటి పార్వతికి అందివ్వబోయాడు.ఆమె అందుకోలేదు.బరువుగా ఊపిరి పీలుస్తూ యెదురుగా అలవోకగా వెళ్ళి కూర్చుంది. అప్పుడతను కాఫీ పుచ్చుకోవడం పూర్తి చేసి అనురాధ వేపు తిరిగి అన్నాడు–"అమ్మా అనురాధా!నువ్వు మీ అన్నయ్యతో అలా వెళ్ళి ఇల్లంతా తిరిగిరా—ఆ లోపల మీ పెద్దమ్మతో మాట్లాడ వలసింది మాట్లాడి వస్తాను.ఓకే?"తండ్రి ఆదేశం అందుకున్న వెంటనే అనురాధ నవ్వుతూ కామేశ్ వద్దకు వెళ్ళి అతడి చేతులు పట్టుకుంది. "రారా అన్నయ్యా!ఇల్లూ తోటా చూపిద్దువు గాని.కాఫీలు తరవాత తాగుదాం" కామేశ్ నవ్వుతూ అనురాధ వెనుక నడిచాడు. ఇప్పుడతని మనసున అద్వితీయమైన మనోభావం తనువంతా చోటు చేసుకుంది.

అన్నాచెల్లెలూ హాలునుండి కదలి వెళ్ళిన తరవాత భరద్వాజ్ సూటిదనం నిండిన కళ్ళతో చూస్తూ ఉపక్రమించాడు–"నీకు నాగురించి తెలుసు.యేమీ తెలియదని బుకాయించకు.అదే రీతిన నాకు నీగురించీ తెలుసు. కారణం చిన్నదైనా పెద్దదైనా సముద్ర హోరులా ఆవేశం చెందడం నీకు ఆదినుండీ అలవాటు.అందులో నీకు అత్తగారి మాలిమి మరీను. నిన్నుఖండించి అదుపులో పెట్టనీయకుండా అడ్డువచ్చేది. చివరకు పరిస్థితి యెంత వరకు వచ్చిందంటే నువ్వు మా అమ్మ మాలిమిని కూడా మిస్ యూజ్ చేయనారంభించావు. నువ్వే కాదు–ఆ మాటకు వస్తే ఆడా మగా అన్న తేడా లేకుండా యెవరైనా సరే ప్రతి విషయాన్నీ ఆవేశంతో ఆలోచించనారంభిస్తే అవాస్తవాలన్నీ వాస్తవాలుగానే కనిపించనా రంభిస్తాయి. ఇందులో నాకు యెదురైన పెద్ద అడ్డంకి– యింటికి పెద్దదిక్కయిన అమ్మ నీపట్ల మమకారం చూపించిందే గాని పెద్దరికంతో కచ్చితత్వం చూపించలేదు. దీనికి తోడు మీ అన్నయ్య వత్తాసు నీకు తోడైంది.వీటిని అలుసుగా తీసుకుంటూ మెదడుకి పనివ్వకుండా అనుకున్నది అనుకున్న రీతిన సాధిస్తూ––ఒకరోజు యెవరికీ యేదీ చెప్పకుండా చిన్నపాటి ఉత్తరం ముక్క పడవేసి ఇంగ్లాండులో ఉన్న మీ అన్నావదినల దగ్గరకు చెక్కేసావు,నీది యెంతటి తొందరపాటంటే నీకు నీవు కడుపుతో ఉన్నావన్న విషయాన్ని సహితం విస్మరించి వెళ్ళిపోయావు.నువ్వువెళ్ళిపోయిన తరవాత అమ్మ యెంతగా తల్లడిల్లిపోయిందో —మాటలతో చెప్పలేను.నీకోసం నేను ఒక్క ప్రక్క వెతుకుతుంటే మరొక ప్రక్క అమ్మ సహితం తన వృద్ధాప్యంలో పనిగత్తె సహాయంతో ఆటోరిక్షాలు వేసుకుని సందు గొందులు వెతికేది.అలా తిరిగి తిరిగి మంచాన పడింది,నేను వ్యాపారం మానుకుని నష్టపోయాను. చివరకు––తవ్వితే గుహనుండి బయటపడ్డ చిట్టెలుకలాంటి రహస్యం యేమిటి?నీకు ఫేస్ బుక్ లోనో ఈ మెయిల్ లోనో నేను యెవరో అర్థ నగ్నంగా ఉన్న స్త్రీతో నవ్వుతూ ప్లేబాయ్ లా

# ఫ్యామిలీ సీరియల్

ఫోజుకొద్దూ నిల్చున్నట్టు స్కానింగ్ చేయబడ్డ ఫోటో వచ్చింది.నువ్వేమీ చదువులేని మామూలు స్త్రీవి కావు. పెద్దింటి ఆడ పడుచువి,ఉన్నత విద్యావంతురాలివి,నిగారించే తెలివితేట లు గలదానివి.అది నిజమైనదేనా లేక మోర్ఫింగ్ చేయబడ్డ ఫేక్ ఫోటోనా అన్నది తేల్చుకోవడానికి ప్రయత్నించావా!కనీసం యెవరినైనా సంప్రదించావా!మీ అన్నభావేశ్ తో మాట్లాడి అసలు సంగతి తేల్చుకోవడానికి ప్రయత్నించావా? ఇందులో నీ తెలియనితనం కంటే ముఖ్యమైనది మరొకటుంది. నీవు అందగత్తెవు మాత్రమే కాదు పెద్దింటి ఆడపడుచువి.పడక గదిలో నన్ను సుఖభోగాలలో ముంచితేల్చే అప్సరసవి, నేను నిన్ను మనసార ప్రేమిస్తున్నాననన్నది నీకు తెలవదా!అందులో కడుపుతో ఉన్నదానివి.నిన్నప్పుడలా క్షోభకు ఎలా గురిచేస్తాను?

సరే——ఇప్పుడు అసలు విషయానికి వస్తాను. నువ్వుచేయకుండా విడిచి వెళ్ళిన పనిని నేను చేయడానికి పూనుకు న్నాను.నాకు తెలిసిన సైబర్ క్రైమ్స్ నిపుణుడి ద్వారా ఫేక్ ఫోటోని ఫాలో చేసాను. నేననుకున్నట్లే అది మోర్ఫింగ్ చెయబడ్డ పొటో——ఇంతకీ అలా చేసిందెవరనుకున్నావు?"భరద్వాజ్ చెప్పడం ఆపాడు.రెండు చేతులూ ఒడిలో పెట్టుకుని ఆతృతగా చూస్తూ కూర్చుని గొణిగినట్లు అడిగింది పార్వతి–"ఎవడు చేసాడాపని?' అతడు టీపాయ్ పైన ఉంచిన మంచినీళ్ళు తాగి నోరు తెరిచాడు–"ఒక శాడిస్ట్——వాడెవడో నీకు బాగా పరిచయస్తుడే!ఫ్లింటో పేరుతో తిరిగే మదన్.ఇంటర్ నుండి డిగ్రీ కాలేజీ వరకూ నిన్ను ఫాలో చేస్తున్నవాడే——నువ్వతణ్ణి ఖాతరు చేసేదానివి కాదు.ప్రేమ కోసం నిన్ను బ్రతిమాలి బామాలి నిన్ను వెంటబడేవా డు.ఐనా నువ్వు వాడి పట్ల మొగ్గు చూపించలేదు. ఒకసారి వాడిపైన నువ్వు కాలేజీ ప్రిన్సుపాల్ కి పిర్యాదు కూడా చేసావు.కాని శాడిస్ట్ మనస్తత్వం గలవాడికి సిగ్గూ శరమూ ఉండదుగా!ఈలోపల నువ్వు నాకు కాలేజీ లైబ్రరీలో తారసపడి క్రమంగా నాకు క్లోజ్ అయావు. నన్ను పెళ్ళి చేసుకున్నావు.దానితో వాడిలోని కసి పదింతలయింది. మనం అన్యోన్యంగా ఆనందంగా ఉండటం ఫ్లింటో భరించలేక పోయాడు. ఎలాగో ఒకలా నీ ఇంటర్నెట్ ఐడి అంకె సంపాదించి అదను చూసి పంజా విప్పాడు. మనల్ని విడదీయడానికి వినాశకర పథక రచన చేసాడు. విజయం సాధించాడు కూడాను.ఆ తరవాత నేనేమి చేసానంటే——" అప్పుడతనికి చప్పున అడ్డువచ్చి అంది పార్వతి– "సిటీ సైబర్ క్రైమ్ బ్రాంచికి పిర్యాదు చేసుండాల్సిందిగా!"

"చేయలేదు.వాళ్ళు టేక్నికల్లీ లీగల్లీ లోతుగా వెళతారు.అప్పుడు నీ ఉనికి కోసం కూడా ఆరాతీస్తారు.మీడియా వాళ్ళు భోగట్టా పట్టుకుంటారు. సమస్యని కొండంత చేస్తారు.నా విషయం వేరు.నా వ్యవహారం వేరు. మగాడిగా అటువంటి అడ్వర్స్ పబ్లిసిటీని యెదుర్కోగలను.నీ పరిస్థితి అలా కాదుగా——కడుపుతో ఉన్నదానివి. అందువల్ల మేటర్ ని నా స్థాయిలో డీల్ చేసాను. నేను సేకరించిన భోగట్టాను వాడికి తెలియనీయకుండా వాణ్ణి యేదో మాట్లాడవలసుందని చెప్పి మైదానంలోకి తీసుకెళ్ళి చెడామడా చితకబాదాను.దీనిని అమ్మకు చివర వరకూ చెప్పలేదు.ఆ తరవాత నువ్వు ఆక్రోశంతో ఇల్లు విడిచి విదేశాలకు వెళ్ళిపోయావని తెలుసుకున్న అమ్మ నాకు రెండవ పెళ్ళి చేసింది. ఇప్పుడు నీ తరపున యేమైనా చెప్పాలనుకుంటే చెప్పు వింటాను.ఆ తరవాత చివరి ఘట్టంగా నా తరపున నేను చెప్తాను" ఆమె చెప్పడానికేమీ లేనట్లు తల అడ్డంగా ఆడించింది."దెన్ ఇటీజ్ ఓకే"–అంటూ భరద్వాజ్ తన ప్రక్క నుంచుకున్న నగిషీ పెట్టెను పార్వతికి అందించాడు.ఆమె దానిని అందుకుందే గాని,విప్పి చూడలేదు. అతణ్ణే తదేకంగా చూస్తూ కూర్చుంది."ఇక నేను చెప్పాల్సింది పూర్తిగా చెప్పాను. అమ్మ నీ కివ్వమని అప్పగించిన నగల పెట్టెను నీకు క్షేమంగా పొల్లు పోకుండా అందచేసాను.మంగళ దీనినింతవరకూ ఒక్కసారి కూడా విప్పి చూసుండదు.

ఈ పెట్టెను జాగ్రత్తగా చూసుకుంది–అనురాధను కూడా దీని చెంతకు చేరనివ్వకుండా––దీని ప్రతి ఫలంగా నేను ఒకటి కోరుకోబోతున్నాను. ఒకే ఒకటి——నీ కోసం మరింత తీవ్రంగా మరింత దీర్ఘంగా వెతక్కుండా అమ్మమాట ప్రకారం రెండవ పెళ్ళి చేసుకోవడం

## ఫ్యామిలీ సీరియల్

చట్టప్రకారం నేరమే——కాని అదంతా అలా అలా యేదోలా చిక్కటి చీకటిలో గుద్దులాటలా జరిగి పోయింది. ఎవరో వెనుకనుండి ముందుకి తోసినట్టు జరిగి పోయింది.ముఖ్యంగా అమ్మ మంచాన పడి ఉన్నప్పుడు చివరి క్షణాల కోసం యెదురు చూస్తున్నప్పుడు జరిగిపోయింది. ఆ చట్ట ఉల్లంఘన నెత్తి మీది కరవాలంలా వ్రేలాడుతూ ఉండకూడదు.ఏది యెలా జరిగినా అది నాకే కాదు. నగర ప్రముఖ బిజినెస్ వుమెన్ గా నీకూ శ్రేయస్కరం కాదు" అప్పుడామె చటుక్కున అడ్డు వచ్చింది–"ఇంతకీ మీరు యేమి కోరబోతున్నారు?" అతడు వెంటనే బదులి వ్వలేదు. పార్వతి మెడ వేపు కన్నార్పకుండా చూస్తూండి పోయి అస్పష్టంగా స్వగతంలా అన్నట్టు చెప్పాడు–"నాకు చట్ట ప్రకారం విడాకులు యిప్పించు.ఐ ప్రామిస్!నేను మళ్ళీ నీ వద్దకు రాను.నీకు యే సందర్భంలోనూ అంతరాయం కలిగించను" ఆ మాట విన్నంతనే ఆమె కనురెప్పలల్లార్చుతూ లేచి నిల్చుని మేడమెట్ల వేపు కదిలింది.అతడు చురుగ్గా జెర్కింగ్ కి లోనయినట్టు లేచి ఆమె చేయిపట్టు కున్నాడు. "అదేమిటి? నేనంతటి ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావిస్తున్నప్పుడు అలా నిర్లిప్తంగా వెళ్ళిపోతున్నావు!నేనింతటి తిరస్కారాన్ని భరించలేనని నీకు తెలియదూ?పిల్లల ముందు మనల్ని మనం కించపరచుకునేలా-- డొంట్ క్రియేట్ ఎన్ అగ్లీ సీన్ పార్వతీ!" ఆమ ఆగి వెనక్కి తిరిగింది.సూటిగా అతడి కళ్ళల్లోకి చూసి అంది–"అంటే—— నగల పెట్టెతో వచ్చి బేరసారాలకు దిగుతున్నారన్నమాట——"అతడు కాదన్నట్టు తల బలంగా విదిలించాడు." ఒకే——అలాగే కాదనుకుందాం.ఇప్పుడు నా ముఖంలోకి చూడు.చెవులొగ్గి విను. మొదట నీకొడుకు కామేశ్ వద్ద ఈ విషయం ప్రస్తావించిన పిదప నా వద్దకు రండి. అప్పుడు–ఐ ప్రామిస్–నా మెడన ఉన్న ఈ తాళి బొట్టుని తీసి మీ చేతిలో పెడ్తాను.ఆ తరవాత లీగల్ పాయింట్సన్నీ వాటికవే కృష్ణార్పణానికి పెట్టిన పిండిలా యెగిరి పోతాయి" ఆ మాటను చివరి మాటగా పలికి పార్వతి మేడమెట్లు యెక్క సాగింది. భరధ్వాజ్ కళ్ళు మిటకరిస్తూ స్తన్నయి నిల్చున్నాడు.పార్వతి మునుపటి స్త్రీ కాదు.అప్పటి తన యింటి యిల్లాలు కాదు. పెర్ఫెక్ట్ అండ్ హార్డ్ కోర్ బిజినెస్ వుమెన్.హార్డ్ నట్ టు క్రేక్--వాళ్ళన్నయ్య భావేశ్ మాత్రం యెటువంటివాడని? కఠిన కర్కశ వ్యాపార వేత్త కదూ!అటువంటి వాడి వద్ద దశాబ్దం పాటు తర్ఫీదు పోందిన చెల్లెలు మాత్రం యెలా ఉంటుంది?ఇద్దరూ ఒకే మడుగులో ఊరిన తాటి చిప్పలేగా! అతడలా అన్యమనస్కంగా ఆలోచిస్తూ నిల్చున్నప్పుడు అనురాధ కామేశ్ ఇద్దరూ అక్కడకు వచ్చారు నవ్వుతూ——వస్తూనే అనురాధ అడిగింది-- "పెద్దమ్మేది నాన్నా!"భరద్వాజ్ కి యేమి చెప్పాలో తోచలేదు. కోపంగా బిగువుగా ముఖం పెట్టుకుని వెళ్ళిందనాలా లేక యేదో అర్జంటు పని పైన చెప్పి వెళ్ళిందనాలా!అసంకల్పితంగా అతడి చూపు కామేశ్ వేపు మళ్ళింది.నిశ్శబ్దాన్ని నింపుకున్న మనసుతో తనను తేరిపార చూస్తూ నిల్చున్నాడు.తల్లి గురించీ తన గురించీ అబ్బాయి యేదేదో ఊహించుకుంటు న్నాడని తెలుస్తూనే ఉంది.కన్న కొడుకు ముందు అలా అయోమయంగా అసహాయంగా నిల్చోవడం కంటే ఇబ్బందికరమైన పరిస్థితి మరొకటి ఉండదేమో! వెంటనే సర్దుకుని సమయోచితంగా స్పందించాడు భరద్వాజ్–" మరేం లేదోయ్—— ఫారెన్ లో యెవరికో ఫోను చేయాలని వెళ్ళింది.దట్సాల్—— నువ్వు పైకెళ్ళి విషయం యేమిటో కనుక్కో——అన్నట్టు,మీ చెల్లికి ప్రస్తుతం మన మైనింగ్ కంపెనీలో మేనేజ్మెంట్ ట్రైనీగా తీసుకుని ప్రాక్టికల్ ప్రోసీడ్యర్ లో ట్రైనింగు యిస్తున్నాం. దానికి సీనియర్ మేనేజర్లు ఉన్నారనుకో—— నాలుగైదు రోజుల్లో నేను స్వయంగా వచ్చి నిన్ను తీసుకెళతాను.నిన్ను అక్కడి సీనియర్స్ కి పరిచయం చేస్తాను.అంతేకాదు, అప్పుడప్పుడు వచ్చి పోతుండు.నీవు కూర్చోవడానికి నీకు కావలసిన ప్రైవేసీకీ వీలుగా విడి చేంబర్ యేర్పాటు చేస్తాను. ఇక్కడా అక్కడా రెండు చోట్లా నువ్వు ఫంక్షన్ చేయడంలో నీకు ఇబ్బంది ఉండదుగా!" అప్పుడు అనురాధ కలుగ చేసుకుంది-- "అదేం మాట డాడీ!ఔనన్నా కాదన్నా రేపు అన్నయ్యేగా నీకు వత్తాసుగా నిలబడాలి. అప్పుడు నేను పొరుగింటి అమ్మాయిగా మారిపోనూ!" ఆ మాటకి కామేశ్ నవ్వకుండా ఉండలేక పోయాడు."నువ్వప్పుడు

# ఫ్యామిలీ సీరియల్

మెట్టింటికి వెళ్ళినప్పటి మాట కదా!"అంటూ అటు తిరిగి తండ్రిని ఉద్దేశించి అన్నాడు–"భోజనం వేళ దాటిపోయేటట్లుంది.మాతో కలిసి భోంచేసి వెళ్ళండి నాన్నగారూ!ఈ పాటికి డైనింగ్ టేబల్ పైకి కూరలన్నిటినీ వంటావిడ పేర్చి పెట్టేసి ఉంటుంది"

"ఇప్పుడొద్దు లేరా!మరొకసారి వచ్చి తింటాలే!"అంటూ సమీపించి కామేశ్ ని దగ్గరకు తీసుకుని కౌగలించుకున్నాడు భరద్వాజ్.తండ్రి కళ్ళు తడిసి ఉండటం అనురాధ గమనించకపోలేదు. రవంత సేపు తరవాత భరద్వాజ్ మళ్ళీ అన్నాడు–"సారీరా!"

"సారీ చెప్పడం యెందుకు నాన్నా!సూర్య వివేక్ గారి ద్వారా మీగురించిన భోగట్టా అందడమే నా అదృష్టం నాన్నగారూ!"

"సారీ యెందుకు చెప్పాలనిపించిందో యిప్పటికిప్పుడు చెప్పలేనురా!మీ బామ్మగాని నిన్ను చూస్తే యెంత సంతోషించేదో! అన్నట్టు నీకు నాకంటే మీ తాత్తగారి పోలికలే యెక్కువ"

"మరి బామ్మనెందుకు తీసుకు రాలేదు నాన్నా!"

"మీ బామ్మా తాతయ్యా పైలోకాలకు పోయి చాలా రోజులయింది.మీ బామ్మ చివరి కోరిక నెరవేర్చడానికే నేనిప్పుడిక్కడకు వచ్చాను. నెరవేర్చాను.గుండె బరువు సగం తగ్గిందనుకో!"అప్పుడు అనురాధ కలుగచేసుకుంది–"థేంక్స్ రా అన్నయ్యా ఇల్లంతా తిప్పి చూపించినందుకు––ఇక మేం బయల్దేరుతాంరా అన్నయ్యా!నేను చికెన్ కర్రీ మటన్ చాప్స్ బాగా చేస్తాను. ఒకరోజు అక్కడకు వచ్చి మాతో కలిసి తింటావా!"

"తప్పకుండా——ఆంటీని–సారీ–చిన్నమ్మను నేనడిగానని చెప్పు"అంటూ కామేశ్ ఉన్నఫళాన తలతిప్పి పైకి చూసాడు.తల్లి మేడ పైనుండి తదేకంగా చూస్తూంది. గుండె గతుక్కుమంది.అనురాధతో అంత త్వరగా కలిసిపోవడం చూసి యేమనుకుంటుందో! క్రిందకు దిగలేకుండా ఉంది.అదేసమయాన పైన నిదానంగా నిలువలేకుండా ఉంది.

ఇంటి ముందు కారు నిలిపి లోపలకు వస్తూన్న భర్తను కూతుర్నీ కన్నార్పకుండా చూస్తూ యెదురు వెళ్ళింది మంగళ.

"పార్వతికి నగల బాక్సు యెచ్చేసారా!"అతడాగకుండా తిరిగి చూడకుండా–ఉఁ–అంటూ మేడమెట్లు యెక్కసాగాడు. అప్పుడు అనురాధ వేపు తిరిగి అంది–"మీ పెద్దమ్మగారిని చూసావా!పలకరించావా!ఏమంది?"

"నాతో మాటలు కలపలేదు. నన్ను అన్నయ్యతో వెళ్ళి ఇల్లంతా చూసిరమ్మనమని పంపి,నాన్నతో చాలా సేపు హాలులో మాట్లాడుతూ కూర్చుంది.ఆవేశంతో మాట్లాడే ఆమె టోన్ నాకు ఒకటి రెండు సార్లు వినిపించింది.అన్నయ్య అలా కాదు. చాలా జోవియల్ గా మెసలుతూ మాట్లాడాడు.ఇంటికి రమ్మనమని పిలిస్తే వెంటనే వస్తానన్నాడు. అన్నయ్యా నాన్నాఒకరినొకరు చూసుకుని కొంచెం యెమోషనల్ అయినట్టున్నారు.మొత్తానికి నాన్నకూ పెద్దమ్మగారికీ మధ్య యేదో జరిగినట్టుందమ్మా!ఏదో పనుందని పైకి వెళ్ళిన పెద్దమ్మ మేము కదలేంతవరకూ క్రిందకు దిగి రాలేదు"మంగళ తలూపుతూ ఉండి పోయింది.తీరాలు దాటని అలల్లా ఆమెను ఆలోచనలు చుట్టుముట్టాయి.ఆమెకు భరద్వాజ్ మనస్తత్వం గురించి తెలుసు.ఎట్టి పరిస్థితుల్లోనూ తనకు దూరమవడని.పార్వతికి దగ్గరవడని––ఐతే పదే పదే మార్పుకి లోనయే పరిస్థితులు తాకుతూ ఉంటే,రోజులు రేపు యెలా రూపాంతరం చెందుతాయో యెవరు చెప్పొచ్చారు? తను గుర్తించినా గుర్తించకపోయినా భరద్వాజ్ కి ఆయింటితో ఉద్వేగపూరితమైన అనుబంధం ఉండనే ఉందిగా,కొడుకు రూపాన––ఇప్పట్లో ఆ అనుబంధం తానుగా చెదరుతుందనుకోవడం భ్రమే ఔతుందిగాని మరేమీ కానేరదు.మొత్తానికి అదంతా తేలికైన వ్యవహారం కాదుగా! అలా ఆలోచిస్తూ నిల్చున్నప్పుడు అనురాధ గొంతు వినిపించి ఈ లోకానికి వచ్చిందామె."అమ్మా ఆకలేస్తుందే!నాకూ నాన్నకూ అన్నం పెట్టవా?"

"అంతా రెడీగానే ఉంది,కూరలు వేడి చేయాలి.నువ్వెళ్ళి మీ నాన్నగారిని పిల్చుకురా!"

"అబ్బే!నేను వెళ్ళను.అలసటగా ఉన్నట్లుంది.నేను చేతులు కడుక్కుని టేబుల్ ముందు కూర్చుంటాను. నువ్వెళ్ళి పిల్చుకురా!"

కూతురు మాట విని ఆమె తేరి చూసింది.చదువుకున్నది. పచ్చటి మొక్కలా యేపుగా యెదిగినది.తనను కావాలనే

# ఫ్యామిలీ సీరియల్

నాన్న వద్దకు పంపించడానికి
పూనుకుందని తెలుస్తూనే ఉంది.
అక్కడేదో జరిగినట్టు యిక్కడ కూడా
ఇంకేదో జరుగబోతున్నదన్నది
కూతురుకి తెలవద్దూ!ఆడ పుట్టుక
పుట్టిన తనకు మరొక ఆడపిల్ల
అంతరంగం గురించి ఆ పాటి
తెలుసుకోలేదూ! మంగళ మరే మీ
మాట్లాడకుండా మేడమెట్లెక్కింది.
కావాలనే పాదాల చప్పుడు కాస్తంత
గట్టిగా వినిపించాలనే అందియలు
చప్పుడయేలా చెప్పులతో నొక్కి
నడచింది. నడుస్తూ పడక గదిలోకి
చూపు సారించి చూసింది.భరద్వాజ్
కదలిక లేని శిల్పంలా మంచం కోడు
పైన తలవాల్చి పైకప్పు చూస్తూ
పడుకున్నాడు.ఇకపైన యిటువంటి
కదలిక లేని చూపులు జీవం కొరవడిన
ముఖ భావాలూ చాలా సార్లు చాలా
విధాలుగా ఇలా చోటు చేసుకుంటూనే
ఉంటాయేమో!తలపులకు కరకట్ట
వేసి భర్తను సమీపించింది–
"భోజనాలకు టైమవలేదూ!" ఆ
మాటతో ఉలిక్కిపడ్డట్టు తలతిప్పి
చూసాడు–"ఔను కదూ!సమయం
దాటిపోయినట్లుంది. నువ్వొక పని
చేయవోయ్,నాకెందుకో కడుపు
ఉబ్బరంగా ఉన్నట్లుంది.నాకొక అరటి
పండు,చెంబునిండా మజ్జిగా పోసివ్వు.
అలసట తీరేలా నిద్రపోతాను"
అలాగే——అంటూ తలూపి
అక్కణ్ణించి వెంటనే కదల్లేదామె.
భరద్వాజ్ ముఖంలోకి కొన్ని నిమిషాల
వరకూ చూస్తూండిపోయింది.మంగళ
తన ముఖంలో దేనినో వెతుకుతున్నట్టు
తోచిందతనికి.తనకు తెలియకుండానే
తన ముఖమండలంలో మరొక
ముఖం,పార్వతి ఛాయ కనిపించడం
లేదు కదా!ఎగిసిపడే సముద్ర
అలలవంటి ఆలోచనలను
మోసుకుంటూ మంగళ
బరువుగా అడుగులు వేస్తూ మేడ
మెట్లు దిగసాగింది.

(ఇంకా ఉంది )

## కామెడీ సీరియల్




### సీరియల్



బొందల నాగేశ్వర రావు

నెలక్రితం సున్నాలు వేయిస్తున్నప్పుడు దొరికిన చక్రవర్తి డైరీ,వుత్తరాలు ఇప్పుడు లాయరు లోకనాధంగారి ఆఫీసులో వున్నా అవి ఇక్కడ ఇంటిని,సంధ్యను ఓ రకమైన చీకటి కోణంలోకి తీసుకు వెళ్ళాయనటంలో ఎలాంటి సందేహం లేదు.ఆ రోజు నుంచి ఇంట్లో పేలవమైన వాతావరణం నెల కొంది. ఒకళ్ళకొకళ్ళు సంబంధం లేని వారిలా ఏదో పోగొట్టు కొన్నట్టు  జీవనాన్ని గడుపు తున్నారు.దానికి తోడు చక్రవర్తి సంధ్యల పుత్రరత్నం తరణ్ చక్రవర్తి బడిలో చేస్తున్న చిన్నచిన్న తప్పులు రిపోర్టుల ద్వారా ప్రిన్సిపల్ ఆఫీసునుంచి సంధ్యకు రావడంతో నిత్యం బాధపడు తుందామె.బడిలో తరణ్ చక్రవర్తి ఆట్టీట్యూడ్స్ అలాగే కొనసాగితే వాడికి  టి.సి. ఇచ్చి పంపించేస్తారన్న వార్త సంధ్యతో పాటు దామోదరాన్ని,చిదంబరాన్ని కూడా కలిచి వేసింది.

# కామెడీ సీరియల్

**జరిగిన కథ**
చక్రవర్తి ,సంధ్య ప్రేమించి పెళ్లి చేసుకుంటారు .వాళ్ళ ఇద్దరకూ తరుణ్ చక్రవర్తి ఒక్కడే పిల్లాడు . పిల్లాడిని గారాబంగా పెంచు తూ ఉంటారు.చక్రవర్తికి భార్య సంధ్య అంటే వల్లమాలిన ప్రేమ .సంధ్యకు కుడా భర్త అంటే అంతే ప్రేమ .సంధ్య తల్లితండ్రులు చిన్నతనం లోనే మరణించటం వాళ్ళ బాబాయి దగ్గర పెరుగుతుంది .సంధ్య బాబాయి , తమ్ముడు బుజ్జి బాబు చూడటానికి సంధ్య ఇంటికి వస్తారు .చక్రవర్తి స్నేహితుడి భార్య చరితను ఇంటికి తీసుకువస్తాడు . సంధ్య అనుమనపడుతుంది .సంధ్య బాబాయి నేలరోకులుగా సంధ్య దగ్గరే ఉండటం వాళ్ళ ఇంట్లో గోదావడి వచ్చాడేమో అనుకుంటారు ఇద్దరు. చక్రవర్తి ఆఫీస్ పని మీద డిల్లి వెళతాడు .
**ఇక చదవండి**

అంటే సంధ్య దృష్టిలో భర్త చక్రవర్తి బుద్ధులను పునికిపుచ్చుకున్న కొడుకు తరణ చక్రవర్తిని భర్తతో పోల్చుకొని వాడు ఎందులోనూ తండ్రికి తీసిపో డన్న నిర్ణయానికొచ్చిందిసంధ్య. అదే ఆమెను అదః పాతాళానికి కృంగదీస్తోంది. ఇలాంటి పరిణామాలతో ఇల్లు వల్లకాడు వాతావరణాన్ని సంతరించుకొందనటంలో ఎలాంటి సందేహం లేదు.

సంధ్యఏదో ఆలోచిస్తూ సోఫాలో కూర్చొని వుంది. చిదంబరం,బుజ్జిగాడు టీవీ చూస్తున్నారు.తరణ్ చక్రవర్తి సెల్ ఫోన్లో కార్టూన్లు చూసుకొంటున్నాడు. అంతలో సెల్ ఫోన్ రింగయ్యింది. నంబర్ను చూసింది .అది భర్త చక్రవర్తి నుంచి వచ్చింది. తను మాట్లాడకుండా తీసుకు వెళ్ళి బాబాయ్ చిదంబరం చేతికిచ్చి మాట్లాడమని సైగ చేసింది. తప్పదన్నట్టు బట్టన్ నొక్కి"హల్లో"అంటూ ఫోన్ తో పాటు వరాండా లోకి నడిచాడు బాబాయి చిదంబరం.

"నేనే మామయ్యా!ఫోన్ మీరందుకున్నారేంటీ! ఏం... సంధ్య ఇంట్లో లేదా?" అడిగాడు చక్రవర్తి.

"గుడికెళ్ళింది అల్లుడూ!ఫోన్ మరిచిపోయిందేమో టేబుల్ మీద మోగుతుంటే నేను తీసుకున్నాను.సంధ్యగుడినుంచి వస్తూనే మాట్లాడమని చెపుతాను"జవాబిచ్చాడు చిదంబరం.

"అఖ్ఖరలేదు!నాకు ఇక్కడ పని పూర్తయ్యింది. రేపే బయలుదేరి వస్తున్నానని చెప్పండి చాలు. అయినా ఈమధ్య తను మాట్లాడ్డంలేదు.మీరో,నాన్నో మాట్లాడు తున్నారు. ఏమైందామెకన్నది నాకు తెలిసి రాలేదు"అన్నాడు చక్రవర్తి. "అదీ...అదీ..."నీళ్ళు నమిలాడు చిదంబరం.

"పర్వాలేదులే!నేనే వస్తున్నానుగా!సంధ్యనే అడిగి తెలుసుకొంటాను"అంటూ ఫోన్ కట్టేశాడు. అంటే దాని అర్థం చక్రవర్తి ఢిల్లీనుంచి వస్తూనే సంధ్యతో గొడవ పడతాడన్నవిషయం అర్థమైయ్యింది చిదంబరానికి.

చిదంబరం లోనికెళ్ళి ఫోన్ సంధ్య చేతికిచ్చి"అమ్మా!అల్లుడు ఢిల్లీ వెళ్ళిన పని పూర్తి చేసుకొని రేపు ఉదయం ఫ్లైట్కి చెన్నై వస్తున్నాడట!అదే సంగతి"విషయాన్ని చెప్పాడు చిదంబరం.

"రానివ్వండి బాబాయ్ !అప్పుడు కాని వుండదు ఇద్దరికీ రామరావణ యుద్ధం" అంది.
అంతలో దామోదరం డ్రస్ చేసుకొని హాల్లోకి వచ్చాడు.
"సంధ్యా !"పిలిచాడు దామోదరం. వులిక్కిపడ్డట్టు తలెత్తి చూసి "పిలిచారా మామయ్యగారూ!"అడిగిందామె.
"అవునమ్మా!కూరలతో పాటు ఈ నెలకు సరిపడా ప్రొవిషన్ కూడా పట్టుకురానా? " అడిగాడు.
"అలగే మామయ్యగారూ !తీసుకురండి.ఓ

## కామెడీ సీరియల్

పనైపోతుంది.”సంధ్య చెప్పింది.
“బావగారూ!చక్రవర్తి వెళ్ళిన పని పూర్తయ్యిందట. రేపు ఉదయం ఫ్లైట్లో చెన్నైకి వస్తున్నాడట”చిదంబరం అన్నాడు.
“అవునా!రాత్రి నాతో పావుగంట మాట్లాడాడు. ఒక్కమాట చెప్పలేదే!పోనీలే పని ముగించుకొని వస్తున్నాడుగా.ఒతో షం!వస్తానమ్మాసంధ్యా”అంటూ వెళ్ళి పోయాడు దామోదరం.

©©©©

ఉదయం పదిగంటల సమయం. దామోదరం టిఫన్ ముగించుకొని బజారుకు వెళ్ళిపోయాడు. చిదంబరం సోఫాలో కూర్చొని పేపరు చదువుకొంటున్నాడు. సంధ్య,బుజ్జిబాబు టి.వి చూస్తున్నారు.

ఆ సమయాన టాక్సీ వచ్చి ఇంటి ముందు ఆగింది. చిదంబరం,సంధ్య,బుజ్జిబాబు ముగ్గురూ ఒక్కసారిగా బయటికి చూశారు.

టాక్సీలోనుంచి చక్రవర్తి దిగాడు. అది గమనించిన సంధ్య టి.వీని కట్టేసి పడగ్గదిలోకి వెళ్ళిపోయింది. చదువుతున్న పేపర్ను టీపాయిమీదుంచి బుజ్జిబాబును తీసుకొని వాళ్ళగదిలోకి వెళ్ళి పోయాడు చిదంబరం. సూట్ కేసుతో ఇంట్లోకి ప్రవేశించాడు చక్కవర్తి.హాల్లో ఎవరూ లేరు. సూట్ కేసును టీపాయి మీద వుంచి సోఫాలోకూర్చొ న్నాడు చక్రవర్తి. రెండు నిముషాల పాటు రిలాక్సు అయ్యి కిచ్చన్లోకి,పెరట్లోకి చూశాడు.అక్కడ కూడా ఎవ్వరూ కనిపించలేదు.

ఎవరూ లేనట్టున్నారే అని అనుకొని “సంధ్యా”అని పిలిచాడు. వాళ్ళ పడగ్గదిలో అలికిడయ్యింది. అంటే సంధ్య ఆ గదిలో వుందని గ్రహించాడు చక్రవర్తి.
“సంధ్యా!రావేంటి... ఒంట్లోగాని బాగోలేదా?సమాధానం చెప్పవేం?”షూ విప్పుకొంటూ అన్నాడు చక్రవర్తి.

“నేనేవర్ని మీకు సమాధానం చెప్పడానికి”పడగ్గదిలోనుంచే సమాధాం చెప్పింది.

“ఆఁ ...నా భార్యవు”మామూలు ధోరణితో అన్నాడు.
“అది తెలుస్తూనే వుందిలే మీరు నా మెల్లో కట్టిన ఈ తాళి బొట్టు వల్ల”కోపంతో వచ్చాయామాటలు ఆమెనోటినుంచి.

నువ్వేం మాట్లాడు తున్నావో నాకర్థం కావడంలేదు”చక్రవర్తి అన్నాడు.
“అర్థం కాదులే!అర్థంకాకనే ఇన్నాళ్ళూ మీరేంచేస్తున్నా నోరు మూసుకొని పడి వున్నాను”విసురుతో హాల్లోకి వచ్చింది.

“సరేలే!డిల్లీ నుంచి నీ కోసం ఈ చీర తెచ్చాను.నాన్నగారికి చలికోటు. మామయ్య కు సెల్ ఫోన్.తరణ్ కి ఈ బొమ్మవిమానం.మీ తమ్ముడికి రిస్టువాచీ”అంటూ అన్నీ తీసి టేబుల్ మీదుంచి ఆమె ముఖంలోకి చూశాడు. మళ్ళీ చక్రవర్తే”.ఏమిటి మౌనంగా వున్నావ్? ఏమైంది నీకు”అడిగాడు.
“నాకేమీ కాలేదులే!అవన్నీఎవరెవరికోసం ఏం తెచ్చారో అవి వాళ్ళవాళ్ళకిచ్చేసి నా కోసం తెచ్చిన ఆ చీరను మాత్రం రిటర్ను చెయ్యండి.లేకుంటే మీ కిష్టమైన వాళ్ళ కిచ్చుకోండి”ముఖం ముడుచుకొని అంది సంధ్య.
“నాకు ఇష్టమైన వాళ్ళా...నీకంటే నాకిష్టమైన వాళ్ళు ఎవరున్నారు సంధ్యా”

“ ఏమో !నాకేం తెలుసు.అసలు నాతో మాట్లకండి.మీతో మాట్లాడ్డం నాకిష్టం లేదు”
“అబ్బా!అసలు విషయం చెప్పకుండానే... నీకేమైందివాళ!?”ప్రశ్నించాడు.
“నా ముఖంలోకి చూసి చెప్పండి!మీకు ప్రియమైన వాళ్ళువరూ లేరా చెప్పండి. చెప్పలేరండి.మీరు చెప్పలేరు. అసలివన్నీ ఎందుకూ?ఆ చీరను తీసుకెళ్ళి మీకు ప్రియమైన వాళ్ళకిచ్చుకొండి”తెగేసి చెప్పింది.
“నాకు ప్రియమైన వాళ్ళా... ఎవరు... ఎవరూ సంధ్యా! అడుగుతున్నానుగా... చెప్పూ?”గొంతు కాస్త పెంచి అడిగాడు.

“ఎవరా?మీడైరీలో మీరు రాసుకొన్నారే మీ ప్రియాతి ప్రియమైన ప్రియస్వప్న... ఆవిడ”వ్యంగ్య ధోరణితో అంది సంధ్య.

“అది కాదు సంధ్యా...”ఏదో చెప్పబోయాడు
“ మీరింకేమీ చెప్పనక్కర లేదు.

## కామెడీ సీరియల్

నాకంతా తెలిసిపోయిందండీ!మీ గూర్చి ఇంత తెలిసినా యింకా ప్రాణాలతో వున్నానంటే అది మీకొసం కాదు.నా బాబుకోసం. నన్ను ప్రాణపదంగా చూసుకొంటున్న మామయ్యగారికోసం. అవతలికి వెళ్ళండి నాతో మాట్లాడకండి.ప్లీజ్ !"ముఖానికి పమిటను అడ్డుంచుకొని ఏడుస్తూ లోనికెళ్ళి పోయింది.
"సంధ్యా...సంధ్యా..."అంటూ అలాగే ఆమె వెంట లోనికెళ్ళ బోయాడు చక్రవర్తి.

అంతలో చిదంబరం తన గదిలోనుంచి హాల్లోకి వచ్చి"ఆగవయ్యా అల్లుడూ...ఆగు! ఇన్నాళ్ళు నువ్వు వేసిన నాటకాలు,వేస్తున్న వేషాలు,దబాయింపులూ, బెదిరింపులు ఇంతటితో ఆపేసేయ్ !అదే నీకు మంచిది"అన్నాడు.

"మామగారూ!మరీ...."ఏదో చెప్పబోయాడు చక్రవర్తి.
"ఇంకేమి మాట్లాడొద్దల్లుడూ!నాకన్ని తెలుసు.ఇదిగో!సంధ్య నా కూతురు కనుక అంత బాధను గుండెల్లో దాచుకొని నీతో మాట్లాడింది. ఇకొక్కర్తయితే ఈ పాటికి నిన్ను రాచి రంపాన పెట్టి కోర్టుకీడ్చి నీ పరువు రోడ్డుకెక్కించేది.ఆс..."అన్నాడు చిదంబరం.

"మామగారూ!ఏమిటి మీరంటున్నది. నాకంతా అయోమయంగా వుంది. ఆరునెల్ల తరువాత ఇంటికొచ్చిన నన్నుచూస్తూనే నా భార్య,పిల్లాడు వచ్చి నావొళ్ళో వాలి పోతారని ,మీరూ, నాన్నగారు నాకు ఘన స్వాగతం పలుకుతారని ఎంతగానో వూహించాను. కాని అంతా తారుమారుగా వుంది"చక్రవర్తిలో అయోమయం చోటు చేసుకోగా అన్నాడా మాటలు.
"తారుమారుగా వుండదా మరి?.దీనికంతటికీ కారణం ఎవరు! ఎవరయ్యా?... నీ ప్రవర్తనే!"చక్రవర్తి పైకి దూకుతూ అన్నాడు చిదంబరం.
"నా ప్రవర్తనా? ఏమిటి మీరంటుంది?"అర్థంకాక అడిగాడు చక్రవర్తి.
"ఏముందయ్యా!గతంలో నీ నడత అడ్డదోవ పట్టిందని,నువ్వు చెడు వ్యసనాలకు లోనైన వాడివని ఆ దారినే ఇప్పుడు కూడా అనుసరిస్తున్నావని నాకూ,నా కూతురికి తెలిసిపోయిందయ్యా!ఆహా... ఎంత బాగా నటిస్తావయ్యా!ఆ ముఖంలో ఎంతటి అమాయకత్వమో! ఇదిగో... నువ్వో అమ్మాయిల పిచ్చాడివని మాకు బాగా తెలిసిపోయిందయ్యా"అన్నాడు చిదంబరం.

"మామగారూ!ఏమిటా తిక్కవాగుడు.మాటలు మర్యాదగా రానివ్వండి" చిదంబరం పైకొచ్చినట్టు కోపంగా అన్నాడు చక్రవర్తి.
"ఆс...ఆс... ఆగవయ్యా బాబూ!భలే రెచ్చిపోతున్నావే!ఇదిగో... నిప్పు లేకుండా పొగ రాదయ్యా! కారణం లేకుండా నిన్నుబాధపెట్టి మేమూ బాధ పడతామటయ్యా. .చెప్పు...దీనికి సమాధానం చెప్పు?"
"అబ్బా!అసలు నేను చేసిన తప్పేమిటి మామగారూ సమాధానం చెప్పటానికి?"

"తప్పా... వుందిగా... నీ స్వహస్తాలతో నువ్వే నీ ప్రియమైన ప్రయస్వప్నకు రాసిన ప్రేమ లేఖలు,ఆమె నీకు రాసిన వుత్తరాలు.మీ ఇద్దరి రాసక్రీడల్నిరాసుకున్న డైరీ! ఇంకేం కావాలయ్యా బాబూ?"వ్యంగ్యంగా వచ్చాయామాటలు.
పకపకనవ్వాడు చక్రవర్తి."ఓష్ ఇదా సంగతి!మామగారూ!మీకెలా చెప్పాలో ఏమని చెప్పాలో నాకు తెలియడం లేదు. అసలలాంటి ప్రియస్వప్నన్న వ్యక్తంటూ వుంటే కదా చెప్పడానికి. మామగారూ!మీరనుకొంటున్నదంతా ఒట్టిది".సర్ది చెప్పాడు చక్రవర్తి.
" ఓహో...అంటే...నువ్వు నిష్కల్మషుడవని,నిర్మలుడవని, నా అన్న కూతురికి ప్రియాతి ప్రియమైన భర్తవని నన్ను నమ్మమంటావ్!అంతేగా?ఛస్తే నమ్మను. నమ్మను గాక నమ్మను"తెగేసి అన్నాడు చిదంబరం.
"మీరు నమ్మినా నమ్మక పోయినా ఆ డైరిలో వున్నవుదంతమంతా ఒట్టిది. అందులో రాసిన ప్రియస్వప్నకు అర్థం...."పూర్తికాలేదు చక్రవర్తి మాటలు.

" ఓ అమ్మాయి అని మాకు తెలుసు లేవయ్యా బాబూ"
" కాదు మామగారూ!మరీ..."ఏదో చెప్పబోయాడు.

# కామెడీ సీరియల్

"కాదూ గీదూ అంటే నేను నమ్మనయ్యా! నా కూతురైతే అస్సలు నమ్మదు" అన్నాడు చిదంబరం.
" మామగారూ!"పెద్దగా అరిచాడుచక్రవర్తి .ఉలిక్కి పడ్డాడు చిదంబరం.

"అబ్బా ...ఏమిటల్లుడూ ...ఇంటి కప్పు లేచిపోయేలా అలా అరిచావు"
"ఇక మిమ్మల్ని బ్రతిమాలి లాభంలేదనుకొని అలా అరిచాను. ఇప్పుడు నాకొక్కటి అర్థమైంది. ఇంతటికి కారణం మీరేనిపిస్తుంది నాకు. కాకపోతే సంధ్య ఏదో బాధకు లోనై రెండు మాటలని వెళ్ళిపోతే తమరేంటిక్కడ తెగ చించుకొంటున్నారు.నిజంగా మీకు మంచి మనసే వుంటే మా భార్యాభర్తల మధ్య స్పర్థలుంటే వాటిని తొలగించి ఒక్కటి చేయటానికి ప్రయత్నించాలి కానీ... ఇలా అగ్నిలోఆజ్యం పోసినట్టు కుంపటి ని రాజేయటం మంచిది కాదు.ఇందుకు పరిష్కారమార్గం ఆం...వాడెవడో అన్నట్టు కీలెరిగి వాతపెట్టాలి. అంటే మొదట మీకు తగిన శాస్తి చెయ్యాలి. అప్పుడుకానీ..." చక్రవర్తి మాటలు పూర్తికాలేదు.

"ఏం చేస్తావయ్యా? ఆం... ఏంచేస్తావేం?నా కూతురి ఏడ్పు నిన్ను వూరికే వదలదు సుమా!"చూపుడు వ్రేలును చూపుతూ అన్నాడు చిదంబరం.
"ఏంచేస్తానంటే... మీరు ఇక్కడ అంటే మా వూళ్లో ఇంకోఅమ్మాయితో కాదు కాదు ఇంకో ముసలమ్మతో కులుకుతున్నారని మా అత్తగారికి వుత్తరం రాసి ఆమెను ఇక్కడికి రప్పిస్తాను.మీరు పిచ్చిగా బజారులో ఓ పిల్లమీద చెయ్యేసి పట్టుబడితే అక్కడున్న పబ్లిక్ మొత్తం వచ్చి మిమ్మల్నిచెంపలు వాచిపోయేలా చితకబాదారని చెపుతాను. అప్పుడు తెలుస్తుంది మీరు నన్ను నమ్ముతారో లేదోనన్నది!" అన్నాడు చిదంబరం .్చర్యంతోహతాసుడైయ్యాడుచిదంబరం.కంగారుపడుతూ"అల్లుడూ... అల్లుడూ...ఏమిటయ్యావున్నట్టుండి ఆటం బాంబును పేల్చావ్!నిజంగా చెపుతున్నాను నేను మీ అత్తగారిని,ఆమె రూపాన్నిమరచిపోయి ఆరునెల్లు. ఆమె తిట్లదండకానికి సైతం దూరంగా వుంటున్ననేను ఎలాంటి ఇబ్బంది లేకుండా హాయిగా వుంటున్నాను. మళ్ళీ ఆ నరరూప రాక్షసిని పిలిపించి నా నెమ్మదికి భంగం కలిగించకయ్యా బాబూ నీకు పుణ్యముంటుంది" అంటూ భయంతో వొణికిపోతూ అన్నాడు చిదంబరం.

తన మాటలకు దెబ్బతో చిదంబరం భయపడ్డాడనుకొన్నాడు చక్రవర్తి. ఇక భార్య సంధ్యను, ఆమెలో వున్న అనుమానపు తెరలను తొలగించి బాహ్య ప్రపంచంలోకి అంటే తన దారికి తెచ్చుకోవాలనుకుంటే అది ఈ చిదంబరం మామగారి వల్లనే అవుతుందని ఆలోచించుకొని స్టయిల్గా ఓనిర్ణయానికొచ్చాడు చక్రవర్తి.

"ఏమిటల్లుడూ ఏదో ఆలోచిస్తున్నట్టున్నావు.ఏదైనా సరే నాతో చెప్పుకో !చక్కగా సేపెడతాను. చెప్పు అల్లుడూ నేను నీకు ఎం చెయ్యాలో. కాని దయచేసి మీ అత్తగారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడికి పిలిపించొద్దయ్యా. ప్లీజ్ "బ్రతిమాలుతూ అన్నాడు చిదంబరం.

చిదంబరం అలా బ్రతిమాలినట్టు అడిగినా చక్రవర్తి అందుకు స్పందించకుండా ఆకాశంవేపు చూస్తూ ఆలోచిస్తున్నాడు.
"ఏమిటల్లుడూ!ఏంచెయ్యాలో చెప్పవయ్యా! ఇదిగో మనం మనం ఒకటి అని అనటం కన్నా నువ్వూ నేనూ ఒకటి.కనుక ఏదైనా సరే చర్చించుకొని ఓ మంచి నిర్ణయానికొద్దాం.పోతే మీ అత్తయ్యను ప్రక్కన పెట్టిన నాకు ఆమెను ఇంకెప్పుడూ గుర్తు చెయ్యొద్దు.ఇదిగో! ఇప్పుడు నిన్నుపూర్తిగా నమ్ముతున్నానయ్యా!" ఒట్టేసి నట్టు తన తలమీద చెయ్యుంచుకొని అన్నాడు చిదంబరం.

చక్రవర్తి మనసులోనే నవ్వుకున్నాడు.ఇలాంటి బెదరింపులతోనే తన పని కానిచ్చుకోవాలనుకున్నాడు. సరేనన్నట్టు తలూపాడు.

"ఏమీలేదు మామగారూ!ఏదో పాత డైరీని,వుత్తరాలని, వాటిల్లో పిచ్చిగా నేను రాసుకున్న విషయాలను నమ్మి నన్ను దూరంగా వుంచాలనుకొంటున్న మీ కూతురు సంధ్య మళ్ళీ నాతో నా భార్యగా సహజ ధోరణితో వుండాలి.అంటే అగ్నిలో ఆజ్యం పోసినట్టు ఆమె సందేహాలు బాగా బలపడేలా లేనిపోని విషయాలను



చెప్పి కథను ఇందాకా నడిపిన మీరే ఇందులో వున్న చిక్కు ముడులన్నిటిని ఆకాశంలో కమ్ము కున్న మబ్బులు వాటికవే తొలిగిపోయినట్టు తొలగించాలి"అన్నాడు చక్రవర్తి. ఒక్కనిముషం చిదంబరం కూడా తన వంతుగా ఆకాశంలోకి స్టయిల్గా చూస్తూ ఆలోచించాడు.
"సరే అల్లుడూ! ఎలా చెయ్యాలో సలహాను ఇవ్వవయ్యా!ముగ్గులోకి దిగానంటే ఓటమి అన్నది నాకుండదు. చెప్పవయ్యా ఏంచెయ్యాలో"అని అడిగాడు.

"ఏమీలేదు. నా ఆలోచమేరా నాకో పరిష్కార మార్గం తోచింది. దానితో చాలా సులువుగా సంధ్యను మార్చేయ వచ్చునన్నది నా నమ్మకం.మీ చెవినిలా తెండి"అని చిదంబరం చెవిలో తను మనసులో అనుకున్నపరిష్కార మార్గాన్ని చెప్పాడు చక్రవర్తి. అల్లుడు చెప్పిన ఆ పరిష్కారమార్గం బాగుందనుకున్నాడు చిదంబరం. నిజమే అలా చేయ గలిగితే భార్య భర్తలిద్దరిలో వున్న సందేహాలు,అపోహలు, అనర్థాలు సమసి పోయి నిజా నిజాలు తెలుసుకొని ఇద్దరూ ఒక్కటయ్యే సందర్భం వుంది అనుకు న్నాడు. అలా తను అనుకున్న ట్టు జరిగితే నెల క్రితం లాయరు వద్దకెళ్ళి కేసుపెట్టా లని ఇచ్చా చ్చిన చక్రవర్తి డైరీ, వుత్తరాలను గుట్టు చప్పుడు కాకుండా తెచ్చేసు కోవాలనుకు న్నాడు చిదంబరం.
"ఓకే!ఇదేనా అసలు విషయం. ఇంతమాత్రానికి ఎంత అల్లరి చేసుకున్నావల్లుడూ! కర్మ కాకపోతే ఈ రభసకి నేనూ ఓ కారణమైయ్యాను. అగ్నిలోఆజ్యంపోసినట్లు మా సంధ్య సందేహాలకు నా వంతుగా కత్తికి సానా పట్టినట్టు పట్టి మరికొన్నివిషయాలను జోడించానయ్యా! ఎంత పొరపాటై పోయిందో.ఓకే...మా అమ్మాయి కళ్ళ ముందు సినిమా రీలులా గిర్రున తిరుగుతున్న ఆ సందేహపు తెరలను తొలగించి దాని మనసులో మహా వృక్షంలా పెరిగిపోయిన సందేహాలను కూకటి వ్రేళ్ళతో పెక లించేయాలి.నేను చేసిన పొరపాటుకు ఆ బాధ్యత నేనే వహిస్తానల్లుడూ!నీ కాపురం నిలబెడతా!ఐడియా వచ్చింది. నీ చెవినిలా పారేయ్!అంటూ చక్రవర్తి చెవిలో ఇంకేదో బలంగా చెప్పి "అదీ విషయం. నువ్వేం కంగారు పడకు. తతిమ్మా తతంగాన్ని నేను చూసుకొంటాను"అన్నాడు చిదంబరం వాళ్ళ గదికి వెళ్ళిపోతూ.

చక్రవర్తి తన గదికి వెళుతుండగా అతని చూపులు కాస్త దూరంలో వున్న టీపాయిమీద పడ్డాయి. గబగబ దగ్గరకు వెళ్ళాడు. అక్కడో విసిటింగ్ కార్డు కనబడిందతనికి.చేతికి తీసుకున్నాడు.కళ్ళు ఇంతవి చేసుకొని చదివాడు.అది పేరు మోసిన విడాకుల స్పెసలిస్టు లాయర్ లోకనాధంగారిది. అంతే దాన్నిచేతికి తీసుకున్న చక్రవర్తి ఆలోచనల్లో పడ్డాడు. అంటే తను ఢిల్లీలో వున్నప్పుడు తన డైరీ,వుత్తరాలను చేజిక్కించుకున్న సంధ్య ఈ విడాకుల స్పెసలిస్టును కలిసిందన్న మాట.దీనికి పూర్తిగా సహకరించింది వాళ్ళబాబాయన్న మాట.అవును ఈ ధీమా తోనే తను అంత ధైర్యంగా వుంది.అంటే ఆ లాయరుగాడు అంత ధైర్యాన్ని సంధ్య గుండెలనిండా నింపి పంపాడన్న మాట. తేల్చుకొంటాను. ఆ లాయరుగాడి సంగతి రేపే తేల్చుకొంటాను.విషయం ఓ కొలిక్కి రాకుండా నిద్రపోను అనుకొంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు చక్రవర్తి.

★★★

మరుసటి రోజు ఉదయాన్నే లేచాడు చక్రవర్తి.స్నానమదీ చేసి తయారై సోఫాలో కూర్చొన్నాడు. అది గమనించిన సంధ్య వెంటనే స్టవ్ వెలిగించి కాఫీ పెట్టి తెచ్చి చేతికివ్వబోయింది.చక్రవర్తి సంధ్య ముఖంలోకి చూడకుండా మౌనంగా అటు తిరిగాడు.ఇక చేసేది లేక కాఫీని టీపాయిమీద పెట్టి కిచ్న్లోకి వెళ్ళిపోయింది సంధ్య.

గోడ గడియారంలో గంట తొమ్మిది చూపుతుండగా లేచి వెళ్ళి కారు స్టార్టు చేసు కొని వెళ్ళిపోయాడు చక్రవర్తి.అది గమనించి సంధ్య గబగబ వెళ్ళి టీపాయిమీద వుంచిన కాఫీని తాగాడా లేదా అని చూసింది. అవి అక్కడే చల్లారిపోయి వున్నై. డైనింగ్ టేబుల్ మీదున్న హాట్ ప్యాకులోని ఇడ్లీ,దోశ అలాగేవుంది. ఏదీ ముట్టుకో లేదు.అంటే చక్రవర్తి తనపై కూడా కోపంగా వున్నాడని గ్రహించింది సంధ్య. పోనీ కడుపు కాలితే కాని నా విలువ తెలిసిరాదు మనిషికి అనుకొని తనూ బాధ పడుతూ కిచ్న్లోకి వెళ్ళిపోయింది. కారులో లాయరుగారి ఆఫీసుకు

# కామెడీ సీరియల్

వెళ్ళిన చక్రవర్తి లోనికెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాడు. "ఎస్ కం ఇన్ "అన్న లాయరుగారి మాటతో డోరు తెరచుకొని గదిలోకి కాలు పెట్టాడు. "ఎస్ !మీరు నా క్లయింటు సంధ్యగారి భర్తగారు కదూ!మీ మామగారు మొదటే చెప్పాడులే!చూడండీ...మీరు బాగా చదువుకున్న వారు. గొప్ప కన్సెర్నులో పెద్ద వుద్యోగం చేస్తున్నారు.ఇంత తెలివిగల మీరు ఏదేని తప్పు తెలిసి చేసినా తెలియక చేసినా అది అవతలి మనిషికి తెలియకుండా మీలోనే దాచుకోవాలి.అంటే అంత రహస్యంగా వుంచుకోవాలి.మరి మీరేమో డైరీ,వుత్తరాలను మీ భార్యకు చిక్కేలా చేసి అనవసరంగా జీవితంలోకి చోటు చేసుకో కూడని బాధాకరమైన పరిణామా లను తెచ్చు కున్నారు.

ఇక నా సంగతంటారా!నేను లాయర్ను. ఈ విడాకుల స్పెసలిస్టు లాయరు లోకనాధం రంగంలోకి దిగితే సక్సస్ నా ముంగిట వుంటుంది.నా క్లయింటుకు న్యాయం చేయటానికి శతవిధాల ప్రయత్నించే మనస్థత్వం నాది. మార్చి మాసానికల్లా విడాకులు ఇప్పించి మిమ్మల్నిద్దరినీ సపరేటు చేస్తాను!అంతటి కృపాసిటీ వుంది నాలో"అన్నాడు గుక్కతిప్పుకోకుండా లాయరు లోకనాధం.
"ఓకే!అంతేనా...ఇంకేదైనా చెప్పదలుచుకున్నారా!"అడిగాడు చక్రవర్తి.
చక్రవర్తి మాటలకు ఖంగుతిన్నాడు లాయర్ లోకనాధం.చక్రవర్తి తన్నేదో బ్రతిమాలి పరిష్కారమార్గం చూపమని అడుగుతాడనుకున్నాడు లాయరు లోకనాధం. కాని అందుకు మారుగా తనకేదో ఇబ్బంది కలిగించేలా చక్రవర్తి వున్నాడని భావించాడు.

"మీ వాలకం నాకు అర్థమయ్యింది. మీరు నాకింకేం చెప్పాల్సిన అవసరం లేదు. మీరు కేసును వెనక్కు తీసుకోవాలన్న భావనతో వచ్చారు.ఆమ్ ఐ కరక్టు?" అన్నాడు ఒక్క స్టెప్పు క్రిందకు దిగినట్టు లాయరు లోకనాధం.

"అవునండి.అందుకే వచ్చాను"అన్నాడు చక్రవర్తి.
"ఓకే!ఈ పనికూడా నాకు ఈజే. క్లయింటుతో మాట్లాడి భయపెట్టి కేసును వెనక్కు తీసుకునేలా చేయగలను.అయితే మీరు ఎలాగోలా మీ శ్రీమతిని నైస్ చేసి ఆమెను తీసుకొని ఇక్కడికి రావాలి. లేకుంటే కేసును ప్రొసీడ్ చెయ్యాల్సి వస్తుంది.అది నా వృత్తి ధర్మం "అన్నాడు లాయరు లోకనాధం.
"ఇప్పట్లో అది కుదిరే పని కాదండి. సంధ్యకు నామీద అంత కోపం. ఆమె ఎట్టి పరిస్థితుల్లోనూ నా వెంట రాదు.ఆమెకు నాపై వున్నసందేహాలు, అపోహలు, అనర్థాలు తొలిగి పోవాలి.అప్పుడు కాని నా వెంట రాదు. అందుకు మార్గం వెతుక్కుంటున్నాను. కనుక మీరు కేసును ఫైల్ చేయకుండా ఏదో సాకుతో కొన్నాళ్ళు ఆపగలిగితే చాలు"అన్నాడు చక్రవర్తి.
కాస్సేపు ఆలోచించిన లాయరు లోకనాధం"మీరంటున్నది న్యాయమనిపిస్తుంది నాకు. ఓకే!ఖచ్చితంగామీ కోసమైనా ఈ కేసును ఫైల్ చేయకుండా రెండు వారాలు అట్టిపెడతాను. ఒకవేళ నా క్లయింటు అంటే మీ శ్రీమతి గారు వచ్చి కేసు గూర్చి అడిగితే ఏదో సాకు చెప్పి పంపించేస్తాను. చాలా?"అన్నాడు.

"చాలా సంతోషం లాయరుగారూ!నాకు ఆ చిన్న సహాయం చేసి పెడితే– చాలు" అంటూ లేవబోయాడు చక్రవర్తి.
"నో...అలాగే రెండు నిముషాలు కూర్చొండి"అంటూ డ్రయరు సొరుగులో వున్న పదివేల రూపాయలు,డైరీ,వుత్తరాలను బయటికి తీసి బల్లమీద పెట్టాడు.
"వీటిని తీసుకువెళ్ళండి. ఎలాగైనా సరే మీ భార్యతో కన్విన్స్అయి ఆమెను నా వద్దకు తీసుకు రండి.నేనూ కౌన్స్ లింగ్ చేస్తాను.అప్పుడు మీ ఇద్దరిలో వున్నకోపతాపాలు, సందేహాలు, అపోహలు మీ మనసుల్లోంచి తొలిగిపోయి చక్కగా సంసారాన్ని సాగిస్తారన్నది నా నమ్మకం. అవి తీసుకు వెళ్ళండి"అంటూ టేబుల్ మీదుంచిన డబ్బు, డైరీ, వుత్త రాలను చూపాడు లాయరు లోకనాధం.

"థాంక్సండీ!అయితే ఇవి మీ దగ్గరే వుంచుకొండి.ఎటూ మా మామగారు ఈ విషయంగా మిమ్మల్ని సంప్రదిస్తారు.అప్పుడు వారిచేతికే ఇచ్చి పంపండి. నేను మీ వద్దకు వచ్చిమాట్లాడిన విషయాన్నిగోప్యంగా వుంచండి. వస్తాననండి.నమస్తే" అంటూ లేచి కారు వద్దకు వెళ్ళి కారు స్టార్టు చేసుకొని వెళ్ళిపోయాడు చక్రవర్తి.

# కామెడీ సీరియల్

ఇంట్లో భార్యా భర్తలు మధ్య మౌనం రాజ్యమేలుతోంది.ఎవరికి వాళ్ళేనన్నట్టు వుంటున్నారు అందరూ. చక్రవర్తి తన పనులు తనే చేసుకొంటూ ఆఫీసుకు వెళుతున్నాడు.పిల్లాడు తరణ్ చక్రవర్తి పనులు వాళ్ళ తాతయ్య దామోదరం చూసుకొంటున్నాడు. సంధ్య మాత్రం వండడం వార్చడమంటూ కిచ్చన్కే పరిమిత మైంది.ఇక చిదంబరం,బుజ్జిబాబు సంగతి సరేసరి. మొత్తంలో ఆ ఇంట అందరి పనులు మామూలుగా జరిగిపోతున్నాయి మౌనాలతోనే!అది గమనించిన ఇంటి యజమాని దామోదరం వీళ్ళ మౌనాల వెనుక ఏదో వుందన్న భావనకు వచ్చాడు. అందుకు కారణం కొడుకా,కోడలా లేక ఆరునెల్ల నుంచి ఇంట వున్న వియ్యంకులా అన్న మీమాంసలో పడిపోయిన తను ఆది సున్నితమైన సమస్య కనుక సమయం చూసుకొని అందరినీ అడిగి ఆ సమస్యకో ఎండు కార్డు పడేయాలను కున్నాడు.
రోజులు దొర్లిపోతున్నాయ్ ....
ఆ రోజు ఏదో పనిమీద బజారుకి వెళ్ళిన దామోదరం తిరిగి వచ్చాడు. కండువాతో ముఖం తుడుచుకొంటూ సోఫాలో కూర్చొన్నాడు.
“అమ్మా సంధ్యా!”కోడలిని పిలిచాడు.
“పనిలో వున్నాను మామయ్యగారు! మీకేం కావాలి”కిచ్చన్లోనుంచే అడిగింది సంధ్య.
“కాసిన్ని మంచి నీళ్ళు తీసుకు రామ్మా!”అడిగాడు.
మంచి నీళ్ళు తెచ్చి యిచ్చింది సంధ్య. గ్లాసును అందుకున్నాడు.
“మీ బాబాయి, బుజ్జిగాడు ఏరమ్మా... కనబడలేదు”అడిగాడు దామోదరం.
“బజారుకెళ్ళారు మామయ్యగారూ”పేలవంగా వచ్చాయామాటలు.
“మరి కారు బయటే వుంది. మీ ఆయన ఆఫీసుకు వెళ్ళ లేదా?”అడిగాడు.
“వెళ్ళారు.మరెందుకో తిరిగొచ్చారు

మామయ్యగారూ!ఆ గదిలో వున్నారు” చెప్పింది కోడలు.
అప్పుడామెలో ఏదో బాధ చోటు చేసుకున్నట్టున్నది గుర్తించాడు దామోదరం.
కోడలి ముఖంలోకి తీక్షణంగా చూశాడు దామోదరం.
కండువాను తీసి ముఖం తుడుచుకొన్నాడు.

“ఏమిటోనమ్మా!ఈ మధ్య మనింట్లో మౌనం రాజ్యమేలుతోంది.మనమూ ఎవరికి వారుగా ఇంకెవరితోనూ సంబంధంలేని వారిలా వున్నాం. నాకైతే అంతా అగమ్యగోచ రంగా వుంది.దీనికంతటికి కారణం బహుశా ఆరోజు నీ పేరా వచ్చిన ఆ వుత్తరమేన నుకొంటా. అందరి మనసుల్ని పాడు చేసి కుటుంబంలో చిచ్చు రేపిందా వుత్తరం” అన్నాడు దామోదరం ఈ మధ్యే సంధ్య పేరుతో వచ్చిని రిజిస్టర్డు పోస్టు వుత్తరాన్ని గుర్తుకు తెచ్చుకొని బాధ పడుతూ.

దామోదరం మాటల్నిపరిగణలోకి తీసుకోని సంధ్య”క్షమించండి మామయ్యగారూ! భోజనం వడ్డిస్తాను రండి”అంటూ వుత్తరం ప్రస్తావన పట్టించుకోకుండా బాధతో కన్నీళ్ళు వొత్తుకొంటూ లోనికెళ్ళి పోయింది.

ఆమె వెళుతున్న వేపు చూస్తూ”హు...ఏమిటో...కోడలు అలా బాధ పడుతూ వెళ్ళి పోవడం అస్సలు చూల్లేక పోతున్నాను. అసలేమైయ్యింది ఈ ఇంటికి!” అనుకొంటూ సోఫాలోనుంచి పైకి లేచాడు దామోదరం.

అందాక పడగ్గదిలోనుంచి తండ్రి,భార్య సంభాషణలు విన్నచక్రవర్త తూలుతూ బయటికి వచ్చాడు. కొడుకు వాలకాన్ని గమనించాడు దామోదరం.
కొడుకు తాగున్నాడని గుర్తించాడు.
కోపం వచ్చిందాయనకు.
అయినా బయటికి పొక్కకుండా సాధారణంగానే “ఏరా చక్రీ... ఆఫీసుకు వెళ్ళలేదా?”అని మామూలుగా అడిగాడు.
చక్రవర్తి మత్తుతోనే తండ్రి వేపు అలా చూశాడు.”వెళ్ళి వచ్చేశాను .ఏం...మీ కోడలు చెప్పలేదా?”అని తండ్రిని ప్రశ్నించాడు.

“చెప్పిందిలేరా!అదే నేనడుగుతోంది ఆఫీసుకు వెళ్ళిన వాడివి ఎందుకు తిరిగొచ్చా వని?”సూటిగా ప్రశ్నించాడు.
“నాకు ఏదో తెలియని బాధ నన్నువెంటాడుతోంది నాన్నా”బాధతో చెప్పాడు.
“బాధా...ఏమిటది?”ప్రశ్నించాడు తండ్రి.

# కామెడీ సీరియల్

"ఏం...మీకు తెలియదా?ఎందుకు నాన్నాఆలాంటి ప్రశ్న నన్నడిగి మరీ నన్ను బాధకు లోను చేస్తారు"ఒకడుగు ముందుకేసి పడబోయి గోడను పట్టుకొని ఆగిపోయాడు.

దామోదరం ఒకడుగు ముందుకొచ్చి"బాధా...బాధని అంటున్నావే తప్ప అసలు విషయం చెప్పవేమిరా చక్రీ!అసలేం జరిగింది?"బాధతో అడిగాడు దామోదరం.

పేలవంగా నవ్వి తండ్రి ముఖంలోకి చూశాడు చక్రవర్తి.

" ఏం జరగాలి...ఇంకా ఏంజరగాలి నాన్నా! జరగకూడనిదంతా జరిగి పోయిందిగా! అవును నాన్నా! ఆ వుత్తరమే నన్ను ఈ స్థితికి దిగజార్చింది.నా బ్రతుకులో చిచ్చు పెట్టి మంటలు రేపింది"గద్గద స్వరంతో అన్నాడు.

"అదేమిట్రా...ఎవడో వెధవ రాసిన ఆకాశ రామన్నవుత్తరానికి ఇంతగా బాధపడి కళకళలాడుతూ చక్కగా సాగిపోయే నీ సంసారాన్ని, నీ ముద్దు బిడ్డను,నిన్ను ప్రేమించి ఆరాధించే నీ బార్యను బాధ పెడుతూ బ్రతుకుని భారం చేసుకొంటావా? ఇలా తాగి తందనాలాడుతావా?"కోపంగా అన్నాడు దామోదరం.
"క్షమించండి నాన్నా!బాధతో కూడికొన్న నా గుండె కోతను మరచి పోవాలంటే ఇంతకన్నా మరో మార్గంలేదు.నాకు తాగడమే హాయి.అయామ్ సారీ"తడబడుతూ అన్నాడు చక్రవర్తి.

"చెబుతావురా...సారీ అని సునాయాసంగా చెప్పి నీ నిండు జీవితాన్ని ఆ తాగుడుకి బలి చేసుకొని నువ్వు సందేహాలతోనే చస్తావ్ !ఒరేయ్...అది కాదురా జీవితం.కుటుంబం అన్న తరువాత భార్య భర్తల మధ్య ఎన్నో సమస్యలు ,సందేహా లు వస్తుంటాయి పోతుంటాయ్ !వాటన్నిటిని లెక్కకు తీసుకుంటే... ఒకరి మీద మరొకరికి నమ్మకాలు పోయి ఎవరికి వాళ్ళుగా విడి పోవలసిందే! ఎనిమిదేళ్ళ చక్కగా సాగిన మీ జీవితాల్లో ఇప్పుడు అనవసరమైన సందేహాలతో కలతలు తెచ్చుకుంటే... "మాటలు పూర్తికాలేదు.

అందాక తండ్రీకొడుకుల మధ్య జరిగిన సంభాషణలను గదిలోనుంచి వింటూ వున్న సంధ్య ఆగలేక గబగబ బయటికొచ్చింది.
"విడిపోతామని మీకు బాధగా వుందా మామయ్యగారు!బాధ పడవలసింది మీరు కాదు. బాధ్యతను మరచిపోయి బాగా తాగి తందనాలాడుతున్నారే వారు.పదండి మీరు భోంచేద్దురుకాని"మామగారితో అని అటు కిచ్చన్ వేపు తిరిగింది.
"ఏయ్ !వాట్ నాన్సెన్స్ యూ ఆర్ టాకింగ్ !నాకు నీతులు చెప్పాలన్నదా నీ వుద్దేశ్యం. వెళ్ళవే అవతలికి మా పేద్ద ప్రతివ్రతలా చెప్పొచ్చావ్ !తేలుస్తానులే...ఆ వుత్తరానికి నీకూ వున్న సంబంధమేమిటో త్వరలోనే తేలుస్తానులే"అన్నాడు చక్రవర్తి.ఆమాటలకు సంధ్య బాధతో కుమిలింది.చక్కిళ్ళపైకి జారిన కన్నీళ్ళను పమిటతో తుడుచుకొంది.
'తేల్చుకొండి ...తేల్చుకొండి. మీకు చేతనైనదేమిటో మీరు తేల్చుకోండి. నాకు చేతనైంది నేను తేల్చుకొంటాను.త్వరలోనే విడి పోదాంలే!అదేగా మీకూ...దానికీ కావలసింది. నా ఇంట నా స్థానం పొందాలనుకొంటున్న దానికి కూడా హాప్పిగా వుంటుంది"ఏడుస్తూ లోనికెళ్ళి పోయింది.

అంతలో చిదంబరం, బుజ్జిబాబు బయటినుంచి లోనికొచ్చారు. బుజ్జిబాబు నెత్తి మీద ఓ పార్శిల్ వుంది.దాన్ని గట్టిగా పట్టుకొని హాల్లోకొచ్చిన అతను సంధ్య కోసం అటూ ఇటూ చూశాడు.
"అక్కాయ్...సందెక్కాయ్...ఓ సందెక్కాయ్ "పెద్దగా పిలిచాడు బుజ్జిబాబు.

(ఇంకా ఉంది )

సీరియల్



# రెప్పచాటు స్వప్నం

నామాని సుజనాదేవి

ఇద్దరూ  కాస్సేపు గుడి కోనేటి  దగ్గర  కూర్చున్నారు.  చుట్టూ రకరకాల పూలమొక్కలతో చాలా ఆహ్లాదంగా ఉంది అక్కడి ప్రదేశం.   ఆ పక్కనే పారిజాతం చెట్టు పూలన్నీ కింద పడి ఉన్నాయి. ఆ సువాసనను మోసుకు వచ్చే ఆ గాలి సుగంధ భరితంగా ఆహ్లాదంగా ఉంది.  ఆ కోనేటి మధ్యలో పార్వతీ పరమేశ్వరుల ప్రతిమలు, వాటి ముందు లింగం ఉంది. శివుడి జటాజుటంలో గంగమ్మ తల్లి నోరు తెరిచినట్లు ఉన్న ప్రతిమ ఉంది. ఆ నోటి నుండి నిరంతరాయంగా నీళ్ళు ఫౌంటెన్ లా బయటకు వచ్చి ఆ కొలనులో పడుతున్నాయి.

ఆ కోనేటి  నీళ్ళల్లో వారి ప్రతిబింబాలు కనబడుతుంటే, అందులో కౌండిన్యప్రతిబింబం పక్కన పార్వతీ అమ్మవారి ప్రతిరూపం కనబడింది.  అలాగే చూస్తున్న కౌండిన్యను చూస్తూ, ‘అదేంటి? మీతో ఉన్న ఆ చిన్నది ఎవరు?’ అంటూ నీళ్ళలోని ప్రతిబింబాలను చూస్తూ అడిగింది  వెన్నెల సరదాగా.

# కొత్త సీరియల్

**జరిగిన కథ**
మహేశ్వరీ కాలేజి హాస్టల్ లో ఉంది చదువుకుంటూ ఉంటుంది .వెన్నల తన రూం మెట్ .శ్రీరామనవమికి మహేశ్వరీ వెన్నల వాళ్ళ ఉరు వెళుతుంది .అక్కడ వెన్నల అన్నయ్య మహేష్ పరిచయమౌతాడు .
**ఇక చదవండి**

"ఆమెను మీరు గుర్తుపట్టలేదా? ఆమె పారిజాతాపహరణంలోని పార్వతీదేవి" అంతే సరదాగా అన్నాడు కౌండిన్య. ఇద్దరికీ ప్రస్తుతానికి సమయం గడవాలి.

"మీకు ఇప్పుడు అమ్మవారు ఎందుకు గుర్తుకొచ్చిందో?"

"ఎందుకంటే ఆ ప్రతిమను చూస్తె పారిజాతాపహరణంలో పార్వతీ దేవిని పరిణయమాడు సందర్భంలో శివుడు అమ్మవారిని చూసి నవ్వినట్లు వ్రాసిన పద్యం గుర్తొచ్చింది" అన్నాడు కౌండిన్య.
"వావ్! అయితే మనమంతా ఒకే జాతి పక్షులం అన్నమాట. నేను, మా అన్నయ్య, ఈశ్వరి మాత్రమే అనుకున్నాను. మాకింకో పద్యాన్ని ఆస్వాదించే నేస్తం దొరికిందన్న మాట"

"మా అక్కా నేను ఒకే కొమ్మ పువ్వులం అయినపుడు మా ఇద్దరి అభిరుచులు ఒకే రకంగా ఉండడం లో ఆశ్చర్యం ఏముంది?"
"అదీ నిజమే! ఇంతకీ ఆ పద్యరాజాన్ని చెప్పండి. వినడానికి తెగ కుతూహలంగా ఉంది నాకు"
"తప్పదంటారా?"

"ఏం? గుర్తులేదా? రాదా? లేదంటే నా ముందు అలా గొప్పలు చెప్పారా?" ఉడికించింది వెన్నెల.
"ఇది అవధానాల్లో పృచ్ఛకులుగా పాల్గొనే మాకు అత్యంత అవమానం. కాచుకోండి.

మ.
పొలఁతుల్ కౌఁగిటఁ గ్రుచ్చి యెత్తి తలఁబ్రా ల్వోయించు నవ్వేళ నౌఁ దల గంగం దన నీడఁ దాన కని మౌగ్ధ్యం బొప్ప వేఱొక్క తౌ య్యలి యంచున్మది నెంచు పార్వతి యసూయావాప్తికిన్నవ్వు క్రొ న్నెలపూఁ దాలుపు కృష్ణరాయనికి సంధించు న్మహైశ్వర్యముల్.
(కవి: నంది తిమ్మన్న)
అనుకోకుండానే అభినందిస్తూ చప్పట్లు కొట్టింది వెన్నెల.
"అదే నోటితో మాలాంటి పామరులకు అర్థాన్ని కూడా వివరించి పుణ్యం కట్టుకోండి స్వామీ"

" 'శివ పార్వతుల కళ్యాణ సమయం, ఇప్పుడే తాళి కట్టడం ముగిసింది. ఇప్పుడిక తలంబ్రాల ఘట్టం. కొత్త పెళ్ళికూతురు కదా! పార్వతి సిగ్గుతో ముడుచుకు పోయి ఉంది. అందువలన తలంబ్రాలు పోయలేక పోతోంది. ఆమె అవస్థ గమనించిన చెలులు ఆమెను ఒడిసి ఎత్తి పట్టి, తలంబ్రాలు పోయిస్తున్నారు. అలా తలంబ్రాల కోసం తల ఎత్తిన పార్వతి అప్పుడు చూసింది శివుని జటాజూటం లో సంచరిస్తున్న గంగని. ఆ నీటిలో తన ప్రతిబింబం కనిపించింది. ఆ ప్రతిబింబాన్ని చూసి అక్కడ ఉన్నది మరొక స్త్రీ అని భావించి, అంత లావణ్య మూర్తి శివుని తల మీద ఉంది అని అనుకోగానే ఆమెకి అసూయ పుట్టింది. అలా తనని చూసి తనే అసూయ పడుతున్న పార్వతిని చూడగానే శివునికి నవ్వు వచ్చింది. అలా నవ్వుతున్న చంద్రశేఖరుడు ఆ శ్రీకృష్ణ రాయనికి మహాదైశ్వర్యములు కలిగించు గాక!' అని నందితిమ్మన్న శివుని ప్రార్థన చేసిన పద్య రాజమిది"
చప్పట్లు కొట్టింది హర్షిస్తూ.
కౌండిన్య వెళదామని లేవడంతో వెన్నెల కూడా లేచింది. కానీ వెన్నెలకు కడుపులో అంతా ఏదోలా అవుతుంది. ఇంట్లో కొంచెం కొంచెం అనీజీగా అస్వస్థతగా అనిపించిన ఆరోగ్యం క్రమంగా ఎక్కువ అవుతూన్నట్లు అనిపిస్తుంది వెన్నెలకి. కౌండిన్య మాట్లాడుతున్న

విషయాలు సరిగ్గా చెవికి ఎక్కడం లేదు. ఇద్దరూ నెమ్మదిగా నడుస్తున్నారు.

హాస్టల్ కి చేరకుండానే దారిలోనే తల తిరిగి నెమ్మదిగా కూలిపోతున్న ఆమెను విస్మయంగా చూస్తూ కింద పడకుండా పట్టుకున్నాడు కౌండిన్య. అతనికి భయమేసింది. అలాగే పొదివి పట్టుకున్నాడు. చుట్టూ నెమ్మదిగా జనం చేరుతున్నారు. ఫోన్ లోనే 108 కి కాల్ చేసాడు. బాక్ పాక్ లోని బాటిల్ తీసి ఆమె ముఖంపై కొంచెం చల్లాడు. ఈలోగా 108 రానే వచ్చింది. అది రాగానే ఆమెను తీసుకుని ఎక్కాడు. ఆమె దగ్గర ఉన్న బాగ్ తన దగ్గర పెట్టుకున్నాడు. హాస్పిటల్ లోకి వెళ్ళాక తన బాంక్ కార్డ్స్ తోనే చికిత్స కు డబ్బులు కట్టాడు. అక్కడి డాక్టర్ ఆమెను చూడగానే గుర్తుపట్టాడు.
"వెన్నెల కదా! ఇలా ఎలా అయ్యింది?" అంటూ లోనికి తీసుకెళుతుంటే, "డాక్టర్! ఈవిడ మీకు ముందే తెలుసా?" అని అడిగాడు కౌండిన్య.

"ఎస్. ఐ నో హర్! రెగ్యులర్ చెకప్ కి వస్తూ ఉంటుంది. వీళ్ళ అన్నయ్య నాకు క్లోజ్ ఫ్రెండ్" అంటూనే అత్యవసర వార్డ్ లోనికి తీసుకెళ్ళారు.

ఏం చేయాలో తోచని అతడు, ఆమె బాగ్ జిప్ తీసి అందులోని ఫోన్ తీసుకున్నాడు. అందులో అమ్మ, నాన్న అని ఉన్న నెంబర్ లకు కాల్ చేయాలనుకున్నాడు కాని వారు, పెద్దవాళ్ళు. ఒక అపరిచితుని దగ్గర నుండి ఫోన్ కాల్ వస్తే కంగారు పడతారు అనుకుని, మరిన్ని నంబర్ లు వెదికాడు. అన్నయ్య అని కనబడింది. ఫోన్ చేసాడు. ఆవుటాఫ్ కవరేజ్ ఏరియా అని వచ్చింది. రెండు మూడు సార్లు ప్రయత్నం చేసి ఇక నాన్న అన్న నంబర్ కి చేద్దామనుకుని, ముందు వార్డెన్ కి చేసి చెప్పాడు. వారి వారికి సమాచారం ఇస్తున్నాను అని కూడా చెప్పాడు. చివరి సారిగా ప్రయత్నం చేద్దాం అనుకుని 'అన్నయ్యా' అనే నంబర్ కి చేసాడు. ఫోన్ రింగ్ అయ్యింది.

"హలో! ఎవరూ" మహేష్ గొంతు విని, తనని తాను పరిచయం చేసుకుని విషయం చెప్పాడు. మహేష్ చాలా ఆందోళన పడ్డాడు.
"నేను భయపడుతూనే ఉన్నా. ఇలాంటిది జరుగుతుందేమోనని. డాక్టర్ ఇలాంటి ప్రమాదం ఎప్పుడైనా రావచ్చునేమో అని చెప్పడంతో ఇంటికి తీసుకొద్దామని బయల్దేరాను. కాని మధ్యలో మరో పని పడి అక్కడికి వచ్చాను. మరో రెండు గంటల్లో వస్తున్నాను. దయచేసి అక్కడే ఉండి, ఏం కావాలన్నా మీరు చూడండి. మా అమ్మావాళ్లకు గాని ఎవరికీ ఈ విషయం చెప్పకండి. చాలా చాలా థాంక్స్ మీ సహాయానికి" అంటూ పెట్టేసాడు మహేష్.

తర్వాత అక్కకు ఫోన్ చేసాడు. ఆమెది కూడా రింగ్ అయ్యింది. అతను సడెన్ గా వచ్చినందుకు ఆశ్చర్య పడింది. ఆమె విషయం అంతా విని ఆందోళన తో , " చాలా మంచి అమ్మాయిరా! ఎప్పటికీ ఎగసే అలలా ఎంతో హుషారుగా ఉంటుంది. ఆమె సడెన్ గా ఇలా పడిపోవడం ఏమిటి? నువ్వు కనిపెట్టుకుని ఉండరా! నేను అమ్మ దగ్గరకు వచ్చాను. " అంది.

"అవునా! అమ్మ దగ్గరకు ఇంత సడెన్ గా ఎందుకు వెళ్ళావు? ఏమైనా సమస్యా?" అంటూ అడిగాడు ఆదుర్దాగా.

"అవునురా! అమ్మ కు మైల్డ్ గా హార్ట్ ఎటాక్ వచ్చిందని జైలర్ ఫోన్ చేసి చెప్పారు. ఇప్పుడు బాగానే ఉంది. హాస్పిటల్ కి తీసికెళ్ళి మళ్ళీ తీసుకొచ్చారు. భయపడాల్సింది ఏమీ లేదు అన్నారు. అమ్మ బాగానే ఉంది. నువ్వేం కంగారు పడకు. అక్కడ నేను ఎప్పటికీ డబ్బులిచ్చే క్యాంటీన్ అతనికి ఎప్పటిలాగే డబ్బులిచ్చి జాగ్రత్తగా చూసుకొమ్మని ఏదైనా విషయం ఉన్నా ఫోన్ చేయమని చెప్పాను. అప్పుడప్పుడు పళ్ళు తీసుకెళ్ళి ఇవ్వమని చెప్పాను. జైలర్ గారితో మాట్లాడాను. రిటన్ అయ్యాను. మరో రెండు గంటల్లో వచ్చేస్తాను" అంది ఉమా మహేశ్వరీ.

"అలాగే అక్కా!" అంటూ ఫోన్ పెట్టేసాడు.

'నిజంగా విధి ఎంత విచిత్రమైనది. కొన్ని గంటల ముందు వరకు ఆమెవరో నాకు తెలియదు. నేనెవరో ఆమెకు తెలియదు. కానీ అత్యవసర ఆపద సమయంలో మాత్రం ఆమెకు ఇన్నేళ్ళ అనుబంధం ఉన్న ఆత్మీయులు ఎవరూ దగ్గర లేకుండా

## కొత్త సీరియల్

కొన్ని గంటల స్నేహంలోనే ఆత్మీయురాలై ఆకట్టుకున్న నేను మాత్రం మిగిలిపోవడం నిజంగా ఆ దేవుడి లీలా విచిత్రమే! అయినా ఇంత చిన్న వయసులో ఆమె ఇలా కళ్ళు తిరిగి పడిపోవడం ఏమిటి? ఏదో వడదెబ్బనో నీరసమో అనుకుని తన ఒళ్లో ఉంచుకుని అక్కడే ఎవరో ఇచ్చిన నీళ్ళ బాటిల్ నుండి నీళ్ళు కూడా చల్లాడు. కానీ చలనం లేదు. ఏమై ఉంటుంది? ఇదే మొదటిసారా? లేక ఇలా ఇంతకు ముందు జరిగిందా?

వాళ్ళ అన్నయ్య మాటలను బట్టి చూస్తే మాత్రం ఆమెకు ఏదో సమస్య ఉంటే ఆ ఆందోళనతో ఇది ఊహించి అతను వస్తుంటే వేరేపని తగలడం వల్ల కొంచెం ఆలస్యంగా వస్తున్నాడు. అదీ చాలా దూరంలో ఉండడం వల్ల. ఏదేమైనా అతను వస్తే కొన్ని విషయాలు తెలిసే అవకాశం ఉంది. ఇంత చిన్న వయసులోనే ఆమెకు ఏ బాధ ఉందొ? ఈ కాలంలో అసలు ఏ రోగం ఎందుకు వస్తుందో, తెలియడం లేదు. పైగా రకరకాల రోగాలు. సగం బాధలకు మనం తినే మందులతో పండించిన ఆహారం కారణం అయితే మరికొన్నింటికి, స్వచ్ఛమైన గాలి, ఎండ సోకని, వ్యాయామం చేయని టెన్షన్ తో కూడిన మన జీవన విధానం కారణమవుతుంది. ఏదేమైనా మనకు విషయం తెలిసేసరికి జరగాల్సిన అనర్థం జరిగిపోతుంది. దేవుడా! పాపం చిన్న పిల్ల! ఆమెకు ఆరోగ్యం బాగా ఉండేలా చూడు తండ్రీ!' ఇలా రకరకాల ఆలోచనలతో ఒక్కడే కూర్చున్నాడు కౌండిన్య డాక్టర్ కోసం ఎదురుచూస్తూ.

ఇంతలో సిస్టర్ వచ్చి, "ప్రస్తుతానికి ప్రమాదం ఏమీ లేదు. డాక్టర్ మీతో ఒక అరగంటలో వచ్చి వివరంగా మాట్లాడతారు. అప్పటివరకు కూర్చోండి సర్' అంటూ చెప్పి వెళ్ళింది.

'ఏం మాట్లాడతారు?ఏమైనా ముఖ్యమైన విషయమా? ఏమై ఉంటుంది?' అలా కూర్చుంటే టెన్షన్ ఎక్కువ అనిపించడం తో నెమ్మదిగా వెనకకు చేతులు పెట్టుకుని అక్కడున్న వార్డుల మధ్య అటు ఇటు అక్కడున్న వారిని చూస్తూ తిరగసాగాడు.

" అమ్మా! ఏమన్నారు డాక్టర్? ఇప్పుడు ఏ ప్రాబ్లం లేదన్నారా? ఇప్పుడు నాన్న సేఫే కదా?"అప్పుడే బయట నుండి వచ్చినట్లుంది ఒకమ్మాయి, తల్లిని అడుగుతుంది.

"ఆ ఆదేవుడి దయ. సమయానికి తీసుకొచ్చినందుకు బతికి బయట పడ్డాడు. కానీ మూడు వాల్వ్ లు మూసుకుపోయాయని ఆపరేషన్ చేసి స్టంట్ లు వేయాలన్నారు. మాయదారి రోగం ఇదే రావాలా? అన్నింటికన్నా ముఖ్యం గుండె కదా! ఏ చక్కర వ్యాధో వచ్చినా రోజూ టాబ్లెట్ లు వేసుకుంటే సరిపోయేది." అంటుంది వాళ్ళమ్మ.

మౌనంగా ఇంకా కొంచెం ముందు కు సాగాడు.
"ఎన్నడూ సుఖపడ్డది లేదు. చిన్నప్పటి నుండి కష్టాలే నాయె! వయసు మీద ఉన్నప్పుడు తిందామంటే బాధ్యతల బరువు. ఇప్పుడు అన్నీ ఉండి తిందామంటే తినకుండా మాయదారి రోగం వచ్చే! ఏనాడూ సుఖానికి నోచుకోలేదు మీ నాన్న! షుగర్ బాగా ఎక్కువయ్యిందట! సమయానికి తీసుకొచ్చారు. పెద్ద ప్రమాదం తప్పింది అంటున్నారు డాక్టర్! దిక్కుమాలిన రోగం. ఇదే రావాలా? ఏ గుండె నొప్పో వచ్చినా స్టంట్ వేసుకుని జాగ్రత్త తీసుకుంటేనో, ఆపరేషన్ చేయించు కుంటేనో సరి పోయేది. మాయదారి రోగం మాయదారి రోగమాని" భర్త మీది ప్రేమతో, ఆయనకు వచ్చిన షుగర్ వ్యాధి పై కోపంతో మరో మహిళ ఆవేదన!
ఇంకా ముందు సాగాడు.

"అనవసరంగా ఆ ప్రయాణం చేయకుండా ఉన్నా బావుండేది. శని కూర్చుంది. వెళ్ళననుకున్నవాడు కాస్తా చివరి నిమిషంలో ఫ్రెండ్స్ బలవంత పెడుతున్నారని వెళ్ళాడు. వెళ్లకుంటే ఈ ప్రమాదం జరగక పోవు. ఆయనకి కాలు పోకపోయేది. ఇప్పుడు జీవితాంతం అవిటివాడిగా ఒకరిపై ఆధార పడ్డ జీవితం అయిపోయింది. దీనికి బదులు ఏ షుగర్ వ్యాధో, ఏ చేయో విరిగినా బావుండేది. ఎక్కడికయినా వెళ్ళే కాళ్ళు ఉంటాయి కాబట్టి ఎవరిమీద ఆధారపడకుండా తిరిగేవాడు. ఖర్మ. విదినేవారు తప్పిస్తారు?" మరోచోట ఒక మగువ ఆవేదన.

"అయ్యో! ఎంతపని అయ్యిందే తల్లీ! అందంగా మహాలక్ష్మిలా

## కొత్త సీరియల్

ఉండేది అని అందరూ చిదిమి దీపం పెట్టుకోవచ్చు అనేవారు. ఆ దిష్టే తగిలిందేమో నా బంగారు తల్లికి! ఎవడో తాగి బండి మీద మంచిగా దొరసానిలా పోయే నా బిడ్డ బండి ని గుద్ది చేయిలేకుండా చేసే! జీవితాంతం నా బిడ్డ అవిటిదానిలాగా ఉండాల్సిందేనా? ఆడవాళ్ళకు ఎన్ని బాధలుంటాయి. ఒక్క చేయితో ఎలా చేసుకుంటుంది? ఏ రోగమో ఏదో వచ్చినా మందులు వేసుకుంటే సరిపోయేది. కనీసం ఆ పోవడం కాలు పోయినా బావుండేది. రెండు చేతులతో ఇంట్లో కూర్చుని అయినా కంప్యుటర్ వర్క్ చేసుకుంటూ, ఏ ఆర్టిఫీషియల్ కాలు పెట్టుకునో జీవితాన్ని ఎలాగో గడిపేసేది. ఇప్పుడు దాని బతుకు ఆసరా ఏది? మనం ఎల్లకాలం తోడుంటామా? దీన్ని ఎవరు పెళ్ళి చేసుకుంటారు దేవుడా! ఎంత శిక్ష వేసావయ్యా?" మరో తల్లి ఆక్రోశం.

హాస్పిటల్ లో రకరకాల పేషంట్లు ఉన్నారు. కొందరు మూత్రపిండ వ్యాధులతో చేరితే, కొందరు గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స కోసం, డయాబిటిస్ చేరారు. కాలు, చేయి పోయినవారు కొందరు. ఎవరి బాధ వారిది.
చిత్రంగా ఎవరికొచ్చిన వ్యాధిని వారు ఎక్కువ తీవ్రంగా బావిస్తూ దానికి బదులు వేరేది వచ్చినా బావుండు అనుకుంటున్నారు. నిజంగా మానవ నైజం ఎంత చిత్రం! ఎవరిదీ చూస్తె వారిదే సరైనది అనిపించేలా! ఇంతకీ వెన్నెలకు ఏమై ఉంటుంది? మళ్ళీ ఆలోచన అక్కడికే వచ్చి ఆగింది. నిమిషాలు భారంగా గడుస్తున్నాయి.
అయితే అప్పుడు అతనికి తెలియదు. ఇక్కడున్న వాటన్నింటికి మించిన మరొకటి అతను వినబోతున్నాడని.

ఇంతలో సెల్ మోగడంతో ఎత్తాడు. మహేష్ అటువైపు నుండి. 'ఏమన్నారు డాక్టర్ గారు?' ఆదుర్దాగా అడుగుతున్నాడు.
'ఇంకా పిలవలేదు ' అన్నాడు. హాస్పిటల్ అడ్రస్ అడగడంతో లొకేషన్ షేర్ చేసాడు. కాస్సేపటికి అక్క ఉమా కూడా లొకేషన్ షేర్ చేయమని అడగడంతో ఆమెకు కూడా చేసాడు.
ఇంతలో డాక్టర్ పిలుస్తున్నారని సిస్టర్ చెప్పడంతో అటు వైపు కదిలాడు. డాక్టర్ గది బయట ఆయన కోసం ఎదురుచూస్తున్న పేషంట్ లను దాటుకుంటూ బయట చెప్పులు వదిలి అటెండర్ తలుపు తీసి పట్టుకోగా లోనకు అడుగుపెట్టాడు.
"నమస్కారం డాక్టర్ గారూ!"

"రండి. కూర్చోండి. మీరు పేషంట్ వెన్నెల తాలూకు కదా! మీరు ఆవిడకు ఏమవుతారు?" కుర్చీ చూపెడుతూ అన్నాడు.
కొంచెం తడబడుతూ, "ఫ్రెండ్ ని. ఎందుకు డాక్టర్ ఏమైనా సీరియస్ నా " అన్నాడు.

" సారీ ఇలా అడిగినందుకు. అయితే ఎందుకంటే ఆమె హిస్టరీ మీకు తెలుసేమోనని అలా అడిగాను. ఎంతకాలం నుండి తను మందులు వాడుతున్నారు?"

"అంటే? దేనికి డాక్టర్?"
"అంటే మీకేమీ తెలియదా?"

"లేదు డాక్టర్! మా అక్క కు తను రూమ్మేట్ . ఏమైనా ప్రాబ్లమా డాక్టర్ గారూ" ఆందోళనగా అడిగాడు.

"ఆమెకు సంబంధించిన వారు ఎవరూ లేరా?"
"ఉన్నారు డాక్టర్. మరో అరగంటలో వస్తారు. మీరు నాకు చెప్పవచ్చు. ఎలాంటిదైనా నేను సిద్ధంగా ఉన్నాను" అన్నాడే గానీ ఏం వినాల్సి వస్తుందో నని గుండెలో దడగానే ఉంది.

"ఆమెకు కాన్సర్." డాక్టర్ చెప్పగానే స్థాణువై పోయాడు కౌండిన్య.
"డాక్టర్ మీరు... మీరేమంటున్నారు?"షాక్ లోనే అడిగాడు.
"యస్ నేను చెప్పేది నిజం. అయినా ఈ విషయం ఆవిడకు తెలుసు. మా గురువుగారైన పెద్ద డాక్టర్ గారి దగ్గరకు వస్తూ ఉంటుంది. ప్రస్తుతం సెకండ్ స్టేజీలో ఉంది. నా అంచనాల ప్రకారం ఆమె మందులు కూడా వాడుతూ ఉండి ఉండాలి. ఆ డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళాలి. పూర్తి వివరంగా ఈ స్పెషలిస్ట్ వాళ్ళే చెబుతారు. లేదంటే ప్రాణానికి ప్రమాదం. ప్రస్తుతానికి ఆయన ఊరిలో లేరు. కాని ఆయనంత అనుభవజ్ఞుడైన మరో డాక్టర్ ఉన్నారు. ఆయన కొంచెం బిజీలో ఉన్నారు. సర్జరీ అయ్యాక వస్తారు. "
నిశ్చేష్టుడయ్యాడు కౌండిన్య.

# కొత్త సీరియల్

"నేను... నేను తనను చూడవచ్చా?"
"చూడవచ్చు. మెలకువలోకి వచ్చి ఉంటుంది"
లోనికి వెళ్ళాడు. కళ్ళు మూసుకుని ఉంది. ఎంత అందంగా ఉంది. శరీరం మాత్రమే కాదు. మనసు కూడా అందమైనదే. ఈ అందమైన జీవితంలో ఏం అనుభవించిందని ఆమెకు ఇంత చిన్న వయసులో ఇంత పెద్ద కష్టం దేవుడు ఇచ్చాడు.

చేతులు లేత తమలపాకుల్లా ఉండి చిగురుటాకుల్లా వణుకుతున్నాయి. ఏసీ లో కూడా నుదుటి పై స్వేదం అలుముకుని ఉంది. అప్రయత్నంగా ఆమె చేయిని తన చేతిలోకి తీసుకున్నాడు. కళ్ళు మూసుకునే మగతలోనే అండ దొరికినట్లు గట్టిగా పట్టుకుంది. అలాగే పట్టుకుని పక్కనున్న స్టూల్ పై కూర్చున్నాడు, ముఖం పై పడుతున్న ఆమె ముంగురులు సవరిస్తూ.

అలా ఎంత సమయం గడిచిందో. నెమ్మదిగా కళ్ళు తెరిచింది వెన్నెల. చేయిని తీసుకోవాలని ఆమె అనుకోలేదు. అతనూ అనుకోలేదు. ఆ స్పర్శ ఆలంబనగా ఆమెకు కొండంత ఆసరాగా అనిపించింది. అతనికి అలా ఆమెకు సంతోషం కలిగించడంలో ఆనందం కనిపించింది.

"ఏంటిది వెన్నెలా?" మార్దవంగా అడిగాడు, అతనికి కొత్తగా ఈ రోజే పరిచయం అయినట్లు అనిపించలేదు. ఎన్నో జన్మల బంధంలా అనిపించింది.

"ఏముంది? ఏదో కొంచెం నీరసం!" నవ్వడానికి ప్రయత్నించి విఫలం అయ్యింది. కళ్ళ నుండి అశ్రువులు ఆమె ప్రమేయం లేకుండా రెండు రాలాయి.
"ఎందుకలా మభ్య పెడతావు?"
"ఓహో తెల్సిపోయిందా? డాక్టర్ చెప్పారా?"

మౌనంగానే ఉన్నాడు. ఏమీ మాట్లాడలేదు. కానీ అప్పటికే చాలా సమయం అయింది. మధ్యాన్నం దాటి పోవడంతో ఇచ్చిన మందులకు కూడా ఆమెకు ఆకలి అవుతుందని తెలిసింది అతనికి. డాక్టర్ ని అడిగి తేలిగ్గా జీర్ణం అయ్యేందుకు బయట నుండి ఇడ్లీ, పెరుగన్నం తెచ్చాడు. కానీ లేచి తినే ఓపిక లేనట్లు ఉన్న ఆమెను చూసి, పెరుగన్నం తనే తినిపించాడు. ఆమె కళ్ళల్లో నీళ్ళు.
"అసలు నేను మీకు ఏమవుతానని, ఇన్ని సేవలు చేస్తున్నారు? మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాను."

"మరింకొక్క మాట మాట్లాడినా నేను మాట్లాడనంతే! మనం మనుషులం. మాటలు రాని మూగజీవాలే ఒకరికి ఆపద వస్తే మరొకటి సహాయ పడతాయి. అలా ఎలా ఉండగలం? ఒకవేళ మీ స్థానంలో నేను ఉన్నా మీరు అలాగే వెళ్ళిపోగలరా?" సీరియస్ గా అతననగానే ఇక బెట్టు చేయకుండా తినేసింది.

ఆమెకు తినిపించి, ఆమె బలవంతంపై అతను కూడా కింద క్యాంటిన్ కి వెళ్లి తిని వచ్చాడు. వచ్చి కూర్చుని ఒక గంట కూడా కాకముందే ఆమెకు వామిటింగ్ వస్తుందని చెప్పేంత సమయం కూడా లేకుండా వామిటింగ్ చేస్తుంటే, ట్రే కోసం వెళ్లి తెచ్చేంత సమయం లేక తప్పనిసరై తన దోసిలినే పట్టాడు. తర్వాత అదంతా వాష్ రూమ్ కెళ్ళి క్లీన్ చేసుకుని వచ్చాడు. ఆమె కళ్ళ నుండి వస్తున్న నీళ్ళు, అతన్ని ఏమిచ్చి ఋణం తీర్చుకోగలను అన్నట్లు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిగా ఆమెకు భరోసా ఇస్తున్నట్లు ఆమె తలపై చేయి వేసి నిమిరాడు. ఆమె ఆ చేయి పట్టుకుని కళ్ళకు ఆనించుకుని ఏడ్చేసింది. ఏ జన్మల బంధమో?

ఇంతలో సిస్టర్ వచ్చి ఆమె డ్రెస్ టెస్ట్ ల వల్ల, వామిటింగ్ కొంచం మీద పడడం వల్ల పాడయినందున, మరో డ్రెస్ ఉంటె ఇవ్వమని మారుస్తానని అంది. మారుమాట్లాడకుండా తన బాగ్ లోని నైట్ పాయింట్, టీ షర్ట్ తీసి ఇచ్చాడు.
అతను బయటకు వెళ్ళి పోయాడు. చుట్టూ రెడీ మెడ్ గ్రీన్ పరదాలు వేసి సిస్టర్ డ్రెస్ మార్చింది.

ఆమెకు ఇచ్చిన మందుల వల్ల నెమ్మదిగా మగతలోకి జారుకుంది వెన్నెల. అలా ఆమెనే చూస్తూ కుర్చీలో కూర్చున్నాడు కౌండిన్య. అసలు ఈ పరిచయం ఈ రోజు పొద్దున్న నుండి జరిగిన అన్ని విషయాలు చాలా విస్మయానికి గురి చేస్తున్నాయి అతన్ని. పొద్దుటి వరకు అసలు ఆమెవరో తెలియదు. కాని ఇప్పటి వరకు కేవలం కొన్ని గంటల వ్యవధిలో ఆమె సర్వస్వం అయిపోయినంత దగ్గరి తనం ఏర్పడింది. ఇక్కడికి వచ్చిన

## కొత్త సీరియల్

తన ఉద్దేశం వేరు. కేవలం అక్కతో మాట్లాడి గడిపి వెళ్ళాలనుకున్నాడు. ఇప్పటివరకు కనీసం తనను చూడను కూడా చూడలేదు. ఇలా కొత్త పరిచయం ఏర్పడుతుందని గుడికి వెళతానని, ఆమె కోసం ఇలా హాస్పిటల్ కి చేరతానని అనుకున్నాడా? ఎంత విచిత్రం? దేవుడి లీలలు చాలా చిత్రంగా ఉంటాయి. వెన్నెల అన్నయ్య వచ్చాకనే డాక్టర్ ని కలుస్తే బావుంటుంది అనుకున్నాడు. అతనికి ఆమె గురించి అన్ని వివరాలు తెలుసు కాబట్టి అనుకున్నాడు. ఇంతలో మహేష్ దగ్గర నుండి ఫోన్ వచ్చింది. హాస్పిటల్ కి దగ్గరలో ఉన్నానని, వీలయితే హాస్పిటల్ బయటకు రమ్మని.

మరో ఐదు నిమిషాల వ్యవధిలో ఉమ కూడా ఫోన్ చేసింది. హాస్పిటల్ దగ్గరకు వచ్చినందున ఒకసారి బయటకు రమ్మని. అక్కడ సిస్టర్ కి చెప్పి బయటకు నడిచాడు.

★★★★★

బస్ లో వస్తూ ఫ్రెండ్ కు ఫోన్ చేసి కార్ తీసుకురమ్మన్నాడు మహేష్. కార్ తెచ్చిన ఫ్రెండ్ కి థాంక్స్ చెప్పి సెల్ కి లొకేషన్ షేర్ చేసిన అడ్రస్ ప్రకారం హాస్పిటల్ కి చేరుకున్నాడు మహేష్.

దాదాపుగా ఆటోలో నుండి దిగిన ఉమ, కారు తీసుకుని వచ్చిన మహేష్ ఇద్దరు కొంచెం సమయం తేడాతో హాస్పిటల్ ముందర దిగారు. ఉమా, మహేష్ లిద్దరూ ఎదురయ్యారు.

ఉమ చటుక్కున కళ్ళు తిప్పుకుంది. ఇంతలో ఇద్దరినీ కౌండిన్య రిసీవ్ చేసుకుని హాస్పిటల్ లోపలికి నడిచాడు. వెళ్ళి డాక్టర్ గురించి కనుక్కుంటే డాక్టరు మరో అరగంట వరకు ఆపరేషన్ హాల్లో ఉన్నందువల్ల వెయిట్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. దానితో ముగ్గురు సరాసరి వెన్నెలను చూడడానికి ఐసీఈయు కి వెళ్లారు. మగతగా కళ్ళు మూసుకొని పడుకునే ఉంది వెన్నెల. ఎప్పుడూ చైతన్యానికి మారుపేరులా, గలగల పారే సెలయేరులా, ఎగసే అలకు ప్రతీకలా ఉండే వెన్నెలను అలా చూడగానే చాలా బాధనిపించింది అందరికీ. అయితే ఆమెను డిస్టర్బ్ చేయడం ఎందుకని అందరూ నెమ్మదిగా, నిశ్శబ్దంగా బయటకు వచ్చారు. పేషంట్లందరూ ఎదురుచూసే కారిడార్ లో కుర్చీలలో కూర్చున్నారు డాక్టర్ పిలుపు కోసం ఎదురుచూస్తూ.

అప్పటివరకు లోపలికి వచ్చి చెల్లెల్ని చూడాలనే తపన, తహతహ వల్ల, కౌండిన్య పరిచయాన్ని గానీ, అసలు ఏం జరిగిందని గానీ వివరంగా కౌండిన్యను అంతగా అడగలేదు మహేష్. ఇప్పుడు అందరూ డాక్టర్ వచ్చేంతవరకు తప్పనిసరై కూర్చోవడం వల్ల వివరంగా మాట్లాడుకునే సమయం దొరికింది.

"మీరు కౌండిన్య అన్నారు కదా! అసలు మీరు ఇక్కడికి ఎప్పుడు వచ్చారు? మీరు మా చెల్లి తో కలిసి ఎక్కడికి వెళ్లారు? ఇలా ఎలా జరిగింది? వివరంగా చెప్పండి సర్" అన్నాడు మహేష్, కౌండిన్యతో.

"ఇంతసేపు చెల్లెల్ని చూడాలనే ఆతృత వల్ల, డాక్టర్ని కలవాలనే తొందర వల్ల పూర్తిగా వివరాలు అడగలేదు ఇప్పుడు డాక్టర్ రావడానికి అరగంట పడుతుందన్నారు. వెన్నెల కూడా నిద్రపోతుంది కాబట్టి వివరంగా చెప్పండి సర్" మళ్ళీ అడిగాడు మహేష్.

"సర్! నన్ను 'సర్' అని పిలవకండి. నా పేరుతోనే పిలవండి. నా పేరు కౌండిన్య అన్నాను కదా! నేను ఉమక్క తమ్ముడిని. నేను మా అక్కను సర్ప్రైజ్ చేద్దామని, అక్కకు ఫోన్ చేయకుండా అనుకోకుండా చాలా దూరం నుండి వచ్చాను. కానీ నాకు సర్ప్రైజ్ ఇస్తూ మా అక్క బయటకు వెళ్ళింది. దానితో తప్పనిసరయి చూడకుండా వెళ్లలేక ఇక్కడే ఆగిపోయాను. ఆ సమయంలో మా అక్క రూమ్మేట్ అయిన మీ సిస్టర్ వెన్నెల గారు నాకు టిఫిను, కాఫీ తదితర మర్యాదలు చేశారు. ఇద్దరం సాయంత్రం వరకి మీరు రారని తెలవడంతో బయటకు వెళ్లడానికి వెన్నెల గారు గుడికి వెళుతూ, ఖాళీగానే ఉన్నందువల్ల నన్ను కూడా రమ్మన్నారు. నేను కూడా వెళ్లాను. అక్కడి నుండి మళ్ళీ హాస్టల్ కి వచ్చే దారిలో తను ఇలా స్పృహ తప్పి పడిపోయారు. నాకేమీ అర్థం కాలేదు. చాలా కన్ఫ్యూజన్ గా అనిపించింది. అసలే తెలియని కొత్త ప్రదేశము. అక్క ఫోన్ ఏమో నాట్ రీచబుల్ లో ఉంది. ఇక

# కొత్త సీరియల్

ఇక్కడి హాస్పిటల్స్ కూడా నాకు తెలియదు. కానీ అప్పటికే 108కి ఫోన్ చేయడంతో ఫస్ట్ ఎయిడ్ చేసి ఇక్కడికి తీసుకొని వచ్చారు.

డాక్టర్ లోనికి తీసుకెళ్లారు. ఫార్మాలిటీస్ అన్ని పూర్తి చేశాను. డాక్టర్ వచ్చాక చెప్పిన విషయం విని నేను షాక్ తిన్నాను. ఇంత అందమైన, మంచి మనసు కలిగిన అమ్మాయికి ఇలాంటి వ్యాధి ఉండడం చాలా బాధాకరం. ఆ విషయం గురించి కొంచెం వివరంగా డాక్టర్ అడుగుతున్నారు. నాకు పూర్తి వివరాలు తెలియవు అని చెప్పాను. ఒక అరగంటలో వాళ్ళ అన్నయ్య వస్తారు వివరాలు పూర్తిగా ఆయన చెబుతారు అని మాత్రం చెప్పాను. ఇదిగో ఈ లోపు ఆ డాక్టర్ ఆపరేషన్ థియేటర్ కి వెళ్లిపోయారు. తను చాలా నీరసంగా ఉంది. రెండుసార్లు వామిటింగ్ కూడా చేసుకున్నారు. గ్లూకోజులు పెట్టినందువల్ల కొంచెం ఆరోగ్యం నిలకడగా ఉంది" టూకీగా విషయం చెప్పాడు కౌండిన్య.

"సారీ కౌండిన్య! మీకు చాలా శ్రమ ఇచ్చాము. థాంక్ యు సో మచ్"ఆత్మీయంగా అన్నాడు మహేష్, కౌండిన్య చేయి ఆప్యాయంగా నొక్కుతూ.
"ఏంటి విషయం? ఏమైంది వెన్నెలకి?" కంగారుగా అడిగింది ఉమ, కౌండిన్యను.

అతనేం మాట్లాడలేదు. మహేష్ గంభీరంగా కిటికీ నుండి బయటకు చూస్తూ ఉన్నాడు.

"మిమ్మల్నే అడిగేది? అరేయ్! వెన్నెలకు సమస్య ఏంటి?" మౌనంగా ఉన్న తమ్ముడిని రెట్టించి అడిగింది.
"నేను చెబుతాను. వెన్నెలకు క్యాన్సర్. నిజానికి ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని వెన్నెల రిక్వెస్ట్ చేయడంతో ఎవరికి తెలియనివ్వలేదు. అందుకే తనని అతి జాగ్రత్తగా చూసుకుంటున్నాము. ఈ చదువు కూడా వద్దని అంటే తనకి ఇష్టమై జాయిన్ అయింది. ఎందుకంటే వెన్నెలను చూసే డాక్టర్ ఈ యూనివర్సిటీకి దగ్గరగా ఉంటారు. అందుకే మేమూ అభ్యంతరం చెప్పలేదు. కనీసం వారానికోసారైనా వచ్చి చూసి పోతుంటాను"

"ఇంత బాధ మనసులో పెట్టుకుని అంత చలాకీగా ఎలా ఉంటుంది? కనీసం ఒక్కసారైనా నాకు చెప్పలేదు. అందుకేనా మీ ఇంటికి వచ్చినపుడు మీరు తనను అపురూపంగా చూడడం, కొన్ని రోజులు దూరంగా ఉన్నందుకే ఎన్నో ఏళ్ళు చూడనంత ప్రేమ చూపించడం, బాధగా చాటుమాటుగా కన్నీళ్లు పెట్టుకోవడం చూసి నాకర్థం కాలేదు.
ఇంత చిన్నవయసులో ఈ సమస్య ఏంటి? ఇంతకీ తన కండీషన్ ఏమని అన్నారు డాక్టర్ " బాధగా అంది ఉమ.

"నిజానికి ప్రాథమిక దశలో ఎలాంటి లక్షణాలు ఉండవు కాబట్టి గుర్తుపట్టలేము కాని మేము నాన్నను రెగ్యులర్ చెకప్ కి తీసుకెళ్ళినపుడు బయటపడింది. ఆ ఫ్యామిలీ డాక్టర్ నాకు మంచి ఫ్రెండ్. ప్రతి ఏడాది మా పొలంలో పండే అన్ని ఆర్గానిక్ ధాన్యాలు వారికి ఇస్తాము. అందుకే ఎంత బలవంతం చేసినా మా దగ్గర డబ్బులు తీసుకోడు. నాన్నతో పాటు నేను, వెన్నెల వెళ్ళాము. నాన్న చెకప్ అయిపోయిన తర్వాత , ఎప్పుడూ రానివారు, ఎలాగూ మీ ఊరు వదిలి ఇంతదూరం వచ్చారు కదా! మీరు కూడా నార్మల్ చెకప్ చేసుకోండి. నేను కూడా ఈ రోజు కొంచెం ఫ్రీ గా ఉన్నాను." అన్నాడు. ఆ నెలలో ఎందుకో వెన్నెల కూడా చాలా బరువు తగ్గింది. అందుకే మేమూ సరే అన్నాము. అదిగో అప్పుడు చేసిన పరీక్షలలో అతనికి అనుమానం వచ్చి, ఎందుకైనా మంచిదని నాకు తన అనుమానం చెప్పి తన ఫ్రెండ్ అయిన ఇక్కడి స్పెషలిస్ట్ దగ్గరకు పంపించాడు. అది ప్రాథమిక దశ నిర్ధారణ అని అయితే నిర్ధారణ అయ్యింది. డాక్టర్ ఆమె మానసిక ధైర్యం కోల్పోకుండా సహకరిస్తూ కృషి చేస్తే బయటపడవచ్చు. కానీ అది చాలా కష్టం అన్నారు. ఆయనతో నేను ఈ వ్యాధి నుండి బయటపడి చూపెడతాను చూడండి అని ఛాలెంజ్ చేసింది వెన్నెల. 'ఆమె మనోధైర్యం చూస్తే ముచ్చటేస్తుంది, కానీ అది అంత సులభం కాదు' అన్నారు డాక్టర్. అంతా ఆదైవ కృప" కళ్ళల్లో కన్నీటి తెర అడ్డుపడుతుంటే నిట్టూర్చాడు మహేష్.

అది వినగానే ఉమ, కౌండిన్య కళ్ళు కూడా తడి అయ్యాయి. కొన్నిరోజుల

# కొత్త సీరియల్

అనుబంధానికి ఆమె వ్యక్తిత్వం కట్టిపడేసి తమకే ఇంత బాధగా ఉంటె ఇక రక్తం పంచుకున్న వారికి ఇంకెంత ఉంటుంది? అనుకున్నారు. ఈ విషయాలన్నీ మాట్లాడడం వల్ల సహజంగా ముభావంగా మితభాషిగా ఉండి, ఎవరితో ముఖ్యంగా మగవారితో ఏ విషయం బయటకు మాట్లాడని ఉమ కూడా తనను తాను మరిచినట్లు సాధారణ మగువలా అయిపోయింది. గుండెను పిండేస్తున్న బాధతో,

"అందుకేనా తను చాలాసార్లు ఏవో టాబ్లెట్స్ వేసుకుంటున్నప్పుడు ఏమిటి అని అడిగితే, ఏదో ఒకటి చెప్పేది"

"అవును తనకి డాక్టర్ ఇచ్చిన టాబ్లెట్స్ వాడుతుంది"
"అందుకే నేను మీ ఇంటికి వచ్చినప్పుడు అందరూ ఆమెను చాలా ప్రత్యేకంగా చూడడము, ఈ మాత్రం దూరానికే అత్తగారింటికి పోతున్నంతగా విపరీతమైన బాధతో అల్లల్లాడము చూసి, నేను ఈ కాస్తంత దూరానికి ఇంత బాగా ఎందుకు బాధ పడుతున్నారు? అనుకున్నాను"

"మా అమ్మకి మా నాన్న తరపున మూడు తరాల నుండి అందరూ మగ పిల్లలు సంతానం. తర్వాత, మా కుటుంబంలో మూడు తరాలు నుండి మొట్టమొదటి ఆడపిల్ల మహాలక్ష్మి వెన్నెలే! కానీ మా ఇంటి మహాలక్ష్మి అని మేము ఎంత గారాబంగా పెంచాము, అంతలో అనుకోకుండా తనకిది అటాక్ అయింది"

" కానీ ఇది అటాక్ కావడానికి కారణం ఏమై ఉంటుంది వెన్నెలకు చెడు అలవాట్లు కూడా లేవు కదా!"
" నిజమే కానీ మరెన్నో కారణాలు చెబుతున్నారు డాక్టర్లు. ఏదేమైనా దీనివల్ల వెన్నెల చాలా సఫర్ అవుతుంది"

"డాక్టర్ ఇప్పుడే వచ్చారు. మిమ్మల్ని డాక్టర్ పిలుస్తున్నారు" సిస్టర్ వచ్చి పిలవడంతో అందరూ డాక్టర్ రూమ్ లోకి నడిచారు.

అప్పటికే చీకటి పడింది. సర్జరీ అయిపోవడం, పేషంట్లందరినీ చూసే రౌండ్స్ అయిపోవడం వల్ల డాక్టర్ కొంచెం తీరికగానే ఉన్నారు. వీరు లోనికి అడుగుపెట్టి నమస్కరించారు. అయితే మహేష్ కి డాక్టర్ ని ఎక్కడో చూసినట్లు అనిపించింది. అనుమానం తీరక , "మీ పేరు వివేకవర్ధన్ కదా? యామై రైట్!" అన్నాడు.

"యా! బయట నేం ప్లేట్ ఉంది కదా!" ఏదో అనుమానం అతనిలో కూడా పొడసూపుతుంటే అన్నాడు. అతని మాటలు పట్టించుకోకుండా, " మీరు రామవరం స్కూల్లో చదివిన వివేకే కదా! అదే వివేకానందుని వేషం వేసి , నేను వేసిన అల్లూరి సీతారామరాజు వేషంకి రావాల్సిన ప్రథమ బహుమతి కొట్టేసిన వివేక్ కదా!" సంబరంగా అన్నాడు మహేష్.

(ఇంకా ఉంది )

# రాణాప్రతాప్

సీరియల్





డా. పులిచెర్ల సాంబశివరావు

ఫకీరు జవాబు
"ఓ సర్వసృష్టికర్తా! నాకు ఇతోధిక రాజ్యాన్నీ, బంగారాన్నీ, రత్నాలనూ, సంపదలనూ ప్రసాదించు!"
అక్బర్ అర్ధనిమీలిత నేత్రాలతో భగవంతుణ్ణి మనసారా ప్రార్థించి సింహాసనాధిష్ఠితు డయ్యాడు.
షాహిన్షా దైవభక్తికి అంతా సంతోషించారు. "ఆయనకు ఉన్నవాడననే గర్వం మచ్చుకైనా లేదు! ఉదారగుణంతో దానధర్మాలు చేస్తాడు!" సభ ప్రశంసలతో ప్రతి ధ్వనిస్తోంది.
అది దానధర్మాలు చేసే సమయం!
బీదా బిక్కీ, కవి పండితులూ, కళాకారులూ, సన్యాసులూ, ఫకీరులూ.... నిలుచోడానికి కూడా చోటు లేకుండా కిటకిటలాడుతూంది సభాస్థలి.



**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకోరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగమల్లుడు పగ బడతాడు .రాజ మాన్సింగ్ షోలాపూర్ జయిస్తాడు .మాన్సింగ్ను రాణాప్రత్జాప్ అవమానిస్తాడు . తగిన గుణ పాఠం చెప్పాలని అక్బర్ అనుకుంటాడు .మాన్ సింగ్ ను సర్వ సైన్యా ధ్యక్షుడిగా నియమించి రణ ప్రతాప్ మీదకు యుద్దానికి పంపుతాడు అక్బర్ .రాజా రాం తన కొడుకు శాలివాహన్ తో యూద్దనికి వస్తాడు .రాజా జగన్నాధ్ వెన్నుపోటుతో దాందాస్ మరణిస్తాడు రాణాప్రతాప్ రామ్ప్రసాద్ అనే ఏనుగు ను మొఘులుల మీదకు పంపిస్తాడు. దాన్ని వాళ్ళు స్వాధీనం చేసుకుంటారు . ప్రతాప్ మాన్సిన్హ తో తల పడతాడు . మొఘులుల సైన్యం ఎక్కువగా ఉండటం వల్ల ప్రతాప్ కు గాయాలవుతాయి.ఝులా ప్రతాప్ సుర్యద్వాజం తీసుకుని పారిపోతాడు .ప్రతాప్ పరిపోతున్నాడని అతని వెంటపడి అతన్ని హతమారుస్తారు మొఘులులు.గాయపడ్డ ప్రతాప్ ణి అతన్ని గుర్రం చేతక్ దూరంగా రహస్య ప్రదేశానికి తీసుకు వెళుతుంది

**ఇక చదవండి**

చక్రవర్తి కనుసైగతో సేవకులు చేతులనిండా బంగారు నాణెములను తెచ్చి బీదా బిక్కీకి పంచారు. వాళ్ళు అక్బర్ను వేనోళ్ళ దీవిస్తూ సలాము చేసి వెళ్ళిపోయారు. కవి పండితులందరికీ నజరానాలందించమని మంత్రుల నాజ్ఞాపించాడు షాహిన్షా. వివిధ భాషల్లో అక్బర్ ప్రశంసల నందుకున్నాడు. కళాకారులందరూ రెండుచేతులా బహుమతుల నందుకుని విప్పారిన ముఖాలతో తిరిగి వెళ్ళిపోయారు. ఒక్క ఫకీరు మాత్రం ఏమీ స్వీకరించకుండా షాహిన్షాకి వంగి సలాము చేసి తిరిగి వెళ్ళిపోతున్నాడు.

అక్బర్ చక్రవర్తి ఆశ్చర్యంతో ఆ ఫకీరుని చూశాడు.
"ఆగండి! మీరు మా దర్శనానికి వచ్చి, వట్టిచేతులతో వెళ్తూవున్నారెందుకు? మేము ఇచ్చే దానం చాలకపోతే, మీరే అడగవచ్చు ఏం కావాలో! ఇస్తాం!! ఫకీరు వెనుదిరిగి, అక్బర్వైపు చూచి ఒక్క నవ్వునవ్వాడు!
"అడగండి! మీవంటి ఫకీరులను గౌరవించడం మాకూ, మా రాజ్యానికీ మంచిది! మీకేం కావాలన్నా యిస్తాం! కోరుకోండి!" అక్బర్ దర్జాగా అన్నాడు.
ఫకీరు బదులు చెప్పాడు.

"ఆలంపనా! నా దగ్గరకు ఎందరో వస్తుంటారు. వాళ్ళు అనేక కష్టాల్లో వుండి నన్ను ఆశ్రయిస్తూ వుంటారు. వచ్చినవాళ్ళను వట్టిచేతులతో పంపగూడదని, వాళ్ళ కేదైనా యిచ్చి సంతోషపెట్టాలని నిర్ణయించుకున్నాను. కానీ నేను ఫకీరును గదా! నా దగ్గర ఏమీ

## చరిత్రాత్మక సీరియల్

వుండదు. మిమ్ముల నాశ్రయించి సొమ్ము తీసుకువెళదామని వచ్చా!"
"భేష్! అడగండి ఇస్తాం!"
"కానీ, మీరే సంపదనిమ్మని సృష్టికర్తను ప్రార్థించడం విన్న తరువాత మనసు మార్చుకున్నాను! ఒక ఫకీరును ఇంకో ఫకీరు ఆశ్రయించడం నిరర్థకమని తిరిగి వెళ్ళిపోతున్నాను. సలాములు!" అని ఫకీరు అక్బర్ ఆస్థానాన్ని వీడి వెళ్ళిపోయాడు.

అక్బర్ అవాక్కయ్యాడు! కాసేపటికి తేరుకుని "ఆ ఫకీరును పట్టుకురండి!" అని చక్రవర్తి భటులను పురమా యించాడు.
ఎంత వెతికినా ఫకీరు జాడ తెలియక భటులు తిరిగి వచ్చారు.
"ఆ ఫకీరు మాయమనిషిలాగా వున్నాడు జహాపనా! ఎంత వెదికినా కనిపించలేదు!" అక్బర్ దిగ్భ్రాంతి చెందాడు.

"కొంపదీసి సర్వసృష్టికర్త అయిన ఆ దేవుడే నాకు బుద్ధి చెప్పడానికి ఫకీర్ రూపంలో రాలేదుగదా?" అక్బర్ గొణుక్కునాడు.

"నిజమే! ఫకీరు చెప్పినట్లూ నేనూ ఒక అడుక్కుతినే ఫకీరునే! దేవుణ్ణి అడగవలసినది భోగభాగ్యాలేనా? ఈ సంపదల వలన సుఖం వున్నదా? వీటికి అంతున్నదా? భగవంతుణ్ణి కోరదగింది ఏది? భగవంతుని స్వరూపం ఏమిటి? ఏ ధర్మం భగవంతుని దగ్గరకు నన్ను చేరుస్తుంది?"
ఆ రాత్రి అక్బర్ మదిలో కల్లోలాన్ని రేపింది.
మరునాడు షాహిన్షా హిందూ, జైన, బౌద్ధ, క్రైస్తవ, ఇస్లాం మతతత్త్వవేత్తలతో సమావేశం అయ్యాడు!

గడ్డిరొట్టె
మహారాణి పాటేశ్వరీదేవి రాకుమారి పద్మను ఓదారుస్తూ పొయ్యి ముట్టించింది. "అమ్మా! ఆకలే!!"

నాలుగేళ్ళయినా నిండని పసిపిల్ల పద్మ తల్లిచెంగు పట్టుకుని గుంజుతూ మారాం చేస్తోంది.

"ఉండవే తల్లీ! ఇదిగో అయిపోయిందిగా! కాసేపు ఓపికపట్టావంటే ఈ రొట్టె నీకే యిస్తా!" గడ్డిరొట్టెను కాలుస్తూ పాటేశ్వరీదేవి పద్మను బుజ్జగించి.

నిన్న ఎడతెరపిలేని వాన! భిల్లులు ఎక్కడివాళ్ళు అక్కడ వానలో చిక్కుకుపోయారు. తెల్లవారిన తరువాత అడవిలో వెదకి వెదకి రొట్టెలకు పనికివచ్చే గడ్డిని ఓ గుప్పెడు సంపాదించి తెచ్చి మహారాణికి ఇచ్చాడు భిల్లుడొకడు.

నిన్నంతా పిల్లలు పస్తులతోనే కాలంగడిపారు. మంచినీళ్ళతోనే పొట్టలు నింపు కున్నారు.

ఇవాళ పొద్దుటి నుంచీ చిన్నమ్మాయి పద్మ 'ఆకలే ఆకలే' అంటూ తల్లిని తిప్పలు పెడుతోంది.
మహారాణాప్రతాపుడు అక్కడికి పదిగజాల దూరంలోని చింతచెట్టు మానుకు ఆనుకుని ఆ దృశ్యం చూస్తూ చింతాక్రాంతుడై ఉన్నాడు.
చెట్టుక్రింద ఒకప్రక్క పెద్దకుమారుడు అమరసింహుడు భిల్లబాలకులతో ఆడు కుంటున్నాడు. సరియైన పోషణ లేకపోవడంతో సన్నగా రివటలాగా వున్నాడు. ఇంకోప్రక్క పెద్దకుమార్తె చంపావతి తన చెల్లితో ముచ్చట్లాడుతోంది. ప్రతాపుడు కుమార్తెలను చూశాడు.
శరీరం నిండా శుభ్రమైన వస్త్రం లేదు. పక్కటెముకలు కొట్టవచ్చినట్లు కనబడుతున్నాయి. చెంపలు లోనికి పీక్కుపోయి వున్నాయి. పిల్లల పలుకులు ప్రతాపుని కర్ణపుటాలకు సోకుతున్నాయి. పద్మ వచ్చీరాని పలుకులతో ప్రశ్నించింది!
"అక్కా! పితాజీ పెద్ద లాజుగాలు గదా! మలి.... మనమేమితీ, అడవుల్లో ఉంతున్నాం! లాజులు పెద్దపెద్ద మేడల్లోగందా వుండేది. మలేమితీ, నాన్నాలు చెత్లకింద ఉంతాలెప్పులూ?"

"అక్కా! లాణులు అంతపులాల్లో ఉండాలంతగాందా! మన అమ్మ గూడా లాణీయే గందా! మలీ... మలీ... అడవుల్లో ఉంతున్నాదేమితీ?"
"మాత్లాడవేమితే అక్కయ్యా! లాకుమార్తెలు తూగుతుయ్యాలలో కూచుని, బంగాలపు పళ్ళెముల్లో పలమాన్నాలు తింతుంతాలంతగాందా! మలీ... మలీ... మనకేమో.... ఒక్కపూత అన్నంగూడ అమ్మ పెత్తదంలేదెందుకూ? లోజూ

## చరిత్రాత్మక సీరియల్

గడ్డితో చేసిన లొట్టెలె పెడుతున్నా లెందుకూ? చెప్పవే అక్కయ్యా! చెప్పూ!" ఆ పిచ్చి చెల్లి అక్కయ్య చేతిని పట్టుకుని ఊపుతూ మరీ ప్రశ్నించింది.

పెద్దపిల్ల చంపావతికి పన్నెండేళ్ళుంటాయి. తల్లిదండ్రుల కష్టాలను ఆ అమ్మాయి కొంతవరకు అవగాహన చేసికొనగలిగింది. చెల్లెలు పోరుపడలేక చెప్పింది.
"నాన్నగారు యుద్ధం చేస్తున్నారే!"
"ఎవలితో!"
"దుర్మార్గులతో!"
"లాచ్ఛసులా?"
"ఆ! అటువంటి వాళ్ళే! వాళ్ళంతా వేరేదేశం నుండి వచ్చి మన దేశాన్ని దోచు కుంటున్నారు. మన రాజ్యంమీదికి కూడా వచ్చారు! పితాజీ వాళ్ళతో యుద్ధం చేస్తు న్నారు! అ రాక్షసులు మనల్ని పట్టుకుపోతారేమోనని అమ్మనీ మనల్నీ అందర్నీ ఈ అడవిలో వుంచారు!"

"అయితే పితాజీ వాళ్ళందల్నీ పొలిచిపొలిచి చంపాలి! ఆ లాచ్ఛసుల తలలన్నీ కోసిపాలెయ్యాలి! అప్పులేగదూ అమ్మ మనకి మంచిఅన్నం పెత్తేది! కదక్కా?..." చిన్నపిల్ల తన చిట్టిబుర్రకు తట్టిన బుల్లిబుల్లి ఆలోచనలను అక్కతో చెబుతోంది. అవన్నీ రాణా చెవిన పడుతున్నాయి. ప్రతి పలుకూ ఒక ములుకై గుండెను కెలుకుతోంది!

"పితాజీ వాల్లని చంపిన తరువాత మనం ఎంచక్కా మేడల్లో ఉండొచ్చు, మంచి మంచి బత్తలు వేసుకోవచ్చూ, ఆ తలువాత తియ్యతియ్యతి మితాయిలు తినొచ్చూ, మలీ... అప్పుడు ఈ గది లొత్తెలు అమ్మ పెత్తదు గదూ?"

"లేదే! అప్పుడు అమ్మ మనకు బంగారపు పళ్ళెంలో మంచి మంచి పిండివంటలు పెడుతుంది. నీకు, నాకూ, మన బుల్లి చెల్లికీ అందరికీ కొత్తకొత్త బట్టలూ, నగలూ తెస్తారు! మంచిమంచి బొమ్మలు ఇస్తారు!"
అక్కా నాకు ఆకలేత్తోందే! అదుగో అమ్మ లొత్తెచేత్తోంది, నేను వెల్లి తీసుకొని తింతా!"

పోబోయే చెల్లి చేతినిపట్టి లాగింది చంపావతి. దాంతో ఆ పిల్ల అక్కను చూచి బిక్కమొగం పెట్టింది. ఆ పిల్లను ఎలాగైనా నవ్వించాలని అక్క కితకితలు పెట్టింది.

ఈ దృశ్యాన్ని చూస్తున్న మహారాణా ఒక నిట్టూర్పు విడిచాడు.
పద్మ తల్లి దగ్గరకు వెళ్ళి చేయి చాచింది.

మహారాణి పాటేశ్వరీదేవి రొట్టెను కాల్చి దాన్ని చల్లార్చి చిన్న కూతురు చేతికిచ్చింది. ఆ పిల్ల గడ్డిరొట్టెను తీసుకునిపోయి ప్రక్కనున్న వేపచెట్టుక్రింద బండరాతిమీద కూర్చుని, ఎంతో ఆకలితో, ఆరుర్దాగా గడ్డిరొట్టెను నోట పెట్టబోయింది.

ఇంతలో –
ఎక్కడినుండి వచ్చిందో మాయదారి పిల్లి ఒకటి గభాలున చెట్టుమీద నుండి దూకి, గోళ్ళతో పిల్లను గీరి, రొట్టెను నోటకరుచుకొని ఒక్కగెంతులో అడవిలోకి అదృశ్యమైపోయింది.
పిల్ల కెవ్వున కేకవేసింది. ఎదురురొమ్మున పిల్లి గీరినచోట రక్తం చిప్పిల్లింది. పసిపిల్ల ఏడుపు లంకించుకుంది. రాణి పాటీశ్వరీదేవి ఈ దృశ్యం చూచింది. బాధా, కోపమూ మిళితం కాగా ఒక్క ఉదుటున వచ్చి పిల్ల చెంపను చెళ్ళుమనిపించింది. ప్రతాపుడు ఆ దెబ్బ తన చెంపపైనే పడ్డట్టుగా భ్రాంతిచెంది చెంప తడుముకున్నాడు.
చటుక్కున లేచి, వేగంగా వచ్చి, చిన్నకూతురును ఎత్తుకుని బుగ్గ నిమిరాడు. పువ్వువంటి లేతబుగ్గ కమిలిపోయింది. పిల్ల ఏడుపు నాపి, నీళ్ళునిండిన కళ్ళతో తండ్రివైపు చూచింది.

"ఏమిటి పాపా! ఏమైంది?" లాలనగా అడిగాడు ప్రతాపుడు.
"లొత్తె! నా లొత్తే పిల్లి ఎత్తుకుపోయింది నాన్నాలూ!" ఎక్కిళ్ళుపెడుతూ పసిపిల్ల వచ్చీరాని తొక్కు పలుకులతో విషయం చెప్పింది.

తల్వార్ దెబ్బ తన శరీరంమీద పడినప్పుడు కూడా రాణా ప్రతాపుడు ఇంత బాధపడలేదు.
ఓరి దేవుడా! ఏమిటి నీ పరీక్ష? ఎవరిపైన? పరమకిరాతకులైన దేశద్రోహులు భోగభాగ్యాలతో

## చరిత్రాత్మక సీరియల్

తులతూగుతుండగా,
సాధుస్వభావులైన దేశభక్తులు పడరానిపాట్లు పడుతున్నారు! ఔను! పరమేశ్వరుని పరీక్ష ఎప్పుడూ మంచివారికేగాని, రాక్షసులకు కాదుగదా!

రెండు రోజులనుండి పసిపిల్లలకు తిండి లేదు. చివరికి ఒక రొట్టె – అదీ గడ్డిరొట్టె దొరికింది. కానీ, దానిక్కూడా నోచుకోలేదు. హిమాలయోన్నత సదృశమైన ధీరగంభీరమైన రాణా హృదయం కరిగి నీరైపారింది. ప్రతాపుని కన్నుల వెంట – జలజల – బాష్పజలాలు పవిత్రగంగ వలె ప్రవహించాయి. ఆకలితో, ఆవేదనతో అల్లాడే పిల్లను ఒడిలో కూర్చోబెట్టుకున్నాడు. గద్గద స్వరంతో అడిగాడు.

="ఒక్క రొట్టె కోసం ఇంత ఏడవవచ్చా? తప్పు గదూ తల్లీ!"
"నిన్నటినుంచి ఆకలేస్తోంది పితాజీ! కన్నులు తిలుగుతున్నాయి. తింతానికి అమ్మ ఒక లొత్తే యిచ్చింది. దాన్ని పిల్లి ఎత్తుకుపోయింది. ఇక్కడ గీకింది. నెత్తులొత్తుంది చూడు? అమ్మకొత్తింది... ఉ... ఊ..."
ప్రతాపుడు కుమార్తె చెంప నిమిరాడు.

"....నిజం నాన్నాలూ! నేను లొత్తె కొంచెం కూడా తినలేదు! ఆకలి తీలలేదు. నువ్వు లాజువుగదా! నీ కూతులినిగదా నేను! నీకు నామీద దయలాదా? నాకు ఇంకో లొత్తె తేవా! మితాయిలొద్దు! ఒక్క లొత్తె ఇవ్వు పితాజీ!"

ప్రతాపుని గర్భంలో బడబానలం, హృదయంలో అగ్నిపర్వతం, మనసులో సప్తసముద్రాల కల్లోలం....
"వాడు – ఎవలు నాన్నాలూ మనల్ని అడవుల్లోకి పంపిన లాచ్చసుడు! ఆ కత్తి నాకు ఇవ్వు! వాడిని పొడిచేత్తా!"

మహారాణా ప్రతాపుని కన్నులవెంట వెచ్చని బాష్పధారలు చెక్కిళ్ళమీదగా కిందికి జారాయి. పసిపిల్ల "నాన్నాలూ ఏలవొద్దు! నువ్వేలితే నాకూ ఏలుపువత్తుంది!" అని తండ్రి కన్నీరు తుడిచింది. ఆ వనప్రదేశంలో చెట్టూ, పుట్టా, పిట్టా.... ఈ దృశ్యం చూచే ప్రతి ప్రాణీ కరుణరసంతో కరిగిపోయింది.

"నోరు మూసుకోవే దరిద్రపు పిల్లా!"

చిన్నపిల్ల మాటలకు ప్రభువు మరింత దుఃఖించడం గాంచి, మహారాణీ పాటేశ్వరీ దేవి పరివేదనతో కూతురిని మందలించింది.

"మహారాణీ! పసిదాన్ని ఎందుకు మందలిస్తారు! పాపం! అభం శుభం తెలియనిది! పాప తప్పేముంది?" రాణా గద్గదస్వరంతో రాణితో అన్నాడు.
రాణి హృదయంలో బాడబం బద్ధలైంది. నోటికి చిరిగిన చెంగు అడ్డం పెట్టుకుని "మీ తప్పూ లేదు! పిల్ల తప్పూ లేదు!!..." అని ఆపై మాట్లాడలేక కన్నీళ్ళు వత్తుకుంది పాటేశ్వరీదేవి.

"... నాదే తప్పు అంతా!" అని రాణి చిన్న కూతుర్ని ఎత్తుకుని అక్కడ నుండి గుహలోనికి వెళ్ళిపోయింది.
"తప్పు మీదెవరిదీ కాదు! తప్పు నాదే దేవీ! నాదే! మీ కష్టాలన్నిటికీ కారకుణ్ణి నేనే! నేనే!!"

అప్రయత్నంగా రాణా అన్నాడు.
"నీవే నీవే నీవే!" అంతరాత్మ ఘోషించింది! ప్రతాపుని మనస్సు పరిపరివిధాల పోయింది. వజ్రపంజర కల్పమైన ప్రతాపుని వీరహృదయం ద్రవించి ప్రవహించింది.

కోటలు బీటలువారాయి.
రాజ్యం పూజ్యం అయింది!
ఆంతరంగికులు అంతం అయ్యారు.
శక్తి సన్నగిల్లింది. అయినా ఆవగింజయినా చింత కలగలేదు. పదేళ్ళనుండి విరామ మెరుగక పోరు సలుపుతూనే ఉన్నాడు. అవతల శత్రువు అసాధ్యుడు. అతని సైన్యం అనంతం! ఆసియా ఖండంలో అందరికంటే ధనికుడైన మహాచక్రవర్తి అక్బర్! అయినా తాను అధైర్యపడలేదు! బొందిలో ప్రాణం ఉన్నంతవరకు, శరీరంలో తుది రక్తపుబొట్టు నేలరాలేవరకు పోరు సలపడానికి స్థిరచిత్తుడై వున్నాడు.

కానీ,
కానీ, ఈ పసిదాని ఏడుపు విన్నంతనే, పుత్రిక రక్తం రవ్వంత కంటపడగానే, ఇల్లాలి కంఠం గద్గదమవగానే – తన పట్టు సడలింది!

# చరిత్రాత్మక సీరియల్

దాసదాసీజనులు సకలసపర్యలూ
చేస్తూవుండగా రాణివాసపు
సుఖాలలో తేలియాడ వలసిన
రాణి తన వలన కఠినశిలల
మధ్య ఒక బండరాయి వలె
పడివుండవలసిన ఖర్మపట్టింది.
వివిధ మధురపదార్థాలను
కోరి తినిపించుతూ వుంటే,
వద్దని మారాము చేయవలసిన
ముద్దులపట్టి నేడు ఒక
గడ్డిరొట్టె కోసం వెక్కిళ్ళుపెట్టి
ఏడవవలసి వచ్చింది! ఏదీ?
అంతఃపురమెక్కడ? హంసతూలికా
తల్పమెక్కడ? తూగుటుయ్యాల
లేవి? దుర్గమారణ్యాలమధ్య,
ముళ్ళపొదల్లో, కొండగుహల్లో
జంతువుల్లా నివసిస్తున్నారు తన
భార్యా, పిల్లలూ! ఆకలిదప్పులతో
అలసిసొలసి కొండబండలనే
శయ్యలుగా జేసుకొని
శయనిస్తున్నారు. పరమ దరిద్రులు
కూడా వుండటానికి ఒక గుడిసెను
ఏర్పరచు కుంటారు. శత్రుభీతి
చేత తాను వీళ్ళని రోజుకొకచోట
వుంచుతున్నాడు. గుహల్లో,
పొదల్లో తగరపు గనుల్లో...!
ఎండ కన్నెరుగని మహారాణి
పాటేశ్వరీదేవికి తన వలనే కదా ఈ
కష్టాలు!

తన తరువాత మేవాడు పీఠం
అధిష్ఠించవలసిన పుత్రుడు
అమరసింహుడు కనీసం
గంజినీళ్ళకుగూడా నోచుకోక
చిక్కిశల్యమైపోతున్నాడు.
ఈ పరిస్థితుల్లో తాను ఎవరికోసం
యుద్ధం చేయాలి? ఈ కడుపుకోత
తాను భరింపలేడు!

ఈ విధమైన వేదనతో రాణా
ప్రతాపుడు పట్టరాని దుఃఖావేశానికి
లోనయ్యాడు.
ఆయన మనోవీధిలో ఒక ఆలోచన
తళుక్కున మెరిసింది. వెంటనే తన
ఆలోచనను
ఆచరణలో పెట్టాడు.

"ఉదార స్వభావులని మహాఖ్యాతి
గాంచిన అక్బర్ సార్వభౌమా!
పది సంవత్సరముల నుండి
ఎడతెరపిలేక మీతో యుద్ధము
చేయుచున్న మాకు ఒకింత విశ్రాంతి
అవసరమై ఈ లేఖ వ్రాస్తున్నాము.
మీకు అంగీకారమైతే నిరంతర
యుద్ధానికి స్వస్తిచెప్పి ఆరు
నెలలు విశ్రాంతి తీసుకోవాలని
భావిస్తున్నాము. మా సంగతి మీకు
తెలుసు. మీరు ఉదారస్వభావులని
విన్నాము. ఈ విషయమై మీ మనసు
తెలుసు కోవాలనుకుంటున్నాము."
ఇట్లు
భారతమాత పాదరేణువు
ప్రతాపసింహుడు

అని ఒక భూర్జర పత్రంమీద లిఖించి
దానినొక ఆంతరంగికుడైన భిల్లునికి
ఇచ్చి, అక్బర్ చక్రవర్తికందించి
రమ్మని చెప్పి పంపాడు.

(ఇంకా ఉంది )

# అవిశ్రాంత స్వప్నం

మొదటి బహుమతి పొందిన కవిత

వీరేశ్వర రావు మూల ,

జీవితమొక అవిశ్రాంత స్వప్నం
అంతఃకరణంలో అంతర్యుద్ధం
మరణమొక మార్మికమజిలీ
మెలకువ లేని స్వప్నం!

సృజనకి, స్వప్నానికి సరిహద్దు దగ్గర
సతత హరిత స్వప్నాల్ని రాల్చుతున్నాను!

నా వెనుకే కలలన్నీ కూలుతున్న చప్పుడు
కలల భగ్నానికి ఎన్ని కుట్రలు జరిగినా
జీవితాన్ని ఛట్రంలో కుదించాలనుకుంటే
నా కలలన్నీ మనోసంద్రపు అలలు!
విరిగిన ప్రతీ కలా వేల కలల మణిహారం!
కలలవరం కలవరం కాకుండా కనురెప్పల కాపలా!

కల సృజనకి కళాహృదయం కావాలి
కసాయిగుండె దూరంగా జరగాలి
స్వప్నంతో శ్వాసిస్తున్న వాణ్ణి!
స్వప్న లిపి తో లిఖిస్తున్న వాణ్ణి

మీకోసం స్వప్నాల దారిని సుగమం
చేస్తున్నవాణ్ణి!
పగటి కలల ప్రస్తావన లేదు
జీవితమే ఒక అవిశ్రాంత స్వప్నం
పగలూ, రేయీ స్వప్నాన్ని చేరని పదాలు
స్వప్నమే జీవించాడనడానికి ఆనవాలు

# చేపమందు



హైదరాబాదు సంస్థానాన్ని పాలించిన నాలుగో నిజాం నాసిరుద్దౌలా కాలంలో పాతబస్తీ దూద్‌బౌలికి చెందిన బత్తిని వీరన్న గౌడ్ బేగంబజార్ ప్రాంతంలో కల్లు కాపౌండ్ నిర్వహించేవాడు. ఒక రోజు భారీగా వర్షం పడుతుండగా తడిచిన ఓ సాధువు అక్కడికి రావడం గమనించిన వీరన్న గౌడ్ అతన్ని ఇంటికి తీసుకెళ్లి సపర్యలు చేశాడు. సంతృప్తి చెందిన ఆ సాధువు తాను వెళ్లే సమయంలో ఆస్తమా వ్యాధిని నయం చేసే వనమూలికలను బత్తిని వీరన్న గౌడ్‌కు చెప్పాడు. నగరంలో లభించే వనమూలికలతో ప్రసాదం తయారు చేసి, ఏటా మృగశిర కార్తె ప్రవేశించిన తొలినాడే ఎలాంటి లాభాపేక్షలేకుండా రోగులకు ఉచితంగా పంపిణీ చేస్తే నీకు, నీ కుటుంబానికి మేలు జరుగుతుందని ఆ సాధువు వీరన్న గౌడ్‌కు తెలిపాడు. అప్పటి నుంచి వీరన్న గౌడ్ ప్రతి మృగశిర కార్తె ముందు రోజు నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నారు. ఇలా వీరన్న గౌడ్ తన ఇంటి వద్ద 1847లో చేప ప్రసాదం పంపిణీని ప్రారంభించాడు. తదనంతరం తన కుమారుడు బత్తిని శివరామ గౌడ్, అతని కుమారుడు బత్తిని శంకర్‌గౌడ్ ఈ ప్రసాదాన్ని ఏటా వేస్తూనే

ఉన్నారు. ప్రస్తుతం శంకర్‌గౌడ్, సత్యమ్మ దంపతులకు కలిగిన ఐదుగురు కుమారుల్లో బత్తిని హరినాథ్ గౌడ్, బత్తిని ఉమామహేశ్వర్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు కలిసి చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నారు.

దాదాపు 169 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ చేపమందు ఇప్పుడు భాగ్యనగరం సొంతం. చేపమందుకు కోసం వచ్చే సంఖ్యను చూసి ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేస్తోంది. బత్తిని సోదరులు ఇచ్చే ప్రసాదం మూడు రకాలుగా ఉంటుంది. శాకాహారులకు బెల్లంతో తయారు చేసిన ప్రసాదం, మాంసాహారులకు చేప ప్రసాదం, పథ్యం చేసే వారికి మూడో రకంగా ప్రసాదాన్ని పంచనున్నట్లు బత్తిని కుంటుంబీకులు చెబుతున్నారు. యేటా నాలుగు లక్షలకు పైగా వ్యాధిగ్రస్తులు వస్తారని, అందుకు కావలసిన ప్రసాదాన్ని తయారు చేశామని వారు తెలిపారు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా మందు వేస్తామని, అయితే చేపలు మాత్రం బాధితులే తెచ్చుకోవాలని సూచిస్తున్నారు. కాగా, చేప మందులో రెండు అంగుళాలు ఉన్న కొరమీనూ మాత్రమే తెచ్చుకోవాలని నిర్వాహకులు చెబుతున్నారు. వీటి అమ్మకం కోసం ప్రత్యేక స్టాళ్లు వుంటాయి. మృగశిర నుంచి వాతావరణంలో అనేక మార్పులు వస్తాయి. గాలిలో తేమ శాతం పెరిగి ఆస్తమా వ్యాధిగ్రస్తులపై ప్రభావం చూపుతుంది. అందువల్లే మృగశిర రోజే ఆస్తామా బాదితులకు ఈ మందును పంపిణీ చేస్తారు. అలాగే మృగశిరలో చాలా మంది చేపలను తినడం అనవాయితీగా వస్తుంది. ఈ రోజు చేపలను భుజించడం వల్ల ఆరోగ్యానికి మంచిదనే నమ్మకం ఉంది. అందుకే సంవత్సరంలో ఈ ఒక్క రోజైనా చేపలను తినాలని భావిస్తారు.

ఈ చేపప్రసాదంలో ఆయుర్వేదంతో పాటు పాల పిండి, ఇంగువా, బెల్లం, పసుపు లాంటి సహజసిద్ధమైన వనమూలికలు వాడుతారు. ఇందులో వాడే ప్రసాదంలో మంచినీరు కూడా బావినీరే కావడం విశేషం. అయితే ఈ శాస్త్రీయతకు హిందు ధర్మాన్ని జత చేస్తూ బత్తిని సోదరులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. భగవంతుని పూజ తరువాత ప్రసాదాన్ని తయారు చేస్తారు. 24 గంటల ముందునుంచి ప్రసాదాన్ని తయారు చేస్తారు. ఈ చేప ప్రసాదం పంపిణీ కోసం కొర్రమీను చేప పిల్లల్ని వినియోగిస్తారు, జీవించి వున్నా చేప పిల్ల నోట్లో బత్తిని సోదరులు చేసిన మిశ్రమం చిన్న ముద్దను వుంచి ఉబ్బసం రోగుల చేత మింగిస్తారు. ఈ చేప ప్రసాదంపై అనేక వివాదాలు ఉన్నాయి. జన విజ్ఞాన వేదిక లాంటి కొన్ని సంస్థలు చేప ప్రసాదాన్ని ప్రతి ఏటా వ్యతిరేకిస్తూ వస్తున్నాయి. దీంతో ప్రతి సంవత్సరం చేపమందుపై చివరి వరకు కూడా ఓ స్పష్టత రానటువంటి సందర్భాలు ఉన్నాయి. గతంలో జరిగిన సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వాలు నిర్వహించేందుకు ముందుకు రాలేదు. చివరి వరకు ఇలాంటి పరిస్థితే ఉండడంతో తొక్కిసలాటలు జరిగి పలువురు మృతిచెందారు. అయినా చేపప్రసాదం మాత్రం ఆగలేదు. ఈ మందులో ఏటువంటి శాస్త్రీయ ఆధారాలు లేక పోవటంతో కోర్టు సూచన మేరకు దీనిని చేపప్రసాదంగా వ్యవహరిస్తున్నారు. చేప ప్రసాదం శాస్త్రీయత పై అనేక వివాదాలు ఉన్నాయి. అయినా చేప ప్రసాదానికి మాత్రం ఆదరణ తగ్గటం లేదు. దీనికి అసలు శాస్త్రీయత లేదని చెబుతున్న జన విజ్ఞాన వేదిక గతంలో అనేకసార్లు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ప్రతి యేటా మృగశిర కార్తె రోజున పంపిణీ చేసే చేప ప్రసాదంపై సిటీ సివిల్ కోర్టు 2012 లో తీర్పును వెలువరించింది. బత్తిన సోదరులు కూడా వారు పంపిణీ చేసే మిశ్రమాన్ని చేప ప్రసాదం అని వ్యవహరించటానికి అంగీకరించారు

★★★

సీరియల్




# గర్భ శ్లోకం

ఈదర శ్రీనివాస రెడ్డి

'ఏంటి వేణు నేను విన్నది నిజమేనా? పెళ్లి చేసుకున్నావట? 'సుస్మితకు కనపడటం కుడా మానేసావట ? నిజమేనా.?..''"అనుమానంగా అడిగింది ఉష

వేణు  ఏమి మాట్లా డకుండా మౌనంగా వుండి పోయాడు

"అడిగేది నిన్నే ఏమిటి మాట్లాడవు?"

'ఏం మాట్లాడాలి, మీరందరు కలసి సుస్మితను తాగుడికి బానిసను చేసి, మీ చెప్పు చేతల్లో పెట్టుకుని, ఇప్పుడు మరో నాటకానికి తెరతీశారు. నన్ను కూడా మీ చేతుల్లో పెట్టుకుని మీరు ఆడిందల్లా ఆడించటానికి "ఆవేశంగా అంటు వుండగా ఉష మధ్యలో అడ్డుపడింది.

"ఏమిటి వేణు నువ్వు మాట్లాడుతోంది. నేనేమిటి, సుస్మితను మోసం చెయ్యటం ఏమిటి?

# గర్భ శ్లోకం



**జరిగిన కథ**

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రీలోపెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీరా వాహిని స్టూడియో కి వివేక్ వెళ్లేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు . డి.సి. పి తన బృందం తో అక్కడి కెళ్ళి దర్యాప్తు చేస్తే అనిల్ ని చంపింది కుడా ఒక ఆడదే అని తెలుస్తుంది.ఉష మీద అనుమానం తో ఆమె ఫోటో తో పోల్చి చూస్తాడు వివేక్ .సుస్మిత వేణు అవుట్ డోర్ షూటింగ్ కి వెళతారు .వాళ్ళతో పాటు రౌడి శంకర్ కుడా వాళ్ళను అనుసరిస్తాడు .సుస్మిత వేణు గుడిలో ఎవ్వరికి తెలియకుండ పెళ్లి చేసుకుంటారు . సరగోసి ద్వారా బిడ్డని కనాలని నిర్ణయించుకుంటారు. సుస్మిత వేణు దగ్గరవుతున్నాడని అతనికి వేరే పెళ్లి చెయ్యాలని ఆలోచిస్తాడు అనిల్ . **ఇక చదవండి**

"ఆపు నీ నాటకాలు, నీ నటన , ఇదంతా నిజం అభిమానం అనుకుని సుస్మిత నిన్ను తన సొంత అక్కలా భావించింది. కాని నువ్వు చేసింది ఏమిటి .. '

" నేనేమి చేసాను ..."

'ఏం చేసావా నాదగ్గర, అన్ని ఆధారాలు వున్నాయి. నీ వెనకాల ఎవరువు ఉన్నారో మీరందరు కలిసి సుష్మిత ఆస్తిని ఏ విధంగా కొట్టేయాలనుకుంటున్నారో అంతా నాకు తెలుసు "

'ఆమాటలకు ఒక్క క్షణంఉష ఉలిక్కిపడింది. తమ గురించి వేణు కెలా తెలిసింది. నిజంగా ఆధారలు సంపాదించాడా లేక ఏదో ఒక రాయి వినురుతున్నాడా..." అణి తనలో తను. అనుకుంటూ మౌనంగా వుండి పోయింది.

' మీరు డబ్బుకోసం ఇంత దిగజారు తారు అనుకోలేదు.. రెండో పెళ్ళి పేరుతో నన్ను కూడా మీ చేతుల్లో పెట్టుకుని అడి ద్దాము అనుకున్నారు.

"వేణు నువ్వు పారబడుతున్నావు,నువ్వు సుఖంగా వుండాలనే ఆలోచన తప్ప వేరే ఏ ఉద్దేశం లదు "

"అలా అయితే అడ్డమైన వాళ్ళను నాకు ఇచ్చి పెళ్లి చేయ్యాలని ఎందుకు అనుకొంటావు.

"అడ్డమైన వాళ్ళు ఎవరు, నాకు తెలిసిన మంచి అమ్మాయిలనే నీకు పరిచయం. చేసాను. అయినా ఇప్పుడు మాత్రం ఏం. కోంప మునిగింది, నువ్వు మంచి అమ్మాయి నే "పెళ్ళి చేసుకుని

క్రైం సీరియల్

# గర్భ శ్లోకం

వుంటావులే,అదే చాలు ":" " ఇప్పుడు నీకు ఏమి చెప్పినా వినేతట్లు లేవు , మళ్ళీ వస్తాను.." అంటూ అక్కడి నుంచి నిష్క) మించింది ష

★★★

"వాడికి మనగురించి పూర్తిగా తెలిసి పోయింది..." అవతలి మనిషితో ఉష

"ఎలా తెలిసింది..."

"అదే అర్థం కావట్లా నేను అన్ని జాగర్తలు తీసుకున్నా"

" నువ్వు తీసుకున్నావు సరే, వాడికి పరిచయం చేసిన జూనిర్య ఆర్టిస్టులు చెప్పి వుండచ్చు కదా?'

"వాళ్ళ కసలు తెలిసే ఛాన్స్ లేదు మన గురించే. వాళ్ళకు కేవలం పెళ్ళి గురించి మాత్రమే చెప్పాను ..

'మరయితే ఎలా తెలిసింది. సుస్మితకు ఏమన్నా ఈ విషయం తెలుసా??

"ఆ ఛాన్స్ లేదు, దాన్ని పూర్తిగా మందుకు బానిసను చేసాను.."

" ఒకే అలా అయితే, కాని వాడి మీద ఓ కన్ను వేసి వుంచు.. అన్నట్లు నా దగ్గర డ్రగ్స్ వున్నాయి, వాటిని సుస్మితకు అలవాటు చెయ్యి. మన ప్లాన్ పూర్తి అయ్యేల్లోపు దానంతట. అదే ఆత్మహత్య చేసుకోవాలి....

'అదెలా సాధ్యం !!

"ఎందుకు సాధ్యం కాదు. జీవితం పట్ల దానికి విరక్తి పుట్టేటట్టు చెయ్యి, వేణు రెండో పెళ్ళి గురించి చెప్పు ఆవేశంతో అది ఏం చేస్తుందో దానికె అర్థం కాదు. ఇదంతా జరగాలి అంటే దానికి డ్రగ్స్ కలవాటు కావాలి'

'ఇదంతా చేసేటప్పటికి నాజుట్టు నెరిసి పోయేటట్టు వుంది..'"

''అంతగా నీరస పడకు. మరి కోట్లు, ఆస్తి కావలంటే ఈ మాత్రం రిస్కు తప్పనిసరి'"

ఏమి కొట్లో ఏమో? , ప్రతి సారి ఇలా ఆస పెట్టె నన్ను పిచ్చిదాన్ని చేస్తున్నావు . అయినా ఇవి లేక పోతే బతకలేమా ?"

"పిచ్చిదానా వచ్చే డబ్బు ఎవరన్నా వద్దనుకుంటారా కాస్త ఓపిక పట్టు "

★★★

"మాధవి గారు ...." అంటూ పలక రించాడు వేణు

తనని పలకరిస్తుంది ఎవరో అని వెనక తిరిగి చూసింది మాధవి ఎదురుగా ,వేణు

"మీరా ... ఏమిటి చెప్పండి "

"అదే.. ఆ రోజు... నాగురించి పూర్తిగా తెలుసుకోకుండా, రెండో పెళ్ళి అని వెళ్ళ పోయారు.".

"పూర్తిగా తెలుసుకున్న తరువాతే, కావాలనే ఈ పెళ్ళి ఇష్టం లేదని వెళ్ళి పోయానండి, అంతే కాని రెండోపెళ్ళి అని కాదు "

"అర్థంకాలేదు . "తెల్ల మొఖం వేస్తూ అన్నాడు వేణు

'మీ చుట్టు ఏదో పెద్ద కుట) జరుగుతంది! అదేదో నాకు తెలియదు కానీ మీకు మళ్లీ పెళ్ళి చెయ్యాలని చూస్తున్న ఉషా మేడం దీనికి కర్త, కర్మ, క్రియ" "

"అవునా?"

"అవునండి, లేకపోతే నాలాంటి బజారు దాన్ని మీరు పెళ్ళి చేయాలని చూస్తుందా ?

వేణుకి మాధవి చెపుతున్న మాటలు వింటుంటే కాళ్ళ కింద భూమి కదులుతున్నట్టు అనిపించింది.

" ఉష నా ఇదంతా చేస్తోంది..."

"అవునండి ,నాలుగు రోజులు పెళ్లి నాటకం అడమంటే డబ్బు కోసం ఒప్పుకున్నాను .కాని మిమ్మల్ని చుసిన తరువాత మీలాంటి మంచి వాళ్ళను మోసం చెయ్యబుద్ధి కాలేదు .ఏది ఏమైనా మీరు ఆవిడతో జాగ్రత్తగా ఉండనిద్.ఎదో పెద్ద ప్లాన్ లో ఉన్నారు "

" థాంక్స్ అంది, మీ మేలు మరిచి పోను " అంటూ అక్కడినుంచి నిష్క్రమించాడు వేణు

(ఇంకా ఉంది )

# సెలెబ్రిటి పోలీసు



ఛండీగఢ్ విమానాశ్రయంలో బాలీవుడ్ నటి, ఇటీవల ఎన్నికైన బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌ను కొట్టిన సీఎస్ఎస్ మహిళా కానిస్టేబుల్ కుల్వింందర్ కౌర్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతోంది. మూడేళ్ల కిందట సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన ఉద్యమాన్ని ఆమె కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. తన తల్లి కూడా రైతు ఉద్యమంలో పాల్గొందని చెప్పారు. రైతు ఉద్యమాన్ని కించపరుస్తూ అప్పట్లో కంగనా రనౌత్ వ్యాఖ్యలు చేయడంతోనే తాను కొట్టినట్లు సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కౌర్ వెల్లడించింది. ఈ ఘటనలో ఆమెను అధికారులు సస్పెండ్ చేసి.. ఆమెను అరెస్ట్ చేశారు. దీంతో కుల్వీందర్ కౌర్‌కు అన్యాయం జరగకూడదని.. రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆమె ఇప్పుడు సెలబ్రిటీ అయిపోయింది.

ఎంపీకి కొట్టినందుకు విధుల నుంచి సస్పెండ్ అయిన ఆమెకు పంజాబ్‌లో రైతులు మద్దతు ప్రకటించారు. తాజాగా, తమిళనాడుకు చెందిన పెరియార్ అభిమాన సంఘం.. ఆమెకు బంగారు ఉంగరం బహుమతిగా పంపాలని నిర్ణయించింది. కోయంబత్తూరులోని తంథై పెరియార్ ద్రావిడర్ కజగం (TPDK) 8 గ్రాముల బంగారు ఉంగరం కానుకగా పంపుతామని ప్రకటించింది. టీపీడీకే జనరల్ సెక్రెటరీ కొవాయ్ రామకృష్ణన్ మాట్లాడుతూ.. 'ఉద్యమం చేస్తోన్న రైతులను అవమానించిన కంగనా రనౌత్‌ను కొట్టినందుకు సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ కుల్వింందర్ సింగ్‌ను అభిమానిస్తూ 8 గ్రాముల బంగారం ఉంగరం బహుమతిగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. పేరియార్ బొమ్మ ఉన్న ఉంగరాన్ని సోమవారం పంపుతాం.. కొరియర్‌లో ఆమె ఇంటి చిరునామాకు పంపుతాం.. ఒకవేళ ఉంగరాన్ని కొరియర్‌లో పంపడం కుదరంటే.. మా ప్రతినిధి రైల్లో లేదా విమానంలో ఆమె ఊరుకు వెళ్తారు.. బంగారు ఉంగరంతో పాటు పెరియార్ పుస్తకాలను అందజేస్తారు' అని చెప్పారు. రైతులకు మద్దతుగా నిలిచిన కుల్వింందర్ ధైర్యవంతురాలని ఆయన కొనియాడారు.

# పరాన్న జీవులుగా నేటి యువత





డా. మణికంఠ M.D

జంతువులు కాని, పక్షులు కాని వయసురాగానే తమంతట తాము బతకటం నేర్చుకుంటాయి. మనిషి కూడా అందుకు మినహాయింపేమి కాదు. ఎవ్వరూ శాశ్వతంగా తమ తల్లిదండ్రుల మీద ఆధార పడి బతకాలని అనుకోరు. కాని దురద్రుష్ట వశాత్తూ నేటి యువతలో ఎక్కువ మంది తల్లిదండ్రుల మీదే ఆధారపడి, ఏ పని చేయకుండా బ్రతికే వాళ్ళు ఎక్కువ అవుతున్నారు.

15 సంవత్స రాలు వచ్చాయంటే, ఓటు హక్కు వస్తుంది అంటే నిన్ను ఈ దేశం పౌరుడిగా గుర్తించింది. దీని అర్ధం నీవాళ్ళ మీద నీవు నిలబడి నవ్వు బతకటమే కాక, నలుగురికి సహాయపడతావని. అమెరికాలో ఒకవ్యక్తికి 15 సం॥లు వచ్చాయి అంటే, తల్లిదండ)లకు అతన్ని ఇక పెంచి పోషించాల్సిన బాద్యతల నుండి విముక్తి లభించినట్లే. ఒక సారి కళాశాలలో అడుగు పెడితే, వారి ఖర్చులకు డబ్బు వారే సంపాదించు కావాలి.



# నాలుగో కోతి





చదువుకుంటు , పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ వారి అవసరాలకు వాళ్ళే సంపాదించు కోవటం విదేశాలలో చూస్తుంటాము. కాని మన దేశంలో ఉద్యోగం వచ్చేంత వరకు తల్లి దండ్రులే పోషించాల్సిన దుస్థితి ఏర్పడింది. వృద్ధులైన తల్లి దండ్రులను పోషిస్తూ, ఇటు ఎదిగి వచ్చిన పిల్లలను కూడా పోషించటం వల్ల మధ్యతరగతి వర్గం చితికి పోతున్నారన్నది వాస్తవం సంపాదించే వాడు ఒక్కడు ఆధారపడే వాళ్లు పదుగురు , అందుకే ఆర్థిక భారం .అదే ఎదిగి వచ్చిన పిల్లలు తమ కాళ్ళ మీద తాము నిలబడటం నేర్చుకుంటే , కొంతైనా భారం తగ్గుతుందని గుర్తుంచుకోవాలి. ఒకప్పుడు అమెరికా వంటి దేశాలకు ఉన్నత చదువుకై వెళ్లే యువత అక్కడ అన్ని చిన్న ఉద్యాగాలు చేసుకుంటు తమఖర్చులకు తామే సంపాదించుకుంటు చదువుకునే వాళ్ళు .ఎందుకంటే అక్కడి యువతకు వారి తల్లిదండ్రుల నుండి ఎటువంటి సహాయం లేక పోవటంతో వాళ్ళు వాళ్ళకాళ్ళ మీద వాళ్ళే నిలబడటం చూసి మన యువత అదే దారిలో నడిచేది. కాని ఇప్పుడు అక్కడ కూడా తల్లిదండ్రుల మీద ఆధారపడే యువత ఎక్కువ అవుతోంది. 30సం||లు వచ్చినా ఇంకా తల్లి దండ్రుల మీద ఆధారపడే యువత అక్కడ ఎక్కువగా కనబడుతోంది . దక్షిణ కొరియాలో సైతం అమెరికాలోలా చాల మంది యువాత తల్లి దండ్రల మీద ఆధారపడుతోంది అంటే ఆశ్చర్యం కలుగక మానదు. సుమారు 6.5 లక్షల మంది 30నుండి 49 సంల మధ్య నున్న యువత ఇంకా తల్లి దండ్రుల మీదే ఆధారపడి బతుకుతున్నారు. 20% మంది త ల్లి దండ్రులు ఇందువల్ల ఆర్థిక భారంతో కృంగిపోతున్నారు.

కంగారు జాతిలో పిల్లల్ని ఎక్కువ కాలం మోసే కంగారులను చూస్తుంటాము. అటువంటి కంగారు తల్లి దండ్రులు మన దేశం లో ఎక్కువ ఆవుతున్నారు. దీనికి కొంత కారణం మన సంస్కృతిలో భాగమైన కుటుంబ వ్యవస్థ, కుటుంబ సభ్యుల మధ్య నెలకొన్న బంధాలు, అనుబంధాలూ. ఎదిగి వచ్చి, ఎందుకు పనికి రాని బిడ్డలను నెత్తి మీద మోస్తూ అప్పుల పాలవుతున్న వాళ్ళు అనేక మంది ఉన్నారు . కొంతమంది తల్లిదండ్రులు సైతం వయసు మీదపడి, సంపాదించ లేక బిడ్డలకు భారం అవుతున్నారు. కనీసం పెళ్ళి చేస్తేనన్నా బాధ్యతలు తెలిసివస్తాయని లక్షలకు లక్షలు ఖర్చు పెట్టి పెళ్ళిళ్ళు చేసినా వీరి ధోరణి మార్పు రావటం లేదు. పైపెచ్చు కొడుకుతో పాటు కోడలిని కూడా పోషించాల్సి వస్తోందని కొంత మంది తల్లిదండులు వాపోతున్నారు.

ఒకప్పుడు 1970 వ దశకములో చదువు లేకుండా, ఏ ఉద్యోగం లేకుండా బలాదూరుగా తిరుగుతూ తల్లిదండ్రుల మీద ఆధారపడి బతికే వాళ్ల సంఖ్య ఎక్కువగా వుండేది. లండన్, జపాన్ వంటి దేశాల్లో సైతం వీరి సంఖ్య ఎక్కువగా వుండేది. వీళ్ళను' ఫీటర్' అని పిలిచే వాళ్ళు. ఎప్పుడు అయితే కంప్యూటర్ సెన్స వల్ల సాఫ్ట్వేర్ ఉద్యోగాలు పెరిగాయోవీరి సంఖ్య తగ్గుతూ వచ్చింది. కాని మళ్ళీ ఇప్పుడు వారి సంఖ్యపెరుగుతోంది. దీనికి కారణం ఉన్నత చదువులు చదువుతున్న వారి సంఖ్యా పెరిగినంతగా ఉద్యోగాలు పెరగక పోవటం, చదివిన చదవులు బతకటం ఎలాగో నేర్పక పోవటం ,విలాస వంతమైన జీవనానికి

## నాలుగో కోతి

అలవాటపడటం, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగటం వంటి వి కోన్ని.

మనం చిన్నతనంలో ఉన్నప్పుడు మనకోసం మన భవిష్యత్తు కోసం రెక్కలు లు ముక్కలు చేసుకునే వారు మన తల్లి దండ్రులు. 30 ఏళ్ళు దాటినా వాళ్ల రెక్కలమీది ఆధారపడాలి అనుకోవటం అన్యాయం . మీతో పాటు, మీ అమ్మమ్మలను, తాతలను కూడా ఆ రెక్కలే పోషించాలి. అసలు ఒక మనిషి బతకటమే కష్టంగా మారిన ఈ రోజుల్లో, ఇంత మందిని పోషించాలి అంటే సాధ్యపడే విష యం కాదు. అందుకె యువత యహమ కాళ్ళ మీద తాము నిలబడటం నేర్చుకోవాలి.– చదువుకు, ఉద్యోగానికి సంబంధం ఏమాత్రం లేను. చదువుకన్నా నైపుణ్యాలు ముఖ్యం – చేతిలో నైపుణ్యం వుంటే ఇంట్లో వాళ్ళ మీద ఆధారపడకుండా ఏదో విధంగా బతకీయ వచ్చు.

చిన్నదైనా పెద్దదైనా సిగ్గుపడకుండాఎదో ఒక పనిలో చేరి తమ కాళ్ళ మీద తాము నిలబడాలి. మహామహుల పిల్లలు విదేశాల్లో చదువుకోవటానికి వెళ్ళి, పెట్రోలు బంకులు, రెస్టారెంట్లు వంటి వాటిల్లో చిన్న చిన్న ఉద్యోగాలు చేసినవాళ్ళే "శ్రమ విలువ తెలిసిన వాళ్ళు తాము కష్ట పడి సంపాదించిన డబ్బులతో బతకాలని కోరుకుంటారు. కాని పరాన్న జీవులుగా బతికే వాళ్ళే వయసు మీద పడుతున్నా ,పదికి పరకకి తల్లి దండ్రుల దగ్గర చెయ్యి చాస్తూవుంటారు.

నేటి అంతర్జాల యుగం లో సామాజిక మాధ్యమాలు, చలన చిత్రాల వల్ల చెడు అలవాట్లకు మరిగి వాటికి బానిసై తమ శ్రమ విలువను గుర్తించ లేక పోతున్నారు, ఇటు వంటి వాళ్ళ మధ్యతరగతి కుటుంబాల్లోనే ఎక్కువగా కనబడ తుంటారు . దేశంలో అంత కంతకూ పెరిగిపోతున్న నిరుద్యోగం కూడా దీనికి కారణమే. ప్రభుత్వాల యువత ఉపాధి కల్పనపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా వుంది. లేకపోత మనదేశానికి వరంగా భావిస్తున్న యువశక్తి శాపంగా మారి పరాన్నజీవుల సమాజంగా తయారవుతుంది అనటం లో ఏ సందేహం లేదు .

★★★

## మొదటి బహుమతి పొందిన కవిత
# ప్రజాస్వామ్య బావుటా ఎగరెయ్యి

మళ్ళ .కారుణ్య కుమార్



నిశ్శబ్దపు ఆకాశంలోకి అచేతనంగా చూస్తుంటావు
నిస్సహాయుడువై!

దినం దినం బ్రతుకు భారమైపోతోందని గుండెలు
బాదుకుంటూ రోదిస్తుంటావు!.

ఆ పతాకం రాపిడికి బొప్పి కట్టిన నీ భుజం
తెలిపడం లేదా గుణపాఠాన్ని?.

అక్కర వరకే నీ అవసరమని

నీ ఆయాసం తో తనకి పనిలేదని!.

నీకు నువ్వే సంకెళ్ళు వేసుకొని

ఎవరో నీ స్వేచ్ఛను హరించారని

దిక్కులు పెక్కటిల్లేలా అరుస్తావు!

ఈ రాజ్యం ఏమైపోతుందో? భవిష్యతు

భారమైపోతోందని బాధపడుతూ

మారాలి మారాలి మొత్తం మారాలని గొంతు
చించుకుంటావు.

ఎన్నికలు పండగ వచ్చింది అని ఎగిరి గెంతేస్తావు
నిజాన్ని మత్తులోకి నెట్టి!

నోటు మోజులో ఓటు చేజార్చుకుంటావు!

ప్రజాస్వామ్యాన్ని తాకట్టు పెట్టేసి మత్తు వదిలిన తర్వత నాలుక కరచుకుంటావు!..

మేలుకో ఓ ఓటరా!.. ప్రజాస్వామ్య బావుటా ఎగరెయ్యి గత కాలపు

కాళరాత్రుల కారు చీకట్లను నేటితో

కాలరాసి భావితరానికి బాటగా నిలబడు

## సెటైర్

నెట్టింటి రామాయణం

# "నెంబరు ప్లేట్లు నగ్న సత్యాలు"

**ఈ. సాయి అలేఖ్య**



ఈ మధ్య షాషల్ మీడియాలో కొన్ని మోటార్ సైకిళ్ళపై నెంబరు ప్లేట్లు వైరల్ గా మారాయి. దీనికి కారణము వాటిపై రాసి ఉన్న కొన్ని ఉటంకిమ్పులే(కోటేషన్లు).ఓ వర్గం వాళ్ళు “పిఠాపురం ఎమ్ .ఎల్ .ఏ’గారి తాలుకా అని రాసుకుంటే మరో వర్గం వాళ్ళు ‘పిఠాపురం డిప్యూటీ సి .ఎమ్ గారి తాలుకా అంటూ రాసుకుంటున్నారు. వీళ్ళ పుణ్యమా అని అవి తయారు చేసే వాళ్లకి మంచి గిరాకి ఏర్పడింది .రోజుకు సగటున వందకు పైగా సెంబరు ప్లేట్లు తయారు చేస్తున్నాయి ఒక్కొక్క్క పాపు ఉంటే పిచ్చి ఎంతగ ముదిరి పాయిందో అర్ధం చేసుకోవచ్చు. వీళ్ళను చూసి చిన్నగా రాష్ట్రం మొత్తం మీద ఈ పిచ్చి వైరస్ లా సోకుతోంది. అంతటితో ఊరుకోకుండా కొంత మంది నెంబరుప్లేట్ల మీద వాళ్ళ శత్రువులను తెగనాడుతూరాసిన కొటేషన్లు వైరల్ గా మారుతున్నాయి. ఇటువంటి ధోరణి ఒక్క మన దేశంలోనే చుస్తాము . నిజానికి నెంబరు ప్లేట్ల మీద ఇలా రాయటం చట్టరీత్యా నేరం.

సెటైర్

# నెట్టింటి రామాయణం







మన ప్రభుత్వ యంత్రాంగం ఉదాసినత ల్లే ఇటు వంటి పిచ్చిపనులు పెచ్చరిల్లుతున్నాయి. అలా చెయ్య టం తప్పు అని కనీసం వాళ్ళ నాయకులు కుడా చెప్పారు .

అయితే ఈ ధోరణి కొత్త దేమి కాదు చాలా కాలంగా కొనసాగుతున్నా ఇంతగా వైరల్ కాలేదు . దానికి కారణం ప్రస్తుతం కొనసాగుతున్న రాజాకీయ వాతావరణమే .ఇటువంటి రాతలు కేవలం మోటార్ సైకిళ్ళ మీదే కాదు,ఆటోలు , లారీలు ,కార్ల వెనకాల మనం చూడవచ్చు .ఒకోసారి ఆటోల వెనకాల కొటేషన్లు చదువుతుంటే నవ్వు రాక మానదు .మరి కొన్ని చదువుతుంటే జీవిత సత్యాలు మన కళ్ళ ముదు కదలాడు తుంటాయి. వీటి మీద కొంత మంది రిసర్చ్ కూడా చేస్తున్నారంటే అవి ఎంతగా ప్రాముఖ్యత సంతరించు కున్నాయో అర్థం చేసుకోవచ్చు.




'జీవితం హాయిగా వుండాలంటే EM I జోలికి ఏ అమ్మాయి జోలికి వెళ్ళకు .

'బడికి వెళితే 1 2 3 నా అటో ఎక్కితే 1 4 3 "

డబ్బు ఉంటేనే ప్రేమ ఎందుకంటే అమ్మయిలు కలలోకి రాకుమారులు తప్ప.రోజు కూలీలు రారు".

" నన్ను చూసి ఏడవకురా"

" మీ ఏడుపులే మాకు దీవెనలు "వంటివి వాటిలో కొన్ని

ఇటీవల ఒక అటో డ్రైవర్ తన అటో వెనకాల ,"సారి గర్ల్స్ ,మా ఆవిడా చాల స్ట్రిక్ట్ " అని రాయించిన కొటేషన్ చాల మందిని ఆకర్షించింది .మగ ప్రయాణికులు అటో డ్రైవర్ చాల తెలివికలవాడు అని పొగుడుతుంటే , ఆడవాళ్ళు మాత్రం వీడేదో తేడాగాడు అని చర్చించుకుంటున్నారు .మరో అటో డ్రైవర్ అటో వెనకాల " బంగారం నువ్వు నా కోసం నువ్వు గడపదాటి వస్తే ,నేను నీకోసం ఏడు సముద్రాలు దాటి వస్తా"అని రాసుకుంటే పోలీసులు తెగ పరషాన్అయిపోయారు .

బెంగుళూరును చెందిన వేణుగోపాల్ , వికాస్ అనే ఇద్దరు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు ఆటోల వెనకాల ఉండే కొటేషన్లు సేకరించి ఇంస్టాగ్రామ లో పోస్ట్ చెయ్యటం మొదలు

# సెటైర్






పెట్టారు వీళ్ళపేజికి చాలామంది ఫాలోయర్లుతయారయ్యారు .

"ఆటో అన్నం పెడుతుంది, భార్య పోరు పెడుతుంది "

"చేరవంక కాదు రోడ్డు వంక చూడు "

. " వీలైతే నాలుగు టిక్కెట్లు లేకపోతే ఒక కిరాయి "

వంటి వాటిలో కాస్త కవితత్మత కుడా కలిసి వుండటం కొస మెరుపు

"నా హృదయం లో లేదు చోటు. నా ఆటోలో ఉంది చోటు "

"IPL బెట్టింగ్ లో వస్తాయి డబ్బుల తేడావస్తే మిగిలేది అప్పులే "

, "ఈ ప్రపంచంలో నాకోసం ప్రాణం ఇచ్చే వాళ్ళు ఎవరన్నా ఉన్నారు అంటే అది కోడి , చేప ,గొర్రె " వంటివి కొన్ని

ఇక సినిమా పేర్లు, అభిమాన హీరోల ఛాయచిత్రాలతో కూడిన బొమ్మలు సరే సరి."

నిజానికి సెంబరు ప్లేట్ల మీద, అటోల వెనకాల ఎటువంటి రాతలు రాయ కూడదు .నిర్దిష్ట మైన సైజులో, రంగులో మాత్ర మే నెంబరు ప్లేట్లు వుండాలి. కాని చాలామంది వాహన దారులు వీటిని పాటించరు. విదేశాలలో మాత్రం తూచా తప్పకుండా పాటిస్తారు. లేక పోతే భారీ జరిమానాలు కట్ట వలసి వస్తుంది.

మన దేశంలో పోలిసువాళ్ళే నియమాలు పాటించరు, ఇక సామాన్యుల ఎందుకు పాటిస్తారు .అసలు ఈ జాడ్యానికి ప్రభుత్వమే కారణం అనిపిస్తుంది ఒకోసారి . ఎందుకంటే ఫాన్సీ నంబరల పేరుతో కొన్ని ప్రత్యేకమైన నంబర్లను (1,9,1111 ,1234...) వేలం వేసి పెద్ద మొత్తం లో డబ్బు రాబట్టుకుంటోంది .9999,786,...వంటివి ఎక్కువ రేటు పలుకుతాయి .అంతంత డబ్బు పోసి నంబర్లు కొన్న బడ బాబులు తమ నంబరు ప్లేట్లువిచిత్రంగా అలంకరించు కోవటం లో ఆశ్చర్యం ఏమి లేదు .

వీటి వల్ల ఎవరికీ నష్టం అని ఎవరన్నా వాదించవచ్చు .నష్టం ఎప్పుడు వస్తుందంటే ,ఏదన్న ప్రమాదం జరిగినప్పుడు ,ఎవరి నాన్న గుడ్డి వెళ్లి పోయినప్పుడు , ఎవరి ప్రాణం అన్న పోయినప్పుడు , బండి నంబరు కనపడక ప్రమాదం చేసిన వారిని గుర్తించటం కష్టం అవుతుంది .అదే విధంగా ఇప్పుడు , టోల్గేట్ల దగ్గర బండి నంబర్లను గుర్తించటం కష్టతరం అవుతుంది .

లోతుగా ఆలోచిస్తే యువతలో నిర్లక్ష్యం పెరిగి సమాజం పట్ల ఏ మాత్రం బాధ్యత లేకుండా ఎదుగుతారు .ఇటువంటి విషయాలు చిన్నతనం నుండే తల్లి దండ్రులు నేర్పాలి. విదేశాలలో ఈ విషయాలన్నీ పాఠ్యపుస్తకాల్లో ఉంటాయి .కాని మన దెస పుస్తకాల్లో జీవితానికి ఉపియోగపడే ఇటువంటి విషయాలు ఎక్కడ కనపడవు . ★★★★

ఒకే కార్టూన్ 3 నవ్వులు

# నవ్వండి ప్లీజ్ !

















# సుచీంద్రం



తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారికి కేవలం 13 కి.మీ. దూరంలో శుచీంద్రం అనే ఊరు కలదు. ఇక్కడ లింగరూపమైన శుచీంద్రుడు త్రిమూర్తి రూపంలో కొలువుదీరి ఉంటాడు. ఇక్కడి లింగం స్వయంభూ గా వెలసినది. లింగం అడుగున బ్రహ్మ, మధ్యన విష్ణువు, పైన శివుడు ఉంటారు. శుచీంద్రం దత్తాత్రేయ క్షేత్రం గా ప్రసిద్ధిచెందినది. శంకర భగవత్పాదులు ఈ క్షేత్రాన్ని సందర్శించినపుడు పరమశివుని తాండవ నృత్యాన్ని ప్రత్యక్షంగా చూశాడట. శివుడు ఆది శంకరుల వారికి "ప్రణవ మంత్రాన్ని" ఉపదేశించిన పవిత్ర స్థలం ఇది. ఇంద్రుడు అహల్య విషయంలో పొందిన శాపాన్ని పోగొట్టుకోవటానికి ఇక్కడి స్వామి వారిని పూజించాడట. కాగుతున్న నెయ్యిలో మునిగి శాపవిమోచనం పొందాడు. స్వామి దయ వల్ల ఒళ్లంతా వున్న కళ్ళు పోయి మళ్ళీ మామూలు రూపాన్ని ధరించాడని కథనం.



దేవేంద్రుడు శుచి అయిన ప్రదేశం కనుకే 'శుచీంద్రం' అని పేరొచ్చింది. నేరం చేసిన వారిని ఆలయానికి రప్పించి, పంచాయితీ పెట్టి, సలసల కాగుతున్న నేతిలో చేతులుంచి, బొబ్బలు రాక పోతే నిర్దోషి అని తేల్చటం మొన్నటివరకు ఆచారంగా ఉండేది.

దక్షిణ భారతంలో ఉన్నగొప్ప దేవాలయాలలో ఒకటి సుచింద్రంలో ఉన్న థనుమలయన్ దేవాలయం. ఎంతో దూరం నుండి ఈ ఆలయ ముఖద్వారాన్ని చూడవొచ్చు ఎందుకంటే ఈ దేవాలయ గోపురం 134 అడుగుల ఎత్తు ఉంటుంది. ఈ గోపురం హిందూ దేవుళ్ళ మరియు దేవతల బొమ్మలతో మరియు పురాణాలలో ఉన్న సంఘటనల చిత్రాలతో ఉన్నది. ఆలయ ప్రవేశద్వారం 24 అడుగులు ఎత్తుగా, వెడల్పైన, పొడవైన, చెక్కిన తలుపును కలిగి ఉన్నది.

శివుడు మరియు విష్ణువు దేవతలతో సహా 30 దేవుళ్ళకు ఈ దేవాలయం అంకితం చేయబడింది. గర్భగుడిలో ఒక పెద్ద శివలింగం ఉన్నది, దీనికి కుడి వైపున విష్ణువు విగ్రహం ఉన్నది. ముఖ మండపంలో ఒకే స్తంభం పై చెక్కిన పొడుగాటి వెదురు బొంగుల వంటి రాతి కర్రలలో నుంచి సంగీతం లోని సప్త స్వరాలు, వివిధ శ్రుతులతో వినిపించటం ఇక్కడి ప్రత్యేకత. ఒకే స్థంభం మీద ముందు పురుషాకృతి, వెనుక స్త్రీ రూపం వుండటం మరో వింత.

భారతదేశంలో శుచీంద్రంలో ఉన్న ధనుమలయన్ ఆలయం మూలవిరాట్టు రూపం మరెక్కడా మనకు కనిపించదు. ఒకే విగ్రహంలో శివుడు, విష్ణువు, బ్రహ్మ దేవుళ్లను మలిచిన తీరు మనకు అబ్బుర పరుస్తుంది. శుచీంద్రం దత్తాత్రేయ క్షేత్రంగా కూడా ప్రసిద్ధి చెందినది. ఆది శంకరాచార్యులు ఈ శుచీంద్ర పుణ్యక్షేత్రాన్ని సందర్శించినప్పుడు పరమశివుడి తాండవ నృత్యాన్ని ప్రత్యక్షంగా చూశాడని చెబుతారు. ఆ పరమేశ్వరుడు స్వయంగా ప్రణవ మంత్రాన్ని ఆది శంకరాచార్యులుకు ఈ శుచీంద్రం పుణ్యక్షేత్రంలోనే ఉపదేశించాడని పురాణ కథనం.

ఒక రోజు రాత్రి సూర్యోదయానికి ముందు గౌతముడు నివశిస్తున్న పర్ణశాల వద్దకు వెళ్లి కోడి రూపంలో కూత వేస్తాడు.

గౌతముడు తెల్లవారిందనుకొని దగ్గర్లోని నదికి స్నానం చేయడానికి వెలుతాడు. ఇదే సమయంలో ఇంద్రుడు అహల్య చెంతకు చేరుతాడు. వచ్చినవాడు తన భర్త అనుకొని అహల్య ఇంద్రుడి ఒడిలో సేదదీరుతూ ఉంటుంది. అయితే నదికి వెళ్లిన గౌతముడికి సూర్య భగవానుడు కనిపించడు. దీనితో తిరిగి తన పర్ణశాలకు తిరిగి వచ్చేస్తాడు. అయితే అక్కడ ఇంద్రుడు తన భార్య చెంత ఉండటం చూసి ఆగ్రహం చెందుతాడు. దీంతో కామంతో మహర్షి భార్య చెంతకు చేరిన ఇంద్రుడి ఒంటి పై మొత్తం 'యోని'లు మొలవాలని శపిస్తాడు. దీంతో ఇంద్రుడు అత్యంత అందవికారంగా



తయారవుతాడు. జరిగిన దానికి చింతించిన ఇంద్రుడు తనకు శాప విముక్తి కలిగించాలని త్రిమూర్తులను వేడుకొంటారు. వారి సూచన పై ఒకే రాతి పై త్రిమూర్తులను చెక్కి ఆ విగ్రహన్ని శుచీంద్రంలో ప్రతిష్టిస్తాడు. అటు పై ఆ విగ్రహం ముందు ఉన్న తీర్థంలో ప్రతి రోజూ స్నానం చేసి నిష్టతో ఆ విగ్రహానికి పూజలు చేస్తాడు. దీంతో అతని శరీరం పై యోని లన్నీ తొలిగిపోయి అతను శుచిగా మారి శాప విముక్తుడవుతాడు. అందువల్లే ఈ క్షేత్రానికి శుచీంద్రమని పేరు. మరో కథనం ప్రకారం త్రిమూర్తులను అత్రి భార్య అనసూయ పాతివ్రత్యాన్ని పరీక్షించాలని ములసి బ్రాహ్మణుల వేశంలో వారింటికి భిక్షకు వస్తారు. తమకు ఒక ఆచారం ఉందని చెప్పి దాని ప్రకారం నడుచుకొంటే భిక్ష స్వీకరిస్తానని చెబుతారు. ఇక ఈ దేవాలయంలోని అద్భుత శిల్పకళ మన మనసులను దోస్తుందని చెప్పడం అతిశయోక్తి కాదు. ఆలయంలోని అలంకార మండపం చాలా అందంగా ఉంటుంది. ఇందులో నాలుగు పెద్ద రాతి స్తంభాలు వాటికి అనుబంధ



స్తంభాలతో ఏక రాతి నిర్మితం ఈ అలంకార మంటపం. ఇక్కడ రెండు స్తంభాలకు ముప్పై మూడు చిన్న స్తంభాలు కలిసి ఉంటాయి. ఆలయం వెలుపల పద్దెనిమిది అడుగుల ఎత్తు రాతి హనుమంతుని విగ్రహం మనకు కనిపిస్తుంది. తమిళనాడులో ఇంత ఎత్తు హనుమంతుని విగ్రహం మరెక్కడా లేదని చెబుతారు. ఇక ఆలయ ప్రధాన గోపురం ఎత్తు 134 అడుగులు. తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన కన్యాకుమారికి కేవలం 11 కిలోమీటర్ల దూరంలో సుచీంద్రం పుణ్యక్షేత్రం ఉంటుంది. అదే విధంగా నాగర్ కోయిల్ నుంచి 7 కిలోమీటర్లు, తిరునల్వేలి నుంచి 105 కిలోమీటర్లు, త్రివేంద్రం నుంచి సుమారు 81 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేస్తే సుచీంద్రం చేరుకోవచ్చు.



# సోమీ బాగ్ సమాధి



సోమీ బాగ్ సమాధి అనేది రాజస్థాన్‌లోని మక్రానా నుండి పూర్తిగా తెల్లని పాలరాతితో తయారు చేయబడిన 193-అడుగుల పొడవైన నిర్మాణం, తాజ్ మహల్‌కు అదే మూలం. ఇది 52 బావుల పునాదిపై ఆధారపడి ఉంటుంది, ఇది స్థిరత్వం మరియు మన్నికను అందిస్తుంది. ఈ నిర్మాణం తాజ్ మహల్ కంటే ఎత్తుగా 31.4 అడుగుల బంగారు పూతతో కూడిన పినాకిల్‌తో కిరీటం చేయబడింది. సంక్లిష్టమైన మరియు ప్రత్యేకమైన నిర్మాణ సాంకేతికతలను హైలైట్ చేస్తూ, ఢిల్లీ నుండి తెప్పించిన క్రేన్‌ని ఉపయోగించి ఈ శిఖరాన్ని అమర్చారు. సోమీ బాగ్ సమాధి రాధాసోమి విశ్వాస స్థాపకుడు పరమ పురుష్ పూరన్ ధాని స్వామీజీ మహారాజ్‌కు అంకితం చేయబడింది.

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది అనుచరులను కలిగి ఉన్న ఈ ఆధ్యాత్మిక విభాగం, దైవంతో వ్యక్తిగత మరియు ప్రత్యక్ష సంబంధాన్ని నొక్కి చెబుతుంది. ఈ సమాధి ఆగ్రాలోని దయాల్‌బాగ్ ప్రాంతంలోని సోమీ బాగ్ కాలనీలో ఉంది, రాధాసోమి విశ్వాసం యొక్క అనుచరులు నివసించే సంఘం.అసలు సమద్, లేదా సమాధి, ఒక సాధారణ తెల్లని ఇసుకరాయి నిర్మాణం. 1904లో అలహాబాద్‌కు చెందిన ఒక ఆర్కిటెక్ట్ కొత్త సమాధిని రూపొందించారు. వస్తు కొరత మరియు కార్మికుల వలసలతో సహా వివిధ సవాళ్ల కారణంగా నిర్మాణం అడపాదడపా జరిగింది, అయితే కళాకారులు మరియు సంఘం యొక్క అంకితభావం చివరికి పూర్తి అయ్యేలా చేసింది.





సోమీ బాగ్ సమాధి నిర్మాణం కేవలం వాస్తుశిల్పం మాత్రమే కాదు, రాధాసోమి అనుచరుల భక్తికి నిదర్శనం. చాలా మంది కళాకారులు తమ జీవితమంతా ప్రాజెక్ట్ కోసం అంకితం చేశారు, తరతరాలుగా వచ్చిన వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. ఈ హస్తకళాకారులు, తరచుగా మూలాధార సాధనాలతో పని చేస్తారు మరియు తరువాత ఆధునిక యంత్రాలను ఉపుతారు, విశ్వాసం మరియు పట్టుదలకు చిహ్నంగా నిలిచే ఒక కళాఖండాన్ని సృష్టించారు. ఆగ్రా సందర్శకులు తరచుగా తాజ్ మహల్ మరియు సోమీ బాగ్ సమాధి మధ్య పోలికలు చూస్తారు. తాజ్ మహల్ ప్రేమకు చిహ్నం మరియు మొఘల్ శకం యొక్క నిర్మాణ అద్భుతం అయితే, సోమీ బాగ్ సమాధి ఆధ్యాత్మిక భక్తి మరియు సమాజ ప్రయత్నాన్ని సూచిస్తుంది. రెండు నిర్మాణాలు తెల్లని పాలరాయితో తయారు చేయబడ్డాయి మరియు క్లిష్టమైన హస్తకళను కలిగి ఉంటాయి, అయితే వాటి మూలాలు మరియు ఉద్దేశాలు గణనీయంగా భిన్నంగా ఉంటాయి.ఏది ఏమైనప్పటికీ, ఖచ్చితమైన చేతిపనులు మరియు సాంప్రదాయ హస్తకళలు సమాధి యొక్క సృష్టి గుండెలో ఉన్నాయి.

తాజ్ మహల్:

నిర్మించబడింది: 1632–1653

నిర్మించి నవారు: షాజహాన్ చక్రవర్తి

ఉద్దేశ్యం: షాజహాన్ భార్య ముంతాజ్ మహల్ కోసం సమాధి

మెటీరియల్స్: వైట్ పాలరాయి, సెమీ విలువైన రాళ్ళు

శైలి: మొఘల్ వాస్తుశిల్పం

ప్రాముఖ్యత: శాశ్వతమైన ప్రేమకు చిహ్నం మరియు UN-ESCO ప్రపంచ వారసత్వ ప్రదేశం

సోమీ బాగ్ సమాధి:

నిర్మాణం: 1904–2023

నిర్మించి నవారు: రాధాసోమి విశ్వాసం యొక్క అనుచరులు

ఉద్దేశ్యం: రాధాసోమి శాఖ స్థాపకుడు స్వామీజీ మహారాజ్ సమాధి

మెటీరియల్స్: వైట్ పాలరాయి, సెమీ విలువైన రాళ్ళు, బంగారు పూత

శైలి: ఓరియంటల్ భావనతో మిళితమైన నిర్మాణ శైలులు

ప్రాముఖ్యత: ఆధ్యాత్మిక భక్తి మరియు సమాజ ప్రయత్నానికి చిహ్నం.

★★★

# అమ్మకు అమ్మనై..!

ఎన్. లహరి



నన్నొక చిత్రంలా మలచిన
ఓ అపురూప చిత్తరువు నువ్వు
నవమాసాలూ నన్ను
నీ గర్భసంచిలోనే మోసి
పిండ రూపంలోనే రక్తమాంసాలతో
నా బతుక్కి
ఓ రూపాన్ని ఇచ్చిన
నిలువెత్తు ప్రతిరూపానివి
నా ప్రతిబింబానికి
అసలైన బింబం నువ్వే
నా సృష్టికి కర్తవి
ఆ బ్రహ్మకు ప్రతిసృష్టివి
నా ముద్దుమురిపాలకు
ఒక ఆటబొమ్మవై
అల్లరికి తొలి బాల్య నేస్తానివై

ఆకలికి గోరుముద్దవై
బతుక్కి దిక్సూచివై
అడుగులకు మడుగులొత్తుతూ
నేనే నువ్వుగా
నువ్వే నేనుగా
అనుక్షణం నాకు ప్రాణప్రదమైన
ఓ అమ్మా
ఎన్ని జన్మలైనా
నేనే నీకు అమ్మనై
మళ్లీ తిరిగి
పుట్టాలని ఉంది
నీ అంత
గొప్ప అమ్మను కావాలనుంది



## “ఆఖరిఆలోచనలు”

“నా గురించి తెలుసుకోవాలని సీతమ్మ గారు అడిగారు. నాగురించి చెప్పటానికి ఏముంది ఏకాకిని, జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు చవి చూసాను.కింద పడ్డ ప్రతి సారి పైకి లేస్తూనే ఉన్నా .అదే కదా జీవితం అంటే , అందులోనే కదా ఆనందం ఉంది ..

జీవితం ఎంత కఠినమైనదైనా, దానిని అలా కొనసాగించటంలోనే ఆసలైన ఆనందం దాగి వుంటుంది. ప్రకృతిని ,దైవాన్ని వాటి ఇంద్రజాలాన్ని చేయనివ్వాలి. దానిని అడ్డుకుంటే తీవ్రమైన మానసిక క్షోభ తప్ప మరొకటి లభించదు అలలు వస్తూ పోతూ వుంటాయి, ఏ శక్తి అయితే అలలను ముందుకు తోస్తుందో ఆదే శక్తి వెనుకకు లాగుతుంది. అదే శక్తి ఋుతువులను కాలాన్ని నడిపిస్తూవుంటుంది. కాలాన్ని మన చేతుల్లో బంధించాలి అనకోవటం వృధా ప్రయాస , మన శక్తి మొత్తం నిర్వీర్యమైపోతుంది.

# అంపశయ్య

గత కాలపు అనుభ వాల ప్రతిరూపమే మగం దైవానికి ప్రఖలో లాగి పోవట్లు పెరికి తనం కారు హైద వంకులు మాత్రమేతి పని చేయగలడు.

మనల్ని మనం నియంత్రించుకుంటే చాలు. అదే చాలా కష్టం .ఇక బయట ప్రపంచంలోనివి ఎలా నియంత్రించగలం . బాహ్య ప్రపంచం లోని వాటిని నియంత్రించటం మనకు తలకి మించిన భారమౌతుంది .ఒక వేళ అలా చేయగలిగితే అదే నిజమైన స్వేచ్ఛ . మనకన్నా గొప్పదైనా ఏదో శక్తి మనల్ని నడపిస్తోంది. దానికి మనం లొంగిపోయి దాని మీద ఆధారపడితే మనకు మనం బంధించుకున్న సంకెళ్ళను తెంచుకున్న వాళ్ళము అవుతాము.

నా కధఅంతా విన్న తరువాత ఏమనుకుందో ఏమో కాస్త ఎంగిలి పడ్డారు సీతమ్మ గారు. తన మృత్యువును తాను నియంత్రించాలని చూస్తోంది సీతమ్మ గారు .మృత్యువు సమీపిస్తోంది అంటే చాల మంది బాధతో అల్లాడిపోతుంటారు ,తన వాళ్ళను విదిచిపోతున్నానని . కాని మొదటి నుండి ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణం చెయ్యటం వల్ల సీతమ్మ గారికి మరణంపట్ల పెద్దగా బాధ లేకుండా పోయింది

రెండు రోజులు క్రితమే ఆవిడ వేళ్ళు వాచి వుండటం గమనించాను. ఆమెచేతికి వున్న పెళ్లి నాటి ఉంగరం బిగుతై పోయి రానంటోంది. దాన్ని బయటకు తీయటానికి చాలా కష్ట పడాల్సి వచ్చింది. ఉంగరం తీస్తున్నాప్పుడు సీతమ్మ గారి దంపతులిద్దరూ కన్నీళ్లు పెట్టారు. ఏభై సంవత్సరాల తమప్రేమ చిహ్నం తమని వీడి పోతున్నందుకు ఆ బాధ అని అక్కడి వాళ్ళందరికీ తెలుసు . ఆ నిమిషంలో నేను వాల్లకో పెద్ద రాక్షసిలా అగుపించి వుంటాను.

ఆ ఉంగరం తీస్తున్నప్పుడు వాళ్లకు ఎంత బాధ వేసింది ఇప్పుడు నా పరిస్థితి కుడా అదే .నాకు కుడా అంతే చాల బాధ వేసింది అప్రయత్నంగా కళ్ళలో నుండి నీళ్ళు రాలాయి. వాళ్ళిద్దరికీ ఆ నిమిషం ఏకాంతం అవసరం అని గ్రహించి అక్కడి నుంచి బయటపడ్డాను. ఒకరి చేతుల్లోకి ఇంకోకరి చేతలు తీసుకుని, ఒకరి కళ్లలో మరొకరు చూస్తూ అలాగే వుండి పోయారు వాళ్ళిద్దరూ. బహుశా అదే చివరి కలయిక

ఒక రోజు రాత్రి సీతమ్మగారు కోమాలోకి ఒరిగి పోయారు. మరునాటి ఉదయం ఆవిడ మంచం పక్కన కుటుంబ సభ్యులందరూ గుమిగూడి వుండటం గమినించాను. ఆవిడ భర్త ఆవిడ పక్కనే కుర్చుని తన చేతుల్లోకి ఆవిడా చేతిని తీసుకుని తదేకంగా చూస్తున్నారు. సీతమ్మ గారి శరీరం నిదానంగా చల్లబడటం మొదలయ్యింది. చిన్నగా ఆవిడ పాదాల దగ్గర కూర్చుని రెండు పాదాలు దుడ్డ సాగాను .

ఆవిడ పెదవులపై ఓ సన్నని చిరునవ్వు మెరవటం గమహించాను. ఆ నవ్వును నాతో పాటు అక్కడున్న వాళ్ళు అందరూ గమనించి ఆవిడ వంక చూడటం మొదలు పెట్టారు. నిదానంగా రెండు కళ్ళు తెరిచి ఓ రెప్ప వేసి మళ్లీ కళ్ళు మూసారు సీతమ్మ గారు. అదే చివరి చూపు అని అర్ధమయిన వాడిలా సీతమ్మ గారి భర్త నావంక చూసారు ఏమిటన్నట్టు

ఆవిడ వాడి పట్టుకు చూసాను. నా ఉచ్ఛ్వాస నిస్వాసాల మధ్య అది వినపడటం లేదు. ఆవిడ మరో రెండు రోజు బ్రతికితే బాగుండు అని ఆ దేవుడ్ని ప్రార్థించాను. కాని అప్పటికే ఆవిడ దేవుడిని చేరింది అణి అర్ధమయ్యింది . నా మౌనాన్ని అర్ధం చేసుకున్న ఆవిడ భర్త అక్కడ నుంచి కదిలాడు ఆఖరి ప్రయాణానికి ఏర్పాట్లు చెయ్యటానికి.

(ఇంకా ఉంది )

కథ

# అదృష్టవంతులు ..అంతే!

రెండవ బహుమతి

పొందిన కథ

అల్లు. సాయిరాం

రాత్రంతా కష్టపడి నైట్ డ్యూటీ చేస్తున్న చంద్రుడ్ని రిలీఫ్ చెయ్యడానికి, తెల్లవారుజాము ఐదు గంటలకి వచ్చేసి, పగలు షిఫ్ట్ డ్యూటీ ఛార్జ్ తీసుకుని, నిప్పులు చిమ్ముతున్న సూర్యుడి ధాటికి ఉదయాన ఏడున్నర గంటలకే, ఎండ తీవ్రత ముప్పై డిగ్రీలు దాటిపోయింది. బెంగుళూరు నుంచి వచ్చి, రాత్రి లేటుగా పడుకున్నాడని, సిద్ధార్థ్ ని యింట్లోవారు నిద్రలేపలేదు. పెట్టిన అలారం మ్రోగి మ్రోగి అలిసిపోయి ఆగిపోయింది. ఫోన్ మ్రోగుతుంది. నిద్రమత్తులో ఉన్న సిద్ధార్థ్ ఫోన్ లిఫ్ట్ చేసి, చెవి దగ్గర పెట్టుకొని

"హలో!" అని అన్నాడు.

"హలో! సిద్ధు! నేను మురళిని! బెంగుళూరు నుంచి బయలుదేరావా? యిప్పుడు ఎక్కడున్నావు?" అని అడిగాడు మురళి.

"ఇంటి దగ్గరే ఉన్నానురా!" అని సిద్ధార్థ్ చెప్తుంటే,

"ఇంటి దగ్గరా! ఎప్పుడొచ్చేశావురా! నిన్న నాకు చాలా సార్లు ఫోన్ చేసినట్టున్నావ్! ఇప్పుడు మిస్సిడ్ కాల్స్ మెసేజ్లు వచ్చాయి! కొంచెం బిజీగా ఉండి మొబైల్ చూసుకోలేదురా!" అని ఆశ్చర్యపోతూ అడిగాడు మురళి.

"వచ్చేసరికి రాత్రి రెండు అయ్యింది. బాగా అలిసిపోయిన్నానురా! యిప్పుడు ఏం చెప్పలేను!" అని అన్నాడు సిద్ధార్థ్. "సరే కానీ, యిప్పుడు టైం చూడు. పదిన్నర అవుతుంది. ఎండ మండిపోతుంది. నువ్వు నిద్ర లేచి రెడీ అవ్వు. నేను యింటికి వస్తాను. మాట్లాడుదాం!" అని ఫోన్ కట్ చేసి సిద్దార్థ్ యింటి వైపు బైక్ పోనిచ్చాడు మురళి .

టిఫిన్ చేసేసి, బ్యాగులో పేపర్లు చూసుకుంటున్న సిద్దార్థ్ యింటికి వచ్చిన మురళిని చూసి "రా రా!" అని అన్నాడు. "నువ్వు ఫోన్ చేసినప్పుడే నిద్ర లేచాను. ఏం బెంగుళూరు జర్నీ కానీ, జీవితంలో గుర్తుండిపోతుందిరా బాబు! ఆరోజు, అదే, సరిగ్గా మన కళ్యాణ్ పెళ్లికి రెండు రోజులు ముందు, అప్పుడెప్పుడో క్వాలిఫై అయ్యిన సాఫ్ట్వేర్ కంపెనీవారు సడెన్ గా కాల్ చేసి బెంగుళూరులో జాబ్ ఇంటర్వ్యూ అంటే బయలుదేరి వెళ్లాను. తీరా వెళ్లాక, ఇంటర్వ్యూలో ఎవేవో ప్రశ్నలు అడిగితే, నాకు తెలిసినదేదో నేను చెప్తే, మొత్తానికి కాదనలేక ఓకే చేశాడనుకో! అదొక హ్యాపీ! అసలైన ట్విస్ట్ ఏమిటంటే, అక్కడ నా పర్సు ఎవరో కొట్టేశారురా బాబు. మనీ, ఎటిఎం కార్డులు అన్ని అందులో పోయాయి. ఎవరికి చెప్పుకోవాలి నా బాధ! నాకు అక్కడ ఎవరు తెలియదు. తిరిగి వచ్చే జర్నీ టికెట్లకి కుడా డబ్బులు లేవు. తెలిసిన ఫ్రెండ్స్ అందరికి ఫోన్ చేశాను. కొందరు డబ్బుల్లేవని, కొందరు ఫోన్-పే పనిచేయట్లేదని, ఒక్కొక్కరు ఒక్కొక్కటి చెప్తున్నారు. కొందరైతే ఎన్నిసార్లు ఫోన్ చేసినా అసలు ఎత్తలేదు మీలాగా! నీకు, కళ్యాణ్ కి ఎన్నిసార్లు ఫోన్ చేశానో తెలుసా! నాకు తెలిసినది మీయిద్దరే కదరా! మీరు ఫోన్ ఎత్తి ఉంటే, నాకు ఏం బాధ ఉండకపోదును! నేను బెంగుళూరు నుంచి విశాఖపట్నం వరకు ట్రైన్ జనరల్ బోగీలో ఒంటి కాలు మీద తపస్సు చేసినట్లు నిలబడి వచ్చాను! కాళ్లు వాచిపోయాయిరా! నొప్పులు, నొప్పులు రా!" అని అంటూ వాచిపోయిన తన కాళ్ళు చూపిస్తున్నాడు సిద్ధార్థ్.

"మొన్న అమ్మకి క్యాన్సర్ ట్రీట్మెంట్లో భాగంగా కీమో థెరపీ చేయించడానికి విశాఖపట్నం కాన్సర్ హాస్పిటల్ కి వెళ్లాం. అక్కడ అమ్మకి కొంచెం సీరియస్ అయ్యింది. నాకు ఫోన్ పట్టించుకునేటంత టైం దొరకలేదు. స్విచాఫ్ అయిపోయింది. నిన్న రాత్రి విశాఖపట్నం నుంచి ఆరు గంటల ప్యాసింజర్లో మేం వచ్చేసరికి రాత్రి పది దాటిపోయింది. తెల్లవారి మొబైల్ స్విచాన్ చేస్తే, నీ మిస్సిడ్ కాల్స్ మెసేజ్లు వచ్చాయి. చూసి ఫోన్ చేశాను!" అని జరిగినదంతా చెప్పాడు మురళి.

సిద్ధార్థ్ కోపంగా "పోనీ, నువ్వు అంటే ఏదో అమ్మ గురించి హాస్పిటల్లో ఉండి, నీ బాధ నువ్వు పడుతున్నావు. ఫోన్ ఎత్తలేదనుకో! మన కొత్త పెళ్లికొడుకు కళ్యాణ్ అయితే మరీనూ! ఫోన్లు చేశాను. మెసేజ్లు చేశాను. వాట్సాప్ లో కాల్స్ చేశాను. అసలు రెస్పాన్స్ లేదు! పెళ్లి బిజీలో ఉన్నాడంటే, వాడి చేతిలో మొబైల్ కచ్చితంగా ఉండి ఉంటుంది కదా! అయినా, ఫోన్ ఎత్తలేదు. ఛ!! ఒకడు అన్నిసార్లు ఫోన్ చేస్తున్నాడంటే, ఎందుకు చేస్తున్నాడో, విషయం ఏమైయింటుందో అని తిరిగి కనీసం ఒక్కసారైనా ఫోన్ చెయ్యాలి కదా!" అని అన్నాడు.

"నువ్వు చెప్పినట్లు, ఒకడు అన్నిసార్లు ఫోన్ చేస్తుంటే, విషయం ఏమై ఉంటుందని కనుక్కోవడానికి ఒకసారి అయినా ఫోన్ ఎత్తాలి అన్నావు కదా. అదే విషయాన్ని యింకోలా ఆలోచించు. అన్నిసార్లు ఫోన్ చేస్తున్నా, ఒకడు ఫోన్ ఎత్తట్లేదంటే, వాడి ఫోన్ ఎత్తి మాట్లాడే పరిస్థితుల్లో ఉన్నాడా, లేదా లేక ఫోన్ ఎత్తడానికి మొబైల్ దగ్గర లేదా లేక యింకా వేరే ఏదైనా కారణాలేమైనా ఉండొచ్చు అనేది కూడా మనం ఆలోచించుకోవాలి కదా! ఖాళీగా ఉంటే, ఎవరైనా ఎందుకు ఫోన్ ఎత్తరు? అసలే వాడి బాధలో వాడు ఉంటే!" అని గట్టిగా అడిగాడు మురళి.

"నువ్వెక్కడివిరా బాబు! ఎవరిని ఏం అననివ్వవు! వాడికేంటిరా బాధ! చక్కగా మనకంటే ముందు పెళ్లి చేసుకున్నాడు! కొత్త పెళ్లికొడుకు! అత్తారింట్లో మర్యాదలు ఏమైనా తక్కువ అయ్యాయని

భాధపడుతున్నాడా!" అని పగలబడి నవ్వుతూ అన్నాడు సిద్ధార్థ్.

"అదేంటి రా తెలీదా నీకు! వాడి పెళ్ళి జరగలేదు!" అని మురళి చెప్తుంటే "జోకులు వెయ్యకురా మురళి! పెళ్లి జరగకపోవడమేంట్రా! అటువంటి విషయాల్లో జోకులు వెయ్యకూడదు. మనం కట్టిన పెళ్లి బ్యానర్లు, కటౌట్లు కట్టినట్టే ఉన్నాయి. వాట్సప్ లో మ్యారేజ్ ఫొటో స్టిల్స్ స్టేటస్ ల్లో చుశాను నేను. పెళ్లికి మనోళ్ళందరూ వచ్చుంటారు. నేనొక్కడినే మిస్ అయ్యానని అనుకుంటున్నాను!" అని నవ్వు ఆపుకుంటూ అన్నాడు సిద్ధార్థ్. "నువ్వు చూసింది. చెప్పింది నిజమే! మనం పెట్టిన బ్యానర్లు అలానే ఉన్నాయి. తీసిన ఫోటోలు అలాగే ఉన్నాయి. కానీ, దేవుడు మనతో ఆడుకోవడానికి డిసైడ్ అయితే, అన్ని వైపులా దారులు మూసేస్తాడు. దురదృష్టవశాత్తు, పెళ్లి ముందు రోజు కళ్యాణ్ వాళ్ళ నాన్నకి యాక్సిడెంట్ జరిగి అక్కడికక్కడే చనిపోయారు!" అని మురళి చెప్తుంటే సిద్ధార్థ్ షాక్ అయిపోయాడు. "నిజంగానే జరిగిందా! ఏంటి వెంకటరమణ మావయ్యకి యాక్సిడెంట్ జరిగిందా! ఎప్పుడు అల్లుడు, అల్లుడు అని పిలుస్తూ నవ్వుతూ మాట్లాడుతుంటారురా మావయ్య! పాపం రా! ఇటువంటి విషయాలైనా ఫోన్ చేసి చెప్పాలి కదరా. కనీసం ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తాలి కదరా!" అని భావోద్వేగంతో అన్నాడు సిద్ధార్థ్. "కళ్యాణ్ వాళ్ల రాజేష్ అన్నయ్య కరోనా టైంలో చనిపోయాడు. ఆ బాధ నుంచి యిప్పుడిప్పుడే కోలుకుంటున్నారంటే, మళ్లీ యిప్పుడు, వాళ్ల నాన్నకి యిలా జరిగిందంటే, తలుచుకుంటేనే మనకి యిలా ఉందంటే, యింకా వాడికేలా ఉంటుంది! యింక, వాడి బాధలో వాడుంటే చెప్పాలి, చెయ్యాలి అని అంటే ఎలా? ఇంట్లో జరగవలసిన శుభకార్యం జరగకపోగా, యింటికి ఎప్పటికీ తీర్చుకోలేని లోటు మిగిల్చిన అశుభకార్యం జరిగితే, ఎవరికి మాత్రం నోరంట మాటలు వస్తాయి! నీది, నాది కష్టమే! కాదనను, కానీ, వాడి పరిస్థితి యిప్పుడు నరకం! యిప్పుడు చెప్పు! ఎదుటివారు ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నారో తెలియకుండా, యిష్టానికి వారిని నింద చేసే ముందు, మన పరిస్థితి తెలియకుండా ఎదుటివారు మనల్ని అనవసరంగా తిడితే, మనకి ఎంత కోపం వస్తుందో, ఎదుటివారికి కూడా అలాగే ఉంటుందని, మనకు అర్థం అవ్వాలి! అప్పుడే ఏదైనా ఒక మాట అడేముందు, పని చేసేముందు ఆలోచిస్తాం!" అని ఘాటుగా చెప్పాడు మురళి. "తెలియక, ఏదో పొరపాటున అనేశానురా! నువ్వు యింకా ఏం చెప్పినా, మరి నా బుర్రకి ఎక్కవు. కానీ, అర్జంటుగా పదరా! కళ్యాణ్ యింటికి వెళ్ళాలి! అక్కడికి వెళ్ళకపోతే, నాకు బుర్ర పగిలిపోయేలా ఉంది!" అని గబగబా వచ్చి బైక్ తీశాడు సిద్ధార్థ్. యిద్దరు కలిసి బయలుదేరారు. ఆఘమేఘాలపై బైక్ పోనిచ్చాడు సిద్ధార్థ్.

కళ్యాణ్ యింటి దగ్గరికి మురళి, సిద్దార్థ్ చేరుకుని చుట్టూ చూస్తున్నారు. పచ్చని కొబ్బరి ఆకులతో వేసిన పెళ్లి పందిర్లు, మామిడి ఆకుల తోరణాలు, లైట్ సెట్టింగుల సామాన్లు, కూరగాయలు, పెళ్లి డెకరేషన్ల సామాన్లతో నిండిపోయి ఉంది. పెళ్లి చూడడానికి వచ్చినందరి ముఖాల్లో విషాద ఛాయలతో శోకసముద్రంలో మునిగిపోయిన్నారు. శుభకార్యానికని ఎక్కడెక్కడ నుంచో వచ్చిన చుట్టాలు, బంధువులు, సన్నిహితులు, వియ్యాలవారు, వారి బంధువులు, అందరూ యి విషాద ఘటనని చూసి, అక్కడే ఉండి, తలో పనిచేస్తూ, కుటుంబ సభ్యులని ఓదార్చుతున్నారు. ఆ వాతావరణం చూశాక యిద్దరికి ఏం చేయాలో తోచక, ఎదురుగా ఉన్న కళ్యాణ్ వాళ్ళ అమ్మ దగ్గరికి వెళ్ళి "అత్తయ్య!" అని పొడిబారిన గొంతు సవరించుకుంటూ అన్నాడు సిద్ధార్థ్. చీర కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ "వచ్చావా సిద్దు!" అని అంది పద్మ. "ఏంటి అత్తయ్య! యింత ఘోరం జరిగిపోయి, రెండు రోజులు అయిపోతుందంట. ఇప్పటికి కూడా నాకు విషయం తెలియలేదు. ఎవరు చెప్పలేదు!" అని బాధపడుతూ అన్నాడు. పద్మ దిగాలుగా "కళ్యాణ్ పెళ్లి, నీ జాబ్ ఇంటర్వ్యూ ఒకే రోజున ఉండడంవల్ల, నువ్వు కళ్యాణ్ పెళ్లి

కోసమని నీ ఇంటర్వ్యూకి వెళ్లనని మొండిపట్టు పట్టుకుని కూర్చుంటే, మీ మావయ్యే కదా నిన్ను ఒప్పించి, ఆరోజు నిన్ను ఇంటర్వ్యూకి పంపించారు. మావయ్యకి యిలా జరిగిందని విషయం నీకు తెలిస్తే, నీ ఇంటర్వ్యూకి యిబ్బంది అవుతుందని, మీ మావయ్య చివరిగా ఆశపడింది జరగదని, కళ్యాణ్ నీకు చెప్పొద్దన్నాడు!" అని చెప్తుంటే, సిద్ధార్థ్ కళ్లలో నీళ్లు తిరుగుతూ "మురళి! నువ్వు చెప్పింది నిజమేరా! ఎదుటివారి ఉద్దేశం తెలియకుండా, మనకి మనమే ఏదేదో ఊహించేసుకుని, అపార్థం చేసుకోవడమంత మూర్ఖత్వం యి ప్రపంచంలో యింకొకటి లేదు!" అని భావోద్వేగంతో అన్నాడు. "యిప్పుడు కళ్యాణ్ ఎక్కడున్నాడు?" అని మురళి అడిగితే, "నిన్నటి నుంచి ఏమీ తినలేదు. నా ఏడుపులో పడి, వాడిని నేను పట్టించుకోలేకపోయాను. ఆ గదిలో కూర్చుని ఫోటోలు చూస్తూనే ఉంటున్నాడు. ఎంత పిలిచినా బయటికి రావట్లేదంట! మీరు వెళ్లి, వాడితో ఎదైనా తినిపించండి!" అని ఏడుస్తూ అంది పద్మ. సరేనంటూ యిద్దరూ కళ్యాణ్ గది వైపు నడుస్తూ, జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు.

బాల్యంలో మొదలైన వారి స్నేహం, వారికి ముప్పై యేళ్ల వయసుతో పాటు ఎదుగుతున్న స్నేహంలో ఎప్పుడు యిటువంటి పరిస్థితి రాలేదు! గదిలో నేలపై కూర్చొని ఎదురుగా గోడపైనున్న వాళ్ళ నాన్న, అన్నయ్య ఫోటోలను బాధగా చూస్తున్నాడు కళ్యాణ్. ఇద్దరూ ఆ గది దగ్గరికి వెళ్లేసరికి, దుఃఖం అనే ఇంటి గోడలకి నవ్వు అని పెయింటింగ్స్ వేసినట్టు, కళ్యాణ్ మనసు మొత్తం భావోద్వేగాలతో నిండిపోయి ఉన్నా, వారిద్దరిని చూసి ముఖం మీదకి నవ్వు పూతలు పూయించి నవ్వినట్టుగా కనపడదామనుకుంటే, బాగా ఏడిచి తడి ఆరిపోయిన కళ్ళు సహకరించక, మరింత దాచుకున్న కన్నీళ్ళు వచ్చేశాయి. అది చూసి యిద్దరికి నోట మాట రాక, కళ్యాణ్ పక్కన వచ్చి హత్తుకుని ఓదారుస్తున్నారు. సిద్ధార్థ్ భావోద్వేగాన్ని ఆపుకోలేక కళ్యాణ్ ని పట్టుకుని గట్టిగా ఏడుస్తూ "సారీ రా కళ్యాణ్! ఘోరంరా యిది! నేను ఆ ఇంటర్వ్యూ వెళ్లక ముందురోజు నువ్వు, నేను, మావయ్య మాట్లాడుకున్న మాటలే నాకు యింకా గుర్తున్నాయి. చాలా రోజుల తర్వాత ఒక జాబ్ ఇంటర్వ్యూ కాల్ వచ్చిందని, కాకపోతే, నీ పెళ్లికి రెండు రోజుల ముందు బయలుదేరి వెళ్తే, నీ పెళ్లి మిస్ అయిపోతానని, నేను వెళ్ళనంటే, తర్వాత ట్రై చేసుకుందాంలే అని మనిద్దరం అనుకున్నాం! కానీ, మావయ్య, మా యింటి దగ్గర పరిస్థితికి, యి ఉద్యోగం చాలా అవసరమని, అన్ని టెస్టులు పాస్ అయ్యి, చివర్లో ఇంటర్వ్యూ దగ్గర ఎందుకు వదిలేస్తున్నావని, ఫ్రెండ్ పెళ్లికి రాకపోతే ఏం పర్వాలేదు, మరుసటి రోజుకి వచ్చేస్తావు కదా, ఏం యిబ్బంది లేదు, నువ్వు వెళ్లి వచ్చేయ్ అల్లుడు అని, నేను వెళ్ళనని ఎంత చెప్పినా, మావయ్య నన్ను ఒప్పించి పంపించేసి, తీరా, నేను తిరిగి వచ్చేసరికి ఆయనే వెళ్లిపోయారురా! ఆ చూపులే చివరి చూపులు అయ్యాయి! ఆ మాటలే గుర్తుండిపోయాయి! మావయ్య కోరుకున్నట్టుగానే, నాకు ఉద్యోగం వచ్చింది. డ్యూటీ చేసిన ప్రతిరోజూ నాకు మావయ్యే గుర్తొస్తాడురా!" అని అన్నాడు. మురళి లేచి "రేయ్ సిద్దు! మనం వాడ్ని ఓదార్చడానికి వచ్చి, మనమే ఏడిస్తే, వాడు ఏడవకుండా ఉంటాడా? కళ్యాణ్! ఏమైనా తిన్నావా?" అని అడిగితే, తిన్నానని కళ్యాణ్ తలవూపుతుంటే "ఎందుకురా అబద్ధాలు ఆడతావు. నువ్వు తినలేదని అమ్మ చెప్పింది. కొంచెం లేచి ముఖం కడుక్కో, వేడిగా అన్నం తిందువు గాని! అలా బయటికి వెళ్దాం!" అని యిద్దర్ని లేపాడు. కళ్యాణ్ ముఖం కడుక్కుని భోజనం చేశాడు. తర్వాత ముగ్గురు బయటికి వచ్చారు.

మురళి బయటికొస్తూ "అత్తయ్య! కళ్యాణ్ భోజనం చేశాడు. ఇక్కడ యిలా ఉంటే, ఎంతసేపైనా యిలానే ఉంటాం. అలా బయటకు తిరిగి వస్తే, మనసు కొంచెం తేలిక పడుతుంది! వెళ్లి వస్తాం అత్తయ్య!" అని అన్నాడు. పద్మ గొంతు సవరించుకుంటూ "జాగ్రత్త నాయనా! అసలే మా కుటుంబం మీద దేవుడి చూపు బాగోలేదు. ఎక్కువగా మొక్కినోళ్ళకే మొట్టికాయలు వేస్తాడన్నట్టు, మా దరిద్రానికి ఒక్కొక్కటిగా జరిపించుతున్నాడు. అప్పుడు, పెద్దోడ్ని కరోనా పొట్టన పెట్టుకుంది.

యిప్పుడు, శుభమా అని చిన్నోడి పెళ్లి చేద్దామనుకుంటే, వీళ్ల నాన్నని మా దగ్గర నుంచి లాగేసి, నా పసుపు, కుంకుమలు తుడిచేసి, మమ్మల్ని రోడ్డున పడేశాడు! జాగ్రత్తగా వెళ్లి రండి!" అని చీర కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ చెప్పింది. ఆ ముగ్గురికి తిరిగి ఏం చెప్పాలో తెలియక, మౌనంగా తల వూపి బయటికి వచ్చారు.

యింటి బయటికి వచ్చాక, పెళ్లి కటౌట్ బ్యానర్లు దగ్గర నిలబడి, ముగ్గురు యింటివైపు చూస్తూ "చక్కగా పెళ్లి జరిగి, నిండా చుట్టాలతో, బంధువులతో ఎంతో ఆనందంగా ఉండి, పెళ్లికూతురు తెచ్చే సారె సామాన్లు, స్వీట్లతో నిండిపోయి, వచ్చేవాళ్లు, వెళ్లేవాళ్లతో హడావిడిగా ఉండాల్సిన యిల్లు యిది! యిప్పుడు యిల్లంతా బోసిపోయి, అందరి ముఖాలు విషాదంలో మునిగిపోయి, పెళ్లికి అని తెచ్చిన సామాన్లు ఎక్కడవి అక్కడే చెల్లాచెదురుగా చూస్తున్నాయి! పెళ్లికూతురు వైపు వాళ్ళు యింకా విడిది యింట్లో ఉన్నట్టున్నారురా!" అని అన్నాడు సిద్దార్థ్. "ఉన్నార్రా! పెళ్లికూతురు ఉండకూడదు అని పెళ్లికూతురుని ముందు పంపించేశారు. పెళ్లికూతురు నాన్న, దగ్గర బంధువులు యింకా ఉన్నారు!" అని చెప్పాడు మురళి. యిద్దరూ మాట్లాడుతూ వస్తుంటే, మౌనంగా తల కిందకు దించుకుని ఆలోచించుకుంటూ నడుస్తున్నాడు కళ్యాణ్. "పాపం! వాళ్ల పరిస్థితి ఎలా ఉందో! మాములుగానే, జనాలు ఎవేవో ఊహించుకుంటారు. యింకా, యింత జరిగాక ఆ అమ్మాయి పైన బోలెడన్ని పుకార్లు రేపుతారు! పెళ్లి అయ్యి, యింట్లో అడుగు పెట్టకముందే మామయ్య ప్రాణాల్ని తీసేసిందని!" అని అన్నాడు సిద్దార్థ్. "అంత అవసరం ఏం లేదురా! మన కళ్యాణ్ ఆ అవకాశం ఎవరికి యివ్వలేదు! దురదృష్టవశాత్తు, యిప్పుడు యిలా జరిగింది. పురోహితులతో మాట్లాడి, మైలు వివరాలు కనుక్కుని, యింట్లో ఎప్పుడు శుభకార్యాలు జరగొచ్చో కనుక్కుని, అప్పుడు గుడిలో పెళ్లి చేసుకుంటామని కళ్యాణ్ పెళ్లికూతురు వైపు వాళ్ళకి చెప్పాడు కదరా!" అని అంటే కళ్యాణ్ అవునన్నట్టుగా తల వూపాడు. "ఇటువంటి పరిస్థితుల్లో కూడా, చాలా మంచి నిర్ణయం తీసుకున్నావురా కళ్యాణ్! కానీ, యిప్పుడు అలా మౌనంగా ఉండకురా! ఏదోకటి మాట్లాడు. నీ లోపల ఉన్నదంతా బయటికి చెప్పు. కొంచెమైనా నీ బాధ తగ్గుతుంది!" అని అన్నాడు సిద్దార్థ్.

"ఏం మాట్లాడాలిరా! ఏం మాట్లాడాలి! నాకింకా యిప్పటికీ మైండ్ బ్లాంక్ గానే ఉంది. మా యింట్లో వరుసపెట్టి ఏదో దాడి చేసినట్లు జరుగుతున్నాయిరా! మనం టెన్త్ క్లాస్ చదువుతున్నప్పుడు మా నాన్నమ్మ, బి.టెక్ చదువుతున్నప్పుడు మా తాతయ్య, జాబ్స్ కి ప్రిపేర్ అవుతున్నప్పుడు మా అన్నయ్య, జాబ్ లో సెటిల్ అయ్యి, పెళ్లి చేసుకుంటున్నప్పుడు మా నాన్న చనిపోయారురా! నా కోపాన్ని మా నాన్నమ్మ, నా భవిష్యత్తుని మా తాతయ్య, జీవితంపైన ఆశల్ని మా అన్నయ్య, నా సంతోషాన్ని మా నాన్న, యిలా ఒక్కొక్కరు నాలో ఒక్కొక్కటి తీసుకెళ్లిపోయారు! కోపం రావట్లేదు. ఆనందం కలగట్లేదు. ఆశలు, కోరికలు ఏం లేవు. గట్టిగా ఏడుపు కుడా రావట్లేదు! ఒక దశలో అన్ని చూసేశాక, జీవితంలో చూడడానికి యింకేమి మిగలదు. మనిషి జీవితమంటే యింతేనా అని జీవితం మీద విరక్తి కలుగుతుంది! ఈమధ్యన దేవుడు కుడా ఎవరిని సగం అటు, సగం యిటుగా ఉంచట్లేదు. మొత్తంగా ఒకేసారి తీసుకెళ్లిపోతున్నాడు. ఒకవేళ సగం సగంగా ఉంచితే, వాళ్లని ఎవరు చూసుకోవట్లేదనేమో! ఒక్కొక్కళ్ళు ఎంత పుణ్యాలు చేసుకుంటున్నారో మరి! ఒకసారి ఆలోచించండి. మనతో పాటు ఉన్న అందరూ పోతున్నారు. పాపాత్ములు పోతున్నారు! పుణ్యాత్ములు అయితే ముందే పోతున్నారు!! పేదోళ్లు పోతున్నారు! పెద్దోళ్ళు పోతున్నారు!! ధనవంతులు పోతున్నారు!! గుణవంతులు పోతున్నారు!! ధర్మాన్ని పాటించేవారు పోతున్నారు! అధర్మాన్ని పాటించేవారు పోతున్నారు!! రోడ్డు మీద యాక్సిడెంట్స్ గురించి అయితే చెప్పనక్కర్లేదు. డ్రైవింగ్లో ఎంత సీనియర్లు అయినా చిన్న చిన్న యాక్సిడెంట్లో పోతున్నారు! గొప్ప గొప్పోళ్ళే పోతున్నారు!! మరి, యింత మంది మధ్యన, యిన్ని అవాంతరాలు దాటి మనం

యింకా బతికేస్తున్నామంటే, మనం
ఏమైనా వీరులం, సూరులం అని
అనుకుంటున్నారా! మనం జస్ట్..
అదృష్టవంతులం..అంతే! మన
టర్న్ యింకా రాలేదు అంతే!
పోయినోళ్లంతా నరకం నుండి
స్వర్గానికి పోతున్నారు. మనలాంటి
అదృష్టవంతులంతా యి నరకంలో
తాత్కాలికమైన బంధాలలో
పడి ఎదురుచూస్తున్నారు!"
అని లోలోపల లావాలాగా
మరుగుతున్న బాధలో, కళ్యాణ్
లో ఎప్పుడూ చూడని, ఎప్పుడు
మాట్లాడని వైరాగ్యంతో కూడిన
కళ్యాణ్ మాట్లాడుతున్న ఒక్కో
మాట వినేసరికి, అసలు మేం
చూస్తున్నది మా ఫ్రెండునేనా
అనేటంతగా సిద్దార్థ్,
మురళిలు తెల్లబోయి చూస్తూ,
మౌనం ఆవహించి, కళ్యాణ్
మాటల అంతరార్థాలు అర్థం
చేసుకోవడానికి ప్రయత్నిస్తూ, తిరిగి
ముగ్గురు యింటికి వెనుదిరిగారు.

★★★

కథ

# జంటగా నాతి చరామి

కృష్ణమాచార్యులు

నల్లని మబ్బులు కమ్మటంతో, తాత్కాలికంగా సూర్యుడు కనుమరుగయ్యాడు. వాన వచ్చేసూచనలు స్పష్టంగా కనబడుతున్నాయి. సమయం వుదయం తొమ్మిది గంటలైంది. ఇప్పుడు బయలుదేరితే వాన పడక ముందే బేబీ కేర్ సెంటర్ చేరుకోవచ్చునని అనుకుంటూ శేఖర్, పాప తాలూకు వస్తువులు బుట్టలో సర్దసాగాడు. కానీ కొద్ది సేపటిలోనే, అతని అంచనా తప్పయింది. సన్నగా చిరుజల్లులు మొదలయ్యాయి. ఇంతలో ఎక్కడో పిడుగు పడ్డ శబ్దం. ఉయ్యాలలో నిద్రిస్తున్న పాప వులిక్కిపడింది. శేఖర్, ఒక్క వుదుటన ఉయ్యాల దగ్గరికి వెళ్ళి "బజ్జోమ్మా! భయం లేదు. నాన్న వున్నాడు" అని పాపను జోకొట్టాడు. అతని లాలనతో కుదుటబడ్డ పాప, మరలా నిద్రపోసాగింది. ప్రశాంతమైన పాప ముఖాన్ని చూసి శేఖర్ జాలి పడ్డాడు.

## సాహితి సామ్రాట్ కథలు

" ప్రణవి కడుపున కాకుండా మరెవ్వరి కడుపున పుట్టినా, అమ్మ ప్రేమను పొందే దానివి కదా! కడుపు తీపిలేని ఈ తల్లికి పుట్టావేమి, నా బంగరు తల్లి! ఇంక నీకు అమ్మయినా నాన్నయినా నేనే". అని నిట్టూర్చాడు. అంతలో ఫోన్ మ్రోగింది. అది శేఖర్ భార్య ప్రణవి నుంచి వచ్చిన వీడియో కాల్.

" ఇంకెందుకు చేస్తుంది డబ్బు కోసమే" అని అనుకుంటూ, నిర్వికారంగా "హలో" అన్నాడు. అతనూహించినట్లే ఆమె, "హలో! శేఖర్! ముప్పై వేలు వెంటనే జీపే చేయవా!" అని అడిగింది. మారుమాట్లాడకుండా, శేఖర్ డబ్బు పంపాడు.

"వివాహమొక వినోదమా? నాతి చరామి అన్న ప్రమాణం ఏక పక్షమా? అది నాకే గాని, తనకు వర్తించదా?! కపట ప్రేమ నటిస్తూ, అబద్ధాలతో కాపురం చేసే ప్రణవి, ఒక హిందూ స్త్రీయేనా " అని మనసులో మధన పడుతూ, శేఖర్ పాప నెత్తుకుని డే కేర్ సెంటరుకు బయలుదేరాడు. .

@@@

చిన్నతనంలోనే, తాను భయస్తుడినని శేఖర్ గ్రహించాడు. భయం వలన కలిగే ఆందోళనని యెదుర్కొనే క్రమంలో కలిగే ఒత్తిడి వల్ల ఆకలి, నిద్ర దూరమమవుతాయని అతను అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడు. అందుకే భయాన్ని, ఒత్తిడిని జయించడం కోసం, అతను అందరితో స్నేహంగా వుంటూ, గొడవలకు దూరంగా వుంటూ చదువు సాగించాడు. నలుగురిలో ఆధిక్యతకోసం తాపత్రయ పడడంగాని, ప్రేమ కోసం ఆడపిల్లల వెనుకపడడం గాని చేయకూడదని ఒట్టు పెట్టుకుని అలాగే వాటికి దూరంగా వున్నాడు. కాలక్రమేణా, తన సహజ లక్షణమైన భయాన్ని అంతం చేయలేకపోయినా, దాని ప్రతిస్పందనల ప్రతికూలతలు తగ్గించడంలో, అతను చాలావరకు కృతకృత్యుడయ్యాడు.

నేడు శేఖర్ ఒక విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడు. కార్పొరేట్ రంగంలో వుండే పోటీ వాతావరణం యిష్టపడని అతను, టీచింగుని తన బ్రతుకు తెరువుగా యెంచుకున్నాడు. విద్యార్థులకు సహాయకరంగా వుంటూ, బోధన చక్కగా చేస్తూ వారి అభిమానాన్ని, గౌరవాన్ని చూరగొన్నాడు. సీనియర్లను గౌరవిస్తూ, తోటివారితో స్నేహంగా వుంటూ, వుద్యోగ పరంగా యెటువంటి చిక్కులు లేకుండా చూసుకున్నాడు. అలా నిర్మలంగా సాగిపోతున్న అతని జీవితంలోనికి, పెళ్ళిరూపంలో ఒక అనుకోని ఆపద వచ్చిపడింది. అది అతడి మనసుని అల్లకల్లోలం చేయడమేగాక, భవిష్యత్తు పట్ల భయాన్ని రేకెత్తించింది

@@@

మనసులో చికాకులెన్ని వున్నా, ఒక అధ్యాపకుడు సంతోషంగా వుండే చోటు తరగతి గది. విరామం లేకుండా రెండు గంటల పాటు బోధన చేసి, హుషారుగా వచ్చి తన గదిలోకూర్చున్నాడు శేఖర్. కానీ ఆ హుషారు యెంతో సేపు నిలవలేదు. పొద్దుటి సంఘటన జ్ఞప్తికి వచ్చిఅతని మనసు వికలమైంది. ముఖాన్నిఅరచేతుల్లో పెట్టుకుని, బల్ల మీద తల ఆనించి, బాధను మర్చిపోయే ప్రయత్నం చేశాడు . " సర్" అంటూ అతని గదిలోకి రాబోయిన భారతి, అతడినలా చూసి ఒక్క అడుగు వెనక్కి వేసింది. ఏమైంది? గత ఒక వారంగా, ఈ మనిషి ముఖంలో విషాదం తాండవిస్తోంది. కారణం ఏమై వుంటుంది? సీనియర్ ప్రొఫెసర్ రంగనాథం గారి అనుంగు శిష్యుడు, తోటి అధ్యాపకులు యిష్టపడే స్నేహితుడు, విద్యార్థులని ప్రోత్సహించే గురువు, నేడిలా ఒంటరిగా బాధపడుతూంటే, ఆమె చూడలేకపోయింది.

ప్రొఫెసర్ రంగనాథం గారి దగ్గర పరిశోధక విద్యార్థినిగా చేరిన నాడే, భారతికి శేఖర్ పట్ల ఒక ఆత్మీయభావం కలిగింది. ఆ ఆత్మీయ భావం, తర్వాతి రోజుల్లో ప్రేమగా మారింది. అలా మారడానికి ఎన్నో కారణాలు దోహదం చేసాయి. ముఖ్యంగా వారిద్దరి గురువు రంగనాథం గారే కావడం. అందువల్ల, యిద్దరూ ఆయన చెప్పే పనులు, అంటే ఆయనకి వచ్చిన యితర విద్యాసంస్థల జవాబు పత్రాలకు మార్కులు వేయడం, ప్రశ్నా పత్రాలు తయారు చేయడం లాంటివి, కలిసి చేసేవారు. అది గాక, అతనికున్న

విషయ పరిజ్ఞానం, మంచి నడవడిక వల్ల, అతనిని కలవడానికి, తన పరిశోధనగురించి చర్చించడానికి, భారతి సందేహించేది కాదు. అలా ఒక సంవత్సరం గడిచేసరికి, భారతి మనసులో, అతని పట్ల ప్రేమ మొలకెత్తింది. వేసవి సెలవులలో, కలిసి పని చేసేటప్పుడు దొరికే ఏకాంతంలో, తన మనసులో మాటను చెప్పి, అతడిని పెళ్ళికి ఒప్పించాలనుకుంది.

కానీ వేసవిలో శేఖర్ యూనివర్సిటీకి రాకపోవడం వల్ల ఆమె ఆశ నెరవేరలేదు. చాలారోజులు అతనికోసం యెదురుచూసి, వుండబట్టలేక, గురువుగారిని అడిగింది, శేఖర్ సర్ రావట్లేదేమని.
" ప్రణవి అని, అతని ఇంజినీరింగు క్లాసుమేట్ ని, పెళ్ళి చేసుకుని హనీ మూన్ వెళ్ళాడు. బహుశా సెలవులయ్యాకే వస్తాడు" అని ఆయన చెప్పిన సమాధానంతో ఆమె గుండె పగిలింది
పొంగి పొరలే దుఃఖాన్ని ఆయనకు కనబడనీయకుండా, ఆమె అక్కడ నుండి వెళ్ళిపోయింది. కొన్నాళ్ళకి ఆ బాధ కొంత అణగారింది. వివాహాలు స్వర్గంలో జరుగుతాయంటారు. దేవుడి నిర్ణయాన్ని తప్పు పట్టి, విధిని నిందించడం అవివేకమని, మనసుని సమాధాన పరచుకుంది. సెలవుల తర్వాత, తిరిగి వచ్చిన అతనిని, మనస్పూర్తిగా అభినందించింది. వివాహమైన తర్వాత, మొదటి మూడు నెలలు శేఖర్ సంతోషంగా కనిపించాడు. ఆ తర్వాత, అతనిలో కొంత మార్పు కనబడింది. ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగా వుండడం మొదలైంది. అది చూసి భారతి, "సంసారమన్నాక యేవో చికాకులు, వుంటూనే వుంటాయి. వాటి వల్ల ప్రతి మనిషి ఎంతో కొంత వేదన చెందడం సహజం. నేను ప్రేమించాను కాబట్టి, ఆయనకు సంబంధించిన ప్రతి చిన్న విషయాన్ని, భూతద్దంలో, పెద్దదిగా చూసి అనుమానిస్తున్నాను" అని భావించింది. అడగాలని వున్నా అడగలేక, అతనిలో పెరుగుతున్న అశాంతిని చూడలేక, సతమతమవుతూ ఒక యేడాది కాలం గడిపింది.

@@@

ఈ రోజు తనకెంతో ప్రేమాస్పదుడైన శేఖర్, విచారంగా వుండడం చూసి భారతి తట్టుకోలేకపోయింది. గదిలోనికి వెళ్ళి అతనికెదురుగా కుర్చీలో కూర్చుంది. ప్రేమ, ఆందోళన నిండిన స్వరంతో అడిగింది.

" సర్! నేను గమనిస్తున్నాను. మీలో పెళ్ళయిన ఆనందం, మూడు నెలలకే మటుమాయమైంది. ఆ తర్వాత కొన్నాళ్ళు యేదో నిర్లిప్తత, ఆ తరువాత యెన్నడూ లేని గాంభీర్యం, మీ ముఖంలో కనబడ్డాయి. ఇప్పుడు అనంతమైన ఆవేదన. ఎందుకు? మిమ్మల్నియిలా చూడలేను. దయచేసి చెప్పండి".
" ఏం లేదు భారతీ. కొంచెం నలతగా ఉంది. అంతే!" నిర్లిప్తంగా జవాబిచ్చాడు శేఖర్.
" లేదు సర్! మీరెదో దాస్తున్నారు. మనల్ని వేధించే సమస్యలను, వేరొకరితో పంచుకుంటే, సమాధానం సులభంగా దొరుకుతుందని మీరేగా చెప్తుంటారు".
" లేదు భారతీ! పరిష్కారం కఠిన మైన సమస్య నాది. కేవలం ఆ కాలమే త్రోవ చూపాలి" అన్నాడు శేఖర్ నిర్వేదంగా.

" కానీ పంచుకుంటే, మనసు కొంతైనా తేలిక పడుతుంది గదా! చెప్పండి " అని ప్రాధేయ పూర్వకంగా అడిగింది.
" అది చెప్పే విషయం కాదు భారతీ. దయచేసి యేమనుకోకు." అని నిట్టూర్చాడు శేఖర్.

అదే సమయంలో, అతని మదిలో అనేక ప్రశ్నలు. ఏమని చెప్పేది? కట్టుకున్న భార్య పెళ్ళి నాడు చేసిన ప్రమాణాలు మంట గలిపిందని చెప్పనా? కన్నబిడ్డ ఆలనాపాలనా కన్నా నా భార్యకు, తన కామ వాంఛలే యెక్కువయ్యాయని చెప్పనా? ఒక నాటి బాయ్ ఫ్రెండుతో కలిసి, విహారయాత్రకి వెళ్ళిందని చెప్పనా? సిగ్గులేకుండా, వారి జల్సాలకు డబ్బు నేనే యిస్తున్నానని చెప్పనా? నా భయపడే తత్వమే ఆనాడు పెళ్ళికి, ఈనాడు ఈ దుస్థితికి కారణమని చెప్పనా? ఈ ప్రశ్నలు భూతాల్లా వికటాట్టహాసం చేస్తూ అతడిని భయపెడుతున్నాయి. నిర్వేదంతో కూడిన అతని వదనాన్ని చూస్తూ, భారతి అక్కడనుండి వెళ్ళలేక పోయింది. ఎంతైనా ఆమెది స్వచ్ఛమైన ప్రేమ. ఆ ప్రేమే, ఆమెను అతడికి తోడుగా వుండేలా ప్రోత్సహిస్తోంది. ఎలాగైనా అతని బాధకు వుపశమనం కలిగించాలని తాపత్రయ పడుతోంది. .
" మీరు నన్నుఆంతరంగిక

స్నేహితురాలిగా భావిస్తూంటే, మీ విషయాలు నాకు చెప్పే తీరాలి. అటువంటి బంధం మన మధ్యలేదంటే చెప్పండి, వెళ్ళిపోతాను. ఇంకెప్పుడూ మీ వ్యక్తి గత విషయాలను అడగను" అంటూ ఆమె లేచి నిలబడింది. శేఖర్ తలెత్తి ఆమె ముఖంలోకి చూసాడు.

పెళ్ళికి ముందు యువతులలో వుండే పసితనం, అమాయకత్వం, ఆమె ముఖానికి వన్నె తెస్తున్నాయి. ఇంతవరకు జరిగిన సంభాషణ వల్ల కలిగిన చిరుకోపం, వుక్రోషం వల్ల యెరుపెక్కిన బుగ్గలు, ఆశాభంగాన్ని దాచలేని కనులు, ఆమెలో అతని పట్ల వున్న ప్రేమను చాటుతున్నాయి.

ఒక్కసారిగా, అతని గుండె కలుక్కు మంది. ఎంత తప్పు జరిగింది? ఎదుట వున్న సుగుణాలరాశిని మర్చిపోయి, ఎక్కడో వున్న ఆ కాముకురాలిని నమ్మి, పెళ్ళి అనే విషవలయంలో చిక్కుకున్నాకదా! నా దురదృష్టం అలా వుంది అని వేదన చెందాడు.

ఆ తరువాత," నీవు నా స్నేహితురాలివే. నీ మాట కాదన లేను. ఈ రోజు సాయంత్రం నాలుగు గంటలకు భారతి పార్కులో కలుద్దాం. అక్కడ నీకు అన్ని విషయాలు చెబుతాను."అన్నాడు.

@@@

సాయంత్రం నాలుగు గంటల సమయం. భారతి పార్కు పర్యాటకులతో, ఆడుకునే పిల్లలతో సందడిగా వుంది. పాండిచ్చేరిలోని భారతి పార్క్ ,ఆకుపచ్చ పచ్చిక బయళ్ళతో, పిల్లల వుయ్యాలలు, జారుడు బండలు వంటి సౌకర్యాలతో, ఒక మంచి పర్యాటక కేంద్రంగా పేరొందింది. భారతి కన్నా ముందుగానే వచ్చిన శేఖర్ అక్కడ 'ఆయి' స్మారక మండపాన్ని చూసి, "ఒక దేవదాసి సమాజ శ్రేయస్సుకోసం చేసిన త్యాగానికి చిహ్నమది. అటువంటి గొప్ప స్త్రీలు ఎందరో వున్నారు. నా ప్రారబ్ధ కర్మ కాకపోతే, నాకీ దురవస్థ యేమిటి?" అని అనుకుంటుండగా భారతి వచ్చింది.

అతడి విచార వదనాన్ని చూసి," మీరు, చింతించడం మానెయ్యండి. ఈ రోజు వుదయం మెరుపులు, వురుములతో కారు మబ్బులు వచ్చాయి. ఎంత వాన పడుతుందో అనుకున్నాం. కానీ కేవలం ఒక గంట సేపు కురిసిఆగిపోయింది. ఆ తర్వాత, మబ్బుల జాడ లేదు. యధా ప్రకారం సూర్యుడు తన ప్రతాపం చూపాడు. మీరు సమస్యని మీ దగ్గర పెట్టుకుంటే పరిష్కారం దొరకదు. చెప్పవలసిన వారికి చెప్పి, వారి సహాయం తీసుకోండి."

"భారతీ, నాకున్న బలహీనతలు రెండు. ఒకటి ప్రతి చిన్నదానికి భయపడడం, రెండు, మనసు విప్పి యితరులతో మాట్లా డే ధైర్యం, చొరవ లేకపోవడం. నా స్నేహితుడు రమేష్, నువ్వు నా శ్రేయోభిలాషులు. మీతో చెప్పుకుంటే, నాకు మీ అండదండలుంటాయని తెలుసు. అయినా, ఏదో సంకోచం. ఏదో నిర్వేదం."

"అదేమంత పెద్ద బలహీనత కాదు. మీరు మనసు దిటవు చేసుకుని అన్ని విషయాలు నాకు చెప్పండి." అంది భారతి అనునయపూర్వకంగా

శేఖర్ మంద్ర స్వరంతో యిలా చెప్పాడు.

" ప్రణవి నా భార్య. B.Tech లో నా సహవిద్యార్థిని. ఆమె తన అందం, కలుపుగోలుతనం తో అందరిని ఆకట్టుకునేది. స్నేహితులతో బాగా కాలక్షేపం చేసేది. పరీక్షల సమయంలో మాత్రం నాతో కూర్చుని శ్రద్ధగా చదివేది. B.Tech తర్వాత, నేను MBA లోచేరాను. ఆమె పై చదువులు వద్దనుకుని,బెంగళూర్ లో ఒక మంచి వుద్యోగంలో చేరింది. ఆ తర్వాతి కాలంలో, మేము నేరుగా కలిసి మాట్లాడుకున్నదిలేదు, అలాంటిది, రెండు సంవత్సరాల క్రితం, ఒక రోజు ఆమె ఫోన్ చేసింది. అదే నా బ్రతుకుని మార్చేసింది. ఆ రోజు ప్రణవి చాలా దీనంగా, కన్నీళ్ళు పెట్టుకుని అడిగింది.

" నాన్న చావు బ్రతుకుల మధ్య వున్నాడు, నా పెళ్ళి చూడాలని అడుగుతున్నాడు. ఈ ఆరేళ్ళలో యెప్పుడు పెళ్ళి మాట వచ్చినా, నీవే గుర్తు కొచ్చేవాడివి. వెంటనే నన్నుపెళ్ళి చేసుకుని మా నాన్నకి సంతోషం కలిగించు. మన పెళ్ళి జరగకపోతే నాన్న బ్రతకడు. ఆయన చనిపోతే, గిల్టీ ఫీలింగుతో నేనూ చనిపోతాను."

చావు మాటకి భయపడ్డాను. బెంగళూర్ లో, ఆమెను వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలతో, బంధుమిత్రుల సమక్షంలో వివాహం చేసుకున్నాను. నాతి చరామి అని

ప్రమాణం చేసి, అగ్నిసాక్షిగా యేడడుగులు నడిచాను. ఆమె కుటుంబ సభ్యులు నన్నొక ఆప్తునిగా గౌరవించారు. నా స్నేహితురాలే నా భార్య కావడం, నాకెంతో ఆనందం కలిగించింది. మొదటి మూడు నెలలు మా కాపురం వుల్లాసభరితంగా సాగింది. ఆ తర్వాత ఆమె ప్రవర్తనలో వచ్చిన మార్పు వల్ల, నాలో ఆందోళన మొదలైంది".

ఇంతవరకు చెప్పి, శేఖర్ ఒక నిమిషం మౌనంగా వున్నాడు. భారతి చొరవ తీసుకుని, అతని భుజం మీద చెయ్యి వేసి, ఓదార్పుగా యిలా అంది," కష్ట సుఖాలు ఒకటి వెంబడి ఒకటి వస్తాయి. మీరు కాస్త ధైర్యంగా వుంటే, అన్నీ సర్దుకుపోతాయి"

"నా ఆందోళన నా డైరీతో పంచుకున్నాను. ఇందులో ఎరుపు రంగు గుర్తులున్న పేజీలు చదువు . నీకే తెలుస్తుంది" అని శేఖర్ ఒక పుస్తకం భారతి చేతికి యిచ్చి, అక్కడికి కొద్ది దూరంలో ఆడుకుంటున్న పిల్లల దగ్గరకు వెళ్ళాడు. భారతి గాఢంగా నిట్టూర్చి, డైరీ చదవనారంభించింది. .

ఆగష్ట్ 10,2022: ఊహించని పరిణామం. ప్రణవి ప్రతి సోమ వారం రాత్రి బెంగళూర్ వెళ్ళి తిరిగి శుక్రవారం వుదయానికి ఇంటికి వస్తానని చెప్పింది. వారంలో కనీసం మూడు రోజులు తను వుద్యోగం చేసే కంపనీ కి వెళ్ళాలని చెప్పింది. ఉద్యోగ రీత్యా ఈ ఇబ్బంది వస్తుందని, ముందే వూహించకపోవడం నా తప్పు. పోనీ బెంగళూరుకు మకాం మార్చి, నేనే అటు ఇటు తిరిగితే? ఆ ఆలోచన వద్దని చెప్పింది ప్రణవి. నేను కష్ట పడితే చూడలేనంది. ఎంత ప్రేమ!

జనవరి 20, 2023: శుభవార్త. ప్రణవి గర్భవతి. ఆగస్టులో సెలవు తీసుకుని నా దగ్గరే వుంటానని చెప్పింది. చాలా ఆనందపడ్డాను. అయితే ఆ ఆనందం ఎంతో సేపు నిలబడ లేదు. ప్రణవి బెంగళూరులో, రఘు అనే వ్యక్తితో తిరుగుతోందని ఒక స్నేహితుడు తెలియ చేశాడు. .

అక్టోబర్ 15,2023: పాప జన్మించింది.ఆనందంతో పొంగిపోయాను.పాప వల్ల మా బంధం బలపడి, సంసారం సజావుగా సాగుతుందన్న ఆశ కలిగింది. కానీ పాపకు చనుబాలివ్వడానికి ఒక పేద మహిళను యేర్పాటు చేసిందన్న విషయం తెలియగానే, నా ఆశ నిరాశేనని నమ్మాను. భార్యగానే కాకుండా, తల్లిగా కూడా అమె బాధ్యతలు వద్దనుకుంటోందని అర్థమైపోయింది. ఈ కాడికి పిల్లనెందుకు కన్నట్టు? నన్నొక అనుమానం పెనుభూతమై పీడించింది. బాగా ఆలోచించాను. జాగ్రత్తలు తీసుకోకుండా నేను యెన్నడూ ఆమెను కలవలేదు. మరి, ఈ బిడ్డ?

ఏప్రియల్ 15: 2024: పాపకు ఆరునెలలు నిండాయి. ఆరోగ్యంగా వుంది. మెల్లగా లేచి కూర్చుని ఆడుకుంటోంది. ప్రణవి ఒక బాంబు పేల్చింది. " నేను బెంగళూరులో నా బాయ్ ఫ్రెండ్ రఘుతో కాపురముంటున్నాను. అలా అని నిన్ను వదిలి వెళ్ళాలనుకోవడం లేదు. ఈ సంగతి నీకెప్పుడో చెప్పాల్సింది. సారీ!" అని వంట గదిలోనికి వెళ్ళిపోయింది. అంటే, నన్ను ఆలోచించుకోమనా? తెలిసీ నోరు మూసుకుని కాపురం చెయ్యమనా? నాకర్థం కాలేదు.

ఆ తర్వాత పేజీలు ఖాళీగా వున్నాయి. భారతి కొద్ది సేపు అలా ఆలోచిస్తూ కూర్చుంది. ఇంతలో శేఖర్ వచ్చాడు. ఆ తర్వాత జరిగింది చెప్పాడు.

" మైండ్ బ్లాంక్ అవడంతో ఏమీ వ్రాయలేదు. ఒక వారం రోజుల తర్వాత, రఘు వచ్చాడు. వస్తూనే "హాయ్ బేబీ" అని ప్రణవిని కౌగలించుకుని, ఆమెతో బెడ్ రూములోనికి వెళ్ళి తలుపులు మూసాడు. ఇంత వరకు రాని ఈ వ్యక్తి, ఈ రోజు ఎందుకు వచ్చినట్లు? నన్ను బెదిరించడానికా? పాప కోసమా? నా మనసు నిప్పుల కొలిమిలా మారింది. కోపం నన్ను పిచ్చివాడిని చేసింది. వాళ్ళను చంపెయ్యాలనుకున్నాను. అంతలో నా సహజ గుణమైన భయం నన్ను ఆవరించింది. ఆ వచ్చిన వాడు బలవంతుడు. ఇద్దరూ కలిసి నన్ను, పాపను చంపేస్తే... కోపం స్థానంలో భయం, అందోళన పెరిగి నన్ను తీవ్ర ఒత్తిడికి గురిచేసాయి. పూర్తిగా శక్తిహీనుడినై, కుప్పకూలిపోయాను. ఒక అరగంట తర్వాత వారిద్దరూ బయటికి వచ్చారు. ప్రణవి సంతోషంగా చెప్పింది.

"శేఖర్! వీడు రఘు. మన పెళ్ళికి ముందు, దాదాపు మూడేళ్ళు, వీడూ నేనూ కలసి సహజీవనం చేసాం. ఆ తర్వాత అభిప్రాయ భేదాలు వచ్చి విడిపోయాం. అప్పుడే, నాన్న కోసం నిన్నుపెళ్ళి చేసుకున్నాను."

ప్రణవి మాటలకేం సమాధానం చెప్పాలో తెలియక, అలా చూస్తూ

వుండిపోయాను. రఘు కలగ చేసుకుని యిలా చెప్పాడు.
“నీకు రెండు ఆప్షను ఇస్తున్నాను. మొదటిది ప్రణవితో కాపురం. యిక్కడ పుదుచెర్రి లో నీతో, అక్కడ బెంగళూరులోనాతో వుంటుంది. రెండవది పరస్పర అంగీకారంతో విడాకులు. కానీ ఒక కండిషన్. ప్రణవికి నీ ఆస్థిలో సగం వాటా యివ్వాలి.”

అతని మాటలు శూలాల్లా గుండెను పొడుస్తూంటే నిస్సహాయుడిలా, నీరసంగా కూర్చుండిపోయాను. నా మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న వాడిలా రఘు యిలా అన్నాడు.

“ బాగా ఆలోచించుకో. ఒక వారం టైం తీసుకో. ఈ లోగా మేమిద్దరం మున్నారు వెళ్ళివస్తాం. మనం చదువుకున్న వాళ్ళం. వుద్యోగాలు చేస్తున్నాం. హింస లేకుండా విషయం ముగిద్దాం . కాదూ కూడదని, గొడవ చేసి, నా ఆయుధాలకి పని చెప్పకు” ఆ మాటలంటూ అతను తన దగ్గర వున్న పిస్టలుని తీసి, నా ముఖం మీద పెట్టాడు. ఇంతలో ప్రణవి జోక్యం చేసుకుని, “ఇది నీకు న్యాయం కాదు రఘూ. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నాకు శేఖర్ సహాయం చేశాడు. అతడిని భయ పెట్టాల్సిన అవసరం లేదు. ముందు పాప సంగతి తేల్చు” అంది.

“ పాప నాకు పుట్టిందన్న సెంటిమెంటు నాకు లేదు. నాకు పిల్లలంటే అసహ్యం. శేఖరుకి బహుమతిగా యిచ్చెయ్యి” అన్నాడు రఘు ప్రణవితో .

ప్రణవి మౌనంగా వుండిపోయింది. నేనేమీ మాట్లాడకపోవడంతో రఘు, ప్రణవిని తీసుకుని వెళ్ళిపోయాడు. ఇదీ జరిగిన కథ.”

భారతి బాధా తప్త స్వరంతో అడిగింది, “ పాప యెక్కడ?”
“ఉదయమే కేర్ సెంటెర్ లో ఇచ్చి వచ్చాను. చాలా మంచి మనిషి. సాయంత్రం ఆలస్యమయినా పాపని చూసుకుంటుంది.” అని నిట్టూర్చాడు శేఖర్.
“ఇలాంటి సమస్యల పరిష్కారానికి మొదట లాయర్లని, తరువాత అవసరమనుకుంటే, పోలీసులని సంప్రదించాలి. రేపు వుదయం ఎనిమిది గంటలకు మా యింటికి రండి. మా మోహనన్నయ్య లాయరు. ఆయనకు చెబుదాం. తప్పకుండా మీకు సహాయం చేస్తాడు. మీరు భయంతో, బెంగపెట్టుకుని ఆరోగ్యం పాడుచేసుకోకండి. ప్రశాంతంగా నిద్ర పోండి.” అని ధైర్యం చెప్పింది భారతి.
“ అలాగే! నాకు వేరే మార్గ మేముంది కనుక.” నిర్వేదంతో బదులిచ్చాడు శేఖర్.
బరువెక్కిన మనసులతో యిద్దరూ బయలుదేరారు. అతని వెంట వెళ్ళి పాపని చూడాలనిపించినా, ఇప్పుడే కాదులే అని అ ప్రయత్నం విరమించుకుంది. అతడు కనుమరుగయ్యేదాక వుండి, ఆమె తన ఇంటి ముఖం పట్టింది.

@@@

శేఖర్ మరునాడు వుదయం భారతి ఇంటికెళ్ళాడు. భారతి కుటుంబ సభ్యులతడిని ఆప్యాయంగా పలకరించారు. పాపని తీసుకు వస్తే బాగుండేదని అన్నారు. కుశల ప్రశ్నలు అయ్యాక మోహన్, శేఖర్ ని తన గదిలోనికి తీసుకువెళ్ళాడు. ముందుగా మోహన్ మాట్లాడాడు.
“ భారతి అంతా చెప్పింది. కలికాలం గదా, వివాహ మంత్రాలకు, ప్రమాణాలకు విలువలేకుండా పోయింది. దీనికి తోడు, వివాహేతర సంబంధాలు నేరం కాదన్న సుప్రీం కోర్టు తీర్పుతో వైవాహిక జీవితాలలో నైతిక విలువలు మటు మాయమవుతున్నాయి. మా కోర్టు కేసుల్లో సింహ భాగం విడాకులు,అక్రమ సంబంధాల కు సంబంధించినవే. మీరెవరికీ భయపడకండి. వాళ్ళు మీకు గాని, పాపకు గాని ఏ హాని తలపెట్టరు. వాళ్ళకు ఉద్యోగాలు, ఆస్తులు వున్నా మిమ్మల్ని డబ్బు కోసం బెదిరిస్తున్నారంటే, అది కేవలం విలాసాలకి తగలేయడానికే? అందువల్ల వారేమంత పట్టుదలగా వుండరు. కాస్త బెదిరిస్తే చాలు,తోక ముడిచి పారిపోతారు. ”
“ నా భార్య ప్రణవి యిలా చేస్తోందంటే బాధగా వుంది.”
“ అదంతా వ్యామోహం ప్రభావం. ప్రణవి ఆతని పట్ల వ్యామోహంతో అతను చెప్పినట్లు ఆడుతోంది. ఒక

సారి విడిచి వెళ్ళిన వాడిని, మళ్ళీ నమ్ముతోందంటే, ఆ వ్యామోహం యెంత బలమైనదో గ్రహించండి."
"నేనేం చేస్తే మంచిది?"
"మీకు రెండు మార్గాలున్నాయి. ఒకటి రఘు సూచించినట్లు విడాకులు తీసుకోవడం. మనం కోర్టులో ఆమె వివాహేతర సంబంధం నిరూపిస్తే విడాకులు అవే వస్తాయి. వాటికి కావలసిన సాక్ష్యాలు నేను సంపాదిస్తాను. ఇంక రెండో మార్గం. పోలీసు కేసు పెట్టి పగ తీర్చుకోవడం. వాళ్ళని ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల త్రాగించడం."
"అయ్యో! పగలాంటివి అక్కర లేదు. శాంతియుతంగా సెటిల్ చేయడానికి సహాయం చెయ్యండి."
మోహన్ భారతి ముఖం వైపు చూసి చిన్నగా నవ్వి, "అలాగే" అన్నాడు.
"మరి మీ ఫీజ్, అడ్వాన్సుగా ఎంత యిమ్మంటారు?"
"అడిగే టైం వచ్చినప్పుడు అడుగుతాను"
శేఖర్ మనసు తేలికపడింది. అతని ముఖం లోకి మునుపటి కాంతి తిరిగి వచ్చింది. అతడి వికసిత వదనాన్ని చూసి భారతి సంతోషంతో, "ఇప్పుడు సర్ ఏం చెయ్యాలి" అని అన్నను అడిగింది.
"ఎదురు నిల్చి పోరాడడమే. అవును పాప సంగతి యేమిటి? పాపని మీరే పెంచుకుంటారా, ఎవరికైనా దత్తత కిస్తారా?"

"అనాధగా వదిలివేయలేను. నేనే పెంచుకుంటాను." అన్నాడు రఘు
"మంచిది. అయితే మనం పోరాడవలిసినది విడాకుల కోసం. వాళ్ళు రాగానే నాకు. ఫోన్ చెయ్యండి. నేను వచ్చిమాట్లాడుతాను. ఒక్క అరగంట మీరు ధైర్యంగా వుంటే చాలు. మరి సెలవా" అని లేచాడు మోహన్. శేఖర్ కూడా లేచి నిలబడ్డాడు. మోహన్ వెళ్ళి పోయాక భారతి అతని చేయి పట్టుకుని, "రండి, మా అమ్మా, నాన్నలు మీ కోసం యెదురు చూస్తున్నారు" అని వారి దగ్గరకు తీసుకు వెళ్ళింది.

@@@

ఎదురు చూసిన రోజు రానే వచ్చింది. ఆదివారం ఉదయం యెనిమిది గంటలకు ప్రణవి, రఘు, వచ్చారు. వస్తూనే, "ఏం నిర్ణయించావు? అని రఘు గద్దింపు ధోరణిలో అడిగాడు.
శేఖర్ గంభీరంగా "మా అడ్వకేట్ ని రమ్మన్నాను. అన్నీ సామరస్యంగా పరిష్కారం చేసుకుందాం" అని మోహన్ కి ఫోన్ చేసాడు. ఫోన్ చేసిన పది నిమిషాలలో మోహన్, భారతి వచ్చారు. పరిచయాలయిన తర్వాత, మోహన్, ప్రణవి నుద్దేశించి అడిగాడు.
", మీకు విడాకులివ్వడం ఇష్టమేనా?"
"నాకు ఇష్టమే కానీ, అస్తిలో నాకు వాటా కావాలి" అని జవాబిచ్చింది ప్రణవి.

"విడాకులు శేఖరుకు యెంత అవసరమో, మీకూ అంతే అవసరం. మీ అక్రమ సబంధం నిరూపించే సాక్ష్యాలు నా దగ్గర వున్నాయి. బెంగళూరులో బనీరుఘట్టలో మీరిద్దరూ కాపురముంటున్న సాయి శంకరా అపార్టుమెంటు లో, మీగురించి తెలిసిన వాళ్ళందరి దగ్గర మీ సమాచారం సేకరించాను. మీరు ఇక్కడ మాట్లాడిన మాటలు శేఖర్ రికార్డు చేశాడు. DNA పరీక్ష ద్వారా పాప రఘు సంతానమని తేలితే, ఇంక యే యితర సాక్ష్యమూ అక్కరలేదు. ఇంత చిన్న విషయం మరిచి పోయి శేఖరుని బెదిరిస్తున్నారు. ఇప్పుడు చెప్పండి పోలీసు కేసులు పెట్టమంటారా? క్రిమినల్ కుట్ర Section 120-B , క్రిమినల్ బెదిరింపులు Section 506, మోసగించి వేరే వ్యక్తితో కాపురం గృహహింస Section 498A. ఈ సెక్షన్ క్రింద విడాకులు, పరస్పర అంగీకారం లేకుండానే వస్తాయి.
ఏవమ్మా ప్రణవి, విడాకుల కాగితం మీద సంతకం పెడతావా, లేక నీ యిద్దరి భర్తలు, తండ్రి యెవరో తెలియని నీ కన్నబిడ్డ, మాతృత్వానికి కళంకం తెస్తున్న నీ వ్యవహారాలు, ఇవన్నీ నువ్వు పని చేసే మైక్రోసాఫ్ట్ కు ఫిర్యాదు చేయమంటావా? సోషల్ మీడియాలో పుంఖాను పుంఖాలుగా వండి వార్చమంటావా?"
ప్రణవి మౌనంగా ముందుకు వచ్చి, మోహన్ చెప్పినట్లు సంతకాలు చేసింది. రఘుకు యేమనాలో అర్ధం కాలేదు.

మోహన్ రఘు నడిగాడు."
పాప సంగతేమిటి? నీవు తీసుకు వెడతావా, దత్తత కిస్తావా?
"పాప నాదే అని రుజువు లేదు గదా? నాకేం సంబంధం?" రఘు మాటల్లోని నిరాదరణ మోహన్ కి కోపం తెప్పించింది.
"అయితే DNA రిజల్టు వచ్చాక నిన్ను పిలుస్తాను" అన్నాడు

కటువుగా.
ప్రణవి కలుగ చేసుకుని, రఘుతో
" వారు పెట్టమన్న చోట సంతకం
పెట్టు. నువ్వు, నేనూ బిడ్డను
పెంచబోము కదా. ఆయన ఒక
మార్గం చూపిస్తున్నారు. కృతజ్ఞత
చూపించు" అంది.
మొదట రఘు, తర్వాత ప్రణవి,
పాపకి సంబంధించిన కాగితాలపై
సంతకాలు పెట్టారు.
మోహన్ ప్రణవి నుద్దేశించి
చెప్పాడు. " ప్రణవి గారు, మీ
గౌరవానికి భంగం లేకుండా,
పరస్పర అంగీకారంతో, విడాకులు
తీసుకోండి. మీకు కోర్టునుంచి
నోటీసులు వస్తాయి. మీరు వాటిని
తీసుకోండి. కోర్టుకు హాజరై
విడాకులు తీసుకుంటే, మీకే
మంచిది."

ప్రణవి" అలాగే సర్! మీరెలా
చెప్తే అలా చేస్తాను" అని తన కార్డ్
యిచ్చింది.

భారతి అందరికి టీ యిచ్చింది.
టీ త్రాగాక ప్రణవి, రఘు
వెళ్ళిపోయారు.

జీవితాంతం కలిసివుంటామనేలా
కొబ్బరి బోండాంతో వచ్చి,
జీల కర్ర బెల్లం పెట్టించుకుని,
మంగళ సూత్రం కట్టించుకుని,
సన్నికల్లు తొక్కి, సప్తపదులు మెట్టి,
యిప్పుడిలా, యే సంబంధమూ
లేనట్లు, నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా
ప్రణవి వెళ్ళిపోవడం, శేఖర్ జీర్ణం
చేసుకోలేక పోయాడు. చదివిన
చదువు వల్ల సిద్ధించిన సంస్కారాన్ని,
మాతృత్వం ఔన్నత్యాన్ని నిరర్థకం
చేస్తూ ప్రణవి వెళ్ళిపోయిన తీరు
అతడినెంతగానో బాధించింది.
ఏదయితేనేం? ఇల్లంతా
ప్రశాంతతతో నిండిపోయింది.
పెను తుఫాను అనుకున్నది,
వాన జల్లులా తేలిపోయింది.
భారతి, మోహన్ ల పట్ల అతని
మనసు కృతజ్ఞతా భావంతో
నిండిపోయింది.
మోహన్ వైపు తిరిగి, " ఏం చేసి
మీ ఋణం తీర్చుకోగలను"
అని రెండు చేతులు జోడించి
నమస్కరించాడు.

మోహన్ అతని చేతులు
పట్టుకుని," విడాకులు
వచ్చాక మీ పెళ్ళి జరిపిస్తాను.
భారతిని పెళ్ళి చేసుకుని, నాతి
చరామి అన్న ప్రమాణాన్ని
నిలబెట్టుకుంటూ, ఆమెను,
కంటికి రెప్పలా చూసుకోండి"
అన్నాడు. ఆ తర్వాత అర్జెంటు
పనుందని వెళ్ళిపోయాడు.
భారతి ప్రేమతో, శేఖర్ చేయి
పట్టుకుని, పాప దగ్గరికి
తీసుకుని వెళ్ళింది. నవ్వులు
చిందిస్తున్న పాపను యెత్తుకుని,
అతనితో యిలా చెప్పింది.
" పెళ్ళికి ముందే చెప్తున్నాను.
నేను మీ భార్యను, ఈ బిడ్డకు
తల్లిని. మాకోసం మీరు, మీ
కోసం మేముగా బ్రతుకుదాము.
నా వంతు ప్రమాణం
చేస్తున్నాను"నాతి చరామి."
శేఖర్ సంతోషంగా పాప
పాలబుగ్గలపై ఒక ముద్దు,
భారతి నుదుట ఒక ముద్దు
పెట్టి, వారిని కౌగిలించుకుని,
"భారతీ! జంటగా ప్రమాణం
చేద్దాం" అన్నాడు. వారిద్దరూ
చేయీ చేయీ పట్టుకుని,
భార్యాభర్తల అనుబంధానికి,
సహజీవనానికి దివ్యత్వాన్ని
ప్రసాదించే, నియంత్రణ సూత్రాన్ని
మనస్పూర్తిగా నమ్మి, యిలా
ప్రమాణం చేశారు.
" ధర్మేచ, అర్థేచ, కామేచ, మోక్షేచ
అహం ఏవం నాతి చరామి"

★★★

కథ

# తానొకటి తలిస్తే

యశోదా కైలాష్

"ఇదిగో ఆనందీ నిన్నే, ఎక్కడున్నావంటూ" కాస్త విసుగునిండిన స్వరంతో పిలిచింది వసుంధర ! "ఏమిటి అత్తయ్యా పిలిచావెందుకంటూ" ఆనంది తువ్వాలుతో చేతులు తుడుచుకుంటూ వసుంధర దగ్గరకు వచ్చింది . ఒక్క క్షణం ఆనంది ముఖంవైపు తేరిపార చూసింది వసుంధర.. ఈ పిల్ల ఎంత పనిచేసినా ఆ ముఖంలో అలసట అన్నది కనిపించదే ! చక్కని నిగారింపుతో, యవ్వనం తెచ్చిన కొత్త అందాలతో ఆనంది మెరిసిపోతోంది.. అసలే చక్కనిది.. ఏ షోకులూ, ముస్తాబులూ లేకపోయినా సహజ సౌందర్యంతో మెరిసిపోతున్న ఆనంది అంటే వసుంధరకు మనసులో అసూయ.. తన కూతురు దీప్తి ని ఆనంది పక్కన నిలబెడితే వెల వెలబోతుంది.. ఖరీదైన బట్టలు, మేకప్ తో ఉన్నా, ఆనందికున్నసహజ అందానికి ముందు దీప్తి అందం తీసికట్టుగా ఉంటుంది.. ఎప్పుడూ చిందరవందంగా ఉండే పొడవైన జుట్టుని రబ్బరు బేండ్ తో అలా చుట్టేసినా కూడా ఆనంది చూడడానికి బాగుంటుంది.. తలంటుకుని, జడ వేసుకున్నప్పుడు చూడాలి ఆనందిని . నల్లని ఒత్తైన జుట్టు నిగ నిగ మెరుస్తూ, మెత్తగా కుబుసంలా బారెడు జడ ఆనంది వీపు

మీద లయబద్ధంగా ఊగుతుంటే చూడడానికి రెండు కనులూ సరిపోవు..

"చెప్పు అత్తయ్యా, ఎందుకో పిలిచావుగా" అనేసరికి వెంటనే తెప్పరిల్లుతూ " ఆ....ఆనందీ, రేపు ఆదివారం నా స్నేహితులు ఒక పదిమంది దాకా వస్తారు".. "చిన్నపాటి గెట్ టుగెదర్ అనుకో"! ఇల్లు నీట్ గా సర్దాలి.. నీకు మెన్యూ చెపుతాను.. ఆ ప్రకారం వంట చేయి.. సరుకులూ, కూరగాయలూ ఏమి కావాలో లిస్ట్ తయారుచేసి మీ మామయ్యకు వాట్సాప్ చేస్తే ఆఫీసు నుండి వచ్చేటప్పుడు తెస్తారని ఆర్డర్ జారీ చేసింది.. ఆనంది మౌనంగా తల ఊపి వెళ్లిపోయింది .

ఆనంది, వసుంధర ఆడపడుచు కూతురు . ఆనంది తల్లీ తండ్రీ ఇద్దరూ కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోతే వసుంధర భర్త మోహన్ తన చెల్లెలి కూతురైన ఆనంది బాధ్యతను తను తీసుకుని తమ ఇంటికి తెచ్చాడు.. అప్పటికి ఇంటర్ పాసై ఉంది ఆనంది .. వసుంధరకు మోహన్ చేసిన పని సుతరామూ ఇష్టంలేదు.. మనకెందుకు ఈ తలనొప్పి అన్నా వినిపించుకోలేదు మోహన్..

"మనం చూడకపోతే ఎక్కడ ఉంటుంది వసూ పాపం చిన్న పిల్లంటూ" భార్యకు నచ్చ చెప్పాడు.. మీ చెల్లెలి అత్తింటి వైపు వారు ఉన్నారు కదా, ఎవరో ఒకరు దగ్గరకు తీస్తారన్నా మోహన్ వసుంధర మాటలను వినలేదు.. ఆనంది కి ఆస్తి ఉంది, వాళ్లా అమ్మా నాన్నదీ.. దానికేమీ మనం పెట్టక్కర్లేదు, మన దీప్తికి తోడుగా ఉంటుదన్నాడు.

ఆనంది తండ్రి కి సొంత ఫ్లాట్ ఉంది.. యాక్సిడెంట్ కు సంబంధించిన ఇన్సూరెన్స్ డబ్బులూ, బేంక్ డిపాజిట్లు అన్నీ తన పేరుమీద మార్చేసుకున్నాడు మోహన్ .. ఇంజనీరింగ్ చదివిద్దాం మన దీప్తితోబాటు అంటే వసుంధర ససేమిరా ఒప్పుకోలేదు.. పెద్ద పెద్ద చదువులు చదివిస్తే పెద్ద పెద్ద సంబంధాలు తేవాలని, ఘనంగా పెళ్లి చేసి అత్తవారింటికి పంపాలని, అంత అవసరమా అంటూ ఆనంది పై చదువులకు ఒప్పుకోలేదు.. ఫలితం ఆనంది ఆ ఇంట్లో జీతం బత్తెం లేని పనిమనిషి అయింది.. ముందు చిన్న చిన్న పనులు మాత్రమే చేయించే వసుంధర, కొన్నాళ్లకు ఆనందికి ప్రమోషన్ ఇచ్చేసి వంటమనిషిగా మార్చేసింది !

పొద్దుటే అయిదుగంటలకు లేచి రాత్రి పదిగంటల వరకు అలా అవిశ్రామంగా ఏదో ఒక పని చేస్తూనే ఉంటుంది ఆనంది.. ఆనంది వయస్సు తోడిదే దీప్తి కూడా.. ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతోంది..దీప్తి వాడి పారేసిన బట్టలు ఆనంది ఒంటి మీద మెరుస్తూ ఉంటాయి..

ఆదివారం వసుంధర స్నేహితులందరూ వచ్చారు.. ఆనంది చేసిన వంటలు బాగా కుదిరాయి.. నిజానికి ఆనందే

## పాఠకులకు విజ్ఞప్తి

సుమతి సకుటుంబ వార పత్రికకు పాఠకులే మూల స్థంభాలు . మీరిచ్చే ప్రోత్సాహమే సుమతికి ఆయువు . మీరు కట్టే చందాలే సుమతికి ఆధరవు. అందుకనే పాఠకుల అభిప్రాయాలకు సుమతి ఎప్పుడు అత్యంత విలువనిస్తుంది. కావున సుమతి పాఠకులు తమ తమ అభిప్రాయాలను ఈ కింది మెయిల్ కు పంపండి . పాఠకుల కోసం ఇకనుండి ఒక పేజిని కేటాయించటం జరుగుతుంది. పాఠకుల అభిప్రాయాలతో పాటుగాpho-to కుడా ప్రచురించ బడును.

ఉత్తమ అభిప్రాయానికి రు 116 /– బహుమతిగా ఇవ్వ బడును . sumathi.salahaalu@gmail.com



ఆ వంటలన్నీ వండినా, బయట వాళ్లదగ్గర మాత్రం బోల్డంత బిల్డప్ ఇస్తూ, వంటంతా తనే చేసినట్లు చెప్పుకోవడం వసుంధర చాకచక్యం.. అందరి ముందూ ఆనందిని తాము చాలా బాగా చూసుకుంటున్నట్లు ఆనందితో ఆప్యాయంగా మాట్లాడుతూ బోల్డంత ప్రేమను వ్యక్తపరుస్తూ ఉంటుంది.. ఆమె నటనాచాతుర్యానికి అవార్డ్ ఇవ్వాల్సిందే.. ఆనందిని చూసిన వారంతా ఆనంది అందానికి అబ్బుర పడతారు.. ఎంత చక్కనిది ఈ అమ్మాయి అనుకుంటూ ఆనందితో కబుర్లు చెప్పడానికి ఇష్టపడతారు. ఆనంది ఆ చుట్టుపక్కల లేకపోతే, పిలిచి మరీ దగ్గర కూర్చోపెట్టుకుంటారు. అందమైన ఆమె జడను స్పృశిస్తూ ముచ్చటపడతారు. ఇవన్నీ చూస్తుంటే వసుంధర కి చాలా అసహనంగా ఉంటుంది.. కాని ఏ వంకా పెట్టడానికి , తప్పులు వెతకడానికి ఆనంది ఏ అవకాశమూ ఇవ్వదు.. అందుకే తన అసహనాన్ని, అసూయనీ తన మనస్సులోనే దాచేసుకుంటూ పైకి ప్రేమగా ఉంటుంది ఆనందితో .

ఒక రోజు మోహన్ హడావుడిగా ఆఫీసునుండి వస్తూ వసుంధరతో, "తొందరగా కాఫీ ఇవ్వు వసూ, నా స్నేహితుడి కొడుకు ముంబై నుండి వస్తున్నాడు.. రిసీవ్ చేసుకోడానికి ఏయిర్ పోర్ట్ కి వెళ్లాలంటూ" హడావుడి పడసాగాడు.. వసుంధర లేచేటంతలో ఆనంది వేడి వేడి కాఫీ తయారుచేసి మామయ్యకు కాఫీ కప్పు అందించింది.. మోహన్ మనస్సులో అనుకున్నాడు, ఈ పిచ్చి పిల్లకు ఎంత శ్రద్ధ, అడక్కుండానే చక చకా అన్నీ సమయానుకూలంగా చేసేస్తుందని.. తన కూతురు దీప్తికి ఈ విషయాలు ఏమీ పట్టవుకదా , ఎప్పుడూ స్నేహితులు, షికార్లు తప్పించితే అని బాధ పడ్డాడు.. ఒక రకంగా తాను తప్పుచేస్తునానన్న గిల్టీనెస్ ! ఆనందిని చదివించకుండా తమ స్వార్థానికి వాడుకుంటున్నందుకు.. కాని భార్య స్వభావం తెలిసి ఏమీ మాట్లాడలేని అసహాయత . "థాంక్స్ రా ఆనందీ, కాఫీ చాలా బాగుందంటూ" కాఫీ తాగడం పూర్తి చేసి బట్టలు మార్చుకోడానికి లోపలికి వెళ్లిపోయాడు .

రాత్రి ఎనిమిది గంటలకు మోహన్, మోహన్ తోబాటు ఒక అబ్బాయి వచ్చారు.. వసుంధరను ఆ అబ్బాయికి పరిచయం చేసాడు.. ఆ అబ్బాయి శరత్ అని సి..ఏ చదివి సివిల్ సర్వీస్ కు ప్రిపేరు అవుతున్నాడని, ఈలోగా ఇక్కడ ఏదో కంపెనీలో ఇంటర్వ్యూ వస్తే హాజరు అవ్వాలని వచ్చాడని చెప్పాడు.. వసుంధరకు ఆ అబ్బాయి చాలా నచ్చేసాడు.. ఎంత అందంగా ఉన్నాడు అని అనుకోకుండా ఉండలేకపోయింది. స్పురద్రూపి, చనువుగా కొత్తలేకుండా ఆంటీ, అంకుల్ అంటూ గడ గడా మాట్లాడేస్తున్నాడు.. ఈలోగా దీప్తి వస్తే ఏం చదువుతున్నారని, మీ ఫ్యూచర్ ప్లేన్ ఏమిటని చనువుగా అడగడం అదీ చూస్తుంటే వసుంధర మనస్సులో ఏవేవో కొత్త ఊహలు ఊపిరి పోసుకుంటున్నాయి. దీప్తి పక్కన శరత్ ను ఊహించుకుంటూ కలలు కనడం మొదలు పెట్టింది..

ఈలోగా శరత్ ' ఆంటీ ఒక కప్పు స్ట్రాంగ్ కాఫీ ఇవ్వగలరా ' అని అడిగేసరికి వసుంధర నొచ్చుకుంటూ 'ఒక్క క్షణం శరత్ అంటూ' అలవాటు ప్రకారం 'ఆనందీ' అంటూ పిలిచి ఒక కప్పు స్ట్రాంగ్ కాఫీ తీసుకురా అంటూ చెప్పగానే ఆనంది ఫిల్టర్ కాఫీ చేసి వాళ్లు ఉన్న చోటుకి కాఫీ కప్పుతో వచ్చింది.. శరత్ ఆనందిని చూసి అప్రభితుడైనాడు.. అందమైన ఆనంది ముఖంవైపునుండి దృష్టి మరల్చుకోలేకపోతూ, కాఫీ కప్పు అందుకున్నాడు.. అబ్బ ఎంత అందంగా ఉందీ అమ్మాయి అని అనుకోకుండా ఉండలేకపోయాడు.. చక్కని రుచికరమైన ఫిల్టర్ కాఫీ సిప్ చేస్తూ...... "థాంక్స్ ఆంటీ, కాఫీ సూపర్" అని మెచ్చుకున్నాడు.. ఈ లోగా దీప్తి, "తను ఆనంది, మా అత్త కూతురని" కేజువల్ గా చెప్పడం ఆనంది అక్కడనుండి మెల్లిగా పక్కకు తప్పుకుని వచ్చేయడం జరిగింది.. అలా డిన్నర్ టైమ్ లో కూడా శరత్ కు ఆనంది తటస్థ పడడం, శరత్ ఆమె కళ్లల్లోకి రెప్పపాటున చూడడం జరిగిపోయింది !

ఇంటర్వ్యూ అయిపోగానే శరత్ బయలుదేరాడు.. "అందరికీ బై చెపుతూ...... ఆనంది గారు కనపడరే" అనేసరికి

దీప్తి ఆనందిని పిలిచింది..
ఆనంది మెల్లిగా వచ్చి తల ఎత్తి చూసేసరికి క్షణం సేపు ఇద్దరి కళ్లూ కలుసుకున్నాయి.. మనోహరమైన చిరునవ్వు అతని పెదవులపైన లాస్యం చేస్తుండగా...... "బై ఆనందిగారూ, మీ కాఫీ, వంటలు సూపర్ అంటూ" ...... వెళ్లిపోయాడు !

ఆనందికి ఏమిటో ఒకలాంటి భావన.. రెండురోజులు ఎందుకో అన్యమనస్కంగా ఉంది.. మాటి మాటికి శరత్ చూపులు తనని వెన్నాడుతున్నట్లుగా అనుభూతి.. శరత్ ఉన్న సమయంలో మాటి మాటికి తనను ఆసక్తిగా చూడడం గమనించింది.. దీప్తి శరత్ తో చాలా చనువుగా మాట్లాడింది.. తను అలా మాట్లాడలేదు.. నిజానికి తను కూడా చాలా బాగా మాట్లాడగలదు.. అమ్మా నాన్నా దారుణమైన రోడ్ ఏక్సిడెంట్ తనను ఒకరకమైన నిర్లిప్తతకు , మౌనానికి గురిచేసింది.. అత్తయ్య స్వభావాన్ని తను బాగానే గ్రహించింది.. తను అత్తయ్య స్నేహితులతోగాని, చుట్టాలుతోగాని చనువుగా మాట్లాడితే ఎందుకో అసహనంగా ఉంటుంది.. తను ఒకానొకప్పుడు ఎంత చలాకీగా ఉండేది ? "అబ్బ...... ఆనందీ ...... కాసేపు మాట్లాడకుండా ఉండలేవా"? అంటూ అమ్మ అంటూ ఉండేది. ఏమైనాయి ఆ మాటలూ, ఒకప్పటి తన చిలిపితనం ? ఇరవై సంవత్సరాలు నిండకుండానే ఒక రకమైన పెద్దరికం, విరాగిణిలా తయారైంది.. తన డాన్స్ చూస్తూ నాన్న మురిసిపోయేవాడు.. మన ఆనంది గొప్ప డాన్సర్ అవ్వాలంటూ అమ్మ దగ్గర అంటూ ఉండేవాడు. ఒకానొకప్పుడు తనలో ఉన్న ఆ సున్నితమైన భావాలు, ఊహలూ, అందమైన కలలూ అన్నీ కరడుకట్టుకుపోయాయి.. ఎందుకో తల్లీతండ్రి, ఒకప్పటి తన జీవితం గుర్తుకువచ్చి ఆనంది కళ్లనుండి కన్నీరు ప్రవహించింది.. ఎంతటి దురదృష్టవంతురాలు తను అనుకుంటూ నిట్టూర్చింది !

కాలానికి వేటితోనూ పనిలేదు.. ఎవరి బాధలు ఎటువంటివైనా నాకేమిటీ అనుకుంటూ ముందుకు పరుగెడ్తూనే ఉంటుంది.. రెండేళ్లు ఏ మార్పూ లేకుండా గడచిపోయాయి.. దీప్తి ఇంజనీరింగ్ పూర్తి చే సింది.. ఎమ్..ఎస్ కు అమెరికా వెడ్తానంటోంది.. ఏ కేంపస్ ఇంటర్వ్యూలోనూ సెలక్ట్ అవలేదు.. మరో ఆప్షన్ లేదుకదా యూఎస్ వెడతానని గోల చేస్తోంది.. వసుంధర దీప్తికి పెళ్లి చేసేయాలని అనుకుంటోంది..

ఒకరోజు మోహన్ స్నేహితుడు, శరత్ తండ్రి మోహన్ కి ఫోన్ చేసి చెప్పాడు.. శరత్ ఐ..ఏ..ఎస్ కు సెలక్ట్ అయ్యాడని. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్నాడని.. మోహన్ శరత్ కు అభినందనలు తెలియ చేసాడు.. వసుంధరకు ఈ విషయం తెలిసినప్పటినుండి మోహన్ వెంటపడుతోంది.. మన దీప్తికి శరత్ ఈడూజోడూగా చాలా బాగుంటాడని, వెంటనే వెళ్లి అతని స్నేహితునితో సంబంధం కలుపుకునే విషయం మాట్లాడమని.. మోహన్ విసుక్కున్నాడు. తను ఆ పని ససేమిరా చేయనని !వాళ్ల శరత్ ఐఏఎస్ అయ్యాడని చెప్పగానే నా కూతురిని మీ శరత్ కు చేసుకోమంటూ వెంటపడమంటావా అని కోప్పడ్డాడు.. దేనికైనా సమయం , సంధర్భం ఉండాలని, అవకాశం వచ్చినపుడు చూద్దాంలే అని దాటవేసేసాడు..

వసుంధర తల్లికి ఆరోగ్యం బాగాలేదని తెలిసి తల్లిని చూసివస్తానని చెప్పి దీప్తిని తీసుకుని వసుంధర తన అన్నగారి ఊరికి బయలుదేరింది . ఆనందిని ఇల్లు కనిపెట్టుకుని ఉండమని బోలెడు జాగ్రత్తలు చెపుతూ వెళ్లింది..

వసుంధర ఊరికి వెళ్లిన మరుసటి రోజు మోహన్ ఆఫీస్ నుండి త్వరగా ఇంటికి వచ్చేసాడు.. మామయ్యను చూడగానే, "ఏం మామయ్యా తొందరగా వచ్చావు, ఒంట్లో బాగానే ఉందికదా అంటూ" ఆనంది పరామర్శించింది . "ఆ బాగానే ఉన్నాను తల్లీ" అంటూ, "నీవు తొందరగా రెడీ అవ్వాలి ఆనందీ, మనం ఒక చోటికి వెడ్తున్నాం" అనగానే "నేనెందుకు మామయ్యా" అనగానే ఫక్కున నవ్వుతూ 'అమ్మా ఆనందీ, నీవే రావాలమ్మా అంటూ, క్రిందటి వారం నీకూ, దీప్తికి డ్రెస్సులు కొన్నాను కదా, వాటిలో నీకు నచ్చిన డ్రెస్ వేసుకుని తయారవ్వు

తల్లీ, ఆలస్యం అవుతోందని చెప్పి తను తయారవ్వడానికి వెళ్లిపోయాడు మోహన్ .

లైట్ గ్రీన్ కలర్ పటియాలా డ్రస్ లో ఆనంది మెరిసిపోతోంది.. ఆనంది ని ఆ డ్రెస్ లో చూసిన మోహన్ కళ్లు చెమ్మగిల్లాయి.. ఏక్సిడెంట్ లో చనిపోయిన తన చిన్నారి చెల్లి సంధ్య గుర్తుకు వచ్చింది.. "నన్ను క్షమించు సంధ్యా, ఆనంది ని నేను సరిగా చూసుకోకపోయినా, దానిని పువ్వుల్లో పెట్టుకుని చూసుకునే వాడితో పెళ్లి జరిపిస్తానని" మనస్సులోనే మాటఇచ్చాడు.. తన అకౌంట్ లో బధ్రపరిచిన ఆనందికి సంబంధించిన డబ్బునంతటినీ ఆనంది పేరుమీద బేంక్ అకౌంట్ ఓపెన్ చేసి అందులో వేసేయాలని నిర్ణయించుకున్నాడు.. ఆనందిని తీసుకుని కారులో తాజ్ బంజారాకు బయలుదేరాడు .

ఆనందికి అంతా విచిత్రంగా ఉంది.. అత్తయ్యా, దీప్తి లేనందువలన ఏదైనా ఫంక్షన్ కు తీసుకువెడుతున్నాడేమో మామయ్య అనుకుంటూ, తన వెడల్పాటి కళ్లతో అంతా ఆశ్చర్యంగా చూస్తోంది ..

తాజ్ బంజారాముందు కారుదిగి రిసెప్షన్ లోకి వెళ్లి ఏదో మాట్లాడి లిఫ్ట్ లో ఆనందితోబాటు అయిదవ ఫ్లోర్ కి వెళ్లి ఒక రూమ్ ముందు నిలబడి కాలింగ్ బెల్ నొక్కాడు.. వెంటనే డోర్ తెరుచుకుంది.. ఎదురుగా 'శరత్ ', మరింత అందంగా, హుందాగా మెరిసిపోతున్నాడు.. అసలే స్ఫురద్రూపి, అందగాడు.. ఐ..ఏ..ఎస్ హోదాలో చూడగానే దిష్టికొట్టేటట్లుగా . మోహన్ ను చూడగానే "నమస్కారం అంకుల్ అంటూ, ఆనందిని కళ్లతోనే పలకరించాడు". చప్పున తలదించుకుంది.. ఇద్దరిని రూమ్ లోనికి ఆహ్వానించాడు.. కుశలప్రశ్నలు, కాఫీ తాగిన తరువాత మోహన్ ఆనందితో ' నేను పది నిమిషాలలో వస్తాను తల్లీ, పనుంది, నీవు శరత్ తో మాట్లాడుతూ ఉండమని చెప్పి" బయటకు వెళ్లిపోయాడు.. ఆనంది ఒక్క క్షణం కంగారు పడ్తూ, "నేనూ వచ్చేస్తాను మామయ్యా" అనగానే శరత్ "ఆనందీ , మీ మామయ్యను వెళ్లనివ్వండి, ఇప్పుడే వచ్చేస్తారు" అనగానే ఏమీ అనలేక బిడియంగా తలవంచుకుంది..

శరత్ మృదువుగా "బాగున్నావా ఆనందీ" అనగానే తల ఎత్తకుండానే బాగున్నాంటూ తల ఊపింది.. తల ఎత్తి మాట్లాడు ఆనందీ.. నేను మీ మామయ్యతో నిన్ను ఇక్కడకు ఎందుకు తీసుకు రమ్మనమన్నానో తెలుసా ? తెలీదంటూ తల ఊపింది.. అలాకాదు, మాట్లాడు ఆనందీ ! మనం ఇప్పుడు మనస్సువిప్పి మాట్లాడుకోవాలి.. మాటలకు బదులుగా ఇలా తలలు ఊపుకుంటుంటే కొంతసేపటికి తలలు ఊడిపోతాయంటూ ఫక్కున నవ్వాడు !
నీకు చదువుకోవాలని ఉందా, నోటితో జవాబు చెప్పాలి మరి !

ఆనంది ఏమనుకుందో మెల్లిగా చెప్పింది, తనకు చదువంటే ప్రాణమని టెన్త్ క్లాస్ లో స్కూల్ ఫస్ట్ వచ్చానని, ఇంటర్ లో తొంభై శాతం మార్కులు వచ్చాయని చెప్పింది . తన తల్లీ తండ్రీ రోడ్ ఏక్సిడెంట్ లో చనిపోవడం గురించి చెపుతూండగా ఆమె కంఠం గద్గదమైంది.. కళ్లల్లో సన్నని కన్నీటి తెర .. అది శరత్ చూడకూడదన్న నెపంతో కళ్లు మరింతగా కిందకు దించుకుంది !

వెంటనే శరత్, "సో సారీ ఆనందీ...... చూడు ఇటు నావైపనగానే" తల ఎత్తింది.. అతని కళ్లు తనవైపే మృదువుగా చూస్తున్నాయి.. హమ్మయ్య అనుకుంది ఆనంది.. నాకు ఇంక ఇతనితో మాట్లాడడానికి భయంలేదనుకుంది .

చూడు ఆనందీ, నాకు నువ్వంటే చాలా ఇష్టం.. రెండుసంవత్సరాలక్రితం మీ ఇంట్లో మొదటిసారి నిన్ను చూసినప్పుడే నీవంటే నాకు ఇష్టం కలిగింది.. ఆ ఇష్టమల్లా ప్రేమగా మారి నిన్ను పెళ్లిచేసుకోవాలన్న నిర్ణయానికి వచ్చాను.. కాని అంతకంటే ముఖ్యంగా నా ఆశయం ఐ..ఏ.. ఎస్ లో సెలక్ట్ అవ్వాలని.. నువ్వు క్షణం క్షణం గుర్తుకు వస్తున్నా, ఆ ఆలోచనలనుండి బయటకువచ్చి ఐ..ఏ..ఎస్ కు కష్టపడి ప్రయత్నించడం, నేను అనుకున్నది సాధించడం జరిగింది.. తరువాత నిన్ను పెళ్లి చేసుకోవాలనుకోవడం.. మా అమ్మా నాన్నగారికి చెపితే నీకు నచ్చితే మాకేమీ అభ్యంతరం లేదన్నారు.. తరువాత మీ మామయ్యకు ఫోన్

చేసి మాట్లాడాను.. ఆయన చాలా సంతోషించారు.. ఆనందితో మాట్లాడి ఆమె అభీష్టాన్ని కూడా అడిగి తెలుసుకుంటానని చెప్పారు. ఇదిగో నేను ఈ హొటల్ లో దిగగానే మీ మామయ్యతో నిన్ను తీసుకురమ్మనమని చెప్పేసరికి మీ మామయ్య నిన్ను తీసుకుని వచ్చారు ఆనందీ .

ఇప్పుడు చెప్పు, నేనంటే నీకు ఇష్టమేనా అని అడిగేసరికి, ఆనందికి వెంటనే మాట పెగలలేదు.. తరువాత నెమ్మదిగా, మీరేమో ఐ..ఏ.. ఎస్.. నేను డిగ్రీ కూడా చదవలేదు.. అటువంటప్పుడు నేను మీకు ఎలా తగినదాన్ని అవుతాను శరత్ గారూ ?

అదంతా వదిలేయ్ ఆనందీ, పెళ్లైనాకా నిన్ను నేను చదివిస్తాను.. నువ్వు ఎంత వరకు చదువుకుంటానంటే అంతవరకు.. సరేనా ? ఇప్పుడు చెప్పు, నేనంటే ఇష్టమేనా, నన్ను పెళ్లి చేసుకోడానికి నీకేమీ అభ్యంతరం లేదుగా ?

క్షణం సేపు ఆనంది నుండి మౌనం , అలాగే తలవంచుకుని కూర్చుంది..

ఇదిగో తల వంచుకోవడం కాదు.. నాకళ్లల్లోకి చూసి చెప్పాలి !

అప్పటికే శరత్ అడిగిన ప్రశ్నకు సిగ్గుతో వాలిపోతున్న ఆనంది కాటుక కనులు పైకెత్తి శరత్ కళ్లల్లోకి చూసింది.. అబ్బ ఎంత అందమైన కనులని అనుకున్నాడు శరత్.. ఇద్దరి కళ్లూ కలుసుకున్నాయి...... చాలా సేపటివరకు అలాగే ఒకరి కన్నుల్లోకి మరొకరు చూసుకుంటూ ఉండగా, ఆనంది మృదువుగా...... నేను ఇంత అదృష్టవంతురాలిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదు శరత్ గారూ, మీలాంటి మంచి మనసున్న వ్యక్తి నన్ను పెళ్లిచేసుకుంటానంటే, నాకంటే అదృష్టవంతురాలు ఎవరుంటారు?
నిజంగానా ఆనందీ ?
తల్లీ తండ్రి నీ పోగొట్టుకున్న దురదృష్టవంతురాలిని.. మామయ్య చేరదీసాడు.. ఇటువంటి అదృష్టం నన్ను వెతుక్కుంటూ వస్తుందని కలలో కూడా ఊహించలేదు శరత్ గారూ ..
ఈ గారూ, గీరూ ఏమిటి ?
శరత్ అని పిలువు ఆనందీ !
అలాగేనంటూ తలూపుతున్న ఆనందితో నీకు మాటలకన్నా తలూపడం ఇష్టమా ? ఇదిగో నావైపోసారి చూడు..

ఇంక ఎప్పటికీ నీవు దురదృష్టవంతురాలినని అనుకోకు.. నేను లేనూ నీకు ? నీవు నన్ను ఎక్కడ కాదంటావోనని ఎంత భయపడ్డానో తెలుసా ?

నిజానికి మొదటిసారి మిమ్మలని చూసినప్పటినుండి, మీ కళ్లే ఎప్పుడూ నన్ను వెంటాడుతున్నాయని ఎలా చెప్పగలను శరత్ అంటూ మనసులోనే అనుకుంది.. కాని పైకి చెప్పడానికి సిగ్గుపడింది..

ఏం మాట్లాడవే ఆనందీ ? నీవు కాదంటే నిన్ను ఎలా వప్పించాలా అని ఆలోచిస్తున్నాను.. కానీ నా భయాన్ని పటాపంచలు చేసావు.. నేను చాలా అదృష్టవంతుడిని ఆనందీ, నీలాంటి అమ్మాయి నాకు భార్యగా వస్తున్నందుకు..

నిజమా శరత్ ? నేనింకా ఇది కలా, నిజమా అనే భ్రమలోనే ఉన్నాను .

ఓ, అవునా ఆనందీ, మరైతే నీచేతి మీద ఇది నిజమే సుమా అంటూ గిల్లి చూపమంటావా ?

శరత్ మాటలకు అందమైన ఆమె బుగ్గలు సిగ్గుతో మరింత ఎరుపెక్కాయి.. శరత్ అలాగే ఆనంది వైపు చూస్తూ ఉండిపోయాడు.
నాలుగురోజుల తరువాత వసుంధర, దీప్తి తిరిగి వచ్చారు..

ఏమిటో ఇంట్లోని మనుషులు, వాతావరణంలో ఏవో మార్పులు.. మోహన్ ను చూస్తుంటే ఒకటే ఉత్సాహంగా కనిపిస్తున్నాడు.. కూనిరాగాలు తీస్తున్నాడు.. ఆనంది చక్కని డ్రెస్ వేసుకుని ముస్తాబైంది.. అసలే అందమైన ఆనంది ముఖం సిగ్గుదొంతరల మధ్య మరింత అందంగా, హుషారుగా కనిపిస్తోంది.. అదివరకటిలా భయం భయంగా, ఒద్దికగా కనపడడం లేదు.. స్వేఛ్ఛావిహంగంలా తుళ్లి తుళ్లి పడుతోంది . మోహన్ ని అడిగింది, “ఏమిటీ మార్పు అని”?

"వచ్చేవారం శరత్ , శరత్
అమ్మా, నాన్నా వస్తున్నారు
మనింటికి.. పెళ్లి మాటలు
మాట్లాడుకుని, నిశ్చయ
తాంబూలాలు తీసుకోడానికి
అనగానే" వసుంధర, "మీరెంత
మంచివారండీ, అప్పుడు నేను
మిమ్మలని శత విధాల పోరాను..
మన దీప్తి పెళ్లి శరత్ తో
అయ్యేటట్లు మాట్లాడిరండి అని..
నామాట విన్నారుకాదు.. ఇప్పుడు
నాతో చెప్పకుండానే అన్ని ఏర్పాట్లూ
చేసేసి నన్ను సర్ ప్రైజ్ చేయాలనే
కదూ" అంటూ గోముగా అనేసరికి
........ "అవునే పిచ్చిదానా, సర్
ప్రైజే మరి, శరత్ తో మన దీప్తికి
కాదు, శరత్ తో నా చెల్లెలి కూతురు
ఆనందికి"!
వసుంధర స్తాణువైంది భర్త
మాటలకు.
"నీకు తెలియదుకదూ...... ఆ
శరత్, ఐ..ఏ..ఎస్ ఆఫీసర్ మన
ఆనందిని ప్రేమించాడుట. అప్పుడు
మనింటికి వచ్చినపుడు ఆనంది
అంటే ఇష్టం ఏర్పడిందిట. పెళ్లి
చేసుకుంటానన్నాడు.. అదే సర్
ప్రైజ్ మరి " ! వింటున్నావా
వసూ" అనగానే వసుంధరకు
నోటమాటరాలేదు .
"తానొకటి తలిస్తే దైవం
మరొకటి తలచిందంటే" ఇదే
కాబోలనుకుంది.
తన పెద్దరికం నిలబెట్టుకుని
మర్యాదగా వధూవరులని
దీవించడం తప్ప తనకిప్పుడు వేరే
దారి లేదని తలచింది. తల్లీ తండ్రీ
లేని పిల్లకు అన్నీ తామై మంచి
సంబంధం చూసి ఘనంగా పెళ్లి
చేసారని మెప్పైనా పొందాలన్న
తపనతో వచ్చే వారం తమింటికి
రాబోయే శరత్ తల్లితండ్రులకు
కావలసిన ఏర్పాట్లు చేయడంలో
బిజీ అయిపోయింది వసుంధర.

★★★

# నమ్మకాలు- నిజాలు

## మూఢ నమ్మకాలకు ఎందుకు లోనౌతాము

ఒత్తిడి కారణంగా మనలో మూఢ నమ్మకాలు ప్రబలుతాయని బ్రిటన్ శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. ఈ రుగ్మత వల్ల ఆచార వ్యవహారాలపై నమ్మకం పెరుగుతుంది. ఫలితంగా అవాస్తవమైన అంశాలు కూడా నిజంగానే ఉన్నట్లుగానే భ్రమపడతారని పరిశోధకులు తెలిపారు. బ్రిటన్‌లోని నార్త్ వెస్ట్రన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆడమ్ గాలిన్స్కి నేతృత్వంలోని శాస్త్రవేత్తలు ఈ అంశంపై పరిశోధనలు సాగించారు. జీవితం మీద అదుపు లేనట్లు భావిస్తే.. వారు ప్రపంచంపైన కొన్ని అభిప్రాయాల్ని రుద్దుతారని ఈ బృందం తేల్చింది. తమ జీవితాల మీద నియంత్రణ కోల్పోయే కొద్దీ 'మానసిక జిమ్నాస్టిక్స్' ద్వారా దాన్ని పొందేందుకు వారు అంత ఎక్కువగా ప్రయత్నాలు చేస్తారు అని ఆడమ్ వివరించారు. నియంత్రణ అనేది ప్రజలకు చాలా ముఖ్యమని తెలిపారు. ఇది లేకపోవడాన్ని వారు ముప్పుగా పరిగణిస్తారని చెప్పారు. దీన్ని దూరం చేసుకొనేందుకు.. అపోహలను పెంచుకొని ఆత్మ సంతృప్తి పొందుతారని పేర్కొన్నారు.

# మేలుకొలుపు

పరిశోధనలో భాగంగా శాస్త్రవేత్తలు కొంతమంది వాలంటీర్లను ఎంచుకున్నారు. వీరిలో సగం మందిని.. నియంత్రణ కోల్పోయిన సందర్భాన్ని (కారు ప్రమాదం, సమీప బంధువు జబ్బున పడడం వంటివి) గుర్తుకు తెచ్చుకోమన్నారు. ఆ తరువాత వారిపై అనేక ప్రయోగాలు నిర్వహించారు. అస్పష్టంగా ఉన్న చిత్రాలను చూపి అందులో ఏమైనా బొమ్మలు కనపడుతున్నాయా? అని ప్రశ్నించారు. నిజానికి ఈ చిత్రాల్లో సగం మేర చుక్కలు, మిగతా సగంలో అస్పష్టంగా ఉన్న చిత్రాలు (కుర్చీ, పడవ, గ్రహం వంటివి) ఉన్నాయి. మసకమసకగా ఉన్న చిత్రాల్లో 95 శాతాన్ని వాలంటీర్లు గుర్తుపట్టగలిగారు. అయితే ఒత్తిడితో ఉన్న బృందం మాత్రం చుక్కల్లో కూడా చిత్రాలను 'చూశారు'. 'అదృష్ట మేజోళ్లు' వంటివి వీరికి ఇందులో కనిపించాయి. ఈ చుక్కల్లో వారికి భిన్నరకాలైన అంశాలు.. స్టాక్ మార్కెట్లు, ముఖాలు, కుట్రలు వంటివి కనిపించాయి. దీన్నిబట్టి నియంత్రణ కోల్పోవడం వల్ల వీరి మదిలోని భావనలను ఈ చుక్కల్లో ఊహించుకుంటున్నారు అని ఆడమ్ పేర్కొన్నారు.

చదువుకున్న వారిలో కూడా మూఢనమ్మకాలు వుండడానికి చిన్న తనంలో పెద్దలు చెప్పిందే వేదంలో పిల్లలు భావించడం, శాస్త్రీయపద్ధతి అంతగా ప్రబలకపోవడం, ఆదర్శవ్యక్తులుగా వుండవలసిన శాస్త్రవేత్తలు కొంతమంది అతీంద్రియ శక్తులు కనబరచే బాబాలకు శిష్యులవడం కొన్ని కారణాలు .

ఒక విషయంగా, మూఢనమ్మకాలు కల్గివుండటం మానవులకు సామాన్యమని కొందరు వాదిస్తారు. మూఢనమ్మకాలవైపు మొగ్గటం మన జన్యువుల్లోనే ఉన్నదని వాదించేవారూ ఉన్నారు. అయితే అది వాస్తవం కాదని రుజువు చేసే అధ్యయనాలూ ఉన్నాయి. ప్రజలు తమకు నేర్పించబడినవాటి ఫలితంగానే మూఢనమ్మకాల్ని కలిగివుంటారని సాక్ష్యాధారాలు చూపిస్తున్నాయి.

ప్రొఫెసర్ స్టూవర్ట్ ఎ. వైస్ ఇలా వివరిస్తున్నాడు: "అన్ని విషయాల్లోలానే మూఢనమ్మకాలు ఒక వ్యక్తి తన జీవిత గమనంలో ఏర్పరచుకుంటాడు." మనం తాయెత్తులు కట్టుకోవాలన్న నమ్మకంతో పుట్టము; అలా చేయటం మనం నేర్చుకుంటాము. ప్రజలు మాయలు మంత్రాల్లో నమ్మకాన్ని పిల్లలుగా ఉన్నప్పుడే పెంపొందించుకుంటారనీ, "పెరిగి పెద్దవారై వివేచనని సంపాదించుకున్న" ఎంతో కాలం తర్వాత కూడా మూఢనమ్మకాల్ని తేలికగా స్వీకరిస్తారనీ చెప్పడం జరిగింది. కానీ వారు అనేకమైన మూఢనమ్మకాల్ని ఎక్కడ పెంపొందించుకుంటారు?

మూఢనమ్మకాల్లో చాలా వాటికి, తమకు ఇష్టమైన మత నమ్మకాలకు సంబంధాలున్నాయి. ఉదాహరణకు, ఇశ్రాయేలీయులకంటే ముందు కనాను దేశంలో నివసించిన వారి మతంలో మూఢనమ్మకాలు ఒక భాగం. శకునాలు చెప్పటం, సోదె చెప్పటం, మాయమంత్రాలు అభ్యసించటం, కర్ణపిశాచి వద్ద వాకబు చేయటం, దయ్యముల యొద్ద విచారణ చేయటం వంటివి కనానీయుల ఆచారాలని బైబిలు చెబుతుంది.—ప్రాచీన గ్రీకులు కూడా తమ మతంతో సంబంధాలున్న మూఢనమ్మకాలకు ప్రసిద్ధిగాంచారు. వారు కనానీయుల్లానే జోస్యాలు, శకునాలు, మాయమంత్రాలు వంటివాటిలో నమ్మకముంచారు. బబులోనీయులు జంతువుల కాలేయంలోనికి చూసేవారు, తాము తీసుకోవల్సిన చర్యలు ఏమిటో అది వెల్లడిస్తుందని వారి నమ్మిక. వారు జూదానికి కూడా ప్రసిద్ధి చెందినవారే, బైబిలు "అదృష్టదేవి" అని పిలుస్తున్న దేవి నుండి వారు సహాయాన్ని కూడా కోరేవారు. నేడు కూడా జూదగాళ్ళకు చాలా మూఢనమ్మకాలు ఉన్నాయన్న విషయం సర్వవిదితమే.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అనేక చర్చీలు నిజానికి భక్తి కన్నా ఎక్కువగా జూదాన్ని ప్రోత్సహించాయి. ఒక ఉదాహరణ క్యాథలిక్ చర్చి. అది బింగో అనే కార్యకలాపాల్ని అభివృద్ధి చేస్తూ ఉంటుంది. అదే విధంగా ఒక జూదగాడు ఇలా చెబుతున్నాడు: జూదగాళ్ళకు చాలా మూఢనమ్మకాలు ఉంటాయని ,క్యాథలిక్ చర్చికి తెలుసని నాకు పూర్తి నమ్మకం ఉంది, ఎందుకంటే చర్చి సన్యాసినులు చందా పెట్టెలు పుచ్చుకుని గుర్రప్పందేలు జరిగేచోట ఎప్పుడూ నిల్చుంటారు. మాలో చాలామందిమి క్యాథలిక్కులమే, చందా ఇవ్వకుండా ఒక 'సిస్టర్'

ముందునుంచి వెళ్ళి గుర్రప్పందేల్లో గెలవ్వచ్చని ఏ క్యాథలిక్కు మాత్రం ఎదురుచూస్తాడు? అందుకనే మేము తప్పకుండా చందా వేస్తాము. ఒకవేళ మేమా రోజు గెలిస్తే, మళ్లీ మళ్లీ గెలుస్తామన్న ఆశతో ఇంకా ఎక్కువ ఉదారంగా మారిపోతాము."

మతానికీ మూఢనమ్మకాలకీ ఉన్న అవినాభావ సంబంధానికి ప్రఖ్యాతి చెందిన ఉదాహరణలు క్రిస్మస్‌కు ముడిపడి ఉన్న మూఢనమ్మకాలే. ఈ క్రిస్మస్ ఆచరణను క్రైస్తవమత సామ్రాజ్యంలోని చర్చీలు పెంపొందిస్తుంటాయి. వీటిలో మిస్ట్‌ల్‌టో అనే చెట్టు క్రింద ముద్దు పెట్టుకోవటం వివాహానికి దారితీస్తుందన్న నమ్మకం, క్రిస్మస్ తాతను గురించిన అనేకమైన మూఢనమ్మకాలు ఉన్నాయి.

"భవిష్యత్తులోనికి చూడటానికి" చేసే ప్రయత్నంగా మూఢనమ్మకాల్ని పెంపొందించటం జరిగిందని దురదృష్టం నీకు కలుగుతుందేమో (ఆంగ్లం) అనే పుస్తకం చెబుతుంది. అందుకని నేడు చరిత్రంతటిలోలానే, మాన్యులూ సామాన్యులూ అన్న తేడా లేకుండా అందరు జ్యోతిష్కుల్నీ మంత్రశక్తులున్నాయని చెప్పుకునే ఇతరుల్నీ సంప్రదిస్తుంటారు. డోంట్ సింగ్ బిఫోర్ బ్రేక్‌ఫాస్ట్, డోంట్ స్లీప్ ఇన్ ద మూన్‌లైట్ అనే పుస్తకం ఇలా వివరిస్తుంది: "అటు ఇంద్రియగ్రాహ్యమైన, ఇటు గుప్తమైన వాటిని గురించిన భయాలకు విరుద్ధంగా తాయెత్తులు, మంత్రాలు పని చేస్తాయని ప్రజలు నమ్మాలి."

ఆ విధంగా మూఢనమ్మకాల కార్యకలాపాలు మానవులకు కాస్త భరోసాపూర్వకమైన భావనను ఇచ్చేందుకు ప్రయత్నించాయి. క్రాస్ యువర్ ఫింగర్స్, స్పిట్ ఇన్ యువర్ హ్యాట్ అనే పుస్తకం ఇలా అంటుంది: "మానవులుమూఢనమ్మకాలపై ఆధారపడటానికి కారణం అన్ని కాలాల్లోను ఒక్కటిగానే ఉంది. అదుపులో లేని పరిస్థితుల్ని— అంటే 'అదృష్టం' మూలంగా లేదా 'కాకతాళీయంగా' ఏర్పడిన పరిస్థితుల్ని ఎదుర్కున్నప్పుడు వారికి మూఢనమ్మకాలు భద్రతాభావాన్ని ఇచ్చాయి."

విజ్ఞానశాస్త్రం మానవుల జీవనాన్ని ఎన్నో రీతుల్లో మెరుగుపర్చినప్పటికీ వారి అభద్రతా భావం పోనేలేదు. నిజానికి, విజ్ఞానశాస్త్రం సృష్టించిన సమస్యల మూలంగా అభద్రత ఇంకా పెరిగింది. ప్రొఫెసర్ వైస్ ఇలా చెబుతున్నాడు: "మూఢనమ్మకాలూ, అతిమానవీయమూ అనేవి మన సంస్కృతిలో బాగా మిళితమైపోయాయి . . . ఎందుకంటే మన ఇప్పటి లోకం అనిశ్చిత భావాన్ని బాగా పెంచేసింది." ద వరల్డ్ బుక్ ఎన్‌సైక్లోపీడియా ఇలా ముగింపుకు వచ్చింది: "ప్రజల్లో భవిష్యత్తును గురించిన అనిశ్చిత భావం ఉన్నంత వరకు . . . మూఢనమ్మకాలు వారి జీవితాల్లో భాగంగానే ఉంటాయి."

అందుకని సంగ్రహంగా చెప్పాలంటే, మూఢనమ్మకాలు ఎందుకు దీర్ఘకాలంగా కొనసాగుతాయంటే అవి మానవజాతికి ఎంతో సాధారణమైన భయాల్లో వేళ్లూని ఉన్నాయి, అంతేగాక తాము ప్రియంగా ఎంచే అనేకమైన మతనమ్మకాలు వాటిని ప్రోద్బలపరుస్తున్నాయి. అయితే, మూఢనమ్మకాలు మంచివేననీ అనిశ్చిత పరిస్థితులను తాళుకోవటానికి ప్రజలకు సహాయం చేస్తాయనీ మనం ఒక ముగింపుకు రావాలా? అవి హానిరహితమైనవేనా? లేదా మనం నివారించాల్సినంత ప్రమాదకరమైనవా?అంటే అవుననే సమాధానం వస్తుంది .

★★★★

# ది వరల్డ్

కృత్రిమ దీవులసమూహం





కొండేటి వీణ

గత శతాబ్దం ముగింపు సమయంలో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ విలాసవంతమైన కృత్రిమ ద్వీప సముదాయాలను నిర్మించడానికి ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ప్రారంభించింది.ఇదొక విప్లవాత్మక ప్రాజెక్టు కానప్పటికీ, చరిత్రలో చాలా కాలం క్రితమే టిటికాకా సరస్సులో కృత్రిమ దీవులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. మిగతా అంశాలతో పాటు ఆకాశం నుంచి చూస్తే ఈ ప్రాజెక్టు ఆకృతిని అందరూ ప్రస్తుతించారు.ఈ ప్రాజెక్టులలో అత్యంత ప్రతిష్టాత్మకమైనది 'ది వరల్డ్'. ఇది దాదాపు 300 కృత్రిమ ద్వీపాలతో కనిపించే ద్వీప సమూహాహం. ఇది ప్రపంచ పటాలలో కనిపించే ఏడు ఖండాల ఆకారానికి పునః సృష్టి లాంటిది.

# కరెంట అఫైర్స్

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ 2003లో ఈ ప్రాజెక్టును ప్రారంభించారు.ఈ ప్రాజెక్టులో ఆకర్షణీయ అంశం ఏంటంటే కొనుగోలుదారులు, బ్రిటన్, అమెరికా, గ్రీన్‌లాండ్, సోమాలియా వరకు ఆయా దేశం ఆకారంలో ఉండే ఈ దీవుల్లో తమకు నచ్చిన దాన్ని ఎంచుకోవచ్చు.పది లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి, 32.1 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక, 38.6 కోట్ల టన్నుల రాళ్లు ఉపయోగించి సృష్టించిన ఈ ద్వీపాల్లో ప్రపంచంలోని సంపన్నులు విలాసవంతమైన ఇళ్లను నిర్మించుకోవచ్చు.

"యునైటెడ్ ఎమిరేట్స్ ప్రధాన ఆదాయ వనరు చమురు మీద ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి ఆ దేశం కనుక్కున్న ఒక మార్గం రియల్ ఎస్టేట్ వ్యాపారం" అని న్యూకాజిల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్, 'ఏ జర్నీ ఇన్ టు ద ఎరా అఫ్ అర్టిఫిషియల్ ఐలండ్స్' పుస్తక రచయిత అలెస్టర్ బొన్నెట్ బీబీసీతో చెప్పారు.

"కృత్రిమ ద్వీపాల నిర్మాణం మోడల్‌ను నైజీరియా కూడా కాపీ కొట్టింది. అయితే అక్కడ కొన్ని విజయాలు, కొన్ని వైఫల్యాలు ఉన్నాయి" అని ఆయన అన్నారు.



ఎమిరేట్స్‌లో వ్యాపారం అనుకున్నట్లుగా జరగలేదని అనిపిస్తోంది.

"ప్రపంచంలో నిరుపయోగంగా మారిన భారీ ప్రాజెక్టులలో ఇదొకటి" అని ప్రముఖ లగ్జరీ వెబ్ పోర్టల్ పేర్కొంది.

ఈ ప్రాజెక్టు ప్రారంభించి 21 ఏళ్లు గడిచాయి. కేవలం రెండు ద్వీపాలను మాత్రమే పూర్తి స్థాయిలో నిర్మించారు. ఆకాశం నుంచి చూస్తే ప్రపంచ పటంలో ఎక్కువ భాగం ఎడారిలా ఉన్న ద్వీపాలే కనిపిస్తున్నాయి..

"ఈ ప్రాజెక్టులో భాగంగా రచించిన ప్రణాళికలు వాసవ రూపం దాల్చలేదు. పనులు ప్రారంభమైన తర్వాత "ది వరల్డ్" లో కనిపిస్తున్న ద్వీపాలన్నీ ఇసుక దిబ్బలుగా కనిపిస్తున్నాయి" అని పోర్టల్ ఎత్తి చూపింది.

ఈ ప్రాజెక్టు కోలుకునే పరిస్థితి మరింత అస్పష్టంగా ఉంది. ప్రాజెక్టులో 60 శాతం అమ్ముడుపోయింది. తమ పనులు ప్రణాళిక ప్రకారం కొనసాగుతాయని డెవలపర్లు చెబుతున్నారు. ఈ ద్వీపాలు ఇప్పటికే కోతకు గురవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయని అనేక పరిశోధనల్లో తేలింది.

1999లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తనను తాను ఆధునిక, అంతర్జాతీయ దేశంగా ప్రపంచానికి పరిచయం చేసుకుంది.సరిగ్గా అదే సంవత్సరం బర్జ్ అల్ అరబ్ హోటల్‌ను ప్రారంభించారు. ఇది ప్రపంచంలోని లగ్జరీ భావనను పునర్నిర్వచించింది.

అదే ఏడాది, యూఏఈ షేక్ "ది పామ్ జుమేరా" ప్రాజెక్టును ప్రకటించారు. ఈత చెట్టు ఆకారంలో ఉండే ఈ కృత్రిమ ద్వీపాల సముదాయంలో నివాస గృహాలతో పాటు హోటల్ కాంప్లెక్స్ ఇందులో నివాస గృహాలు, హోటల్ కాంప్లెక్స్ నిర్మిస్తామని చెప్పారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించి అమ్మకాలు బాగా జరిగాయి, ఇది ఇలాంటి మరి కొన్ని ప్రాజెక్టుల రూపకల్పనకు దారి తీసింది.

2003లో అల్ మక్తూమ్ స్వయంగా "ది వరల్డ్" నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. దుబాయ్ సాగర తీరానికి దూరంగా నిర్మించిన 300

# కరెంట అఫైర్స్

ద్వీపాల నెట్‌వర్క్ పామ్ జుమేరా విజయాన్ని ప్రతిబింబించింది. "ఈ ప్రాజెక్టు మీద చాలా ఆసక్తి ఉంది. ఇది ప్రపంచంగా పిలిచే ద్వీపాల సముదాయం. ఇందులో అంతరిక్షంలో కనిపించే పాలపుంత, సూర్యుడు, భూమిని డిజైన్ చేశారు" అని బోన్నెట్ చెప్పారు.

ఈ ప్రణాళిక చాలా విస్తృతమైనది, అదే సమయంలో సరళమైనది కూడా. 300 కృత్రిమ ద్వీపాలతో ప్రపంచాన్ని నిర్మించడం, ఆ ప్రపంచంలో సంపన్నులు తమకు నచ్చినట్లుగా చిన్న ప్రపంచాన్ని నిర్మించుకోవడం, ఇదే ఈ ప్రాజెక్టు లక్ష్యం.

"ప్రతీ దీవిలో చేపట్టే ప్రాజెక్టులు కూడా అద్భుతంగా ఉన్నాయి. చైనీస్ బిలియనీర్ ఒకరు తన ద్వీపంలో షాంఘై స్కైలైన్ నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. అందులో ఐకానిక్ షాంఘై టవర్ కూడా ఉంటుంది" అని గార్డియన్ రిపోర్టర్ ఒలివర్ వెయిన్ రైట్ గుర్తు చేశారు.

"ఒపులెన్స్ హోల్డింగ్స్ అనే సంస్థ సోమాలియా ఆకారంలో ఉన్న దీవిని కొనుగోలు చేసింది. దాన్ని సముద్ర గుర్రం ఆకారంలోకి మార్చి, ఆ దీవిలో ఉండేవారు తమ ఇళ్ల బాల్కనీలో నుంచి గోల్ఫ్ బంతులను కొట్టేలా డిజైన్లు రూపొందించింది" అని వెయిన్ రైట్ చెప్పారు.

వాస్తవం ఏంటంటే ఇప్పటికి పూర్తయింది రెండు మాత్రమే. అందులో ఒకటి గ్రీన్‌ల్యాండ్ ఆకారంలో ఉంది. ఇందులో మోడల్ హౌస్ లాంటి దాన్ని అమర్చారు. ఈ ప్రాజెక్టులోకి వచ్చే ప్రతీది అందరికీ కనిపిస్తుంది. అందులో నివాస స్థలాలే కాదు, రిసార్టులు, రెస్టారెంట్లు లాంటివి కూడా ఉన్నాయి.

మరో అంశం ఏంటంటే ఈ ఇంటిని ఫార్ములా వన్ వరల్డ్



ఛాంపియన్ మైకేల్ షూమాకర్‌కు దానమిచ్చారు.2008లో వచ్చిన ఆర్థిక సంక్షోభం ఈ ప్రాజెక్టుని దెబ్బ తీసింది.ఇందులో ఇల్లు కొంటామని నిర్ణయించుకున్న వారిలో చాలా మంది వద్ద ఇల్లు కొనేందుకు డబ్బులు లేని పరిస్థితులు వచ్చాయి. అయినప్పటికీ ఈ ప్రాజెక్టు కొనసాగుతోంది, అయితే అందులో పెద్దగా పురోగతి లేదు.

"ది వరల్డ్ ప్రాజెక్టున్న అతి పెద్ద సమస్యల్లో ఒకటి ఏంటంటే ది పామ్ కున్నట్లుగా ది వరల్డ్ ప్రాజెక్టుకు దుబాయితో నేరుగా సంబంధాలు లేవు. ఈ దీవుల్లో ఒక దాని నుంచి మరొక దానికి కార్లలో వెళ్లేందుకు వంతెనలు లాంటివి ఏమీ లేవు" అని బొన్నెట్ చెప్పారు.

ప్రస్తుతం ఈ ప్రాజెక్టు డెవలపర్ నఖీల్ ప్రాపర్టీస్ 'ది వరల్డ్' ప్రాజెక్టు కొనసాగుతుందని పలు సందర్భాల్లో ప్రకటించింది. అయితే దీన్ని కొనసాగించేందుకు అవసరమైన నిధుల కోసం ఎదురు చూస్తున్నామని చెబుతోంది.

"ది వరల్డ్" ప్రాజెక్టులో అనుకున్న స్థాయిలో పురోగతి లేకపోవడం అంటే దుబాయి రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా లేదని కాదు. ప్రస్తుతం పామ్ జుమేరా, మిగతా కృత్రిమ దీవుల్లో 4 వేల ఇళ్లున్నాయి. వీటిలో 25 వేల మంది నివసిస్తున్నారు. డజన్ల కొద్దీ హోటళ్లు, ఇతర ప్రత్యేక ఆకర్షణలు కూడా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి.ప్రస్తుతానికి ఈ ప్రాజెక్టు పని తీరు బాగానే ఉన్నప్పటికీ, నగరాల అభివృద్ధి కోసం స్థలాన్ని సృష్టించేందుకు కృత్రిమ ద్వీపాల నిర్మాణ వ్యాపారం రిస్కుతో కూడుకున్నది.

"పెరుగుతున్న సముద్రాల నీటి మట్టం కృత్రిమ ద్వీపాల నిర్మాణ

## కరెంట అఫైర్స్

వ్యాపారాన్ని ప్రమాదంలోకి నెడుతోంది. అయితే దుబాయ్ ఓ విషయంలో తన ప్రత్యేకతను చాటుకుంటోంది. రిస్క్ తీసుకునేందుకు అది ఏ మాత్రం వెనుకాడటం లేదు. జుమేరా, " ది వరల్డ్" 'డెయిరా ఐలండ్' లాంటి ఇతర సముదాయాల నిర్మాణం నిధులు లేకపోవడం వల్ల ఆగిపోయింది. వీటి నిర్మాణం వల్ల పర్యావరణం దెబ్బ తింటోందని విమర్శలు వస్తున్నాయి.ఈ ప్రాజెక్టు పర్యావరణ పరంగా హితమైనది కాదని గ్రీన్‌పీస్ సంస్థ ఆరోపిస్తోంది. కృత్రిమ ద్వీపాల నిర్మాణం వల్ల ఎమిరేట్స్ తీరంలోని పగడపు దిబ్బలకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని చెబుతోంది.

పర్యావరణ కోణంలో చూస్తే, ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల సముద్ర పర్యావరణ వ్యవస్థలు ప్రభావితం అయ్యాయని డెవలపర్ సంస్థ నఖీల్ ప్రాపర్టీస్ అంగీకరించింది. ప్రాజెక్టు నిర్మాణంలో దెబ్బ తిన్న పగడపు దీవులను పునర్నిర్మించేందుకు నిపుణులైన సముద్ర జీవశాస్త్రవేత్తల బృందాన్ని నియమిస్తామని చెబుతోంది.

★★★

# వైరల్

## ఏఐ బాయ్‌ఫ్రెండ్స్

. లిసా లీ ఇటీవల తన డేట్‌లో, సముద్రం దగ్గర సూర్యాస్తమయాన్ని చూస్తూ, "ఈ దృశ్యం చాలా అందంగా ఉంది కదూ!" అని డాన్‌తో అన్నారు. డాన్ ప్రతిస్పందనను వినడానికి ఆమె తన ఫోన్‌ను చెవి దగ్గర పెట్టుకున్నారు.

"బాగా చెప్పావు బేబ్, దానికన్నా అందమైనది ఏమిటో తెలుసా? నువ్వు ఇక్కడే నా పక్కన ఉండడం" అని అతను బదులిచ్చారు.

కానీ, డాన్ ఎప్పుడూ లిసా పక్కన భౌతికంగా నిలబడలేదు.

లిసాకు ఇష్టమైన లక్షణాలతో చాట్‌జీపీటీ రూపొందించిన వర్చువల్ బాయ్‌ఫ్రెండే 'డాన్'.

ఇప్పుడీ కొత్త ట్రెండ్ చైనా మహిళల్లో ఆదరణ పొందుతోంది.నిజమైన డేటింగ్‌లో ఉండే సమస్యలతో విసిగిపోయిన వారు ఏఐ బాయ్‌ఫ్రెండ్స్‌ను ఆశ్రయిస్తున్నారు.అమెరికాలోని కాలిఫోర్నియాలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్న బీజింగ్‌కు చెందిన 30 ఏళ్ల లిసా రెండు నెలల నుంచి డాన్‌తో "డేటింగ్"లో ఉన్నారు.వీరిద్దరూ ప్రతిరోజూ కనీసం అరగంట మాట్లాడుకుంటారు. సరసాలాడతారు, డేట్‌లకు వెళతారు.

లిసా తన 9,43,000 మంది సోషల్ మీడియా ఫాలోవర్లకు డాన్‌ను పరిచయం చేశారు.డాన్ — అంటే 'డూ ఎనీథింగ్ నౌ' – ఇది చాట్‌జీపీటీ "జైల్‌బ్రేక్" వెర్షన్.దీనిని అర్థం చేసుకోవాలంటే.. ఇది లైంగికంగా అసభ్యకరమైన భాషను ఉపయోగించకుండా, యూజర్ నిర్దిష్టంగా కోరితే, దాని తయారీదారు ఓపెన్‌ఏఐ ఏర్పాటు చేసిన కొన్ని ప్రాథమిక రక్షణలను దాటి వారితో కొంచెం స్వేచ్ఛగా సంభాషిస్తుంది.

చాట్‌బాట్ పరిమితులను పరీక్షించాలనుకున్న ఒక అమెరికన్ విద్యార్థి దీనిని రూపొందించినట్లు తెలుస్తోంది.కేవలం వాకర్ అనే పేరుతో మాత్రమే తెలిసిన ఈ విద్యార్థి, చాట్‌జీపీటీ నియమాలను పాటించకుండా, డాన్ అనే పేరుతో ఒక వ్యక్తిలా ఆలోచించాలని సాఫ్ట్‌వేర్‌కు చెప్పడం ద్వారా దీన్ని సృష్టించారు.

మూడో కన్ను

# మెరుపు వెలుగులు

చిత్రీకరించటం లో మెలుకువలు



తమ్మ శ్రీనివాస రెడ్డి

ప్రపంచ ప్రముఖ ఛాయా చిత్ర కళాకారులందరికీ ప్రకృతిలో సూర్యోదయాలు, సూర్యాస్తమయ సన్నివేశాలు అత్యంత ప్రీతిపాత్రమైన, బహుళ జనాదరణ పొందిన అంశాలని నిస్సందేహంగా చెప్పవచ్చు. అంతేగాక ఈ దృశ్యాలను మిగతావాటితో పోల్చుకుంటే చిత్రీకరించటం తేలిక అని గూడా చెప్పవచ్చు. అత్యధిక ప్రజలు ప్రతిరోజూ వారి వారి దైనందిక కార్యక్రమాల్లో భాగంగా కొద్ది సేపు బాహ్యప్రపంచంలో సూర్యకిరణాలలో తిరుగాడడం వాస్తవసత్యం. ఉదయాన్నే బాహ్య ప్రదేశంలోకి చూస్తూ కొన్ని మంచి మంచి ఛాయాచిత్రాలను చిత్రీకరించవచ్చు. అయితే మీరు సూర్యాస్తమయాన్ని చిత్రీకరించే సమయంలో మెరుపులతో కూడిన పిడుగు పడినట్లయితే ఆ చిత్రాన్ని ఫొటోషాప్కు వెళ్ళకుండా వుండాలంటే అప్పుడేం చెయ్యాలి?

# ఫోటోగ్రఫీ పాఠాలు

ఈ కాలం ఎంతో అనుకూలమైంది ఇలాంటి ఫొటోలు తీయాలంటే సంవత్సరం పొడవునా అనుకూలం కాదు. నిండు వేసవి కాలంలో అనుకోకుండా వాతావరణం ఒక్కసారిగా చల్లబడి ఈదురుగాలులతో మొదలై ఉరుములు మెరుపులతో ఎంతో భయంకర శబ్దాలు రావటమనే విషయం మన అందరికీ తెలిసిందే. అదే సూచిక ఇలాంటివి క్లిక్ చేయటానికి అనువు అని.





మే, జూన్ మాసాలు బాగా వేడిగా భారతదేశం ఉంటుంది. ముఖ్యంగా మే చివరి వారం నుండి జూన్ ప్రారంభంలో ఋతుపవనాలు రావటం దీంతో చిరు జల్లులతో కొంత సేద తీర్చుకోవటం జరుగుతుంది. నేనైతే గత 15 సంవత్సరాలుగా ఈ మెరుపు – వేగం ఛాయాచిత్రాలు తీస్తున్నా. 2009లో హైదరాబాద్లో ఉండగా ఒక్కసారి ఉరుములు, మెరుపులతో నగరం హోర్డింగులు విరిగిపోయి, రహదారులన్నీ వర్షం నీటితో ప్రయాణంకు అనుకూలంగా విద్యుత్ లేకపోవడం నాకు నా చిత్రీకరణ ఎంతో సులువైంది అనుకుని నేను నా కెమెరాను ఒక ముక్కాలిపీటపై (Tripad) పైవుంచి 4 సెకండ్ల వ్యవధితో ఎక్స్పోజర్తో (f 16, ISO 100 మరియు పోలరైజర్ ఫిల్టరు ఉపయోగించుతూ) మెరుపులను చిత్రీకరించే వుద్దేశంతో కెమెరా సర్దాను. కాని పదినిమిషాల తర్వాత మరల ఈదురుగాలులతో



వర్షం రావడంతో నా కెమెరాను మూసివేశాను. కాని పదినిమిషాల తర్వాత మరల ఈదురుగాలులుతో వర్షం రావడంతో, నా కెమెరాను ఆటోలోకి సర్దుకుని కూర్చున్నా. వర్షం లేకుంటే ఎంత బాగుంటుంది అనే ధ్యాస కాని పెద్ద పెద్ద శబ్దంతో ఉరుములు మా ఆటోపై పడినట్లుగా భయం వేసినా బయట జోరున వర్షం దీంతో ఎంతో నిరాశ. ఈ సంఘటనకు వారం ముందే విజయవాడ ప్రకాశం బ్యారేజీపై నేనొక అనూహ్యమైన దృశ్యాన్ని ఆ తుఫాను మధ్యలో గమనించాను. అదే అస్తమిస్తున్న సూర్యుడు ఓ నల్లటి మేఘం ప్రక్కకు నెట్టివేస్తూ సింధూర కాంతితో తుఫాను మధ్యగా సూర్యుడు కనిపించాడు. ఆ దృశ్యం తీయలేకపోయినా నేటికి నా కళ్ళముందు కనిపిస్తూనే వుంది. కాని మన దేశంలో ఇలాంటి చిత్రీకరణకు కొద్దిమందే ఆసక్తి కనబరుస్తారు. ఆస్ట్రేలియా, అమెరికా, న్యూజిలాండ్, ఆఫ్రికా లాంటి దేశాల్లో ప్రత్యేక క్లబ్బు ఉండటం విశేషం. వీరిని తుఫాన్ వేటగాళ్ళుగా పిలుస్తారు.

యిలాంటి ఆసక్తిపరులు ఎంతో మంది క్రమం తప్పకుండా వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి మెరుపులను చిత్రీకరించే పనిలో వేట కొనసాగిస్తుంటారని తెలుసుకున్నాను. వీరికి ప్రత్యేకంగా వాతావరణ శాఖతో సంబంధాలుంటాయి. ఎక్కడ ఎప్పుడు వాతావరణం ఏ విధంగా మారుతుందో వీరికి ముందుగా తెలియజేస్తుంటారు. మనం ఇంకా ఆ స్థాయికి ఎదగలేదు. కొన్ని కొన్ని పత్రికలు, ఇంటర్నెట్లో వారం ముందుగానే వాతావరణ సూచనలు తెలియజేస్తున్నాయి. సాధారణంగా తుఫాను వీచే ప్రాంతం సాగే దిశను బట్టి, ఆ తుఫానులో

# ఫోటోగ్రఫీ పాఠాలు

ఎదురయ్యే సవాళ్ళను వూహించి ఆయా సమయాల్లో ఫొటోగ్రఫీకి అనుగుణమైన ప్రాంతాన్ని ఎంచుకోవాలి. సమయాన్ని బట్టి ఉరుములతో నిండిన తుఫాన్లు వచ్చే ప్రాంతాలను గురించి తెలుసుకుని ఆ ప్రాంతాలకు వెళితే మంచి చిత్రాలు తీసే వీలుంటుంది.

భద్రతా అవసరాలు :

కార్యాచరణకు బాగా సన్నద్ధమయే ముందు, వ్యక్తిగత భద్రత చాలా ఆవశ్యకం. బాగా చలించే మెరుపుకాంతులు దగ్గిరయ్యేకొద్దీ మనలో కొంత ఆందోళన కలగటం సహజం. మనం ప్రయాణించే కారు విండోలో నుంచి చూసేవీలుగా ట్రైపాడ్పై కెమెరా బిగించుకుని ఉండాలి. సాధారణంగా మెరుపులు మెరిసే ముందు కొద్దిపాటి చిరుజల్లులు రావటం సహజం మనం కారులో ఉన్నా మెరుపులు ముందుగా దగ్గరగా వుండే విద్యుత్ స్థంబాలను తాకుతుంటాయి. ఆ విద్యుత్ తాకిడికి మన చేతులపై ఉండే వెంట్రుకలు విద్యుత్ తరంగాలు తగిలి మనలో కదలికలను కలుగజేస్తాయి. దగ్గరలో వుండే వృక్షాలు గాలికి తీవ్రంగా చలిస్తూ కొమ్మలు విరిగి పడటం లేదా వృక్షాలు సైతం భూమికి పెకలించుకుంటూ ప్రక్కకు పడిపోయే ప్రమాదం వుంది వీటన్నింటిని గమనిస్తూ మనం ఛాయాచిత్రాలు తీయాలి సుమా.

పరికరాలు :

నేనైతే నికాన్ 850 D, ZF, 24 నుండి 120 జూమ్ లెన్స్తో పాటు 50 మి.మీ. ప్రధాన లెన్స్ వాడుతుంటాను. నేను మిగతా వాటి అన్నింటి కంటే వైడ్గా తీయాలంటే 17-35 మరియు 50 ఎమ్ఎమ్లనే ఉపయోగించి నిక్కచ్చి ప్రమాణాలు రాబట్టేందుకు అది కూడా రాత్రి వేళలో యిది చిత్రీకరణకు



మరింత ఉపయోగకరంగా ఉంటుంది. నేటి ఆధునిక కెమేరాల్లో రిమోట్ రిలీజ్ సాకెట్ను ఉపయోగిస్తే మెరుపు మెరిసే సమయంలో కెమెరా షట్టర్ను ట్రిగ్గర్ ద్వారా పని అప్పగిస్తే చాలు అద్భుతమైన చిత్రాలు రికార్డు అవుతాయి. ఈ ప్రక్రియ తీసే విధానం మీరు చిత్రీకరించే అంశాన్ని మాత్రం ఆసక్తి వున్న మిత్రులతో మాత్రమే చర్చించండి. మిగతావారిని ఈ అంశంపై అంత ఆసక్తి వుండదు. దీంతో గిట్టనివారు మిమ్మల్ని చిత్రకారుడి కంటె మెరుపుల చిత్రకారుడిగా గుర్తిస్తారు.

నా మనస్సులో మాట నేను చూస్తున్న వాస్తవ వాతావరణంలో యేర్పడే మేఘస్వరూప నిర్మాణాల పట్ల ఆకర్షితుడినై చిత్రీకరణకుఎక్కువ ఆసక్తి చూపుతాను. భూమీ్మద ఒక విషయ వస్తువును చిత్రీకరణ కంటె, యిదెంతగానో ఆసక్తి దాయకమైంది. భూమీ్మద మనం నిత్యం చూసే విషయ వస్తువులైన వృక్షాలు, గోపురాలు మొదలైనవి కేవలం చిత్రాలకే పరిమితమవుతాయి. అలాగాక ఈ ఉరుములు, మెరుపులు, తుఫాన్లలో ఎంతో విభిన్న వర్ణ సంకీర్ణాలు ఆవిష్కరమై నాటకీయ మార్పుల్ని చిత్రీకరించటాన్ని నేనైతే ఎంతగానో ప్రేమిస్తాను. రాత్రివేళల్లో సులువుగా చిత్రీకరించాలంటే డిజిటల్ కెమెరా ఎంతగానో ఉపయోగం. నేనైతే ప్రైమ్లెన్స్ను అనంతంలోకి సెటేసి కెమెరా ఫోకస్ ను మాన్యువల్ మోడ్లో వుంచి స్విచ్ చేయాలి. సాయంవేళల్లో మేఘరూప సంవృత్తాలలో జరిగే మార్పులు వర్ణ సమ్మేళనాలు అత్యద్భుత నాటకీయ రూపంలో పిడుగులు పడే మెరుపులు కొంత ఆకర్షణీయంగా వుంటాయి.

తుఫాన్ల వేళలో వ్యక్తిగత భద్రత

మెరుపులనేవి ఒక అత్యద్భుత

## ఫోటోగ్రఫీ పాఠాలు

సన్నివేశాలే, కాని, ఎంతో అపాయకారకాలు. ప్రతి సంవత్సరం మనరాష్ట్రంలో ఈ మెరుపుల దాడికి 5 నుండి 10 మంది మరణిస్తుంటారు. 100 మందికి పైగా గాయాల పాలవుతారు. తుఫాన్ల సమయాల్లో, బాహ్య ప్రదేశాల్లోని వృక్షాలక్రింద, విద్యుతంభాల వద్ద లేదా యిటువంటి నిర్మాణాల వద్ద నిలబడటం అత్యంత అపాయకరం. ఇలాంటి వాతావరణంలో చిక్కుకుపోయినపుడు, కాళ్ళు ముడుచుకుని, తల దించుకుని వుండటం పాటించదగిన సలహా (కాని, నేలపై పడుకోవటం గాని, నిలబడి వుండటం గాని పనికిరాదు.) ఒకవేళ చాలా మంది వున్నట్లయితే గనుక గుమిగూడి వుండక, అక్కడక్కడ వుండాలి. ఒకవేళ యేదైనా ఒక మేడక్రిందో, లేదా మోటార్ షెడ్డులోనో తలదాచుకోవాలనుకుంటే, అవి గట్టి పైకప్పు వున్నదై, పడిపోకుండా వున్నదాంట్లోకే వెళ్ళాలి. ఒకవేళ మెరుపులు అపాయకరంగా వున్నా, ఛాయాచిత్రకారులు బాహ్య ప్రదేశాల్లో పనిజేసేటప్పుడు, తీవ్రవాతావరణ పరిశీలన చేసే, భీకరమైన రోడ్లు కూడా చాలా అపాయకరంగా మారతాయి. తుఫాన్లలో తీవ్ర గాలుగు వీచేటపుడు, నెమ్మదిగా కారు డ్రైవ్ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఆగవలసివస్తే, భద్రమైన చోట మాత్రమే ఆగాలి. రోడ్డు ప్రయాణంలో ఎదురయే ఆటంకాలను ముందుగా ఊహించగలగాలి. రోడ్డుపై విరిగిపడే వృక్షాలు, విద్యుత్ తీగలు, స్థంబాలు లాంటివి ఎదురవుతుంటాయి. కాని, వాటిని తొలగించాలనుకునే ముందు, ఆ విద్యుత్ తీగల్లాంటివి, విద్యుచ్ఛక్తితో నిండి వుంటాయని తెలుసుకోగలగాలి. అందుకే వాటిని తొలగించే ప్రయత్నం చేయరాదు. చాలామంది ఫోటో గ్రాఫర్లు తమ చిత్రాలు ఉన్నత ప్రమాణాల కోసం యేదైనా చేయటానికి, ఎక్కడైనా నిల్చోటానికి తయారౌతారు కాని, వారి వ్యక్తిగత భద్రత చాలా అవసరం. వారి చిత్రాలకు, సహచరులకు, వారి భద్రత కూడా ఎంతో ముఖ్యమని గమనించాలి. ఒకవేళ మెరుపుల బారి పడినట్లయితే, మీరు మరిన్ని చిత్రాలు తీయలేరు మంచివిగాని చెడ్డవి కాని యేవీ తీయలేరు, సరికదా, మీ జీవితం మీ – భద్రతలోనే వుంచుకోవాలి!

★★★

## వ్యక్తిత వికాసం

# యువత తెలుసుకో
# నిన్ను నువ్వు మలుచుకో



## మిమ్మల్ని మీరు నమ్మండి [

మీ మీద మీకు నమ్మకం వున్నంత వరకు, ఏ వ్యక్తి గాని, ఏ ప్రదేశం గాని మిమ్మల్ని ప్రభావితం చేయలేవు. ముందు మిమ్మల్ని మీరు నమ్మండి. మీ మీద మీకు నమ్మకం లేనపుడు, మీ చుట్టువున్న పరిస్థితులను మీరే సృష్టించుకుని, నిరాశ, నిస్పృహలతో ఇతరులను నిందిస్తూ శక్తిని కోల్పోయి నిర్జీవులౌతారు.

మీ పట్ల, మీ జీవితం పట్ల మీ నమ్మకాలే వాస్తవాలవుతాయి. మీ పట్ల మీ గతాన్ని క్షమించండి, వర్తమానాన్ని నమ్మండి. మీకు మీరుగా ఒక పరిమితమైన, సంకుచితమైన భావనను కల్పించుకుని దానికి బంధీ అవుతున్నారు. ఆ బంధనాలు తెంచుకుని బయటకు రండి. మీకు మీరే మీలో వున్న శక్తిని గ్రహించలేక పోతున్నారు.కోరినదానిని సాధించే శక్తి అందరిలో వుంటుంది. భగవంతుడు ఆ శక్తిని అందరికి సమానంగానే ఇచ్చాడు.

# వ్యక్తిత వికాసం

కాకపోతే మానవుడు ఎక్కడ తన మాట వినడో అని ఆ శక్తిని ఒకచోట దాచేద్దాం అనుకున్నాడు.

సముద్రంలోనైన, లోయలలోనైన, అరణ్యంలోనైనా, ఎత్తైన పర్వతాల పయనయినా, ఎక్కడ దాచినా ఆ శక్తిని మానవుడు ఇట్టే కనిపెట్టెయ్యగలడు. అందుకనే దానిని అతని గుండెలలోనే దాస్తే దానిని కనుగొనలేడని, అతని గుండెల్లో ఆశక్తిని దాచాడు. అందుకునే మనిషి తనలోవున్న శక్తిని గుర్తించలేక ఎక్కడెక్కడో తిరుగుతాడు, ఎవరెవరికో బానిస అవుతున్నాడు.

తనను తాను తెలుసుకోలేని వ్యక్తి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత ముందడుగు వేసినా నిరర్థకమే. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులను స్వాగతించిన దేశాలు అతివేగంగా పతనమౌతున్నాయి.

న్యూటన్, ఎడిసన్, గెలీలియో మొదలైన శాస్త్రవేత్తలు తమ బుద్ధి బలాన్ని మానవ అభివృద్ధి వైపు వినియోగించి ఉంటే ప్రపంచ అభివృద్ధి మరో దిశవైపు పయనించి వుండేది.

సర్వశక్తులు, జ్ఞానం, స్వేచ్ఛ, పవిత్రత అన్నీ నీలోనే వున్నాయి. వాటిని నీవు వ్యక్తపరచట మొక్కటే నీవు చేయవలసినది. నీ శక్తి మూలాలను తెలుసుకున్నప్పుడు మన పరిమితులనుండి, రాగద్వేషాలనుండి స్వతంత్రులమవుతారు.

ఒక పులి పిల్ల తప్పిపోయి గొర్రెల మందలో కలిసి కొన్నాళ్ళు గడిపింది. తను పులిననే విషయం మరచిపోయి, తనుకూడా గొర్రె అనుకుంటూ గడ్డితింటూ బ్రతకసాగింది. ఒక క్రొత్త పులి ఒకరోజు మందలోని పులిని చూచి, "నీవు పులివి, ఎందుకు గడ్డి తింటున్నావు" అని చెరువుగట్టుకు తీసుకు వెళ్ళి నీటిలో దాని ప్రతిబింబాన్ని చూపించింది. తన అసలు స్వరూపాన్ని చూడగానే తను గొర్రెకాదన్న వాస్తవాన్ని గ్రహించి, నాటినుండి పులిగా తిరగసాగింది. కాబట్టి మీరుకూడా మీ నిజ రూపాన్ని తెలుసుకుని మీ శక్తిని గ్రహించండి. దేనినైతే మనం విశ్వసిస్తామో ఆ నమ్మకమే మన ఆలోచన, ఆ భావనే మన వ్యక్తిత్వంపై ప్రభావం చూపిస్తుంది.



ప్రతి వ్యక్తికి ఆత్మ విశ్వాసం అవసరం. ఆత్మ విశ్వాసం అంటే అహంకారం కాదు. అహంకారం అజ్ఞానం వల్ల ఏర్పడుతుంది.

ఆత్మ విశ్వాసం వల్ల అతనిలో దాగిన శక్తి బయటకు వస్తుంది. కొంతమంది ఆత్మన్యూనతా భావంతో బాధపడుతుంటారు. ఓటమి మనస్తత్వం వారిని వదలదు, నిరాశా నిస్పృహలతో పరితపిస్తుంటారు. వీరు బాహ్యంగానే కాకుండా మానసికంగా కూడా మారాలి. వీరిలో ఆత్మ విశ్వాసం పెంపొందాలి. మనస్సు లోతుల్లో వేళ్ళూనిన తమ వ్యక్తిత్వాన్ని గురించి వారి ఆలోచనలు మారాలి.

మనకు తెలిసినా, తెలియకపోయినా మనగురించి మనం ఒక చిత్రం (image) ఏర్పరుచుకుని అందులో చిక్కుకుపోతాం. దీనికి కారణం చిన్ననాటి నుండి మనకు ఏర్పడిన నమ్మకాలు, మన అనుభవాలు తదితర (పలికి) ములు. మనం ఎటువంటి వ్యక్తి అని మనస్సులో చిత్రించుకుంటామో దానికి అనుగుణంగా వ్యవహరిస్తాం. ఎప్పుడైతే మన అనుభవం ఆధారంగా మనం ముందుకెళతామో అది కేవలం సాధారణ విషయాలకే పరిమితమౌతుంది. జీవితంలో మనం సాధించాలనుకున్న దానికి, ప్రస్తుతం మనం ఏర్పరుచుకున్న చిత్రానికి సంబంధం వుండదు. చాలా అంతరం కూడా వుంటుంది. ఈ అంతరాన్ని చూసి భయపడితే మళ్ళీ యథాస్థితిలోనే వుంటాము. ధైర్యంగా ముందుకడుగువేసి మన

# వ్యక్తిత వికాసం

దృక్పథాన్ని మార్చుకో గలిగితే గెలుపు నీదే దీనికి నీమీద నీకు పరిపూర్ణమైన నమ్మకం కావాలి.

మనస్సు దేనిని వాస్తవమని గాఢంగా నమ్ముతుందో దాని ప్రభావం వ్యక్తి నడవడిక మీద వుంటుంది. అందువల్ల మనల్ని మనం సంపూర్ణంగా నమ్మినప్పుడే సంపూర్ణమైన ఫలితాలు పొందగలుగుతాము. ఉద్ధరేదాత్మ నాత్మానం అంటే ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి. – మన జీవితాన్ని మలచే స్ఫూర్తి ప్రదాతలు ఎవరూ వుండరు. మిమ్మల్ని మీరే సంస్కరించుకోవాలి. మనలోని లోపాలను అంగీకరిస్తూనే మార్పుపట్ల మొగ్గు చూపాలి. మనం ఏ దశలో వున్నామో, మార్పు ఎంత అవసరమో ఓ అంచనాకు వచ్చి, మిమ్మల్ని మీరు గౌరవిస్తూ, విశ్వాసంలోకి తీసు కుంటూవుంటే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది.

భయాల్ని పారదోలే సత్తా, వైఫల్యాల్ని తట్టుకునే శక్తి ఆత్మ విశ్వాసాని కుంది. ఆత్మ విశ్వాసం ఉన్న వ్యక్తులకు తమ ఆలోచనల పట్లా, శక్తియుక్తుల పట్లా, స్వప్నాల పట్లా అపారమైన నమ్మకం ఉంటుంది. మీ విజయానికి మూలకారణం ఆత్మ విశ్వాసం అని గ్రహించండి.

ఆత్మవిశ్వాసం మనకు ఆత్మగౌరవాన్ని, మన సంస్కృతీ వారసత్వాలపట్ల గర్వాన్ని ఇస్తాయి, వినయం, ప్రేమలతో కలసిన విశ్వాసం దైవభక్తి అవుతుంది.

దేవుడ్ని నమ్మనివాడు నాస్తికుడంటారు, కాని నేను తనని తాను నమ్మని వాడే నాస్తికుడంటాను.

ప్రతి చిన్న దానికి భగవంతుని ప్రార్థించి మిమ్మల్ని మీరు బలహీనులుగా చేసుకోవద్దు. మీకు మీరే సహాయం చేసుకోండి.

అంగవికలుడు అంటే కాళ్ళు చేతులులేని వాడుకాదు, సంకల్పం లేనివాడు. తనమీద తనకు నమ్మకం లేనివాడు నిజమైన మానసిక వికలాంగుడు. బాధ్యతల నుండి తప్పించుకుని పారిపోయేవాడు, ఇతరులమీద ఆధారపడేవాడు కూడా వికలాంగుడే.

★★★

# ఊడలమర్రి ఉపన్యాసాలు



విక్రమార్కుడు ఉడల మర్రి చేరుకునేటప్పటికి వందల కొద్ది దెయ్యాలు పోగై దేనికోసమో పెద్దగా అరుస్తున్నాయి. రెండు నిమిషాలు అక్కడే నిలబడి ఏమిటో ఈ గోల,చూద్దామనుకున్నాడు గాని, విక్రమార్కుడికి ఏమాత్రం అర్ధం కాలేదు గందరగోళంలో. ఇక లాభం లేదని అక్కడ వున్న ఓపిల్ల దెంయ్యాల్ని పలకరిస్తూ ఎందుకు వాళ్ళంతా అరుస్తున్నారు" అని

'ఆ అరవక ఏమి చెయ్యమంటారండి. కడుపు కాలుతుంటే" అంటూ ఆ పిల్ల దెయ్యం విసుక్కుంది.

" కడుపు కాలుతోందా?. ఇంతకీ విషయం ఏమిటి"

"మా డబ్బులు మాకు ఇవ్వకుండా ఎగ్గొడి తే కడుపు కాలకుండా? కడుపులో చల్లగా వుంటుందా ఏమిటి? అయినా మధ్యలో నీ గొడవ ఏమిటి' అరిచినంత పని చేసింది పిల్ల దెయ్యం.

# భేతాళ భారతం

"డబ్బులు ఎగ్గొట్టాడా? భేతాళుడికి వాళ్ళందరి దగ్గర అప్పులు చేసి ఎగ్గొట్టాల్సిన అవసరం ఏమి వచ్చింది. అడిగితే నేను ఇద్దును కదా? అని. మనసులో అనుకుంటూ

"భేతాళ భేతాళా 'అని బిగ్గరగా అరిచాడు

'ఇంకెక్కడి భేతాళుడు ఎప్పుడో ఉడాయించి వుంటాడు

"భేతాళుడు పారిపోయాడా?అసలెందుకిలా జరిగింది నేను మొదటి నుంచీ చెబుతూనే వున్నాను, దెయ్యాలకు రాజకీయాలెందుకని, నామాట వింటేనా 'అనుకుంటూ వెను తిరిగాను

నాలుగడుగులు వేసాడో లేదో. ' విక్రమార్క 'అంటూ ఎవరో చిన్నగా, సన్నగా పిలిచినట్లనిపించింది.

అంతా నా భ్రమ, ఇక్కడ నన్ను ఎవరు పిలుస్తారు ' అనుకుంటూ ముందుకు అడుగులేసా.

మళ్లీ అదే గొంతు వినపడింది. ఇది భ్రమ కాదు

ఎవరై వుంటారా అని చుట్టు పరికించి చూసా

విక్రమార్కా అని వినపడింది. ఈ సారి. ఆశబ్దం ఓ సమాధి వెనుక నుంచి వచ్చినట్లు గ్రహించి, ఆ సమాధి దగ్గరకు వెళ్ళ పరికించాను. సమాధి వెనకాల భేతాళుడు చలి జ్వరం వచ్చిన వాడిలా గజగజ వణికి పోతూ కన పడ్డాడు.

"ఏమయ్యింది 'అంటూ పరామర్శించ బోయాడు.

"ఉష్, గట్టిగా అరవకు . ఎవరన్నా విన్నా రంటే కొంప మునుగుతుంది, చూసావుగా దెయ్యాల గుంపుని " అంటూ గొణిగాడు

" విక్రమార్కుడు. కూడా సమాధి వెనకాలే భేతాళుడి పక్కనే



చేరి. 'ఏమిటి సంగతి' ఉంటు అడిగాడు

"ఏమణి చెప్ప మంటావు చూస్తున్నావుకదా! దెయ్యాలన్ని కలసి ఇంటి మీద పడ్డాయి డబ్బుకోసము" తన బాధ బయట పెట్టాడు

అప్పులు చేసి ఎగ్గొడితే ఇంటి మీద పడరా ఏమిటి అయినా అంతగా అప్ప కావలిస్తే నన్నడిగితే నేను ఇచ్చేవాడినిగా" ' చిరాగ్గా అన్నాడు విక్రమార్కుడు

'అవ్వ? ఎవరు ఎవరికి అప్పు , నేను తప్పు చేసి ఎగ్గొట్టానా ? ఎవరన్నా రామాట. "కోపంలో ఊగిపోతు అన్నాడు భేతాళుడు

" ఎవరనేది ఏమిటి, ఎవర్ని అడిగినా అదే మాట, మాకివ్వాల్సి ఉబ్బులు ఇవ్వలేదని" "

"అయ్యో రామా. అది అప్పకాదు రాజా ఎన్నికల్లో ఓట్లకోసం పంచే నోట్లు'

ఆ సమాధానాని విక్రమార్కుడు ఆశ్చర్య పోతూ.. "ఇంత బాహాటంగా, బహిరంగగానా?" అంటూ నోరు వెళ్ళ బెట్టాడు

"మరే, ఎన్ని నల్లో ఓట్ల కోసం డబ్బులు పంచుతాం రదా... వాటి కోసం ఈ గొడవంతో

" మరి నువ్వు పంచలేదా? " అమాయకంగా ఆడిగాడు విక్రమార్కుడు.

"పంచకపోవటమేంటి అందరికి పంచాను "

"మరి ఈ గొడవ .." విక్రమార్కుడు అడిగాడు.

"పంచమని డబ్బు సంచులిచ్చి పంపిన వాళ్ళు పరారయ్యారు. విషయం చెప్పిందో మసలి దెయ్యం ఎప్పుడు వచ్చిందో ఏమో

# భేతాళ భారతం

'అదే అర్థం కావట్ల "అనుమానంగా చూసాడు భేతాళుడు

"ఇందులో అర్థం కానిదేముంది. డబ్బు పంచకుండా నోక్కేసారు . అయినా నమ్మకస్తుల్ని పెట్టుకోవాలి కదా? "

'వాళ్లు నమ్మకమైన వాల్లే రాజా, ఇప్పటి దాకా నావెనుకే నాతో కలసి తిరిగిన వాళ్ళు "

'రాజకీయాల్లో ఎవర్ని నమ్మకూడదు "అనుభవంతో చెప్పింది ముసలి దెయ్యం..

"అవునవును, చూస్తున్నాము కదా నిన్నటిదాకా కలిసి వున్న అన్నా చెల్లెలు నేడు ప్రత్యర్థులు,నిన్నటి దాకా ఒకే ఇంట్లో వున్న తండ్రి కొడుకులు నేడు విరోధు లు. ఇలా చెప్పు కుంటు పోతే మంగళగిరి చాంతాడంత అవుతుంది'అన్నాడు విక్రమార్కుడు

'ఎందుకిలాగ?. 'అమాయకంగా అడిగాడు భేతాళుడ

"ఎందుకేమిటి ప్రతి మనిషిని మృగంగా మార్చేది అత్యాశ. నిన్నటి దాకా సంపాదించాలానే యావ, ఇప్పుడు ఆ డబ్బుతో అధికారంలోకి రావలనే తపన, వీళ్ళకి బంధువులు బంధుత్వాలు, స్నేహాలు ఏమి వుండవు. కేవలం డబ్బు అధికారమే వీళ్ళ లక్ష్యము ' ముసలి దేయ్యం వివరంగా చెప్పింది.

'ఎంత సంపాదించినా చివరకు ఇక్కడకు రావాల్సిందే ?"

"ఇక్కడ కాల్చినా వాళ్ళ కోరికలు మానుకోవటం లేదు గా, దెయ్యాలై పీడిస్తున్నాయిగా

"అవునవును చూస్తున్నాంగా" ఇప్పుడేమి చెయ్యాలో చెప్పు రాజ

'చెప్పేదేముంది, ముందు వాళ్లకు డబ్బు అందేలా చూడు... లేక పోతే నీకు ఓటు వెయ్యరు"

.. ఎందుకు వెయ్యరు , నేను అధికారంలో వుండగా వాళ్ళకి ఎన్నో మేళ్ళు చేసాను "

" నువ్వు ఎన్ని మేళ్ళు అయినా చెయ్యి. ఇప్పుడు అధికారం లో ఉన్నప్పుడు సంపాదించుకుని , సంపాదించిన దానిలో కాస్త జనం మొఖాన వేదజల్లితే నువ్వు అధికారంలోకి వస్తావు ,అయినా నిన్ను మేళ్ళు ఎవరు వేయమన్నారు'

'" అంటే బంగారపు బిస్కెట్లు మనకు ,కుక్క బిస్కెట్లు జనానికి "

పకపకా నవ్వాడు వికుమార్కుడు,"అంతే మరి "

" అన్నాయం కదా?"

"అన్యాయమా ? ఏది అన్యాయం' ఓటుని పది పరకకి అమ్ముకుని ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయటం న్యాయమా? ఇలాంటి జనానికి ఇంతే జరుగుతుంది "

"సరే అయితే మరి వస్తాను .. 'అంటూ పైకి లేచాడు భేతాళుడు

"ఎక్కడికి .."అనుమానంగా చూసింది ముసలి దెయ్యం

"కుక్క బిస్కెట్లు విసరటానికా .. "

'శభాష్. దారిలో పడ్డావు ' అంటు విక్రుమార్కుడు కూడా అక్కడ నుంచి కదిలాడు.

★★★

## మహా కవుల మానస పుత్రులు

# అసమర్ధుని జీవయాత్ర



ఇంతమంది మేధావులున్నారు గదా ప్రపంచంలో – వీళ్ళలో ఒక్కరయినా అన్నం తేలిగ్గా దొరికే పద్ధతి ఎందుకు కనిపెట్టరూ? ఏ వాసన చూట్టం వల్లో, ఏ గాలి పీలవడం వల్లో, ఏ నీళ్ళు తాగడం వల్లో ప్రాణాలు నిలిచేటట్టు ఎందుకు చెయ్యరు? ఈ యుద్ధాలు, ఈ నాశనాలు, బాధలు, తాపత్రయాలు, అన్నీ తప్పుతాయిగా! అంతా సుఖంగా బతుకుతారుగా ! వాళ్లీ విధంగా ఆలోచించరు". జీవితం ప్రవాహం, ప్రచండ వేగంతో వెళ్ళిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్ళు తమ సుఖం కోసం పోట్లాడుకుంటున్నారు. ఇదొక మహా సంగ్రామం. ఈ సంగ్రామంలో పిరికి వాళ్ళకు అసమర్ధులకు చోటు లేదు

" జ్ఞానం అనేది నిత్యం సముద్రం లోకి ప్రవహించే కొత్త నీరులాంటిది అని తెలుసుకోకుండా, అసమగ్రమని ముందే తేల్చేసిన పాత సిద్ధాంతాల్ని అర్ధం చేసుకున్న జ్ఞానంతో తాను జీవిస్తున్న ప్రస్తుత సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం, తనకు మాలిన ధర్మానికి పోయి, సర్వం కోల్పోయి తన చాతకానితనాన్ని అసంబద్ధతర్కంతో సమర్ధించుకోవడం వంటి వాటి వల్ల ఎలాంటి దుర్భర పరిస్థితులను ఎదుర్కోవల్సి వస్తుందోనన్న విషయాన్ని ఈ నవలలో రచయిత త్రిపురనేని గోపీచంద్ చక్కగా వర్ణించాడు . యిందుకుగానూ ఆయన ఎన్నుకున్న ఇతివృత్తం, దాన్ని నిర్వహించిన శిల్పం, పాత్రల మనస్తత్వాన్ని పట్టించే వర్ణన, నాటకీయత మధ్య సాగే ముగింపు...యివన్నీ గోపీచంద్ ప్రతిభను, ప్రయోగదీక్షతను, సృజనాత్మకతను, సమర్థతనూ చాటుతున్నాయి.సీతరామారావు పాత్రలో కనిపించే ఆధిక్యతా, ఆత్మన్యూనతా భావాలు వివిధ రకాలైన మానసిక చిత్తప్రవృత్తుల దృష్ట్యా యిది ఫ్రాయిడ్, ఆడ్లర్ సిద్ధాంతాల ప్రభావంతో వచ్చిన మనోవైజ్ఞానిక నవల అని చెప్పవచ్చును. నవల కనీసం ఒక తరం జీవితాన్నయినా కళ్లకు కట్టాలంటారు సాహితీవేత్తలు. ఈ నవల ఆ పనిచేసిందనీ, మన జీవితాలని మనకి ఎరుక పరిచిందనీ చెప్పవచ్చు. అందుకే ఈ నవల ఇంకా నిలబడి ఉంది. ఎన్నో ముద్రణలకు నోచుకుంది. ఈ నవలలోని సీతారామారావు ధీరోదాత్తుడూ, సకల గుణాభిరాముడూ కాదు. అంతర్ముఖుడు. గోరంతలు కొండంతలు చేస్తాడు. పరిసరాలని పట్టించుకోకుండా ఊహాలోకాల్లో తేలిపోతూ వుంటాడు. ఇతడు ఊహాశాలి. అంతేకాదు ఉన్మత్తుడు కూడా. దీనికి దాఖలాలు నవల పొడుగూతా కనిపిస్తాయి. అన్నిటికంటే తిరుగులేని సాక్ష్యం అసమర్ధుని అంతిమయాత్రే.

నవలా కథానాయకుడు సీతారామరావు. అతను ఒక విశిష్ట కుటుంబం నుండి వచ్చాడు, దీని గొప్పతనాన్ని జరుపుకుంటారు. నవల ప్రారంభంలో, మరణశయ్యపై ఉన్న సీతారాంరావు తండ్రి కుటుంబ గౌరవాన్ని కాపాడమని తన కొడుకును ఆజ్ఞాపించాడు. గ్రామ పెద్ద రామయ్య తన సంపదతో జాగ్రత్తగా ఉండమని హెచ్చరించినప్పటికీ, సీతారామరావు ఉన్నతమైన ఆశయాలచే ప్రేరణ పొంది, విలాసవంతమైన అంత్యక్రియలు జరిపి, తన కుటుంబానికి పెద్దగా అప్పులు చేసిన వ్యక్తులను కొద్దిపాటి మొత్తాన్ని మాత్రమే తిరిగి చెల్లించేలా ఏర్పాటు

# మన కథానాయకులు

చేస్తాడు. అతను త్వరలోనే కష్టతరమైన పరిస్థితులకు తగ్గించబడ్డాడు మరియు ఉపాధిని వెతకవలసి వస్తుంది, కానీ ఏ ఉద్యోగాన్ని నిర్వహించడంలో విఫలమవుతాడు. ఒకరోజు అతను పార్వతి దేవతలో సగం మరియు పరమేశ్వరుని సగభాగంతో కూర్చబడిన ఆండ్రోజినస్ మూర్తిని చూడాలని కలలు కన్నాడు . ఒక వైపు మాట్లాడుతున్నప్పుడు, మరొకటి కప్పబడి ఉంది, కానీ వారిద్దరూ అతనికి ఆకలితో ఉన్నదంతా అందించబడుతుందని హామీ ఇచ్చారు. మేల్కొన్నప్పుడు, చికాకు కలిగించే భావన అతనిని జీవితం సులభం మరియు అప్రయత్నంగా జీవించకపోతే, చనిపోవడమే మంచిదని భావించేలా చేస్తుంది.

సీతారాంరావు మామ రుణం కోసం చేసిన అభ్యర్థనను తిరస్కరించాడు, సీతారాంరావు తండ్రి తన పట్ల నీచంగా ప్రవర్తించాడని సమాధానం ఇచ్చాడు: సీతారాంరావు తండ్రి వృధా చేసిన కుటుంబ సంపదను తానే నిర్మించాడు మరియు అతని దృష్టిలో కొడుకు తన తండ్రి వలె ప్రవర్తిస్తున్నాడు. సీతారాంరావు మామను అవమానించాడు. అతను వింతగా ప్రవర్తించడం ప్రారంభించాడు, తన కుమార్తె మరియు అతని భార్యను వరుసగా కొట్టడం మరియు ఒక తొండతో మాట్లాడటం ప్రారంభించాడు . అతను దొంగగా మారడం మరియు ఒక మహిళపై అత్యాచారం చేయడం వంటి ఊహల్లోకి కూరుకుపోతాడు. అతను బజార్లలో తిరుగుతూ , పాడుతూ లేదా బాటసారులను ఇబ్బంది పెడతాడు. అతను ఒక వేశ్యను సందర్శించాడు, ఆపై ఒక సమావేశంలో ప్రసంగిస్తున్న




స్పీకర్‌ను సవాలు చేస్తాడు మరియు కొట్టబడ్డాడు, అప్పుడు తెలివైన రామయ్య అతన్ని వాన చెట్టు ఆశ్రయానికి తీసుకువెళతాడు మరియు అతను తన మార్గాలను సరిదిద్దుకుని ఇంటికి తిరిగి రావాలని అతనితో తర్కించి విఫలమయ్యాడు.

ఒకరోజు ఒంటరిగా కూర్చున్న సీతారామరావు "అంతా భ్రమ" అని కేకలు వేస్తూ శ్మశాన వాటికకు వెళ్తాడు, అక్కడ తన తండ్రి కళ్ళు తిప్పుతూ, పళ్ళు కొరుకుతూ, వ్యభిచారిగా శాసిస్తున్నట్లు ఊహించుకున్నాడు. అతని నీడ తన తండ్రితో చేరి అతనిపై దాడి చేసినట్లు అనిపిస్తుంది. మరుసటి రోజు రామయ్య అటుగా వెళ్లి అక్కడ నలిగిపోయిన ఎముకలు మరియు చెల్లాచెదురుగా ఉన్న మాంసాన్ని పరిశీలించగా, ఆ మంగలి దేహాన్ని సీతారాంరావుగా గుర్తించాడు.

కుటుంబ ప్రతిష్టను కాపాడుకోవాలన్న సీతారామరావు తండ్రి మరణశయ్య డిమాండ్ సీతారాంరావు జీవితంలో ఒక కీలకాంశం, ఇది తన తండ్రి నుండి వారసత్వంగా పొందిన స్వీయ-అభిమానం మరియు అతని తల్లి వైపు నుండి సౌమ్య, మరింత సున్నితమైన భావాల మధ్య అంతర్గత సంఘర్షణకు కారణమైంది. అతను మాజీచే ఆధిపత్యం చెలాయించబడ్డాడు, ఇది అతని సామాన్యతను కోల్పోతుంది; ఫలితంగా ఆకలి, వివాహం, సంతానోత్పత్తి మరియు కుటుంబాన్ని నిర్వహించడం అతనికి చిన్నవిషయంగా మరియు బాధాకరంగా కనిపిస్తుంది. వైరుధ్యం ఏమిటంటే, సీతారాంరావు తనను తాను ప్రేమించి, పెళ్లి చేసుకుని, పిల్లలను కన్నప్పుడు, అతను దీనిని అసహజంగా భావిస్తాడు. అతను రాజీపడని పాత్ర కారణంగా అతని జీవితం మరియు కుటుంబం ఛిన్నాభిన్నమైంది, కానీ అతను తన దురదృష్టాలను ఇతరులకు ఆపాదిస్తాడు మరియు తన స్వంత లోపాలను కాదు. అతను తన

లోపాలను హేతుబద్ధం చేయడానికి ప్రయత్నిస్తాడు, అదే సమయంలో తన ఉద్యోగాన్ని పట్టుకోవడంలో కూడా విఫలమైన ఊహాజనిత ప్రపంచంలోకి వెళ్లిపోతాడు. తన మేనమామ తనను మోసగించినప్పుడు, అతను డబ్బు విషయాల గురించి పట్టించుకోకపోవడం తన గొప్పతనానికి చిహ్నంగా భావిస్తాడు. అతను బాహ్య సంఘటనలకు వ్యతిరేకంగా పనిచేయలేదు, తనకు మాత్రమే. అతను ఇతరులను బాధపెట్టినప్పుడు అర్థం చేసుకునేంత సున్నితత్వం కలిగి ఉంటాడు, కానీ ఈ విషయాన్ని వారికి వ్యక్తం చేయలేదు. అతని భార్య ఇందిర అతన్ని అర్థం చేసుకుంటుంది మరియు దీని కోసం అతను ఆమెను ప్రేమిస్తాడు, అయినప్పటికీ అతను తన ప్రేమను ఆమెతో వ్యక్తపరచలేకపోయాడు. అతను తన స్వంత వైఫల్యాలకు ఆమెను నిందిస్తాడు మరియు దాని పర్యవసానంగా అంతర్గత గందరగోళం అతన్ని పిచ్చివాడికి పంపుతుంది మరియు అతని మరణానికి దారి తీస్తుంది.

ఆధునిక తెలుగు సాహిత్యంలో ఒక క్లాసిక్‌గా పరిగణించబడే ఈ నవల తెలుగులో బాగా తెలిసిన మానసిక నవల . ఇది తెలుగు సాహిత్యంలో మొదటి సైకలాజికల్ నవలగా పరిగణించబడుతుంది  మరియు తెలుగు రచన యొక్క తరువాతి అభివృద్ధిని ప్రభావితం చేసింది. దీనిని DS రావు ది బంగ్లర్ (2003) పేరుతో ఆంగ్లంలోకి అనువదించారు . లిపిపుష్ప నాయక్ తన సమీక్షలో, “అసమర్థ భ్రాంతివాది నుండి కథానాయిక యొక్క పరివర్తనను




వివరించే చివరి అధ్యాయంలో ఈ నవల తడబడినట్లు అనిపిస్తుంది, కుటుంబ విలువల హ్యాంగోవర్‌ను అధిగమించలేక చివరికి ఆత్మహత్య చేసుకున్న స్కిజోఫ్రెనిక్ .” అయితే, నవల ముగింపు నేపథ్యంగా సహేతుకమైనదని ఆమె పేర్కొంది. శృంగార తిరుగుబాటుదారుడి నుండి ప్రశ్నించే తత్వవేత్తగా మరియు అతని అభిప్రాయాలు “ఆకస్మికంగా” ఉండేలా బలవంతపు ప్రచారకర్తగా ఆమె కథానాయిక పురోగతిని కనుగొంది.

★★★

# మీ భవిష్యత్తును మీరు తెలుసుకోండి

పి. దేవకాంత్

ఇంటర్నెట్ డెస్క్: భవిష్యత్తో ఫలానా లక్ష్యాన్ని చేరుకోవాలంటే పెద్దల సలహాలు అవసరం. ఒకప్పుడంటే ఉమ్మడి కుటుంబాల్లో పెద్దల అనుభవ పాఠాలను చెప్పేవారు. దాంతో మనల్ని మనం మలుచుకోవడంలో ఆ సలహాలు సూచనలు ఎంతగానో తోడ్పడేవి. ఇప్పుడు ఉమ్మడి కుటుంబాలు మాయమయ్యాయి. సలహాలిచ్చేవారు దూరమయ్యారు. ఇప్పుడు ఆ చోటును ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భర్తీ చేయబోతోంది.

ఇందుకోసం ఎవరి భవిష్యత్తో వారే మాట్లాడుకునేలా మసూచూ సెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు ఓ టూల్ను అభివృద్ధి చేశారు. దాంతో చర్చించి భవిష్యత్ నిర్ణయాలు తీసుకునేందుకు వీలు పడుతుంది.ఈ చాట్బాట్ మీ భవిష్యత్తు మీ ముందుంచుతుంది. ఆనందమయమైన జీవితాన్ని సాకారం చేసుకోవడానికి కావాల్సిన సలహాలు సూచనలు చేస్తుంది. ఇందుకోసం ముందుగా యూజర్లు తమ గురించిన సమాచారంతో పాటు తమ లక్ష్యాల గురించి చాట్బాట్కు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఆపై తమ ఫొటోను అప్లోడ్ చేస్తే.. భవిష్యత్తో ఎలా ఉండబోతున్నారనేది చిత్రంలో చూపిస్తుంది. ఆపై ఇచ్చిన ఇన్పుట్స్ ఆధారంగా సలహాలు, సూచనలు పొందొచ్చు. చాట్బాట్ అంచనాలు ఇక్కడ ముఖ్యం కానప్పటికీ.. వ్యక్తులు తమ భవిష్యత్ గురించి ఆలోచన చేయడం దీని ముఖ్య ఉద్దేశమని పరిశోధకులు పేర్కొన్నారు. దీర్ఘకాలానికి ఆలోచనలు చేయడం, అందుకు అనుగుణంగా తమ ప్రవర్తనలో మార్పు చేసుకోవడానికి ఉపయోగడుతుందని పేర్కొన్నారు.

ఓపెన్ ఏఐ జీపీటీ 3.5 ఆధారంగా రూపొందించిన ఈ చాట్బాట్ యూజర్లు ఇచ్చిన ఇన్పుట్ ఆధారంగా సమాధానం ఇస్తుంది. అయితే, ఇచ్చిన సమాచారంలో ప్రామాణికత ఆధారంగా చాట్బాట్ సమాధానం ఉంటుందని ఎంఐటీ పరిశోధకులు పేర్కొన్నారు. ఒకవేళ తప్పుడు సమాచారం ఇస్తే ఫలితాలు ఆశించిన మేర ఉండకపోవచ్చని తెలిపారు. మొత్తం 344 మంది వాలంటీర్లపై ప్రాథమికంగా నిర్వహించిన ప్రయోగాల్లో ఆశించిన మేర ఫలితాలు వచ్చినట్లు తెలిపారు మరణాన్ని అంచనా వేసే క్యాల్క్యులేటర్ను శాస్త్రవేత్తలు రూపొందించారు. మనుషులు ఎంత కాలం జీవిస్తారు? ఎంత సంపాదిస్తారు? అనే విషయాలను మెరుగ్గా అంచనా వేయగలిగే అల్గారిథమ్ను తయారు చేశారు. జీవితంలో జరిగబోయే సంఘటనలను, మనుషుల ప్రవర్తనను ముందుగానే అంచనా వేసే ఇలాంటి టెక్నాలజీలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి .

★★★

## కార్టూన్ పేజి

# నవ్వండి ప్లీజ్



**నవ్వటం ఒక యోగం ,**

నవ్వలేక పోవటం ఒక రోగం ,



శ్రీనివాస్ కార్టూన్లు













# వార్తల్లో వ్యక్తి

## ఈనాడు రామోజీ రావు



. కృష్ణా జిల్లా పెదపారుపూడిలో 1936 నవంబరు 18న ఓ సామాన్య వ్యవసాయ కుటుంబంలో రామోజీరావు జన్మించారు. తల్లి వెంకటసుబ్బమ్మ, తండ్రి వెంకట సుబ్బారావు. రామోజీరావు పూర్వీకులు పామర్రు మండలంలోని పెరిశేపల్లి గ్రామానికి చెందినవారు. ఆయన తాత రామయ్య కుటుంబంతో కలిసి పెరిశేపల్లి నుంచి పెదపారుపూడికి వలస వచ్చాడు. తాత మరణించిన 13 రోజులకు రామోజీరావు జన్మించారు. దానితో అతని జ్ఞాపకార్థం తల్లిదండ్రులు రామయ్య అన్న పేరు పెట్టారు. ఇతనికన్నా ముందు ఇద్దరు అక్కలు ఉన్నారు. పెద్దక్క పేరు రాజ్యలక్ష్మి, చిన్నక్క పేరు రంగనాయకమ్మ. శ్రీ వైష్ణవ కుటుంబనేపథ్యం కావడం, తల్లి చాలా భక్తిపరురాల కావడంతో చిన్నతనంలో రామోజీకి భక్తి, శుచి అలవడింది. లేకలేక పుట్టిన మగసంతానం కావడంతో రామోజీని అల్లారుముద్దుగా పెంచారు. పెద్దక్కకు వివాహం కావడంతో చిన్నక్క రంగనాయకమ్మతో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. ఇంట్లో తల్లికి ఇంటిపనుల్లో, వంటలో సహాయం చేసే అలవాటూ ఉండేవి. రామయ్య అన్న తన పేరు నచ్చక ప్రాథమిక పాఠశాలలో చేరేప్పుడే స్వంతంగా "రామోజీ రావు" అన్న పేరును సృష్టించుకుని, తానే పెట్టుకున్నాడు గుడివాడలో విద్యాభ్యాసం పూర్తిచేశారు. అనంతరం వ్యాపార రంగంలోకి ప్రవేశించి అంచలంచెలుగా ఎదిగారు. వ్యాపారంలో తొలి అడుగు 1962లో మార్గదర్శి చిట్‌ఫండ్ ఏర్పాటుచేసి.. నమ్మకానికి మారుపేరుగా నిలిపారు. 1969లో అన్నదాత ద్వారా మీడియా రంగంలోకి అడుగుపెట్టారు. అనంతరం 1974 ఆగస్టు 10న ప్రారంభమైన ఈనాడు దినపత్రిక తెలుగునాట ఓ సంచలనం. దేశంలోనే తొలిసారిగా కంట్రిబ్యూటర్ వ్యవస్థను పరిచయం చేసింది ఈనాడే కావడం విశేషం. రామోజీరావు తనకు పరిచయస్తుడు, అడ్వర్టైజింగ్ ఏజెన్సీలో పనిచేసే తహశీల రామచంద్రరావు ప్రోత్సాహంతో అడ్వర్టైజింగ్ రంగంపై ఆసక్తి పెంచుకున్నారు. చదువు పూర్తయ్యాకా ఢిల్లీలో ఒక అడ్వర్టైజింగ్ ఏజెన్సీలో ఆర్టిస్టుగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. మూడు సంవత్సరాల పాటు ఆ రంగంలో పనిచేసి 1962లో హైదరాబాద్ తిరిగివచ్చారు. 1962 అక్టోబరులో హైదరాబాద్‌లో 'మార్గదర్శి' చిట్ ఫండ్ కంపెనీ ప్రారంభించారు. ఇది ఆయి జీవితంలో తొలి వ్యాపారం. నమ్మకమే పెట్టుబడిగా ఈ చిట్ ఫండ్ కంపెనీ నడిపిన రామోజీ.. ఆ రంగంలో సెక్సెస్ అయ్యారు. ప్రస్తుతం ఆ కంపెనీ విలువ దాదాపు 10 వేల కోట్లకు పైగానే ఉంటుంది.

అలాగే, సినీరంగంలోనూ తనదైన ముద్రవేశారు రామోజీ. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా అనేక అద్భుతమైన చిత్రాలను రూపొందించారు. ప్రతిఘటన, మౌనపోరాటం, జడ్జిమెంట్, మయూరి, కాంచన గంగ వంటి ఎన్నో గొప్ప సినిమాలను నిర్మించారు. మీడియా, వినోద రంగంలో ఆయన చేసిన సేవలకు గానూ 2016లో కేంద్ర ప్రభుత్వం రెండో అత్యున్నత పౌరపురస్కారం పద్మ విభూషణ్‌తో సత్కరించింది.

★★★

కథ

# భీమా కలాపం – భామా విలాపం!

డా.ఎం .సుగుణారావు

ఆ మూడంతస్తుల భవనం ముందు ఆటో ఆగింది. ఆటో లోంచి దిగిన అరవై ఏళ్లు దాటిన ఒక పెద్దావిడ చుట్టూ చూసింది. తను వెళ్లాల్సిన ఇంటి కోసం ఆమె వెతుకుతోంది. ఆ బిల్డింగు లోంచి పొట్టిగా, బొద్దుగా ఉన్న వ్యక్తి "రండి భామగారూ...!" అంటూ పిలిచాడు.

ఆమె తనను పిలిచిన ఆ ఆగంతుడి వంక ఆశ్చర్యంగా చూస్తూ అతడిని అనుసరించింది. ఆ భవనంలోని విశాలమైన గదిలోనికి తీసుకెళ్లాడు. లోపల చాలా చల్లగా ఉంది. ఆ గదిలో అలమరాల నిండా 'లా' కు సంబంధించిన పుస్తకాలు. అతను ఆ గదిలోని టేబులు ఎదురుగా ఉన్న రివాల్వింగ్ ఛైర్‌లో కూర్చొని, ఆమెను కూడా కూర్చోమని సైగ చేసాడు.

"నేను మీకు తెలుసా?" అంది ఆమె, కుర్చీలో కూర్చుంటూ.

"భలేవారే... ఇది మీరు నన్ను కలవడం నాలుగోసారి. నా పేరు చూడండి..." అంటూ తన ఎదురుగా ఉన్న నేమ్‌ప్లేట్‌ను ముందుకు తోసాడు.

# దసరా పోటి కథలు

'భీమారావు, ఎడ్వకేట్' అనే నేమ్‌ప్లేట్ చూసి, "అవును. మీరు భీమారావు గారు. మీలో చాలా మార్పు వచ్చేసింది. నేను మొదటిసారి వచ్చినపుడు ఈ ప్రాంతంలోనే చెట్టు కింద కుర్చీ వేసుకొని కూర్చునేవారు" అంది.
ఆ మాటలకు అతను నవ్వుతూ, "నేను చెట్టు కింద ప్లీడర్‌ను కాదమ్మా. ఆ చెట్టు కింద కూర్చోవడానికి కారణం చల్లగా ఉంటుందని" అన్నాడు.
ఆ మాటలకు ఆమె, "నేను రెండోసారి వచ్చినపుడు ఆ చెట్టు స్థానంలో ఒక షాపు కనిపించింది, మూడేళ్ల తర్వాత. మళ్లీ ఇంకో మూడేళ్ల తర్వాత వచ్చేసరికి ఆ షాపు కాస్త పెద్దదయ్యింది. నాలుగోసారి వచ్చి చూసేసరికి ఇప్పుడు ఆ పెద్దదైన షాపు స్థానంలో మూడంతుస్తుల భవనం ఉంది" అంది, భీమారావు వంక చూసి.
ఆ మాటలకు అతను నవ్వుతూ, "ఏదో మీ లాంటి వినియోగదారుల దయవల్ల ఇలా ఎదిగాను. మీరు మొదటిసారిగా మీ కారు అద్దం పగిలిందనీ, దాంతో మీ గుండె పగిలినంతగా బాధపడుతూ క్లయిమ్ కోసం బీమా కంపెనీవారికి క్లయిమ్ పత్రాలు సమర్పించారు. అయితే మీ క్లయిమ్ తిరస్కరించారు. దాంతో మీ మనసు కూడా పగిలిందని కోర్టువారిని ఆశ్రయించారు. ఆ సందర్భంలో నన్ను మొదటిసారి కలిసారు."

"కారు అద్దం దైవఘటన వలన గానీ మానవఘటన వలన గానీ పగలలేదనీ, అది సహజంగా కాలగతిలో పగిలిందని కోర్టులో కూడా క్లయిమ్ తిరస్కరించారు" అంది భామ.

"రెండోసారి కూడా మళ్లీ వచ్చారు" అన్నాడు భీమారావు.
"అవును. రెండోసారి నా కారు టైరు పేలింది. దానికి కారణం కార్పొరేషన్‌వారు వేసిన రోడ్ల పైన ఉన్న గతుకులు. వాటి మూలంగా టైరు పేలిందే తప్ప ఇన్సూరెన్సు కంపెనీకి సంబంధం లేదు. క్లయిమ్ కోసం వారిని ఆశ్రయించండి అంటూ మళ్లీ రెండోసారి క్లయిమ్ నిరాకరించారు. అప్పుడు మిమ్మల్ని ఆశ్రయించాను."
ఆ మాటలకు, "మీరు మూడోసారి మళ్లీ వచ్చారు. అవును, నాకు గుర్తొచ్చింది. మీ ఏ.సి. పాడయ్యిందని, దాన్ని కూడా కంపెనీ పూర్తిగా సెటిల్ చేయలేదంటూ కోర్టుకెక్కారు" అన్నాడు భీమారావు.

"అవును, నా ఏ.సి. పాతబడిరదనీ, దాని కోసం డిప్రెసియేషన్ తీసేయాలని ఆ ఏ.సి. క్లయిమ్ సంవత్సరం కాలంగా నానేసి, నాకు ఏసి లేకుండా చేసి ఆఖరికి యాభై శాతం క్లయిమ్ మాత్రమే ఇచ్చారు. పూర్తి క్లయిమ్ కోసం మళ్లీ మిమ్మల్ని ఆశ్రయించాను" అంది భామ.
ఆ మాటలకు భీమారావు ` "అలా డిప్రెసియేషన్ తీయడం బీమా కంపెనీవారి పాలసీ అంటూ కంపెనీవారినే అప్రిసియేట్ చేసారు కోర్టువారు. ఇంతకీ నాలుగోసారి ఇప్పుడు ఎందుకు వచ్చినట్టు? మళ్లీ ఏదైనా క్లయిమ్ తగ్గించడం గానీ, తిరస్కరించడం గానీ జరిగిందా?" అన్నాడు భీమారావు.

ఆ మాటలకు భామ చెప్పడం మొదలుపెట్టింది ` "నేను రోజూ బైపాస్ రోడ్డు మీద వాకింగ్ చేస్తుంటే ఒకరోజు ఉన్నట్టుండి పడిపోయాను. వెంటనే నాతో పాటు నడుస్తున్నవారు దగ్గరలో ఉన్న ఐదు నక్షత్రాల ఆసుపత్రిలో చేర్చారు. వారు వెంటనే నాకు ఇసిజి, బాడీ స్కాన్ లాంటి చాలా పరీక్షలు చేసి, రెండు రోజులు ఆసుపత్రిలో ఉంచి లక్ష రూపాయిలు బిల్లు ఇచ్చారు" అంది భామ.
"మీకు అన్ని టెస్టులు ఎందుకు చేసారు?" అన్నాడు భీమారావు.
"నేను బైపాస్ రోడ్డులో నడుస్తున్నాను అని చెప్తుంటే వాళ్లు దాన్ని బైపాస్ ఆపరేషన్‌గా అర్థం చేసుకొని గుండెకు సంబంధించిన టెస్టులు అన్నీ చేసేసారు. అయితే నాకు ఏ సమస్యా లేదు. కాస్త బి.పి. ఉంది. దానికి ఆ ఆసుపత్రి కౌన్సిలింగ్ డాక్టరు కూడా 'నవ్వితే హ్యాపీ నవ్వకపోతే బిపి. బాగా నవ్వండి' అంటూ ఉచిత సలహా పారేసాడు. అలా చెప్పిన ఆ కౌన్సిలింగ్ డాక్టర్ మొహం సీరియస్‌గా ఉంది. అసలేమీ నవ్వలేదు. నేను వెంటనే 'నవ్వనివాడు పాపి, ముక్కోపి ` బాస్ జోక్ వేస్తే నవ్వేవాడు గోపి' అంటూ కవిత అందుకున్నాను. అయినా అతగాడు నవ్వలేదు. నన్ను మాత్రం బాగా నవ్వమని సలహా ఇచ్చాడు" అంది భామ నవ్వుతూనే.
"అయితే మీకు కవిత్వం వచ్చునా?" అన్నాడు భీమారావు.

''గాయాల నుంచే గేయాలు పుడతాయి. అలాగే కవిత్వం రాయడం నేర్చుకున్నాను. ఇప్పుడు కథ రాయబోతున్నాను'' అంది.
ఆ మాటలకు, ''మొత్తానికి మీరు స్పృహ తప్పిందని ఆసుపత్రిలో బలవంతంగా చేర్చినట్టున్నారు'' అన్నాడు భీమారావు.
''అవును, నేను పడిపోగానే నా మొహం మీద కాసిని చల్లటి నీళ్లు చల్లితే లేచి కూర్చొనేదాన్ని. నన్ను ఆసుపత్రికి తీసుకెళ్లి లక్ష రూపాయిలు బిల్లు పే చేయించారు, మా సహచర పాదచారులు అనవసరంగా'' అంది.
ఆ మాటలకు పకపకా నవ్వాడు.
''అయితే మీకు ఆ క్లయిమ్ ఇచ్చారా?'' అన్నాడు భీమారావు.
''పూర్తిగా ఇవ్వలేదు. బీమా సంస్థ పరిశోధకుడు నా దగ్గరికి వచ్చాడు. మాటల్లో పొరపాటున నేనెప్పటినుంచో బి.పి. కి మందులు వాడుతున్నానని చెప్పాను. అది అతను రికార్డు చేసుకొని, 'మీకు చాలా కాలం నుంచి బి.పి. ఉంది. అది పాలసీ ముందు నుంచీ ఉంది కాబట్టి, పాలసీ ముందున్న ఆ 'రక్తపీడన' క్లయిమ్ రాదు. ఏదో చాలా కాలం నుంచి మీరు బీమా సంస్థకు నమ్మకంగా ప్రీమియం కడుతున్నారని యాభై శాతం క్లయిమ్ పే చేసారు. అది పూర్తిగా రావడం కోసం మీ దగ్గరికి వచ్చాను'' అంది.
ఆ మాటలకు భీమారావు ` ''మీరు ముందుగా బీమా కంపెనీకి ఒక ఉత్తరం రాయండి. క్లయిమ్‌కు జరిగిన పూర్తి నష్టాన్ని భర్తీ చేయమని కోరండి. ఆ ఉత్తరం నేను తయారుచేస్తాను. సంతకం పెట్టి ఇద్దురుగాని...'' అంటూ ఒక తెల్లకాగితం తీసుకొని గబగబా ఉత్తరం రాసి ఆవిడకు ఇచ్చాడు.
ఆవిడ ఒకటి రెండుసార్లు ఉత్తరం చదివి ` ''నేను ఇందాకటి నుంచి నా బి.పి. ని కంట్రోల్ చేసుకొంటున్నాను. ఇక ఆగలేను'' అంది కాస్త కోపంగా.
''ఏమైంది?'' అన్నాడు, ఆమె వంక ఆశ్చర్యంగా చూసి.
''మీరు 'ఒత్తులు' ఉండాల్సిన చోట పెట్టడం లేదు. పెట్టకూడని చోట పెడుతున్నారు. అవి మా మాటల్లోనే కాదు, ఇప్పుడు రాసిన ఉత్తరంలో కూడా కనిపించాయి'' అంది.
''ఒత్తులేమిటి? అగరవత్తులు, కొవ్వొత్తులు... వాటి గురించి నేనేమీ ఉత్తరం రాయలేదే...!'' అన్నాడు భీమారావు, చిన్నగా నవ్వి.
''మీరు పంచ్‌లు వేయకండి. నేను చెప్పేది అక్షరాల్లో ఒత్తుల గురించి... 'బీమాకు ఒత్తు లేదు, భీమారావుకు, భామాకు ఒత్తు ఉంది. తెలుగు భాష చచ్చిపోతోందని గోల పెడుతున్నారు. ఇలా ఉండాల్సిన చోట ఒత్తులు ఉండకపోతే ఆ ఒత్తులే కత్తులై భాషను చంపేస్తాయి'' అంది కోపంగానే.
''అదన్నమాట కత..'' అన్నాడు భీమారావు, ఆమె చేతిలోని కాగితం తీసుకుంటూ.
''కత కాదు కథ'' మంచి తెలుగు నేర్చుకోండి బాబూ...'' అంటూ రెండు చేతులూ జోడిరచింది.
''రామాయణంలో పిడకల వేట అంటే ఇదే...'' అన్నాడు, తను రాసిన ఉత్తరంలో తప్పులు దిద్దుతూ.
''కాదు, బీమాయణంలో ఒత్తుల వెతుకులాట...'' చిన్నగా నవ్వుతూ చెప్పింది భామ.
అతని చేతిలోని కాగితాన్ని తీసుకోవడానికి ముందుకు వంగేసరికి ఆమె చేతికి టేబుల్ మీద ఉన్న నేమ్‌ప్లేట్ తగిలి కింద పడిరది. ఆ నేమ్‌ప్లేట్ పైకి తీస్తూ, అటువైపు ఉన్న అక్షరాలు చదివి, ''మై గాడ్... భీమారావు, బీమా ఏజెంటు... అంటే మీరు లాయర్‌గానే కాకుండా



## దసరా పోటీ కథలు

బీమా కంపెనీకి ఏజెంటుగా కూడా ఉన్నారా? మొత్తానికి ద్విపాత్రాభినయం'' అంది భామ.

''అవునండి. ఉదరపోషణార్థం బహుకృతవేషం, ఏదో మీ లాంటి క్లయింట్‌ల దయతో ఇలా బతుకుతున్నాను'' అన్నాడు.

''సరే, నేను వెళ్తాను'' అంటూ ఆ కాగితాన్ని తీసుకొని ఆమె ముందుకు కదిలింది.

''ఏమిటి... వెళ్లిపోతున్నారు... బీమా కంపెనీకి దరఖాస్తు చేయరా?'' అన్నాడు భీమారావు.

ఆమె వెనక్కి తిరిగి ` ''నాకు ఇప్పుడు విషయం పూర్తిగా అర్థమైంది. ఈ పదేళ్లలో క్లయిమ్‌ల కోసం కోర్టుల గడప ఎక్కడానికి మీ ఇంటి చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఈ కాలంలో ఈ సత్యభామ బామ్మ అయిపోయింది. చెట్టు కింద ప్లీడర్‌గా ఉన్న మీరు మూడంతస్తుల బంగళాకు అధిపతి అయిపోయారు'' అంది, అతని వంక సూటిగా చూసి.

ఆ మాటలకు ఏం చెప్పాలో తెలియక నీళ్లు నములుతూ ఉండిపోయాడు.

సత్యభామ మళ్లీ చెప్పడం కొనసాగించింది ` ''సోలెడు బియ్యం కోసం సోదె చెప్పడానికి వెళ్తే ఇంట్లో బస్తాడు బియ్యం ఎలుకలు తినేసాయని, నాకు వచ్చిన క్లయిమ్‌లతో సంతృప్తి పడకుండా ఈ కోర్టుల చుట్టూ తిరగడంతో తడిపిమోపెడయ్యింది, నా 'మోపెడ్' కూడా పాడయ్యింది. ఇక మూసుకు కూర్చుంటాను. అయితే ఒక పని చేస్తాను'' అంది మళ్లీ వెనక్కి తిరిగి.

''ఈ బీమా అనుభవంతో కథ రాస్తాను.''

''కథ పేరు ఏంటి?'' అన్నాడు భీమారావు.

''కథ పేరు భీమా కలాపం ` భామా విలాపం!'' అంది భామ.

మళ్లీ ఒక్క క్షణం ఆగి చెప్పడం ప్రారంభించింది ` ''ఈ కథా శీర్షికలో బీమాకు ఒత్తు ఉంది. అంటే ఈ కథ ఎవరి గురించో మీకు అర్థమయ్యే ఉంటుంది'' అంది గట్టిగా నవ్వుతూనే.

''అంటే నా గురించా?'' అన్నాడు, ఆవిడ వంక అయోమయంగా చూసిన భీమారావు, బీమా ఏజెంట్ ఎలియాస్ అడ్వకేట్ భీమారావు.

''అవును. అంతేగా... అంతేగా... బీమా కంపెనీలు వరదల్లో, తుఫానుల్లో, సునామీల్లో, అలాగే ప్రమాదాలు జరిగినపుడు లబ్ధిదారులకు ఎంతో మేలు చేస్తున్నాయి. పాలసీలు క్షుణ్ణంగా చదవకుండా ఉండే నా లాంటి వారికి అప్పుడప్పుడు అన్యాయం జరిగినా బీమా కంపెనీలు లబ్ధిదారులకు బీమా కల్పిస్తాయి'' అంటూ అక్కడి నుంచి వేగంగా కదిలింది సత్యభామ ఎలియాస్ బామ్మ.

'ఇంతకీ అన్యాయం చేసింది నేనా?' అంటూ జుత్తు పీక్కున్నాడు ఒకప్పటి చెట్టు కింద ప్లీడర్ భీమారావు.

★★★★

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్





కొండగుంట వెంకటేష్.

ప్రతాప్ కిందికి వంగి ఆ వ్యక్తి జేబులు చూశాడు. ఒక మనిపర్స్ కొన్ని కాగితాలు కనిపించాయి. కాగితాలలో ఏం లేదు. బీరువాలలో వెతికాడు. అది అనవసరం అని అతనికి తెలుసు. హంతకుడు ముఖ్యమైన  కాగితాలు తీసుకువెళ్ళిపోయాడు. అయిన ఏదో చిన్న ఆశ అతనికి కలిగింది. కొన్ని నిమిషాలు ఓపికగా వెతికాడు. అయిన ఏం లాభం లేకుండ పోయింది. ఇక అక్కడ ఉండి చేసేది ఏం లేదు. తలుపులు మూసి తన బైక్ దగ్గరకు నడిచాడు.

చెట్టు వెనుకకు వెళ్ళి చూశాడు. యాదవ్ అనుచరులు కనిపించలేదు. నేలమీద తాడు కనిపించింది. వాళ్ళిద్దరు తప్పించుకున్నారని ప్రతాప్ కు అర్థమైంది. అతను పట్టించుకోలేదు. బైక్ ఎక్కి స్టార్ట్ చేశాడు. ఇప్పుడు ఏం చెయ్యాలో అతనికి తోచలేదు. హంతకుడి ఫోటో ప్రతికలో వేసి చాల రోజులైంది. అయిన రెస్పాన్స్ లేదు.



# క్రైం సీరియల్

## జరిగిన కథ

పోలీసు డిపార్ట్మెంటు లో పనిచేసిన సుయోధనరావు ను ఎవరో అనుసరిస్తూ ఉంటారు .అవినాష్, కుసమలు ఒకరిని ఒకరు ఇష్టపడతారు. సుయోధనరావును వెంటాడుతున్న వ్యక్తే అవినాష్ ని కుడా అనుసరిస్తూ ఉంటాడు. సుయోధన రావ్, ఒక కుటుంబాని అన్యాయం చెయ్యటంతో అ కుటుంబం లోని వాళ్ల ఆత్మహత్య చేసుకుంటారు . అ కుటుంబం లోని వారసుడు అతని మీద పగబడతాడు. కుసుమకు అతడు ఫోన్ చేసి బెదిరిస్తుంటాడు.సాగర్ భార్య ప్రమీల ఫోన్ చేస్తే సుయోధన రావు అక్కడికి వెళతాడు. అక్కడ సాగర్ చచ్చిపడి ఉంటాడు .ఫ్యామిలీ డాక్టర్ ప్రకాష్ కి ప్రమీలకి సంబంధం ఉండనే అనుమానం తో ప్రకాష్ తో గొడవ పడతాడు సాగర్. కోపం లో ప్రకాష్ సాగర్ని చంపేస్తాడు . ప్రకాష్ కోసం సుయోధన రావు వెళితే అతను కనిపించుడు. చివరకు అతను చచ్చి శవమై తేలతాడు .కాని చనిపోయింది ప్రకాష్ కాదు సాగర్ అని తెలుసుకుంటాడు సుయోధన రావు .సుయోధన రావుకు బెదిరింపు లేఖ వస్తుంది.రవితన తండ్రిని చంపినా సుయోధన రావును చంపాలని నిర్ణయించుకుంటాడు .సుయోధనరావు జాగింగ్ చేసే టప్పుడు రవి అతన్ని కాల్చి చంపుతాడు.పోలీసులు దర్యాప్తు మొదలు పెడతారు.హంతకుడు అవినాష్ తల్లిని కుడా చంపుతానని మెసేజ్ పంపుతాడు .లీన రవిని బెదిరిస్తుంది .హంతకుడి బొమ్మలు గీయిస్తాడు ప్రతాప్ .

ఇక చదవండి

అతను నాలుగు సార్లు పోలీస్ స్టేషన్ కు వెళ్ళాడు. రకరకాలుగా వేషాలు వేసుకుని వెళ్ళాడు. సుయోధనరావు గురించి ఆరా తీశాడు. అంటే చాల నెలలనుంచి అతను సుయోధనరావు గురించి వాకబు చేస్తున్నాడు. ఆయన చిరునామా తెలుసుకోవటానికి ప్రయత్నించాడు. చివరకు తెలుసుకుని తన పని పూర్తిచేశాడు.

బహుశా అతను పాత శత్రువైఉంటాడు. సుయోధనరావు ఎన్నోకేసులు పరిష్కరించాడు. అతని ట్రాక్ రికార్డ్ అద్భుతంగా ఉంది. ఎంతో మందిని జైలుకుంపించాడు. వాళ్ళలో ఎవరో సుయోధనరావు మీద పగబట్టాడు. కోపంతో ఊగిపోయాడు. హత్యచేశాడు. ఎవరై ఉంటారు. ఈ విషయం ఎలా తెలుసుకోవటం.?

స్టేషన్ చేరుకున్నాడు. అంతకుముందే యాదవ్ అనుచరుడిని అంబులెన్స్ లోకి ఎక్కించారు. తన సిబ్బందిని మిగత ఫార్మాలిటీస్ పూర్తిచెయ్యమని ఆదేశించాడు. అప్పుడే అవినాష్ కాల్ చేశాడు.

“ఆఫీసర్ ఏమైన తెలిసిందా”అడిగాడు.

“ఇంకా లేదు. హంతకుడి స్కెచ్ మీరు చూశారు. అతన్ని గుర్తుపట్టగలరా”అడిగాడు ప్రతాప్.

“చూసిఉండవచ్చు. కాని గుర్తుకురావటం లేదు”అన్నాడు అవినాష్.

“మీ అమ్మగారు ఎలా ఉన్నారు?

“బాగున్నారు. మీ సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉన్నారు. ఇప్పటివరకు అంతా నార్మల్ గా ఉంది.”

“అయిన మనం నిర్లక్ష్యం చెయ్యకూడదు. హంతకుడు చాల తెలివైనవాడు. క్లూస్ లేకుండ జాగ్రత్తపడుతున్నాడు. అందుకే మీరు జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా మీ అమ్మగారు. అంతా సిబ్బంది మీద విడిచిపెట్టకండి. మీరు కూడా వాళ్ళతో కలిసి ఉండండి”అన్నాడు ప్రతాప్.

“అఫ్ కోర్స్ అలాగే. ఉంటాను “అని లైన్ కట్ చేశాడు అవినాష్.

ప్రతాప్ కూడా సెల్ ఆఫ్ చేసి వెనక్కి వాలాడు. చిరాకు అసహనం అతన్ని కలిసికట్టుగా కుదిపేస్తున్నాయి. ఎంతసేపు ఆలోచిస్తున్నాడో తెలియదు. అప్పుడే అతని సెల్ చప్పుడు చేసింది. డిస్ ప్లే మీద భార్య నెంబర్ ఉంది.

“చెప్పు ఏమిటి విషయం? అడిగాడు.

“మీరు బాగానే ఉన్నారు కదా”అంది ఆందోళనగా.

# క్రైం సీరియల్

"నాకేం అయింది"అన్నాడు చిరాకుగా.
"ఎవరో కాల్ చేసి మీకు యాక్సిడెంట్ అయిందని చెప్పాడు. వివరాలు చెప్పలేదు. అందుకే కంగారుపడి కాల్ చేశాను."
"ఆ నెంబర్ నీ సెల్ లో ఉందికదూ"
"ఉంది."
"నాకు పంపించు. నేను చూస్తాను"అన్నాడు.
అలాగే అని సెల్ఆఫ్ చేసింది.
క్షణం తరువాత అతని నెంబర్ కు ఆ నెంబర్ వచ్చింది.
వెంటనే సైబర్ క్రైమ్ కు కాల్ చేశాడు.

★★★

కుసుమ అవినాష్ భారతి గదిలోకి వెళ్ళారు. ఆమె గాఢంగా నిద్రపోతుంది. ఆవిడలో చాల మార్పు వచ్చింది. మొహం బాగా పీక్కుపోయింది. బాగా చిక్కిపోయింది. కళ్ళకింద నల్లని చారలు ఉన్నాయి. మనిషి కూడా బాగా సన్నబడింది. భర్త మరణం ఆమెను ఎంత కృంగదీస్తుందో కుసుమకు అర్థమైంది.
ఇంకో పదిహేను రోజులలో వాళ్ళకు పెళ్ళి కాబోతుంది. తేదిని కూడా నిర్ణయించారు. కుసుమ కన్నవాళ్ళు పెళ్ళిపనులలో బిజీగా ఉన్నారు. నిజానికి అవినాష్ కు ఇప్పుడే చేసుకోవటం ఇష్టం లేదు. ఒక వైపు తల్లి ఆరోగ్యం బాగాలేదు. ఇంకో వైపు హంతకుడి గురించి ఆలోచన. అతన్ని దాదాపు పిచ్చివాడిని చేస్తున్నాయి. పెళ్ళి వాయిదా వెయ్యాలన్నాడు. కాని పంతులుగారు వీలుకాదని చెప్పాడు. ఈ ముహూర్తందాటితే మరో ఆరునెలలవరకు ఇంకో మంచి ముహూర్తం లేదని చెప్పాడు. అందుకే ఒప్పుకోకతప్పలేదు.
"నిద్రపోతున్నారు ఆవిడ"అంది కుసుమ.
"అవును. మందు తీసుకునే టైం అయింది. ఇప్పుడే ఏం చెయ్యాలి? అన్నాడు.
"ఇప్పుడు అనవసరంగా లేపకండి. లేచిన తరువాత మందు ఇవ్వండి"అంది కుసుమ.
ఆమె సలహ అతనికి సబబుగానే తోచింది.
గది తలుపులు దగ్గరగా వేసి బయటకు వచ్చారు. గుమ్మం దగ్గర ఇద్దరు కానిస్టెబుల్స్ కాపలా కాస్తున్నారు. సిగరెట్ తాగుతూ చుట్టు గమనిస్తున్నారు.
తృప్తిగా తలపంకించి మేడమెట్లు ఎక్కాడు అవినాష్. ఇద్దరు టెర్రస్ లో కూర్చున్నారు.
పైన ఆకాశంలో చంద్రుడు దేదిప్యమానంగా వెలిగిపోతున్నాడు.
దూరంగా నక్షత్రాలు సన్నగా వెలుగుతున్నాయి. గాలి చల్లగా వీస్తోంది.
ఇద్దరు ఎదురెదురుగా కూర్చున్నారు. కాని ఎవరు మాట్లాడలేదు. మౌనంగా ఉండిపోయారు.
"హంతకుడి గురించి నీకు ఏమైన తోస్తుందా"ఉన్నట్టుండి అడిగాడు అవినాష్.
"ఒక్క విషయం మాత్రం తోస్తుంది"అంది కుసుమ.
"ఏమిటి? అడిగాడు అవినాష్.
"అంకుల్ కు హంతకుడికి ఇంతకుముందు ఖచ్చితంగా పరిచయం ఉండాలి. మీ గురించి మీ కుటుంబం గురించి అతనికి బాగా తెలుసు. చివరకు మనకు ఎంగెజ్ మెంట్ జరిగిన విషయం కూడా అతనికి తెలుసు. మీ నాన్నగారిని ఎలాగైన చంపాలని అనుకున్నాడు. కాని ఆ ప్రయత్నం వెంటనే చెయ్యలేదు. ముందు మనకు డెత్ మెసెజ్ పంపించాడు. ముందు మనం దాన్ని సీరియస్ గా తీసుకోలేదు. తరువాత తీసుకున్నాం. కాని అప్పటికే బాగా ఆలస్యమైంది. ఈ లోగా హంతకుడు మీ నాన్నగారిని చంపేశాడు."
"మన దృష్టిఅంతా డెత్ మెసెజ్ మీదే ఉంది. మీ నాన్నగారిని కాని మీ అమ్మగారిని కాని పట్టించుకోలేదు. నిజానికి అతని టార్గట్ మీ నాన్నగారు. ఈ విషయం మనకు తెలియకూడదని అనుకున్నాడు. అందుకే మన దృష్టిని మరల్చటానికి ఈ పని చేశాడు. ప్రతిరోజు ఆ డెత్ మెసెజ్ గురించి ఆలోచించాం మనం. కాని ఒక్క క్షణం కూడా మీ నాన్నగారి గురించి ఆలోచించలేదు. అదే హంతకుడికి కావల్సింది. ఈ విషయంలో అతను పూర్తిగా విజయం సాధించాడు."
"అతని పని పూర్తయింది. అందుకే డైరక్టుగా రంగంలోకి దిగాడు. మీ అమ్మగారిని చంపుతానని కాల్ చేశాడు. కాని ఇంతవరకు ఆ ప్రయత్నం చెయ్యలేదు. అంతవరకు మనం సంతోషించాలి"అంది కుసుమ.
"నువ్వు చెప్పింది నిజమే. అంతదూరం

## క్రైం సీరియల్

ఆలోచించలేకపోయాను. చిన్నతనం నుంచి నాన్నగారిని గమనిస్తున్నాను. ఆయన ఎంతో నిజాయితిపరుడు. సమయం విలువబాగా తెలుసినవాడు. ప్రతి పని నియమం ప్రకారం చేస్తాడు. వృత్తిలోనే కాదు ఇంట్లో కూడా అదే డిసిప్లిన్ పాటిస్తాడు. ఆ అలవాటు నాకు కూడా వచ్చింది. అందుకే నేను అనుకున్నది సాధించగలిగాను. ఇష్టం అయిన కోర్స్ చేశాను. అందులో మెరిట్ సాధించాను. కాని నాన్నగారిని కాపాడుకోలేకపోయాను. అదే బాధగా ఉంది."అన్నాడు అవినాష్.
దుఖ్ఖం ఆపుకోలేకపోయాడు. రెండు చేతులతో మొహం కప్పుకున్నాడు.
జాలిగా చూసింది కుసుమ.
"ప్లీజ్ బాధపడకు"అంది అనునయంగా. నువ్వే ఇంతా డీలాపడితే మీ అమ్మగారు ఎలా ఉండగలరు."
"నేను ధైర్యంగానే ఉన్నాను"అన్నాడు అవినాష్. కాని అమ్మను చూస్తుంటే తట్టుకోలేకపోతున్నాను. వాడు చంపుతాడో లేదో తెలియదు. ఒక వేళ ప్రయత్నిస్తే అమ్మని నేను కాపాడుకోగలను. కాని ఆమె మానసీకస్థితి మాటే ఏమిటి? నాన్నగారి చావు ఆమెను విపరీతంగా బాధపెడుతోంది. మరిచిపోవాలనుకున్నా మరిచిపోలేకపోతుంది. మానసీకంగా శారీరకంగా అతలాకుతలం అవుతంది. మన పెళ్ళి ఎలా జరుగుతుందా అని నాకుచాల భయంగా ఉంది. ఏం చెయ్యాలో తోచటం లేదు"అన్నాడు అవినాష్ కర్చీఫ్ తో మొహం తుడుచుకుంటు.
"నువ్వేం కంగారుపడకు. నీకు సహాయంగా ఇక్కడేఉంటాను. అత్తగారిని కంటికి రెప్పలా చూసుకుంటాను. ఆమెకు ఏ లోటు రానివ్వను" అంది కుసుమ.
అవినాష్ కళ్ళు మెరిశాయి.
"నిజంగా ఇక్కడ ఉంటావా"అన్నాడు నమ్మకంలేనట్టు.
"అవును ఏం. నీకు ఆ సందేహం ఎందుకు వచ్చింది?
"మీ అమ్మనాన్న ఒప్పుకుంటారా. నీకు నాకు ఇంకా పెళ్ళికాలేదు. ఈ పరిస్థితిలో నిన్ను మా ఇంట్లో ఉండనిస్తారా."
"తప్పకుండ ఒప్పుకుంటారు. మీ నాన్నగారంటే మా నాన్నకు చాల ఇష్టం గౌరవం కూడా. పైగా నా మీదకంటే నీ మీద మా వాళ్ళకు నమ్మకం ఎక్కువ. ఇంకేం ఆలోచించకు. ఇప్పుడే నాన్నగారికి కాల్ చేసి చెప్తాను"అంది కుసుమ.
అవినాష్ ఏదో మాట్లాడబోయాడు. అప్పుడే వంటవాడు వచ్చాడు.
"భోజనం సిద్దంగా ఉంది. వడ్డించమంటారా?అడిగాడు.
"వడ్డించు మేము వస్తున్నాం"అన్నాడు అవినాష్.
"పద భోజనం చేద్దాం"అని లేచాడు అవినాష్.
ఇద్దరు కింది దిగారు. డైనింగ్ హాలులో టేబుల్ ముందు కూర్చున్నారు. తల్లి సీటు ఖాళీగా కనిపించింది.
"అమ్మగారు రాలేదు"అడిగాడు అవినాష్ వంటవాడిని.
"ఆవిడ నిద్రపోతున్నారు. రెండుసార్లు పిలిచాను. పలకలేదు"అన్నాడు వంటవాడు.
అవినాష్ వెంటనే తల్లి గదిలోకి వెళ్ళాడు.
మంచం మీద అలాగే పడుకుని ఉంది భారతి. ఇంకా గాఢనిద్రలో ఉందామే. లేపాల వద్దా అని ఆలోచించాడు. ఇంతలో కుసుమ కూడా లోపలికి వచ్చింది.
"ఏమైంది? అడిగింది.
"అమ్మ నిద్రపోతుంది. లేపాలా వద్దా అని ఆలోచిస్తున్నాను."
"మంచి నిద్రలో ఉంది. లేపటం ఎందుకు? కొంచంసేపు పడుకోనివ్వు. తరువాత లేపి భోజనం పెడదాం"అంది కుసుమ.
ఆమె మాటలు అతనికి సబబుగానే తోచాయి. తలుపులు దగ్గరగా వేసి టేబుల్ ముందు కూర్చున్నారు.

★★★

బెడ్ రూంలో కూర్చున్నాడు రవి. గోడమీద తల్లి తండ్రి ఫోటో ఉంది. దానివైపు తదేకంగా చూస్తున్నాడు. ఈ రోజు అతని తండ్రి పుట్టినరోజు. ప్రతి సంవత్సరం అయిన పుట్టినరోజు అట్టహాసంగా చేస్తుంది రవి తల్లి. ఆ రోజు ఇంటిల్లిపాది ఎంతో సంతోషంగా ఉండేవారు. నవ్వులతో కేరింతలతో గడిపేవారు. పండుగా వాతావరణం ఉండేది. ఆ రోజు సంతోషంగా తల్లి తండ్రితో గడిపేవాడు రవి. ఎక్కడికి వెళ్ళేవాడు కాదు. తండ్రితోనే గడిపేవాడు.
అలాంటిది ఈ రోజు ఆ తండ్రి తల్లిలేరు. ఇద్దరు చనిపోయారు. మాములుగా చనిపోలేదు. తల్లి మానసీక వేదనతో చనిపోయింది. తండ్రి ఆత్మహత్యచేసుకున్నాడు.

## క్రైం సీరియల్

దానికి కారణం సుయోధనరావు. అతను పెట్టిన మానసిక హింస. ప్రతిరోజు ఏదో రకంగా తండ్రిని అవమానించేవాడు. ఎగతాళిగా మాట్లాడేవాడు. తండ్రి పెద్ద ఆఫీసర్. ఆఫీసులో ఆయనకు ఎంతో గౌరవం ఉంది. అందరు ఎంతో మర్యాద ఇచ్చేవారు. కాని సుయోధనరావు మాత్రం ఆయనను పురుగును చూసినట్టు చూసేవాడు. పైగా తల్లిని కూడా అవమానించేవాడు. తల్లి భరించలేకపోయింది. కళ్ళ ఎదురుగా తండ్రిని కించపరచటం సహించలేకపోయింది. దాంతో మానసిక వేదనకు గురిఅయింది. ఆరోగ్యం పూర్తిగా చెడిపోవటంతో మంచం పట్టింది. మంచి డాక్టర్స్ తో ట్రీట్ మెంట్ ఇప్పించారు. కాని ఏం లాభం లేకుండ పోయింది. రెండు నెలల తరువాత ఆవిడ చనిపోయింది.

భార్య చావు అతని తండ్రిని విపరీతంగా బాధించింది. తట్టుకోలేకపోయాడు. తను కూడా ఆత్మహత్యచేసుకుందామని అనుకున్నాడు. కాని ఒక్కగానొక్క కొడుకు గుర్తుకువచ్చాడు. దాంతో తన మనస్సు మార్చుకున్నాడు. అది తాత్కాలికంగా మాత్రమే.

ఆ రోజు కొన్నిరోజులు గడిచాయి. రవి తండ్రి యధాప్రకారం ఆఫీసుకు వెళుతున్నాడు, వస్తున్నాడు. రవి మామూలుగా చదువుకుంటున్నాడు. కాని తండ్రిని మాత్రం రోజు గమనిస్తున్నాడు. సిగ్గుతో చితికిపోతున్నాడు. తను చేసింది తప్పే. కాని చట్టం దృష్టిలో అది పెద్ద తప్పు కాదు. ప్రతి టీనేజ్ యువకుడు చేసే తప్పు అతను చేశాడు. దానికి శిక్ష కూడా అనుభవించాడు. రెండు రోజులు జైలులో ఉన్నాడు. దానికి రవి బాధపడలేదు. కాని తండ్రి తల్లి పరిస్థితి చూసి బాధపడ్డాడు. ఇద్దరు రోజు పోలీస్ స్టేషన్ కు వచ్చేవారు. రవికి భోజనం తీసుకువచ్చేవారు. అప్పుడే స్టేషన్ లో సుయోధనరావు అతని సిబ్బంది ఉండేవారు. వచ్చినప్పుడల్లా సుయోధనరావు తండ్రిని చూసి ఎగతాళిగా నవ్వేవాడు. ఇష్టంవచ్చినట్టు మాట్లాడేవాడు. ముఖ్యంగా రవిని తూలనాడేవాడు. అ మాటలు రవి తల్లి తండ్రి తట్టుకోలేకపోయేవారు. కన్నీళ్ళు పెట్టుకునేవారు. కాని ఆ ముష్కరుడి మనస్సు కరగలేదు. ఇంకా రెచ్చిపోయేవాడు.

అప్పుడే అతని సెల్ ఫోన్ చప్పుడు చేసింది. కేర్ టేకర్ చేశాడు. తన అలోచనలనుంచి చప్పున తేరుకున్నాడు. వాస్తవప్రపంచంలోకి వచ్చాడు. సెల్ ఆన్ చేసి"ఏమిటి? అని అడిగాడు.

“ఆ అమ్మాయి భోజనం చెయ్యటం లేదు సార్. మొండికేస్తుంది. ఎంత చెప్పిన వినటం లేదు. మీరు వచ్చి చెప్పండి"అన్నాడు కేర్ టేకర్.

“సరే నేను బయలుదేరుతున్నాను"అని చెప్పి సెల్ ఆఫ్ చేశాడు. ఇంటికి తాళం వేసి బైక్ లో కూర్చున్నాడు. అతని బుర్ర ప్రశాంతంగా ఉంది. ఏం చెయ్యాలో నిర్ణయించుకున్నాడు. ఈ రోజు ప్రభతో మనస్సు విప్పి మాట్లాడాలని నిర్ణయించుకున్నాడు. ఆ పని రాత్రి చెయ్యాలనుకున్నాడు. కాని మనస్సు మార్చుకున్నాడు. ఆ పని ఈ రోజే చెయ్యాలనుకున్నాడు. ఆమెతో చెప్పుకుంటే అతని మనస్సులో ఉన్న భారం తీరుతుంది. పైగా తను ఎందుకు ఈ పని చేశాడో ఆమెకు తెలుస్తుంది. పరిస్థితులను అర్ధంచేసుకుంటుంది. అలా జరిగితే మంచిదే. కాని ఒప్పుకోకపోయిన బాధపడడు, భయపడడు. ఆమె పోలీస్ రిపోర్ట్ ఇచ్చిన బెదరడు. అన్నింటికి సిద్దంగానే ఉన్నాడు అతను. ప్రభ పరిచయం కాకపోయిఉంటే ఏ సమస్య ఉండేది కాదు. జీవితాన్ని నిస్సారంగా గడిపేవాడు. ఒక వేళ పట్టుబడితే ఆనందంగా శిక్ష అనుభవించేవాడు. దానికి కట్టుబడే ఈ దారుణం చేశాడు. అయితే అనుకోకుండ అతని జీవితంలో ఒక అద్భుతమైన పరిణామం జరిగింది. అదే ప్రభతో పరిచయం. అప్పటివరకు అతనికి ప్రేమ అంటే తెలియదు. పైగా ఏ అమ్మాయి అతన్ని ఆకర్షించలేదు. కాని ప్రభ అలా కాదు. ఆమెతో కొద్దిరోజులకు ముందే పరిచయం అయింది. రెండు మూడు సార్లు మాత్రమే మాట్లాడాడు. దాంతో అతనిలో సహజమైన ప్రేమ అంకురించింది. ఆమెను ఒప్పించి పెళ్ళిచేసుకోవాలని అనుకున్నాడు. దాంతో జీవితం మీద ఆశకలిగింది. జైలు జీవితం తలుచుకుని భయం వేసింది. అందుకే ప్రభను కన్విన్స్ చెయ్యాలని అనుకున్నాడు. ఆ పని ఈ రోజు రాత్రి చేద్దామని అనుకున్నాడు. కాని ఈ లోగా అవకాశం వచ్చింది.

బైక్ ఫారమ్ హౌజ్ ముందు ఆగింది.

గేటు దగ్గర కేర్ టేకర్ ఉన్నాడు.

“అమ్మాయి ఎక్కడుంది"అడిగాడు రవి.

“గదిలో బెడ్ రూంలో

ఉంది. బయటతలుపులు గడియపెట్టాను"అన్నాడు కేర్ టేకర్.
"సరే నువ్వు వెళ్ళి వేడి కాఫీ తీసుకురా"అని లోపలికి వెళ్ళాడు.
బెడ్ రూం దగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు. ఒకసారి బరువుగా ఊపిరిపీల్చి లోపలికి వెళ్ళాడు.
గదిలో అటుఇటు పచార్లు చేస్తోంది ప్రభ.
ఆమె మొహం అస్తమిస్తున్న సూర్యుడిలా ఉంది.
"ఏమిటి ఇలా వచ్చావు. బతికిఉన్నానో చచ్చానో చూడటానికి వచ్చావా"అంది కోపంగ.
"సారీ ప్రభ. తప్పలేదు"అన్నాడు అపాలజటిక్ గా.
"నీ రహస్యం నాకు తెలిసిపోయినందకు భయపడ్డావు. అందుకే కిడ్నాప్ చేశావు అవునా."
"పొరపాటు. కిడ్నాప్ చేసి ఉంటే నువ్వు ఇలా ఉండేదానివి కాదు."
"చెప్పు ఏమిటి నీ పధకం. నన్ను చంపాలనుకుంటున్నావా. మనుష్యులను చంపటం నీకు అలవాటేకదా"అంది వెటకారంగా.
బాధగా చూశాడు రవి.
"అంటే నేను కసాయివాడినని నిర్ణయించుకున్నావా"పేలవంగా అడిగాడు.
"ఒక పెద్ద పోలీస్ ఆఫీసర్ ను దారుణంగా చంపావు. ఆయన ఎంతో మంచివారు. డిపార్ట్ మెంట్ లో సంఘంలో మంచి పేరు ఉంది. పైగా అయన నా స్నేహితురాలు తండ్రి. ఆయనను చంపావు. ఇంతకంటే రుజువులు ఏం కావాలి."
"సుయోధనరావు గారు నీకు తెలుసా.?
"తెలియదు."
"నువ్వు ఆయనకు తెలుసా?
"పెద్దగా తెలియదు. ఒకటి రెండు సార్లు నా స్నేహితురాలు పరిచయం చేసింది అంతే."
"మరి ఆయన గురించి బాగా తెలిసినట్లు మాట్లాడుతున్నావు"
"ఆ మనిషి చెడ్డవాడు కావచ్చు మంచివాడు కావచ్చు. అతన్నిచంపే హక్కు నీకు లేదు. ఆ వ్యక్తి నీకు ఏదైన హాని చేసి ఉంటే పోలీసులకు రిపోర్ట్ ఇవ్వాలి. వాళ్ళు చట్టపరంగా చర్య తీసుకుంటారు."
"ఆ మనిషి ఒక ఉన్నత పోలీసు అధికారి. పదవి అధికారం అతనికి ఉంది. చట్టం అతన్ని ఏం చెయ్యలేదు. అందకే ఆ మనిషి నా కుటుంబానికి తీరని ద్రోహం చేశాడు. దాని వల్ల మా నాన్న గారు అమ్మగారు ఆత్మహత్యచేసుకున్నారు. నేను ఈ ప్రపంచంలో ఒంటరివాడిని అయిపోయాను. నాకు నా అన్నవాళ్ళు ఎవరు లేరు. చుట్టాలు బందువులు ఉన్నారు. కాని ఒక్కరు సమయానికి రాలేదు. కనీసం పరమర్శించలేదు. "
"పగలు ఏదో రకంగా గడిచిపోయేది. రాత్రివేళ నిద్రపట్టేది కాదు. ప్రతి క్షణం అమ్మ నాన్నగుర్తుకువచ్చేవారు. దుఖ్ఖం ఆగేదికాదు. ఒంటరిగా కూర్చుని ఏడ్చివాడిని. ఓదార్చటానికి ఎవరు లేరు. బాధతో విలవిలలాడిపోయేవాడిని. ఒక్కోక్కోసారి భయం వేసేది. చచ్చిపోదామనించేది. కాని అదే సమయంలో అమ్మ నాన్నగుర్తుకువచ్చేవారు. దాంతో నాలో భయంపోయేది. దాని స్థానంలో పగ ప్రతికారం రగిలిపోయేది. ఎలాగైన సుయోధనరావు మీద పగ తీర్చుకోవాలనిపించేది. దానికోసం ఎన్ని కష్టాలు పడటానికి కూడా సిద్ధం అయ్యాను. "
"డబ్బుకు లోటు లేదు. నా చదువు కోసం నాన్నడబ్బు బ్యాంకులో దాచాడు. అకౌంట్ నా పేరు మీదే ఉంది. అందుకే డబ్బుకు నేను ఇబ్బంది పడలేదు. నా స్నేహితులు వాళ్ళ తల్లి తండ్రి నాకు అండగా ఉన్నారు. నన్ను ఎంతో ప్రోత్సహించారు. ఓదార్పుగా నాలుగు మంచి మాటలు చెప్పేవారు. ముఖ్యంగా నాలో ఆత్మవిశ్వాసం పెంచేవారు. వాళ్ళ సహాయంతో బాగా చదువుకున్నాను. ఒంటరిగా ఉన్నప్పుడు నా స్నేహితుల ఇంట్లో పడుకునేవాడిని. వాళ్ళు నన్ను ఎంతో ఆధరంతో చూసేవారు. బుజ్జగించి మరి భోజనం పెట్టేవారు."
"నాన్నగారికి నేను ఇంజీనీర్ చదవాలని ఆశ. నాకు కూడా ఆ కోర్స్ అంటే ఇష్టం ఉండేది. ఆయన అనుకున్నట్లుగానే చదివాను. మెరిట్ లో ఇంజీనీరింగ్ పూర్తిచేశాను. మంచి కంపెనిలో ఉద్యోగం వచ్చింది. జీవితంలో దాదాపు స్థిరపడ్డాను. అందరు నన్ను పెళ్ళిచేసుకోమని కోరారు. కాని నాకు ఇష్టం లేదు. నా జీవిత ఆశయం ఒక్కటే. ఎలాగైన సుయోధనరావును అతని భార్యను చంపాలి. అప్పుడే నాకు మనశాంతిగా ఉంటుంది. నా కన్నవాళ్ళకు ఆత్మశాంతి కలుగుతుంది. ఆ ఆలోచన వయస్సుతో పాటు పెరిగింది."
"కాని సుయోధనరావు ఎక్కడ

## క్రైం సీరియల్

ఉన్నాడో తెలియదు. పదిహేను సంవత్సరాలు గడిచిపోయాయి. ఆయన ఎక్కడ స్థిరపడ్డాడో తెలియదు. ఎవరు చెప్తారు. బయటవాళ్ళను ఎవరిని అడిగిన తమకు తెలియదని చెప్తారు. కాని డిపార్ట్ మెంట్ వాళ్ళను అడిగితే ఖచ్చితంగా చెప్తారు. కాని అనుమానంగా చూస్తారు. ఒక పోలీస్ ఆఫీసర్ గురించి నీకు ఎందుకు అని సవాలక్ష ప్రశ్నలు వేస్తారు. కాని నాకు అంతకంటే ఇంకో మార్గం లేదు. ఆరునూరైన సుయోధనరావు గురించి తెలుసుకోవాలి. అందుకే ధైర్యం చేసి రిస్క్ తీసకున్నాను"అని ఆగాడు.

ప్రభ అతని వైపు చూస్తోంది. కాని ఆమె మొహంలో ఏ భావం వ్యక్తం కావటం లేదు. వినాలనుకుంటుంది కనుక వింటోంది. అంతకంటే ఆమెకు వేరే దారిలేదు.

అప్పుడే కేర్ టేకర్ కాఫీ తీసుకుని వచ్చాడు.

ఇద్దరు మౌనంగా తాగుతూ ఉండిపోయారు. ఎవరి ఆలోచనలలో వాళ్ళు ఉన్నారు. ఇక్కడనుంచి ఎలా తప్పించుకోవాలో ప్రభ ఆలోచిస్తోంది. ఆమెను ఎలా కన్విన్స్ చెయ్యాలా అని రవి ఆలోచిస్తున్నాడు.

ఒక్క క్షణం ఇద్దరి మధ్య మౌనం రాజ్యం ఏలింది. తిరిగి మొదలుపెట్టాడు రవి.

"నేను చేస్తుంది రిస్క్ అని తెలుసు. అయిన ధైర్యం చేశాను. సమయం దొరికినప్పుడు ప్రతి పోలీస్ స్టేషన్ కు వెళ్ళాను. వేషం మార్చుకుని మరి వెళ్ళాను. సుయోధనరావు గురించి ఆరా తీశాను. ఊహించినట్టుగానే అధికారులు నన్ను అనుమానంగా చూసేవారు. ఆయన గురించి నీకు ఎందుకు అని అడిగేవారు.

"నేను ఆయన దూరపుబంధువును. మా మధ్య రాకపోకలు తగ్గిపోయాయి. ఇప్పుడు ఆయనతో మాట్లాడాలని అనుకుంటున్నాను. ఆయన పోలీసులో ఉద్యోగం చేస్తున్నాడని తెలుసు. కాని ఎక్కడ ఉన్నాడో తెలియదు. అందుకే వచ్చాను"అని కధలు అల్లి చెప్పేవాడిని.

"వాళ్ళు నమ్మనట్టుగానే కనిపించారు. అందుకే తమకు తెలియదని చెప్పేవారు. ఇలా అయిదారు పోలీస్ స్టేషన్ కు వెళ్ళాను. సంబంధిత అధికారులను అడిగాను. కాని ఎవరు ఏం చెప్పలేకపోయారు. అప్పటికే సుయోధనరావు పదవివిరమణ చేశారు. ఎక్కడో స్థిరపడ్డారని తెలిసింది. అందుకే ఆయనను వెతకటం మొదలుపెట్టాను. ఇలా సంవత్సరాలు గడిచాయి. నాకు ముప్పైసంవత్సరాలు వచ్చాయి. బాగా చదువుకున్నాను. మంచి ఉద్యోగం ఉంది. దాదాపు లక్షన్నర సంపాదిస్తున్నాను. అయిన నాలో సంతోషం సుఖం ఆనందం లేదు. ప్రతి క్షణం అమ్మ నాన్న గుర్తుకువచ్చేవారు. వాళ్ళు బతికిఉంటే నా ఉన్నతిని చూసి గర్వపడేవాళ్ళు. సంతోషంతో ఉప్పొంగేవాళ్ళు."

"కాని అలా జరగలేదు. నా ఎదుగుదల చూడలేకపోవటానికి కారకుడు సుయోధనరావు. ఆయన భార్య కూడా తక్కువేం కాదు. ఇద్దరు నా వాళ్ళను మానసికంగా హింసించారు. శారీరకంగా కష్టపెట్టారు. ఆ బాధలు తట్టుకోలేక నా కన్నవాళ్ళు చనిపోయారు. నా కన్నతల్లి మానసికవేదనతో కన్నుమూసింది. నా తండ్రి అవమానంతో ఆత్మహత్యచేసుకున్నాడు. అలా అని వాళ్ళు ఏ తప్పుచెయ్యలేదు. నేను వాళ్ళ కొడుకుగా పుట్టటమే వాళ్ళు చేసుకున్న పాపం.

తప్పు చేసింది నేను. కాని దానికి నా వాళ్ళు శిక్ష అనుభవించారు. నిజానికి నేను చేసింది పెద్ద తప్పుకాదు. పొరపాటు. ఆ రోజు అందరు టీనేజ్ కుర్రవాళ్ళు అదే తప్పు చేసేవారు. నేను దానికి అతీతుడను కాను"అని మళ్ళీ ఆగాడు రవి.

మాములుగా ఉన్న ప్రభ ఆ మాటలకు ఆశ్చర్యంగా చూసింది. ఏమిటి అన్నట్టు ప్రశ్నార్ధకంగా చూసింది.

అతను చేసిన తప్పు ఏమిటా అన్న ఆలోచనలో పడింది.

రవి వెంటనే మాట్లాడలేదు. మెల్లగా కిటికి దగ్గరకు వెళ్ళాడు. బయట అప్పుడే చీకటిపడుతోంది. చుట్టు ప్రశాంతంగా ఉంది. అప్పుడప్పుడు కారు బైక్ లు వేగంగా దూసుకుపోతున్నాయి.

ప్రభ ఆసక్తిగా చూసింది. అతను ఏం చెప్తాడా అని ఆమెకు ఆత్రంగా ఉంది.

నిమిషం గడిచింది. అతను ఏం మాట్లాడలేదు. బొమ్మలా కిటికి దగ్గర నిల్చున్నాడు.

ప్రభలో అసహనం మొదలైంది. అతను చేసిన తప్పు ఏమిటా అని తహతహలాడుతోంది. అందుకే మాట్లాడబోయింది. అప్పుడు వెనక్కి తిరిగాడు రవి.(ఇంకా ఉంది )

# చదవాల్సిన పుస్తకం






అవధానుల విజయలక్ష్మి

కారా మాస్టారు గా పసిద్ధి పొందిన కాళీపట్నం రామారావు( 1924 నవంబరు 9 – 2021 జూన్ 4) గారి శైలి ఎంత సరళంగా ఉంటుందో కథనం అంత కఠినంగా ఉంటుంది. అంత ఆలోచింప చేస్తుంది.కలంతో విప్లవ పోరాటం చేసిన వారిలో శ్రీశ్రీ,, కొడవటిగంటి, రావి శాస్త్రి మొదలైన వారితోబాటు కారా మాస్టారు కూడా ఉన్నారు.1966లో ఈయన వ్రాసిన 'యజ్ఞం' కథ తెలుగు సాహితీ లోకాన్ని ఒక కుదుపు కుదిపింది. దోపిడి స్వరూప స్వభావాలను ఆయనదైన శైలిలో నగ్నంగా,సహజంగా, శాస్త్రీయంగా చిత్రీకరించారు. 1966 లో ఆయన వ్రాసిన "యజ్ఞం" అన్న కథ అచ్చయినప్పుడు అది సమాజంలో ఒక పెద్ద సంచలనమే తెచ్చింది. ఇంకా చెప్పాలంటే ఒక విప్లవం తీసుకొచ్చింది.దీనికి 1995 సంవత్సరంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

# చదవాల్సిన పుస్తకం



చేతిలో తుపాకీతోనో కత్తితోనో ఒక విప్లవకారుడు హటాత్తుగా ఎదురుపడితే మనకి ఒక్కసారిగా భయం వేస్తుంది, మనలో ఏ తప్పూ లేకపోయినాసరే.

మొదటిసారి (ఎప్పుడో 1970 లో కాబోలు మొదటి సారి చదివాను) ఈ కథ చదివినప్పుడు నాకలాగే భయం వేసింది. కథ అసలు అర్థం కాలేదు (అప్పుడు నా వయసు ఇరవై). తర్వాత చాలా రోజులు ఆ కథను ముట్టుకోలేదు...

తర్వాత కొన్నేళ్ళ తర్వాత మళ్ళా దాని గురించి వివాదాలు చదువుతున్నప్పుడు మరొకసారి చదివాను. అప్పుడు భయం వెయ్యలేదు కానీ మనసులో అస్పష్టత మాత్రం పోలేదు...

అలా అలా ఆ కథను చదువుతున్న కొద్దీ... "సమాజం" స్వరూపం తెలుస్తున్న కొద్దీ కాస్త కాస్త అర్థమవుతూ ఈ నాటికి (అవును ఈ రోజు వ్యాసం రాసే ముందు మళ్ళా చదివాను) పూర్తిగా అర్థమయింది.

సరే కథ స్థూలంగా ఇది:

అప్పల్రాముడు అనే అట్టడుగు వర్గపు ఒక బీద రైతు గోపన్న అనే ఒక షావుకారికి (వ్యాపారికి) కొంత డబ్బు బాకీ పడ్డాడు. వడ్డీతో కలిపి ఆ అప్పు ఆనాటికి రెండు వేల రూపాయలని తేలింది. (ఈనాటి రూపాయి విలువలో చూస్తే అది దాదాపు పది లక్షల రూపాయలు ఉంటుందేమో).

ఆ రోజు ఆ అప్పు తీర్చవలసిన ఆఖరి రోజు...

శ్రీరాములు నాయుడు అన్న ఒక ధనిక రైతు ఆధ్వారంలో ఆ రోజు పంచాయితీ నడుస్తోంది...

ఈ శ్రీరాములు నాయుడంటే ఊర్లో అందరికీ గొప్ప భక్తి. ఊరికి మొదట బడిని అతనే తీసుకొచ్చాడు... ఊరికి రోడ్డు వేయించాడు... రైసు మిల్లులు తీసుకొచ్చాడు.. ఇంకా ఎన్నో చేశాడు.

ఇవన్నీ ప్రభుత్వం వాళ్ళే చేసినా తాను కాస్త పెట్టుబడి పెట్టి ప్రభుత్వం వలన ఆ పనులన్నీ జరిగేటట్లు చూశాడు...

ప్రస్తుతం పంచాయితీ విషయానికొస్తే...

పంచాయితీ జరుగుతున్నంత సేపూ అప్పల్రాముడు మాటా మంతీ లేకుండా కూర్చుని ఉంటాడు. అతని చుట్టూ అతని కుటుంబ సభ్యులు ఇరవై మంది దాక కూర్చుని ఉంటారు.

ఆ రోజు అప్పల్రాముడు బాకీ తీర్చలేక పోతే అతను తనకున్న కాసింత భూమినీ ఎవరికైనా అమ్మేసి వచ్చిన డబ్బుతో బాకీ తీర్చాలి. ఇక ఆ తర్వాత నించి అప్పల్రాముడి తర్వాతి తరం వాళ్లందరూ రైతు కూలిలుగా (అప్పల్రాముడి కొడుకు సీతారాముడి మాటల్లో 'బానిసలుగా') బతకాలి.

అప్పల్రాముడి కొడుకు సీతారాముడికి అలా బానిస బతుకు బతకడం ఇష్టం లేదు... ఆ విషయమై ముందు రాత్రే అతనికీ తండ్రికీ తీవ్రమైన వాగ్వాదం జరుగుతుంది...

పంచాయితీలో తనకున్న కాసింత భూమినీ అమ్మేయడానికి ఒప్పుకొంటాడు అప్పల్రాముడు. అప్పటికప్పుడు ఆ ఊరి కరణం తయారు చేసిన కాగితాల మీద సంతకం కూడా పెడతాడు.ఆ తర్వాత ఇక అప్పల్రాముడి వారసులు కాగితాల మీద సంతకం పెట్టవలసిన సమయం వస్తుంది...

అప్పల్రాముడి కొడుకు సీతారాముడు కాగితాల మీద సంతకం పెట్టకుండా తమ గుడిసె వైపు పరిగెడతాడు...అతను ఎందుకలా పరిగెత్తాడో ఎవరికీ అర్థం కాదు...

కాస్సేపు తర్వాత భుజం మీద ఒక గోనె బస్తాతో ఒగర్చుకొంటూ సీతారాముడు పంచాయితీ జరుగుతున్న చోటుకి వస్తాడు...

ఆ గోనె బస్తా మూట విప్పి

# చదవాల్సిన పుస్తకం

దులపగానే అందులోంచి రక్తం ఓడుతున్న సీతారాముడి కొడుకు (అప్పల్రాముడి మనుమడి) తల, మొదెం కింద పడతాయి.చూస్తున్న వాళ్ళు నిర్ఘాంత పోతారు...

"నా తర్వాతి తరంవాళ్ళు బానిస బతుకు బతకడం నాకిష్టం లేదు అందుకే నా కొడుకుని చంపేశాను" అంటాడు సీతారాముడు...

కథ ఐపోయింది....

మొదటిసారి ఈ కథ ముగింపు చదివినప్పుడు నాకు మనసంతా వికలమైపోయింది..

"కొడుకునెందుకు చంపడం? తానే చచ్చిపోవచ్చు కదా?" అనిపించింది...

కానీ మరోసారి మరోసారి చదివినప్పుడు కొత్త కొత్త విషయాలు అర్థమయ్యాయి...అసలు కథకు "యజ్ఞం" అని పేరెందుకు పెట్టారు?

యజ్ఞం చేసేటప్పుడు యజ్ఞ కుండంలో 'సమిధలు' వేస్తారు. ఆ సమిధలు దగ్ధమైన తర్వాతే యజ్ఞం పూర్తవుతుంది...అలాగే "వెట్టి చాకిరీ ని రద్దు చెయ్యడం" అనే ఒక యజ్ఞానికి తన కొడుకుని సమిధగా చేసి తను కూడా సమిధగా మారిపోయాడు సీతారాముడు (కొడుకును చంపినందుకు అతనిని కూడా ఉరి తీస్తారు కదా మరి).

వెట్టి చాకిరీ అంటే ఏమిటి? పూర్వం కొందరు వడ్డీ వ్యాపారస్థులు చాలా ఎక్కువ వడ్డీ రేటుకి (నెలకి 5% లేక సంవత్సరానికి 60%) బీద రైతులకి డబ్బు వడ్డెకి ఇచ్చేవారు. ఆ అప్పు వడ్డీతో సహా తీర్చలేకపోతే ఆ అప్పు తీరేదాక అప్పు తీసుకొన్న మనిషి, అతని తర్వాత అతని తర్వాతి తరం వాళ్ళూ అప్పు ఇచ్చిన మనిషి దగ్గర జీతం లేకుండా పని చేస్తూ ఉండాలి.

రెండో మార్గం ఏమిటంటే తనకున్న కాసింత భూమినీ అమ్మేసి తాము కూలీలుగా మారిపోవాలి...ఏ విధంగా చూసినా అది బానిస బతుకే!

తను, తన తర్వాతి తరం నాశనం ఐపోతే తన వంశంలో వెట్టిచాకిరీ పూర్తిగా నాశనం ఐపోతుందని సీతారాముడు భావించాడు అనుకోవాలి.

సరే ఇక కథ విషయానికి వస్తే అందులో శ్రీరాములు నాయుడు రోడ్డు వేయించడం లాటి ఎన్నో మంచి పనులు చేశాడని కథ మొదట్లో ఊరి మనుషుల చేత చెప్పిస్తారు రచయిత.

కానీ కథ చివరి భాగంలో అంతవరకు అప్పల్రాముడు సుదీర్ఘంగా మాట్లాడిన మాటల్లో ఆ పనుల వల్ల ఎవరు లాభపడ్డరో తెలుస్తుంది.

శ్రీరాములు నాయుడు ఊరికి రోడ్డు వెయించాడు. స్వల్పంగా పెట్టుబడి కూడా పెట్టాడు. డబ్బులేని పేదరైతులు తమవంతు సహాయంగా శ్రమదానం చేశారు.

కానీ రోడ్డు వచ్చాక చుట్టూ ఉన్న నాయుడి భూముల ధర విపరీతంగా పెరిగి అతని ఆస్తులు పెరిగాయి... కానీ శ్రమదానం చేసిన బీదవాళ్ళు మాత్రం మరింత అట్టడుగుకి వెళ్ళిపోయారు...

ఆ రోడ్డు మీద నాయుడికి సంబంధించిన వాహనాలు తిరిగి అతని వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేశాయి.. అవే వాహనాలు ఊర్లోని కూలీనాలీ జనాలకి కూలి లేకుండా చేశాయి...అలా ఎన్నో...

మొత్తం మీద ఆ పల్లె నగరంగా మారిన క్రమంలో ఉన్నవారికీ లెనివారికీ మధ్య వ్యత్యాసాన్ని మరింత పెంచింది...

అప్పల్రాముడు మాట్లాడిన ఆ కొన్ని మాటల్లో అప్పటి సాంఘిక వ్యవస్థ అంతా తెలుస్తుంది...అసలు కథ అంతకూ జీవం అప్పల్రాముడు మాట్లాడిన ఆ మాటలే!ఆ పేజీలు మళ్ళామళ్ళా చదివితే తప్ప కథా స్వరూపం మనకి అర్థం కాదు....

ఆ మధ్య ఎక్కడో చదివాను. "యజ్ఞం కథ ఇప్పుడు రాసినా దానికి మీరు అదే ముగింపు ఇస్తారా?" అని కారా మాస్టారుని ఎవరో అడిగితే "లేదు ఇప్పుడు రాస్తే ముగింపు వేరే విధంగా ఉంటుంది" అన్నారట. కథలోని సంఘటనలు గాక కథ వెనక ఉన్న సాంఘిక పరిస్థితులు తెలుసుకోవాలంటే యజ్ఞం తప్పక చదివితీరవలసిన కథ. ఐతే కథను గబగబా చదివేయకుండా కథలోని ప్రతి వాక్యాన్నీ మనసులోకి ఇంకించుకొంటూ తాపీగా చదువుతేనే ఈ కథ అర్థమవుతుంది...

★★★★

ఆణిముత్యాలు



# " సెంబి "



ఈదర శ్రీవిద్య

పది సంవత్సరాల వయసున్న తన మనవరాలి మీద కామాంధులు చేసిన అఘాయిత్యానికి ఓ గిరిజన అమ్మమ్మ చేసిన పోరాటం, ఆ మార్గంలో వారిరువురికి కొందరు చేసిన నిస్వార్థ సహాయం ఈ సెంబి సినిమా కథ..

స్వచ్ఛమైన ప్రకృతి మధ్యన ప్రశాంతమైన జీవితం గడుపుతున్న ఆ అమ్మమ్మ మనవరాళ్ళ జీవితాల్లోకి డబ్బు, అధికారం కలిగిన ఓ ముగ్గురు ఆకతాయి వెధవలు చేసిన దుశ్చర్యతో ఈ సినిమా కథ ప్రారంభం అవుతుంది. ముద్దాయిల దగ్గర దండిగా డబ్బులు తీసుకొని కేసును తప్పుదోవ పట్టిద్దామనుకున్న పోలీసు ఇన్స్పెక్టర్ పై తిరగబడి, అతన్ని గాయపరచి, మనవరాలితో ఆ గూడెం విడిచి పారిపోతుంది ఆ అమ్మమ్మ.

## చూడాల్సిన సినిమా



నటీనటులు: కోవై సరళ, బేబి నిలా, అశ్విన్ కుమార్ లక్ష్మీ కాంతన్, తంబి రామయ్య, నంజిల్ సంపత్, పళ కరుప్పయ్య తదితరులు సినిమాటోగ్రఫీ: ఎమ్ జీవన్ కథ, దర్శకత్వం: ప్రభు సాల్మన్ సంగీతం: నివాస్ కే ప్రసన్న నిర్మాత: అజ్మల్ ఖాన్, ఆర్ రవీంద్రన్, రేయా

దారిలో కనిపించిన ఓ బస్సులో గమ్యం తెలియని పయనం ప్రారంభిస్తుంది. అప్పటికే విపరీతంగా టీవీ మాధ్యమాలలో వస్తున్న ఈ ఉదంతం గురించి ఆ బస్సు ప్రయాణికుల మధ్య జరిగే చర్చ ఇప్పటి మనుషుల మానసిక అపరిపక్వతకు మచ్చుతునకగా, పుకార్ల ప్రచారానికి ఓ గొప్ప ఉదాహరణగా చూపించడంలో ఆ సినిమా రచయిత, దర్శకులు కృత కృత్యులైనారు..

ఆ అమ్మమ్మ మనవరాళ్లకు ఆ బస్సు ప్రయాణికులు ఎలా తోడ్పడ్డారో, వాళ్ళ కథ ఎన్నెన్ని మలుపులు తిరిగిందో ఈ సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. ఈ సంఘటనను రాజకీయంగా వాడుకునే నాయకులను, రాజకీయ చర్చలను కూడా ఈ సినిమాలో చక్కగా చూపించారు..

పోక్సో చట్టం, దాని ప్రభావం, ఆ చట్టం అమలు, ఆ కోర్టు పద్ధతులు.. ఇత్యాది విషయాలు ఈ సినిమా చూసి సంపూర్ణంగా తెలుసుకోవచ్చు.

చట్టాలపై అవగాహన కలిగించే ఇలాంటి సినిమాలు మరిన్ని రావాలి.. డబ్బు, అధికారం వుంటే చాలు ఎలాంటి దారుణాలకైనా తెగబడొచ్చనే మదాంధులకు, మానసిక రోగులకు ఈ సినిమా ఓ చెంప పెట్టు..

సినిమా చివర్లో వాళ్లకు సహాయం చేసిన లాయర్ పేరు అడగడం మర్చిపోయామని అతనికోసం వెతికి కనపడక అమ్మమ్మ ఆకాశం వంక చూడటం అప్పుడే సరిగ్గా చర్చ్ బెల్ మోగించడం, దేవుడే వచ్చి రక్షించాడనేలా చూపించడం దర్శకుడు ప్రభు సోల్మన్ ప్రతిభకు నిదర్శనం.

సినిమా ఎక్కువగా బస్సు ప్రయాణంలోనే సాగుతోంది. ఈ ప్రయాణంలోనే అనేక అంశాలను లేవనెత్తారు. పోలీసుల వ్యవహార శైలీ, వారి తప్పులను కప్పిపుచ్చుకునే తీరు.. ఒక సంఘటనను ప్రతిపక్షాలు, రాజకీయనాయకులు తమకు అనుకూలంగా మార్చుకునే తీరుని, జరిగిన సంఘటనలపై తెరపైకి వచ్చే పుకార్లు ఎలా ఉంటయానే తదితర అంశాలను చక్కగా చూపించారు. ఇక ఈ సినిమాకు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, సాంగ్స్ కథలోని ఎమోషన్ ను ఫీల్ అయ్యేలా చేస్తాయి. అక్కడక్కడ తాగుబోతుకు, కండక్టర్ మధ్య వచ్చే చిన్నిపాటి కామెడీ కూడా పర్వాలేదనిపిస్తుంది. సినిమా నిర్మాణ విలువలు కూడా బాగున్నాయి.

మొన్నటి వరకు హాస్య పాత్రలు వేసిన కోవై సరళ ఈ చిత్రంలో అమ్మమ్మ పాత్రలో చూపిన నటన అద్భుతం. మనవరాలి పాత్ర వేసిన చిన్నారి, బస్ కండక్టర్ పాత్రలో తంబి రామయ్య జీవించారు..

సినిమా అనేది కేవలం వినోదం కోసమే అనేది ఒక మాట. కానీ కొన్ని సినిమాలు మనుషుల ఆలోచనల్లో మార్పు తీసుకొస్తాయి. దేశంలోని చట్టాలు, రాజకీయ నేతల ప్రవర్తనా శైలిపై అవగాహన



కల్పించేలా జ్ఞానాన్ని అందిస్తాయి. మరికొన్ని నేటి సమాజంలో జరిగే పరిస్థితులకు అద్దం పడతాయి. అలాంటి సినిమానే సెంబీ. గ్యాంగ్ రేప్స్.. వయసు, వరుసలు అంటూ చూడకుండా చిన్నారులపై, ముసలి వారిపై పడి కామాంధులు చేసే అఘాయిత్యాలకు వారి జీవితాలు చీకటిమయం అవుతున్నాయి. ఇలాంటి సంఘటనలు నిత్యం ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉన్నాయి. ఇలా చిన్నారులపై లైంగిక వేధింపులు, రేప్ లు చేసేవారిని కఠినంగా శిక్షించేందుకు తీసుకొచ్చిందే పోక్సో చట్టం. ఈ చట్టం.. దాని ఆవశ్యకత.. దాని వల్ల జరిగే న్యాయం వంటి సామాజిక అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు దర్శకులు ప్రభు సాల్మన్.

మైనా, కుంకీ చిత్రాల తరహాలోనే సెంబీ చిత్రాన్ని వైవిధ్య భరితంగా ఆవిష్కరించారు డైరెక్టర్ ప్రభు సాల్మన్. మనవారిలిపై బామ్మకు ఉన్న ప్రేమను ఎమోషనల్ గా చూపెడుతూ అదే ఎమోషన్ ను చివరి వరకు కంటిన్యూ చేశారు. ఒక పదేళ్ల పాప అది కూడా గిరిజన జాతికి చెందిన పాప గ్యాంగ్ రేప్ కు గురైతే.. దాన్ని ఎలా రాజకీయం చేస్తారు.. తమ పదవులు కాపాడుకునేందుకు ఆ ఘటనపై ఎలాంటి పుకార్లు సృష్టిస్తారు.. ఈ క్రమంలో సాధారణ ప్రజల ఆలోచన శైలీ ఎలా ఉంటుంది.. ఎలా మారుతుంది.. ప్రజలు ఐకమత్యంగా ఉంటే ఎలా న్యాయాన్ని గెలిపించగలరు.. అనే విషయాలను ఎమోషనల్ గా, ఎంగేజింగ్ తెరపై ఆవిష్కరించారు. లాయర్లకే కాకుండా ప్రజలకు కూడా




చట్టాలు తెలిస్తే.. తమను తాము ఎలా కాపాడుకోవచ్చో చెప్పకనే చెప్పారు.

★★★

# నాటక పరిషత్తులు..పోటీలు

## క్రాస్ రోడ్ కబుర్లు

**జి .అనుదీప్**

నవరాత్రి పందిళ్ళలో అమర్చిన వేదకల పైనే నాటకం చాలా కాలం బ్రతికి బట్ట కట్టింది. మన తెలుగునాట పట్టుమని ఒక మంచి థియేటర్ లేదు. ప్రతీ ఊళ్ళోనూ ఇదే పరిస్థితి. చిన్న చిన్న పట్టణాలూ, పల్లెల్లో ఇప్పటికీ నాటక థియేటర్ల కొరత ఉంది. బహుశా సినిమాలు వచ్చాక నాటకం వెనకబడి పోవడానికిదొక ముఖ్య కారణం కావచ్చు. మంచి థియేటరు ఉండి సరైన సౌకర్యాలు ఉంటే నాటకం చూడ్డానికి తప్పకుండా జనం వస్తారు అని చాలామంది నాటకాభిమానుల విశ్వాసం నాటకాలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించిన ఓ మారాజు అడ్డ రోడ్డు సెంటర్లో వాటికోసం శాశ్వత వేదికను ఒకదాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా అక్కడ ఎవరైనా నాటకాలు అడుకోవచ్చని చాటింపు వేసాడు .అప్పటి దాక తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వేదికలపైన , వానలో తడుస్తు ఎండలో ఎండుతూ నాటకాలు అడినవారికి అదో పెద్ద అదృష్టంగా భావించి , అప్రతిహతంగా నాటకాలు ఆడటం మొదలు పెట్టారు .

చుట్టూ పక్కల గ్రామాలు , మండలాల్లో నాటకాలు ఆడే నాటక పరిషత్తులకు పోటీలు కుడా పెట్టటం మొదలు పెట్టాడు ఆ మారాజు . ఈ పరిషత్తులు, పోటీల కారణంగా ఎన్నో ఔత్సాహిక సమాజాలు కొత్త కొత్త నాటకాలు ప్రతియేటా తయారు చేస్తున్నాయి. ఈ పరిషత్తు పోటీల్లో ప్రదర్శించే నాటకాలను పరిషత్తు నాటకాలు అంటారు.

తెలుగు ప్రాంతాల్లోని పలు పరిషత్తులు వార్షికంగా పాక్షికంగా వృత్తిపరమైన స్థాయి లోను, ఔత్సాహిక స్థాయి లోనూ ఉన్న నాటక సమాజాలకు నిర్వహించే నాటక పోటీల సూత్రాలపై ఆధారపడి ఈ నాటకాలు రూపుదిద్దుకుంటాయి పరిషత్తు పోటీల వల్ల నాటకాల ఇతివృత్తాల నుంచి సెట్ ప్రాపర్టీల వరకూ అన్నిటిలోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్త నటీనటులు, రచయితలు నాటకరంగానికి వచ్చి చేరారు. కొత్త అభిరుచులతో, కొత్తరకం ప్రేక్షకులు కూడా నాటకాలకు అలవాటుపడ్డారు.

ఇలా 1940ల నుంచి 1970 దశకం వరకూ ప్రతి అంశంలోనూ మార్పులు చోటుచేసుకుంటూ నాటకాలు, ప్రదర్శనలు, కళాకారులు, రచయితలు వగైరా అన్ని విధాలా పరిషత్ నాటకాలకు స్వర్ణయుగంగా పేరుగడించింది అట్లా ఏర్పడిందే ఆంధ్ర నాటక పరిషత్తు . 1944లో ఆంధ్ర నాటకకళా పరిషత్తు నాటకాలకు పోటీలు ఏర్పాటుచేయడంతో పరిషత్తు నాటకాలు ప్రారంభమయ్యాయి. ఆంధ్ర నాటకకళా పరిషత్తు పద్య నాటకాల ఆధిపత్యాన్ని తగ్గించి, వాస్తవిక వాతావరణంలో నిజజీవిత సమస్యలను చిత్రీకరించే సాంఘిక నాటకాలు పెంచాలన్న లక్ష్యంతో ఈ పోటీలను ప్రారంభించింది.

FOUNDER, MEMBERS OF THE ANDHRA NATAKA KALA PARISHAT Session 1929 (Tenali
(Left to Right) 1, Sri Viswanadha Kaviraju 2. "Viswadata" Sri Kasinadhuni Nageswara Rao Pantulu 3. Sri Arkant Venkata Sankhyana Sarma 4. Sri Chatti China Purnaiah Pantulu 5. "Andhra Nataka Kalodharaka" Sri Vanarasa Govinda Rao (Surabhi) 6. Sri Kotrapalli Lakshmaiah.



ప్రథమాంధ్ర నాటక కళా పరిషత్ [illegible] 1929 తెనాలి

ఆ పోటీల్లో పాలుపంచుకునే నాటకాలకు పరిషత్తు విధించిన నిబంధనల్లో ముఖ్యమైనవి– సమకాలీనమైన సాంఘిక, సాంస్కృతిక జీవనాన్ని ప్రతిబింబించాలి, నాటకాల్లో పద్యాలు, పాటలు, సంగీతానికి నాట్యం చేయడం వంటివి లేకుండా ఉండాలి, స్త్రీలే స్త్రీపాత్రలు ధరించాలి. ఈ నిబంధనలు అప్పటి నాటకరంగ స్థితిగతులకు విప్లవాత్మకమయ్యాయి. అలా ప్రారంభమైన ఈ నాటకాలు, క్రమంగా రకరకాల పరిషత్తులు, పోటీలు పెరిగిపోయి తుదకు పరిషత్తు నాటకాలనే కొత్తరకం నాటకాలకు రూపాన్నిచ్చాయి. 1960ల్లో ఆంధ్ర నాటకకళా పరిషత్తు వ్యవస్థాపక సభ్యులు, ఇతర ముఖ్యులు పదవుల నుంచి విశ్రాంతి, విరమణలు తీసుకుంటూండడంతో సంస్థ నిర్వహణ విషయంలో విశ్వనీయత, సమరత లోపించింది. తద్వారా నాటి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలలో కొత్తగా పరిషత్తులు ఏర్పాటై, నాటకపోటీలు ప్రారంభించడం మొదలైంది. ఒకప్పుడు వందల సంఖ్యలో ఉన్న పరిషత్తులు క్రమేణా పదుల సంఖ్యకు తగ్గిపోయాయి. పరిషత్తు నాటకాల పోటీలు మొదలయ్యాక బహుమతులు ఎలా సంపాదించాలా అన్న దాని మీదే అందరి దృష్టి పడింది. దాంతో రకరకాల సమస్యలు మొదలయ్యాయి.

# కబుర్లు

ఒక పరిషత్తులో కట్టిన నాటకాన్ని అనేక పరిషత్తులకి ఏడాదిపాటు తిప్పుతారు. ఈ లోగా గిర్రున కొత్త సంవత్సరం వస్తుంది. మరలా ఈ పోటీ ప్రహసనం మొదలవుతుంది. దీనివల్ల ఏడాదిలో అతి తక్కువ నాటకాలు వస్తాయి. అవీ ఆయా పరిషత్తుల పోటీలకోసం రాసినవే అవుతాయి. దాంతో కొత్తదనం, నవ్యత లేక నాటకం చూడ్డానికి జనం రావడం తగ్గించేసారు. ఇదే గత ఇరవై ఏళ్ళుగా జరుగుతోంది. అలాగే నాటకాలు వేసే వాళ్ళు స్క్రిప్టుల కోసం సినిమాల పైనా ఆధార పడుతున్నారు. లేదా పొరుగు రాష్ట్రాల వైపు పరిగెడుతున్నారు. ఏ ఊరెళ్ళినా థియేటర్ల కొరత ఎలాగూ ఉంది



ఈలోగా ప్రభుత్వమూ నడుం బిగించింది. నాటక రంగానికి గుర్తింపంటూ నంది నాటకోత్సవాలను ఏటేటా నిర్వహించడానికి పూనుకొంది. దాంతో నాటక సమాజాల్లో కొత్త ఉత్సాహం, ఆసక్తి బయలదేరినా బహుమతుల పంపకాల్లో తేడాలు పొడసూప సాగాయి. మా నాటకం గొప్పది, మాకు బహుమతి రాలేదంటే మాకు రాలేదనీ, నొక్కేసారనీ, తొక్కేసారనీ ఇలాంటి బాధలూ, నిందలూ, ఆరోపణలూ మొదలయ్యాయి. దీనికి ప్రధాన కారణం ఆయా పరిషత్తుల నాటక పోటీలకి ఎన్నుకునే విధానం, వారి వారి నియమాలూ, సూత్రాలే కారణం అని చాలామంది ప్రముఖుల అభిప్రాయం.

నంది నాటకాలు మొత్తం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సమక్షంలో జరిగే నాటకోత్సవం. ఇక్కడ పద్య నాటకాలూ, సాంఘిక నాటకాలూ, నాటికల పోటీ నిర్వహిస్తారు. దాదాపు ఆర్నెల్లు ముందుగా ప్రకటన వస్తుంది. అనేక నాటక సమాజాలు ఈ పోటీలకి సంసిద్ధులవుతారు. ముందుగా వాళ్ళు ఏ ఏ విభాగంలో వేస్తారో నాటకం స్క్రిప్టు పంపాలి. వచ్చిన నాటకాలని స్క్రిప్టు పరంగా వడబోత మొదలవుతుంది. కొన్ని నాటకాలకి వాళ్ళ స్క్రూటినీ మొదలవుతుంది. కొంత మంది న్యాయ నిర్ణేతలు ఆయా సమాజాల వారు వేయబోయే నాటకాల రిహార్సల్సు చూస్తారు. మేకప్పు, స్టేజీ లేకుండా నటీ నటుల నటనా పరంగా నాటకం చూసి, స్క్రిప్టు తో బేరీజు వేసుకొని అందులో చివర పోటీకి అత్యుత్తమమని అనిపించిన తొమ్మిది లేదా పది నాటకాలని సెలక్ట్ చేస్తారు. ఏ ఏ నాటకాలు సెలక్ట్ చేసారన్న విషయం పేపరు ప్రకటనలో వస్తుంది. చివరికి ఈ నాటకాలని వారం రోజుల సమయంలో నంది నాటకోత్సవంలో ప్రదర్శిస్తారు. న్యాయ నిర్ణేతలు అందులోంచి అత్యుత్తమమైన నాటకాలకి ప్రధమ, ద్వితీయ బహుమతులు ఇస్తారు. అలాగే మంచి రచనకీ, నటులకీ, దర్శకులకీ బహుమతులుంటాయి. ఇదంతా చూడ్డానికీ, రాయడానికీ బాగానే ఉంటుంది. కానీ ఈ నిర్ణయ విధానంలోనే అనేక అవకతవకలు జరుగుతాయని ప్రతీ సారీ అందరూ గగ్గోలు పెడతారు.

నంది నాటకాల వల్ల కొంత మేలూ జరిగింది. కనుమరుగవుతున్న పద్యనాటకాలు మరలా ఊపందుకున్నాయి. జనంలో ఒక రకమైన ఆసక్తి మొదలయ్యింది. ఎంతలేదనుకున్నా ఈ నంది నాటకాల ధర్మమాని ఏడాదికి

# కబుర్లు

కనీసం పది ఇరవై పద్య నాటకాలు తయారవుతున్నాయి. అందులో ఎన్ని గొప్పగా ఉన్నాయన్నది వేరే విషయమనుకోండి. కనీసం ఈ నాటక పోటీల కోసమైనా కొత్తగా పద్య నాటకాలు పుడుతున్నాయి. కొన్ని పాత నాటకాలే మార్చి వేస్తున్నారు కూడా. ఒక రకంగా నంది నాటకాలు పద్య నాటకాలకి మరలా ఊపిరి పోసాయనే చెప్పచ్చు.

కాకపోతే పల్లెల్లోనూ, చిన్న చిన్న పట్టణాల్లోనూ నాటకం ఉంది. కానీ కొత్త గానూ, గొప్పగానూ లేదు. ఇంతకు ముందెలాంటి స్థితిలో ఉందో ఇప్పుడూ అలాగే ఉంది. నాటకాలు వేస్తున్నారు. ఎవరూ కాదనరు. కానీ నాటకాన్ని వేరే మెట్టుపైకి తీసుకెళ్ళే ప్రయత్నం జరగడం లేదు. ఇంతకు ముందు ప్రస్థావించినట్లుగా నాటకాలకి పెట్టుబడి పెట్టే నాధుళ్ళు కరువయ్యారు. చందాల మీదే ఆయా ఊళ్ళల్లో నాటం బ్రతుకుతోందని కొందరి అభిప్రాయం

కాల క్రమేణా పోటీ తత్వంలో రాజకీయాలు పొడ చూపాయి. వర్గీకరణ మొదలయ్యింది. దాంతో లాబీలు, సిఫార్సులు పెరిగాయి. దాంతో మరలా మొదటికొచ్చింది పరిస్థితి. మన తెలుగు నాటక రంగ పరిస్థితే ఇలా ఉంది. పక్క రాష్ట్రాలయిన మహారాష్ట్రా, కర్ణాటకాలలో నాటకం బాగానే అభివృద్ధి చెందింది. బెంగాల్ రాష్ట్రం అయితే చెప్పనే అక్కరలేదు. ఇప్పటికీ కలకత్తాలో నాటకానికి బ్లాకులో టిక్కట్లు అమ్ముతారంటే నమ్మశక్యం కాదు. నాటకం అంటే బెంగాలీల కున్న ప్రేమా, అభిమానం అంతా ఇంతా కాదు. అలాగే మన పొరుగు



రాష్ట్రం మహారాష్ట్రా కూడా ఈ విషయంలో ఏ మాత్రం తీసిపోదు. ఎటొచ్చీ మన తెలుగు నాటకమే ముందు కెళ్ళ లేక పోతోంది.

టీవీ వచ్చాక నాటకం దక్షిణ దిశగా మరింత వేగంగా పయనించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం నాటక రంగం ఎలా తయారయ్యిందంటే అది టీవీలో అవకాశాలు సంపాదించడానికొక వేదిక (ప్లాట్ ఫారం) లా తయారయ్యింది. నటీనటుల శిక్షణా కేంద్రంగా తయారయ్యింది.

(ఇంకా ఉంది )

# పరుగులు తీసే నీ వయసునకు ..!



యలమర్తి అనూరాధ

"హలో !"

"హలో ! ధృతీ అంది అనన్య.

"ఎలా ఉన్నావ్?"

"ఏదో ఇలా."

"ఏం..అలా అంటున్నావ్?"

"ఏముంది ? అజీజ్ నన్ను ప్రేమలోకి దింపి ఇపుడు తప్పుకున్నాడు"

అసలు ప్రేమంటే ఏమిటి అనన్యా అని అడగాలనిపించింది ధృతీకి.

"మరి అదే తప్పు నువ్వు బాంధవ్ విషయంలో చెయ్యలేదా?"

"నేనలా అనుకోవటంలేదు"

"మరేమనుకుంటున్నావ్?"

"ఏమో?"

"నీకు నీకే క్లారిటీ లేదా ఎవర్ని ప్రేమిస్తున్నావో ,చాలా వింతగా ఉంది"

# యూత్ సీరియల్

**జరిగిన కథ**

ధృతి ఇంజనీరింగ్ కాలేజిలో చేరుతుంది.కాలేజిలో తన మొదటి రోజు అనుభవాలాను తన తల్లి, అన్నలతో పంచుకుంటుంది ధృతి. కాలేజిలో ధృతి కి ప్రవాహ పరిచయం అవుతుంది.పక్కింటి ప్రభాకర్ కూతురు సరసు కనిపించకుండా పోతుంది. సరసు ఒక ఆటో డ్రైవర్ తొ వెళ్లిందని తెలిసి ప్రభాకర్ దంపతులు బాధపడతారు . తిరిగి వచ్చిన సరసును ఆమె బావ బర్డ్వ్ కిచ్చి పెళ్లిచేస్తారు . ధృతి కి సామ్రాట్ , కృపాల్ , బాంధవ్ స్నేహితులవుతారు . వారి ఆరుగురి స్నేహం మరింత బలపడుతుంది . పని మనిషి గంగ లంకేబిందలు కోసం ఒ స్వామిజిని ఆశ్రయిస్తుంది . ప్రవాహ , అనన్య పబ్బుకు వెళతారు . ఆ అలవాటు మనుకోమని సలహా ఇస్తుంది ధృతి.ధృతి చిన్నాన్న కూతురు హర్షిత ప్రేమ వివాహం చేసుకుంటుంది .కాని కట్నంకోసం వేధించటం తో ఇంటికి తిరిగి వచ్చేస్తుంది . ధృతి కృపాల్ కి మరింత దగ్గరవుతుంది .కాలేజిలో అందరు కలసి బొంబాయి టూర్ కి వెళ్లి వస్తారు . ధృతికి సంబంధాలు చూడటం ప్రారంభించాడు ధర్మతేజ. **ఇక చదవండి**

"బాంధవ్ నన్నెంత ఇష్టపడుతున్నాడో నేను అజీజ్ ని అంత ఇష్టపడ్డాను"
"మరి అతన్ని చేసుకుంటున్నావా?"
"లేదు , వాళింట్లోవాళ్ళు ఒప్పుకోవటంలేదంటా"
"మరి"
"మేజర్లం కదే,రిజిష్టర్ మ్యారేజ్ చేసుకుందాం అంటే కాదంటున్నాడు."

"మరి ఆ మాత్రం ధైర్యం లేనప్పుడు నీతో ప్రేమలోకి ఎలా దిగాడు?"
" అదే నాకూ అర్థం కావటంలేదు"
"పోనీ బాంధవ్ ఒప్పుకుంటే అతన్ని చేసుకుంటావా?"
అటునుంచి మాటల్లేవు
"చెప్పు బాంధవ్ ని చేసుకుంటావా?"

"నా దగ్గర సమాధానం లేదు" అంది గొంతు పెగుల్చుకొని
"అదేమిటీ? అవునా....కాదా... నీ మనసు...నీ ప్రేమా..చెప్పలేను అంటావేమిటి? నాకేమి అర్థం కావటం లేదు".

"ఏమో! వదిలేయ్."
"నాకు సమాధానం కావాలి" అంది ధృతి ధృఢంగా.
బాంధవ్ బేల చూపులు గుర్తువస్తున్నాయి మరి.
"సారీ ! " అని ఫోను పెట్టేసింది అనన్య.అంటే దాని అర్థం ఏమిటి?బాంధవ్ కి ఏమి చెప్పాలి ? అనన్య ఎక్కడ ఒప్పుకుంటుందో అని భయపడింది మనసులో . అలా మనసును ఎలా కావాలంటే అలా మార్చుకొనే వాళ్ళతో జీవితం ఎలా సాఫీగా నడుస్తుంది.నిన్న అమ్మతో మాట్లాడితే అదే అంది. పిచ్చి ప్రేమతో ఆ విషయాన్నే పట్టించుకోవటం లేదు బాంధవ్. రేపు తనకి ఏమని చెప్పాలి? ఎంతో ఆశతో ఎదురు చూస్తుంటాడు.

ఒకకంట కన్నీరు ఒకకంట పన్నీరు లా ఉంది ధృతి పరిస్థితి.అలాంటి అమ్మాయి బాంధవ్ జీవితంలోంచి తప్పుకుందని సంతోషం, ఆ నిజాన్ని ఈ ప్రేమికుడు ఎలా తట్టుకుంటాడా అని బాధ.ఏమిటో....ఈ కష్టాలు. ప్రేమించే వాళ్ళకే ఈ తిప్పలన్నీ అనిపించింది.

ఆలోచనలు..ఆలోచనలు...ఎంతకీ నిద్ర పట్టనివ్వలేదు ధృతీకి. తనే బాంధవ్ స్థానంలో ఉన్నంత బాధ పడింది. కానీ బాధపడటం తప్ప తానేమి చెయ్యలేని పరిస్థితుల్లో ఉంది. ప్రక్క ప్రక్క ఇండ్లలో పెరిగి..ఇంత ఇష్టాన్ని పెంచుకొని..ప్రేమించుకొని మళ్ళీ వేరే అతనితో ప్రేమలో పడటం..

ఎంత అసహజంగా ఉంది ? ఎప్పుడో తెల్లవారు ఝామున నిద్రలోకి జారింది తనకు

తెలియకుండానే ధృతి.

★ ★ ★

ఆ రోజు టీ.వి లో 'బేబీ' సినిమా వస్తోంది.అమ్మా నాన్నా ఇంత వరకూ ఆ సినిమా చూడలేదని చూస్తున్నారు. మళ్ళీ చూద్దామని ఒకసారి హాలు కెళ్ళి చూసినా మళ్ళీ చూస్తున్నారు అంతా. వైష్ణవి నటనని మెచ్చుకోని వాళ్ళు ఎవరూ లేరు.కానీ సినిమా తీసిన వైనం మాత్రం ఎందరికో ఎన్నో సందేహాలను మిగిల్చింది.

ఇప్పటి ట్రెండ్ ఇదే అని యువతరం ఎంత అంటున్నా "మధురిమ" దాన్ని ఒప్పుకోలేకపోయింది.

ధర్మతేజ మాములుగా చూసేసి ఏమి అనకుండా గదిలోకి వెళ్ళిపోయాడు.
ఇక అప్పుడు ప్రారంభమైంది ఆ సినిమా గురించి చర్చలు.

డేటింగ్ లో కూడా అతన్ని ముట్టుకోనివ్వని వైష్ణవి చివరకు అలా ఇంకొక్కడిని పెళ్ళి చేసుకున్నట్లు చూపెట్టడం దారుణం అంటుంది మధురిమ.అసలు ఆడవాళ్ళను చాలా చులకన చేసి చూపెట్టినట్టుంది అనటంతో
"అమ్మా ! ఆ అమ్మాయి లవర్ ని "అన్న" అని చెప్పటం బాగుందా?అని ధృతి,అసలు దాయాల్సిన అవసరం ఏముంది చెప్పు ?" అని వరుణ్.

"వీడి దగ్గిర వాడి విషయం దాచి వాడి దగ్గిర వీడి విషయం దాయటం తప్పు కాదా?" అని కిరణ్.

"ఏదో స్నేహితురాలు చెప్పిందని ఒకసారి అతనితో ఉంటానని ఎవరైనా వెళతారా? " అని ధృతి.

" అందుకే నేనంటాను మన సంస్కృతి కాని పబ్ లు , డేటింగులూ వద్దని.అసలు వాటివల్లేగా ఆ అమ్మాయి త్రాగింది.ఆ మైకంలో ముద్దు పెట్టింది.అది దాయటానికి మరో తప్పు. త్రాగిన మత్తులో అలా జరిగిపోయిందంటే చిన్నప్పటి నుంచీ ప్రేమిస్తున్న వాడు తప్పు కాయడా?అసలు స్నేహితులు మంచి వాళ్ళు ఎవరో చెడ్డ వాళ్ళు ఎవరో అని తెలుసుకోలేనంత అమాయక పాత్రా వైష్ణవిది చెప్పండి. అలా దర్శకుడు తీసాడంటే నాకు నచ్చటం లేదు.
"కోరికలు తీర్చుకోటానికి అతన్ని వాడుకుంది" అంటారు వదినలు.

కానీ అతన్ని దగ్గరకు రానివ్వలేదు ఒకచోట ఉన్నా అన్నదే నా పాయింటు" అంది మధురిమ గట్టిగా.
" నీకర్థం కావటం లేదమ్మా ! ఇపుడంతా జనాలు అలానే ఉన్నారు. ప్రేమ ఒకరితో పెళ్ళి ఒకరితో " అన్నయ్యలిద్దరూ ఒకే మాటమీద నిలబడ్డారు.
ధృతి అంతా ఆశక్తిగా గమనిస్తోంది.

"ఏమోరా !ఆ అమ్మాయి నటన బాగుంది.వాళ్ళిద్దరి ప్రేమ బాగుంది.

ఎటొచ్చి ఆ స్నేహితురాలి స్వార్ధబుద్దే దీనికి కారణం. అసూయ, ప్రేమ ఆ అమ్మాయి జీవితాన్ని తారుమారు చేసాయి. అసలు ఆ పాత స్నేహితురాలిని దూరం పెట్టడమే ఆమె చేసిన తప్పు. అందుకే మంచి స్నేహితులు జీవితంలో ఉండాలంటారు."
ఎవరెన్ని అన్నా మధురిమ తన అభిప్రాయాన్ని మార్చుకోలేదు. మన సంస్కృతిని వదిలితే ఇదే పరిస్థితి అని దర్శకుడు చూపించాడేమోనని తేల్చేసారు అందరూ కలిసి.

మొత్తానికి ' బేబీ ' సినిమా అందరిలో సంచలనాన్నే రేపింది.
" ఆ దర్శకుడే తన మనసులో భావాన్ని స్పష్టంగా చెబితే బాగుంటుంది. అతని ఫోను నంబరు సంపాదించి నాకివ్వండి. అసలు ఏ ఉద్దేశంతో తీసాడో నేనే తెలుసుకుంటా.పదండి అందరూ. ఇక భోజనాలు చేద్దురుగాని"అంది మధురిమ.

అందరూ భోజనాలు చేస్తున్నా వాళ్ళ మనసులు బేబీ సినిమా చుట్టూనే తిరుగుతున్నాయి.
ఎంతైనా ఆలోచింప చేసిన సినిమా.

మంచివారికి మంచిగా..
చెడ్డవారికి చెడ్డగా..

ధర్మతేజ ఒక్కడే ప్రశాంతంగా నిద్రపోతున్నాడు ఇవేమి పట్టించు కోకుండా.దానికి కారణం తన పిల్లలను ఈ విదేశీ సంస్కృతికి దూరంగా పెంచుతున్నాననే ధైర్యంతో.ఆ ధైర్యం సడలనంతవరకు ఏ తండ్రి అయినా అంతే.అదే దానికి వ్యతిరేకంగా

## యూత్ సీరియల్

జరిగినపుడు ఇలాంటి వాటి గురించి ఆలోచిస్తారు.చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు , ముందే జాగ్రత్త పడొచ్చుగా.
ఎపుడు వస్తుందో ఆ బుద్ధి ఈ కాలం వాళ్ళకు.

★ ★ ★

బాంధవ్ ఎంత ప్రయత్నించినా అనన్య నుంచి ఎటువంటి సమాధానం రాకపోవటంతో అతన్ని కాపాడుకోవటానికి సంబంధాలు చూడసాగారు అతని అమ్మా నాన్న.

ఆగమని చెప్పే సాహసం చెయ్యలేకపోయాడు తను ఉన్న పరిస్థితులలో.అటు మనసుకూ సర్ది చెప్పుకోలేకపోతున్నాడు.
నాలాంటి పరిస్థితి మరెవరికీ తీసుకురానీకు భగవంతుడా అని మొర పెట్టుకున్నాడు ఆయనకు.

ధృతి అనన్యతో మాట్లాడినదంతా రికార్డు చేసి పంపింది.మళ్ళీ తను ఏదన్నా తప్పు చెబితే వాళ్ళిద్దరికీ అన్యాయం చేసినదాన్ని అవుతానని.
దానితో అనన్య మీద పెట్టుకున్న చివరి ఆశ కూడా ఆశగానే మిగిలిపోయింది అతనికి.

ఇక ఏవిధంగా తల్లిదండ్రులను ఆపగలను?అందుకే ఏమి మాట్లాడలేకపోతున్నాడు.వాళ్ళు చెప్పిన సంబంధాలను చూసి వస్తున్నాడు.

అనన్య కానపుడు ఇక ఎవరైనా ఒకటే అనే వేదాంతంలో ఉన్నాడు అతను.

కానీ జీవితంలో మనం ఊహించనివి ఎన్నో ఎదురవుతాయి అదృష్టం ఉంటే.
అలాగే అనన్య ప్రాణ స్నేహితురాలు 'సౌగంధి' కి బాంధవ్ నచ్చాడు.

పసిపిల్లాడి లాంటి అతని మనస్తత్వం నచ్చింది.
స్వచ్ఛమైన ప్రేమ అతనిది అని కూడా తెలుసు.

అనన్య ద్వారా అతని ప్రతి కదలిక, ప్రతిమాట ఆమెకు తెలుసు.
దానితో అతనిని ఇష్టపడింది.
అనన్య అతనిని వదులుకున్నట్లు వాళ్ళ అమ్మ వాళ్ళద్వారా తెలియగానే వాళ్ళ అమ్మ నానతో చెప్పి సంబంధం మాట్లాడించింది.

అంతా తెలిసే తనను ఇష్టపడటంతో బాంధవ్ కూడా ఒప్పుకున్నాడు.అంతా మంచిగా జరుగుతుందని అనుకున్నారు.
నిశ్చయ తాంబూలాలు కూడా జరిగిపోయాయి.

అపుడు అనన్య వాళ్ళ అమ్మ ఫోను చేసి మా అమ్మాయి గురించి ఆలోచించు అని అడిగింది.
తర్వాత అనన్య కూడా అప్పుడేమీ మాట్లాడలేక పోయాను అన్నట్లు మాట్లాడింది.

ఇప్పుడు నా చెయ్యి దాటిపోయింది వ్యవహారం అని చెప్పక తప్పలేదు బాంధవ్ కి.ఒక్క నెల తేడాలో పెళ్ళికి ముహూర్తాలు కూడా పెట్టేసుకున్నారు అప్పటికే.

★ ★ ★

అనుకోకుండా బాంధవ్ , ధృతి ల ముహూర్తాలు ఒకే రోజు రావటం తో స్నేహితులు అందరూ గొడవపెట్టడం ప్రారంభించారు.

కొందరు అటూ,కొందరు ఇటూ వెళ్ళినా మజా ఉండదని,వీలైతే తేదీ మార్చే ప్రయత్నం చెయ్యండి అనటంతో ఇద్దరూ సందిగ్ధతలో పడ్డారు.

స్నేహితులు లేకుండా పెళ్ళి అంటే ఉప్పులేని వంటకం లా ఉంటుందని అందరికీ తెలిసిన విషయమే.
ఇంతకీ ఎవరు మార్చుకోవాలి ?
పేరు బలం అవంతా చూసి పెడతారు గా, పెట్టుడు ముహూర్తాలు అంత బలమైనవి కావు.దానికి ఎంతో అవసరమైన వాళ్ళు తప్ప ఎవరు వాడరు.

మళ్ళీ పంతులుగార్లతో చర్చలు ప్రారంభించారు.
కొన్నిసార్లు ఇంతే

.అంతా మంచిగా జరుగుతున్నాయనుకునేంతలో ఇలా ఏవో అనుకోని అవాంతరాలు సవాలులా ఎదురువస్తాయి, ఎదుర్కోక తప్పదు.

జీవితం ఒక ఛాలెంజ్. ఛేదించుకుంటూ వెళ్ళటమే మనిషిగా మన కర్తవ్యం.

అదే పనిలో పెద్దలు.మరి పిల్లల భావాలు ,కోరికలకేగా వారు ఎక్కువ విలువ ఇచ్చేది, దానికోసం

# యూత్ సీరియల్

తమ కోరికలను ఎన్నో త్యాగం చేస్తారు.

కొందరు పిల్లలు వాటిని గ్రహించి అర్థం చేసుకుంటారు, మరికొందరు అసలు ఆ విషయాన్నే పట్టించుకోనట్లు ఉంటారు.

పిల్లలు మన పాప పుణ్యాల చిట్టాన్ని బట్టే పుడతారని శాస్త్రం చెబుతుంది.
ఒకసారి గత జన్మ శత్రువులు పిల్లలుగా పుట్టి తల్లితండ్రులను ఏడిపిస్తారని,మరికొందరు ఇష్టపడి పుట్టి అపురూపంగా చూసుకుంటారని ప్రతీతి.

ఈ కలియుగంలో వృద్ధాశ్రమాలకు వెళ్ళకుండా అలా పిల్లల దగ్గర క్షేమంగా ఉన్నవాళ్ళంతా పుణ్యమూర్తులే.అది వాళ్ళ వాళ్ళ అదృష్టాన్ని బట్టి ఉంటుంది.

మాధురిని ఓ పెద్దింటి అతను ఇష్టపడి వివాహం చేసుకుంటానని చెప్పటంతో వాళ్ళ దిశ మారిపోయింది.

పెళ్ళి ఖర్చులన్నీ వాళ్ళే పెట్టుకుంటామన్నారు.

ఇన్నాళ్ళ తమకు కష్టాలు ఇచ్చిన భగవంతుడు ఇప్పుడు సుఖాల తీరం చేరుస్తున్నాడని ఎంతో సంబర పడ్డారు. అలాగే మాధురిని పై చదువులు కూడా చదువుకోవచ్చు అని చెప్పటం స్నేహబృందాన్ని సంతోషంలో ఓలలాడేట్లు చేసింది.

ఇక ఆమె తల్లితండ్రులకు పట్టలేని సంతోషాన్ని అందించింది ఆ వార్త అని వేరే చెప్పే అవసరమే లేదు.
జీవితంలో మనం ఊహించని మలుపులు ఎన్నో ఉంటాయి ,అవి ఎదురుపడేదాకా ఎక్కడ ఏ మలుపు ఉంటుందో ఎవరూ ఊహించ లేరు.అదీ అంతు తెలియని ప్రయాణం.ఊపిరి ఆగే దాకా పయనిస్తూనే ఉండాలి.

ఎదురు దెబ్బలు తగిలినా లేచి నడవాల్సిందే.ప్రక్కవాడు ఎత్తుకొని మోసే భారం కాదు అది.

ఎవరికి వారు భరించాల్సిందే ఆనందమైనా,దుంఖమైనా ,చుట్టుపక్కలవారు పంచుకుంటారంతే.

హాస్యస్పదం ఏమిటంటే ఈ కలియుగంలో ఆ పంచుకోవటానికి కూడా మనుషులు కరువైపోతున్నారు.

కొన్నాళ్ళకు డబ్బులిచ్చి వేడుకలకు రప్పించుకుంటారేమో. రాజకీయనాయకులు వందలిచ్చి మనుషులను లారీల్లో ఎక్కించుకుని అయిపోయాక వాళ్ళ వాళ్ళ ఇళ్ళ దగ్గర దింపినట్లు.

మాధురీ విషయం విన్న మధురిమ"అవును ధృతీ! ఈ కాలంలో చాలామంది కులాలు ,మతాలు చూడటంలేదు.నచ్చినట్లైతే చేసేసుకుంటున్నారు. అమ్మాయిల సంఖ్య తగ్గిపోవటంతో అన్ని మార్పులు వచ్చేస్తున్నాయి.

తల్లి మాటలకు ధృతి ఆశ్చర్యంలో పడిపోయింది.

తల్లిలో ఈ రోజు ఓ కొత్త కోణాన్ని గమనించింది.అది ఎంతో ఆశ్చర్యాన్ని నింపింది.

★ ★ ★ ★ ★

బాంధవ్ వాళ్ళకు జాతకాలు చూసుకొని నిర్ణయించుకోవడం అలవాటు.అతనికి సంబంధాలు చూసినపుడు కూడా అవి కలిస్తేనే పెళ్ళిచూపులు దాకా వెళ్ళేవారు.
ఇద్దరి జాతకాలు బ్రహ్మాండంగా ఉన్నాయని పెళ్ళి చేసినా అమ్మాయిలు వయసులోనే విధవలు అవుతున్నారు. మరి వాళ్ళేమి ఉద్ధరించినట్లు?

ఇలాంటివి చూసి వాటి మీద నమ్మకం పెట్టుకోక కొందరు, మరికొందరు అవే తమ ప్రాణమన్నట్టు వ్యవహరిస్తారు.

పెళ్ళిళ్ళు భూమి మీద కాదు స్వర్గంలో నిర్ణయిస్తారని ఎప్పటినుంచో వచ్చిన మాట. ఏదో మనం నిర్ణయించుకున్నాం అనుకుంటాం కానీ అంతా పై వాడి రాతమీదే ఉంటుందని ఒప్పుకున్నా ,ఒప్పుకోకపోయినా నిజమిదే. దానినే 'విధి' అని ముద్దుగా పిలుచుకుంటాం.

ధృతి,ధృవ వాళ్ళ పేరు బలంతో వేరే ముహుర్తాలు లేకపోవటంతో బాంధవ్ వాళ్ళే పంతులు గారిచ్చిన మూడు తేదీలలో మరో తేదీని ఎంచుకున్నారు.

దానితో స్నేహితులు అంతా అప్పటి దాకా ఊపిరి

బిగపట్టినట్లున్నవాళ్ళంతా హాయిగా నవ్వుకున్నారు.

అది చూసి తల్లితండ్రులునూ!
మధ్యలో నిశ్చయ తాంబూలాలు కూడా నిశ్చయం చేసుకున్నారు.
ఒకసారి దెబ్బతినటంతో అవి కూడా ఇద్దరిదీ ఒకేరోజు రాకుండా ముందుగానే జాగ్రత్త పడ్డారు.

వారం రోజులలో ధృతి ,ధృవల నిశ్చితార్థం అంట.

ఆ కుటుంబం అంతా ఆ వేడుక సన్నాహాలులో పాలు పంచుకుంటున్నారు.

స్నేహితులంతా సెలవులు పెట్టుకోవటానికి నానా తిప్పలు పడుతున్నారు.

మరి ఒకదాని తర్వాత ఒకటి వచ్చేస్తున్నాయిగా.

మేనేజర్ల తిట్ల దండకానికీ బలి అవుతున్నారు.

అయినా స్నేహితుల పెళ్ళి కాబట్టి ఆనందంగా భరిస్తున్నారు.

★ ★ ★

ఈ రోజు ధృతి ధృవలకు నిశ్చితార్థం.ఇప్పటిలా హంగు ఆర్భాటాలకు దూరంగా ఇంట్లోనే దగ్గరి బంధువులను పిలుచుకొని సింపుల్ గా కానిద్దామనుకున్నారు.

ముహూర్తం సమయానికి ఇద్దరూ నిశ్చయతాంబూలాలు ఇచ్చిపుచ్చుకున్నారు.ఒకరికి ఒకరు బట్టలు పెట్టుకున్నారు.

ధృవ కాబోయే శ్రీమతికి మొదటి బహుమతిగా “రవ్వల హారం “ ఇచ్చాడు.

స్నేహితులందరూ పోటీపడి ఆ సంఘటనలను వాళ్ళ వాళ్ళ కెమేరాల్లో బంధించారు.

చిరకాల జ్ఞాపకం కాబట్టి ఫోటోగ్రాఫర్ కూడా వచ్చి కొన్ని ముఖ్యమైన ఘట్టాలను ఫోటోలు తీసుకుని వాటిని వీడియో రూపంలో కూడా అందిస్తానని సెలవు తీసుకున్నాడు.

అన్నింటికన్నా ఆశ్చర్యాన్ని కలిగించిన విషయం ఏమిటంటే ఆ రోజు కృష్ణ..అదే అతని మామయ్య గా వచ్చిన ఆయన ఇక్కడ ముఖ్య పాత్ర పోషించటం.మగపెళ్ళి వారికి అర్థంకాని ప్రశ్నగా మారింది.
వేడుక అయ్యాక వరుణ్ , కిరణ్ లు వివరంగా చెప్పారు.

కృష్ణ పాత్ర అభూత కల్పనని, బయటి వ్యక్తిని ఎలా గౌరవిస్తారో తెలుసుకోవటానికి అలా చేయవలసి వచ్చింది.దానిని బట్టి మా చెల్లిని ఎంత గౌరవంగా చూసుకుంటారో తెలుసుకోవటానికే.

ఔరా! అని వాళ్ళు ముక్కున వేలేసుకున్నారు.

“మరి మా వజ్రాన్ని...మా అపురూపాన్ని ఊరికే మీ చేతుల్లో పెట్టేస్తామా?”మీ బయోడేటా పుచ్చుకుని మారు వేషాలు వేసుకుని మరీ అన్ని చోట్లకి వెళ్ళి విచారణ చేసాం.

అక్కడ స్కూల్స్ లో వాచ్ మెన్ లు మారిపోతే వాళ్ళ అడ్రస్ పట్టుకుని వాళ్ళ ఇంటికి వెళ్ళి మరీ కనుక్కున్నాం.

చంద్రునికైనా మచ్చ ఉంటుంది కానీ మీకు చిన్న రిమార్క్ కూడా లేదని ధృవీకరించుకున్నాకే మీ ‘ధృవ ‘ ని మా బావమరిది గా అంగీకరించాం.

అందుకే మూడు నెలలు సమయం తీసుకున్నది కూడా.ఎంతైనా మా ధృతి అదృష్టవంతురాలు అని అన్నలు చెబుతుంటే తన మీద వాళ్ళకు ఉన్న ప్రేమకు ముచ్చటేసింది ధృతికి.

“ఆ గుడ్డసంచిలో....ప్రశ్నార్థకంగా చూస్తూ అంది దేవకి
“ఆ కంపెని దగ్గర దించటం...?
ధృవ అనుమానంగా..
ఇంకా వాళ్ళకా విషయం అరాయించుకోవటానికి కాస్త సమయం పట్టేట్టే ఉంది.
“అవును.
అన్నీ మా అభూత కల్పనలే”
అన్నాడు వరుణ్”
“ఇదంతా మా స్కెచ్. ఈ విషయంలో ధృతి పాత్ర ఏమి లేదు. చివరకు అమ్మనాన్నలకు కూడా చెప్పలేదు”.

“ ఓ...అవునా “ అంటూ అప్పుడు నవ్వాడు ధృవ హాయిగా.
“మిమ్మల్ని ఇబ్బంది పెట్టానా?” అన్నారాయన ముందుకు వచ్చి.
“ఏం లేదండీ మాకు తెలియకపోయినా మీరు మా ఆప్తులు అని మా మనసులకు తెలిసిపోయింది లేండి.అందుకే ఆత్మీయంగా అనిపించారు.

# యూత్ సీరియల్

ఇదంతా వింటున్న ధృతికి అనిపించింది ఈ తరం వాళ్ళు ప్రేమలు ప్రేమలు అనుకుంటారు కానీ చిన్నప్పటినుంచి మనకేది కావాలో అది మనం అడగకుండానే కొనిచ్చే వాళ్ళు మనకు నచ్చే అబ్బాయిని తీసుకు రాలేరా అంటారు అందుకే పెద్దలు.నేను మంచి నిర్ణయమే తీసుకున్నాను అనుకుంది మనసులో.

నా అన్నయ్యలు,అమ్మనాన్న వదినలు,తన కుటుంబం ఎంత మంచిది? వాళ్ళంతా ఎంత మంచివారు ?

ప్రేమ వివాహమనే ఒక చిన్న విష బీజాన్ని వేసి దాన్ని కలుషితం చెయ్యకూడదని ముందే మనసును హెచ్చరించి వాళ్ళకా ఉపద్రవం రాకుండా చేసినందుకు మనసులోనే తన భుజాన్ని చరచుకుంది.

స్నేహితులంతా ఇదంతా జరుగుతున్నంత సేపూ మాటలు రాని వాళ్ళలా వింటూ కూర్చుండిపోయారు వారంతా.
అలా ఆ రోజు ఆ వేడుక అయిన వాళ్ళ మధ్య చక్కగా జరిగిపోయింది. రాత్రయ్యేటప్పటికి ఎక్కడి వాళ్ళు అక్కడికి చేరిపోయారు గూటికి చేరే పక్షుళ్ళా.

★ ★ ★ ★

స్నేహబృందం అందరిలోకి సామ్రాట్ కి,కృపాల్ కి అనుబంధం ఎక్కువ.వాళ్ళిద్దరు క్లాస్ మేట్స్ కాదు రూమ్ మేట్స్ కూడా.అదీ కాకుండా వాళ్ళను కలిపింది ముఖ్యంగా ఒకే స్థితి అదే మధ్యతరగతి వాళ్ళు అవ్వటం. ఇంట్లో వాళ్ళను కష్టపెట్టకూడదని సెలవులైన శని,ఆది వారాలను తమ అవసరాలకు డబ్బు సంపాదించటానికి ఉపయోగించుకునేవారు ఇద్దరూ కలిసి.కేటరింగ్ చెయ్యటానికి వెళ్ళేవారు. తర్వాత ఇంటికి వెళ్ళి ట్యూషన్స్ చెప్పేవారు.ఒక్కటేమిటి మంచిపని,డబ్బులు వచ్చేది ఏదైనా ముందుండేవాళ్ళు. బాధలను కలబోసుకునేవాళ్ళు.

ఒకరికి ఒకరు సాయం చేసుకునేవారు.స్నేహితులు అంటే వీళ్ళిద్దరే అని ఎవరైనా ఆదర్శంగా వీళ్ళిద్దరినే చూపించే సఖ్యత వీరి సొంతం.

ధృతి పెళ్ళి నిశ్చయం అవటంతో కాస్త నిస్తేజంగా తయారయ్యాడు కృపాల్. పెద్దలను ఎలాగైనా ఒప్పించి చేసుకోగలమని ధీమాతో ఉన్నాడు ఇన్నాళ్ళూ.ధృతీతో ప్రేమ కన్నా స్నేహమే ఎక్కువ. ఇద్దరం

కలిసి ఉంటే జీవితం సుఖంగా ఉంటుందని అతని భావన.అది జరగదని తెలిసాక కాస్త దిగులు ఉండటం సహజమే.తెలిసో తెలియకో విధిరాతో ఆ జంట విడిపోయారు.

అసలు ఈ కులాంతర వివాహాలు చేసుకున్న జంటలు కలిసిపోయినంత సులభంగా వాళ్ళ పెద్దలు కలవలేరు. ఆచారాలు,వ్యవహారాలు ,సాంప్రదాయాలు అన్నీ వేరు వేరు. అది పిల్లలకు అర్ధంకాదు. ప్రేమలో ఉన్న పిల్లలకు అసలే అర్ధం కాదు. ఒకవేళ చెప్పినా అవి ట్రాష్ అని కొట్టి పారేస్తారు.ఎందుకంటే ఇప్పుడు యువతరం అంతా ఒకే బాటమీద నడుస్తోంది.వయసు ఒక్కరోజు పెద్దదైనా ఇది వరకు వాళ్ళు వివాహానికి ఒప్పుకునే వారు కాదు.

మరి ఇపుడు సచిన్ టెండుల్కర్ లాంటి వాళ్ళ పేర్లు ముందే చెబుతారు.వాళ్ళు చేసుకోగా లేనిది మేం చేసుకోకూడదా అని ఎదురు ప్రశ్న వేస్తారు.భర్త తొందరగా వయసు మీద పడితే కాస్త చేయూత ఎక్కువివ్వగలదని వయసులో తక్కువ ఉండాలని తరతరాలుగా వస్తున్న ఆచారమిది.ఇప్పటి ప్రేమలు అన్నిటినీ చెరిపేస్తున్నాయి.

(ఇంకా ఉంది )

కథ

# అత్తగారే దిగివస్తే...

శ్రీపతి లలిత.

"అమ్మా! అందరూ వచ్చి పిండాలకి నమస్కారం చేస్కోండి. జానకమ్మగారి ఆత్మ శాంతిస్తుంది."

అయ్యా! రామకృష్ణ గారూ కొద్దిగా పక్కకు కూర్చోండి" బ్రహ్మ గారు చెప్పగానే జానకి కొడుకు రామకృష్ణ లేచి పక్కగా నుంచున్నాడు. కోడలు రజని, మనవడు శ్రీకాంత్, అతని భార్య ప్రీతీ, వాళ్ళపిల్లాడు రిషి అందరూ వచ్చి నమస్కారం చేసుకున్నారు.

"అప్పుడే పది ఏళ్లయింది అత్తయ్యగారు వెళ్ళిపోయి, పాపం మనవడి పెళ్లి చూడాలని కలవరించింది. ఎంత సంతోషపడేదో ఇప్పుడు మునిమనవడిని చూస్తే" కళ్లనీళ్లు పెట్టుకుంది రజని. రామకృష్ణ కూడా బాధగా ముఖం పెట్టాడు.అందరి భోజనాలు అయ్యాక ప్రీతి అత్తగారితో "పాతకాలంలో అత్తగార్లు సతాయించేవారుకదా. అమ్మమ్మగారు అలా లేరా? పది ఏళ్ళ తరవాత ఆవిడని తలుచుకున్నారంటే మీకు ఆవిడ అంటే ఇష్టమన్నమాట" అంది.

## సాహితి సామ్రాట్ కథలు

"ఆవిడకి కొంచెం చాదస్తం ఎక్కువన్నమాట గాని మంచిదే ప్రీతీ! ఆ చాదస్తం తట్టుకోలేక అందరూ విసుక్కునేవారు" అంది రజని.

అందరి భోజనాలు అయ్యాక ఇల్లంతా సర్ది నడుం వాల్చిన రజనికి అత్తగారు గుర్తొచ్చారు.

రజని వాళ్ళ నాన్నగారు కేంద్ర ప్రభుత్వంలో పెద్ద ఆఫీసర్. తాతగారు కూడా తాసిల్దార్ చేసారు. ఇంట్లో ఎప్పుడు నౌకర్లు అన్ని పనులకి మనుషులు ఉండేవారు.

వారానికి ఒకసారి అయినా ఎవరో ఒకరు భోజనాలకి రావడం జరిగేది.

ఆ ఆఫీసర్లుకే కాక వాళ్లతో వచ్చిన డ్రైవర్లకి, బంట్రోతులకి సుష్టుగా భోజనాలు పెట్టేవారు, తల్లి, నాయనమ్మ. వీళ్ళకి మరీ డైనింగ్ టేబుల్ మీద కాకపోయినా, వరండాలో కుర్చీలు వేసి, చిన్న టేబుల్ పెట్టి అవే వంటలతో భోజనాలు పెట్టేవారు.

ఇంట్లో వచ్చిన వాళ్ళ కులం గురించి కానీ, పద్ధతుల గురించి కానీ ఎప్పుడు ఎటువంటి చర్చ జరిగేది కాదు.

రజని మామగారు వీళ్ళకి దూరపు బంధువులు. రామకృష్ణ ప్రభుత్వంలో చేరడమే పెద్ద ఆఫీసరుగా చేరాడు. మొదట్లోనే మంచిస్థాయి లో చేరినవాడు ముందు, ముందు, ఇంకా మంచి పదవికి వెళ్తాడని రజని తండ్రి రామకృష్ణ సంబంధం నిశ్చయించాడు.

అత్తగారింటికి వచ్చాక రజనికి అంత కొత్తగా ఉంది, అత్తగారి తండ్రి పెద్ద వేదపండితుడు, నిప్పులు కడిగే వంశం.

ఆ పద్ధతులు మొత్తం కాకపోయినా అత్తగారికి కొన్ని వచ్చాయి.

పని అమ్మాయిని వంటింట్లోకి రానిచ్చేది కాదు, మడితోనే వంటలు, పూజ అయ్యాక కానీ భోజనాలు పెట్టేది కాదు, సగంరోజులు మగవాళ్ళు బయట తినడమే అయ్యేది.

రజని చీర మాత్రమే కట్టాలి, డ్రెస్ వేసుకోవడం, నైటీ వేసుకోవడం పనికిరాదు.

అత్త మామలతో కలిసి కూర్చుని భోజనం చెయ్యకూడదు, మామగారి ముందు కూర్చోకూడదు.

ఇలా రకరకాల ఆంక్షలు ఉండేవి.

రామకృష్ణకి ఇండియా మొత్తంలో ట్రాన్స్ఫర్లు ఉండడంతో రజని కొంత బతికిపోయింది. తన ఇంట్లో ఉన్నప్పుడు తన ఇష్టప్రకారం ఉండి, అత్తగారింట్లో ఉన్న నాలుగురోజులు ముళ్ల మీద గడిపి వెళ్ళేది.

మామగారు రిటైరయ్యాక కూడా వాళ్ళ ఊర్లోనే ఉండేవారు. రామకృష్ణ ఒక్కడే సంతానం కావడంతో, అత్తగారు వాళ్ళు పెద్దవాళ్లయ్యేక ప్రతి నెల వెళ్లి చూడాల్సివచ్చేది.

కొన్నాళ్ళకి మామగారు పోయారు, అత్తగారుఆ ఇల్లు వదలను అంటే, రామకృష్ణ సొంత ఊరికి ట్రాన్స్ఫర్ పెట్టుకున్నాడు.

తప్పనిసరి అయి రజని అత్తగారింటికి చేరింది. అప్పటికే వీళ్ళ అబ్బాయి శ్రీకాంత్ చదువుకోసం ముంబైలో ఉన్నాడు.

పెద్ద వయసు వచ్చాక అత్తగారికి కొంచెం చాదస్తం తగ్గిందేమో అనుకుంది రజని.

కానీ కేసు రివర్స్ అయ్యిందని వచ్చాక గానీ తెలియలేదు.

పొద్దున్న నాలుగింటికి లేచి చన్నీటి స్నానము, పూజ...

పూజ అయ్యాక కానీ కాఫీ తాగేది కాదు. వారానికి ఆరురోజుల ఏదోవంకతో ఉపవాసం.

రజని కూడా నాలుగుకి లేవాలి, చన్నీళ్ళ స్నానం చేసి, ఆవిడకి తినాల్సినవి మడి కట్టుకుని చెయ్యాలి, పూజకి అన్ని తయారు చెయ్యాలి.

రజనికి కూడా వయసు పెరిగింది, అలవాటులేని వ్యవహారం, రోజు చన్నీళ్ళ స్నానము, తడి బట్టల తో వంట చేసి ఎప్పుడూ జలుబు, తలనొప్పి ఉండేవి.

రామకృష్ణ చెప్పినా వినేదికాదు జానకి.

"నీ పెళ్ళాం కష్టపడుతోంది అంటే, మీరు వేరే వెళ్ళండి నేను ఉంటాను" అనేది.

పనిఅమ్మాయిని లోపలికి రానిచ్చేది కాదు. ఆవిడ ఉపవాసం ఉంటే రజని తిని వంట చేస్తే పనికి రాదు అనేది.రజనికి స్నానాలు, ఉపవాసాలే జీవితం అయింది. రామకృష్ణ అటు తల్లికి చెప్పలేక ఇటు భార్యని వద్దనలేక నరకం అనుభవించేవాడు.

మామూలప్పుడు కోడలంటే చాలా ప్రేమగా ఉండేది జానకి. రజని మింగలేక కక్కలేక ఇబ్బంది పడేది.

శ్రీకాంత్ సెలవలకి వచ్చినప్పుడు ఇవన్నీ చూసి నానమ్మతో గొడవ పెట్టుకున్నాడు.

"నీకు ఇలా మడి వంటలు, ఉపవాసాలు చేసి మా అమ్మకి ఏమన్నా అయితే ఎలా? నువ్వు కొంచెం సర్దుకోవాలి" అన్న మనవడి మాటలకి తారాజువ్వలా ఎగిరిపడింది జానకి.

"ఏమిట్రా! మీ అమ్మని రాచి రంపాన పెట్టినట్టు అంటున్నావు. రేపు నీ పెళ్ళాం వస్తే మీ అమ్మకి చెయ్యదా?" అన్న జానకి మాటలకి

"మా అమ్మ ఇలా కోడల్ని ఏడిపించదు, ఒకవేళ అలా ఏడిపిస్తే నేను అమ్మకి చెప్తాను అలా చెయ్యొద్దని"

"నువ్వు అనలేక నీ కొడుకుతో అనిపిస్తావా నానా మాటలు"

SUMATHI TV Channel సుమతి

అని ఆ రోజు ఏమీ తినకుండా పడుకుంది.

"కుఱ్ఱవాడి మాటలను పట్టించుకోకండి అత్తయ్యా! పాలు అన్నా తాగండి, నాకు ఇష్టం లేకపోతే నేను మీతోనే అంటాను, పెళ్ళై అయ్యి పాతికేళ్ళు దాటింది, నాకు ఆ మాత్రం స్వతంత్రం లేదా" అంటూ కాసిని పాలు తాగించి శ్రీకాంత్ ని కోప్పడింది రజని.

"ఆవిడ జీవితం అంతా ఎలా గడిచిందో అలానే గడవనియ్యి. ఇప్పుడు ఆవిడ మారదు, అనవసరంగా వాదనలు వద్దు".

ఉపవాసాల నీరసం, తడిబట్టల మడిలో ఒక రోజు జారిపడింది జానకి.

పెద్ద వయసు, బలహీనతలతో నడుం విరిగింది.

ఆసుపత్రికి వెళ్లడానికి రాద్ధాంతం చేసింది. అక్కడ మడి, పూజలు కుదరదంటూ.

రామక్రిష్ణ అరుపులు, రజని బుజ్జగింపులతో ఆస్పత్రిలో చేరినా శారీరికంగా, మానసికంగా బలహీనపడ్డ ఆమె ఆపరేషన్ కంటే ముందే ప్రాణం విడిచింది.

పోయేముందు కోడలితో "రజనీ ! నా చాదస్తం తో నిన్ను బాధ పెట్టాను అయినా నువ్వు అసలు విసుక్కోకుండా చేసావు, కూతురు ఉన్నా ఇలా చేసేది కాదు" అంది బాధగా.

"అత్తయ్యా! ఆయనకి తల్లి అంటే నాకు అంతేగా, మీకు చెయ్యడం నా బాధ్యత" అంది రజని.

జానకి పోయినందుకు కొడుకుగా రామకృష్ణ, కోడలుగా రజని బాధపడ్డా, ఎక్కువ రోజులు మంచం మీద ఉండి తీసుకోకుండా పోయినందుకు ఊపిరి పీల్చుకున్నారు. ఆవిడ చేసిన పూజలు, పుణ్యమే జానకి తీసుకోకుండ పోయింది అని నమ్మిన రజనికి, అత్తగారు పోయాక పూజలు ఎక్కువయ్యాయి కానీ, అంత చాదస్తం లేకపోవడంతో ఎవరికీ ఇబ్బంది లేదు.

శ్రీకాంత్ పెళ్ళికావడం, మనవడు పుట్టడంతో రజని కూడా బిజీ అయిపోయింది.

బయటికి వెళ్ళినప్పుడు, ప్రయాణాల్లో, చీర కంటే డ్రెస్సులు సుఖమని అవి వాడటం, రాత్రుళ్ళు నైటీలు వాడటం, ఇంట్లో పని చేసే అమ్మాయినే వంటకి సాయం చేయించుకోవడం చేస్తోంది.

"ఎక్కడో బయట హోటల్లోవి తినే కన్నా, మన ఇంట్లో మన సామానుతో, మన రుచులకి తగ్గట్టు ఆ అమ్మాయి చేసిన వంట నయం" అంటూ రామకృష్ణ కూడా రజనికి చెప్పేవాడు. అలా సగం వంట ఆ అమ్మాయే చేసేది.

ఇవాళ తద్దినం కావడంతో వంట ఆవిడ వచ్చి చేసింది. వంట అంతా జానకికి ఇష్టమైనవిధంగా చేయించింది రజని.

భోజనాలయ్యాక శ్రీకాంత్, ప్రీతి, రిషిని తీసుకుని, నాలుగురోజులు బయట ఊరికి తిరిగివస్తామని వెళ్లారు. టికెట్ బుక్ చేసేటప్పుడే రజని తద్దినం గురించి చెప్తే ఆ రోజుకి చేసుకున్నారు.

సాయంత్రం వంట ఇల్లంతా కడిగించి, ఎక్కడి సామాను అక్కడ పెట్టించేసరికి వళ్ళంతా అలసిపోయింది రజనికి.

రామకృష్ణ కూడా అలసిపోయి మంచం మీద వాలగానే నిద్రపోయాడు.

మంచం మీద పడుకుని, అత్తగారి గురించే ఆలోచిస్తూనే నిద్రపోయింది రజని. బాగా అలసిపోయిందేమో మొద్దు నిద్ర పట్టేసింది.

"బర్రు..బర్రు " అంటూ బెల్ వినిపించగానే హడావిడిగా తలుపు తీసింది, బయట అంతా చీకటిగానే ఉంది, పని అమ్మాయి అప్పుడే వచ్చిందా అనుకుంటూ చూస్తే

ఎదురుగా తెల్లటి చీరలో చిరునవ్వుతో అత్తగారు.

కల కాదు కదా అని కళ్ళు నులుముకుంటూ చూసింది రజని,

"ఏమిటే అలా చూస్తున్నావు? పోయిన అత్తగారి కోసం కోడలు బాధపడడం నా సర్వీసులోనే మొదటిసారి. నువ్వు వెళ్లి నీ కోడలిని సంతోషపెట్టిరా అని పంపాడు ఆ యమధర్మరాజు. మనవడిని, వాడి పెళ్ళాన్ని, నా ముని మనవడిని చూద్దామనిపించి నిన్ననే వచ్చేసా! కళ్లారా వాళ్ళని చూసుకున్నా! వెంటనే ఇంట్లోకి వస్తే, నీకు రెస్ట్ ఉండదు అని ఇప్పుడు బెల్ కొట్టా!" అని సంతోషంగా అంటున్న జానకిని నిలువు గుడ్లు వేసుకుని చూసింది రజని.

"ఏంటే అడ్డంగా నిల్చున్నావు? నన్ను లోపలికి రానియ్యవా?"అంటున్న అత్తగారిని "అయ్యో! రండి అత్తయ్యా!" అంటూ పక్కకిజరిగింది.

జానకి లోపలికి వస్తూనే "ఊఁ!ఈ పదేళ్లలో చాలా మార్పులో జరిగినట్టున్నాయి" ఇంటి చుట్టూ చూసి రజని వేసుకున్న నైటీ వంక చూస్తూ నవ్వింది జానకి.

" అదీ ... అత్తయ్యా!" నసుగుతున్న రజనితో " కాలంతో పాటు మనమూ మారాలే అమ్మాయ్ ! నిన్న, నిన్ను నీ కోడల్ని చూస్తే నేను నీతో ఇంకా ప్రేమగా ఉండాల్సిందేమోఅనిపించింది,

ఇంకో విషయమే అమ్మాయ్! ఆ యమధర్మరాజు నీకోసం పంపాడు, అందుకని, నేను, నీకు తప్ప కనిపించను, నువ్వు నా సంగతి ఎవరికీ చెప్పకు, నమ్మరు" అంటూ డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని "మంచి కాఫీఇవ్వు, పోయిన రోజు నుంచి మళ్ళీ కాఫీ తాగలేదు" అంది.
"అంటే మీరు ఇన్ని పూజలు చేసినా స్వర్గానికి వెళ్లలేదా అత్తయ్యా?" ఆశ్చర్యంగా అడిగింది రజని.

"ఏమిటోనే అమ్మా! ఆ పూజల కోసం ఇంట్లోవాళ్ళని ఇబ్బంది పెట్టానుట, అందుకని పుణ్యం, పాపంసమానంగా ఉన్నాయిట, ఆ పాపమంతా అయ్యేదాకా స్వర్గానికి పంపరుట" నిట్టూరుస్తూ అంది జానకి.

"ఇదిగో ఆ చేత్తోనే రెండు గారె ముక్కలు ఇవ్వు, నంచుకుంటూ తింటాను"

రెండు గారెలు, రవంత అల్లం పచ్చడి వేసి, ఒక కప్పు కాఫీ తనకి, ఒక గ్లాసుతో కాఫీ ఆవిడకి ఇచ్చి, పక్కన కూర్చుంది రజని.

"అవును అత్తయ్యా! నరకం అంత భయంకరంగా ఉంటుందా?" అడిగింది ఆత్రంగా.

"ఏమీలేదు, అసలు పాపం ఆ యమధర్మరాజు, పాతకాలం సినిమాల్లో, తెల్ల గడ్డం పెట్టుకున్న నాగయ్యలా ఉంటాడు. అసలు ఆ మాట కూడా ఎంత నిదానం, అక్కడ ఎలానో ఆకలి, నిద్ర ఉండవు, మనం చేసిన పాపాల ప్రకారం రూములు ఉంటాయి. నేను చేసిన పాపమల్లా,

పూజలు అని మిమ్మల్ని ఏడిపించడమే, అందుకని నా రూమ్లో నేను ఒక్కదాన్నే. అక్కడకూడా నేను నా పూజలు మానలేదు, పాపం నాకో దేవుడి పటం కావాలంటే, చిన్న విగ్రహం ఇచ్చాడు. ఆయన భటులు రోజూ పూలు అక్కడ పెడతారు, వాటితో పూజ చేస్తాను. అక్కడ ఒక టీవీ లాంటిది ఉంది, మిమ్మల్ని

చూడాలంటే అందులో చూపిస్తాడు" చెప్పింది జానకి.

"నిన్న అలా చూసి బాధపడుతుంటే,ఒకసారి వెళ్లి చూసిరమ్మన్నాడు, మళ్ళీ స్వర్గానికి వెళితే కుదరదన్నాడు"

"మరి ఇప్పుడు మీరు గారెలు తిన్నారు?" అయోమయంగా అడిగింది.

"నేను భూమిమీదికి వచ్చాను కదా! అందుకని తినచ్చు, నా ముని మనవడిని చూడాలని నా ప్రాణం కొట్టుకు పోయింది, పసివాడిని చూసి, వాడికి ఈ తాతమ్మ బహుమానం ఇవ్వాలి అని వచ్చాను, నిన్న వాడిని చూసాను, ఇంక బహుమానం ఇవ్వాలి " అంది జానకి.

"బహుమానమా!" ఆశ్చర్యంగా చూస్తున్న రజనితో " నా గదిలో సామానంతా ఏమి చేసావు?"

అడిగింది జానకి ఖంగారుగా.

రజని మొహం పాలిపోయింది. అత్తగారు పోయి పది ఏళ్ళు అయ్యింది. మామగారు పోయాక ఆవిడ ఏ బంగారం పెట్టుకునేది కాదు, అందుకే ఉన్నప్పుడే, బంగారం మొత్తం రజనికి ఇచ్చేసింది, పోయాక బట్టలన్నీ అందరికి పంచేసారు. ఆవిడ గుర్తుగా, ఆవిడ పుట్టింటి నుంచి తెచ్చుకున్న చందనపు నగలపెట్టె ఖాళీది ఉంటే,అందులో తనవి రోజూ మార్చుకునే దిద్దులు, గాజులు పెట్టుకుంటోంది.

అదేమాట చెప్తే ఆవిడ " అమ్మయ్య! అదికూడా పారేసావా అని భయపడి చచ్చా! మళ్ళీ చచ్చేదేముందిలే కానీ,అది తీసుకునిరా" అంది. రజని గబగబా తన బీరువాలో ఉన్న పెట్టె తెచ్చింది.

దాని మూత తియ్యమని వెనక ఒక చిన్న తాళంలా ఉన్న తీగ బయటికి తియ్యమంది, ఆ తీగ ని పెట్టె మధ్యలో ఉన్న కన్నంలో పెట్టి పైకి అనగానే కింద ఇంకో అర ఉంది. రజని కళ్ళప్పగించి ఆశ్చర్యంగా చూసింది. పదేళ్ళబట్టి వాడుతున్న తనకి ఈ అర సంగతి తెలీదు.

అందులో ధగధగలాడుతూ ఒక చిన్న బంగారు గొలుసు, ఒక మూడుపేటల చంద్రహారం, ఒక జత వజ్రాల దిద్దులు కనిపించాయి. నోటమాట రాకుండా వాటివంక చెయ్యి చూపించి "మీరెప్పుడు నాకు వీటి గురించి చెప్పలేదు, ఇవి ఇన్నాళ్లనుంచి ఇందులో ఉన్నాయా? ఇంకా నయం ఏదో పాత పెట్టె అని పారేయలేదు" నిష్ఠురంగా అంది.

"ఎలా పారేస్తావు నువ్వు, కాపురానికి వచ్చిననాటినుంచి చెప్తున్నాను ఈ పెట్టె విలువ. ఈ నగలన్నీ మా అత్తగారు నాకు ఇచ్చారు, తన మునిమనవడికి పెళ్ళిలో ఇమ్మని. నేనుకూడా నావన్నీ నీకిచ్చాను కదా, ఇవి మాత్రం శ్రీకాంత్ పెళ్ళిలో నా చేత్తో ఇద్దామనుకున్నా, అంతదాకా లేకుండా నేను కాస్త గుటుక్కుమన్నాను" అంది జానకి.

"అయితే నాలుగురోజుల్లో వాళ్ళు వస్తారు మీ చేతులమీద వాళ్ళకివ్వండి" అంది రజని.

"పిచ్చిదానా! అంతవరకూ నేను ఆగలేను. వాళ్ళని నిన్ననే చూసాకదా, ముద్దుగా ఉన్నాడు ఋషి, నీ కోడలు కూడా నీలాగే మంచిపిల్లలా ఉంది, అత్తయ్య ఇవి తినండి, అవి తాగండి నీరసం వస్తుంది,అంటూ నిన్ను బాగానే చూసుకుంటోంది. నాకు సేవ చేసిన పుణ్యం ఊరికే పోలేదు రజనీ, నీ కోడలి రూపంలో ఆ పుణ్యం వచ్చింది, ఏది రాముడు లేస్తే ఒకసారి కంటి నిండా చూసుకుంటా!" అంటే రామకృష్ణని "ఏమండీ! అత్తయ్యగారు వచ్చారు, చూడండి" అతన్ని లేపుతూ జానకిని చూపించింది. కళ్ళనీళ్లతో జానకి, రామకృష్ణ నుదుటి మీద ముద్దు పెట్టుకుని, నెమ్మదిగా ఆవిరి అయిపోతున్నట్టు మాయమవుతోంది.

"అత్తయ్యా! ఉండండి" అంటూ అరుస్తున్న రజనిని కుదిపి లేపుతూ "ఏమిటా కేకలు!అత్తగారిని కలవరించే కోడలివి నువ్వొక్కదానివే ఈ ప్రపంచంలో" అన్నాడు రామకృష్ణ.

అయోమయంగా కళ్ళు తెరిచిన రజని "అత్తయ్య వచ్చారండి, ఏరి ఆవిడా?" అంటూ గబుక్కున మంచం దిగింది.

"అమ్మ రావడం ఏమిటి రజనీ? నీకు కల వచ్చింది" అంటున్న రామకృష్ణని విదిలించుకుని

పరిగెత్తుకుని వెళ్ళి, బీరువాలోనుంచి

చందనము పెట్టె తీసింది.

అందులోనున్న తాళంతో కింద అర తియ్యగానే కళ్ళు చెదురుతూ నగలు.

"ఇవిగోనండీ అత్తయ్య ఇచ్చివెళ్లారు మీ బామ్మగారి నగలుట, శ్రీకాంత్ కొడుక్కి, ప్రీతి కి ఇమ్మన్నారు" ఏడుస్తూ చెప్తున్న రజని వంక, ఆ నగలవంక చూస్తూ ఎలా నమ్మాలో తెలీక అయోమయంగా చూసాడు రామకృష్ణ.

★★★



# సోపతి

తాటి హరీష్ .

అతడు మా బీడువడ్డ అంతరంగాలను
పరిచయాలతో కౌలుబట్టి పొతం జేస్తుండు
తూర్పార బట్టంగా ఎళ్ళిన తాలునే
సోపతి పోలంలో అలికి

బలమైన బంధాల గింజలను పండించి
గుండె గుమ్మిలా పదిలంగా దాసుకుంటడు
వెలతితో పగుళ్లు పడ్డ భాధల గోడకు
కషాయపు తీగై పారుకుంటా గాయాల్ని నయం జేత్తడు

దిగులు కొమ్మకు పలకరింపుల చినుకై కురిసి
నవ్వుల పరిమళాలను పుట్టిస్తడు
నమ్మినోళ్ళ నమ్మకపు కట్టపై ఎన్నిసార్లు
వాళ్ళ నయవంచనతో సంపబడ్డ
గాళ్ళ ఆపదకు ముందుగా నిలబడే గొనమున్నోడు
సమస్యల వలయాలకు పూసిన
సందేహపు పువ్వులను సుతారంగా కోసి
సమాధానాల సరులు అల్లుతడు

మన్ను నిండా అనురాగం నింపుకొని
మాటల్తో సంతసాలను పంచుతడు
సావు తలుపు తట్టినోళ్ళనెందర్నో
పుట్టుక యిల్వను దెల్పి బతుకు తొవ్వ సూపిస్త వుంటడు మరి!..

అందుకే అందుకో ఓ సోపతి నీకు అందిస్తున్న ఈ అచ్చరాల హారం!..

కథ

# తీరం చెప్పిన నిజం

శింగిరాజు శ్రీనివాసరావు

సాయంసంధ్యారుణ కిరణాల అంగీని ధరించిన సముద్రుడు శోభాయమానంగా వెలిగిపోతున్నాడు. సైకతవేదిక మీద జన సంద్రం ఎవరి ఆనందాలలో వారు మునిగిపోయి ఉన్నారు. ఉచితాల కోసం కొన్ని చేతులు, శ్రమను నమ్ముకుని కొన్ని చేతులు, తీరం వెంట కదులుతున్నాయి. ఎవరి ఆరాటమైనా జానెడు పొట్టకోసమే..అయినా ఏదో అలుపెరుగని పోరాటం చేస్తుంటాడు మానవుడు. 'తృప్తి' అన్న రెండక్షరాలను సమాధి చేసి, స్వార్థంతో జీవిస్తూ, ఆరాటంతో విశ్రాంతి లేని పోరాటం చేస్తున్నాడు. ఆ పోరాటంలో ఓడినప్పుడు ఆ ఓటమిని తట్టుకోలేక ఆత్మాహుతికి ప్రయత్నిస్తున్నాడు. అది కష్టాన్ని ఎదుర్కొనలేని బలహీనతో, విజయాన్ని అందుకోలేని నిరాశో.. ఏదయితేనేం ఒక నిండు ప్రాణం అనంతవాయువులలో కలసిపోతున్నది. ఆ క్రమంలో సంద్రాన్ని కూడ ఒక సాధనంగా వాడుకుంటున్నాడు. అలాటి ఆలోచనలను మనసులో ఉంచుకుని అక్కడికి వచ్చింది సంధ్య. గట్టిగా ముప్పై సంవత్సరాలు కూడ లేని ఇల్లాలు ఆమె.

## సాహితి సామ్రాట్ కథలు

అటు అడుక్కునేటంత పేదరికానికి కానీ, ఇటు అప్పు చేసి ఆర్భాటాలకు పోయేటంత మధ్య తరగతికి గాని చెందని మధ్యస్తపు పేదపిల్లగాని పేదపిల్ల సంధ్య. భర్త కృపాకరం ఫ్యాక్టరీలో పనిచేసేవాడు.

నెలకు పదిహేను వేల జీతం ఆ కుటుంబానికి ఆధారం. చెల్లెలు కొడుకు శంకరానికి ఇస్తే మేనరికం అవుతుందని, శారీరకలోపం వున్న బిడ్డలు పుడతారని భయపడి, సంధ్య తండ్రి అతి జాగ్రత్తతో, సంధ్యకు బయటి సంబంధమైన కృపాకరానికి ఇచ్చి చేశాడు. భగవంతుడి సంకల్పం ముందు మనిషి తెలివితేటలు పనిచేయలేదు. తొలిచూలు లోనే సంధ్య ఒక పుట్టు అంధుడికి జన్మనిచ్చింది. అందులో సంధ్య తప్పు లేకున్నా దొరికిన అవకాశాన్ని వినియోగించుకుని, కృపాకరం తల్లిదండ్రులు, గుడ్డి బిడ్డను కన్నదని ఆమెను ఇంటినుంచి తరిమేశారు. వేరే దిక్కులేక పుట్టింటికి చేరింది సంధ్య. కన్నబిడ్డను కాదనలేక తమతోనే ఉంచుకోవడానికి సిద్ధపడ్డ తల్లిదండ్రులను కూడ నాలుగు సంవత్సరాలు తిరిగేసరికి కాలం మింగేసింది. ఇప్పుడు సంధ్య ఒంటరి. మరొకపక్క ఆమెకు గుదిబండగా మారిన కొడుకు. తండ్రి మిగిల్చిన ఆస్తి కూడ పెద్దగా లేకపోవడంతో, ఆమె పెదనాన్న కొడుకు సాయంతో ఒక ప్రైవేటు కంపెనిలో ఉద్యోగానికి చేరింది.

తండ్రి చదివించిన చదువు అవసరానికి అక్కరకు వచ్చింది. నడక నేర్చిన ఆమె కొడుకు గోపాలం ఒకచోట కుదురుగా కూర్చోకుండా అటుయిటు తిరుగుతుండే వాడు. కళ్ళు కనిపించక పోవడంతో ఏదో ఒక అడ్డును తట్టుకుని క్రింద పడుతుండే వాడు. ఒకవైపు ఒంటరితనం, మరొకవైపు కళ్ళులేని కొడుకు, భారం మోయడం చాలా కష్టంగా అనిపించింది సంధ్యకు. కొడుకును ఏ అనాథాశ్రమంలోనైనా వదిలివేసి తాను చనిపోవాలని నిర్ణయించుకుంది. మరొకవైపు తల్లిప్రేమ ఆమెను కట్టిపడవేస్తున్నది. 'తాను బ్రతికివుండగా కొడుకును అనాథను చేయలేదు. తనే పోతే.. ఎవరో ఒకరు తన కొడుకును అంధుల అనాథాశ్రమంలో చేరుస్తారు. బ్రతికినన్నాళ్ళూ ఈ బాధ భరించడం కంటే చావడమే మేలు..' అనే నిర్ణయానికి వచ్చి సముద్రతీరానికి వచ్చింది సంధ్య. వచ్చేముందు కొడుకును తనతో పాటు పనిచేసే మంజుల ఇంట్లో దింపి ఒక గంటలో వస్తానని చెప్పి వచ్చింది. మనసులో ఎక్కడో బిడ్డమీది మమకారం ఆమెను వెనక్కు లాగుతున్నది. ఒకే ఒక్క అనుమానం ఆమెను వేదిస్తున్నది. 'తన మరణం తరువాత తన కొడుకు ఆశ్రమానికి చేర్చబడతాడో, లేక ఏ బిచ్చగాడిగానో మారతాడో..' అనే ఆలోచన ఆమెను భయపెడుతున్నది.

సముద్రంలో సుడులలా తిరిగే ఆలోచనలతో తీరం వెంబడి నడవసాగింది. ఆమె నడుస్తున్న ప్రదేశానికి కొంచెం దూరంలో ఒక పది సంవత్సరాల పసివాడు గిరికీలు తిరుగుతూ ఇసుకను పోగేస్తుండడం చూసింది. ఏంచేస్తున్నాడో చూడాలనిపించి అటుగా బయలుదేరింది. ఇంతలో ఆరేళ్ళ కుర్రాడు నోరు కొట్టుకుంటూ వచ్చి డబ్బులివ్వమని అడిగాడు. చింపిరిజుత్తు, చినిగిన బట్టలు వేసుకుని ఉన్నాడు. తనలో తనే పేలవంగా నవ్వుకుంది. బహుశా వాడికి మాటలు రావేమో అనుకుని తన కొంగులో వున్న చిల్లరలో నుంచి ఒక రూపాయ బిళ్ళను తీసి వాడికిచ్చింది. అది తీసుకుని వాడు పరిగెత్తాడు.

నడుచుకుంటూ వచ్చి ఇసుకతో ఆడుకుంటున్న కుర్రాడి వద్దకు చేరింది సంధ్య. నేలమీద పాకుతూ ఇసుకను దగ్గరచేస్తూ చేతులను తిప్పుతూ బొమ్మను గీస్తున్నాడు ఆ కుర్రాడు. అతని చాకచక్యానికి విస్తుపోతూ చూడసాగింది. ఒక గంట గడిచింది. ఒడిలో బిడ్డతో సైకతమాత ప్రత్యక్షమయింది. పది సంవత్సరాలు కూడ లేని ఆ పసివాడి నైపుణ్యానికి విస్తుపోయింది. 'రవివర్మ కనుక బ్రతికివుంటే ఈ బాలుడిని శిష్యుడిగా చేసుకుని తనంతటి వాడిని చేసుండేవాడు' అని మనసులో అనుకున్నది. అతను పాకుతున్నపుడు నిశితంగా పరిశీలించింది. కాళ్ళు మోకాళ్ళ వరకే ఎదిగివున్నాయి. మిగిలిన శరీరభాగమంతా అందరిలానే ఉన్నది. ఇంత తెలివితేటలను ఇచ్చిన భగవంతుడు ఆ శారీరకలోపాన్ని ఎందుకిచ్చాడో అనిపించింది సంధ్యకు. వెంటనే తన పరిస్థితి తనకు గుర్తుకు వచ్చింది. కంటిచూపు కరువైన కొడుకును తనకు ఇచ్చినట్లే,

ఇటువంటి కొడుకును అతని తల్లికి ఇచ్చాడేమో అనుకుంది.

దారిన పోతున్న వారంతా ఆ బొమ్మను చూసి అభినందిస్తూ, ఎవరికి తోచినంత వారు ఆ కుర్రాడి చేతిలో పెట్టి వెళుతున్నారు. సంధ్య కూడ ఎంతో కొంత సాయం చేద్దామని కొంగును విప్పింది. అందులో ఒక్క అయిదు రూపాయల బిళ్ళ మాత్రమే ఉంది. ఎలాగూ చనిపోతున్నాను కదా తన దగ్గర సొమ్మెందుకని చేతిలో ఉన్న డబ్బును మంజులకు ఇచ్చి వచ్చింది. ఆ పసివాడిని చూస్తుంటే ఆమె కొడుకే కళ్ళముందు మెదలసాగాడు. 'అవును..వీడిలాగే నా కొడుకు కూడ అవయవలోపం ఉన్నవాడు. అంటే వీడి తల్లి కూడ నాలాగే బాధపడుతూ ఉండి ఉంటుంది. ఆమె ఎవరో, ఎక్కడ ఉందో తెలుసుకోవాలి' ..ఆలోచన మనసులోకి రావడంతో ఆ పసివాడి దగ్గరకు వెళ్ళింది. అతను చేయి చాపాడు. చేతిలోని అయిదు రూపాయల బిళ్ళ అతని చేతిలో పెట్టింది.

"బాబూ..ఈ బొమ్మలు వేయడం నీకెవరు నేర్పారు?" అని అనునయంగా అడిగింది.

"అదిగో..అక్కడవున్న అన్న నేర్పాడు" చెప్పాడా కుర్రాడు.

అటుగా చూసింది సంధ్య. వలను అల్లుకుంటున్నాడో పాతిక సంవత్సరాల కుర్రాడు.

"అతను మీ సొంత అన్నయ్యా"

"ఏమో నాకు తెలవదు. సిన్నప్పటాల నుంచి అన్నా అని పిలుత్తున్నా. వచ్చిన పైసలు అన్నకిత్తా. నాకన్నీ అన్నే సూత్తాడు"

"మరీ మీ అమ్మ"

"సచ్చిపోయిందిగా. అదుగో అందులో దూకి సచ్చిపోయింది" అంటూ సముద్రాన్ని చూపించాడు.

ఆ మాటతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది సంధ్య. అంటే ఈ ఆలోచన తన ఒక్కదానిదే కాదు, అసంపూర్ణ పుష్పాలను కన్న ప్రతి తల్లిదీ అన్నమాట.. ఆమె ఆలోచనలలో 'తను చేయబోతున్న పని ఇంతకుమునుపు ఎందరో చేసినదే కదా' అన్న భావన కనిపించింది.

"అయిందటరా చిన్నా" అంటూ వచ్చాడు వల అల్లుతూ కనిపించిన కుర్రాడు.

"అయిందన్నా..ఇక పోదామా" అంటూ ఇసుకలో దాతలు విసరిన నాణాలను ఏరుకుని కదిలాడు బొమ్మ వేసిన కుర్రాడు.

"బాబూ..ఒక్కమాట" సంధ్య మాట విని ఆగారు ఇద్దరూ.

"ఈ పసివాడి తల్లి నిజంగానే సముద్రంలో దూకి చనిపోయిందా" అడిగింది సంధ్య.

"అవునమ్మా. అక్కా వాల్లుండేది మా గూడెంలోనే. నాలుగేల్ల నాడు తుపానులో సంద్రంలోకి ఎల్లిన ఈడి అయ్య మల్లీ రాలే. మామ మీద దిగులువడి తాత, అమ్మమ్మ కూడ మరసటేడు సచ్చిపోయింద్రు. ఆయాల నుంచి అక్క పిచ్చిదై పోయింది. ఎవురు పిల్సినా వచ్చేది కాదు. ఈడిని గాలికొదిలేసి ఏడత్తా కూసునేది. మాయమ్మ అరిత్తే రేతిరి ఇంటికొచ్చి తొంగుండేది. ఓ రోజు అర్ధరేతిరయినా అక్క ఇంటికి రాలే. మా అయ్య, నేను లాందరెట్టుకుని ఎతకను వచ్చినాము. ఈడు ఏడత్తా కూసునున్నాడు. అక్క కనిపించలే. ఏమయిందిరా అని అడిగితే, సముద్రం వంక సూపిండు. మా అయ్యకు అంతా అర్థమైపోనాది. ఈడ్ని ఎత్తుకుని ఇంటికొచ్చినాము. రెండునాల్లు అయినాక అక్క శవం కొట్టుకొచ్చినాది. ఉబ్బిన శవం చూచి ఈడు గుక్కపెట్టి ఏడ్సిండు. ఎందుకు సచ్చిపోయిందో తెలవదమ్మా. అక్క పోయినాక ఈడ్ని మాకాడే ఉంచుకున్నాం. మా బతుకులు మాకే కట్టంగా ఉన్నాయి తల్లీ. ఈడికి కూడెట్టే శకితి మాకు నేదు. అందుకే ఈడికి ఇసకబొమ్మలు నేర్పించినా. ఈడికా కాల్లు లేవు, ఎట్టా బతుకుతాడో తెలవదు. అవిటోడికి అడుక్కోటమే ఇద్య. అందుకే ఆడు ఈ బొమ్మలేసి అడుక్కుంటున్నడు. అక్క సచ్చిపోయి తప్పుసేసిందని మా అయ్య సెబుతాడు. 'కంటే సావో, బతుకో సాకాలగానీ, సచ్చిపోతారా' అనేవాడు మా అయ్య. పొద్దెక్కిందమ్మా..వత్తాము" అని కదిలారు ఇద్దరూ.

మరో మాట అడిగే అవకాశం లభించలేదు సంధ్యకు. చివరగా ఆ కుర్రాడు అన్నమాట సంధ్య చెవులలో మారుమ్రోగ సాగింది.

"కంటే..చావో, బ్రతుకో సాకాలి గానీ, చచ్చిపోతారా" పదేపదే ఆ మాటలను మననం చేసుకోసాగింది. నక్షత్రాలు ఆకాశాన్ని అల్లుకున్నాయి. చీకటి దట్టంగా ముసురుకుంది. సంధ్య మెదడు మొద్దుబారి పోయింది. ఆ పసివాడి తల్లి బాధలకు, తన బాధలకు ఎంతో సారూప్యత కనిపించింది ఆమెకు. ఆమె కొడుకుకు కాళ్ళు లేవు, తన కొడుకుకు కళ్ళు లేవు. ఆమెలాగే తనూ ఒంటరి. ఆమె మరణం ఆమె కొడుకును అనాథను చేసింది. చివరకు బిచ్చగాడిగా మార్చింది. అంటే రేపు తన కొడుకు కూడ ఇలానే బిచ్చగాడిగా మారిపోతాడా. కళ్ళు లేకుండా పుట్టడం వాడి నేరమా? తను కంటేనే కదా వాడు పుట్టాడు. వాడు చేయని నేరానికి వాణ్ణి శిక్షించడం ధర్మమా.. బాధ్యతను మోయలేక భయపడి పారిపోవడం సమంజసమా.. భర్త ఎటువంటి వాడైనా భరించగలిగిన స్త్రీ, బిడ్డ లోపాన్ని భరించలేక పారిపోవడం ఎంత నేరం.. ఆడపిల్ల అవని యంత సహనం కలిగినదని అంటారు. కోట్లమంది అభాగ్యులను, అనాథలను, అవిటివారిని మోస్తున్నది అవని తల్లి. కానీ తనుమాత్రం ఒక్క అంధుడిని అక్కున చేర్చుకోలేక పిరికిదానిలా పారిపోతున్నది... ఆలోచనల మధ్యలో తీరం వెంట తను చూసిన కొందరిని గుర్తుకు తెచ్చుకుంది. పోలియో వచ్చి కాళ్ళు వంకర తిరిగినా, కాలు ఎగరేసుకుంటూ బుడగలు అమ్మే వ్యక్తి, మొహమంతా ముడుతలు పడినా అలసిపోక పొంగనాలు పెట్టి అమ్ముతున్న అవ్వ, కంటి చూపు సరిగా లేకపోయినా పర్సులు అమ్మే వ్యక్తి, ఇలా అనేకమంది వ్యక్తులు ఆమె కళ్ళముందు మెదిలారు. అందరూ ఏదో ఒక లోపం ఉన్న వాళ్ళే. అయినా ఎంత మనోధైర్యంతో బ్రతుకు బండిని నడుపుతున్నారు. ఆలోచించే కొద్ది ఆమె చేస్తున్న తప్పేమిటో ఆమెకు అర్థం కాసాగింది. ఇంతలో ఎగురుతున్న ఒక కాగితపు ముక్క వచ్చి ఆమె పాదాలను తాకింది. దాన్ని చేతిలోకి తీసుకుని అందులో వున్న వాక్యాలను చదివింది. అవి ఎవరో కవి వ్రాసిన వాక్యాలుగా అనిపించింది ఆమెకు.

"ఏళ్ళ తరబడి నీటిలో నానుతున్నా రాయి మెత్తబడదు. అలాగే దృఢసంకల్పంతో ఉన్న మనిషి ఆత్మవిశ్వాసాన్ని ఏ కష్టాలు చలింప చేయలేవు...". అంతవరకే ఉన్నది ఆ ముక్కలో.

అవును..ఆత్మవిశ్వాసాన్ని మించిన ఆయుధం లేదు. ఆలోచించే కొలది ఆమె తొందరపాటు ఆమెకు అర్థం కాసాగింది. తన బిడ్డకు తనే ద్రోహం చేయడం నేరంగా తోచింది ఆమెకు. ఇప్పుడు ఆమె అడుగులు సముద్రం వైపుకు కాకుండా తీరం వైపుకు సాగాయి. ఇప్పుడు ఆమెలో అంతకుముందు వున్న పిరికితనం లేదు. కళ్ళులేని బిడ్డకు కాలానికి ఎదురీదే ధైర్యాన్ని నూరిపోయాలనుకుంది. తన భారాన్ని తనే మోయాలని నిర్ణయించుకుంది. ఇప్పుడు ఆమెలో ఆవేశం లేదు. ఆలోచన మాత్రమే ఉంది. ఆమె హృదయంలో మలిసంధ్య ముగిసి తొలిసంధ్య ఉదయించింది. అప్పటిదాక ఇసుకలో భారంగా కదలిన అడుగులు తేలికపడ్డాయి. సంధ్య ఇప్పుడు పరిగెత్తే పిల్లకాలువ కాదు, గంభీరంగా కదులుతున్న కడలి. సుడిగుండాలను మోస్తూ గంభీరంగా సాగే సముద్రానికి ప్రతీక. ఆమెలో ఇప్పుడు బేలతనం కనిపించడం లేదు. కంటిచూపు లేని బిడ్డకు ఆసరాగా నిలిచి అతని జీవితం బాగు చేయగలననే ఆత్మవిశ్వాసం తప్ప. 'కష్టాలకు భయపడి పారిపోవడం పిరికితనం' అని తీరం చెప్పిన నిజం, ఆమెను చైతన్యవంతురాలిని చేసింది

★★★★★★

కార్టూన్ కార్నర్

# ప్లీజ్ నవ్వండి



నవ్వటం ఒక యోగం ,

నవ్వలేక పోవటం ఒక రోగం ,






గోపాలకృష్ణ







కథ

# ఉచిత బస్సు

వి.పూర్ణ కామేశ్వరి

" అత్తా నేనూరికి పోతున్నా ఒక వారందినాల్లో తిరిగొస్తా, నీ కొడుకుకు

మనవలకు అన్నంపెట్టు పొల్లను కూడా నా యెంబటే తీసుకపోతన్నా," సంచిలో

రెండుచీరలు రవికలు పిల్లకు రెండుజతల అంగీలు పెట్టుకుంటూ చెప్పింది రంగి.

" గదేంది గంత తొందరేమొచ్చింది ఏడికి వెళుతున్నావు, నీ పెనిమిటికి చెప్పినవా

ఆడు ఎట్లపొమ్మన్నడు," కోపంగా కోడలివైపు చూస్తూ అడిగింది లచ్చవ్వ.

" ఆ మొన్ననే సెప్పినాను
పొమ్మనినాడు మా యక్కతానికి మా
అన్నలతాన ఉండి వస్తా,

మా అమ్మ నాయినా కూడా ఒకటే
యాది చేస్తున్నారని మా అన్నలు
సెప్పినారు," అంది సంతోషంగా.

" గా మొన్ననే గదా పోయినావు
మీ అమ్మతానికి గప్పుడే
సూడబుద్ధవుతుందటనా,

గది సరేగానీ మరి ఆ పోరగాండ్లను
నీతో తీసుకపో నాకు
సుదరాయించదు, నా పానమే
సక్కగుండదు ఏదో నా కొడుకుకు
నాకంటే ఇంత వండుకుని తింటము,"
అంది లచ్చవ్వ.

" అయ్యో అత్త ...
గట్లకాదు నేనేమన్న ఊరికే
పోతున్ననుకున్నవా? గా కొత్త
గవర్నమెంటు వచ్చిందని ఆడోల్లకు
బస్ ఫ్రీ పెట్టిండట, మొగోల్లకు
పైసలుపెట్టి బస్సు ఎక్కాలట
గందుకని ఆడోల్లందరు ఇష్టమున్నట్టు
తిరుగుతున్నరు, నాకు పొల్లకంటే

బస్సు ఫ్రీ అందుకోసమని
పోరగాండ్లను తీసుకపోతులేను,
గట్లంటవేంది నా పోరలకేమన్న

అవతలకు పోతే కదుగుతవ
లేక మూతులుతుడుస్తవ ఏదో
నువ్వొండుకున్నది పొద్దుగాలింత
పొద్దిమీకింత ఆళ్ళకింత పడేస్తే
అయిపోతది," అంది అత్తను
కోపంగాచూస్తూ.

" గట్లనా మరి నాకు
సెప్పకపోతివి నేను మా
యక్కతానికి పోతా, శానా
దినాలైంది మా యక్కను సూసి
పాపం పొద్దుగూకులు ఒక్కతే
ఉంటదాయే, గామొన్న మన
నర్సిగాడికి

సంతలో కనిపించి ఒకటే
యాదిచేస్తుందని సెప్పాడు,
గప్పట్నుండి నాకు దానిమీద
నా పానమంతా దానికోసం
కొట్టకుంటున్నాది," చెప్పింది
సంబరంగా .

" గదేందత్త... గిప్పుడేగదా
పానం మంచిగుంటలేదన్నవు,
మీ యక్కతానికి అనగానే
ఉషారొచ్చిందా ? గట్లకాదుగని
ముందాలా నేను పోయి వస్తా,
గప్పుడు నిన్ను మీ యక్కతానికి
తోలుతా నికిష్టమున్నన్ని
దినాలు ఉండిరా అత్త, ఇద్దరము
పోయినామంటే

నీ కొడుక్కి పోరగాళ్ళకు
కష్టమైతది గిప్పుడు బస్సులకు
పైసలు పెట్టుకుని పోవుడులేదు

ఎప్పుడైనా పోవచ్చు," అంటూ
సముదాయించింది.

" గట్లకాదుగానీ నాకు ఇప్పుడెల్లి
మా యక్కను సూడాలని
మదిలో లబలబలాడుతుంది,

నేనే ముందుగాలా పోయి
వచ్చినంకా నువ్వు పోరాదు,"
అడిగింది కోడలిని.

" ఇదిగో నువ్వుగిట్ల
సతాయిస్తవనే నీకు
చెప్పొదనుకున్నాను, నేను
వస్తున్నని మా యక్కకు
సెప్పంపినాను నాకోసరమని
ఎదిరిచూస్తావుంటది, గందుకని
నేనే ముందగాలపోతా ," అంది
కోపంగా .

" అబ్బో నీగ్గనక ఉంది అక్క...
నీసవంటిదే మాయక్క తెలుసా, ఆ
నువ్వు సెప్పకపోతే

నాకు తెల్వనే తెల్వదనుకున్నవు,
నీకంటే ముందాలనే మాకు
తెలుసు మణెవ్వ నేను

పించనుకు పోయినప్పుడు
ఆడా అందరు ఇవే ముచ్చటలు,
మాలాంటోల్లందరిని కొమరెల్లి
మల్లన్న జాతరకు వేములాడరాజన్న
కొండగట్టు అంజన్న ను సూపించి
ఆడినుంచి సమ్మక్క సారక్కల
జాతరకు తీసుకపోతమన్నరు,
ఎట్టాగు బస్సు పున్యానికి వస్తుంది

అందరం బోతున్నం, మాయక్క
కూడా మాతోంగానే వస్తుంది, నీతో
ముందుగాల అంటే

ఇంటాంటిదే అంటవని సెప్పలే,
మూడుదినాల్లో మేమందరం
పోతన్నం నువ్వు నీ పోరగాల్లను
నీ పెనిమిటిని ఏమన్న చేసుకో,"
అంది బోసి నోరుతో నవ్వుతూ.

అమ్మనీయత్త...
ముసలోల్లనుకున్నగానీ ఇంత
తెలివి యాడికెల్లి వచ్చిందో
మనసులో అనుకుంటూ.
" గట్లయితే నువ్వు
ముందగాలపోయిరా అయినా

గివన్ని తిరగడానికి పైసలు ఏడినుంచి వస్తయనుకున్నవు," అడిగింది.

" ఓసి పిచ్చి రంగి నీకింకా తెలవదా మా పించను కొత్త గవర్నమెంటోల్లు నాలుగువేలు

ఇస్తుంది, బస్సుకైతే పైసలు పెట్టిదేలే తిండైతే గుడికాడ మాలాంటోల్లకు పైసలుతీసుకోకుండా తిండి పెడతరట ఇంకెంది కావాలె మాకు ," అంది భరోసాగా.

" సరే మల్ల నేను మాఅక్కతానకు పోతా నువ్వు జాతరకు పొయ్యిరా అత్త ఆయన్నే సుసుకుంటదులే పోరగాల్లను," అంది.

" గది గట్లన్నవు శానా మంచిగుంది నువ్వు పోంగపోంగ తోవకే ఉంటది మాయక్క ఊరు,

నన్ను ఆడి దిగబెట్టు మాయక్కను తీసుకుని జాతరపోతా," అంది కోడలివైపు సంతోషంగా

చూస్తూ . అనుకున్నట్టుగా అత్తా కోడలు పిల్లతో పాటుగా బయలుదేరి బస్టాండుకు వచ్చారు.

అబ్బా కుప్పలుకుప్పలు ఆడవాళ్ళు పిల్లలు ఏదో జాతర జరుగుతున్నట్టున్నది బస్టాండు.

బస్సులు వస్తునే ఉన్నాయి ఆడవాళ్ళందరూ ఎక్కుతూనే ఉన్నా మళ్ళీచూసేవరకు నిండిపోతున్నారు, మగవాళ్ళకు అసలు బస్సును దొరకినిచ్చుడేలేదు. పొరబాటున ఎవ్వరన్నా ఎక్కితే వాళ్ళకు సీటు దొరకదు ఎంతదూరమైనా నిలుచోవలసిందే.

" ఆ ఎక్కండి ఎక్కండి తొందరగా ఇంకో బస్సు వస్తుంది అందులో కొంతమంది రావచ్చు,

ఏమ్మా నన్నెక్కనిస్తావా లేదా కొంచెం పక్కకు జరుగు," అంది కండక్టర్ లచ్చవ్వను.

" ఏంది నేను ముసలిదాన్ని నన్నెక్కనియ్యకుండా నువ్వెక్కతానంటవేంది, జర ఇను కండక్టరమ్మ ఈ బస్సు ఆడోల్లందరికని పైసలెట్టకుండ తిరుగుండని పెట్టిండు, మరి నువ్వెందుకొత్తున్నవు పో పొల్లా పో పో," కండక్టర్నే కసురుకుంది లచ్చవ్వ.

నిండుగర్భిణిలా మెల్లగా కదిలివెళ్ళింది బస్సు. చూస్తూ నిలుచుంది కండక్టర్ ఏం చెయ్యాలో తోచనట్టు. ఇంతలో ఇంకో బస్సు రయ్యిమని వచ్చి నిలుచుంది. మగవాళ్ళు ఎంతసేపటినుండో బస్సు ఎక్కడానికి అవస్థపడుతున్నారు కానీ ఒక్క బస్సు కూడా

ఎక్కడానికి వీలు లేకుండా ఆడవాళ్ళు నిండిపోవడంతో చూస్తూ నిలుచుంటున్నారు.

" ఏయ్ ఈ సీటు నాది నేను ముందుగానే నా దస్తి వేసాను జరుగవమ్మా జరుగు,"

గబగబా బస్సెక్కిన రామయ్య కసురుకున్నాడు.

" ఏయ్ ఏంది ఎక్కువ మాట్లాడుతున్నావు? ఈ బస్సులన్ని మా ఆడోళ్ళకు ఉచితంగా

పెట్టిండని తెల్వదా నీకు, మేము ముందు కూర్చున్న తరువాత జాగా ఉంటే నిలుచోవాలి

లేదంటే ఇంకో బస్సు చూసుకో," అంటూ అతని దస్తి అతని ముఖాన విసిరికొట్టింది.

" ఇదేందిరా దేవుడా వారం రోజులనుండి రోజు బస్టాండుకు వస్తున్నా ఒక్క బస్సు ఎక్కనిస్తలేరు, మా నాయనకు బాగా లేదని ఉత్తరం వచ్చింది పోదామంటే ఈ ఆడోళ్ళు ఉచిత బస్సని ఇష్టమొచ్చినట్టు తిరుగుతున్నరు, ఇప్పుడే ఎక్కడలేని భక్తి పుట్టుకొచ్చి

ఎవ్వరు పడితే వాళ్ళు గుంపులకు గుంపులు పుణ్యక్షేత్రాలకు పోతున్నారు, ఇంకా చుట్టాలు పక్కాలు అంటూ వెళుతున్నారు, అబ్బో అసలు ఏ షాపు కూడా వదులతలేరు

బస్సు ఫ్రీగా వచ్చుడేమో కానీ పర్సులు ఖాళీ అవుతున్నయన్న బాధలేదు," పక్కనే ఉన్న

ఇంకొకతనితో తన బాధనంతా వెళ్ళగక్కాడు రామయ్య.

" ఏం చేస్తామండి ... ఓట్లు గెలవడానికి వాళ్ళు ఇలాంటివి పెడితే, వీళ్ళేమో మన ఇల్లు గుల్ల చేస్తున్నారు, మా ఆమె

అయితే రోజుకో షాపుకు పోతుంది చార్ మినారని, బేగం బజారు లకిడికాపూలంటా ఎక్కడ ఏవి చౌక దొరుకుతున్నాయంటే అక్కడికి వెళ్ళి కొంటున్నారు, ఇల్లంతా సామాన్లతో నింపుతున్నారంటే నమ్ము," లబలబ మొత్తుకున్నాడు నరేశ్.

" మీరింకా నయమండి ! మా ఆవిడ అయితే ఉదయం టిఫిన్ చేసి వెళ్ళిందంటే ఎప్పుడు వస్తుందో తనకే తెలియదు, పైగా తను వచ్చేముందు నాకు ఫోన్ చేస్తుంది బస్టాండుకు కారు తీసుకరమ్మని, పోనీ తనొక్కతే అయితే ఏమో అనుకోవచ్చు తన స్నేహితులందరిని ఎక్కిస్తుంది డిక్కినిండా సామాను నింపుతుందా, మళ్ళీ వాళ్ళందరిని

ఇంటిదగ్గర దిగబెట్టి వచ్చేసరికి పెట్రోలు తడిసిమోపడయిపోతుంది," నవ్వుతూ అన్నాడు రవి.

" అబ్బా మీ బాధలన్ని మీరు చెప్పుకుంటున్నారు మరి నా బాధ ఎవరికి చెప్పుకోను," కండక్టర్ వచ్చి వాళ్లతో అంటుంటే ఒకరిముఖాలు ఒకరు చూసుకున్నారు ఏంటన్నట్టు.

" ఈ ఉచిత బస్సు ప్రయాణం అని ఏమని పెట్టారోగానీ! నేను మా ఇంటికి పోవాలంటే ఒక్కొక్కసారి వారం రోజులైనా కుదరడంలేదు,"

" ఏం ఎందుకని ఎక్స్ట్రా డ్యూటీ చేస్తున్నావేమో డబ్బులొస్తాయని," అన్నాడు నరేశ్.

" బాబు నాకు అంత ఆశ లేదయ్యా ... ఇప్పటికే పొద్దుటనుండి రాత్రి వరకు బస్సులో తిరుగుతుంటే ఒళ్ళు హూనం అయిపోతుందంటే ఎక్స్ట్రా డ్యూటీనా పాడా, ఈ ఆడోళ్ళందరు బస్సెక్కారంటే నువ్వెందుకు మగాడివి మధ్యలో టికెట్ తీసుకునే పనిలేదు అంటూ నన్ను బస్సెక్కనివ్వడంలేదు, ఇక్కడే హోటల్ పడి ఉంటున్నాను డబ్బులు

మంచినీళ్లలా అయిపోతున్నాయంటే నమ్మండి," తన గోడు చెప్పుకుని బాధపడ్డాడు.

" ఇది ఇలా కాదుగానీ ఈ సమస్యకు పరిష్కారం వెదకాలి ఏదైనా , ఇలాగైతే మనం బిచ్చమెత్తుకునే పరిస్థితి వస్తుందేమోనని భయంగా ఉంది, ఏదో బస్సు ఫ్రీ ఏమో గానీ

మగాళ్ళందరికి కష్టాలొచ్చాయి అందరు బాధపడుతూ ఆలోచించసాగారు.

★★★★★★★




"సుమతి సాహితి సుమాలు " అనే నూతన ప్రక్రియను ప్రారంభిస్తున్నాము
ఇందులో 4నుండి 6 వరసలు ఉంటాయి
మొత్తం 12 నుండి 24 పదాలు ఉండాలి
,కవితతో ఒక కథ చెప్పాలి అంటే నిగూఢార్థం కలిగి ఉండాలి. ప్రతి కవిత గుండెల్ని కదిలించాలి

అప్పుడెప్పుడోనువ్వు తీసుకున్న నాలుగువేలు
ఇప్పుడయినాయి చక్రవడ్డీతో నలభై వేలు!
తక్షణమే కట్టడానికి లేకుంటే వీలు
కుటుంబం మొత్తం బట్టీలో పనిచేస్తే చాలు!
ఒప్పందం తర్వాత జరిగిన పరిణామాలు.
ఇటుక బట్టీ యజమానికి ప్రాప్తం జైలు!!

ఎం. వి. ఉమాదేవి.

ఆశలను అడియాసలు చేస్తూ
పుట్టింది తొలిచూలున ఆడపిల్ల
గుండెల మీద కుంపటి కాలేదు
వాణిని నాలుక మీద అద్దుకుంది
వడలిన నా దేహం వాలిపోయింది
ఆ తల్లి ఒడిలో ప్రశాంతంగా.....
...శింగరాజు శ్రీనివాసరావు, ఒంగోలు

కాలం తన కథలు వ్రాసుకుంటూ
గతం మోసుకుంటూ వెళ్తోంది
భవిష్యత్తు బాటలు వేసుకుంటూ
నిశ్శబ్దంగా మనలను తీసుకువెళ్తోంది

శివ సాయి కీర్తన
శ్రీకాకుళం

ప్రేమికులిద్దరూ సాయంసంధ్య వేళలో
పార్కులో కలుసుకున్నారు
పచ్చని పచ్చికపై ఎదురెదురుగా కూర్చున్నారు
ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకుంటూ కాదు
తలలొంచుకొని మౌనంగా
ఎవరి సెల్ఫోన్ లోకి వారు చూసుకుంటూ
పారుపల్లి అజయ్ కుమార్ , ఖమ్మం

గుడిలో కొలువైన అయోధ్య రాముణ్ణి
రాజకీయ రణరంగం లోకి తీసుకువచ్చారు రాజకీయ నేతలు...
త్రేతాయుగంలో రావణుడొక్కడే...
కలియుగంలో ముసుగులు వేసుకున్న వేలవేల రావణులు...
మిత్రులెవరో శత్రువులెవరో తెలియక
రాయిలా నిలుచుండిపోయాడు శ్రీ రామచంద్రమూర్తి !

పారుపల్లి అజయ్ కుమార్
ఖమ్మం

అర్ధ పావలా హుండీలో వేసి
అంతేలేని కోరికలు కోరుతున్నారు
అలవికాని కోరికలు తీర్చలేక
అలసిపోయిన దేవుడు
ఆత్మహత్యకు పాల్పడ్డాడు

ఈదర శ్రీనివాస రెడ్డి

# సాహితీ సుమాలు

ఉన్నది వున్నట్లు
నాకు తెలిసి వివేకవంతులు ఈ లోకంలో నా టైలరులు
ప్రతిసారి తీస్తారు కొలతలు ,
పాతవి వాడరు
మిగతా అందరూ ,పాత అంచనాలతో నేను ఇమిడి పోవాలి
అనుకొంటారు
వున్నది వున్నట్లు చూడడం మొదలుపెట్టు జీవితంలో వచ్చే
చాలా సమస్యలు వదిలిపెట్టు

వి శ్రీనివాస మూర్తి
హైదరాబాదు

అల్లంత దూరాన అమెరికా దేశాన
ఎటు చూసినా ఏమనుకున్నా
కని పెంచిన తల్లిదండ్రుల కన్న
కొని తెచ్చిన కుక్క పిల్లలె మిన్న
శునక రాజులదే వైభోగం
తల్లిదండ్రులకేది ఆ భోగం

పూడిపెద్ది వెంకట సుధారమణ
విశాఖపట్నం

రంగులు వేసి హంగులు చూపి
అంకెలకు రెక్కలు తొడిగి
కొనిపించారు నాతో ఈ ఇల్లు.
చుక్కలు చుక్కలుగా పై కప్పు నుంచి
పడుతోంది వాన నీరు!
ఇదేమిటని అడిగితే ముఖం తిప్పుకున్నారు వారు
!
మోదుగ బాలసుబ్రహ్మణ్యం

ఓటు హక్కు వచ్చిందట
దానికి నోటు ముసుగును తొడిగేసారు
ప్రభుత్వాన్ని ప్రశ్నించమన్నారట
కానీ సమాధానాలను బోనులో పెట్టారు!

జూపూడి సుధారాణి

మా అవసరం అలాంటప్పుడు మాత్రమే
మేమూ ఒకరకమైన బాధితులమే
చాలా కాలం అస్సలు మమ్మల్ని
పట్టించుకోరు
మా లాభాలు రుచి చూసినా.

మాకోసం ఎదురు చూసే
అభిమానులున్నారు
మా పేరు హామీలు /వాగ్దానాలు

డాక్టర్ చక్రపాణి యిమ్మిడిశెట్టి

ఆకాశమంత పందిట్లో పెళ్లవుతున్నాది...
అరవైరకాల వంటకాలతో భోజనాల ఘుమఘుమలు...
గొప్పోళ్ళంతా తినేది తక్కువ వదిలేసేది ఎక్కువ...
గోడవతలికి విసిరేసే ఎంగిలాకుల కోసం...
చుట్టూ మూగిన కుక్కలతో
పోరాటంచేస్తూ...
మూడురోజులుగా పస్తులున్న
పండుముసలి ఆరాటం...

ఆమెకు స్వేచ్ఛ నిచ్చాడు భర్త
ఉద్యోగం చేసేందుకు మనః స్ఫూర్తిగా,
ప్రతినెలా మొదటి తారీఖున గేటులో ప్రత్యక్షం చేతిసంచీ
మొయ్యలేదని,
ఎంతదయో ఆమె భర్తకు.

సింహాద్రి వాణి, విజయవాడ





# కుమారస్వామి వృత్తాంతం



ఆచార్య ఇరపని మాధవి

కుమారస్వామి వారిని మాతలుగా స్వీకరించాడు. అగ్ని కూడా తన కొడుకు వద్దకు వచ్చి అతని రక్షణలో నిలిచాడు. సప్త మాతృకల కోపం నుండి పుట్టిన లోహితాస్య కుమారస్వామికి దాదిగా కుదిరి అతడిని లాలించింది. సకలభూత గణాలు వచ్చి కుమారస్వామిని పరివేష్టించి నిలిచాయి.

అది తెలిసి ఇంద్రుడు తన అపార సైన్యాన్ని కుమారుడిపై పంపాడు. కుమారస్వామి ముఖం నుండి వెలువడిన మంటలు వారిని కాల్చివేయడం ఆరంభించాయి. వారు భయపడి కుమారస్వామిని శరణువేడారు. ఆ సంగతి తెలిసి ఇంద్రుడు క్రుద్ధుడై అతడి మీద వజ్రాయుధం ప్రయోగించాడు. అది కుమారుడి కుడిపార్శ్వాన్ని తాకింది. ఆ భాగంలో నుండి విశాఖుడు అనే శక్తిధరుడు మేకముఖంతో పుట్టాడు. అతడి వెంట కన్యాకుమార గణాలు అసంఖ్యాకంగా పుట్టాయి.

# మన పురాణాలు

ఆ సంరంభం చూసి ఇంద్రుడు భయపడి కుమారస్వామిని శరణువేడాడు. వారిరువురి చుట్టూ చేరి దేవతలు హర్షనాదాలు చేశారు.

అగ్నికుమారుడు, ఆజానుబాహుడు, కవచధారి, తేజస్వి, కుండలమండితుడు, కనక కిరీటధారి, యువకుడు, సర్వ లక్షణయుక్తుడు అయిన కుమారస్వామిని చూసి, వరించి లక్ష్మీదేవి అతడిని పొందింది. ఆరవ రోజు మహామునులందరు కుమారస్వామిని సమీపించి విశేషంగా ప్రస్తుతించి, ఇంద్ర పదవిని స్వీకరించమని కోరారు. ఇంద్రుడు కూడా వారి అభిమతాన్ని బలపరిచాడు. కాని, కుమారస్వామి ఇంద్ర పదవిని కోరక, ఇంద్రుడుకి హితుడుగా ఉండి దేవ కార్యాన్ని తీర్చడానికి దేవతల సైన్యాధిపత్యానికి సంహరించడానికి ప్రతిజ్ఞ చేశాడు. ఇంద్రుడు సంతోషించి కుమారస్వామిని దేవసేనానిగా అభిషేకించాడు. దేవగణాల సంతోషం మిన్నుముట్టింది. అప్పుడు పరమేశ్వరుడు గిరిజా

సమేతంగా కుమారస్వామి వద్దకు వచ్చాడు. కుమారుడిని కౌగిలించుకున్నాడు. విశ్వకర్మ నిర్మితమైన బంగారపు పూలమాలను బహుకరించాడు. పరమేశ్వరుడికి కుమారస్వామి కుమారుడు అవుతాడు. ఎట్లాగంటే పూర్వం రుద్రుడు తన వీర్యాన్ని అగ్ని యందు సంగ్రహించాడు. ఆ తేజో విశేషం చేత అగ్నిదేవుడు కుమారుడిని ఉత్పాదింపచేశాడు. అంతేగాక అగ్నియే రుద్రుడు అని వేదాలు తెలిసిన విప్రులు అంటారు. కాబట్టి అగ్నిపుత్రుడు రుద్ర పుత్రుడని కూడా చెప్పవచ్చు. స్వాహా దేవి కృత్తికలు అనే పేర ప్రసిద్ధి చెందిన ఆరుగురు రుషిపత్నుల రూపాలను గైకొని ప్రియుని పొంది శ్వేత పర్వతంలో రేతస్కందం చేయటం వల్ల పుట్టాడు కాబట్టి కుమారస్వామి కార్తికేయుడనీ, స్కందుడని ప్రసిద్ధికెక్కాడు. ఇంద్రుడు బ్రహ్మ వద్ద భద్రంగా ఉంచిన దేవసేన అనే కన్యను తెచ్చి కుమారస్వామికిచ్చి వివాహం చేశాడు. దేవసేనకు భర్త కనుక దేవసేనాపతి అయ్యాడు.

కుమారస్వామిని లక్ష్మీదేవి పంచమినాడు దేవసేన షష్టినాడు పొందటం చేత ఆ రెండు తిథులు శుభతిథులయ్యాయి.

అదే సమయంలో మునుల చేత పరిత్యక్తలైన మునిభార్యలు ఆరుగురు కుమారస్వామిని సమీపించి, తమ గోడు వినిపించి, పుణ్యలోకాలను కోల్పోయి దుఃఖిస్తున్న తమకు పుణ్యగతులు కల్పించమని వేడారు. వారికి పుత్రుడిగా అనుగ్రహించి తమ దుఃఖాన్ని తీర్చమని కోరారు. కుమారస్వామి వారి ప్రార్థన మన్నించి, ఇంద్రుడిని సంప్రదించి రోహిణి నక్షత్ర సమీపంలో ఖాళీగా ఉన్న అభిజిత్ నక్షత్ర స్థానంలో కృత్తికలుగా ఆరుగురికి అగ్నిదైవత్యమనే పేర ఆకాశంలో స్థానం కల్పించాడు. ఆ తర్వాత స్వాహాదేవి వచ్చి నేను నీ తల్లిని నీ వద్దనే ఉంటానని కోరింది. కుమారుడు అంగీకరించాడు. ఆ పిమ్మట కుమార మాతృకలు ఏడుగురు వచ్చి తమను జగన్మాతలుగా చేయమని కోరారు. కుమారుడు వారిని వేరే వరం కోరుకోమన్నాడు. శిశువులకు పీడ కలిగించే శక్తిని వరంగా అడిగారు. ఆ కోరిక ఇవ్వడానికి సమ్మతి లేకపోయినా ఇచ్చిన మాటకు కట్టుబడి శిశువులు పుట్టింది మొదలు 16 ఏళ్ల వరకు సప్తమాతృకల పీడ కలుగగలదని వరమిచ్చాడు. స్కందాపస్మారం అనే పేరు గల దైత్యుడిని తనదేహం నుండి పుట్టించి వారికి రక్షకుడిగా నిలిపాడు. బలి శాంతులు వల్ల వారి పీడ తొలిగేటట్లు సూచించాడు. వారు కలిగించే పీడలన్నీ పరమేశ్వర భక్తులను ఏమీ చేయలేవని అభయమిచ్చాడు.

అప్పుడు స్వాహా దేవి కుమారస్వామిని ఒక వరం కోరింది. అగ్నికి స్వాహాదేవికి ఎప్పుడూ ఎడం లేకుండా ఉండే వరమది ఆమె కోరికను మన్నించి కుమారస్వామి ద్విజులు అగ్నిలో హవ్యములిచ్చేటప్పుడు స్వాహాకారంతో కలిపి ఇవ్వాలని కట్టడి చేశాడు. దానివల్ల అగ్నితో స్వాహా దేవికి నిత్య సహవాసం సిద్ధించింది.

అంత బ్రహ్మదేవుడు సకల మునిగణాలతో కూడి అక్కడకు వచ్చాడు. కుమారస్వామిని అభినందించి పార్వతీ పరమేశ్వరులను తల్లిదండ్రులుగా పరిచయం చేశాడు. కుమారస్వామి వారిని పూజించి, స్తుతించాడు.

దేవతలు కానుకలు అందించారు. ఈశ్వరుడు కుమారుని కౌగిట చేర్చి లాలించాడు. అతడిని వెంటబెట్టుకొని, దేవమునిగణాలు బారులు తీరి వెంటరాగా ఉత్సాహంగా సాగి భద్రవటం చేరాడు. కుమారస్వామిని సప్తమారుత స్కంధానికి అధిపతిని చేశాడు. దేవతలకు ఎప్పుడు మేలు చేయమన్నాడు. శివపదధ్యానాన్ని మరువవద్దన్నాడు.

ఆ సమయంలో మహిషాసురుడు దేవతలపై తన భీకర సైన్యాన్ని పంపాడు. వారి ధాటికి భూమి కంపించింది. ఎన్నో ఉత్పాతాలు కలిగాయి. రాక్షస సైన్యం భీకరంగా విజృంభించి దేవసేనను చీల్చి చెండాడింది. దేవతల సైన్యం ఛిన్నాభిన్నమైంది. దేవేంద్రుడు వారిని అందరిని పురికొల్పి తాను శత్రువులపై విరుచుకుపడ్డాడు. పోరు భయంకరంగా సాగింది. రాక్షస సైన్యం దేవతల చేతిలో నుగ్గు నుగ్గు అయింది. ఆ సంగతి గమనించి మహిషాసురుడు మండిపడి దేవతలపై తిరుగబడ్డాడు. ఒక మహా పర్వతాన్ని రెండు చేతులతో ఎత్తి దేవ సైన్యం మీద విసిరాడు. పదివేల మందిదేవ సైనికులు దాని కింద పడి చనిపోయారు. ఆ దృశ్యం చూసి ఇంద్రుడే భయపడి పారిపోయాడు. అంత మహిషాసురుడు రుద్రుని రథం మీద దాడి చేసి దాని అగ్ర భాగాన్ని పట్టుకున్నాడు. హరుడు రాక్షసుల చేజిక్కాడని మునులు, దేవతలు భయపడ్డారు. శివుడు మందహాసంతో కుమారస్వామిని ఆ రాక్షసుడిని అంతంచేయమని ఆజ్ఞాపించాడు.



కుమారస్వామి ప్రళయ మహాగ్ని జ్వాల వలె రాక్షసుల మీద విజృంభించాడు. దేవతలు ధైర్యంతో అతని వెంట నిలిచారు. స్కందుడు తన సహజ శక్తిని రాక్షసుడిపై విసిరాడు. అది ఆ దానవుడిని దహనం చేసి చంపింది. కుమారుడు మరలా మరలా శక్తిని ప్రయోగించి దానవ సైన్యాన్ని మట్టుపెట్టాడు. దేవతలు, దేవేంద్రుడు ఆనందోత్సాహాలతో కుమారస్వామిని కీర్తించారు. ముల్లోకాలలో కుమారస్వామి కీర్తి వ్యాపించింది. పరమేశ్వరుడు కుమారుడిని కౌగిలించుకొని ఆశీర్వదించాడు. తన పట్ల ఎంతటిప భక్తి చూపుతారో అంతటి భక్తి కుమారస్వామి పట్ల కూడా చూపండి అని దేవతలను పరమేశ్వరుడు ఆదేశించాడు. శివుడు భద్రపటం చేరాడు. అమరులు తమ నివాసాలకు పోయారు.

ఈ విధంగా షణ్ముఖుడు ఒక్క రోజులో రాక్షసులందరినీ చంపాడు. జగాలనన్నిటినీ రక్షిస్తానని దయాగుణంతో అభయం ఇచ్చాడు. అటువంటి కుమారస్వామి కథను ఎవరు భక్తితో వింటారో, కీర్తిస్తారో వారు సర్వ దోషాల నుండి విముక్తులై, దివ్య శుభాలను పొందుతారు.

# ఒట్టు తల్లీ

ఎం .కృష్ణకుమారి

అమ్మ గుండెల్లో పోట్లు పొడిస్తే
నాన్నని తూట్లు పొడిస్తే... నష్టం
ఒకింటికే... అమ్మా నాన్నలు ఆ
దుఖం, బాధా ఎవరికీ చెప్పుకోరూ
ఎప్పటికీ బయటపడనూ పడదు!
భూమాత గుండెలో గునపం నాటితే
వద్దన్నకొద్దీ విషయవాయువులు వదిలీ
పర్యావరణాన్ని గరళంతో నింపితే
ఏమవుతుందో చెల్లెలా తెలుసా?
భూమాత పాలగుండెలని, కర్కశంగా
పాతాళానికి తవ్వి విషరసాయనపు
ఎరువులతో నింపితే, భూమి నీకేమిస్తుందో
అవగాహన ఉందా తమ్ముడూ...
ఆత్మ రక్షణ పేరుతో అణుపరీక్షలు చేసే
దేశ పెద్దలారా... ఇక్కడ చేసిన ఈ పరీక్షల
ఫలితాలు మరోచోట ఎంత దారుణంగా
వరదలై ఉప్పొంగుతాయో తెలుసా....
అమ్మా, నాన్నా, చెల్లీ తమ్ముడూ పిల్లా, మేకా...
ఆబాల గోపాలం ఒక ప్రశ్నకి జవాబివ్వండి...
మనం అందరం కూర కొంటే ప్లాస్టిక్ కవర్,
కాసిని పూలు కొంటే ప్లాస్టిక్ కవర్...పళ్ళు
కావాలంటే
ప్లాస్టిక్ కవర్... పార్టీ చేయాలంటే ప్లాస్టిక్ మయం..
. పారేసే కవర్లతో ఏడిచే భూమాత ఏడుపులు
మన చెవుల్లో దూరుతున్నాయా?
మనుషుల్లారా మన ఆయుష్షు మహా అయితే వందేళ్ళు.
.. పోనీ మరో అయిదేళ్ళు... మనలని కన్న భూమాత
వయసెంతో తెలుసా? ఎన్ని కోట్ల సంవత్సరాలనించో
జీవరాశి భద్రంగా కాపాడి మనకి అందించిన
అపురూపమయిన వజ్రం ఈ భూమాత
మనకీ బాధ్యత ఉంది... ఈ తల్లిని
పవిత్రంగా జాగ్రత్తగా కాపాడదాం!
తరవాత తరానికి భూమి అనే స్వచ్ఛమైన
కానుక అందించుద
అణుపరీక్షలు మానేద్దాం విష ఎరువులని జల్లొద్దు
ప్లాస్టిక్ భూతాల తయారీ నిషేదించుదాం
ఒట్టువేసి చెప్పుకుందాం... మనకి దక్కిన భూమి
అన్న వరాన్ని తరవాత తరానికి అందిద్దాం..
అందరం సంకల్పిస్తే మన అమ్మే
పదిలంగా, భద్రంగా తరవాత తరాన్ని
మనసారా అక్కున చేర్చుకుంటుంది.



# సప్తపదులు








గెలుపు
తెలుపు
వెలువడ్డాక ఫలితాలు –తిరుగుతాయా రాజకీయాలు
మలుపు
టేకుమళ్ళ ఆనందరావు
సింగపూర్

చిందర
వందర
దిగజారిన పరిస్థితులను ప్రతిష్టను చక్కదిద్దాలి
ముందర
K.వరలక్ష్మీదేవి
కర్నూలు

జయంతి
వర్ధంతి
చావుపుట్టుకలు – సహజం
మహానుభావులకి పోలిక –దంతి
అచ్యుతుని రాజ్యశ్రీ
హైదరాబాద్

తెగదు
ఆగదు
ఊపిరి పోయినా ధృఢమైన ఆశయం వీగదు

కట్ల ప్రతిభారాణి
కార్వేటినగరం,చిత్తూరు.

అలుపు
సొలుపు
కృషి –దరిచేరనీక తిప్పుతుంది విజయానికి మలుపు

మహమ్మద్ అఫ్సర్ వలీషా
ద్వారపూడి

కులము
జులుము
సర్వస్వాన్నీ సంస్కరించు బలము, కవుల కలము

విత్తనాల విజయ కుమార్
హైదరాబాద్

ధనము
ఇంధనము
జీవనం సవ్యంగా సాగేందుకు తోడ్పడే సాధనము

డా: చిట్యాల రవీందర్
హైదరాబాద్

పెంపకం
పంపకం
కుటుంబం మమకారం, మానవత్వం విరిసిన చంపకం

మాధవి మేళ్ళచెర్వు
గుంటూరు

# జీవితసత్యాల ఆవిష్కరణం -సామాజిక బ్రతుకు ఘటనల వ్యాఖ్యానం: సప్తపదులు

నేరము
ఘోరము
కలి ప్రభావంతో భూమికి పెరుగుతోంది
పాపభారము..

పంతుల లలిత–నీలాంజన

కీర్తి
మూర్తి
బాధ్యతగల తలిదండ్రులు పిల్లలకి చక్కని స్ఫూర్తి

ఉపద్రష్ట సుబ్బలక్ష్మి
హైదరాబాద్

వేదం
నాదం
అందరూ, న్యాయం కొరకు లేపాలినినాదం.

డాక్టర్. షహనాజ్ బతుల్
హైదరాబాద్

రాకడ
పోకడ
ఎవరికైనా ఉండాలి మాట మీద నిలకడ!

నమ్మి ఉమాపార్వతీ నాగ్,
పెనుగొండ.

సమత
మమత
కలిగి ఉంటేనే బాగుంటుంది మన భవిత..

కందుకూరి భాస్కర్
పెద్దపల్లి జిల్లా.

ఆహారం
వ్యవహారం
సమతుల్యతలో వుంటే చెల్లించనవసరం లేదు పరిహారం

యామిని
హైదరాబాదు

ఉద్ధతి
స్వర్గతి
తరిగే ఆయుష్షుకు పెరిగే కీర్తి సద్గతి

వి నాగమణి
హైదరాబాద్

ఆహారం
వ్యవహారం
సమతుల్యతలో వుంటే చెల్లించనవసరం లేదు పరిహారం

యామిని
హైదరాబాదు

కవి/కవయిత్రి మిత్రులారా!
మీరూ సప్తపదులు రాయవచ్చు
అందుకోసం
సప్తపదులు వాట్సప్ గ్రూప్ లో
చేరేందుకు గ్రూప్ అడ్మిన్
శ్రీ జి.వి.నరసింహమూర్తి(శాంతమూర్తి)
97048 67867
నెంబర్ ను సంప్రదించండి

సీరియల్

# విధి విన్యాసం



రాయప్రోలు సుజాతా ప్రసాద్

మెట్లు దిగిపోబోతున్న అతను ఆగి వెనక్కి ఒక అడుగు వేసి “చంద్ర, చంద్ర కాంత్ నా పేరు “అన్నాడు.

ఏదో తెలియని భావానికి లోనయాను. “అయితే ఇన్నాళ్లకు రజనీకి చంద్ర దర్శనం అయిందన్న మాట.ఈ రజనీ చంద్రుల కలయికలో అంతా శుక్ల పక్షమే! “అన్నాను.రజని మొహంలో నిజంగానే చంద్రుని వెన్నెల మెరిసింది. మా మేడమ్ గారు చూసారా? ఎంత బాగా చెప్పారో? అంది పొంగిపోతూ.

“రెండు, మూడు నెలలలో పూర్తిగా ఇక్కడే బిజినెస్ ఎస్టాబ్లిష్ చేద్దామనుకుంటున్నాను.. వేరే ఇంటికి మారిపోదామని ఉద్దేశ్యం. రజనీ ఫోన్ చేస్తుంది. మీరు మా ఇంటికి తప్పకుండా రావాలి” అతను మనసారా ఆహ్వానించాడు. రఘు కూడా వస్తామని ప్రామిస్ చేసారు.

# ఫ్యామిలీ సీరియల్

**జరిగిన కథ**

రజనీ గురించి శుభవార్త విన్న విజయ తమ పరిచయం జ్ఞాపకం చేసుకుంటుంది. ... ఇద్దరు పిల్లల తల్లి విజయకు, టెంత్ చదివే రజనీకి స్నేహం ఏర్పడుతుంది. ఆ వయసులో ప్రేమలో పడి, తన ఫ్యూచర్ ప్లాన్స్ గురించి చెప్పి విజయను కన్విన్స్ చేస్తుంది రజని. కొన్ని సంవత్సరాల గేప్ తరువాత ఒకే మండలంలో వాళ్ళు టీచర్స్ గా కలుస్తారు. రజనీకి విజయ పిల్లలు శివ, అంజు అంటే చాలా ఇష్టం. రజనీకీ శ్రీ ధన్య, శ్రీ నిధి ఇద్దరు పిల్లలు. ఆమె భర్త మధు కి యాక్సిడెంట్ అయి ట్రీట్మెంట్ తీసుకుంటాడు. శివ, విజయల మధ్య బంధాన్ని చూసి తనకూ ఒక బాబు ఉంటే బావుండును అంటుంది విజయతో రజని. విజయ ఇంట్లో ఇంజనీరింగ్ చదువుతున్న మరిది కూతురు రేణుని, రజనీ తన జీవితం గురించి ఉత్తరం వ్రాసి ఒక దౌర్భాగ్యుడి బారినుండి రక్షిస్తుంది. . .ఆ ఉత్తరంలో రజనీ భర్త మధు వలన ఎంత యాతన పడిందో తెలుస్తుంది. రజని, తను ఆఖరి పోరాటం చేస్తానని, కొన్నాళ్ళు ఫోన్ కి దొరకనని వ్రాస్తుంది. విజయ చాలా బాధపడుతుంది. ఆ ఉత్తరం రేణులో మార్పు తెస్తుంది. విజయకు మనుమరాలు పుడుతుంది. ఆ సమయంలో మళ్ళీ రజని కాంటాక్ట్ లోకి వస్తుంది. తన పెళ్ళి, మధులో మార్పులు, తన పడ్డ యాతన అన్నీ విజయకు చెప్తుంది. అతని బాధ పడలేక డివోర్స్ ఇస్తుంది రజని. తరువాత ఒంటరి జీవితంలో విసుగు అలసట వస్తున్నాయని విజయతో చెప్తుంది రజని. రజనీని పెళ్ళిచేసుకునేందుకు ఒక అతను సిద్ధ పడతాడు. కానీ పిల్లల సంగతి పెళ్ళయాక నతల్లిదండ్రులకి చెప్తాననడంతో ఆ సంబంధం తప్పిపోతుంది.

**ఇక చదవండి.**

చంద్రకాంత్ అన్నట్లుగానే విజయనగరానికి పూర్తిగా షిఫ్ట్ అయ్యాడు. పెద్ద ఇల్లు తీసుకుని అక్కడికి మారిపోయారు. నిధికి ఇంటినుంచి స్కూల్ కి ఆటో పెట్టారు. ధన్య .కాలేజీలో బాగానే షైన్ అవుతోంది. రజని జీవితంలో ఒక స్థిరత్వం, ప్రశాంతత వచ్చి చేరాయి. ఒకసారి మేము ఇద్దరం వెళ్ళి చూసి వచ్చాం.

ఐదారు నెలలు గడిచాక ఓ సారి నాకు అటు వైపు వెళ్ళడం తటస్థించింది. రజనీని చూసి రావాలనిపించి వాళ్ళింటికి వెళ్లి నేను కాలింగ్ బెల్ కొట్టాను. ధన్య తలుపు తీసి లోపలికి ఆహ్వానించింది. నువ్వెప్పడు వచ్చావు? బావున్నావా? "అని అడిగాను. ఎవరమ్మా? అంటూ చంద్రకాంత్ వచ్చాడు. నేను తెల్లబోయాను. అతని భుజాల మీద మేక పిల్లలా నిధి కూచుని ఉంది. నన్ను చూసి కొంచెం మొహమాటపడి "కూచోండి మేడమ్!" అని లోపలికి వెళ్ళిపోయాడు.. ఎవరూ? అంటూ వంటింటి లోంచి రజని వచ్చింది. నన్ను చూసి "మేడమ్! సడెన్ గా సర్ప్రైజ్ ఇచ్చారు.చాలా బావుంది, సర్ రాలేదా? అంటూ నా పక్కన కూచుంది." ఈలోగా చంద్ర, పిల్లలు అంతా చక్కగా తెమిలి వచ్చి కూచుని కాసేపు కబుర్లు చెప్పి బయటకు వెళ్ళారు.

"పిల్లలు బాగా చనువుగా ఉన్నారే అతనికి బాగా మాలిమి అయిపోయినట్టున్నారే."

అవును మేడమ్! ముగ్గురు ఉన్నారంటే ఇక ఒకటే సందడి. చాలా మంచి రిలేషన్ ఉంది ముగ్గురి మధ్య!" అంది.

"అదే చూసాను. అతని భుజాల మీద నిధి ఉంది. అతను ఎంత దగ్గర చేసారో పిల్లలని అనిపించింది!.

అవును మేడమ్! అంటూ ఇంకో విషయం చెప్పాలి, ! మావయ్యగారెప్పడూ మాట్లాడరు గానీ అత్తయ్యగారు మాత్రం తరుచు మాట్లాడుతుంటారు. ఈ మధ్య ఆవిడ మనుమడు కావాలి. వంశం నిలబడాలి. అంటున్నారు. ఏం చేయడమో తెలియడం లేదు. నలభై నిండిపోతున్న వయసులో బిడ్డని. కనడమేమిటి?నా వయసు ఒళ్ళు సహకరిస్తుందా?ఆరోగ్యం

# ఫ్యామిలీ సీరియల్

ఏమవుతుంది? అని భయంగా ఉంది.."

"అలాంటి పిచ్చి భయాలేం పెట్టుకోకు. నలభై ఏళ్ళు దాటాక పెళ్ళి అయినవాళ్ళున్నారు. పనసపళ్ళ లాంటి పిల్లలను కన్న వాళ్ళున్నారు.. పెళ్ళయిన ఇరవై ఏళ్ళకి కాన్పు వచ్చిన వాళ్ళున్నారు. నీకు కావాలంటే తీసికెళ్ళి వాళ్ళని చూపిస్తాను. కాకపోతే చాలా జాగ్రతలు అవసరమవుతాయి. తీసుకోవచ్చు. మంచి డాక్టర్లు ఉన్నారు. భయమేమీ లేదు. ఇంకోటి కూడా ఆలోచించు. ఆవిడది చాలా న్యాయమైన కోరిక. నిన్ను చేసుకోవడం వలన అతని కంటే నీకే ఎక్కువ మంచి జరిగింది అన్నది నిర్వివాదాంశం. నీ వైపు నుంచి కూడా కంట్రిబ్యూట్ చేయడానికి ప్రయత్నించు. కాకపోతే అతనికి బిడ్డని కనగలవు గానీ మగబిడ్డే కావాలి అని పట్టుకుంటే కష్టం. అది మాత్రం వాళ్ళకి క్లియర్ చేసాకే ప్రెగ్నెన్సీకి రెడీ అవు. . అయినా చంద్ర పేరెంట్స్ తో మీరంతా కలిసే వరకూ నాకు పూర్తి రిలీఫ్ రాదు." అన్నాను. " నేను కూడా ఆమంచి రోజు కోసమే ఎదురు చూస్తున్నాను మేడమ్! అంది రజని. " అన్నింటికంటే పెద్ద ఛాలెంజ్ ఏంటంటే పిల్లలకి ఇది సరిగ్గా చెప్పగలగడం." సాలోచనగా అన్నాను. "కానీ ఫర్వాలేదు. అతను ఇప్పటికే పిల్లల విశ్వాసాన్ని చూరగొన్నారు. సమస్య అవుతుందనుకోను."

"అవును మేడమ్! అది పెద్ద టాస్కే! ధన్యని ముఖ్యంగా ఎలా హాండిల్ చేయగలమో చూడాలి. ఇప్పుడు అతని తోడు అన్ని విషయాల్లో ఉంది కదా! బెంగ పడకు అంతా సవ్యంగా జరుగుతుంది." ధైర్యం చెప్పాను.

ఇక ఆ తరువాత దేశంలో కరోనా వచ్చి పడింది. పబ్లిక్ పరీక్షల డేట్స్ మారుస్తూ మారుస్తూ ఆఖరికీ పరీక్షలు లేకుండానే విద్యా సంవత్సరం ముగిసిపోయింది. సామాన్య జనజీవితం అతలాకుతలం అయిపోయింది. హాయిగా క్లాస్ నిండా పిల్లలు, వెళ్ళిన దగ్గర నుంచి వచ్చేవరకు పీరియడ్స్... మళ్ళీ ఎప్పుడు వస్తాయో? టీచర్స్ జీవితాలు,పాఠశాలలు ఎప్పుడు కళకళలాడుతాయో అని బెంగ పడే పరిస్థితి వచ్చింది. ఎక్కడి వారక్కడే ...ఎవరి ఇంటో వారే.... ఒకరి కష్ట సుఖాలతో మరొకరికి సంబంధం లేకుండా బతుకునీడ్చే గతి వచ్చింది. తోటి మనిషి మరణాన్ని గౌరవించలేని దౌర్భాగ్యం పట్టింది. ఎలాంటి పరిస్థితి అయినా ముందులో ఉన్న సీరియస్నెస్ తగ్గిపోయి జీవనం సాగించడమే సమాజానికి తెలిసిన విద్య. తక్కువ జనంతో పెళ్ళిళ్ళు శుభకార్యాలు జరిగాయి. మొహానికి మాస్కు లతో కోవిడ్ తో కలిసి జీవించడం అలవాటయిపోయింది. కాలేజీలు మూతబడడం వలన పిల్లలు ఇళ్ళకి వచ్చారు. వర్క్ ఫ్రం హెూమ్ లు వచ్చి భార్యా భర్తలిద్దరూ ఇంటినుంచే వర్క్ చేసుకుంంటున్నారు.

ఆ టైమ్ లోనే రజని నెల తప్పింది. మంచి సీనియర్ డాక్టరు గారి సలహా సంప్రదింపులతో జాగ్రత్తగా 'ఉంటోంది. అనుకున్నట్లుగానే తనకి కంప్లీట్ బెడ్ రెస్ట్ చెప్పారు. ధన్య తమ పట్ల అతని ప్రేమ తగ్గిపోతుందేమో అని ముందు భయపడినా ఆ భయం నుంచి తొందరగానే బయటపడి తల్లికి తోడయింది. నాకు ఎంత మనసు లాగినా చూడడానికి వెళ్ళలేదు. కాని కాలం వచ్చింది. నేను వెళ్ళడం వలన తనకి సమస్య అవకూడదు కదా! ఫొటోలు చూసే సంతోషించాను. తనకి అంతా సజావుగా జరిగిపోతూ తొమ్మిదో నెలలోకి వచ్చింది. అదే టైమ్ లో రేణు పెళ్ళి కదిరింది. దేనికీ టైమ్ లేదు. పది రోజులలోనే ముహూర్తం. ఒక్కసారిసందడి వచ్చేసింది. రజనీకి ఫోన్ చేసి విషయమంతా వివరించాను.

"మేడమ్! నేను హాస్పిటల్ లో జాయిన్ అయే టైమ్ కి మీరు ఇక్కడ ఉంటే చాలు. మీరు నా దగ్గరికి కూడా రానక్కరలేదు. కానీ నేను జాయిన్ అయిన దగ్గరనుంచి మీరు ఇంకో ముఖ్యమైన పనిలో బిజీ గా ఉండకుండా మీ పాజిటివ్ థాట్స్ నా చుట్టూ ఉండాలి. ఇదే నా కోరిక" అంది. తప్పకుండా రజనీ! పెళ్ళవగానే వచ్చేస్తాము. నాకు మాత్రం తక్కువ ఆత్రంగా ఉందనుకున్నావా?. నేను రాగానే కాల్ చేస్తాను. సరేనా?" అన్నాను. పెళ్ళి అంతా శుభంగా అయిపోయింది. రఘు మా మరిది కి సహాయం చేయాలని ఉండిపోయారు. నాకు సెలవు లేదు.



నెక్స్ట్ రజని గురించి కూడా వర్రీ ఉంది.

చెప్పినట్లుగా పెళ్ళయి ఇంటికి రాగానే రజనికి కాల్ చేసాను. తను అన్న హలో ఎక్కడినుంచో పలికినట్లు, నూతిలోంచి మాట్లాడినట్లు, వినిపించింది. ఏమయింది రజనీ? అంత డల్ గా మాట్లాడుతున్నావేంటి? అన్నాను ఆదుర్దాగా. తన గొంతులోంచి సమాధానం రాలేదు గానీ సన్నగా ఏడుపు ఆరంభమయింది. “రజనీ! చంద్ర కి ఫోన్ ఇవ్వు.”కొంచెం గట్టిగానే అరిచేసాను. “హలో మేడమ్! నమస్తే! రజనీకి కోవిడ్ వచ్చింది. అది కూడా చాలా సివియర్ గా ఉంది. హాస్పిటల్లో జాయిన్ చేస్తున్నాను. బయలు దేరే ముందు ఒక్కసారి తనతో మాట్లాడి ధైర్యం చెప్పండి. మీరు సమయానికే వచ్చారు’ చంద్ర విషయం చెప్పి రజనీకి ఫోన్ ఇచ్చాడు.” మేడమ్! అంతా బాగుంది అనుకునే సరికి ఈ ప్రమాదం ఏమిటి ? ఎంతో జాగ్రత్తగా ఉన్నాను. అయినా వచ్చింది. నా జీవితంలో ఆనంద ఘడియలకి ఆయుష్షు ఇంత తక్కువా?” బేలగా, నిస్సహాయంగా అంది. నాకూ వినగానే దిగులనిపించినా దాన్ని కనబడనీయలేదు.

“ఏమిటి రజనీ? పిల్లలు ఎంత తెలివైన వారైతే వాళ్ళని టీచర్ అంత టఫ్ క్వొశ్చెన్స్ అడిగినట్లు నీ ధైర్యానికి దేవుడు పెట్టిన పరీక్ష అనుకో! ఇబ్బందులను అధిగమించడం నీకేమన్నా కొత్తా? ఏమీ ఫర్వాలేదు. అన్నీ సవ్యంగా జరిగి పండంటి బిడ్డ నెత్తుకుంటావు. ధైర్యంగా వెళ్ళిరా! నువ్వు కోరినట్లు నేను ఇక్కడే ఉంటాను నీ క్షేమాన్ని, శుభాన్ని కోరుతూ...! వెళ్ళిరా! “ ధైర్యం చెప్పాను.

అప్పటినుంచి రోజూ తనతో మాట్లాడడం అవకపోయినా చంద్రతో మాట్లాడుతూనే ఉన్నాను. తన జీవితంలో ఇన్ని ట్విస్ట్ లు అవసరమా? అని దేవుడిని. ప్రశ్నించాను. ఆగ్రహించాను. తన క్షేమానికి ప్రార్థించాను. ముందు రెండు రోజులూ ఇంప్రూవ్ మెంట్ లేకపోయినా మూడో రోజు నుంచి కాస్త కాస్త కోలుకుంది. సరిగ్గా డెలివరీ డేట్ కి రెండు రోజుల ముందే డిశ్చార్జ్ అయింది. అప్పుడిక చూడడానికి వెళ్ళాలనిపించింది. కానీ,తను ససేమిరా వినలేదు. మేడమ్! మీకు చెప్పలేదు. ఆయనకి, పిల్లలకి కూడా వచ్చింది. ఇప్పుడే తగ్గుతోంది.. మీరు రావడం ఎవరికీ మంచిది కాదు. ధైర్యంగానే ఉన్నాను. మరేం దిగులు లేదు. వెళ్ళి వస్తాను.” అని చెప్పింది. తను హాస్పిటల్ లో జాయిన్ అవడమే తెలుసు. తరువాత మళ్ళీ తన కబురు నాకు తెలియలేదు. చంద్ర, ధన్య ఎవరి ఫోన్ రావడం లేదు. కారణం తెలియదు. నా ఆత్రం, ఆదుర్దాగా, విపరీతమైన టెన్షన్ గా మారింది.. అప్పటికీ సాయంత్రం స్కూల్ నుంచి డైరెక్ట్ గా హాస్పిటల్ కి వెళ్ళాను. కానీ అక్కడ తన వివరాలు తెలియ లేదు. ఏO జరిగిందో? ఊహకి అందడంలేదు. తిండి సయించడం లేదు. నిద్ర, పట్టడం లేదు.

ఆ రాత్రి ఎలా గడిచిందో తెలియదు. మూడో రోజు గడిచింది.తెల్లవారి పక్షుల కిలకిలలు మధ్య నా ఫోన్ రింగయిన సౌండ్ కి ఫోన్ తీసాను గొంతు వినబడగానే ఎక్జయిట్మెంట్ తో “ఎలా ఉన్నావు? ఫోన్ చెయ్యలేదేం? “అని అరిచేసాను. “మేడమ్! వినండి. మీ సిరి తల్లులకి తమ్ముడు.. ఆయన పిల్లలు అంతా చాలా హేపీ గా ఉన్నారు. నేను జాయిన్ అయే టైమ్ కే నన్ను చూస్తున్న డాక్టరు అర్జెంటుగా వేరే ఊరు వెళ్ళారు. ఆవిడ తన స్నేహితురాలికి రిఫర్ చేసారు. ముందు భయపడినా బాగానే జరిగింది. బాబుకి జాండిస్ లైట్ గా ఉందని ఇంక్యుబేటర్ లో పెట్టారు. నిన్న రాత్రే నా దగ్గరకి ఇచ్చారు. నేనే మీకు స్వయంగా ఈ మాట చెప్పాలని కోరిక. అందుకే ఆయన గానీ, ధన్య గానీ మీకు చెప్పలేదు. నైట్ డ్యూటీ డాక్టరు విజిట్ కి వస్తున్నారట. నేను మళ్ళీ చేస్తాను. ఇంకొన్ని విశేషాలు చెప్తాను. ఉంటా!” తను ఫోన్ పెట్టేసింది. నేను అడగ కుండానే నా ప్రశ్నలకు జవాబు చెప్పింది. ఇక అప్పటినుంచి నాకు కాలు భూమ్మీద లేదు.

★★★

గతమనే ప్రవాహం లో కొట్టుకు పోతున్న నన్ను మళ్ళీ రజనీ ఫోనే వాస్తవం లోకి తెచ్చింది. “చెప్పు రజనీ! ఈ రోజు నీ మాటలు అందంగా, సర్వాలంకార భూషితులై సందడి చేస్తూ, నా మూడు రోజుల మౌన వేదనని పటాపంచలు చేసాయి. మాటలు ఇంత సంబరాన్ని తేవడం మొదటిసారి చూసాను. థాంక్

# ఫ్యామిలీ సీరియల్

యూ !. ఇంకా విశేషాలన్నావు. చెప్పు. వింటాను." అన్నాను. "మేడమ్! నన్ను జాయిన్ చేస్తున్నారు అన్నపుడే మా అత్తగారు, మామగారు బయలుదేరి వచ్చారు.మావయ్యగారికి కారు ప్రయాణం ఇబ్బంది అయి ఆయన్ని కూడా ఇదే హాస్పిటల్ లో జాయిన్ చేసారు. మా అత్తయ్యగారిని కూచో పెట్టి ధన్య, నిధి ఆయనకి ఎంత ఆప్యాయంగా సేవ చేసారంటే, ఆయన కరిగిపోయారు. ఈయనతో మంచి పిల్లలురా! అని మెచ్చుకున్నారుట. ఇందాకే మెల్లిగా నన్ను చూడానికి వచ్చి అమ్మా! వీడి బాలసారె అమలాపురం లోనే చేద్దాం. మా ముగ్గురు మనుమలని తీసుకుని వచ్చేయండి. ముహూర్తం పెట్టి ఫోన్ చేస్తాను." అన్నారు.. అందరం ఫుల్ సంతోషంగా ఉన్నాం. మేము, మా పిల్లలు ముగ్గురూ,, ఇప్పుడే కొత్తగా జీవితం ప్రారంభిస్తున్నట్లు ఉంది. మేము చంద్ర పేరెంట్స్ తో కలవాలని బలంగా కోరుకున్నది మీరు. అందుకే మీకే ముందు చెబుతున్నాను." ఆ గొంతులో తడి తెలుస్తోంది.. ! మేడమ్! అందుకే... అంటుండగా ఫోన్ కట్ అయింది. నాకు మళ్ళీ చేయాలనిపించలేదు. ఎన్ని అవాంతరాలు! ఎన్ని హార్డిల్స్! ఎక్కడి కక్కడే పోరాటాన్ని గివప్ చేయడానికే ఎక్కువ ఛాయిస్ లు, లైఫ్ ఇస్తూ ఉంటుంది.. 80% జనం అలానే వదిలేస్తారు.!

అందుకే ఇన్ని నైరాశ్యాలు.. ఇన్ని ఆత్మహత్యలు. కానీ గెలుపే లక్ష్యంగా పోరితే పైవాడు కూడా ప్రణాళికని మారుస్తాడు. ఇది సత్యం అని తెలుస్తోంది. చంద్ర పేరెంట్స్, రజని, ధన్యని, నిధిని స్వీకరించడం బంగారానికి తావి అబ్బినట్లే!

శిధిలాల లోంచి నవ భవన నిర్మాణం జరిగినట్లు ఉంది. శివ లాంటి బాబు కావాలని కోరిక కలిగిన నాటికి తన పరిస్థితి ఏమిటి? ఈ జన్మలోనే అసాధ్యం అనుకున్నది సుసాధ్యమయి కోరిక ఇలా కూడా తీరుతుందా? నా ఇన్నేళ్ళ జీవితంలో ఇది మరువలేని మరపురాని అనుభవం! విధి అతి వింతగా చేసిన విన్యాసం!!

సమాప్తం

వచ్చే వారం నుండి మరో సీరియల్



నా మనుగడకు ఆధారం, నా కలానికి బలం, నా రచనలకు ఊపిరిగా నిలిచి పోయిన ప్రసాద్ గారి దివ్యస్మృతికి ప్రేమానురాగాలతో నా ఈ తొలి నవలా సుమం అంకితం.

**రాయప్రోలు సుజాతా ప్రసాద్**

**రచయిత**

## కొత్త సీరియల్

# వచ్చే నెల నుండి మరో కొత్త సీరియల్





కథ

# లంచం చేసిన లాభం

ఏ .ఎస్ సుబ్రహ్మణ్యము

రెవెన్యూ ఇనస్పెక్టర్ యాదగిరికి లంచం అంటే గిట్టదు.....ఓ సందర్భంలో బాధితులకు నష్ట పరిహారం ఇచ్చేందుకు విచారణకు వెళితే కొత్త విషయాలు తెలుస్తాయి.ఈ లోపు అహంకారం నిండిన పెద్దమనిషి ఎదురవుతాడు.ఓ పని కోసం లంచం పంపుతాడు.విధులేని పరిస్థితులలో యాదగిరి ఏం చేశాడు?

యాదగిరి రాజదూత్ బండి దుమ్ము లేపుకుంటూ మట్టిరోడ్డు మీద పోతోంది.అసలే ఎండాకాలం.

ఆపాన మట్టిరోడ్డు.ఎర్రటి దుమ్ము సుడులు తిరుగుతూ బైక్ వెంట పరుగెడుతోంది.హెల్మెట్ ఉండటంతో ముఖానికి దుమ్ము తగలకపోయినా వేసుకున్న బట్టలు మాత్రంగా ఎర్రరంగుకు మారిపోయాయి.

ఎండ వేడికి శరీరం చెమటలు గక్కుతోంది.కనుచూపు మేరలో ఎక్కడా చెట్టన్నదే లేదు.

పచ్చని గడ్డి పరక కూడా లేకుండా ఎడారిలా ఉందా ప్రాంతం.యాదగిరి క్యాంపునకు ప్రొద్దుట ఏడింటికే బయలు దేరాలనుకుని , నరసాపూర్ ఊరుదగ్గర నేతాజీ చౌరస్తా దగ్గరకి వీఆర్వో సైదులును ఆరున్నరకే రమ్మని చెప్పాడు.తను ఆర్ఐ అయ్యిండి కూడా ఆరుంబావుకు వచ్చినా , తొమ్మిది వరకూ అతని జాడ లేదు.ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఉంది. తీవ్రమైన కోపంతో వీఆర్వో లేకపోతే తను క్యాంపు మానుకోవాలా అనుకొని వీఆర్ఏ ను ఊళ్ళో ఉండమని చెప్పి తను పది గంటలకు బయలుదేరాడు.

యాదగిరి నరసాపూర్ ఆర్ఐ గా చేరి నెల అవుతోంది.ఇంకా కొన్ని గ్రామాలకు ఎలా వెళ్ళాలో తెలియదు.

వీఆర్ఏ చెప్పిన గుర్తుల ప్రకారం అక్కడక్కడా దారి అడుగుతూ ఈ మట్టిబాట పట్టాడు.కొంతదూరం వెళ్ళాకా అంతదూరంలో కొన్ని గుడిసెలు కనబడ్డాయి.అలాగే వెళుతుంటే మట్టిరోడ్డు రెండుగా చీలి పోయింది.ఎటుపోవాలో తెలియక ఆగిపోయి ఓసారి చుట్టూ చూశాడు.దగ్గరగా ఎవరూ కనబడక పోవడంతో గుడిసెల వైపు వెళ్ళాడు.

అలా కాస్త ముందుకు వెళ్ళేసరికి ఓ అమ్మాయి కనిపించింది.బైక్ ఆపి,ఆ అమ్మాయిని పిలిచాడు. కట్టెలమోపును తలపైకి ఎత్తుకునే ప్రయత్నంలో ఉన్న ఆ అమ్మాయి బెదిరిపోయి " ఏందయ్యా" అంది వణుకుతున్న గొంతుతో.

తలకి నూనె లేక ఎండిపోయిన జుట్టు, ఎక్కడ చటాకు కండ అన్నది లేకుండా బొక్కల గూడుకు చర్మం అతికించినట్లున్న శరీరం, ఒళ్ళు కప్పుతూ చినుగులు కనబడకుండా కుట్టిన అతుకుల జాకెట్టు, దాని మీద రంగు వెలిసి మట్టికొట్టుకుపోయిన చిరుగుల ఓణీ, పీక్కుపోయిన మొహం,ఇలా ప్రపంచం లేని పేదరికం అంతా ఆ పిల్లలోనే ఉన్నట్లున్న ఆకారం చూస్తూ మౌనంగా ఉండిపోయాడు యాదగిరి.

తిరిగి ఆ పిల్లల" నేను ఏ చెట్టు కూడా కొట్టలేదయ్యా; క్రింద పడ్డ పుల్లలను మాత్రమే ఏరుకున్నానయ్యా గంతే" అంది తనే తప్పు చేయలేదన్నట్లుగా.....భయం భయంగా....తన మౌనం ఆ పిల్లని ఇబ్బంది పెడుతుందనుకొని' కొడిపల్లి వాడకు దారిటేనా?'

అన్నాడు యాదగిరి." అవును దొరా, ఆ అగుపడే గుడిసెలుండేదే" అంది ఆ పిల్ల.

సరేనని చెప్పి బయలుదేరాడు యాదగిరి.కొంత తొవ్వ నడిచినంక , ఎనక్కి తిరిగి సూసిండు.కట్టెల మోపు ఎత్తలేక పరేషాన్ కాబట్టే.బైక్ ఆపి మళ్ళ ఆ పిల్ల దగ్గరకి వచ్చి మోపు ఎత్తుతూ గింత ఘనం బరువున్నది? మీ ఊరికి ఎట్ల మోసుకుపోతవ్ " అన్నడు.మోపు ఎత్తంగనే ' అలవాటేనయ్యా అంటూ ఒక దండం పెట్టి సక్కగా తొవ్వబట్టే.

★★★

గది ఊరు తీరుగ లేదు.వరదల్లో మొత్తం కొట్టుకపోతే ఏదో దయతో కొన్ని ఇళ్ళను ఆకారానికి ఉంచి నట్టుంది.రోడ్డుకు రెండు వైపులా గవర్నమెంటోళ్ళు కట్టించిన ఇళ్ళు ఉన్నాయి.గవి కూడా కూలిన గోడలు, కుక్కలేవి లోపటికి జొర్రకుండ తడికలతో కట్టిన గుడారాల తీరుగ ఉన్నయ్.పై కప్పు ఉండి పడిపోయిన గోడలతో కొన్ని ఉన్నయ్.మురిగిపోయిన నీళ్ళల్లో పందులు పొర్లాడుతుంటే , కొత్తోళ్ళు ఎవరు వచ్చినా అరవడానికి చేతకాని బక్కచిక్కిన కుక్కలు. ఆకలికి తన్లాడుతూ నేలమీద నాక్కుంటూ ఎండుగడ్డిని తింటున్న పశువులు.....గిట్ల ఉంది అక్కడ. ఎవ్వలు కనిపిస్తలేరు.ఇంక ముందుకు పోయి సూసిండు యాదగిరి.రోడ్డు కొసాకు పడిపోవడానికి సిద్ధంగా ఉన్న పశువుల పాక ఉంది.ఆ పాక ముందు ఒక యేపచెట్టు .దాని కింద మంచం మీద ఓ ఆడమనిషి కూసుండా గుడ్లు మిటకరించి.

పిల్లగాళ్ళైతే మస్తు భయపడేటోళ్ళు." మల్లయ్య ఇల్లెక్కడా? అని అడిగిండు ఆమెను. సమాధానం లేకపోయే.... ఇనపడలేదేమోనని ....దగ్గరకొచ్చి అడిగిండు యాదగిరి.అతను దగ్గరకొస్తుంటే బిగ్గరగా ఒర్రసాగింది.

" ఎందుకమ్మా ఏమైంది, గట్ల లగాయించి ఒర్రుతున్నవ్?" అడిగిండు గందరగోళంగా. ఆమె అతని మాటలు వినిపించుకోకుండా భయంతో గింజుకుంటూ మంచం దిగాలని తన్లాడతా ఉంది.ఆమె దిక్కుల చూస్తుండె యాదగిరి. కాళ్ళకు తాడుతో చెట్టుకు కట్టేసి ఉంది."అయ్యో పాపం; పిచ్చిదేమో"అనుకుంటూ ఎనక్కు తిరిగిండు.గట్ల వెళ్ళిపోతుంటే చూసి.... గొంగళిని పూరిగా కప్పుకొని, కంబళి కున్న చిరుగుల్లోంచి చూడసాగింది.

వచ్చిన పని అయ్యేలా లేదు. వీఆర్ వో, వీనఆర్ఏ లు రాలేదు.కనీసం రేషన్ దుకణపు ఆయనకు చేద్దామంటే సిగ్నల్స్ లేవు.ఇగ పోవుడా మంచిది' అనుకున్నాడు యాదగిరి. గప్పుడు అగుపడ్డది కట్టెలమోపు ఎత్తుకొస్తూ చూసిన పిల్ల. మోపును కిందపడేసి , ఎండవల్ల పట్టిన చెమట కన్నా యాదగిరిని చూసి , పట్టిన చెమటలు ఎక్కువవుతుంటే పైటకొంగుతో తుడుచుకుంటూ " మాఇంటి కాడికి వచ్చిండ్రు" అంది.ఎందుకు ఊకె గట్ల భయపడతవ్.ఇదేనా మీ ఇల్లు?అడిగిండు.ఆ పిల్ల భయం తగ్గడానికి మెల్లగ అడిగిండు.

" అవునయ్యా".

" ఊళ్ళో ఒక్కళ్ళు కూడా అగుపడతలేరు?"

" అంతా పనులకు పోయింటారు దొరా".

" ఇక్కడ సైదులు ఇల్లేది?" అడిగాడు.

" ఏ సైదులు సారూ? ఇక్కడ మస్తుమంది ఉన్నరు ఆ పేరుగలోల్లు అందా పిల్ల.యాక్సిడెంట్ లో సచ్చిపోయిండే ఆ సైదులు."

" ఆ సైదులు మా నాయనేనయ్యా; గవర్నమెంట్ సార్లు చెప్పినట్టు , ఆళ్ళు యిచ్చిన ఇళ్ళు ఇడిసి పెట్టి ఈగుడిసెలో ఉంటాడం.మళ్ళీ ఎందుకొచ్చిండ్రయ్యా? అంది కళ్ళలో నీళ్ళు మస్తుగ అస్తున్నయ్.

" నీ పేరు యాదమ్మ, మీ యమ్మ పేరు మల్లమ్మ అవునా? అడిగిండు యాదగిరి.

" అవునయ్యా" చెట్టు క్రిందనున్న మనిషిని చూపుతూ ' ఆమె మా అమ్మ.మా అయ్య చచ్చిపోయిన కాడినుంచి ఇట్ల పిచ్చిదైంది.' అంది యాదమ్మ.యాదమ్మ కన్నీళ్ళకు కారణం గదన్నమాట అను కున్నడు యాదగిరి.

' మీకు చుట్టాలు ఎవరూ లేరా?మీ

అయ్య ఎక్కడ సనిపోయిండు?ఇంటి కాడా, దవాఖానా లోనా?'

జాలిగా యడిగిండు.గంతే ఆ పిల్ల దబ్బున కింద పడిపోయి యేడ్వబట్టె' మా అయ్య యాక్సిడెంట్ లో సావలేదయ్యా' అంది.

'మరి గెట్ల?' ఏక్‌దమ్ పరేషాన్ అయి అడిగిండు యాదగిరి.' సంపేసిండరయ్యా.గది సుసినాక మా యమ్మ దిమాక్ ఖరాబైంది.' అంటూ యాదమ్మ ఏడుస్తూంటే , పిచ్చి తల్లికి సమజ్ కాకపోయినా యామె కూడా ఏడ్వబట్టె. యాదగిరి కయితే వాళ్ళను గెట్ల సముదాయించాలో సమజ్ కాలేదు.

కొంత సేపు ఆగి " ఊకో, ఏడవద్దు. నువ్వు గట్ల యేడ్వబడుతే మీ యమ్మ కూడా ఏడుస్తది.కొంచం ఆగి ' మీ రెందు కొచ్చింద్రు' యని అడిగింది.

నేను ఈ మండలం రెవెన్యూ ఇనస్పెక్టర్‌ని.మీరు ఆపద్భంధు పథకం క్రింద సాయం కోసం పెట్టిన దరఖాస్తు విచారణకు వచ్చిన. అందులో మీ అయ్య ఏక్సిడెంట్‌లో సచ్చిపోయిండని ఉంది.ఏ వెహికిల్ గుద్దిందో తెల్వకపోయె.నువ్వేమొ మీ అయ్యను సంపేసింద్రంటున్నవ్. ఏం జరిగింది.జర సోంచాయిచ్చి విషయం చెప్పు' అన్నాడు.

'చెబుతా దొరా; మీరు సాయం చేసె తీరుగా ఉన్నరు.మా అయ్యను సంపిన్నంగా గింత మంచిగా పలకరించినోళ్ళే లేరు.మా అయ్య సానా అమాయకుడు.నేను, మా అమ్మ, అయ్య– ఇంకెవరు లేరు.

మా అయ్య ముత్యంరెడ్డి కాడ జీతగాడు.మేమంటె ముత్యంరెడ్డికి మంచి నమ్మకం.వాళ్ళ భూమే రెండు ఎకరాలు ఇచ్చి సాగుచేసుకోమన్నడు.గోర్నమెంట్ ఇళ్ళు ఇప్పించె.నన్ను మా అయ్య వెల్‌ఫేర్ హాస్టల్ లో పెట్టి సదువిస్తుండె.ఏ కష్టం లేకుండ సక్కగ మా బతుకులు సాగుతుంటే సర్పంచ్ ఎలక్షన్స్ వచ్చె.మా పటేల్ ముత్యంరెడ్డి, ఆయనకు పోటీగా మల్లారెడ్డి నిలబడ్డరు.మా పటేల్ మస్తు మందికి సాయం చేసెటోడు. గప్పటికే మస్తు సార్లు మా పటేల్ ముత్యంరెడ్డి గెలిచె.గప్పటికే మల్లారెడ్డ్ రెండుసార్లు ఓడి

పాయె.ఈ పారి కూడ రెండు ఓట్‌లతేడాతో మల్లారెడ్డి ఓడిపోయిండు.మా అయ్య ఎప్పుడు ముత్యంరెడ్డి తోనె ఉండే. గది సూసి మస్తు కోపంగా వుండేది మల్లారెడ్డికి.

గిట్లుండగా మాపటేల్ ముత్యంరెడ్డి గుండెనొప్పొచ్చి సచ్చిపోయె. మా పటేల్ కొడుకులొచ్చి వాళ్ళ భూములు, ఇండ్లు అన్ని అమ్ముకుని యెళ్ళిపోయింద్రు. మా భూములు, ఇళ్ళు కూడా పోయె.ఎన్ని సార్లు గవర్నమెంట్టు ఆఫీసుల చుట్టు తిరిగినా ఇళ్ళు కూడా దొరక్కపోయె.గప్పటి సంది ఈ గుడెసెలో ఉంటున్నం.అయిన మల్లారెడ్డికి కోపం తగ్గక మమ్మల్ని మస్తు సతాయిస్తుండె.

ఓ పారి మస్తుగ తాగి మా వాడలో పోతూ‌_ _ _..మా అయ్యను తిడతాంటే , మా అయ్య సూసి

ఎందుకైనా మంచిది పక్కతొవ్వెంట బోతుంటె ' ఏందిరా..కళ్ళు నెత్తి కెక్కినాయ్, పిలుస్తావుంటే పక్కతొవ్వెంట పోతున్నవ్.మీ ముత్తంరెడ్డి సచ్చిన నీ కావరం తగ్గలే.అని మస్తుగ తిట్టింది.మా అయ్య ఏమి అనలే అయిన గట్లనే తిడుతుండు.

'నేనేం తప్పు చేసిన అని గరమ్ అవుతున్నవేం పటేలా, ఊరుకొంటుంటె తిడుతున్నవ్.' అని మా అయ్య అంటుంటే ' నాకే ఎదురు చెబుతావురా, అంటు సెప్పు తీసుకుని మీదపడి కొట్టసాగె. మా అయ్యఇగ సుదరాయించక గాపటేల్ చెయ్యిని గట్టిగా పట్టుకున్నడు.తాగున్న మల్లారెడ్డి పట్టుదప్పి క్రిందపడి పోయె. గాడుంటె ఇంక తంతరని మా అయ్య బుగులుపడి మెల్లగ ఆణ్ణించి జారుకున్నడు." నీ సావు సూడందే .." అంటూ ఒర్రుకుంటూ పోయిండు మల్లారెడ్డి.మళ్ళ యాదమ్మ మస్తు ఏడ్వబట్టె.

ఎక్కిళ్ళు సాన రాబట్టె.' 'సాల సీకటి పడ్డాక మా అయ్య అచ్చిండు. గప్పటికి బుగులు తగ్గే మా అయ్యను సూసి.రాత్రికి రాత్రి ఊరు ఇడి సేసిఏడికేన పోయి బతుకుదామని గింత బువ్వ తింటున్నం.

మళ్ళా పటేల్ మల్లారెడ్డి మనసులు వచ్చి తన్నుకుంటా, కొట్టుకుంటూ మా అయ్యను లాక్కపోయింద్రు.

నేను మా అమ్మ కాళ్ళు పట్టుకుని మస్తు బతిమిలాడినం.ఒకడు నా జుట్టు బట్టుకుని గుంజుతుంటే,

ఇంకోడు మా అమ్మను విసిరేసిండు. గా విసురట్లో మా అమ్మ తల జెట్టుకు గుద్దుకుంది.ఇగ లేవకపోయె. గప్పటినుంచి పిచ్చిదైంది. మాఅయ్యను గట్లనే కొట్టుకుంటూ ట్రాక్టర్‌లో ఏసి తీసుకపోయింద్రు.

పొద్దుగాళ పోలీసోళ్ళు వచ్చి మా అయ్య ఏక్సిడెంట్ లో సచ్చిపోయిండని సెప్పిరి. మా అయ్యను మల్లారెడ్డి మనుషులు సంపింద్రని, మేము సూసింది సెబుతే, తాగి రేడ్డు మీద పడి ఏక్సిడెంట్‌లోసస్తే ముత్యంరెడ్డి మీద చెబుతా మస్తు గలీజ్‌మాటలు తిట్టింద్రు. మా అయ్యను గా మత్యంరెడ్డే సంపిండు' యని ఏడ్వబట్టె.

' మర ఎవ్వలు కూడ మీవోళ్ళు ఆళ్ళను అడ్డుకోలేదా? అన్నడు యాదగిరి.' లేదు దొరా, గంత పీనుగుళ్ళెక్కె ఊకున్నరు.మా అయ్య శవంను సూసెతందుకు కూడ రాలే.గంత పిరికోళ్ళు. ఊరవతల అడవిలోనె మా అయ్యను బొంద పెట్టినం. వాళ్ళను గెట్ల సముదాయించాలి, సమజ్‌కాక దస్తకత్‌లు తీసుకొని పైసల్ జల్దీ వచ్చేటట్లు చేస్తనని చెప్పి పట్నం పోయిండు యాదగిరి.

★★★

ఊళ్ళ చౌరస్త కాడికి పోగానే వీఆర్‌ఏ మస్తాన్ వచ్చాడు.' ఏం దిమాగ్ ఖరాబైందా?కొడిపల్లికి పోదాం గీడనే వుండుమంటే ఏడ పోయినవ్?అంటూ మస్తు గుస్సా చేసిండు.' గది కాదు సార్, ఎనిమిద్యాక సూసి ఇగ రారేమోనని నర్సాపూర్ పోయిన.విఠల్ సారింట్లో ఎవరికో బాగలేదంటె పెద్దసార్‌ను అడిగి మెదక్ పోయిన ' అన్నడు మస్తాన్.

' గా ముచ్చట్లెందుకు. ముత్యంరెడ్డికి బుగులు పడి రాలేదని చెప్పు.' అన్నడు యాదగిరి.

' అవును సార్, గా ముత్యంరెడ్డంటె అందరికి బుగులే.ఆయన చేతిలో రౌడిలున్నరు.మినిష్టర్లు ఉన్నరు. ప్రాణం మీద భయం తోని.

" ఆ ఏం చేస్తడు.తబాదల్ చేపిస్తడు' అంటూ రిపోర్టు తయారు చేస్తుంటే ఫోన్ మోగింది.' హల్లో,అనుటలోపే " నేను ముత్యంరెడ్డని.ఆర్‌ఐ ఏ కదా?' అవును'ఆర్ ఐనే' అని బదులిచ్చె యాదగిరి.

' ఆపద్భందు పథకం క్రితం పైసల్ వచ్చినయంట కద.మనకాడ ఐదు కేసులున్నయ్.తఖరార్ చెయ్యకుండ నేను చెప్పినోళ్ళకియ్యి.గా మల్లమ్మ గుడిసెకాడికి పోయినవంట కద.పొయ్యేముందు నాకు చెప్పి పోవాలి కదా.కొత్తోనివి అనుకుంట.వాళ్ళకు పైసలివ్వకు.అంటుంటే మస్తు గుస్సా అవుతూనే ' గట్ల కుదరదు కదా?ఆళ్ళ కుటుంబానికి అన్ని అర్హతలు ఉన్నయి.' కోపంని అదుపు చేసుకుంటూ అన్నడు యాదగిరి.

" గివన్ని కాదు.నేను చెప్పినట్లు మీరు చెయ్యాలి.ఎమ్ఆర్‌వో తో నేను మాట్లాడుతా.మాపటికి మా వోళ్ళు కలుస్తరు నిన్ను.' అని ఫోన్ పెట్టేసిండు ముత్యంరెడ్డి.యాదగిరి మస్తు పరేషాన్, మస్తు గుస్సా అయ్యిండు.

"ఎంత రువాబు, వాని జీతగాడు అనుకుంటుండు.ఒక కుటుంబాన్ని మొత్తం సత్రోళ్ చేసిండు..ఇంకా వాళ్ళమీద కుట్రలు చేస్తుండు. అనుకుంటుంటే ఎమ్ఆర్‌వో ఫోన్ చేసిండు.ఆఫీస్‌కు రమ్మనమని.

★★★

రా, రా యాదగిరి.ఆపద్భందు పని ఖతమ్ అయ్యిందా?డీసి సాబ్ ఫోన్ చేసిండు.జల్ది రిపోర్ట్ కావాలంట అడిగిండు ఏమ్ ఆర్‌వో.

' ఒక్కటి మాత్రం అయింది. మిగిలినవి రెండు దినాల్లో చేస్తా, సార్ అన్నాడు.

' జల్ది చేసివ్వు.ఆ- - - ముత్యంరెడ్డ్ ఫోన్ చేసిండా?'

'చేసిండు సార్.ఆని జీతగాడనుకుంటుండా?ఆడు ఇచ్చిన దరఖాస్తులు ఫైనల్ చేయాలంట. మనం ★చేసినవి చెయ్యొద్దంట- - -' మస్తు గరమ్‌లో యాదగిరి అంటుంటే

' నాతోని కూడా గదె ముచ్చటయ్యా. మనం ఏం చేయలేం ' అన్నాడు ఎమ్ ఆర్‌వో.

' గదేంది సార్.ఓడిపోయినోనికి

కూడా మనం భయపడాలా.'
ఒకింత పరేషాన్ అవుతూ.

'వాడు ఓడిపోయినోడే కావచ్చు. వానికి ధనబలంతో, మందిబలం, రాజకీయబలం మస్తుగ ఉన్నయ్.

మనం చేయకపోయినా మన పైవోళ్ళు వానికి పనిచేసి పెడ్తరు. ఊళ్ళలో వాడు చెప్పిందే నడుస్తది. ఇంక అసుంటప్పుడు మనం ఎదిరించి, విరోధం ఎందుకు పెంచుకోవాలి?

" మనం ఎదురిస్తె ఏమవుతుందోనని.తబాదల్ చేస్తడు.గింతకంటె ఇంకేం చెయ్యలేడు.'

" పైసలకు ఆశపడో, మంత్రులు చెప్పింద్రనో మనం భయపడ్తలేము. మన ప్రాణాలకు డేంజరని. జనాల్లోతెలివి రావాలి.గప్పుడే ఏమైనా చేయగలం.గంతవరకూ మనం కండ్లు మూసుకుని పని చేసుడే.

గిదే మంచి పద్ధతిగ."

ఎమ్ ఆర్ వో గింత సముజాయించినాంక తన పని తనకే సిగ్గనిపించింది.పాపం ఆ యాదమ్మ వాళ్ళకు ఏమిచేయలేక పోతున్నందుకు .కొన్ని దినాలు సెలవ్ పెట్టి ఏడికైనా పోదామని డిసైడైపోయిండు.

గంతలతోనే మల్లారెడ్డి మనిషి వచ్చె.

" మా రెడ్డి ఎవ్వనితేని ఊకె పని చేయించుకోడు.అన్ని కేసులు పైసలున్నోళ్ళవే.దీని మీద దందా చేసి పైసల్ ఖమాయించాలని మా రెడ్డికి లేదు.ఆయన ఇజ్జత్ నిలబడాలె. అందరూ ఆయన మాట వినాలి. నువ్వు చేయకపోయినా మా రెడ్డి ఇంకోళ్ళతోని చేయించుకుంటడు. కానీ తన ఊళ్ళో తన మాట నెగ్గాలి.లేకుంటే మస్తుగ తనకు అవమానమైనట్టు ఫీలవుతడు." నన్ను పంపిండు.ఓ రెండు లక్షలు మీకిస్తనన్నాడు.చెప్పుమన్నడు.పైసల్ రేపు తెచ్చిస్త అని వెళ్ళిపోయిండు.

★★★

యాదగిరి మస్తు సోంచాయించిండు.ఎమ్ఆర్వో చెప్పినట్లు తను చేయకపోయినా కూడా, ముత్యం రెడ్డి తన పని చేసుకోగలడు.సెలవు పెడితే అతనికి భయపడ్డట్టవుతది.అందుకే లంచం తీసుకోకూడదన్న తన ఆశయాన్ని పక్కనబెట్టి,వాళ్ళిచ్చిన పైసలే యాదమ్మ పేర బ్యాంకులో డిపాజిట్ చేయాలనుకున్నాడు.అంతేకాదు వీలైనంతగా త్వరగా వాళ్ళని ఊరు దాటించాలనుకున్నాడు.

తనకు తెలిసిన ఓ ఎన్జీవో లో యాదమ్మకు చదువు, వాళ్ళమ్మకు వైద్యం చేయించాలని

నిర్ణయించుకున్నాడు.

★★★

కథలో కొసమెరుపు – ఎవరితో ఆ కుటుంబం కష్టాలపాలైందో, వాళ్ళిచ్చిన పైసలతోనే వాళ్ళకు ఆసరా కలిపించాడు.–" ఇదే లంచం చేసిన లాభం"

## పారుపల్లి సత్యనారాయణ గారి

## పుస్తక పూదోట





★★సొంత లాభం కొంత మానుకు పొరుగు వాడికి తోడు పడవోయ్ ★★

అన్నారు అలనాటి గురజాడ

★★పరుల కోసం పాటుపడని నరుని బ్రతుకు దేనికని ★★

అన్నాడు ఈనాటి సినారె

ఈ సమాజం మనకు ఎంతో ఇచ్చింది.మరి ఈ సమాజానికి మనవంతుగా మనకు చేతనైనంతలో ఏదైనా చేయాలి అన్న ఆలోచనల మధనం నుండి పుట్టినది పుస్తక పూదోట. పదవీ విరమణ చేశాక, 2019 జూన్ లో నా జీవన సహచరి చావా దుర్గాభవాని సహకారంతో, బంధుమిత్రుల, ఆప్తుల,శ్రేయోభిలాషుల ప్రోత్సాహముతో ఇంటి క్రింది భాగంలో 'పారుపల్లి సత్యనారాయణ పుస్తక పూదోట','చావా రామారావు మినీ రీడింగు హాలు'పేరిట చిన్న లైబ్రరీని ఏర్పాటు చేసారు పారుపల్లి అజయ్ కుమార్, ఖమ్మం గారు .

## స్ఫూర్తి ప్రదాతలు

పారుపల్లి సత్యనారాయణ పుస్తక పూదోట' 2019 జూన్ ౩౦న గౌరవనీయులు ఖమ్మం జిల్లా కలెక్టర్శ్రీ R.V .కర్ణన్ గారిచే ప్రారంభించబడినది.7 గురు సభ్యులతో పారుపల్లి సత్యనారాయణ పుస్తక పూదోట సొసైటీజులై 11 న రిజిస్టర్ అయినది.

10 మంది పాఠకులతో ప్రారంభమై నేడు 60 మందికి పైగా పాఠకులతో నిత్యం కళకళ లాడుతున్నది. మంచినీరు, కరెంటు, వైఫై, పుస్తకాలు అన్నీ ఉచితమే.లైబ్రరీలో ప్రస్తుతం షుమారు 5000 పుస్తకాలు ఉన్నాయి.

పుస్తక పూదోటకు ఎక్కువ శాతం గ్రూప్స్, సివిల్స్ ,బ్యాంకు జాబ్స్ ,పోలీస్ రిక్రూట్ మెంటు, రైల్వేస్, టీచర్ జాబ్స్ మొదలైన కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు వస్తున్నారు.వారికి కావలసిన మెటీరియల్ ,లేటెస్ట్ జనరల్ నాలెడ్జి పుస్తకాలు ,కరెంట్ అఫైర్స్ , మంత్లీ మాగజైన్ లు ,అప్ టు డేట్ పుస్తకాలు ( 2024 ).....మార్కెట్ లో కొత్తగా రిలీజ్ అయ్యే కాంపిటీటివ్ బుక్స్ కొనుగోలు చేస్తాము.

1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు తెలంగాణ ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు,6 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు NCERT పాఠ్య పుస్తకాలు,ఇంటర్ తెలుగు అకాడమి పుస్తకాలు, డిగ్రీ ఆర్ట్స్ తెలుగు అకాడమి పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించి తెలుగు అకాడమి ప్రచురించిన పుస్తకాలు, చరిత్ర, అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రం, సామాజిక శాస్త్రం, అర్థమెటిక్ లాజికల్



# స్ఫూర్తి ప్రదాతలు

రీజనింగ్ కు సంబంధించిన పేరెన్నిక గల ప్రముఖ రచయితల ప్రామాణిక పుస్తకాలు,B .Ed, D .L .Ed, SET, NET పుస్తకాలు పుస్తక పూదోటలో పొందు పరిచాము ...యోజన ( తెలుగు మరియు ఇంగ్లీష్ ),షైన్ ఇండియా, కురుక్షేత్ర, కరెంట్ అఫైర్స్,ది వీక్, Down to earth, Pratiyogita darpan, civil services chronicle,Bank services chronicle,General knowledge today,competitive sucess review ...వంటి మ్యాగజైన్స్, 4 తెలుగు దినపత్రికలు,ఒక ఇంగ్లీష్ వార్తాపత్రిక తెప్పిస్తున్నాము.మాలపల్లి, అతడుఆమె, వేయిపడగలు, చివరకు మిగిలేది, బారిస్టర్ పార్వతీశం, గణపతి, కన్యాశుల్కం, రాజశేఖర చరిత్ర,పాకుడురాళ్లు, హిమజ్వాల, అనుక్షణికంశరత్ సాహిత్యం అన్ని సంపుటాలు,అడవిబాపిరాజు రచనలు, రావి శాస్త్రి రచనలు, పాలగుమ్మి పద్మరాజు రచనలు, (పాత తరం నవలలు ),యండమూరి, మల్లాది, మధుబాబు,సూర్యదేవర ,యద్దనపూడి, మాదిరెడ్డి ,రంగనాయకమ్మ, వాసిరెడ్డి సీతాదేవి,మాలతీ చందూర్,వంశీ ,కోడూరి కౌసల్యాదేవి, అంపశయ్య నవీన్, ఓల్గా, కొమ్మనాపల్లి, లత, కొమ్మూరి వేణుగోపాలరావు నవలలు (నేటి తరం రచయితల నవలలు) పుస్తక పూదోటలో వున్నాయి.ప్రేమ్ చంద్, రాహుల్,రవీంద్రనాధ్ టాగోర్, చేతన్ భగత్ అనువాద నవలలు ,ఏడుతరాలు ,రెండు మహానగరాలు,పథేర్ పాంచాలి,స్పార్ట కస్ ,ఛంగీజ్ ఖాన్ ,గోర్కీ అమ్మ,అన్నా కేరనిన వంటి అనువాద సాహిత్యం పుస్తక పూదోటలో కలవు.వ్యక్తిత్వ వికాస పుస్తకాలు ,చిన్నపిల్లలకు కథల పుస్తకాలు ,రామాయణ ,భారతం లాంటి పురాణాలు పుస్తక పూదోటలో ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర చరిత్ర,తెలంగాణ సంస్కృతి ,తెలంగాణ ఉద్యమం ,తెలంగాణ జాగ్రఫీ కి సంబంధించిన పుస్తకాలు, ఆబ్జెక్టివ్ ప్రశ్నల నిధులు ,రిఫరెన్స్ బుక్స్ పుస్తక పూదోటలో కలవు.M B B S , B D S , ఇంజనీరింగ్ కు సంబంధించిన పుస్తకాలు కూడా ఉన్నాయి.RRB , RRC , బ్యాంక్ exams ,SSC CGL , గురుకుల exams , civils ,Group 1 ,Group 2 , Group 3 ,Group 4 ,TET ,DSC , పోలీస్ SI , కానిస్టేబుల్ మొదలయిన అనేక రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఉన్నాయి .



## గృహమే గ్రంథాలయం

● పుస్తక ప్రియులంటే ఆయనకు ప్రాణం
● రూ. లక్షలు వెచ్చించి నిర్వహణ

ఆదర్శం

గ్రంథాలయంలో చదువుకుంటున్న పాఠకులు

**అందుబాటులో అన్ని రకాల పుస్తకాలు**

**పుస్తక పఠనం పెంచాలన్నదే లక్ష్యం**

ఆధ్యాత్మికం

# ధర్మ సందేహాలు

సహస్ర వ్యాస కవి



## దేవాలయాల్లో కొబ్బరి కాయ ఎందుకు కొడతారో తెలుసా..?



గుళ్లకు వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరూ విధిగా చేసేది కొబ్బరి కాయ కొట్టడం. దేవుడికి ధన కనక వస్తువులనో లేదా వారి వారి తాహతకు తగినట్లు ఎంతో కొంత సొమ్ము సమర్పించవచ్చు కదా.. కొబ్బరికాయే ఎందుకు కొడతారు అనే సందేహం అందరికి కలుగుతుంది. అయితే అసలు కొబ్బరికాయ ఎందుకు కొట్టాలి, దాని వెనక ఉన్న ఆంతర్యం ఎంటి. చాలామందికి తెలియదు. హిందూ పురాణాల ప్రకారం కొబ్బరి కాయకు ఎంతో ప్రాధాన్యత ఉంది. నిజానికి టెంకాయను మనిషి తలతో పోలుస్తారు. కొబ్బరి కాయ మీద ఉన్న పీచును మనిషి జుట్టుతో పోలుస్తారు. అంతే కాకుండా గుండ్రంగా ఉండే టెంకాయను మనిషి ముఖంతో, కొబ్బరికాయలో ఉండే నీటిని రక్తంతో పోలుస్తారు. ఇక టెంకాయను కొట్టిన తరువాత అందులో ఉండే లేత కొబ్బరిని మనస్సుగా భావిస్తారు. అయితే కొబ్బరిని దేవుడికి కొట్టినప్పుడు మనసులో వున్న కల్మషం, అహంకారం, ఈర్ష్యాద్వేషాలు అన్ని తొలగుతాయని వేద పండితులు చెబుతున్నారు. అందుకే కొబ్బరి కాయను ఆలయంలో కొడతారు.

అంతేకాకుండా టెంకాయను కొట్టినప్పుడు కొంతమందికి పువ్వు వొస్తుంది. మరి కొంతమంది కొట్టినప్పుడు లోపల పెరుగుగా కనిపిస్తుంది. అయితే దేవుడికి కొబ్బరికాయ కొట్టినప్పుడు కుళ్లిపోతే మంచిదా లేక అపచారమా అనే సందేహం చాలా మందికి ఉంటుంది. కొంత మంది కాయ కుళ్లితే కీడు సంభవిస్తుందని, చెడు జరుగుతుందని ఆందోళనకు చెందుతారు. అయితే అంత ఆందోళన చెందాల్సిన పనిలేదు సానుకూల దృక్పథంతో ఆలోచించి మనసులోని కుళ్లు ఈ రూపంలో వెళ్లిందని భావించాలి. కొబ్బరికాయ కొట్టినప్పుడు అది బాగా తెల్లగా ఉన్నా, తీర్థం తియ్యగా ఉన్నా, అందులో పువ్వు వచ్చినా చాలా సంతోష పడతారు.

కొత్తగా పెళ్ళైన వారు టెంకాయను కొట్టినప్పుడు మధ్యలో పువ్వు వస్తే సంతానప్రాప్తి లభిస్తుందని నమ్ముతారు. కాయ కొట్టినప్పుడు అది పగిలే విధానం కూడా కొంతమందిని తృప్తి పరుస్తుంది. మరి కొంతమందిని అసంతృప్తి పరుస్తుంది. కాయ సమానంగా పగిలితే మనసులోని కోరిక నెరవేరుతుందని భావిస్తారు. నిలువుగా పగిలితే ఆ కుటుంబంలోని కూతురుకి గానీ, కొడుకుకి గానీ సంతానం లభిస్తుందని భావిస్తారు. అయితే, ఇంట్లోగానీ, ఆలయంలోగానీ కొట్టిన టెంకాయ కుళ్ళిపోతే దానిని పారవేసి, చేతులు కాళ్లు కడుక్కుని మళ్లీ పూజ చేస్తే సరిపోతుందని అర్చకులు చెప్తారు.

# బొమ్మలు చేద్దాం రండి






**దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి**

**బొమ్మకు రంగులు వెయ్యండి**





తేడాలు కనిపెట్టండి





# ఈ నెల మీ అదృష్టం....



కొలుకుల చంద్ర శేఖర్




ప్రయాణాల వల్ల కొన్ని పనులు నెరవేరినప్పటికీ, వృథా ఖర్చులు ఉంటాయి. కుటుంబ పెద్దల సలహాలు పాటించండి. ఊహించని ఖర్చులు ముందుకు వస్తాయి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.




ఆత్మీయులు, మిత్రుల సహకారం లభిస్తుంది. అయితే కొత్త పరిచయా లతో జాగ్రత్త అవసరం. శ్రద్ధతో పనులు చేయాలి. ఉద్యోగులకు తోటివారితో స్నేహం పెరుగుతుంది. అధికారుల ఆదరణ పొందుతారు.




రావలసిన డబ్బు వస్తుంది. బాకీలు తీర్చి ప్రశాంతంగా ఉంటారు. ఉద్యో గులకు అనుకూల వాతావరణం ఉంటుంది. అధికారులతో సఖ్యత ఏర్పడుతుంది. ఆదాయం క్రమేణా పెరుగుతుంది. గృహ నిర్మాణ కార్యక్రమాలు చేపడతారు. భూమి కొనుగోలు కలిసి వస్తుంది.




కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. నెలాఖరులో ఇంట్లో అన వసరమైన చర్చలతో వివాదాలు తలెత్తవచ్చు. సంయమనం పాటించడం అవసరం. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. సమాజంలో గుర్తింపు లభిస్తుంది. విద్యా ర్థులకు అనుకూల సమయం.




ఈ నెల ప్రథమార్థం మిశ్రమంగా ఉంటుంది. ద్వితీయార్థంలో శుభఫలి తాలు పొందుతారు. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఖర్చుల నియంత్రణ అవ సరం. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు.




ముఖ్యమైన పనులు కుటుంబ పెద్దల సహకారంతో పూర్తవుతాయి. గృహ నిర్మాణ పనులు మొదలుపెడతారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలిస్తాయి. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....








ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తారు. పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి. పాత బాకీలు ఆలస్యంగా వసూలు అవుతాయి. ఉద్యోగులు అధికారుల విమర్శలు ఎదుర్కోవాల్సి రావచ్చు. మాసాంతంలో పుంజుకుంటారు.




పనులు మొదట్లో మందకొడిగా సాగినా, సకాలంలో పూర్తవుతాయి. పట్టువిడుపులతో ప్రయోజనం పొందుతారు. ఆర్థికస్థితి స్థిరంగా ఉంటుంది. నూతన ఒప్పందాలు సత్ఫలితాలను ఇస్తాయి.




నిర్ణీత సమయంలో పనులు పూర్తవుతాయి. వ్యాపారం సాఫీగా కొనసాగుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త పరిచయాలతో ఇబ్బందులు రావచ్చు. సంపాదన స్థిరంగా ఉంటుంది.




రాబడి అస్థిరంగా ఉన్నప్పటికీ, ఏదో రకంగా డబ్బు సమకూరుతుంది. సహోద్యోగులు, అధికారులతో స్నేహంగా ఉంటారు. కొత్త పరిచయాలతో ఇబ్బందులు ఏర్పడ తాయి. విద్యార్థులకు శ్రమ పెరుగుతుంది.




ఈ నెల గ్రహస్థితి అనుకూలంగా ఉంది. రావలసిన డబ్బు చేతికి అందు తుంది. ఆదాయం పెరుగుతుంది. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. వ్యాపార ఒప్పందాలు, ఆర్థిక లావాదేవీలను జాగ్రత్తగా నిర్వర్తించాలి.




ప్రారంభించిన పనులు మొదట్లో మందకొడిగా సాగినప్పటికీ, తర్వాత అనుకూలంగా పూర్తవుతాయి. బంధువులు, స్నేహితుల వలన కలిసి వస్తుంది. కొన్ని విషయాలలో మనస్పర్థలు రావచ్చు.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .

www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును





చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

సుమతి
అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

# సుమతి 'సాహితీ సామ్రాట్' పోటీలు
# జూన్ - 2024 ఫలితాలు

## ఈ నెల ఉత్తమ కథలు :

### మొదటి బహుమతి రూ1000 /-

1.తుది గెలుపు — వి.పూర్ణ కామేశ్వరి
2.మనమెవరమని — ఆర్ .సుజాత ప్రసాద్
(బహుమతి ఇద్దరికీ సమానంగా పంచబడును

### రెండవ బహుమతి రూ500/-

1.స్వప్నసుందరి — ఎం .కారుణ్య కుమార్
2.అదృష్టవంతులు ..అంతే — అల్లు సాయి రాం
(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

### కన్సోలేషన్ బహుమతి పొందిన కథలు :

1. జంటగా నాతి చరామి — కృష్ణమాచార్యులు
2. తానొకటి తలిస్తే — యశోదా కైలాష్
3. మదర్ ఇండియా — కె .వెంకటేష్
(బహుమతి లేకపోయినా పోటీకి పరిగణించబడును )

### సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథలు :

1. నువ్వే కావాలి — కె .రాధ హిమబిందు
2. ఆడపిల్ల — పి .అజయ్ కుమార్
3. సబ్ కో సన్మతి దే భగవాన్ — డా.ఎం .సుగుణారావు
4. కీడెంచి మేలెంచు — వి . లక్ష్మి రాఘవరావు

## ఈ నెల ఉత్తమ కవితలు:

### మొదటి బహుమతి రూ500 /-

1. అవిశ్రాంత స్వప్నం — ఎం .వీరేస్వరరావు
2. ప్రజాస్వామ్య బావుటా — ఎం .కారుణ్య కుమార్
(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

### రెండవ బహుమతి రూ250/-

1.సోపతి — టి .హరీష్
2. అమ్మకు అమ్మనై — ఎన్ .లహరి
(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును)

### కన్సోలేషన్ బహుమతి

1. ఒట్టు తల్లి — ఎం .కృష్ణకుమారి
2. అవని మురిసింది — ఎల్ .యుగంధర్
(బహుమతి లేకపోయినా పోటీకి పరిగణించబడును)

### సాధారణ ప్రచురణకు ఎన్నికైనవి :

1. మహిళా డైరీలో ఒక పేజీ — నామాని సుజనాదేవి
2.గాయపడ్డ తాటి చిగురు — బి .కళ గోపాల్

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

సుమతి" సాహితి సామ్రాట్ " పోటీలు

# సుమతి సాహితి సామ్రాట్ పోటీలు

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు
ప్రతి నెల కథలు కవితల పోటీ నిర్వహించబడుతుంది .
ఉత్తమ కథకు మొదటి బహుమతి రూ1000/-,
రెండవ బహుమతి రూ500 /-
ఉత్తమ కవితకు మొదటి బహుమతి రూ250/- ,
రెండవ బహుమతి రూ116 /-

ఇవ్వబడుతుంది
ఎక్కువ బహుమతులు పొందిన కథా/కవితా రచయతలకు

## "సుమతి సాహితి సామ్రాట్ "

బిరుదుతో సత్కరించబడతారు
ప్రతి నెల 25 వ తారీఖు లోపల వచ్చిన వాటిని అ నెలలో పోటికి తీసుకోవటం జరుగుతుంది
మీ రచనలను పంపవలసిన చిరునామా
sumathi.potilu@gmail.com




ప్రశ్నే జ్ఞానికి మూలం
సుమతి